SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

లక్ష్మణాచార్యులు, టి.

భగవద్గీత

చెన్నపురి, 1915

Record no. 675

Lakṣmaṇācāryulu, Ṭi.

Bhagavadgīta

Cennapuri, 1915

Record no. 675

Bibliographic Record Target

లక్ష్మణాచార్యులు, టి.

భగవద్గీత / టి. లక్ష్మణాచార్యులవారి యుపన్యాసముల సంగ్రహ సహితము.- 2. కూర్పు.- చెన్నపురి : శశిలేఖా ముద్రాక్షరశాల, 1915.

7, (1), 8, 272 p. ; 20 cm.

Record no. 675

Lakṣmaṇācāryulu, Ṭi.

Bhagavadgīta / Ṭi. Lakṣmaṇācāryulavāri yupanyāsamula saṅgraha sahitamu.- 2. kūrpu.- Cennapuri : Śaśilēkhā Mudrākṣaraśāla, 1915.

7, (1), 8, 272 p. ; 20 cm.

Record no. 675

శ్రీ

భగవద్గీత.

మఱియు భగవద్గీతోపన్యాస విద్వాన్

శ్రీమాన్ శతావధాని పండిట్

టి. లక్ష్మణాచార్యులవారి

యుపన్యాసముల సంగ్రహ

సహితము

(రెండవకూర్పు)

శశిలేఖా పత్రికాధిపతియు, వాల్మీకి రత్నములను గ్రంథకర్తయు
శ్రీవాల్మీకి రామాయణ ఆంధ్రవ్యాఖ్యాతయు నగు

గట్టుపల్లి - శేషాచార్యులచే

చెన్నపురి

శశిలేఖా ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది.

1915

వెల వి. సి. పి. సహా [illegible]



పీఠిక.

యుగాంతరములలో గొప్పగొప్ప యాగములు తపస్సుచేసి ప్రజలు మోక్షము బడయుచుండిరి. ఈకలియుగములో ప్రజలకు ఆయువు బుద్ధిమనోబలములు తక్కువగనుండుటచేత, భగవన్నామోచ్చారణద్వారా మోక్షము లభించునని చెప్పబడినది. మోక్షము నిచ్చుటకయి యేర్పడిన ఉపనిషత్తులు బ్రహ్మసూత్రము భగవద్గీత అనువానిలో భగవద్గీత మితజ్ఞులకును సుబోధమగు రీతిగ కరుణానిధి యగు గోపికావల్లభునిచే రచియింపబడినది. ఈభగవద్గీతకు శంకర,రామానుజ, మధ్వాచార్యులవారు భాష్యములువ్రాసిరి. పిమ్మట, ఒక్కొకమతములో జన్మించిన గొప్పవారు టీకలు టిప్పణములు వ్రాసి భాష్యార్థమును వ్యక్తపఱచిరి. ఇంత గ్రంథసామగ్రి యేర్పడినను, దాదాపుగ 20 సం॥ల క్రిందటివరకు భగవద్గీత యను పేరే చెన్నపురివారికి విశదము కాకుండెను. చెన్నపురి ప్రజల భాగ్యవశమున శతావధానులగు శ్రీమాన్ పండిట్ టి. లక్ష్మణాచార్యులు 20 సం॥ల నుండి చెన్నపురిలో ననేక ప్రదేశములలో మూడుమతముల భాష్యార్థములను దెలుపుచు భగవద్గీతను నుపన్యసించి స్త్రీలకు వైశ్యులకు శూద్రులకు సహా యీరహస్యార్థములు దెలిపిరి. పూర్వము శ్రీరామానుజాచార్యులవారు తిరుమంత్రమును వెదచల్లినటుల ఈకాలములో శ్రీలక్ష్మణాచార్యులవారు గీతార్థమును వెదచల్లిరి. శ్రీపండితులవారి గీతోపన్యాసములను రెండుసారులు విని, మననమున కుపయోగపడుటకై కొన్నిసంగతులు వ్రాసి యుంచుకొని, యీసంగతులను చిన్నచిన్న యుపన్యాసములుగ శశిలేఖ పత్రికలో ముద్రించితిని. ఈపత్రికను జదివిన నాసోదరీమణులు, యీ యుపన్యాసములను జేర్చి చిన్నపుస్తకముగ ముద్రించినచో మననమున కుపయోగించునని తెలిపినందున యీ చిన్నగ్రంథము ముద్రింపఁబడినది. దీనిలో లోపము లుండినచో నవి నావేయనియు, గుణమేదేని యుండెనేని యది శ్రీమాన్ పండితులవారిదే యనియు; నీగ్రంథమును జదివినవారు గ్రహించవలయును.

ఇట్లు
భక్తాంఘ్రిరేణువు,
గట్టుపల్లి నరసమ్మ.

శశిలేఖ పత్రిక ప్రకటన.

శశిలేఖ అను పేరుగల తెనుగుపత్రిక వారమునకు రెండుసార్లు అనఁగా ప్రతి మంగళవారము శుక్రవారము మాచే 22 సం॥లనుండి ప్రచురింపఁబడుచున్నది. ఇంత మంచి తెనుగు వార్తాపత్రిక తెనుగుజిల్లాలలో లేదని వివేకు లనేకులు మెచ్చుకొనుచున్నారు. దీనిలో ఇంగ్లాండు పార్లమెంటులో మనదేశమునుగురించిజరుగుచర్చలు, కాంగ్రెస్సు, దీని కనుబంధముగ కొన్ని సంవత్సరములనుండి జరుగుచుండు మహాసభల విషయములు, మనరాజధాని శాసననిర్మాణసభలో జరుగు ప్రశ్నలు, వానికి ఉత్తరములు, శాసనముల ఉత్పత్తినిగురించి శ్రీగవర్నరు మొదలగు మెంబర్లు చేయు ఉపన్యాసములు, జిల్లాసంఘముల చర్చలు, అయాఖండములలో జరుగుచుండు యుద్ధములు మొదలగువానితో సంబంధించిన టెలిగ్రాములు, ఆయాజిల్లాల స్థితిగతులను దెలుపు జాబులు, గ్రంథవిమర్శనలు, వ్యవసాయముతో సంబంధించిన విషయములు, హైకోర్టు, డిస్ట్రిక్టుకోర్టు మొదలగు న్యాయస్థానములలో పరిష్కరింపఁబడుచుండు ముఖ్యమైన దావాల తీర్పులు మొదలగు విషయములు ముద్రింపఁబడును.

దీనికి సం॥ చందా రు 4 లు, ఆరునెలలకు రు 2-0-0

ఆర్యనీతిమతబోధ గ్రంథములు.

వాల్మీకిరామాయణము అరుకాండలు యెడమవైపు పుటలలో శ్లోకములు, కుడివైపు పుటలలో ఆంధ్రతాత్పర్యముగ ముద్రింపబడినవి. కనుక, పారాయణమునకు, లేదా, కథను చదువుటకు అనుకూలముగ నుండును.

1.	బాలకాండ	రు	1	3	0
2.	అయోధ్యాకాండ	రు	2	5	0
3.	అరణ్యకాండ	రు	1	3	0
4.	కిష్కింధకాండ	రు	1	3	0
5.	సుందరకాండ	రు	1	4	0
6.	యుద్ధకాండ	రు	2	5	0
7.	రామానుజభాష్యముప్రకారము అర్థముగల భగవద్గీత	రు	0	10	0
8.	విరాటపర్వము	రు	1	4	0
9.	సభాపర్వము	రు	1	4	0
10.	రామకృష్ణపరమహంస జీవితము 610 ఉపదేశవాక్యములు		0	10	0
11.	వాల్మీకిరత్నములు	రు	1	3	0
12.	ఆంధ్రమహాభారతరత్నములు లఘుటీక సహా	రు	0	10	0
13.	సుందరకాండ వచనము		0	10	0
14.	ఆత్మబోధిక	రు	0	2	0
15.	ముకుందమాల	రు	0	6	0
16.	భాగవతసారము	రు	1	3	0

వీనిలో వి. పి. పోస్టుకర్చులు చేరియున్నవి. వీరికివ్రాసి తెప్పించుకొనవచ్చును.

గట్టుపల్లి - శేషాచార్యులు.

శశిలేఖా పత్రికాధిపతి, తంబునాయకవీధి 2 నెంబరు, జార్జిటవున్, మదరాసు.

శ్రీకృష్ణాయనమః

శ్రీకృష్ణాష్టోత్తర శతనామస్తోత్రమ్.

శ్రీకృష్ణః కమలానాథో వాసుదేవ స్సనాతనః ।
వసుదేవాత్మజః పుణ్యో లీలామానుషవిగ్రహః ॥ ౧
శ్రీవత్సకౌస్తుభధరో యశోదావత్సలో హరిః ।
చతుర్భుజాత్తచక్రాసిగదాశంఖాద్యుదాయుధః ॥ ౨
దేవకీనందన శ్శ్రీశో నందగోపప్రియాత్మజః ।
యమునావేగసంహారీ బలభద్రప్రియానుజః ॥ ౩
పూతనాజీవితహర శ్శకటాసురభంజనః ।
నందవ్రజజనానందీ సచ్చిదానందవిగ్రహః ॥ ౪
నవనీతవిలిప్తాంగో నవనీతనటోఽనఘః ।
నవనీతనవాహారో ముచికుందప్రసాదకః ॥ ౫
షోడశస్త్రీసహస్రేశ స్త్రిభంగీ మధురాకృతిః ।
శుకవాగమృతాబ్ధీందుర్గోవిందో యోగినాంపతిః ॥ ౬
వత్సవాటచరోఽనంతో ధేనుకాసురభంజనః ।
తృణీకృతతృణావర్తో యమళార్జునభంజనః ॥ ౭
ఉత్తాలతాలభేత్తా చ తమాలశ్యామలాకృతిః ।
గోపగోపీశ్వరో యోగీ కోటిసూర్యసమప్రభః ॥ ౮
ఇళాపతిః పరంజ్యోతి ర్యాదవేంద్రో యదూద్వహః ।
వనమాలీ పీతవాసాః పారిజాతాపహారకః ॥ ౯
గోవర్ధనాచలోద్ధర్తా గోపాల స్సర్వపాలకః ।
అజో నిరంజనః కామజనకః కంజలోచనః ॥ ౧౦
మధుహా మధురానాథో ద్వారకానాయకో బలీ ।
బృందావనాంతసంచారీ తులసీదామభూషణః ॥ ౧౧
శ్యమంతకమణేర్హర్తా నరనారాయణాకృతిః ।
కుబ్జాకృష్టాంబరధరో మాయీ పరమపూరుషః ॥ ౧౨
ముష్టికాసురచాణూర మల్లయుద్ధవిశారదః ।
సంసారవైరి కంసారి ర్మురారి ర్నరకాంతకః ॥ ౧౩
అనాదిబ్రహ్మచారీచ కృష్ణావ్యసనకర్శకః ॥
శిశుపాలశిరశ్ఛేత్తా దుర్యోధన కులాంతకః ॥ ౧౪

విదురాక్రూరవరదో విశ్వరూపప్రదర్శకః ।
సత్యవాక్ సత్యసంకల్ప స్సత్యభామారతో జయీ ॥ ౧౫
సుభద్రాపూర్వజో విష్ణు ర్భీష్మముక్తిప్రదాయకః ।
జగద్గురు ర్జగన్నాథో వేణునాదవిశారదః ॥ ౧౬
వృషభాసురవిధ్వంసీ బాణాసురకరాంతకః ।
యుధిష్ఠిరప్రతిష్ఠాతా బర్హిబర్హావతంసకః ॥ ౧౭
పార్థసారథి రవ్యక్తో గీతామృతమహోదధిః ।
కాళీయఫణిమాణిక్య రంజిత శ్రీపదాంబుజః ॥ ౧౮
దామోదరో యజ్ఞభోక్తా దానవేంద్రవినాశకః ।
నారాయణః పరబ్రహ్మ పన్నగాశనవాహనః ॥ ౧౯
జలక్రీడాసమాసక్త గోపీవస్త్రాపహారకః ।
పుణ్యశ్లోక స్తీర్థపాదో వేదవేద్యో దయానిధిః ॥ ౨౦
సర్వతీర్థాత్మక స్సర్వగ్రహరూపీ పరాత్పరః ।
ఏవం శ్రీకృష్ణదేవస్య నామ్నా మష్టోత్తరంశతమ్ ॥ ౨౧
కృష్ణనామామృతంనామ పరమానందదాయకమ్ ।
అత్యుపద్రవదోషఘ్నం పరమాయుష్యవర్ధనమ్ ॥ ౨౨

ఇతి శ్రీకృష్ణాష్టోత్తర శతనామావళి
సమాప్తా.

శ్రీకృష్ణపరమాత్మనేనమః.

శ్రీమద్గీతాభాష్యకాలక్షేపారంభే స్వస్వసంప్రదాయానుసారేణగురుపరంపరానుసంధాన పూర్వక మనుసంధేయశ్లోకాః.

సప్యజ్ఞానైకయకలాపేన మహతా భారతేనచ ।
ఉపబృంహితవేదాయ నమోవ్యాసాయవిష్ణవే ॥ ౧
సారథ్య మర్జునస్యాదౌ కుర్వన్ గీతామృతం దదౌ ।
లోకత్రయోపకారాయ తస్మై కృష్ణాత్మనేనమః ॥ ౨
ప్రపన్నపారిజాతాయ వేత్రతోత్రైకపాణయే ।
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః ॥ ౩

నిరకోమల నిపిష్టితాత్మముద్రః పరికలితోన్నత బర్హిబర్హభూషః ।
ఇతరకరగృహీతవేత్రతోత్రో మమహృదిసన్నిధి మాతనోతు శౌరిః ॥ ౪
ఆనీక్రీకృత్యాకమపిచరణం జానునైకేన తిష్ఠన్ ।
పశ్చాత్పార్థమ్ ప్రణయరసజుషా చక్షుషా వేక్షమాణః ॥ ౫
సవ్యే తోత్రం కరసరసిజే దక్షిణే జ్ఞానముద్రాం ।
మాణిక్యాభో రథమధివసన్ పాతు నస్సూతవేషః ॥ ౬
కృష్ణం కమలపత్రాక్షం పుణ్యశ్రవణకీర్తనమ్ ।
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిమ్ ॥ ౭
కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞానముద్రాయ యోగినే ।
నాథాయ రుక్మిణీశాయ నమో వేదాంతవేదినే ॥ ౮

శ్రీకృష్ణపరమాత్మనేనమః.

శ్రీభగవద్గీతామాహాత్మ్యమ్.

గీతాశాస్త్ర మిదం పుణ్యం యః పఠేత్ ప్రయతః పుమాన్ ।
విష్ణోః పద మవాప్నోతి భయశోకాదివర్జితః ॥ ౧
గీతాధ్యయనశీలస్య ప్రాణాయామపరస్యచ ।
నైవ సంతిహి పాపాని పూర్వజన్మకృతానిచ ॥ ౨
మలనిర్మోచనం పుంసాం జలస్నానం దినేదినే ।
సకృద్గీతాంభసి స్నానం సంసారమలనాశనమ్ ॥ ౩
గీతాసుగీతాకర్తవ్యా కి మన్యైః శాస్త్రసంగ్రహైః ।
యాస్వయం పద్మనాభస్య ముఖపద్మా ద్వినిస్సృతా ॥ ౪
భారతామృతసర్వస్వం విష్ణో ర్వక్త్రా ద్వినిస్సృతమ్ ।
గీతాగంగోదకం పీత్వా పునర్జన్మ నవిద్యతే ॥ ౫
సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః ।
పార్థో వత్స స్సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ ॥ ౬
ఏకంశాస్త్రం దేవకీపుత్రగీత మేకో దేవో దేవకీపుత్రఏవ ।
ఏకోమంత్ర స్తస్యనామానియాని కర్మాప్యేకం తస్యదేవస్యసేవా ॥ ౭

శ్రీకృష్ణాయనమః.

ఓమ్॥ అస్యశ్రీభగవద్గీతా మహామంత్రస్య॥

భగవా న్వేదవ్యాసఋషిః॥

అనుష్టుప్ ఛన్దః॥

శ్రీకృష్ణపరమాత్మా దేవతా॥

అశోచ్యానన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాంశ్చభాషసే ఇతిబీజమ్॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజేతి శక్తిః॥

అహంత్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామిమాశుచ ఇతికీలకమ్॥

నైనంఛిన్దన్తిశస్త్రాణి నైనందహతిపావక ఇత్యఙ్గుష్ఠాభ్యాంనమః॥

నచైనం క్లేదయన్త్యాపో నశోషయతిమారుత ఇతితర్జనీభ్యాంనమః॥

అచ్ఛేద్యోయమదాహ్యోయమక్లేద్యోశోష్యఏవచేతిమధ్యమాభ్యాంనమః॥

నిత్యస్సర్వగతఃస్థాణు రచలోయంసనాతనః ఇత్యనామికాభ్యాంనమః॥

పశ్యమేపార్థరూపాణి శతశోథసహస్రశ ఇతి కనిష్ఠికాభ్యాంనమః॥

నానావిధానిదివ్యాని నానావర్ణాకృతీనిచేతికరతలకరపృష్ఠాభ్యాంనమః॥

ఇతి కరన్యాసః.

అథ హృదయాదిన్యాసః.

నైనంఛిన్దన్తిశస్త్రాణి నైనం దహతిపావక ఇతి హృదయాయనమః॥

నచైనంక్లేదయన్త్యాపో నశోషయతిమారుత ఇతిశిరసేస్వాహా॥

అచ్ఛేద్యోయమదాహ్యోయ మక్లేద్యోశోష్యఏవచేతిశిఖాయైవౌషట్॥

నిత్యస్సర్వగతఃస్థాణు రచలోయంసనాతన ఇతి కవచాయహుమ్॥

పశ్యమేపార్థరూపాణి శతశోథసహస్రశ ఇతినేత్రత్రయాయవౌషట్॥

నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచే త్యస్త్రాయఫట్॥

శ్రీకృష్ణప్రీత్యర్థే పాఠే వినియోగః॥

శ్రీమాన్ పండిట్ శతావధాని
తిరువాది - లక్ష్మణాచార్యులవారి జీవచరిత్ర సంగ్రహము.

తలిదండ్రులు, జననము.

దాదాపు ౫౦ సం॥లనుండి చెన్నపురిలో భగవద్గీత, రామాయణము, భాగవతము, భారతము, హరివంశము యిత్యాది గ్రంథములను నుపన్యసించుచు, భగవత్కథాకాలక్షేపములు సలుపుచు, మహాజనులకు నీతి మత వేదాంతోపదేశము చేయుచుండు శ్రీమాన్ శతావధాని పండిట్ తిరువాది లక్ష్మణాచార్యులవారు నళసం॥ జ్యేష్ఠమాసములో తంజావూరు సమీపమున కావేరితీరమున శ్రీపంచనదీక్షేత్ర మను తిరువాదిలో జన్మించిరి. సకలపురాణ శాస్త్రపారీణు లగు శ్రీకృష్ణాచార్యులు వీరి తండ్రి. వీరితల్లి పేరు భాగీరథమ్మ. ఆమె పరమసాధ్వి. స్త్రీలకు గ్రంథములలోఁ దెలుపఁబడిన సద్గుణసంపద యంతయు

ఉపనయనము, వివాహము, విద్యాభ్యాసము.

నీమెయందు మూర్తీభవించి యుండెను. శ్రీపండితులకు తిరుపతిలో శ్రీవేంకటేశ్వరుని సన్నిధిలో ౭వ సం॥లో నుపనయనము, ౯వ సం॥లో వివాహము జరిగినవి. వివాహమైన ౬ నెలలకు వీరికి మాతృవియోగము సంభవించినది. మధ్వులలో సాధారణముగ శాస్త్రాభ్యాసము వాడుక. వేదాధ్యయనము సకృతు. వీరివంశమున కుపాధ్యాయవృత్తి కలదు. ఈవృత్తికి నుపయుక్తమైన మంత్రభాగము వీరికి నేర్పి, కావ్యాదులను జదివించుటకు వీరితండ్రిగారు ప్రారంభించిరి. వీరియన్నగారు గొప్పపండితులుగ నుండిరి. మనపండితులకు వేదాభ్యాసము రాదనియు, సాధారణముగ మధ్వులకు వేదాభ్యాసము పట్టదనియు, వీరియన్నగారు వీరితండ్రికిఁ దెలిపి, మనపండితులను కావ్యాభ్యాసమునకే తీసికొనిపోయిరి. ఉపాధ్యాయవృత్తికి వలసిన మంత్రములు మనపండితులకు బాగుగ వచ్చినందు

వేదాధ్యయనము

న, వీరి యుపాధ్యాయులు వీరికి వేదాధ్యయనము బాగుగ నలవడుననియుఁ, గనుక నిలుపక, వీరి కధ్యయనము చెప్పించవలయుననియు వీరితండ్రికిఁ దెలిపిరి. ఈయుపాధ్యాయులకు వీరికి వేదము పూర్తిగఁ జెప్పుటకు యోగ్యతలేకుండెను. వీరితండ్రికిని నన్నకును శాస్త్రపరిచయమే కాని అధ్యయనము తెలియకుండెను. ఇటు లుండఁగా, నొక అయ్యవ బ్రాహ్మణుఁ డాయూరికి సబ్ మేజస్ట్రేటుగవచ్చిరి. ఇతని తమ్ముఁడు వేదములో నిపుణుఁడు. ఘనాంతము నేర్చినవాఁడు. ఇతఁ డన్నతోడ నీయూరికివచ్చి చేరిరి. మన పండితులవారి తండ్రిగారి యభిప్రాయమునకుఁ దగినటుల వీరి కధ్యయనము చెప్పుటకు హఠాత్తుగ నుపాధ్యాయుఁడు లభించెను. ఈసబ్ మేజస్ట్రేటు తమ్ముఁడు ముత్తుఘనపాఠి యీగ్రామములో నుండువారి కధ్యయనము చెప్పుటకు గోరియుండిరి. ఈసంగతి విని ౧౦౦ మంది యధ్యయనము చేయుటకు వచ్చి చేరిరి. ఆఱుమాసము లధ్యయనము కొల్లలుగ జరుగుచుండినను, మనపండితులను వీరితండ్రి యచటికిఁ బంపక నే పోయిరి. పిదప, వీరితండ్రి

వీరి ధారణాశక్తి

గారు వీరిని నీవేదపాఠశాలలోఁజేర్చిరి. ఒకరాత్రి సుమారు ౩౪ గంటలకు ఉపాధ్యాయులు సంతచెప్పుచుండఁగాఁ, బై వాక్యము వారికి స్ఫురింపకపోయెను. చీకటిలో గ్రంథము నుజూచుటకు వీలుపడక యుపాధ్యాయులు చింతించుచుండఁగా, మన పండితులవారు ౫,౬ సార్లే సంతచెప్పుకొనినవారై యుండియు, ఉపాధ్యాయులకు స్ఫురించని 'ప్రాణా వైధవిత్రాణి' అనువాక్యమును నెత్తియిచ్చిరి. ఇందు కుపాధ్యాయులు మిగుల సంతోషించి, యాచీకటిలోవచ్చి మన పండితులవారిని గౌగిలించుకొని యానందబాష్పములు విడిచి, వీరిధారణాశక్తికి మిగుల నాశ్చర్యపడిరి. ఈవాక్యము మనపండితులు చెప్పినపుడు వీరి తండ్రి యచటనే యుండిరి. అపు డుపాధ్యాయులు సంతోషించి, మన పండితులను, ౧౫౦

ప్రత్యేకముగ అధ్యయనము చెప్పుట.

మందిలో విద్యచెప్పుట తగదని, వీరిని వారియింటికిఁ బిలుచుకొనిపోయి ప్రత్యేకముగ నధ్యయనము చెప్పి, వీరి జన్మాంతర సంస్కారమువల్ల ౪,౫ సంతలకే యీగొప్పవిద్యల లభించుచున్నదనియు, నీయధ్యయనము నిమిత్తమాత్రమనియుఁ జెప్పిరి. ౧౨సం॥లలో నేర్చుకొనవలసిన ఘనాంతవిద్య ౬౪సం॥లలో నసఁగా వీరి ౯,౧౦,౧౧,౧౨ సం॥లలోవీరికి సంపూర్ణముగ లభించినది. అనఁగా ౧౨సం॥లకు వీరికిఘనాంతాధ్యయనము సంపూర్ణముగ లభించినది. ఆకాలములో మధ్యార్జునక్షేత్రములో రాజఘనపాఠియను గొప్పపండితులుండిరి. వీరుఘనపాఠులకు రాజనందగియుండిరి. వీరివంటిఘనపాఠి బ్రహ్మసృష్టిలోనే లేరనవచ్చును. వీరుపుదుకోటసంస్థానములోనవరాత్రిసభలో వేదవిద్యాపరీక్షకులుగనుండిరి. వీరు పుదుకోటకుఁబోవుచుఁ దిరువాదికి వచ్చిరి. మనపండితులతండ్రిగారు వీరిని నాగొప్పపండితునివద్దకుఁ బిలుచుకొనిపోయిరి. ఈగొప్పపండితులు మనలక్ష్మణాచార్యులవారిని వేదములోఁ బరీక్షించిరి. ఈరాజఘనపాఠితల్లి మీనాంబగారు, మైసూరిలో నాస్థానపండితులుగను మహాపండితులుగనుండిన రామశేషశాస్త్రులవారికూతురు. అధ్యయనములో వీరికి గల పాండిత్యము అద్వితీయము. వీరికూతు రగుటంజేసి యీమీనాంబగారికి గొప్పగ వే

గొప్పఘనపాఠి వీరిని మెచ్చుకొనుట.

దములో శ్రుతపాండిత్యము లభించియుండెను. ఈమెపుత్రుడైన రాజఘనపాఠి మనలక్ష్మణాచార్యులపాండిత్యమునకు మిగుల సంతోషించి వారితల్లిని బిలిచి యిటు లనిరి— ‘‘అమ్మా! ప్రపంచములో నాకొడుకుకు సమానుండగు ఘనపాఠి లేడని గర్వపడుచుంటివే. ఆగర్వమునకు నేఁడిచట భంగము గలిగినది’’ అనిచెప్పిరి. ఈమాట విని మీనాంబగారు మిగుల సంతోషించి మన పని లక్ష్మణాచార్యులవారిని గౌగిలించుకొని సంతోషించి దీవించిరి. రాజఘనపాఠి మనపండితులను పుదుకోటసభకుఁ బిలుచుకొనిపోవుటకుఁ గోరిరి. పరమబాల్యుఁ డగుటచేత రాజదృష్టి తగులునని భయపడి, పైసం॥లోఁ బంపున

టుల వీరితండ్రి రాజఘనపాఠికి సమాధానముచెప్పి పంపిరి. మఱుసటి సం॥లో ననఁగా, ప్రజోత్పత్తి సం॥లో రాజఘనపాఠిగారు వచ్చి మన పనియాచార్యులవారిని పుదుకోట సభకుఁ బిలుచుకొనిపోయిరి. పుదుకోటలో వచ్చినపండితులను నర్ధగంట, పావుగంట పరీక్షించుట వాడుకయైనను, మనలక్ష్మణాచార్యులను నాలుగుదినములు పరీక్షించిరి. ఈపరీక్షలో నొకసంగతిలోనైనను తప్పక బదులుచెప్పిరి. ఈపరీక్షకు చెంగల్పట్టు జిల్లాలో పుల్లిపాకం-వెంకటాచార్యులను ౭౫ సం॥ల గొప్పఘనపాఠియు వచ్చియుండిరి. ఈపుదుకోటలో దానాధికారి, మఱికొందఱు పండితులు శ్రీవైష్ణవు లగుటచే, నీవెంకటాచార్యులవారిని మిగుల మెచ్చుకొని వీరికే గొప్పగ మర్యాదచేయుటకు యత్నించిరి. పిదప, రాజఘనపాఠి పరీక్ష జరిపినపు డీయాచార్యులవారు ఒకసంగతిలోఁదప్పిపోయిరి. ఆఱుసార్లు అవకాశ మిచ్చినను బదులు చెప్పలేకపోయిరి. ఇటుల వీరు తప్పినసంగతిని మనపండి

పుదుకోట సంస్థానములో గొప్పగౌరవము.

తులవారనాయాసముగఁ దెలిపిరి. అపుడు రాజఘనపాఠి వారి ౩-వ స్థానమును మనపండితుల కిచ్చిరి. వారునాలవవారైరి. ఇందు కందఱు సంతోషించిరి. అయితే, తుదకు సంభావన నిచ్చుటలో నీవేంకటాచార్యులకును మన లక్ష్మణాచార్యులకును సరిసమానముగ బహుమానమిచ్చిరి. పుదుకోటరాజు దినదినము సభలోజరిగిన విశేషముల నతనిభార్యకుఁ దెలుపుచుండెను. కడపటిదినము, రాజఘనపాఠికంటె గొప్పవాఁ డనిపించుకొనిన యీ మనబాలపండితుని కేమిబహుమాన మిచ్చితిరని రాజుభార్య రాజునడిగిరి. అందఱికిపలెనే

రాజు, రాణి వీరిని గౌరవించుట.

బహుమాన మిచ్చినటుల రాజుచెప్పఁగా, రాణిగారు చింతించి మనలక్ష్మణాచార్యులను బిలిపించుకొని వీరికి తోడా, శాలువలు, వస్త్రములు హెచ్చుగ బహుమాన మిచ్చిరి. ఈ తోడాను రాజు, రాణి యిద్దఱు పట్టుకొని మనయాచార్యులచేతికి వేసిరి. పిదప రాణి ‘‘నీకుఁ దల్లి యున్నారా?’’యని యడిగిరి. అదివఱకు మనయాచార్యులవారికిఁ దల్లి కాలముచేసి యుండియు నీసంగతి తెలుపుట కాలస్యముచేసిరి. ఇట్టియాలస్యమునకుఁ గారణమేమని రాణిగా రడుగగా శ్రీలక్ష్మణాచార్యులవా రిటు లనిరి. ‘‘నన్ను గనినతల్లి కాలముచేసినను, బోషించుతల్లి మీరుండఁగాఁ దల్లి లేదని చెప్పుటకు నోరాడలే’’దని బదులు చెప్పిరి. ఇటుల చమత్కారముగ బదులుచెప్పినందుకు రాణిగారు మనబాలపండితులను మిగుల మెచ్చుకొనిరి. అదిమొదలు వీరి కీయాస్థానములో ప్రతి సం॥బహుమానము

శాస్త్రాభ్యాసము.

జరుగుచుండెను. పిదప కావ్య, చంపు, నాటకములు, వ్యాకరణము, తర్కము, వేదాంతము, ఆయావిషయములను బాగుగ నేర్చినపండితులవద్ద వీరు బాగుగ నేర్చుకొనిరి. ఈరీతిగ వీరివిద్యాభ్యాసము ౨౫ సం॥ల వయసులో ముగిసినది. ఘనాంతము నేర్చినపిదప, నితరుల

యుపదేశము లేక, వారిబుద్ధికుశలతను నుపయోగించి వేదలక్షణమును నేర్చుకొనిరి. వీరికి ౨౭వ సం॥ మగు ప్రమాది సం॥లో చెన్నపురి వేదవేదాంతవర్ధనిసభవారు వీరిని వేదము, వ్యాకరణము, అలంకారశాస్త్రములోఁ బరీక్షకులుగ నేమించిరి. అప్పుడీసభలో వీరిని బండితులు పరీక్షించి, వీరికి పుదుకోటవారిచ్చిన తోడాలో నవరత్నములు పొదిగినవీరఘం

వేదవేదాంత వర్ధనిసభ వీరిని గౌరవించుట.

టామణిని జేర్చి బహుమాన మిచ్చిరి. ఈసభలో సర్ టి. ముత్తుస్వామిఅయ్యరు, మె.పి. చెంచలరావు, మె. టి. వెంకాస్వామిరావు మొదలగు గొప్పవారనేకులుండిరి. ఈసభకు వచ్చుటకు మునుపు వీరికి వేదములో వర్ణక్రమ మను భాగము తెలియకుండెను. మాయవరములో నొకఁడు మాలతీమాధవనాటకమును దెచ్చి పాఠముచెప్పవలయునని కోరెను. ఈ పుస్తకమును విప్పిచూడఁగాఁ, గడపట దీనిలో మనయాచార్యులకు వలసిన వేదవర్ణక్రమము సమగ్రముగ వ్రాయఁబడియుండెను. దీని వీరుపుచ్చుకొని, యొక వారములోఁ గంఠపాఠము చేసి, వేదవేదాంతసభకు వచ్చి, ౨౦ మంది పండితులకు బదులు చెప్పి, వారిని మెప్పించిరి. ఈవేదవర్ణక్రమ పుస్తకమును నీశ్వరుఁడే యిప్పించి మన పండితులకుసహాయము చేసిరని చెప్పవచ్చును.

తంజావూరు సభలో మర్యాద.

ఆసమయములోనే, తంజావూరులో జరిగిన స్కాంధషష్టి పండితసభలో నలంకారములోను, వేదములోను, బరీక్షకులుగ శ్రీవారు నేమింపబడిరి. అళిసూరు-సింగరాచార్యులను శ్రీవైష్ణవఘనపాఠి యీసభకు వచ్చిరి. ఇతఁడు వృద్ధుగనుండుటచేత, యువానుఁడగు మనయాచార్యులితని బరీక్షించుట తగదని యచటి వైష్ణవులు వివాదమేర్పఱచిరి. తంజావూరు రాజాగారిందుకు సమ్మతించక, యువానుఁడైనను బరీక్షకుఁడు వయసుచెల్లిన విద్యార్థిని బరీక్షింపవచ్చునని తీర్మానించిరి. వీరికి ఘనాంతముమాత్రమే వచ్చుననియు, వర్ణక్రమము తెలియదనియు, వీరివర్ణక్రమము అంగీకరించుటకు వీలుపడదనియు లక్ష్మణాచార్యులనిరి. అప్పుడాసభలో నుండిన యయ్యాగాన్లు కుట్రచేసి యీయయ్యంగారికి వర్ణక్రమము వచ్చుననియు, లక్ష్మణాచార్యులకే వర్ణక్రమము తెలియదనియు, రాజాగారికిఁ దెలిపిరి. కనుక, పండితులందఱుచేరి మనయాచార్యులవారిని వేదములోఁ బరీక్షించిరి. అందఱికిని వీరు సమాధానముచెప్పి మెప్పించిరి. పిదప, నా సింగరాచార్యులవారికి వర్ణక్రమమే తెలియదని శ్రీవైష్ణవపండితులే తీర్మానించి, మనలక్ష్మణాచార్యుల పాండిత్యమును మెచ్చుకొనిరి. వేదరహస్యము మనలక్ష్మణాచార్యులకువలె నింకొకరికి బోధపడలేదనియీ పండితులుమనయాచార్యులవారికి సర్టిఫికేట్ వ్రానియిచ్చిరి. సభాధ్యక్షులు వర్ణక్రమదర్పణమును జూడకయే యీసభకువచ్చినసింగరాచార్యులవారినిఖండించిరి. ఈసింగరాచార్యులు రాజసభలో వేదములో సప్తావధానము చేయుదునటుల చెప్పిరి. ఈసంగతిని రాజు మనపం

డితులకు నడుగఁగా, మొత్తముమీఁద శతావధానముచేయునటుల చెప్పిరి. అంతట యీ

శతావధానములు చేయుట.

ప్రశంస నిలిచిపోయినది. పిమ్మట, మనపండితులవారు తిరువాదిలో నూర్గురిని నేర్పఱచుకొని శతావధానముచేయుట కుపక్రమించిరి. ఇది తప్పక జరిగినది. పిదప, కుంభకోణములో రాయిబహదర్ టి. గోపాలరావుగారు, బి.ఎ., అగ్రాసనాధిపతిగ నుండు సభలోను, తిరువాదిలో స్వామిసన్నిధిలో గొప్పవిద్వత్ సభలోను శ్రీలక్ష్మణాచార్యులవారు శతావధానముచేసిరి. ఈరెండుసభలవారు శ్రీపండితులవారికి గొప్పసన్మానము యోగ్యతా

శ్రీవానమామలస్వామి వీరిని గౌరవించుట.

పత్రికలిచ్చిరి. ఇంకొక సం॥లో మనయాచార్యులవారు తిరువల్లిక్కేణివేదవేదాంతసభకు బరీక్షకులుగ వచ్చిరి. అపుడు తంజావూరులో భంగపడిన అ. సింగరాచార్యులవారువచ్చి వేదవర్ణక్రమములో తనపక్షే సరియని, లక్ష్మణాచార్యులపక్షే సరికాదని వివాదమునేర్పఱచెను. అపుడీసభకు ప్రెసిడెంటుగ నుండిన బాంకి పెద్ద సింగరాచార్యులవారా రాయాచార్యులను, మనపండితులను, నపుడు తిరువల్లిక్కేణికి వచ్చియుండిన యధ్యయనవేత్తలను, వానమామలస్వామిసన్నిధికిఁ బిలుచుకొనిపోయిరి. ఈస్వామివారు వీరిద్దఱినినీ వేదవర్ణక్రమములో మూఁడుదినములు పరీక్షించి, అ. సింగరాచార్యులవారికీవర్ణక్రమపద్ధతే తెలియదని పరిష్కారముగఁ జెప్పి, మనయాచార్యులవారిని మిగుల శ్లాఘించిరి. అపుడే,

మూఁడవసారి శతావధానము చేయుట.

తిరువల్లిక్కేణిలో దవనోత్సవబంగాళాలో దివాన్‌బహదర్ రఘునాథరావుగారియగ్రాసనాధిపత్యముక్రింద మన లక్ష్మణాచార్యులవారతి విచిత్రముగ శతావధానము జరిపిరి. ఇందుకు మెచ్చి యీసభవారు రు ౧౦౦౦ లు, నవరత్నముల తోడాలు, బహుమాన మిచ్చిరి. ఈశతావధాన ప్రక్రియ, రయిల్‌వే స్టేషనులో టిక్కెట్ మేస్త్రియ అయా ఊరనుండి అయాయూరి టికెట్ అనాయాసముగ వెత్తి యిచ్చునటు లుండిన దని దివాన్ బహదర్ రఘునాథరావుగా రుపన్యసించిరి.

స్త్రీ పునర్వివాహ ఖండనము.

ఒకసారి, ఉత్తరాదిమఠముస్వామి, పునర్వివాహ మశాస్త్రీయమని స్థాపించుటకు చెన్నపురికివచ్చి రెండువేల విద్వాంసులసభను గూర్చిరి. ఈసభలో నీవాదము విశేషముగ జరిగినది. ఒకనాఁడే పండితు లేమి చెప్పిరని విచారించవలసినపుడు మనయాచార్యులవారు ౨౦, ౩౦ మంది పండితులు రెండు, మూఁడు దినములు చేసిన యుపన్యాసములను

ఉత్తరాదిమఠము స్వామి వీరిని గౌరవించుట.

పూసగుచ్చినటుల ౭ గంటలలోఁ దెలిపిరి. ఇందుకు స్వాములవారు మిగుల సంతోషించి యీసభను జరుపుటలో వీరిని దన సన్నిధానములోనే యుంచుకొని గౌరవించిరి. మఱి

యను, మనయాచార్యులవారు విధవా వివాహఖండనము అను గ్రంథము వ్రాసి శ్రీస్వామివారికి అర్పించిరి. ఇందుకు సంతోషించి, శ్రీస్వామివారు మనయాచార్యులవారికి పల్లకి, కరవేత్రము(చేతికఱ్ఱ), కరదీపము, ఛత్రము, చామరము, అస్త్రాగిరి, మొదలగు బిరుదులు యిప్పించిరి. అనఁగా, వారు ధరించిన కాషాయవస్త్ర మొకటితప్ప వారికిఁ గల బిరుదుల నన్నిటిని మన లక్ష్మణాచార్యులవారి కిప్పించి, వీరిని విశేషముగ గౌరవించిరి. అప్పుడు మన యాచార్యులవారి వయసు ౨౫ సం||లు.

తిరువాడి సంస్కృత పాఠశాల.

ఆకాలములో, తిరువాడిలో నొకసంస్కృతశాస్త్రపాఠశాల లోకల్ ఫండువారి విచారణలో నుండెను. తగినయుపాధ్యాయులు లేక యిది క్షీణించుచుండెను. ఆపుడు తంజావూరు కలక్టరుగనుండిన మె. ఇ. గిబ్సన్ మనపండితులవారియోగ్యతను విని వీరిని నీకాలేజికి హెడ్ మేస్టరుగ నేమించిరి. జీతము రు ౪౦లు. ఈపాఠశాలను శ్రీపండితులవారు బాగుగఁ బరిపాలించినందు కాడివిజన్ ఇన్స్పెక్టరు మె. మన్రో మిగుల సం

లార్డు కానిమారా గవర్నరు వీరిని గౌరవించుట.

తోషించిరి. ఆసంధిలోనే చెన్నపురిగవర్నరు లార్డు కానిమారా తంజావూరునఁ బోయి యుండినపుడు మనపండితులు అనేకశ్లోకములు వ్రాసి, గవర్నరుగారిని శ్లాఘించిరి. గవర్నరుగారు పండితుల పాండిత్యమునుగురించి యర్థగంట యుపన్యసించి, వీరిని నేత్రస్థానముగ నుంచుకొని కాపాడవలయునని శ్రీగవర్నరుగారు కలక్టరుగారికి శిఫారసు చేసిరి. పిదప, వీరికి ముందు తిరువాడి పాఠశాల హెడ్ మేస్టర్ చేసిన అపీలును కొట్టివేసి, మనపండితులకీపాఠశాల హెడ్ మేస్టరు పనిని స్థిరముగ నిచ్చిరి. ఈరీతిగ మనపండితులవారిని శ్రీగవర్నరుగారు గొప్పగ సన్మానించిరి. వీరిపాండిత్య పటిమకు అచ్చెరువందిరి.

ఈపాఠశాలలో టీచరుగనుండిన కాలములో వీరికి నుద్యోగస్థులతో విశేషముగఁ బరిచయము గలిగినది. పండితులవారు వీరిపాండిత్యమును నుపయోగించి హరికథచేయవలయునని వీరిని నాయుద్యోగీయులందఱును బ్రోత్సాహపఱచిరి. ఆదిమొదలు, శ్రీవారు

హరికథలు చేయుట.

అప్పటప్పుడింటిలోనే హరికథలు చేయుచుండిరి. అపుడు వీరితండ్రిగారు ఉండిరి. వీరికథలను విని యీరీతిగఁ గథలు చెప్పుచమత్కారమును వృద్ధిచేసికొనవలయునని మనయాచార్యులవారి కుత్తరువు యిచ్చిరి. ఈపాఠశాలపనిలో నుండునపుడు పండితులవారికిఁ బితృవియోగము సంభవించినది. ఆసమయములో 3. నెలలు సెలవుపుచ్చుకొని, తిరుపతికిఁ బో

చెన్నపురి చేరుట.

యి స్వామిదర్శనము చేసికొని, చెన్నపురికి వచ్చిరి. తిరువల్లిక్కేణిలో పురాణము కాలక్షేపములు జరుగుచుండెను. తిరువల్లిక్కేణిలోనుండిన గొప్పవారు వీరిని నిచటనే యుండ

వలయునని మిగులఁ గోరినందున, వీరప్పటప్పుడు సెలవుపుచ్చుకొని, తుదకు రాజీనామా యిచ్చి తిరువల్లిక్కేణిలోనే స్థిరవాస మేర్పఱచుకొనిరి. పురాణము, కాలక్షేపములు చెప్పుటలో మధ్యమధ్య గీతాశ్లోకములను విచిత్రముగ నర్థము చెప్పుచుండుట కనేకులు సంతోషించి, ప్రత్యేకముగ గీతను నుపన్యసించవలయునని కోరిరి. ఈరీతిగ కాలక్షేపములు చె

శ్రీవైష్ణవగ్రంథములతో పరిచయము.

ప్పుటలో శ్రీవైష్ణవులగు శ్రోతల కనుకూలముగ నుండుటకై వీరు ద్రావిడప్రబంధమును, భాష్యాదులను నభ్యసించి యుపన్యసించుచు, నయినను నీయుపన్యాసములు, అర్థవిచారము, సంప్రదాయానుకూలముగ నుండునో లేవోయని శంకించుచుండఁగా, నొకనాటిరాత్రి ౧౨ గంటలకు ముందుగ నమ్మాళ్వారు, పిదప, ఉడయవరుల స్వప్నములో నగుపడి "నమ్ముడైయ ద్రావిడప్రబంధంగళై నీర్ ధైర్యమాయ్ ప్రవచనం పణ్ణలామ్. నామ్ పక్కత్తిల్ నిన్ఱు సహత్తివెప్పోమ్" అని చెప్పినటుల స్వప్నములో మనపండితులకు విశదమైనది. ఆదిమొదలు వీరికి ద్రావిడప్రబంధము, భాష్యములాదిగాఁగల సంస్కృతగ్రంథములు పండువచ్చి ఆజ్ఞచేత నిడినటుల యర్థమగుచున్నవి. ఇపుడు తెంగల వడగల సాంప్రదాయరహస్యములు మనలక్ష్మణాచార్యులకు బోధపడినటుల శ్రీవైష్ణవ స్వాములకును బోధపడలేదని బాగుగఁ జెప్పవచ్చును. ఉడయవరులవద్ద భాష్యాదిగ్రంథములను బాల్యముచదివినటులను, ఉడయవరులు వీరికిఁ బాఠము చెప్పినటులను వీరికి స్ఫురించినది.

చెన్నపురిలోను, నితరజిల్లాలలోను గీతా కాలక్షేపములు చెప్పుట.

చెన్నపురిలో కాలక్షేపములు జరుగుచుండు కాలములోనే యప్పుడపుడు పాలక్కాడు కళ్ళికోటలలో భగవద్గీత కాలక్షేపములు చెప్పిరి. అనేకులు శిష్యులై విలక్షణామర్యాదలు చేసిరి. దక్షిణదేశ యాత్రలో శ్రీరంగములోనుండు శ్రీవైష్ణవులు ౧౦ మాసములు వీరిద్వారా భగవద్గీతాదులు విని, మతాంతరులు అను నీర్ష్యాదులులేక, మనపండితులను విశేషముగ గౌరవించిరి. రామనాథపురము, రామేశ్వరములో గీతోపన్యాసములు

శృంగేరిస్వామి వీరిని గౌరవించుట.

జరిగినవి. ఆపుడు, శృంగేరిమఠ స్వాములవారు రామనాథపురములో మనపండితులవారిని సంధించిరి. శ్రీస్వాములవారు వారిసన్నిధిలో మనపండితులద్వారా గీతోపన్యాసములు కాలక్షేపములు జరిపించి, వీరుచెప్పిన విశేషార్థములు విని, సంతోషించి, జగద్గురు శృంగేరిమఠ సంస్థానము అని విలాసముతోడ నొకబంగారుతోడా, ఉన్నతమైన సవిత్రయుంగరము, ఉత్కృష్టమైన శాలువలు వారిచేతులార అనుగ్రహించి బహుమాన మిప్పించిరి. అనేకులు పండితులు బలిసియుండు సభలో మనపండితులవారిని శ్లాఘించియుపన్యసించి, గీత, పురాణములు, హరికథలు విని యానందించి విషయము తెలిసికొనుటకుఁ గోరినవారు మనలక్ష్మణాచార్యులవారివద్దనే వినవలయునని, మతాంతరస్థులు అను దురభిమానము అందఱు విడిచి, వీరిని గురువుగఁ జేసికొనవలయునని, యీశృంగేరిమఠ స్వాములవా రుప

శివగంగస్వామి వీరిని గౌరవించుట.

[illegible] శివగంగమఠ స్వామివారు పుదుచ్చేరిలో చాతుర్మాస్యములోనుండినపుడు మన శ్రీ ఆచార్యులవారివద్ద సంగ్రహముగ గీతను, నొకకాలక్షేపమును విని విశేషముగ మర్యాదలుచేసి, "మీరు గీతకు జెప్పు అర్థమే సరియైన యర్థము. ఇటుల చెప్పువారింకొకరు లేరని

అనేక మర్యాదలు.

ప్రమాణము చేసి చెప్పుచున్నాను" అనిరి. ఇత్యాది సన్మానములు శ్రీవారికెన్నెన్నియో జరిగినవి. శ్రీవారి కచ్చటచట సభలలో విచిత్రశతావధాని, విద్వన్మణి, మహాభాగవతాచార్య, సలక్షణఘనక్రమఘనపాఠి, మతత్రయ భగవద్గీతోపన్యాసవిద్వాన్, సరససంగీత విద్వద్వైదిక హరికథాకథకసింహ, అని బిరుదులు సర్టిఫికేట్లు యిచ్చియున్నారు.

భగవద్గీతకు వ్యాఖ్య వ్రాయుట.

శ్రీపండితులవారు భగవద్గీతకు మూడుభాష్యములు, వీని ననుసరించిన యనేక గ్రంథములలోఁ గల రహస్యార్థములను, వీరిపు డుపన్యసించుచుండునటుల, యింతకంటె దశగుణములు హెచ్చుగనుండునట్టి భగవద్గీతోపన్యాస దర్పణము అనుగ్రంథమును వ్రాసియుగించిరి. ఇది ముద్రణలో నున్నది. భగవదనుగ్రహమువల్ల త్వరలో నఱవము, తెనుఁగులోను నీ గ్రంథము ముద్రింపఁబడును.

శ్రీభగవద్గీతను నుపన్యసించుటలో నింతటిపండితుఁడు మనరాజధానిలో నింకొకఁడు లేఁడని బాగుగఁజెప్పవచ్చును. గవర్నమెంటువారు శ్రీమదపండితులకు మహామహోపాధ్యాయ యిత్యాది బిరుదు లీయవలయును. శ్రీవారు ఆయురారోగ్యవృద్ధి కలిగి యిట్టి కాలక్షేపములు జరుపుచుండవలయు నని శ్రీపార్థసారథిని బ్రార్థించుచు యీ సంగ్రహ చరిత్రమును ముగించుచున్నాము.

శ్రీకృష్ణాయ పరమాత్మనే నమః.

శ్రీభగవద్గీతా ప్రారమ్భః.

ప్రథమోఽధ్యాయః.

అర్జునవిషాదయోగః.

ధృతరాష్ట్ర ఉవాచ.

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సఞ్జయ॥ ౧

(౧) కురుమహారాజుచేత పరిపాలించబడినందున కురుక్షేత్రమనియు, అనేక యాగాదులు జరిగినందున ధర్మక్షేత్రమనియు, కీర్తిం గాంచిన యాప్రదేశములో నాపుత్రులును పాండుపుత్రులును యేమి చేసిరని, ధృతరాష్ట్రుడు పరంపరగ సారథివంశమునందు చేరిన సంజయుని అడిగెను. (ధృతరాష్ట్రుడు యుద్ధ మెట్లు చేసిరనుటకు బదులుగ నేమిచేసిరని యడిగినందున పుణ్యభూమిస్పర్శచేత యుద్ధమును మానిరా యని యభిప్రాయము.)

శ్రీభగవద్గీత ౨ అ ౧౧ శ్లో. మొదలు ౧౮ అ ౬౬ శ్లో. వరకే తత్వార్థయుపదేశము చేయబడెను. అయినను భగవంతుని సేవించునపుడు వాహనముగూడ సేవించునటులే యీశ్లోకములకు పూర్వ ఉత్తరభాగములందుండు శ్లోకములు సహా అధ్యయనీయములేను. ౪ అ ౮ శ్లో. చెప్పినట్లు దుష్టశిక్షణము శిష్టరక్షణముగావింప ప్రతియుగమందును భగవంతు డవతరించుచుండినను, కలియుగ జనులకు నాయువు, బుద్ధి, గ్రాహ్యశక్తి, శ్రద్ధ మొదలగునవి స్వల్పముగాన అతడు యీ యుగమునందు అవతరించుటకు కోరలేదు. కనుకనే యాయనకు త్రియుగుడు అనగా మూడుయుగములం దవతరించువాడని ప్రహ్లాదుడు శ్రీభాగవతమందు జెప్పినాడు. మఱియొకయర్థము. ఆఱుగుణములుగలవాడు. కలియుగములో తనయవతారము లేనందున తనప్రతినిధిగ భగవద్గీతను లోకోద్ధారణార్థము శ్రీకృష్ణు డుపదేశింప నుద్దేశించెను. భారతయుద్ధమునకు ముందొక్కనాడు దుర్యోధనుడును అర్జునుడును యేకకాలమున తమకు సహాయముకోరుటకై శ్రీకృష్ణునిగృహమునకు పోయిరి. శ్రీకృష్ణు డపుడు నిదురించుచుండుటను జూచి దుర్యోధనుడు తనగౌరవమును పాటించి తలప్రక్క గూర్చుండెను. అర్జునుడు శ్రీకృష్ణునిపాదముల సేవించుభాగ్యము తనకు లభించినందులకై పరమానందభరితుడై పాదములప్రక్క గూర్చుండియుండెను. పిమ్మట శ్రీకృష్ణుడు కన్నులు తెరువగా దుర్యోధనుడు స్వామికిగల సమస్తబలముల నిమ్మని వేడెను. అర్జునుడు నిరాయుధ

డగు శ్రీకృష్ణుఁ డొక్కఁడుండుటయే తమకు శుభప్రదమని యెంచి అతని గోరెను. శ్రీకృష్ణుఁడు దుర్యోధనుని కోర్కె నంగీకరించి పంపివేసి, వృథాకాలయాపనము చేయుటకు మాఱుఁగ అర్జునునికి సారథ్యము చేయునట్లు నిశ్చయించెను. ఈయుద్ధవిషయమును రాజగు ధృతరాష్ట్రుఁ డడుగగా మంత్రియగు సంజయుఁడు చెప్పుచున్నాఁడు. ఈభగవద్గీత శ్రీకృష్ణార్జునుల సంవాదముగాన సంభాషణగనే వ్రాయఁబడినది.

సఞ్జయ ఉవాచ.

దృష్ట్వాతు పాణ్డవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా
ఆచార్య ముపసఙ్గమ్య రాజా వచన మబ్రవీత్॥ ౨

(౨). సంజయుఁడు — (నీపుత్రుని స్వప్నమువలన భూమాహాత్మ్యము తగ్గిపోవలసినదేను. పంచపాండవు లసహాయులయి శత్రురని యెంచియుండిన) దుర్యోధనుఁడు ౭ అక్షౌహిణుల సైన్యముతోడ వచ్చిన పాండవుల జూచి భయపడి యాచార్యుఁడగు ద్రోణాచార్యునిసమీపమునకు పోయి క్రింద తెలుపు విధమున చెప్పెను.

పశ్యైతాం పాణ్డుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవశిష్యేణ ధీమతా॥ ౩

(౩) ఆచార్యా! మీశిష్యుఁడును బుద్ధిమంతుఁడును అగు ద్రుపదమహారాజకుమారునిచేత వ్యూహము చేయఁబడిన పాండుపుత్రుల యీపెద్దసేనను జూడుము. ("పాండుపుత్రాణా మాచార్య" యనుటచేత పాండుపుత్రులయాచార్యుఁడా యని సంబోధనయు అగుచున్నది.)

అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః॥ ౪

(౪) (ద్రుపదపుత్రునికై యేల యింత భయమని ద్రోణాచార్యు డడుగగా అచ్చటనుండు ౧౭ మంది సమర్థులనామములను దుర్యోధనుఁడు తెలుపుచున్నాఁడు.) ఇచ్చట శూరులయి గొప్పధనుస్సులను గలవారయి యుద్ధమున భీమార్జునులకు సమానులగు యుయుధానుఁడు (ఇతఁ డత్యధికముగ పలుమరు యుద్ధము చేయువాఁడు), విరాటరాజు, మహారథుఁడయిన ద్రుపదమహారాజు (మహారథుఁ డనగా తన్ను, సారథిని, అశ్వములను కాపాడుకొనుచు, ధనుర్విద్యయందు పండితుఁడయి పదివేల విలుకాండ్రతో యుద్ధము చేయువాఁడు),

ధృష్టకేతు శ్చేకితానః కాశీరాజశ్చ వీర్యవాన్
పురుజి త్కున్తిభోజశ్చ శైబ్యశ్చ నరపుఙ్గవః॥ ౫

(౫) ధృష్టకేతువు, చేకితానుఁడు, పరాక్రమవంతుఁడయిన కాశీరాజు, పురుజిత్తు, కుంతిభోజుఁడు, పురుషశ్రేష్ఠుఁడైన శైబ్యుఁడు,

యుధామన్యుశ్చ విక్రాన్త ఉత్తమౌజాశ్చ వీర్యవాన్
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః॥ ౬

(౬) పరాక్రమశాలి యగు యుధామన్యువు, వీర్యము గల యుత్తమౌజస్సు, సుభద్రకుమారుఁడు (సుభద్రకుమారుఁ డనుటచే పురుషోత్తముఁ డగు కృష్ణునియాప్తబంధువని తెలియుచున్నది.), ద్రౌపదికుమారులు (ఇట్లనుటచేత స్మరించినమాత్రమున మహాపాపముపోగల పంచకన్యలలో నొక్కతె యగుటచేత ఆమెకుమారులు జయము పొందగలవా రని తాత్పర్యము.) వీరందఱును మహారథులేను.

అస్మాకంతు విశిష్టా యే తా న్నిబోధ ద్విజోత్తమ
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తా న్బ్రవీమి తే॥ ౭

(౭) (మనప్రక్కఁ యుండువారిని నీవు గమనింపలేదా యని ద్రోణాచార్యుఁ డనగా దుర్యోధను డిట్లు బదులుచెప్పెను.) మనలో నుత్కృష్టులై నాసైన్యమునకు నాయకులయి యుండువారిని మీకు తెలియుటకు (అనగా నేనెఱిగియున్నానని, మీకు తెలియుటకు) చెప్పుచున్నాను. ఓ బ్రాహ్మణశ్రేష్ఠుఁడా! వారిని వినుము.

భవా న్భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవచ॥ ౮

(౮) మీరు, భీష్మాచార్యుఁడు, కర్ణుఁడు, యుద్ధమున జయశీలుఁ డగు కృపాచార్యుఁడు, అశ్వత్థామ, వికర్ణుఁడు, అట్లె సోమదత్తునికుమారుఁడును,

అన్యేచ బహవ శ్శూరా మదర్థే త్యక్తజీవితాః
నానాశస్త్రప్రహరణా స్సర్వే యుద్ధవిశారదాః॥ ౯

(౯) అనేకములగు శస్త్రాస్త్రములను గలిగి యందఱు యుద్ధసమర్థులయి యున్నారు. అనేకు లితరశూరులు నాకొఱకు ప్రాణములను విడుచుటకు వచ్చియున్నారు. (అనగా అంతశ్రద్ధతో నున్నారనుట.)

(దుర్యోధనునికి పైఁ దెలిపినవారియందు యుద్ధమునకు పూర్వము గొప్పయభిప్రాయ ముండినది. యుద్ధసమయమున విరుద్ధముగా వారియం దభిప్రాయము కలిగినది. ఈరెండభిప్రాయములు తెలుపఁబడుచున్నవి.)

నీవు (ద్రోణుఁడు) బ్రాహ్మణోత్తముఁడవు. బ్రహ్మబలము, క్షత్రియబలము నీకు పూర్తిగ నున్నవి. ఇట్టినీవు నాకు సహాయుండవై యున్నావు.

భీష్ముడు తాను రాజ్యార్హుడయినను తనతండ్రిసుఖమును పాటించి రాజ్యాభిలాష వదల వివాహముసహా చేసికొననని ప్రతిజ్ఞచేసి యతనితండ్రియొక్క రెండవ భార్య పుత్రునికే రాజ్య మిచ్చునట్లు వాగ్దత్తముచేసి తండ్రికి వివాహముగావించి యానందభరితు డగు తండ్రివలన స్వచ్ఛందమరణము అనగా తలచినపుడే చచ్చునట్లు వరము బడసినవాడు. ఇట్టివాడు నాకు సహాయుడు.

కర్ణుడు — ఇతడు చచ్చుటకై కోరి యింద్రుడు కర్ణకుండలములను కవచమును యాచింపగోరెను. తనపుత్రుని కిట్టి యాపద కలుగబోవుచున్నదని తెలిసి సూర్యుడు కర్ణునికి ప్రత్యక్షమయి నిన్ను యాచించువాని కీవస్తువు లీయవలదని చెప్పెను. అందు కీమహాత్ముడు కవచ మిచ్చినయుద్ధమున నెప్పుడో చచ్చిపోదును. ఈయకుండిన యాచించి విఫలమనోరథుడయి పోవునతనితోడనే నాప్రాణము పోవుననగా సూర్యుడు నీప్రాణరక్షణకేదయినను సాధనమిమ్మని వేడుమని చెప్పిపోయెను. కర్ణుడట్లే తన్ను యాచించిన యింద్రునికి తనవస్తువు లిచ్చి యతనియొద్దనుండి యెట్టివారినయినను నొక్కని నొక్కసారి చంపదగిన శక్తిని బడసెను. ఇట్టికర్ణుడు నాకు సహాయుడు.

కృపాచార్యుడు, అశ్వత్థామ — ద్రోణాచార్యులవంటివారలేను.

వికర్ణుడు — మహానీతివంతుడు. జయద్రథుడు, (యెచ్చటికి పోయినను జయించువాడు. ఇతడు ద్రౌపదిని మోహించి రథములో నెత్తికొని పోవుచుండగ భీమార్జునులు యితని భంగపఱచిరి. ఇతడు బానమఱిదిగాన చంపక విడిచిపెట్టిరి. ధృతరాష్ట్రుని పుత్రిక దుస్సలకు నితడు భర్త.) పిమ్మట యితడు శివునిగూర్చి తపముచేసి పాండవుల జయించునట్లు వరము బడసెను. ఇతడు నాకు సహాయుడు.

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్

పర్యాప్తం త్విద మేతేషాం బలం భీమాభిరక్షితమ్॥ ౧౦

(౧౦) భీష్మునిచేత రక్షింపబడు సైన్యము బాగుగ యుద్ధము చేయగలిగియున్నది. భీమునిచేత రక్షింపబడు పాండవసైన్యమున కిట్టిశక్తి లేదు. (అని దుర్యోధనుడు చెప్పగా ద్రోణుడు ఇట్టివారుండగా భయమేలయనగా, వీరియందిపుడు తనకు దోచు లోపములను దుర్యోధనుడు చెప్పుచున్నాడు.)

నీవు (ద్రోణుడు) నిన్ను జంపు వరము బడసిన సాత్యకికి యొజ్జవయి యున్నావు. అదిగాక నాపోషణలో నుండి యర్జునునికి సముడుండడని వర మిచ్చి విద్యాదానము చేసిన దాక్షిణ్యవి. నాకు సహాయము చేయదగిన యేకలవ్యుని వ్రేలు పోగొట్టినవాడవు. ద్విజోత్తముడవగుటచేత నిమంత్రణకు తగినవాడవే కాని యుద్ధమున కర్హుడవు కావు.

భీష్ముడు పంచపాండవులను చంపనను పక్షపాతి యయిన సేనాపతిగ నున్నాడు. కాన నతనివలన నేమిప్రయోజనము? కర్ణు డింద్రునివలన శక్తిని బడసినను అది సమయమున నుపయోగపడదని శాపముగూడ పొందియున్నాడు. కాన శక్తియుండుటచే నేమి కార్యము! కృపాచార్యుడు ద్రోణాచార్యునివంటి బ్రాహ్మణోత్తముడేను. అశ్వత్థామకు బ్రహ్మశిరస్సుయొక్క యుపసంహారము తెలియదు. అర్జునుని మించిపోగూడదను అభిప్రాయముచేత పుత్రుడైనను నీవు (ద్రోణుడు) దీని అతనికి ఉపదేశించలేదు. కాన అతనివలన యేమి ప్రయోజనము?

వికర్ణుడు యింత నీతిమంతు డగుటవలన నాకతకీడే సంభవించుచుండును.

జయద్రథుడు పాండవుల గెల్చుటకై తప మాచరించగా శివుడు మెచ్చి వర మిచ్చుటకై ప్రత్యక్షము కాగనే గర్వించి లేవకుండెనుగాన, క్రూరమరణమును యుద్ధములో పొందుదువని శివుడు శపించెను. ఇట్టివాడు నాకేమి సహాయు డగును?

ఇతరరాజులు — వీరందఱు కూడిననే శూరులుగాని, ప్రత్యేకముగ పోరనేరరు. వారు నాకొరకు ప్రాణములను త్యజించియున్నారు. (అనగా చావసిద్ధులైయున్నారని భావము.) కాన వీరివలన ప్రయోజన ముండదు. ఇట్లగుటచేత భీష్మునిచే రక్షింపబడిన అమనసైన్యమునకు జయము గలుగదు. భీమునిచేత కాపాడబడు యీవీరిసైన్యమునకు జయము గలుగును.

(భీష్ముని కెదుటివానిగ నెన్నుటకు భీముడు రాజా? అట్లయిన ధర్మరాజుండలేడా. లేక, సేనాపతియా? అట్లయిన సాత్యకిని చెప్పరాదా. లేక శూరుడా? అటులైన అర్జునుని చెప్పరాదా. లేక, సామర్థ్యుడా? అటులైన కృష్ణుని చెప్పరాదా యనగా, వీరు యిరువురును ప్రతిజ్ఞ చేసియున్నారు. భీష్ముని ప్రతిజ్ఞ పాండవులను ౫ మందిని జంపనని, భీముని ప్రతిజ్ఞ కౌరవులను నూర్గురిని తానె చంపుదునని, కనుకనే వీరిరువురినిగూర్చి దుర్యోధనుడు, భీష్మాభిరక్షితం, భీమాభిరక్షితం అని అని చెప్పెను.)

అయనేషుచ సర్వేషు యథాభాగ మవస్థితాః

భీష్మ మేవాభిరక్షన్తు భవన్త స్సర్వఏవహి॥ ౧౧

(౧౧) అన్నిమార్గములందు మీరందఱు మీమీప్రదేశములను వదలకయుండి భీష్ముని రక్షింతురుగాక. (భీష్ముని నేల రక్షింపవలెననగా, పాండవులు శస్త్రములతని మీద ప్రయోగించినను వారిక్షేమమును కోరిన యితడు బదులస్త్రములు వారిపై ప్రయోగింపడుగాన వారిచేత చచ్చునని భావము.)

తస్య సంజనయన్హర్షం కురువృద్ధః పితామహః

సింహనాదం వినద్యోచ్చైః శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్॥ ౧౨

(౧౨) (తనయందు సంతోషము గలిగినదని తెలిసికొని) పరాక్రమశాలియు, పితామహుడును, కురువంశవృద్ధుడును అగు భీష్ముడు దుర్యోధనునికి ఉత్సాహము గలుగజేయుచు హెచ్చుధ్వనితో సింహనాదముచేసి శంఖమును పూరించెను.

తత శ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః

సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽభవత్॥ ౧౩

(౧౩) పిమ్మట శంఖములు మొదలుగాగల యనేకవాద్యము లొక్కసారిగ మోగింపబడి యాశబ్ద మంతటను వ్యాపించెను.

తత శ్శ్వేతై ర్హయై ర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ

మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః॥ ౧౪

(౧౪) (అప్రక్కవారిసంగతి యేమైనదని ధృతరాష్ట్రు డడుగగా సంజయు డాసంగతిని దెలుపుచున్నాడు.) పిమ్మట తెల్లగుఱ్ఱముల గట్టిన మహారథమునం దుండిన కృష్ణార్జునులు తమదివ్యశంఖములను రెంటిని పూరించిరి. (దివ్యశంఖము లనుటచేత నితర శంఖములకన్న నివి శ్రేష్ఠతరములయినవని భావము. ప్రదధ్మతుః అనినపుడు 'ప్ర' యుపయోగించుటచేత వీరిశంఖపూరణమందలి విశేషము తెలియుచున్నది.)

(ఈశ్లోకములో రథము శరీరముగను, తెల్లగుఱ్ఱములు శుద్ధేంద్రియములుగను, కృష్ణార్జునులు పరమాత్మజీవాత్మలుగను, శంఖములు పూరించుట జ్ఞానసాధన ప్రమాణములను యోజించుటగను, ధ్వని యేర్పడుచున్నది. ఈశ్లోకమునకే భగవద్గీతయందు కృష్ణు డాచార్యుడయి అర్జునుడు శిష్యుడయి యుండి సర్వోత్కృష్టమయిన వేదప్రమాణమగు ప్రణవార్థమును బాగుగ మాట్లాడిరని యర్థమగుచున్నది.)

పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనఞ్జయః

పౌణ్డ్రం దధ్మౌ మహాశఙ్ఖం భీమకర్మా వృకోదరః॥ ౧౫

(౧౫) (వారి వారి గొప్పశంఖముల పేరులు చెప్పుమని రా జడుగగా సారథి చెప్పుచున్నాడు.)

కృష్ణుడు పాంచజన్యమును (దీని కీపేరేల కలిగెననగా కృష్ణుని తనగురుపుత్రుని అపహరించిన పంచజనుడను రాక్షసుని జంపి వానిశల్యమును శంఖముగ జేసికొనుటవలన దీని కీపేరు కలిగినది.), అర్జునుడు దేవదత్తమును (రాక్షసుల జయించుటకయి యింద్రుడు మొదలుగాగల ముక్కోటిదేవతలచే నీయబడిన దగుటచే దీని కీపేరు కలిగెను.), భయంకరమయిన వ్యాపారము గల భీమసేనుడు పౌండ్ర మను మహాశంఖమును (మహాశంఖ మనుటచేత పెద్దది యని భావము. ఇతడు సర్వభక్షకు డగు వృకమను నొకయగ్నిని గడుపులో కలిగియున్నాడు. కాన నితనికి గొప్పశంఖము.),

అనన్తవిజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః

నకులస్సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ॥ ౧౬

(౧౬) కుంతీపుత్రుడయిన ధర్మరాజు అనంతవిజయమను శంఖమును (అనంతవిజయ మనగా సదా జయమును తెలుపునది.), నకులసహదేవులు సుఘోష మణిపుష్పకములను (సుఘోషము=యింపయిన నాదము గలది, మణిపుష్పకము=చిన్నవాడగు సహదేవుడు విశేషార్థముగ మణులచేతను పుష్పములతోను నశంఖమును నలంకరించుకొనెనని భావము.),

కాశ్యశ్చ పరమేష్వాస శ్శిఖణ్డీ చ మహారథః

ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకి శ్చాపరాజితః॥ ౧౭

(౧౭) ఉత్కృష్టమయిన ధనుస్సు గల కాశీరాజు, మహారథుడయిన శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, అపజయము పొందని సాత్యకి,

ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే

సౌభద్రశ్చ మహాబాహు శ్శఙ్ఖాన్దధ్ముః పృథక్పృథక్॥ ౧౮

(౧౮) ద్రుపదుడు, ద్రౌపదికుమారులు, మహాబాహుడయిన సుభద్రకుమారుడు అందఱు వేఱువేఱుగ (అనగా దుర్యోధనాదు లందఱుచేరి యొక పెట్టున శంఖనాదము చేసినట్లు కాక) తమతమ శంఖములను పూరించిరి. ఓపృథివీపతీ! (పృథివీపతీ యని సంబోధించుటచేత యత్యచ్ఛమయిన భూమి గలిగియుండియు నీ వపుడు వారలకు (పాండవులకు) పంచియివ్వవలసినదగదా యాయిక్కట్టు సంప్రాప్తమయినదని సూత్రీకరించుట, లేక నీకీపేరు యింతటితో సరి యనియు నర్థమగుచున్నది.)

స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్

నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్॥

(౧౯) (ఈశబ్దము విని నాపుత్రులమనసు యెటులుండెనని ధృతరాష్ట్రుడు అడుగగను. సంజయు డిట్లనెను.)

ఆహెచ్చయిన శంఖధ్వని యాకాశమును భూమిని ప్రతిధ్వనింపజేయుచు నీకుమారులహృదయములను భేదించెను. (భేదించుట యనగా భేదించినదా యట్లుండె ననుట.)

(ధృ—పాండవులు భయపడ లేదా?

సం—అపుడు హృషీకేశు డిట్లు సంకల్పించెను. ఈసమయము నొక ముచేయుట, అది యయినపిమ్మట రాజ్యసుఖము ననుభవించుట యేర్పడు

(౧౨) (తనయుంను సంతోషము గలిగినదని తెలిసికొని). పరాక్రమశాలియు, పితామహుడును, కురువంశవృద్ధుడును అగు భీష్ముడు దుర్యోధనునికి ఉత్సాహము గలుగజేయుచు హెచ్చుధ్వనితో సింహనాదముచేసి శంఖమును పూరించెను.

తత శ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః
సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽభవత్॥ ౧౩

(౧౩) పిమ్మట శంఖములు మొదలుగాగల యనేకవాద్యము లొక్కసారిగ మ్రోగింపబడి యాశబ్ద మంతటను వ్యాపించెను.

తత శ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ
మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః॥ ౧౪

(౧౪) (ఆప్రక్కవారిసంగతి యేమైనదని ధృతరాష్ట్రు డడుగగా సంజయుడా సంగతిని తెలుపుచున్నాడు.) పిమ్మట తెల్లగుఱ్ఱముల గట్టిన మహారథమునం దుండిన కృష్ణార్జునులు తమదివ్యశంఖములను రెంటిని పూరించిరి. (దివ్యశంఖము లనుటచేత నితర శంఖములకన్న నివి శ్రేష్ఠతరములయినవని భావము. ప్రదధ్మతుః అనినపుడు 'ప్ర' యుపయోగించుటచేత వీరిశంఖపూరణమందలి విశేషము తెలియుచున్నది.)

(ఈశ్లోకములో రథము శరీరముగను, తెల్లగుఱ్ఱములు శుద్ధేంద్రియములుగను కృష్ణార్జునులు పరమాత్మజీవాత్మలుగను, శంఖములు పూరించుట జ్ఞానసాధన ప్రమాణములను యోజించుటగను, ధ్వని యేర్పడుచున్నది. ఈశ్లోకమునకే భగవద్గీతయంను కృష్ణు డాచార్యుడయి అర్జునుడు శిష్యుడయి యుండి సరోత్కృష్టమయిన వేదప్రమాణములు ప్రణవార్థమును బాగుగ మాట్లాడిరని యర్థమగుచున్నది.)

పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనఞ్జయః
పౌణ్డ్రం దధ్మౌ మహాశఙ్ఖం భీమకర్మా వృకోదరః॥ ౧౫

(౧౫) (వారి వారి గొప్పశంఖముల పేరులు చెప్పుమని రా జడుగగా సారథి చెప్పుచున్నాడు.)

కృష్ణుడు పాంచజన్యమును (దీని కీపేరేల కలిగెననగా కృష్ణుడు తనగురుపుత్రుని అపహరించిన పంచజనుడను రాక్షసుని జంపి వానిశల్యమును శంఖముగ జేసికొనుటవలన దీని కీపేరు కలిగినది.), అర్జునుడు దేవదత్తమును (రాక్షసుల జయించుటకయి యింద్రుడు మొదలుగాగల ముక్కోటిదేవతలచే నీయబడిన దగుటచే దీని కీపేరు కలిగెను.), భయంకరమయిన వ్యాపారము గల భీమసేనుడు పౌండ్ర మను మహాశంఖమును (మహాశంఖ మనుటచేత పెద్దది యని భావము. ఇతడు సర్వభక్షకు డగు వృకమనెడి యగ్నిని గడుపులో కలిగియున్నాడు. కాన నితనిది గొప్పశంఖము.),

అనన్తవిజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః
నకుల స్సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ॥ ౧౬

(౧౬) కుంతీపుత్రుడయిన ధర్మరాజు అనంతవిజయమను శంఖమును (అనంతవిజయ మనగా సదా జయమును తెలుపునది.), నకులసహదేవులు సుఘోష మణిపుష్పకములను (సుఘోషము=యింపయిన నాదము గలది, మణిపుష్పకము=చిన్నవాడగు సహదేవుడు విశేషార్థముగ మణులచేతను పుష్పములతో తనశంఖమును నలంకరించుకొనెనని భావము.),

కాశ్యశ్చ పరమేష్వాస శ్శిఖణ్డీ చ మహారథః
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకి శ్చాపరాజితః॥ ౧౭

(౧౭) ఉత్కృష్టమయిన ధనుస్సు గల కాశీరాజు, మహారథుడయిన శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, అపజయము పొందని సాత్యకి,

ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే
సౌభద్రశ్చ మహాబాహు శ్శంఖా న్దధ్ముః పృథక్పృథక్॥ ౧౮

(౧౮) ద్రుపదుడు, ద్రౌపదికుమారులు, మహాబాహుడయిన సుభద్రకుమారుడు అందరు వేరువేరుగ (అనగా దుర్యోధనాదు లందరుచేరి యొక పెట్టున శంఖనాదము చేసినట్లు కాక) తమతమ శంఖములను పూరించిరి. ఓపృథివీపతీ! (పృథివీపతీ యని సంబోధించుటచేత యథేచ్ఛమయిన భూమి గలిగియుండియు నీ వపుడు వారలకు (పాండవులకు) పంచియివ్వనంమనగదా. యీయిక్కట్టు సంప్రాప్త మయినదని, యెత్తిపొడుచుట, లేక నీకీపేరు యింతటితో సరి యనియు నర్థమగుచున్నది.)

స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్
నభశ్చ పృథివీంచైవ తుములో వ్యనునాదయన్॥ ౧౯

(౧౯) (ఈశబ్దము విని నాపుత్రులమనసు యెటులుండెనని ధృతరాష్ట్రు డడిగెను. సంజయు డిట్లనెను.)

ఆ హెచ్చయిన శంఖధ్వని యాకాశమును భూమిని ప్రతిధ్వనింపజేయుచు నీకుమారులహృదయములను భేదించెను. (భేదించుట యనగా భేదించిన నెట్లుండునో యట్లుండె ననుట.)

(ధృ — పాండవులు భయపడలేదా?

సం — అపుడు హృషీకేశు డిట్లు సంకల్పించెను. ఈసమయము తప్పిన యుద్ధము చేయుట, అది యయినపిమ్మట రాజ్యసుఖము ననుభవించుట దుర్లభమును. వేదాంత

ము మనస్సున కెక్కదు. కాన గీత నుపదేశింప నిదియే సమయము అని హృషీకేశుడు తలచినమాత్రముననే అర్జునునిమనసు మాఱి విషాదములో మునిఁగెను.)

అథ వ్యవస్థితా న్దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధను రుద్యమ్య పాణ్డవః॥ ౨౦
హృషీకేశం తదా వాక్య మిద మాహ మహీపతే॥ ౨౦½

(౨౦, ౨౦½) పిమ్మట శస్త్రయుద్ధము కాబోవునపుడు కపిధ్వజుడగు అర్జునుడు యుద్ధసన్నద్ధులయి యుండు నీకుమారులను జూచి ధనుస్సునెత్తుకొని, ఓరాజా! అపుడు కృష్ణుని జూచి యిట్లు చెప్పెను.

సేనయో రుభయో ర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత॥ ౨౧

(౨౧) ఓ అచ్యుతా! రెండుసేనలకునడుమ నా రథము నిలుపుము.

(ఇట్లు రెండుసేనలనడుమ రథము నిలుపుమని యధికారము చెల్లించుటచేత కృష్ణునికి కోపము కలుగకుండుటకై అచ్యుత=అనగా ఆశ్రితవాత్సల్యము గలవాడా యని యీశ్లోకమం దర్జునుడు సంబోధించెననియు, లేక, రథమును సేనలకునడుమ నిలిపిన నీయుద్యోములు నిలుచునా యని కృష్ణు డడుగగా అచ్యుతుడవు అనగా కదలిక లేనివాడవు కాన నిలుప సమర్థుడ వనుట.)

యావదేతా న్నిరీక్షేఽహం యోద్ధుకామా నవస్థితాన్
కైర్మయా సహ యోద్ధవ్య మస్మిన్ రణసముద్యమే॥ ౨౨

(౨౨) ఇపుడు నే నెవరితో యుద్ధము చేయవలయునో యని తెలియుటకై, యుద్ధము చేయగోరి నిలుచుచున్న వీరిని చూచెదను.

యోత్స్యమానా నవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధే ర్యుద్ధే ప్రియచికీర్షవః॥ ౨౩

(౨౩) దుర్బుద్ధియయిన దుర్యోధనునికి యుద్ధమందు ప్రియము చేయగోరి యిచటికి వచ్చియున్నవారెవరో వారిని జూచెదను.

(దుర్యోధనునికి ప్రియము చేయగోరి యనుటచేత నాయందు శత్రుత్వము లేకయునికి దెలుపుటను న్నార్జనునియొక్క శత్రుత్వము లేని యట్టివారిని చంపదగదనియు భావము.)

సఞ్జయ ఉవాచ.

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత
సేనయో రుభయో ర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్॥ ౨౪

భీష్మద్రోణప్రముఖత స్సర్వేషాంచ మహీక్షితామ్
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతా న్కురూనితి॥ ౨౫

(౨౪, ౨౫) ఓ భారతా! గుడాకేశు డిట్లు చెప్పగా హృషీకేశుడు భీష్మద్రోణులకును రాజులందరకును నెదురుగ రథోత్తమమును రెండుసేనలకునడుమ నిలిపి "ఓయర్జునా! చేరియున్న యీకౌరవులను జూడు"మని చెప్పెను.

(గుడాకేశు డనగా నిద్రను జయించినవాడు అనగా జాగరూకు డని యర్థము. లేక యొఱ్ఱనివెండ్రుకలు గలవా డనుట. హృషీకేశు డనగా మంచితలవెండ్రుకలు గలవా డనుట.)

తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీం స్తథా॥

(౨౬) అర్జును డచ్చట నుండిన తండ్రులను, (అనేకతండ్రు లెట్లుండు రనగా తండ్రివరుస గలవారిని) పితామహులను, ఆచార్యులను, మేనమామలను, అన్నదమ్ములను, పుత్రపౌత్రులను, మిత్రులను,

శ్వశురా న్సుహృదశ్చైవ సేనయో రుభయోరపి॥ ౨౬½

(౨౬½) మామలను, సుహృదులను రెండుసేనలలోను జూచెను. (సఖునికిని సుహృదునికిని గల భేద మేమనగా, మొదటివాడు ప్రత్యుపకారము గోరువాడు. రెండవవా డుపకారమును గోరకయే హితము గోరువాఁడు.)

తా న్సమీక్ష్య స కౌన్తేయ స్సర్వా న్బన్ధూ నవస్థితాన్
కృపయా పరయావిష్టో విషీద న్నిద మబ్రవీత్॥ ౨౭½

(౨౭½) కుంతీపుత్రు డయిన యర్జును డచట నుండు బంధువులఁ గాంచి మిక్కిలి దయాపరవశు డయి (యీదయ విడుచుటకు యత్నించినను వదలనిది.) దుఃఖించుచు ని ట్లనియె.

అర్జున ఉవాచ.

దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్
సీదన్తి మమ గాత్రాణి ముఖంచ పరిశుష్యతి॥ ౨౮½
వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే
గాణ్డీవం స్రంసతే హస్తా త్త్వక్చైవ పరిదహ్యతే॥ ౨౯½
నచ శక్నో మ్యవస్థాతుం భ్రమతీవచ మే మనః॥ ౩౦

(౨౮ మొ. ౩౦ వరకు) ఓ కృష్ణా! యుద్ధమునకయివచ్చిన యీబంధువుల జూచి నాశరీరావయవములు శిథిలమగుచున్నవి. నోరెండిపోవుచున్నది. నాశరీరమంతయు వణ, రోమాంచము కలుగుచున్నది. గాండీవము చేతినుండి జారిపోవుచున్నది. శరీరచర్మము మండుచున్నది. నిలుచుటకు శక్తిలేనివాడనగుచున్నాను. నామనసు భ్రమజెందినట్లున్నది.

కృ—నీవు మహాధీరుడ వని యెంచి నేను సారథినై నీతోడ నీయుద్ధమునకు వచ్చితిని.

నిమిత్తానిచ పశ్యామి విపరీతాని కేశవ
నచ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజన మాహవే॥ ౩౧

(౩౧) అ—కేశవా! విపరీతములయిన శకునములు నాకు గనబడుచున్నవి.

కృ—ఆయపశకునములు ప్రతిపక్షులకని యెంచుము.

అ—(తండ్రిని గొట్టి మేలయినకార్యము చేసితినని యెవడును తలపనట్లు) బంధువులను యుద్ధములో జంపి నేను మేలును యోచింపలేదు.

న కాంక్షే విజయం కృష్ణ నచ రాజ్యం సుఖానిచ
కిం నో రాజ్యేన గోవిన్ద కిం భోగై ర్జీవితేనవా॥ ౩౨

(౩౨) (కృ—మేలు లేదనుచున్నావే. జయము విశేషమయినది కదా.)

అ—(నకాంక్షే విజయం, అనుటచేత) నేను జయమును కోరలేదు. (ఇటులొక యర్థము.) (లేక విజయుడు = అనగా జయించి వచ్చువాడు అను నీపేరు పోవునని కృష్ణుడనగా) ఆపేరును సహా నేను కోరలేను. (అని మరియొక భావము.)

కృ—రాజ్యము లభింపదు.

అ—దానినే నపేక్షింపలేదు.

కృ—రాజ్యము లేకున్న సుఖము లభింపదు.

అ—సుఖమును కోరలేను.

(కృ—ఇట్లు సుఖమును, దానికి హేతువైన రాజ్యమును, వలదనుటకు నీవు పిచ్చివాడవా యేమి.)

అ—మాకు రాజ్యముచేతను భోగములచేతను యేమి ప్రయోజనము?

(కృ—ప్రాణరక్షణార్థము ధనము వలదా?)

అ—జీవించుటచేత నేమి ప్రయోజనము గలదు?

(కృ—నీవాడు మాటలంతయు విశ్వసింపదగినవి కావు.) (అర్జును డీశ్లోకమందు గోవిందయని సంబోధించుటచేత, యింద్రియములకు నియామకుడ వగుటవలన నీకు నామనసు తెలియదా యని భావము. గోవిందు డనగా నింద్రియములకు నియామకుడు.)

(కృ—పంచపాండవులకును నేను నిష్పక్షపాతముగ నుండువాడను. నీకు యుద్ధము, రాజ్యము, భోగములం దిచ్ఛలేకున్నను వారికి తప్పకయుండును గాన యుద్ధము విడిచిపెట్టుట నాకు తగదు.) (నః=మాకు, యీ శ్లోకమందు వయిన తెలుపబడిన సౌఖ్యములు మాకు వలవని యర్జునుడు తెలుపుటచేత మా యందరి యభిప్రాయ మొక్కటియే యని భావము.)

యేషా మర్థే కాంక్షితం నో రాజ్యం భోగా స్సుఖానిచ
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ॥ 33

(33) (కృ—మీకు రాజ్యాభిలాష లేకుండిన యుండవచ్చు. అనేకసుఖములకు కారణమయిన రాజ్యము వలదనుట తగదు.)

అ—ఎవరికిగాను మనము రాజ్యము, భోగములు సుఖములు కోరదగియున్నవో వారిదిగో యుద్ధమునందు ప్రాణములను ధనములను విడిచి నిలుచుచున్నారు. (ప్రాణములు విడిచి యనగా చచ్చెద మని నిశ్చయించి యనియు, ధనములు విడిచి యనగా మరణశాసనము మొదలగువాని వ్రాసియు వచ్చిరని భావము. సాధారణముగ నెవడయినను ధనమును గృహము మొదలగువానిని తనబాంధవులతో గలిసి యనుభవించుటకే కోరి సంపాదించును. అట్టి ప్రేమపాత్రు లయినవారు లేకున్న వానికేమి యుత్సాహముండదు. ఈయభిప్రాయము తెలుపుటకే ‘‘యేషామర్థే కాంక్షితం’’ అనగా నెవరికొరకు కోరదగియున్నదో యని అర్జునుడు చెప్పెను.)

ఆచార్యాః పితరః పుత్రా స్తథైవచ పితామహాః
మాతులా శ్శ్వశురాః పౌత్రా స్స్యాలా స్సమ్బన్ధిన స్తథా॥ ౩౪

(౩౪) (కృ—అంతప్రీతిపాత్రులు నీకు అం దెవరున్నారు?)

అ—ఆచార్యులు, తండ్రులు, బిడ్డలు, పితామహులు, మేనమామలు, మామలు, మనుమలు, బావలు, ఆప్తసంబంధులు.

ఏతా న్న హన్తుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిన్ను మహీకృతే॥ ౩౫

(౩౫) (కృ—నీకుండు యీయోచన వారికి లేదుగాన వారు నిన్ను యుద్ధములో కొట్టుట కారంభింతురు. ఆపిమ్మట నీవు యుద్ధమును ప్రారంభింతువు.)

అ—నన్ను వధించినను నేను వీరిని జంపను.

(కృ—భూభారము తగ్గునే నీవు వీరిని చంపినటులయిన.)

(మధుసూదనా అనగా మధువను రాక్షసుని జంపినవా డని యర్థము. అర్జును డీశ్లోకమం దీసంబోధన చేసినందువలన మధువను రాక్షసుని జంపినవాడవు కాన వీరినం

వరిని జంప నీకే శక్తికలదని భావము. నిప్పును కలియపెట్టుచుండిన బాగుగ మండును. పాము నదలించిన దానికి రోషము హెచ్చును. అట్లె బాగుగ మాటలు పైపై పెంచుటచేతనే అర్జునునికి వైరాగ్యము దృఢపడునని యటుపిమ్మట గీతోపదేశము చేయవచ్చునని యెంచి కృష్ణు డర్జునునితో నీప్రసంగ మారంభించెను.)

(కృ—అనేకసంవత్సరములు బిచ్చ మెత్తితిరి. ఇపుడు యుద్ధముసేయ తెగించి వచ్చితిరి. నేనును సారథినయి వచ్చితిని. ఇపుడు యుద్ధము చేయననుట తగదు. మాచెలియలు సుభద్రసుఖమునకయినను యుద్ధము చేయుము.)

అ.—త్రైలోక్యాధిపత్యము లభించునటు లుండినను వీరిని జంపగోరను. ఇక నీ భూమికిగాను యుద్ధముచేసి వీరిని జంపుమనా.

నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతి స్స్యా జ్జనార్దన
పాపమే వాశ్రయే దస్మాన్ హత్వైతా నాతతాయినః॥ ౩౬
తస్మా న్నార్హావయం హన్తుం ధార్తరాష్ట్రా న్స్వబాన్ధవాన్
స్వజనంహి కథం హత్వా సుఖిన స్స్యామ మాధవ॥ ౩౭

(౩౬, ౩౭) (కృ—భూమికా యని యంతచులకనగ చెప్పితివి. నిజముగ దీనివలన సుఖ మున్నదా లేదా చెప్పుము.)

అ—ధృతరాష్ట్రపుత్రులను జంపి మనకేమి సంతోషము కలుగగలదు.

(కృ—నీవు రమ్మనిన వచ్చుటకు పొమ్మనిన పోవుటకు నేనంతటి హీనుడనని తలచితివా?)

'జనార్దన' అనగా బ్రహ్మాదులకు నియామకుడు. (అర్జును డీశ్లోకమందీ సంబోధనచేసినందున స్వామీ నిన్ను యాచించుచున్నానని భావము.)

(కృ—రాజ్యము లభించినను సుఖము లేదంటివి. పిచ్చివాడవా నీ వట్లు యెంచుటకు?)

(దీనికి బదులు ౨ అధ్యా. ౮ శ్లోకములో చెప్పబడును.)

(కృ—ఐహికమునకు గాకున్నను పరమునకయినను యుద్ధము చేయుము.)

అ—యుద్ధము హింసారూపముగ నుండుటచేత దీనిచే పరలోకములో సుఖము గలుగదని నమ్ముచున్నాను.

(కృ—ఆతతాయులను జంపినటులయితే పాపము సంభవించదు.) (ఆతతాయులనగా – ఇండ్లు మొదలగువానికి నిప్పు పెట్టువాడు, విషము పెట్టువాడు, శస్త్రమును చేత నుంచుకొని చంపుటకు వచ్చినవాడు, ధన మపహరించినవాడు, భూమిని, భార్యను అపహరించినవాడు, వీరు ఆతతాయులు. వీనిలో నొక్కొకపని చేసినవాని జంపినను పాపము లేదు. దుర్యోధనాదు లీయారుపాపములందును పూర్ణులయియున్నారు. ల

క్కయిలు గాల్చిరి. భీమునికి విషము పెట్టిరి. శస్త్రధారులయి యున్నారు. మీరాజ్యమును ధనమును అపహరించిరి. ద్రౌపదికి సభలో మానభంగము గలిగించిరి. కాన నిట్టి మహాపాపులను జంపిన పాపము లేదు.)

అ—పేరాస గలవీరిని జంపిన మనకు పాపమే కలుగును.

(నీవనిన ప్రకారము వీరిని జంప నుద్యుక్తుల మయినను నిర్దోషులగు బంధువులను సహా వీరితోడ జంపవలసియుండును కనుక ధృతరాష్ట్రపుత్రులను వారిబంధువులతోడ జంపుట మనకు తగదు. స్వజనమును జంపి మనమెట్లు సుఖపడుదుము?) (దీనికి బదులు ౨ అధ్యా. ౩౨ శ్లోకమున జెప్పబడును.)

(కృ—నీవు యుద్ధముచేసి రాజ్యము సంపాదించినయెడల మాచెలియలు సుభద్ర సుఖపడునుగదా.)

(అ—యుద్ధముచేయకయే నీవు తలచినచో నైశ్వర్య మీయజాలవా? కుచేలునికీయలేదా.)

(కృ—ఆతడు బ్రాహ్మణుడు. యాచించి సంపాదించెను. నీవు క్షత్రియుడవు. యుద్ధము చేసియే యైశ్వరము బడయవలయును.)

మాధవ=అనగా లక్ష్మీపతి, (ఈశ్లోకమం దర్జునుడు మాధవా యని సంబోధించుటచేత నీవు లక్ష్మికి పతిగాన నైశ్వర్యము లక్ష్మిద్వారా మా కిప్పించగల వని భావము.) (కనుక, యుద్ధముచేసి సంపాదించు రాజ్యము నాకు వలదని యర్జునుడు అభిప్రాయపడెను.)

యద్య ప్యేతే నపశ్యన్తి లోభోపహతచేతసః
కులక్షయకృతం దోషం మిత్రద్రోహేచ పాతకమ్॥ ౩౮

(౩౮) (కృ—భీష్మద్రోణాదులు ధర్మశాస్త్రములు దెలియనివారా? యుద్ధము వలదని నీకు తోచినటుల వారికి తోచలేదుకదా.)

అ—వారికి తెలిసినను, ధృతరాష్ట్రపుత్రులు ద్రవ్యాశచేత మనసుచెడి కులక్షయముచేత గలుగుదోషమును మిత్రద్రోహముచే గలుగుపాతకమును నాలోచింపకపోయిరి.

(కృ—దుర్యోధనాదులకువలె భీష్మద్రోణులకుగూడ ద్రవ్యాశయున్నదా?)

అ—భీష్మద్రోణులు, లోభోపహతచేతసులు=రాజ్యలోభముచేత పీడింపబడిన మనస్సులు గలవారు (ఇట్టివారు దుర్యోధనాదులేను. భీష్మాదు లన్ననో లోభపీడితుడగు దుర్యోధనునియందు మనసుగలవారు కాన యతనియుద్యోగములో నుండి యతనికి సహాయము చేయుటకు వచ్చిరి యని భావము.) వీరంద రిట్టివారు గాన వీరికీసమయములో ధర్మశాస్త్రరహస్యము స్ఫురించలేదు. (మనసు చెడుమార్గము ౨ అధ్యా. ౬౨, ౬౩ శ్లోకములందు జెప్పబడును.)

కథం న జ్ఞేయ మస్మాభిః పాపా దస్మా న్నివర్తితుమ్
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భి ర్జనార్దన॥ ౩౯

(౩౯) (కృ—భీష్మాదులను యీప్రకారము చెప్పుచున్నావు. నీవు పూర్వ మరణ్యవాసము, అజ్ఞాతవాసము యెప్పుడు పూర్తియగునా యని కాచియుంటివి. నాకు రాజ్యము వలదంటివా? నీకుమాత్రము రాజ్యాభిలాష లేదా? మీ ప్రక్కనచ్చిన రాజులాశ గల మీయందు మనసు గలిగియుండలేదా.)

(అ—మే ముభయుల మాసపడినది, యుద్ధమునకు వచ్చినది నిజమేను) అయితే యీ క్షేత్రమును మెట్టి, యీ పెద్దలను జూడగనే యీపాపకార్యము జేయ నిష్టము లేకున్నది.

(కృ—మీగుణముమాత్రము మారుటకు కారణమేమి?)

అ—నీ సన్నిధానబలము చేత.

(జనార్దన = అనగా భక్తులకు పునర్జన్మము లేకుండ చేయువాడు. ఈశ్లోకమందు అర్జునుడు సంబోధించుటచేత నిన్నాశ్రయించుటచేతను, నీపాదసేవచేతను మాకీయభిప్రాయము గలిగినదని భావము.)

కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మా స్సనాతనాః
ధర్మే నష్టే కులం కృత్స్న మధర్మోఽభిభవత్యుత॥ ౪౦

(౪౦) (కృ—కులక్షయమువలన కలుగు నష్టమును తెలుపుము.)

అ—ఈయుద్ధములో ననేకకులములు చచ్చిపోదురు. అందుచేత శాశ్వతమైయుండదగిన కులధర్మములు నశించిపోవును. కులధర్మ మనగా వారివారియింటి ధర్మము. ఇది నశించుటచేత కులమును అధర్మ మాక్రమించును.

అధర్మాభిభవా త్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసఙ్కరః॥ ౪౧

(౪౧) కృ—అధర్మ మాక్రమించిన నేమి?

అ—అధర్మమువల్ల స్త్రీలు చెడుదురు. (స్త్రీలు చెడుట యనిన సంరక్షించి హద్దులో నుంచుటకు భర్తలు లేనందున వ్యభిచారిణు లగుదు రనుట. సాధారణముగ స్త్రీలు భయముచేతను, పరిజనముండుటచేతను, పరపురుషునువచ్చుటకు భయముచేతను పతివ్రతలుగనుందురని యొకకవి వ్రాసియున్నాడు. కావ నిట్టిపాపములు స్త్రీలు చేయుదురని అర్జునుడు చెప్పుచున్నాడు.)

(కృ—ఆస్త్రీలు చెడిపోయిన నీకేమి నష్టము?)

అ—వర్ణసంకర మగును.

(కృ—ఏ బంధువులతో యని యోచుకొనుము.) (అర్జును డీశ్లోకమందు వార్ష్ణేయ యని సంబోధించుటచేత కృష్ణా! నీవృష్ణివంశమునకు సంకరము గలిగిన నీవు సహింతువా యని భావము.)

సఙ్కరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ
పతన్తి పితరో హ్యేషాం లుప్తపిణ్డోదకక్రియాః॥ ౪౨

(౪౨) (కృ—నశించినవారికి కులముగదా పోడగును.)

అ—కులమునకు మాత్రము కాదు. కులమును జెరచినవానికిని పాపమేను.

(కృ—నరక మనుభవించిన నేమి?)

అ—వీరిపితలు పిండోదకములు లేక శ్రాద్ధాదిక్రియలు లేక యధోగతికి పోవుదురు. (పుత్రుడయినను అశుచిగ నుండినవానిచేతి పదార్థము తండ్రి ముట్టనట్లు పాపియగు పుత్రునిచేతి పిండము పితకు చేరదని ధర్మశాస్త్రములు తెలుపుచున్నవి.)

దోషై రేతైః కులఘ్నానాం వర్ణసఙ్కరకారకైః
ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః॥ ౪౩

(౪౩) అ—ఈపాపులదోషముచేత శాశ్వతములయిన జాతిధర్మములు, కులధర్మములు నాశన మగును.

(జాతిధర్మము లనగా బ్రాహ్మణాదిగా గల జాతుల ధర్మములు. కులధర్మము లనగా, నొకజాతరైనను వేరువేరు యిండ్లవాడుకలు.)

ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దన
నరకే నియతం వాసో భవతీ త్యనుశుశ్రుమ॥ ౪౪

(౪౪) అ—ధర్మములు చెరచిన మనుష్యులకు నరకమందు నిత్యవాసము కలుగును.

(కృ—నేను వినుచుండుటకొలది నీపాండిత్యమును అత్యధికముగ జూపుచున్నాడవే.)

అ—జనార్దనా! ఇదంతయు నాపాండిత్యము కాదు. పెద్దలు చెప్పినది విని చెప్పుచున్నాను.

(కృ—నీ కీయోచన మునుపే కలుగకపోయెనని నా కాశ్చర్య మగుచున్నది.)

అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజన ముద్యతాః॥ ౪౫

(౪౫) అ—రాజ్యసుఖమందలి యాశచేత బంధువుల జంప యత్నించి గొప్ప పాపము జేయ యత్నించినందుకయి నాకును ఆశ్చర్య మగుచున్నది.

(బత = అయ్యో! అర్జును డిటు లనుటచేత పాండవులు భీష్మద్రోణాదులను జంపుటకు వచ్చిరికదా అను అపవాదమునకు పాలయితిమికదా యని అర్జునుఁడు చింతించెనని భావము.)

యది మా మప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః

ధార్తరాష్ట్రా రణే హన్యు స్తన్మే క్షేమతరం భవేత్॥ ౪౬

(౪౬) (కృ—నీ పూరకుండిన వారు నిన్ను జంపుదురు.)

అ—వా రట్లు చంపుట నాకు క్షేమతరము. (యుద్ధమందు పోరి కొందరిని జంపి చచ్చుట క్షేమము. ఇతరులను జంపకయే చచ్చుట క్షేమతరమని భావము.)

సఞ్జయ ఉవాచ.

ఏవ ముక్త్వార్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్

విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః॥ ౪౭

(౪౭) సంజయుడు—(ఈయధ్యాయము ౩౨ శ్లోకమున బ్రతుకుటచేత ప్రయోజన మేమని చెప్పి యిపుడు వారిచేత జావ సిద్ధముగనుండునట్లు చెప్పి ముగించిన యర్జునునికి స్వామి యేమియో చెప్పుటకు యత్నించగనే దీని తెలిసికొని శస్త్రముండు పర్యంతము కృష్ణుడు తన్ను వదల డని యెంచి) అర్జునుడు శోకపీడితమానసుడై శరచాపముల దిగువ బడవైచి రథి యుండవలసిన చోటు విడిచి రథమధ్యమున పెండ్లికొడుకు కూర్చుండుచోట కూర్చుండెను.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం

యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే

అర్జున విషాదయోగోనామ

ప్రథమోఽధ్యాయః.

ఇటు లుపనిషదర్థప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యాప్రతిపాదకంబును,

యోగశాస్త్రంబును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు

భగవద్గీతలలో నర్జునవిషాదప్రతిపాదకంబగు

మొదటి యధ్యాయము

స మా ప్త ము.

ద్వితీయోఽధ్యాయః.

సాంఖ్యయోగః.

సఞ్జయ ఉవాచ.

తం తథా కృపయావిష్ట మశ్రుపూర్ణాకులేక్షణమ్

విషీద న్త మిదం వాక్య మువాచ మధుసూదనః॥ ౧

(౧) (ధృతరాష్ట్రుడు—అర్జునుడు శరచాపములను దిగువ బడవైచి రథమధ్యమున గూర్చుండెనని చెప్పితివి. అర్జునుడు యుద్ధము మానినాడా!)

సంజయుడు—(కృష్ణునికి యుద్ధము వలదని తోచినగదా నీపుత్రులకు క్షేమము గలుగును.) అర్జునునకు కృపచేత యుద్ధము వలదని తోచినది. కృష్ణునికి అకృపచేత వీరిని జంపవలెనని తోచినది గాన అర్జునుని జూచి శ్రీకృష్ణు డిటు లనెను.

కుత స్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్

అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున॥ ౨

(౨) కృ—ఓయర్జునా. అల్పులచేత నాశ్రయింపబడినదియు, స్వర్గవిరోధియు, నపకీర్తికి కారణమైనదియు నగు నీదుఃఖము అకాలమునం దెందుకు నీకు సంభవించినది. (అర్జున-యనగా యోగ్యు డనియు, శాస్త్రోక్తముగ నడచువా డనియు నర్థము. మనమిత్రులనో, బంధువులనో వారు కష్టస్థితియం దున్నపుడు మీ కేల యిట్టి యిక్కట్టు కలిగెను అని మన మారడించునటులనే యర్జునుడు కృష్ణునికి బంధుడు సఖుడుగాన సదాచారప్రవర్తకుడ వగు నీ కేల యిట్టిదుఃఖము గలిగెనని యడిగెను. యుద్ధప్రారంభమునకు పూర్వమే యుద్ధము వలదనిన నది సకాలముగ నుండును. శూరు డగువాడు యుద్ధమున వెనుదీయక పోరాడవలసిన సమయమున దుఃఖించుటచేత కృష్ణు డకాలమున ననెను.)

క్లైబ్యం మాస్మ గమః పార్థ నైత త్త్వ య్యుపపద్యతే

క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప॥ ౩

(౩) కృ—ఓపార్థా! దైన్యమును పొందకుము. నీ కిది తగదు. పరంతపా హీనమైన యధైర్యమును వదలి లెమ్ము. (క్లైబ్యం అనగా అధైర్యము లేక నపుంసకత్వము అని యర్థము. ఈశ్లోకమందు కృష్ణు డధైర్యము పొందకుము అనుటకు మారుగ

క్లైబ్యమును పొందకు మనుటచేత నీ విదివరకే యొకసంవత్సరము నపుంసకత్వమును న నుభవించితివే. మరల దాని నపేక్షింపవలదని భావమరది గాన కృష్ణుడు పరిహాసము చే సెనని భావము. అధైర్యమును వదలి లెమ్ము అనగనే కృష్ణుడు తన్ను యుద్ధము చేయ క లెమ్మనుచున్నాడని యెంచి యర్జునుడు సంతోషించెను. ఈశ్లోకమందు పరంతపయ ని కృష్ణుడు సంబోధించినందున శత్రువులను దపింపజేయుము అని యొకఅర్థము. లేక, ౧ అధ్యా. ౪౪ శ్లోకమందు కులధర్మము జేయకుండిన పాపమని నీవే చెప్పితివి. నీకులధ ర్మమగు యుద్ధము చేయునపుడు పరమాత్మని నీక్రిందిరీతి దలచి చేయుమని మరియొక యర్థము. ౩అధ్యా॥ ౩౦శ్లో॥వలె ఆత్మజ్ఞానయుక్తమయిన మనస్సుతో(సర్వేశ్వరు డయిన) నాయందు కర్మములనన్నిటిని అర్పణము చేసి (అనగా కర్మముల కన్నిటికిని భగవంతు డే కర్త, కారయిత యని తలచి), ఫలమును గోరక, కర్మములయందు మమతను విడిచి దుఃఖము లేనివాడవయి యుద్ధాదికార్యములను జేయుము. ౫ అధ్యా॥ ౧౦ శ్లో॥ వలె క ర్మములను బ్రహ్మ (ప్రకృతి) యందుంచి ఫలాసక్తి విడిచి యెవడు కర్మము జేయుచు న్నాడో వానిని తామరాకునందలి నీటివలె (ప్రకృతిసంబంధహేతువులయిన) పాపము లంటవు. ౮ అధ్యా॥ ౭ శ్లో॥వలె కనుక సర్వకాలములయందును నన్ను స్మరింపుము.యు ద్ధము నేయుము. మనస్సును, బుద్ధిని నాయందుంచిన నన్నే పొందుదువు. అందుకు సందేహములేదు. పరంతప యనుటకు పైరీతిగ నర్థము చెప్పబడినది.)

(అ—నాకిట్లు బోధించి యుద్ధము చేయుమనుటకు నీకేమి యింతయక్కర?)

(ఈ ౩వ శ్లోకమందు కృష్ణుడు పార్థా యని సంబోధించినందున మాయత్త య గు కుంతిపుత్రుడ వయినందున నీయందు నాకింత శ్రద్ధ యని భావము.)

అర్జున ఉవాచ.

కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణంచ మధుసూదన
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హా వరిసూదన॥ ౪

(౪) (కృష్ణు డీరీతిగ బోధించినందున యుద్ధమే వలదనియెంచియుండిన యర్జును నికి భీష్మద్రోణులనుదప్ప తదితరులతో యుద్ధము సేయవచ్చునని తోచి యిటు లనెను.)

అ—ఓమధుసూదనా! అరిసూదనా! పూజనీయులయిన భీష్మద్రోణులతో యు ద్ధమునందు బాణములతో నే నెటుల యెదురుగ యుద్ధము చేయుదును.

(అన్నపానాము లిచ్చి పోషించినందుచేత భీష్ముడు, విద్యనేర్పినందున ద్రోణు డు పూజనీయులనియు, వీరిని పూలతో పూజింపనిదే తప్పగుచుండగ నిక వీరిని జంపుట పరమపాపమగుననియు భావము.)

ఈశ్లోకమందు మధుసూదన, అరిసూదన యని రెండుసంబోధనము లుండుటకు కారణము. అరిసూదన=శత్రువును జంపినవాడా! (ఏశత్రువును?) మధుసూదన=మధు వను రాక్షసుని. మధుసూదన=మధువును జంపినవాడా! (దేనిచేత?) అరిసూదన=చక్ర ముచేత.

మధుసూదనుడవు కాన నన్నును యుద్ధమునకు ప్రేరేపించుచున్నావు. అయినను నీ వరిసూదనుడవు=శత్రువునే చంపినవాడవు. ఏలననగా నీగురువగు సాందీపుని జంపితి వా? కాన నాగురువులు మొదలగువారిని నే నెట్లు చంపుదు నని భావము.)

(ఈరెండు సంబోధనలచేత అర్జునుని మనసు కలవరపడియున్నదని తెలియును. భట్టికావ్యమగు రామాయణమందు సీతావియోగముచేత సుభ్రూః = మంచికనుబొమలు గలదానా యనుటకు బదులు సుభ్రూః = అని తప్పు ప్రయోగమును రాముడు చేసినట్లు తెలిపియున్నది. ఇందుచేత రామునిమనఃఖేదము తెలియుచున్నది. అట్లె యర్జునునికిని మనసు చెడియుండినందున నీచిన్నశ్లోకములో అరిసూదన, మధుసూదనయని రెండుపద ములు ప్రయోగించి ప్రేలెనని,దుఃఖము మనసులో ప్రవేశించినవారికి పదస్ఖాలనము తప్పు నని సమాధానము.)

ఈక్రిందిశ్లోకమునం దొకొ్కక పదప్రయోగముచేతను ప్రశ్నోత్తరములు యేర్ప డుచున్నవిగాన ప్రథమమున వాటిని వ్రాసి పిమ్మట నీ శ్లోకార్థము వ్రాయబడును.

గురూ నహత్వాహి మహానుభావాన్ శ్రేయోభోక్తుం భైక్ష
మపీహలోకే। హత్వార్థకామాంస్తు గురూ నిహైవ భుంజీ
యభోగా న్రుధిరప్రదిగ్ధాన్॥ ౫

(౫) అ—భీష్మద్రోణులను జంపుటకు యోచింపుచున్నాను.

కృ—భవిష్యద్వర్తమాన కాలములకు సేనాపతులు వీరలే కాన వీరి నవశ్యము ముందు చంపవలయును.

అ—యుద్ధమే వలదు.

కృ—యుద్ధమందు శత్రువులచేత చత్తువు.

అ—౧ అధ్యా॥ ౩౨ శ్లోకమందు జీవించుటచేత నేమి ప్రయోజనమని యపుడే చెప్పితినే.

కృ—అట్లు తలచుట తప్పు. ౮౪ లక్షల యోనులలో మానుషదేహము దుర్లభ మయినది. శరీరమాద్యం ఖలు ధర్మసాధన మనుటచేత శరీరమును గాపాడుకొనవలెను. నీవు యుద్ధమును వదలి యేమి చేయుదువు?

అ—కాననములకు బోయి దివ్యనదులలో స్నాన మాచరించి, తపస్సు, వేదాంత విచారము చేయుచు కాలము గడిపెదను.

కృ—అట్టికార్యముల జేయుటకు శరీరము వలదా?

కృ—వలయును.

కృ—కనుక యుద్ధము చేయుము.

అ—ప్రజలందరు యుద్ధము చేసియే బ్రతుకుచున్నారా? నేను నాకు గలదానితో సంతోషించి యుద్ధము చేయక బ్రతికెదను.

కృ—నీప్రాణసంరక్షణకు నే మున్నది?

అ—భిక్ష మెత్తి జీవించెదను.

కృ—గౌరవముగ నుండదు.

అ—ఈలోకమందేకదా. ఈయగౌరవము యీ లోకసంబంధమయినది. అశాశ్వతమేను. భిక్ష మెత్తుట వీరిని జంపుటకన్నను శ్రేష్ఠమేను.

కృ—క్షత్రియుడు ప్రతిపక్షులజయము కోరరాదు.

అ—వీరిని జంపినట్లయిన నాద్యంతములగు ధర్మమోక్షములు లభింపవు. అర్థకామములు మాత్రము లభించును. ఈరెండు మనతోడ రాజాలవు.

కృ—ఈలోకమందయినను సుఖ ముండలేదా?

అ—అసుఖము దోషయుక్త మయినది. వీరిని జంపి పొందుటచే రక్తముచేత గలిసినదిగ నుండును. (పై యభిప్రాయ మీశ్లోకముయొక్క క్రిందియర్థముచేత దెలుపబడినది.)

అ—మహానుభావులయిన నాగురువులను జంపక భిక్షాన్నము దినుటయు నీలోకమున మేలేను. (వైరము లేక) అర్థమునుమాత్రము కోరివచ్చిన గురువులను జంపి యిచ్చటనే రక్తముతో గలిసిన భోగములను నే ననుభవింపవలెను. (ఈశ్లోకమందు "హిమహానుభావాన్" అనునపుడు 'హి' పురాణప్రసిద్ధమనియు, లేక భీష్మద్రోణులుమంచు మ భోగొట్టు సూర్యాగ్నులవలె ప్రకాశించువారనియు నభిప్రాయము.)

నచైతద్విద్మః కతరన్నో గరీయో యద్వాజయేమ యదివానో
జయేయుః । యానేవహత్వా నజిజీ విషామ స్తేఽవస్థితాః
ప్రముఖే ధార్తరాష్ట్రాః॥ ౬

(౬) కృ—(యుద్ధము చేయకుండిన స్వధర్మమును జేయని పాపము తటస్థించును.)

అ—యుద్ధము స్వధర్మ మగుటచేత మంచిది. దానియందు హింస యుండుటచేత చెడ్డది. భిక్ష మెత్తుట హింసలేనందున మంచిది. పరధర్మ మగుటచేత చెడ్డది. ఈరెంటియందును నొక్కొక పుణ్యము పాపము ఉన్నవి. కాన నెద్ది శ్రేష్ఠతరమైనదో చెప్పుము.

కృ—ఈధర్మసందేహము తెలియుటకా యిచటికి వచ్చితివి?

అ—యుద్ధము చేసెదను. జయించుదునా?

(జయింతు నని చెప్పినటులయిన యుద్ధము కామ్యకర్మముగ పరిణమించునని యెంచి కృష్ణుడు నీవే యోచించుకొమ్మనెను.)

అ—జయించితి మనుకొనినను ప్రయోజనమేమి? వీరినిజంపినపిమ్మట ప్రాణమే నిలువదే. (ఈశ్లోకమందు ధార్తరాష్ట్రాః అనగా దుర్యోధనాదు లని భావము కాదు. ఏలయనగా, ౧ అధ్యా॥ ౩౬ శ్లోకమునందు అర్జునుడు అతతాయులను జంపిన పాపమని తెలిపెనుగాన పాపభీతియేకాని చంపదగినవారని మాత్రము అర్థ మేర్పడుచున్నది. ౨ అధ్యా॥ ౪ శ్లో॥ లో భీష్మద్రోణుల నెట్లు చంపుదునని యన్నందున ధార్తరాష్ట్రులు భీష్మద్రోణులని యెరుగవలయును.

ఈ ౬ వ శ్లోకమందలి భావముచే నీపైవిషయము దెలుపబడినది. (శ్లోకార్థము.) మనము జయింతుము. లేక మనలను వారు జయింతురు. అనురెంటిలో నేదిమనకు మిగుల గొప్పది యనుదానిని మన మెరుగము. ఎవరిని జంపిన మనము జీవింపగోరమో యాధృతరాష్ట్రపుత్రులే సేనలకుముందు నిలుచుచున్నారు.)

కార్పణ్యదోషోపహతస్వభావః పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢ
చేతాః । యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే శిష్య
స్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్॥ ౭

(౭) కృ—భిక్షమా యుద్ధమా శ్లాఘ్యమయినదని నన్నడుగుచున్నావే. నీవు పెద్దలవద్ద ననేకబుద్ధులు తెలిసినవాడవుకదా. నీకు దెలియదా?

అ—నేను కార్పణ్యదోషముచేత నాస్వభావమనెడి ధర్మమునందు సమ్మోహము నొందినమనసుతో నిన్నడుగుచున్నాను. ఏది మేలయినదో దానిని నాకు నిశ్చయముగ జెప్పుము. నీకు నేను శిష్యుడను. నిన్నాశ్రయించిన నాకు ఉపదేశింపుము. (ఈ శ్లోకమందు యుద్ధమా భిక్షమా శ్రేయ మని యడిగినంతమాత్రమున కృష్ణుడు పరమరహస్యముల వెలిబుచ్చడు గాన, దీనికి మరియొకయర్థము. కార్పణ్య మనగా వేదాంతవిచారములేమి. స్వభావము=జీవాత్మ. ధర్మము=ఈశ్వరుడు. వేదాంతవిచారము లేనందున జీవాత్మ యీశ్వరునివిషయమందు సంశయము గలిగినదిగ నున్నది. కనుక బ్రహ్మజ్ఞానమును జెప్పుము అని భావము.

కృ—శిష్యుడ వయితివేని చెప్పెదను.

అ—శిష్యస్తేఽహం.

కృ—శిష్యులందు రెండు భేదము లున్నవి. ఒకడు గురువును పరీక్షింప నెంచి వచ్చినవాడు. మరియొక డుపదేశమును గోరినవాడు. వారిరువురిలో నీ వెట్టివాడవు?

అ—ప్రపన్నమ్. (సాధారణముగ మిగుల ప్రీతిగలవారిని నాజ్ఞాపించుటయు కొంత ప్రీతిగలవారికి నుపదేశించుటయు లోకవాడుకగ నున్నది.) నేను మిగుల ప్రియుడను. నన్ను ఆజ్ఞాపించుము. (ఇట్లు తెలుపుచు అర్జును డీశ్లోకమందు, శాధి=శాసింపుము అనెను.)

(౮) కృ—వేదాంత మేల? రాజ్యము సంపాదింపుము.

నహి ప్రపశ్యామి మమాపనుద్యా ద్యచ్ఛోకముచ్ఛోషణ మిన్ద్రి
యాణామ్ । అవాప్యభూమా వసపత్న మృద్ధం రాజ్యం సురా
ణామపి చాధిపత్యమ్॥ ౮

అ—నాకు వలదంటినిగదా.

కృ—మనోదౌర్బల్యముచేతనట్లు తోచును. నీకు లభింపబోవునది సామాన్యమైన సామ్రాజ్యము కాదు. అఖండభూమండలాధిపత్యము. దానిని యోచించిచూచిన దుఃఖము గలుగదు.

అ—భూమియందు శత్రువులు లేక సమృద్ధమయిన రాజ్యమును పొందియు ప్రయోజన ముండదు.

కృ—స్వర్గము లభించును.

అ—దేవేంద్రపదమయినను లేక బ్రహ్మలోకమయినను ప్రయోజనములేదు. ఏలననగా నింద్రియములను శోషింపజేయునట్టి యీశోకమును దీర్పదగినది యేదో యది నాకు దెలియదు. (ఏసుఖములను నాయింద్రియములతో ననుభవింపగలుగుదును. మనసు దుఃఖమునందుండుటచేత నేయింద్రియములకును సుఖముగలుగదని భావము. ఇట్లగుటచేత వేదాంతవిచారమే యిందుకు దగినదని దీని నే బోధింపుమని అర్జునుడు కృష్ణునికి జెప్పి మారుమాట లాడకుండెను.)

సఞ్జయ ఉవాచ.

ఏవ ముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః
నయోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ॥ ౯

(౯) సంజయుడు—శత్రువులను సంహరింపశక్తిగలవాడయినను అర్జునుడు హృషీకేశుని ప్రేరణచేత గోవిందా యుద్ధము చేయనని చెప్పి యూరకుండెను. ఆశ్చర్యము! ఈశ్లోకమందు గోవింద యను సంబోధనచేత వేదములను బోధించువాడనియు, భూభారముదీర్ప వాగ్దత్తము చేసినవాడనియు నర్థము. కనుకనే కృష్ణుడు సకలవేదార్థ

ములను నీగీతయందు వెదజల్లబోవుచున్నాడు. భూభారహరణార్థమై యర్జునుని యుద్ధమునకు ప్రేరణచేయుచున్నాడు.

త ముఘాచ హృషీకేశః ప్రహసన్నివ భారత
సేనయో రుభయో ర్మధ్యే విషీద న్త మిదం వచః॥ ౧౦

(౧౦) సం—ధృతరాష్ట్రమహారాజా! రెండుసేనలకు నడుమ (దేహాత్మ స్వరూపజ్ఞానము లేక) దుఃఖించుచున్న యాయర్జునుని జూచి శ్రీకృష్ణుడు పరిహసించువానివలె నిట్లు చెప్పెను. (ఈశ్లోకమందు ప్రహసన్నివ = పరిహాసము చేయువానివలె నని యున్నది. ఇవ యను ఇది, వాక్యాలంకారమనియు, నందుచేత నీపదమునకు నర్థము చెప్పనక్కరలేదనియు, నిట్లీపదమును విడుచుటచేత నర్జునునిమనసు యుద్ధమందు మారినందున కృష్ణుడు నవ్వెనని భావమగుచున్నది. లేక, ఈనిశ్చయము నాచార్యునిమాడ్కిగాక యెగతాళిగ మాటలాడుచు చెప్పెననియు రామానుజుల భావము. ఎగతాళి యేలననగా, నర్జునుని కింకను భక్తి కుదురలేదని వీరియభిప్రాయము. ఆపదయందు హీనునిసహా వేడుకొందురు. అంతమాత్రమున సదా వానికి దాసుడై వర్తించుటకు కోరరు. కనుక నాపదలో కనబరచిన భక్తి నమ్మదగినది కాదని భావము.

౭ శ్లోకమందు అర్జునుడు తాను ప్రపన్నుడనని చెప్పినందుచేత నితనియందు సందేహించుట తగదుగాన, సకలశాస్త్రములను వృథాకాలయాపన జేయువారివలె బోధించెనని యొకభావము. సకలతత్వములను బరిశీలించిన యాచార్యుడు శిష్యునికి బోధించునటుల, లీలగా నుపదేశించెనని మరియొకభావము. ప్రథమాధ్యాయముయొక్క ౪౭ శ్లోకములు, రెండవయధ్యాయముయొక్క ౧౦ శ్లోకములు మొత్తము ౫౭ శ్లోకములు గీతకు పీఠికగ నున్నది. గీతాప్రసక్తికై పీఠిక చెప్పబడినది.

శ్రీభగవానువాచ.

అశోచ్యా నన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే
గతాసూ నగతాసూంశ్చ నానుశోచ న్తి పణ్డితాః॥ ౧౧

(౧౧) కృ—నీవు దుఃఖింపదగని వానిని (శరీరములను) గురించి దుఃఖపడితివి. జ్ఞానయుక్తములైన (పితలు పిండోదకక్రియలు లేక నరకములో బడుదురు మొదలగు) మాటలను జెప్పుచున్నావు. పండితులు (దేహాత్మస్వరూపము తెలిసినవారు) ప్రాణముపోనివానిని (ఆత్మలను), ప్రాణముపోయినవానిని (శరీరములను)గూర్చియుదుఃఖింపరు.

(కృష్ణుడు నీవు ౪ శ్లోకమందు భీష్మద్రోణులకై దుఃఖించినది తగదని చెప్పి అర్జునుని కొంచము దించుచున్నాడు. ప్రజ్ఞావాదాంశ్చ భాషసే=పండితునిమాటలనుగూడ

మాట్లాడుచున్నావు. లేక బుద్ధికి తోచినటులను, వివేకులకు విరోధముగను మాట్లాడుచున్నావు.

అ—ఇట్లు దుఃఖించుట తప్పగునా?

కృ—విషయము తెలిసినవాడు తప్పనే భావించును. ఈశ్లోకమందు గతాసూః చచ్చినవానిగురించి యని చెప్పబడినది. మన మెవరినైనను పిలిచినపుడు తోడనే వారు వచ్చితిని అని ప్రత్యుత్తర మిచ్చినందున, వారురాకున్నను వత్తురను నిశ్చయముచేత వచ్చినట్లేభావించి యెదురుచూచుచుందుము. అట్లేచచ్చినవారిని అనుటచేత వీరుత్వరలో నే చచ్చెదరని భావము.)

అ—నన్ను దుఃఖించవలదంటివి. మహానుభావుడగు వశిష్ఠుడు పుత్రులకై శోకపడలేదా?

కృ—దుఃఖించినను, దుఃఖపడుట తగదని యతనికి తెలిసియేయుండినది. నేను బ్రహ్మమానసపుత్రుడనై యుండియు నీమాయ నతిక్రమించ లేకున్నానుగదా యని వేదాంత తత్వమును విచారించుచునే యతడు దుఃఖించెను. కనుక నీవాతనికి సాటియని యెంచకుము. (ఈశ్లోకమందు నానుశోచంతి పండితాః=పండితులు దుఃఖింపరు అనుటచేత పండితులు కానివారు దుఃఖింతురని యేర్పడుచున్నది. అట్లు దుఃఖించినను పోయినవారికై దుఃఖించుట సరి. ఉండువారికై దుఃఖించుట యెటులనగా బొత్తిగ తెలియనివారు పోయినవారికై దుఃఖింతురు. కొంత తెలిసినవారు గతించినవారికై చింతించి సాధించునది లేదనియెంచి, బ్రతికి యుండినవారికై అనగా నిక నీబిడ్డపాపలు మొదలగువారికి బ్రతుకెట్లు అని చింతించుదురు. పండితుడన్ననో సర్వమునకు జగదీశుడే కర్తయనియెంచి దుఃఖింపడు. అర్జునుడు పైన దెలుపబడిన యిద్దరు మూఢులవలె ౨ శ్లోకమందు భీష్మాదులకును, ౧ అధ్యా॥ ౬ శ్లోకమున మేమెట్లు జీవింతుమని దుఃఖించెను. కనుక నితడు పండితుడు కాడని భావము.)

అ—అటులైన దుఃఖింపకూడదా?

కృ—ఆత్మకొరకా, శరీరమునకా

అ—ఆత్మకొరకు.

కృ—(అటులైన)

నత్వేవాహం జాతునాసం న త్వం నేమే జనాధిపాః

నచైవ నభవిష్యామః సర్వే వయ మతః పరమ్॥ ౧౨

(౧౨) నేను (పరమాత్మ) గాని, నీవు (జీవాత్మ) గాని, యీరాజులు (ఇతరాత్మలు) [illegible] ముందు లేకపోలేదు. ఇకనుమనముందరము లేకపోము. నిన్నటియుండి నే

డులేకపోయినను నేడులేకుండి రేపుకలిగినను నది యనిత్యమని చెప్పబడును. ఇంతవరకున్నుండి యికమీద నుండబోవుటచేత జీవాత్మపరమాత్మలు నిత్యమైనవిగాని వానికి నాశములేదని భావము.

అ—అందరు నిత్యులైతే పరమాత్మను జీవాత్మను భేదమేమి! నేనేల నీకు శిష్యుడనుగానైతిను (ప్రథమ కబళములోనే మక్షిక సంప్రాప్తమైనటులైతే భుజింపగోరినవాని గతియేమగును. అట్లె అర్జునునికి ఉపదేశారంభమునందే నీయంతే నేనను అహంకార భావ మేర్పడిన కర్మజ్ఞానధ్యానభక్తులు యెట్లుగలుగును. కనుక నిత్యమందు తప్ప జ్ఞానానందాది విషయములందు మీకును నాకును గొప్ప భేదమున్నదని కృష్ణుడు తెలిపెను. ముఖంచంద్రః అన్నంతమాత్రమున తనభార్యను రాహుకేతువులు బట్టుదురను తలంపుగలిగి ఆమెను మూల దాచిపెట్టువాడవివేకుడే కదా. మీరు నాయంతటివారు కారని తెలుపుటకే యీశ్లోకమందు నత్వేం, అని చెప్పబడినది.

అ—(ఆత్మకై దుఃఖింప పనిలేకున్నను శరీరమునకుగాను దుఃఖింపవలదా)

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా

తథా దేహాన్తర ప్రాప్తి ర్ధీర స్తత్ర నముహ్యతి॥ ౧౩

(౧౩) కృ—ఆత్మకు యీదేహమునందే బాల్యము యౌవనము, వృద్ధాప్యము యెట్లో అట్లె అన్యదేహమును పొందుటకూడ. బుద్ధిమంతులు ఆవిషయమై భ్రమింపరు.

అ—ఇంతకంటె హీనమైన శరీరమువచ్చిన దుఃఖమే కదా?

కృ—౫ శ్లోకమందు భీష్మద్రోణులు మహానుభావులని నీవేచెప్పితివి. వీరికి మంచిశరీరములే వచ్చును. (గజేంద్రునికి, నలకూబర మణిగ్రీవులకు పూర్వజన్మస్మృతి యుండినందున తమయహంకారము నడచుటచే తమకు లభించిన ఆశరీరము మంచిదేయని వారు సంతోషించిరి. చోరునిచేత తన బంగరుకడియము లపహరింపబడి యొక మిఠాయి పొట్లమును పొందుబిడ్డ సంతోషించునట్లు పూర్వస్మృతి లేనివారు తమకులభించిన హీనశరీరమునకే సంతోషింతురు.)

అ—ఈవిషయము నాకేల బోధపడలేదు.

కృ—పండితునికి యిట్టివిషయములు తోచును.

అ—శరీరాత్మలకు గాకున్నను, నాకై దుఃఖమగునే.

మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః

ఆగమాపాయినో నిత్యా స్తాం స్తితీక్షస్వ భారత॥ ౧౪

(౧౪) కృ—(మమకారము వదలినచో నితరులకు నీవారికి భేదముండదని తెలుపుచున్నాడు.)

ఓ కుంతీపుత్రుడా. శబ్దస్పర్శరూప రసగంధములను విషయములందు ఇంద్రియ సంబంధములే శీతోష్ణములను సుఖదుఃఖములను యిచ్చునవి. ఆవిషయసంబంధములు ఉత్పత్తినాశములు గలవి. కనుక అనిత్యములు. ఓభారతా! వానిని సహింపుము. (ఈ శ్లోకమందు ఆగమాపాయినః=రాకపోకలు గలవి యనుటచేత, నీవు చంపకున్నను భీష్మద్రోణులు పెద్దకాలము జీవించియుండరని భావము.)

యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ
సమ దుఃఖ సుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే॥ ౧౫

(౧౫) అ—బురదలో కాలుంచి కడుగుకొనుటకుల, యుద్ధముచేసి వీరినిచంపి మమకారము నేల వదలవలెను.

కృ—(రాజబంటు, చోరాదులును తన యంతటివారే గదా యనియు, వారిని పట్టుట కష్టమనియెంచి తనయింటనే కూర్చుండిన వానికి హెచ్చుయుద్యోగము లభించదు. అటులనే, స్వకర్మమగు యుద్ధమును నీవు విడిచినటులైతే నీకు గొప్పవాడని కీర్తి కలుగదు. గొప్పపనిచేసి దానిలోని సుఖదుఃఖములను సైచవలయును.) ఓపురుషశ్రేష్ఠుడా! దుఃఖమును సుఖమును సమముగా తలచి ధైర్యయుక్తుడై (ధైర్యముచేత నవశ్యము రాగలదుఃఖమును సుఖమువలె దలచి మోక్షసాధనమైన తనకులధర్మమును ఫలాభిసంధి లేక చేయుచున్న) యేపురుషుని యివి (ఈబాణములదెబ్బలు మొదలగు క్రూరస్పర్శలు) దుఃఖింపజేయవో వాడే నిత్యానందమునకు దగినవాడగుచున్నాడు. (౨ అధ్యా॥ ౧౧ శ్లో॥ మొదలు ౧౫ శ్లోకమువరకు గల ౫ శ్లోకములు ఒక గొప్పఘట్టము. ఒకపేటిక యనందగును.)

నాఽసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః
ఉభయోరపి దృష్టోఽన్తస్త్వనయోస్తత్త్వదర్శిభిః॥ ౧౬

(౧౬) లేనిదానికి కలిమిలేదు. కలదానికి లేమిలేదు. ఈరెంటికిని నిశ్చయము తత్త్వము తెలిసినవారిచే తెలియబడినది.

ద్వైతము.

అ—౨ అధ్యా॥ ౪ శ్లోకమున భీష్మద్రోణులను నేనెట్లు చంపుదునని యడిగితిని. అందునకు ఆత్మనిత్యమనియు శరీరమనిత్యమనియు, మమకారము వదలినయెడల దుఃఖము గలుగదనియు చెప్పితివి గాని ఆవిషయము నిజమని నమ్మదగినదిగా నున్నది. అయిత్యే ౧ అధ్యా॥ ౪౪ శ్లోకమున నరకమందు నిత్యవాసము కలుగునేయని యడిగితిని. నీవు దానికి సరియైన సమాధానము చెప్పలేదే (ఈశ్లోకమందు భావః అనుదానికి పుట్టుము అని యర్థము.)

కృ—చెడుకార్యమునకు పుణ్యములేదు. మంచి కార్యమునకు పాపములేదు. (యుద్ధము స్వధర్మమగుటచేత మంచికార్యము. దీనికై నీకు పాపములేదని భావము.) నీవిపుడీవిషయమందు నమ్మికగలిగి ప్రవర్తింపవలయును. తత్త్వజ్ఞానుల నడిగినచో వారు నీకీవిషయము ఉపదేశింతురు.

అద్వైతము.

అ—౨ అధ్యా॥ ౧౪ శ్లోకమందు మాత్రాస్పర్శలు (విషయసంబంధము) కూడదంటివే. దానినివిడుట నెట్లు సాధ్యమగును. (ఈశ్లోకమందు భావః అనుదానికి స్థితియని యర్థము)

కృ—లేనిదానికి (మిథ్యాప్రపంచమునకు) స్థితిలేదు. కలదానికి (ఆత్మకు) అభావము (లేకపోవుట) లేదు. (అనగా భీష్మద్రోణులను వస్తువులు నిజముగనున్నవా? నీయజ్ఞానముచేత నుండునటుల తోచుచున్నవి. దూరముననుండు ముత్యపుచిప్పనుజూచి వెండియని భ్రాంతిచెందినవాడు దానిసమీపించి వెండికాదని తెలియగనే యచటనుండిన వెండిపోయినదని దుఃఖింపవచ్చునా! అట్లు దుఃఖించువాడు వెర్రివాడు కాడా. దీపము లేనందున చీకటికలుగునటుల జ్ఞానములేనందున నీవిటుల తలచుచున్నావు. లోపలి పదార్థమగు బ్రహ్మము నెరిగినటులయిన మాత్రాస్పర్శలు బాధించునని తలంపవు.)

అ—ఈసంగతియేల నాకు తోచలేదు.

కృ—ఈవిషయము మహాత్ములకు తెలియును. నీకిపుడు తెలియదు. మేల్కాంచినవానియట్లు నిదురించువానికి తోచునా.

విశిష్టాద్వైతము.

౨ అధ్యా॥ ౧౧ శ్లోకమందు శరీరాత్మలకై దుఃఖములేదని చెప్పినదానికి కారణమును కృష్ణుడు తెలుపుచున్నాడు. అసద్వస్తువునకు (దేహమునకు) సద్భావము (నిత్యత్వము) లేదు. సద్వస్తువునకు (ఆత్మకు) అభావము (అనిత్యత్వము) లేదు. (కనుక నెంతజాగ్రత్తతో కాపాడినను నిలువని శరీరమునకును, చంపినను చావని యాత్మకును వ్యసనపడుట తగదని భావము.)

అ—ఈవిషయము వినియును మరల దుఃఖము కలుగుచున్నదే.

కృ—ఇది నీకిపుడు బోధపడదు.

(౨ అధ్యా॥ ౧౬ శ్లోకమున ఆత్మకు నాశములేదని చెప్పినమాటను కృష్ణుడు ౧౭ శ్లోకమున స్థిరపరచుచున్నాడు.)

అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి॥ ౧౭

(౧౭) దేనిచేత నిదంతయు వ్యాపింపబడినదో దానిని నాశములేనిదానిగా నెరుగుము. వికారములేనిదగు దీని కెవడు వినాశమును గలుగ జేయుటకు తగడు.

అద్వైతము.

ఆత్మకేల నాశము లేదనగా ఆత్మ అన్నిట నిండియుండుటచేత దీనిని జంపనసాధ్యము. సర్వత్ర నిండియుండు ఆకాశమును పోగొట్టవలచి యొకచోట గోడనుంచిన మఱియొకచోట నాకాశము నుండనేయున్నదికదా.

విశిష్టాద్వైతము

కృ—ఆత్మ మిగుల చిన్నదిగాన జంప వలనుపడదు.

అ—అణువునకును అణువుగ నుండు పరమాత్మునకు ఆత్మను జంపలేడా?

కృ—అతని కట్టిశక్తియుండినను అతని సంకల్పమట్లులేదు. చిన్నది యగుటచేత నన్నిటనుండునది యనిన విశిష్టాద్వైత రీత్యా తప్పగును. అన్నిశరీరములయందు అనగా నెంత గొప్పదయినను చిన్నదయినను సంబంధపడుటకు దగియున్నదని భావము.

ద్వైతము

పరమాత్మకు నాశములేదు. వానిముఖోల్లాసమునకయి యుద్ధముచేయుమని ౧౭, ౧౮ శ్లోకములుచెప్పి భావము. ౨ అధ్యా॥ ౧౬ శ్లోకమున దేహమునకు నిత్యత్వము లేదని చెప్పినమాటను ౧౮ శ్లోకమున కృష్ణుడు స్థిరపరచుచున్నాడు.

అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత॥ ౧౮

(౧౮) నిత్యుడయి నాశరహితుడయి ప్రమేయుడు (అనగా వేరొకనిచేత నెఱుగదగిన జడవస్తువు) కాని ఆత్మకు సంబంధించిన యీదేహములు (పెరిగెడి స్వభావములు గలవి.) నశించునవిగా చెప్పబడియున్నవి. (నశించుట రెండువిధములు. వస్తుతః నాశము, వ్యాధి మొదలగువానిచే నాశము.) భారతా! కావున అవశ్యము నశించు దేహమును గురించియు, నశింపని యాత్మను గురించియు శోకములేదు. యుద్ధముచేయుము. (ఇచట భారతాయని కృష్ణుడు సంబోధించుటచేత నీవిట్టివంశమున జన్మించితివి గాన యుద్ధము చేయవలసినవాడవని భావము.)

య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే॥ ౧౯

(౧౯) అ—ఆత్మ నిత్యమని చెప్పినటులయితే లోకవ్యవహారమునకు బాధకము గదా. మఱియు నీకాలమున హత్యచేసినవానిని గొప్పతప్పు చేసినవానిగ భావించుచున్నారే. వ్యవహారప్రకారము శాస్త్రమును మార్చవలయునా. శాస్త్రప్రకారము వ్యవహారమును మార్చవలయునా.

కృ—శాస్త్రమే ప్రధానము. ఆత్మను జంపువాడని తలచువాడెవడో చంపబడినదని తలచువాడెవడో వారిరువురును జ్ఞానములేనివారు. ఆత్మ చంపనులేదు, చంపబడనులేదు. (సకల ధర్మములకు కారణముగ నుండు శరీరములను చంపుటే తప్పగును. కాన వీనిశరీరము చంపబడెనని చెప్పవలయును.)

గంగాతీరే యనుటకు బదులు గంగాయాంఘోషః యనుటచేత గంగాసమీపమునని యర్థ మిచ్చుచున్నది. గంగాతీరము ననినయెడల గంగకు కొంతదూరమున నని యయినను నర్థమగును. ఆత్మ ఇతనిచే చంపబడెను. అనగా నితని శరీరము చంపబడెనని యర్థము.

అ—ఈవిషయమును నీవే చెప్పుచున్నావా.

కృ—కాఠకోపనిషత్తు చెప్పుచున్నది. (౧౯ శ్లోకము ఉపనిషద్వాక్యమునే పదములనుమార్చి చెప్పబడినది. ఏలననగా వేదమున కనధికారులకు కూడ నుపయోగముగ నుండుటకేను.)

న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా
న భూయః । అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో న హన్య
తే హన్యమానే శరీరే॥ ౨౦

(౨౦) అచేతనములయిన దేహములయందు కనబడు జనన మరణములు ఆత్మకు సంబంధింపవు. ఆత్మ(బ్రహ్మాదుల దేహములవలె) ఒకప్పుడు (సృష్టికాలమందు) పుట్టి, ఒకప్పుడు (ప్రళయకాలమందు) నశింపదు. గనుక జన్మరహితుడై, యెల్లప్పుడు కలిగినవాడై శరీరము చంపబడినను జంపబడదు. (పుట్టుట, పెరుగుట, బలియుట, చచ్చుటలను వికారములు లేనందున ఆత్మ నిత్యము. ఈవికారము లుండుటచేత శరీర మనిత్యము)

వేదావినాశినం నిత్యం య ఏన మజ మవ్యయమ్
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్॥ ౨౧

(౨౧) అ—(నాశములేని యాత్మ నేల నాశముండునటుల తలచుచున్నారు.)

కృ—(సదాచార్యునియొద్ద వినని దోషముచేత.)

పార్థా! జన్మనాశములును మార్పుటయు లేనిదని యీ యాత్మను యెవడెఱుగుచున్నాడో ఆపురుషుడు ఎట్లు ఎవరిని చంపజేయును. ఎవరిని జంపును.

(ఆత్మస్వరూపాభావమైనందున, వేదాంతవిచారము లేనందునను, ఆత్మానాత్మస్వరూపజ్ఞానము లేనందునను, వేదాంతశ్రవణము లేనందునను యిట్లు విపరీతజ్ఞానము గలుగుచున్నది.)

వాసాంసిజీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ॥

(౨౨) (అ—శరీరాత్మల తత్వమును నీవలన వినునపుడు ఉండు వాటియందలి నిజబుద్ధి తమపరి మారిపోవుచున్నది.)

కృ—(భీష్మద్రోణులువృద్ధులు. వారిశరీరములు బహుదినములనాటివి. కానవారు రేకార్యమునయినను దృఢముగ చేయజాలరు. మోక్షము పొందువరకును పునర్జన్మములు గలుగుచునే యుండును. గాన వీరీశిథిలమయిన శరీరమును వదలి నవీనశరీరములను పొందుదురు.)

ఒకడెట్లు జీర్ణమయిన వస్త్రములను వదలి క్రొత్తవస్త్రములను ధరించుచున్నాడో అట్లె ఆత్మ జీర్ణమైన శరీరమునువదలి క్రొత్తశరీరమును పొందుచున్నది.

(అ—౨౧ శ్లోకమందు చెప్పబడినట్లు ఆత్మ నిర్వికారుడయినను యీశరీరము వదలి మరియొకశరీరమును పొందులోపల వికార మనుభవించునటుల తోచుచున్నది.)

కృ—ఒకడు మలినవస్త్రమునువదలి నవీనవస్త్రము ధరించునపుడు వానికేమియు మార్పులేదు కదా. అట్లె యాత్మ యేవికారమును పొందదు. (ఈశ్లోకమందు నవాని దేహీ—అనుచోటి ఇ కారమునకు శ్రేష్ఠమయినవని యర్థమగుచున్నది. అందువలన భీష్మద్రోణులకు మహాసౌఖ్యములకు స్థానమగు స్వర్గము లభించునని భావము.) ఇట్టి శరీరములు లభించుటచే వీరీశరీరమును వదలవలెనని యిష్టము గలిగియే యున్నారు.

అ—అటులయిన వీరీశరీరమేల వదలరాదు.

కృ—వారే వదలిన ఆత్మహత్యాపాతకము సంభవించును.

అ—ఇతరులను జంపుడు అని చెప్పి వారిచే జచ్చిన మేలగునా.

కృ—అట్లుకాదు. యుద్ధమున జచ్చుట క్షాత్త్రీయ మరణమును పొందినటులగును గాన శ్రేష్ఠమగును.

ఈశ్లోకమందు అపరాణి—వేరే, అనియర్థము. సాధారణముగ మన మెవ్వరినైనను బ్రశంసించునపుడు ‹‹వారిబుద్ధికౌశలమే వేరు›› అనినయెడల ప్రశంసింపబడినవారి కౌశలము అధికమని భావింతుము కదా. అట్లె అపరాణి యనుటకు దివ్యశరీరము వారికి వచ్చునని భావము.

కృ—నీ వీకార్యము చేయుటవల్ల భీష్మద్రోణులకు మహోపకారుడ వగుదువు కాన యుద్ధము చేయుము.

అ—యుద్ధమునకు క్రొత్తశరీరము వచ్చుటకు సంబంధమేమి. ఈశరీరములను ఇతరు లియ్యవలయునా. స్వంతముగ సంపాదింప నగునా.

కృ—ఈశరీరమును యీశ్వరు డీయవలయును. ఒకయింటిపెద్ద తనభార్యాపుత్రులకు వస్త్రముల కొనియిచ్చునటుల యీశ్వరుడు ఆత్మకు యీయవలయును. తండ్రియాజ్ఞ ప్రకారము నడచుచు బడికిపోయి చదువుకొనుచుండు పుత్రునికి తండ్రి మంచివస్త్రములను దయతోనిచ్చును. తనయాజ్ఞ నుల్లంఘించుచు చెడుకార్యముల జేయు పుత్రునికి మానరక్షణార్థమై మాత్రము వస్త్రములీయబడును. అట్లె భగవదాజ్ఞ వేదము. దానియందు స్వధర్మము చేయవలయునని చెప్పబడియున్నది గాన యుద్ధము చేయుము. ఈ ౨ అధ్యాయముయొక్క ౨౨ వ శ్లోకమునకు ౧౮ వ శ్లోకమునకు సంబంధము గల్పించి చూడగా పైన దెలుపబడిన యభిప్రాయము తేటపడును.

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయం త్యాపో న శోషయతి మారుతః॥ ౨౩

(౨౩) (అ—నాబాణములు భీష్మద్రోణులను బాధింపవా.

కృ—బాధింపవు.

అ—నాబాణములంతె శక్తిలేనివా.

కృ—నీబాణముల శక్తిలోపము కాదు.)

ఆత్మను శస్త్రముఛేదింపదు. నిప్పుకాల్పదు. నీళ్లు తడుపదు. గాలి శోషింపజేయదు. (పంచమభూతమగు నాకాశముచేత నాశములేదని తెలుపబడలేదు. ఏలననగా ఆకాశమునకు నాశము సేయు గుణములేదని లోకవిదితమేగదా. ఈ భూతములకు శక్తియుండినను వాటిచే నాశము బొందుటకు ఆత్మకు శక్తిలేదు. పచ్చికట్టెలు కాలకుండిన అగ్నిదోష మేమున్నది.)

అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవచ
నిత్య స్సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః॥ ౨౪

(౨౪) (అ—ఈభూతము లేల యీయాత్మను నాశము పొందింపజాలవు.)

కృ—ఈయాత్మ ఛేదింపను, దహింపను, తడుపను, శోషింపను, అసాధ్యము. ఏలననగా; అది నిత్యము, సర్వవ్యాపి, స్థిరమయినది, చలింపనిది, ఎల్లకాల ముండునది. ఇట్టి దగుటచేత జంపబడను.

అద్వైతము.

ఆత్మ సర్వత్ర నిండియుండుటచేత జంపబడదు.

విశిష్టాద్వైతము.

మిగుల చిన్నదగుటచేత జంపబడదు. మిగుల సూక్ష్మశరీరములందును చొచ్చుటకు తగియుండును.

అవ్యక్తోఽయ మచింత్యోఽయ మవికార్యోఽయ ముచ్యతే
తస్మా దేవం విదిత్వైనం నానుశోచితు మర్హసి॥ ౨౫

(౨౫) కృ — ఈయాత్మ వ్యక్తముకాదు. చింతించుట కసాధ్యము. ఏవికారము లేనిదని చెప్పబడియున్నది. కనుక యీవిధమయిన యీయాత్మను తెలిసికొని నీవు దుఃఖింపకుండవలయును.

(అ — పొగయుండుచోట అగ్ని యున్నదని యూహించునటుల దీని నూహింపరాదా.

కృ — అగ్నిని మున్ను జూచియుండుటచేత నూహింతుము. ఆత్మను యెప్పుడు జూచియుండలేము. కనుక యిది యిట్టిదని ఊహింపలేము.

అ — కంటి కగుపడుటచేత లోపల నేదో శక్తియున్నదని తెలిసికొనునటుల యాత్మను చింతించరాదా.

కృ — ఆత్మను నేకార్యము లేనుగాన చింతించుట కసాధ్యము.

విశిష్టాద్వైతము. చంపబడనట్టిది.

ద్వైతము.

ఆత్మనిత్యమయినది. అన్నిట నుండునది. ఈశ్వరుని నాశ్రయించియుండు నణువగు ప్రతిబింబము. నాశవిషయమున నీశ్వరునియట్లు నాశము లేనిది. ౨౧ శ్లోకమందు దెలుపబడిన యాత్మను దెలియక దుఃఖించితివి. ఇక దుఃఖమును వదలి యుద్ధమునకు ధనుస్సు నెత్తుము.)

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతం
తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసి॥ ౨౬

(౨౬) అ — ఆ కార్యము కష్టముగ నున్నది.

కృ — నీ యభిప్రాయ మేమి?

అ — ఆత్మకు జననమరణము లుండునటుల దోచుచున్నది.

కృ — నీ వనినయట్లు ఆత్మకు శరీరముతోడ మరణ ముండునెడ నేనాటికైనను జచ్చునుగాన దుఃఖింపబనిలేదు. ఈశరీరముతోడనే ఆత్మ పోవుటవలన యమలోకమందలి భయముసహా యుండదు. పుణ్యపాపము లీలోకముననె సరిపోవును. వీరిని జంపుటకై పరలోకభయము లేదు. నీవుఆత్మ నిత్యమని నేనుజెప్పుపక్షము నమ్మినయెడల ధర్మయుద్ధమునటచేత పాపము లేదని సురింపవలసియుండెను. ఆత్మకు నాశము కలదను నీ

పక్షము యుద్ధముచేయుట కేయభ్యంతరము లేదని తెలుపుచున్నది. (ఈశ్లోకమున మహాబాహో - యనుటకు ననేకయుద్ధములలో జయించితివి. ఇపు డేల నీ కీభీతి యని కృష్ణుడు పరిహాసము చేసినని యొకభావము. మహాబాహువు కదా యని దయతో పిలిచినటుల యొకభావము. ఆత్మ నిత్యమని యనిత్యమని వాదించి నన్ను యుద్ధము చేయుమనుచున్నావే యని అర్జును డడుగగా, మహాబాహో, నీవు యుండినగదా యుద్ధమునకు స్వారస్యమని మరియొక భావము.)

కృ — నిత్యము పుట్టుచు నిత్యము చచ్చుచున్న యీశరీరమునే యాత్మ యని తలచుచున్నావా? అటులయినను, ఓమహాబాహో: నీ విట్లు దుఃఖపడుట తగదు. (ఈశ్లోకార్థమే పైన వివరముగ దెలుపబడినది.)

జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్యచ
తస్మా దపరిహార్యార్థే నత్వం శోచితు మర్హసి॥ ౨౭

(౨౭) కృ — ఏలననగా పుట్టినవానికి చావును, చచ్చినవానికి పుట్టుకయు నిశ్చయము గనుక నివారింపగూడదని యీవిషయమై నీవు దుఃఖపడుట సరికాదు. (ఈశ్లోకము పైశ్లోకముయొక్క వివరణము.)

అ — ఆత్మ యనిత్యమని యొప్పితివి కదా?

కృ — లేదు. ఏపక్షమవలంబించినను యుద్ధము చేయవలెనని యేర్పడునని చూపుటకట్లు ఆత్మ యానిత్యమని సమ్మతించితిని.

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధనా న్యేవ తత్ర కా పరిదేవనా॥ ౨౮

(౨౮) (అ — ఆత్మ నిత్యమైనను, శరీరసంయోగమువలన దుఃఖము గలుగదా?

కృ — మరణ మనగ నేమని భావించితివి?)

ఓ భారతా! వస్తువు లన్నిటికిని ఆది (పూర్వావస్థ) తెలియదు. మధ్యము తెలియును. అంతము తెలియదు. ఈవిషయమయి దుఃఖ మెందుకు?

అద్వైతము.

నామరూప, కార్యమయినకుండ మన్నునుండి కలిగి దానిలోనే చేరునటుల, మాయలో తోచి, యచటనే పోవును. ముత్యపు చిప్పయందు వెండియను భ్రాంతికలిగి మరల పోయినటుల పోవును. ఉన్నదని తోచుటకు వెండియైన నొకవస్తు వుండవలదా. యనిన నావస్తువే పరబ్రహ్మము. బ్రహ్మమే అవ్యక్తము. దీనినుండి వ్యక్తము మనసు.

విశిష్టాద్వైతము.

ప్రపంచలయము అనగా మరణము. పంచభూతములు విడివిడియై పోవును. ఈశరీర

ము పందిరివలె ననేకవస్తువుల చేరికచేత నేర్పడుచున్నది గాన శరీరమునకై దుఃఖమేల? పందిరిని విప్పివేసినందు కెవడైనను దుఃఖపడునా.

ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చి దేన మాశ్చర్యవ ద్వదతి తథైవ చాన్యః
ఆశ్చర్యవ చ్చైన మన్యః శృణోతి శ్రుత్వా ప్యేనం వేదనచైవ
కశ్చిత్॥ ౨౯

(౨౯) అ—౧ అధ్యా॥ ౧౧ శ్లోకములో దుఃఖించుటవలన నన్ను మూఢు డంటివి. అందఱు దుఃఖించుచుండలేదా.

కృ—వారు తెలియనివారు.

అ—తెలిసినవారుకూడ దుఃఖించుచుండలేదా?

కృ—వారు వినియున్నారుగాని, వారు దాని ననుభవించలేరు.

అ—నన్నును నట్టివానిగనే భావింపుము.

కృ—భావింపవలసినదే.

అ—నామూఢత్వమునకు నీవే కారణభూతుడవు.

కృ—అతిమేధావియొద్ద విద్య గ్రహించి తప్పిపోయినయెడల తప్పు బాలునిదే. అట్లే నీమూఢత్వమునకు నేను కారణము గాదు.

అ—అటులయిన నామూఢత్వమునకు వ్యసనమగుచున్నది.

కృ—దుఃఖింపకుము. నీమూఢత్వము కాదు; విషయము గొప్పది.

అ—గొప్పదేనా.

విశిష్టాద్వైతము

కృ—ఆశ్చర్యమయిన రూపము గల యీయాత్మను నొకడు (అనేక ప్రాణులలో మహాతపస్సుచేత పాపములు నివృత్తియై పుణ్యము వృద్ధిపొందినవాడు.) చూచుచున్నాడు. ఆశ్చర్యమయిన యాత్మను మరియొకడు (ఇతరునికి) చెప్పుచున్నాడు. ఆశ్చర్యమయిన యీయాత్మను అట్టివాడు మరియొకడు వినుచున్నాడు. వినిన పిమ్మట నీయాత్మను యథాస్థితముగ నెవ్వడును తెలిసికొనలేదు.

అద్వైతము.

ఆత్మను చూచు, చెప్పు, వినువాడు ఆశ్చర్యవస్తువు వంటివాడు. విన్నవారిలో నొకానొకడు తెలియుచున్నాడు.

ద్వైతము—ఆత్మను దెలియు, చెప్పు, విను, వాడు దుర్లభము.

(అ—మిగుల శ్రమపడి తత్వవిచారము చేసిన బాగుగ తెలియునా?

కృ—కొంతమాత్రమే తెలియును. కశ్చిత్=ఒకడు. తామసునికి విన్నను తెలి

యదు. తెలిసినను వేదవిరుద్ధముగ తెలియును. రాజసునికి కొంత తెలియును. సాత్వికునికి యథాస్థితము కొంచముగ దెలియును. కనుక యీకాఠిన్యమయిన విషయమునకై దుఃఖింపకుము. నీమూఢత్వమునకు నేను కారణమని నన్నును నిందింపకుము.)

దేహీ నిత్య మవధ్యోఽయం దేహే సర్వస్య భారత
తస్మా త్సర్వాణి భూతాని న త్వం శోచితు మర్హసి॥ ౩౦

(౩౦) కృ—భారతా! అన్ని జంతువులదేహములయందును (అనగా దేహములన్నియు వధింపబడినను) ఆత్మ యొకప్పుడును జంపబడడు. కనుక సర్వప్రాణులను గూర్చియు నీవు దుఃఖింపకుము.

అద్వైతము.

(స్థూల సూక్ష్మ కారణశరీరములకై దుఃఖింపకుము. స్థూలసూక్ష్మశరీరములు కన్నులకు దెలియవగిన వగుటచేత నీశరీరములు దెలుపబడెను.

విశిష్టాద్వైతము.

అ—భీష్మద్రోణుల యాత్మలకుమాత్రము నాశము లేదని యెంచెదను.

కృ—అట్లుకాదు. అందరియాత్మలు నాశముచెందవు. అందుచేతదుఃఖింపవలదు)

స్వధర్మ మపి చావేక్ష్య నవికంపితు మర్హసి
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే॥ ౩౧

(౩౧) అర్జునా! శరీరాత్మల తత్వము బాగుగబోధపడినందున యోచనలేదుకదా.

అ—నీవు ౨ అధ్యా॥ ౨౦ శ్లోకమున దెలిపినట్లు ఆత్మకు నేనికారములు లేవని తెలిసి మరల ౨ అధ్యా॥ ౭ శ్లో॥లో నేను చెప్పినట్లు వీరిని జంపిన పిదప నాప్రాణము లెట్లునిలుచునని తోచుచున్నది. కనుక నావలన యుద్ధముసేయ సాధ్యముగాకున్నది.

[ఇట్లర్జునుడు తెలుపగా, వీనికి అంతఃకరణశుద్ధి లేనందున, తనబోధ మనసున కెక్కలేదని యెంచి కృష్ణుడు వేరుమార్గమున నుపదేశింప నెంచెను. అంతఃకరణము అద్దమువంటిది. అద్దమునకు మనరూపము జూపి దానినుండి మనరూపమును మరల జూచునటుల, శాస్త్రార్థములు అంతఃకరణమునకు జూపి అందుచేత శుద్ధియైన అంతఃకరణమువలన మనము ప్రయోజకులు కావలయును. మురికిచేత నిండియున్న అద్దమును తుడిచి చూడవలయునేకాని, ముఖమును అద్దమునకు మోదిన నేమి ప్రయోజనము. అట్లే కృష్ణుడు అశుద్ధాంతఃకరణుడగు అర్జునుని మనసునందలి మాలిన్యమును పోగొట్టదలచెను. అట్లెంచి అర్జునా, నీజాతి, ఆశ్రమము ధర్మమును యోచింపకున్నావు. శరీరాత్మలతత్వ మెట్లుండినను నుండనిమ్ము. నీకు స్వధర్మము చేయుట కర్తవ్యమని యీశ్లోకమందు తెలుపుచున్నాడు.)

కృ—నీస్వధర్మమును (యాగమునందు పశువువధమువలె యుద్ధమునందు ప్రా

ణులవధించుట క్షత్రియునికి స్వధర్మమనుట) యోచించియు నీవు చలింపకుండవలయు ను. క్షత్రియునికి ధర్మయుద్ధమునకంటెను శ్రేయమైన కార్యము వేరొకటిలేదు. (౧ అధ్యా॥ ౪౬ శ్లోకమున ప్రతిపక్షులచేత చచ్చుట క్షేమతర మంటివే. ౧ అధ్యా॥ ౨౯, ౩౦ శ్లోకములలో నీదేహమాద్యంతము తపించి వడకుచున్నదంటివే. ఆకార్యమునకు గదా భయపడవలయును. యుద్ధము స్వధర్మము. ప్రేలననగా రాజాను చేయదగిన ధర్మము. లేక, స్వస్వధర్మః=భగవంతుని ముఖోల్లాసకరకర్మము. ఒక సర్కారు నౌకరి తాను చేయవలసిన కార్యమును వదలి తనకన్న నెక్కున యగువానియొక్క పనిని తానుజేసినయెడల పైయధికారికి చాలిపినటులైన తనయాజ్ఞ లేక యీపనిచేసెనందు కాతడు వీనిమీద కోపపడునుగాని అనుగ్రహము జూపునా? అట్లె పరధర్మము గొప్పదియైయుండినను భగవదాజ్ఞ లేనందున నది చేయతగినదికాదు. అట్టిధర్మమేమాత్రము స్వధర్మమువలె కాపాడదు. దీనికి అనుకూలముగ ౧౮ అధ్యా॥ ౪౫ శ్లోకమున స్వకర్మజేసినవాడు సిద్ధినిపొందునని చెప్పబడియున్నది. స్వం=అనగా ధనము. ఏధర్మముజేసినను ధనవ్యయమగును. ఈ ధర్మమట్లుగాక ధనము నిచ్చునదిగా నున్నది. స్వధర్మం నీజాతిధర్మమనియు నర్థము. ఇది నీస్వధర్మమగుటచేత పాపములేదు. ధనవ్యయము లేదు. ధనమే వచ్చును. భగవన్ముఖోల్లాసము కలుగును. దీనివలన సంపాదించు ధనముచేత ననేకధర్మములు చేయవచ్చును.

అ—నీవు చెప్పినది సరియేను. హింస చేయవలసియున్నది కదా.

(కృష్ణు డీశ్లోకమున అపి=అయినను అనుటచేత అధర్మమే. అయినను యిది సు, అ, ధర్మముగనున్నది. యజ్ఞమందు పశుహింస చేసినను పాపముగ భావింపబడనట్లును, సర్కారు నౌకరి యొకయపరాధిని లెక్కచేయక దెబ్బలు కొట్టినను వాడు అపరాధిగ భావింపబడనటులను యీకర్మ హింసారూపమైనను పాపముండదని భావము.)

అ—నేను అస్తికుడను. అయినను నన్ను మన్నించి బంధుహింసలేని మరియొక కర్మమేదియైనను చెప్పరాదా.

కృ—నీవు నాబంధుడవుగను, సఖుడవుగను నుండుటచేతనే నీశ్రేయస్సు కోరి యే యీకర్మ చెప్పితిని. ఇంతకు మించిన కర్మమేలేదు.

అ—యుద్ధము చేయువారందరికిని మోక్షమే కలుగునా.

కృ—ధర్మముతప్పక యుద్ధము చేయువారందరికిని మోక్షమేను.

అ—క్షత్రియునికి యుద్ధమే శ్రేష్ఠమైనదని నీయభిప్రాయమైతే, సంధ్యావందనానుష్ఠానములు చేయనక్కరలేదని తోచుచున్నది.

కృ—ఒకని బృహస్పతి యని పొగడినంతమాత్రమున నితరుని తిట్టినట్టు భావము కాదు. సంవత్సరమునగల ఒక్కొక నెలయును ఒక్కటికన్న నొక్కటి శ్రేష్ఠతరమైనదని వర్ణింపబడినను పన్నెండుమాసములు గొప్పవియే. అట్లె యుద్ధప్రశంసకై యిట్లు

చెప్పబడినది. సంధ్యావందనాదులు ముఖ్యములేను. (నిత్యములగులేని యీస్వధర్మము చేయుము. (పయిన దెలుపబడిన శ్లోకార్థ ప్రాయమే నీకి ప్రస్తుతము తెలుపబడినది.)

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతం
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధ మీదృశం॥ ౩౨

(౩౨) అ—యుద్ధమున జయించినగదా సౌఖ్యము లనుభవించవగును. చచ్చిన నేమిగతి కాగలదు. ఇదియునుగాక యుద్ధమే సంభవింపకుండినయెడల స్వధర్మమెట్లు చేయనగును.

కృ—పార్థా! అయత్నముగ తటస్థించిన యుద్ధము స్వర్గమునకు తెరచిపెట్టిన వాకిలియగును. భాగ్యవంతులైన రాజులకే యిది లభించును. (జయించిన రాజ్యము, చచ్చిన స్వర్గము లభించునని భావము) ఈశ్లోకమున అపావృతం అనియుండుటచేత స్వర్గము మూయబడక వీరుపోవుటకు తగినటుల తెరువబడియున్నదనియు, అందుకు అడ్డములేదనియు నర్థము. యుద్ధమే స్వర్గద్వారముగనున్నది. అదియును తెరవబడినదిగ నున్నది. అచ్చటనుండువారు ద్వారమును మూసినను యీయుద్ధమను ధర్మమే ఆద్వారమును తెరచుటకు సిద్ధముగనున్నదనియు భావము.

యదృచ్ఛయా అనుటచేత ప్రయత్నములేక తటస్థించిన యుద్ధమును వదలకుము. యుద్ధమే సంభవింపకుండినయెడల స్వధర్మము విడిచిన పాపము తటస్థించదని భావము. దీనికి నిదర్శనముగ ౧౮ అధ్యా॥ ౪౩ శ్లోకమున యుద్ధమందు పారిపోరాదని చెప్పబడియున్నది.

ఈశ్లోకమున సుఖినః యనుటచేత యుద్ధము లభించువారు సుఖులని యేర్పడుచున్నది. యుద్ధమొక సుఖకార్యమాయనిన ఆపదమునకు పుణ్యవంతులని భావము. యుద్ధమున పోరినవారు సౌఖ్యముపొందుటచేత సుఖవంతులకే యిట్టి యుద్ధము తటస్థించునని చెప్పబడినది. భగవత్సంకల్పముద్వారా ప్రాప్తమయిన యీస్వర్గద్వారముగనుండు యుద్ధమును చేయుమని భావము. ఈశ్లోకమందలి ఈదృశం = ఇట్టి, అనగా పూజనీయులగు భీష్మద్రోణులు ప్రతిపక్షులుగ గల యీయుద్ధము యెట్లు మేలుచేయునని అర్జునుడు అడిగినటులను, ఈదృశమపి స్వర్గద్వారమ్=ఇట్లుండినను స్వర్గద్వారమే యని కృష్ణుడు చెప్పినటులను, ఈపదములవలన భావమేర్పడుచున్నది.

అ—ఆదెట్లు స్వర్గద్వారమగును.

కృ—వీరు ఆతతాయులయినందున వీరిని చంపవచ్చును.

అ—హింసచేయరాదని ధర్మశాస్త్రము దెలుపుచుండుటచే ఆతతాయులైనను ఆచార్యులను జంపనేరాదు.

కృ—గురు, బ్రాహ్మణ, బాల, వృద్ధులైనను జంపవచ్చునని యాజ్ఞవల్క్యులు వాసిరి.

అ—శాస్త్రము చంపవచ్చుననెనుగాని చంపవలెననలేదు. కాన, చంపుట చంపకుండుట నా యిష్టానుసారమేను.

కృ—నీవు వీరిని జంపి తీరవలయును. స్వతంత్రకార్యమయినయెడల నీయిచ్ఛానుసారము విడువనగును. ఎంతటి యాప్తులయినను ప్రతిపక్షులలో నుండువానిని యజమానునికార్యార్థమై చంపవలసినదేను.

అ—చంపరాదు చంపవచ్చును అను రెండును శాస్త్రములలో చెప్పబడినవి. గాన, అహింసా పరమోధర్మః అను విధిని పాటింపరాదా.

కృ—ఈరెంటిలో సామాన్యవిధిని వదలివేసి విశేషవిధిని నుపయోగించవలయును. కనుక, వీరిని జంపవలసినదే. (ఈ శ్లోకమునకు ౧౨ విచిత్రార్థములు కలవని శ్రీమాన్ ఆచార్యులవారు తెలిపిరి.)

అ—స్వధర్మమగుటచేత క్షత్రియునికి ధర్మయుద్ధమే శ్రేయమనియు, ఇదియే స్వర్గమునకు ద్వారముగనుండుననియు నీయభిప్రాయమైనయెడల నేను ౧అధ్యా॥ ౩౬, ౩౭ శ్లోకములలో వీరిని జంపరాదనినపుడు ఊరకుంటివేల

కృ—నీకు కలిగిన చిత్తభ్రాంతి యెంతమాత్రముపోయి నిలచునోయని పరీక్షించుటకయి యూరకుంటిని. దానికేమి. అందుకు సమాధాన మిప్పుడు తెలిపితిని. యుద్ధము చేయుము.

అ—యుద్ధముచేయ నాకు బుద్ధిపుట్టలేదు.

అథచే త్త్వం ధర్మ్య మిమం సంగ్రామం న కరిష్యసి
తత స్స్వధర్మం కీర్తించ హిత్వా పాప మవాప్స్యసి॥ 33

(33) కృ—యుద్ధము చేయకున్నయెడల కలుగుకీడును దెల్పెదను. ధర్మయుక్తమైన యీ యుద్ధము నీవు (అజ్ఞానముచేత) చేయకపోయినచో స్వధర్మఫలమును కీర్తిని సైతము పోగొట్టుకొనుటయేగాక పాపమునుకూడ పొందుదువు.

(అ—నేను ౧ అధ్యా॥ ౪౪ శ్లోకములో వీరిని జంపుట మహాపాపమని చెప్పితిని. నీవు యుద్ధముచేయకుండిన పాపమనుచున్నావు. పాపకర్ముడు నరక మనుభవింపవలసియుండును. కనుక నే నిపు డేమిచేయుదును.)

అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయాం
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే॥ ౩౪

(౩౪) కృ—స్వధర్మముచేయుము. కీర్తిని పొందుదువు.
అ—నాకు కీర్తితో పనిలేదు.

కృ—అపకీర్తిని పొందుదువు. (ఈశ్లోకమున భూతాని యనుటచేత ప్రాణులందరు స్త్రీలుసహా నీ అపయశస్సును ప్రశంసింతురని భావము.)

అ—నా అపయశస్సును నేను చింతింపను.

కృ—అపకీర్తి చావును మించినది. చచ్చుట తత్కాలమున కష్టముగ నుండును. అపకీర్తి కలకాలము సహింపకూడని కష్టముగ నుండును.

భయా ద్రణా దుపరతం మంస్యంతే త్వాం మహారథాః
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్॥

(౩౫) అ—నాకు వీరిమీదగల ప్రీతిచేత యుద్ధము చేయలేదను కీర్తిమాత్రమేల రాకూడదు.

కృ—ఈసంధి మునుపటి కాలమువంటిది కాదు. నీవు భయమువలన పారిపోయినట్లెంచుదురు.

అ—అటులనె ప్రజ లనుకొనినను నాకు చింతలేదు. (ఈశ్లోకములో లాఘవమ్ అనుటచేత నీవెనుక నిందించుటకు నీవు చింతపడకున్నను నీయెదుటనే నిన్ను అగౌరవపరచెదరని యర్థము.)

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాఽహితాః
నిన్దన్త స్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్॥ ౩౬

(౩౬) అ—భీష్మద్రోణులు మాత్రమేకదా నన్ను అగౌరవపరతురు. వారు పెద్దలు. వారినిర్లక్ష్యభావమునకు నే సహించుకొనెదను.

కృ—దుర్యోధనదుశ్శాసనాదులే నిన్ను అలక్ష్యము చేయుదురు.

అ—వారెన్నటికిని అట్లుచేయరు. వారికి నాసామర్థ్యము తెలిసేయున్నదికదా.

కృ—నీసామర్థ్యము తెలిసి, దానినే నిందింతురు. ముక్కోటిదేవతల సహాయముచేత సమరమున జయించితివనియు, శివుడు వేడుకకై యుద్ధముచేసెగాని లేకుండిన వీడు పాడైయుండెడివాడనియు, ఉత్తరగోగ్రహణమందు మేము వీనిజంపవలెనని యెంచనందుననే వీడు ప్రాణముల దక్కించుకొనెననియు,నిట్లనేకరీతుల నీసామర్థ్యమునే నిందించుచుందురు.

అ—వారట్లు నిందింపనిమ్ము.

కృ—వారిమాటలను నీవు సహింపవు.

అ—సహింప కేమి చేతునో.

కృ—అంతట యుద్ధమేమో జరుగును. నీకును నాకును అపకీర్తిమాత్రము సంభవించును.

అ—వారు తిట్టినంతమాత్రముననే యుద్ధము చేతుదునా.

కృ—విశేషముగ తిట్టినను నీకు కోపము రాకమానదు. అంతమాత్రమేకాక మీయన్న ధర్మరాజు నీ పరాక్రమమును తూలనాడినను నిన్నుని జంపుటకు యత్నింపక మానవు.

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్
తస్మా దుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః॥ ౩౭

(౩౭) అ—అటులయిన నన్నిపుడేమి చేయుమనుచున్నావు.

కృ—యుద్ధము.

అ—జయము కలుగునా.

కృ—౨ అధ్యా॥ ౬ శ్లోకములో ఆవిషయము నాకు తెలియదంటివే.

అ—జయము తెలియకుండిన నెట్లు యుద్ధము చేయవలెను.

కృ—కుంతీపుత్రుడా! నీవు చంపబడి స్వర్గమునయినను పొందుదువు. జయించి భూమిని (రాజ్యసుఖమును) అనుభవింతువు. కనుక యుద్ధమునకు కృతనిశ్చయుడవై లెమ్ము. (ఈశ్లోకములో అపజయమును ముందు తెలుపుటచేత నేనేమో యుద్ధమున జంపబడుదును. అయినను భగవంతునికి ప్రియమైనందున, స్వధర్మ మావశ్యకమని యెంచి యుద్ధము చేయవలయునని భావము.)

అ—చచ్చిన పిమ్మట వచ్చుస్వర్గము, జయించిన పిమ్మట లభించు రాజ్యము వలదని యిదివరకే చెప్పితినే.

కృ—నే నిపుడు చెప్పినది నీవు వలదనిన స్వర్గముకాదు; అది మోక్షము. (స్వర్గము అనుపదమునకు దుఃఖములేక తక్కువలేక సుఖముగ నుండునదియని యర్థము. ఇట్లుండు స్థానము మోక్షమేకదా. భాగవతములో స్వర్గార్థమై శౌనకాదులు వేయిసంవత్సరములు యాగముచేసిరని చెప్పబడినది. అట్టి మహానీయులు అశాశ్వతమగు నీ దరిద్రస్వర్గమును గోరియుందురా? కాన స్వర్గమనగ మోక్షమని భావము. చచ్చిన పిమ్మట దీని పొందుదువని యర్థము.)

అ—నీవు ప్రథమమున స్వర్గమని నుడివి, నేను ప్రశ్నింపగనే దాని సవరించి వేరర్థము చెప్పితివి. స్వర్గకామః యనుటకు బదులు సుఖకామః యని చెప్పియుండరాదా.

కృ—వేదము వేయిమంది తలిదండ్రులకంటె ప్రజలమీద యెక్కువ వాత్సల్యముకలది. తనబిడ్డలు గుణమునకు దగునట్టిమాటలు చెప్పి తలిదండ్రులు వారిని తమదారికి త్రిప్పుకొనునటుల, వేదము ప్రవృత్తికర్మ చేయువానికి అనగా ఫలేచ్ఛగలవానికి యీస్వర్గమునిచ్చు, నివృత్తికర్మ చేయువానికి, అనగా, ఫలేచ్ఛలేనివానికి ఆ మోక్షమునిచ్చు అర్థము గల రెంటికిని స్వర్గమను ఒకేపదమును ప్రయోగించినది. నీవే స్వర్గము కోరదవు.

అ—వేదరంగా, అమృతము గల స్వర్గమును కోరను. పునరావృత్తిలేని మోక్షమును కోరెదను.

కృ—అటులయిన, యుద్ధమునకు లెమ్ము.

అ—నా విషయమై నీ కేల యింతశ్రద్ధ?

కృ—మా యత్తకుమారుడవగుటచేత. (కౌంతేయ యనుటచేత నీయర్థ మేర్పడుచున్నది.)

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి॥ ౩౮

(౩౮) అ—భీష్మద్రోణులను జంపిన పాపములేదని నీనోటారనొక్కసారి దృఢముగ జెప్పుము.

కృ—నేను చెప్పినటుల చేసినచో పాపము రానేరాదు.

సుఖదుఃఖములను, లాభనష్టములను, జయాపజయములను, సమముగ భావించి అనగా, ఫలముకోరక యుద్ధమారంభింపుము. ఇట్లు చేసిన పాపమును (సంసారమును) పొందవు.

(ఈశ్లోకమున సమేకృత్వా యనుటచేత పైనదెలిపినసుఖదుఃఖాదిద్వంద్వములను, మా=లక్ష్మీసమేతుడగు పరమాత్మునియందుంచి యుద్ధము చేసిన పాపములేదనిభావము.)

(అ—పాపముండదుకదా యని సందేహముతో నడుగుచున్నాను.

ఇచట నైఅను ప్రయోగముచేత పురుషధర్మము నవలంబించి యధైర్యమును విడిచి ధైర్యము నవలంబించి యుద్ధము చేయుమని భావము.

అ—పాపభీతిగనే యున్నదే.

కృ—పాపము రాదు. మోక్షమే వచ్చును.

ఇచట పాపమ్=అనగా పరబ్రహ్మమని యర్థము. ఈ పదమును విసంధి చేయగా ప+అపమ్ అని యగును. ప=ఈశ్వరుడు, అప=తనకుపై నీశ్వరుడు లేనివాడు. (ఇట్టివాని పొందనగును.) అని యర్థము.

౭ అధ్యా॥ ౭ శ్లో॥లో ఓ ధనంజయా! నాకంటె వేరైన మిక్కిలి యుత్కృష్టమైన వస్తువులేదు. ఇదంతయు దారమునందు ముత్యములవలె నాయందు గ్రుచ్చబడియున్నది.

౮ అధ్యా॥ ౧౬ శ్లో॥ అర్జునా! బ్రహ్మలోకపర్యంత మితరలోకములకు పోయినవారికి పునర్జన్మము గలుగును. కౌంతేయా! నన్ను పొందినపిమ్మటమాత్రము పునర్జన్మము కలుగదు అను భగవంతునిమాటప్రకారము మోక్షము కలుగును.)

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధి ర్యోగే త్విమాం శృణు
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మ బన్ధం ప్రహాస్యసి॥ ౩౯

(౩౯) కృ—సుఖదుఃఖములను భగవంతునికి సమర్పించి స్వధర్మము చేయుము. నీవాస్తికుడవే కదా. ఈధర్మమును చేయకుండిన పాపము కలుగునని తెలిసికొనుము.

అ—యుద్ధమువలన నిహపరములందును కష్టమని తలంచెదను.

కృ—౩౦ శ్లోకములోపల చేసిన సుభియుక్తి శుభము గలదు.

అ—నేను యుద్ధములో చచ్చిన వేదాంతశ్రవణము లేక నాజన్మము విఫల మగును. కాన నాకు తత్త్వోపదేశము చేయవలయును.

కృ—౨ అధ్యాయము ౧౧ శ్లో॥ మొదలు ౨౦ శ్లోకములచేత జ్ఞానమార్గ ముపదేశించితిని. అంతఃకరణశుద్ధి లేనందున అది నీబుద్ధికి పట్టలేదు. కనుక కర్మయోగమును నుపదేశించెదను.

అ—కర్మయోగఫలము దారాపుత్రాది సంపదల ననుభవించుటతో సరిపోవుచున్నది. ౧ అధ్యా॥ ౩౨ శ్లోకమం దిదివరకే వీరిని జంపనిష్టములేదని చెప్పితిని. నాకు శ్రేయ మగుదానిని తెలుపుము.

కృ—నీవు ౧ అధ్యా॥ ౩౫ శ్లోకమున త్రైలోక్యాధిపత్యమును, ౨ అధ్యా॥ ౮ శ్లో॥ లో బ్రహ్మేంద్రాధిపత్యములు సహా వలదంటివి. ఈ సంగతి నాకు బోధపడియే యున్నది. నేచెప్పబోవునది యట్టి కామ్య, లేక, ప్రవృత్తికర్మ కాదు. మోక్షమునకు జ్ఞానముండవలయును. జ్ఞానోపయోగమైన కర్మమార్గము చెప్పెదను. కర్మవల్ల అంతఃకరణశుద్ధియై కర్మమం దభిరుచి గల బుద్ధి కలుగును. దానిచేత సంసారబంధము బొత్తిగ తెగిపోవును. ౪౭ శ్లోకమున చెప్పబడునట్లు కర్మమందుతప్ప ఫలమం దధికార ముండదు. అది జ్ఞానమునకు మెట్టుగనుండును.

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో నవిద్యతే
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్॥ ౪౦

(౪౦) అ—జ్ఞానము సులభమైనది. కర్మము కష్టమైనది. కృషి కడవరకు చేయవలసినట్లు దీనిని సాంతముగ చేసి తీరవలయును. పథ్యము దప్పిన రోగి కష్టపడునట్లు మంత్రతంత్రలోపములైన అల్లాడవలసియుండును.

కృ—నే చెప్పుకర్మము ముగింప పనిలేదు. తప్పినను బాధకము కాదు. ప్రారంభించి విడిచినను మేలేను.

అ—అట్లు సంపూర్ణము కానికర్మ గొప్పఫలమునెట్లొసగును?

కృ—వీర్యవంతమైన స్వల్పమందే గొప్పవ్యాధిని మాన్పునటుల నివృత్తికర్మచేత స్వల్పకర్మమైనను కాపాడును. ఫలమునకై చేసిన నియతము లుండవలయును. పంకావేయు పనివానిమీద పని బాగుగ చేయలేదని కోపించవచ్చును. స్నేహమున కొంత విసరినవాని నింకను విసరలేదని కోపించువాడుక లేదుకదా. అట్లే స్వల్పమైనను, నివృత్తికర్మచేత ఈశ్వరుడు తృప్తుడగును. కాన యుద్ధము చేయుము.

వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునన్దన
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్॥ ౪౧

విశిష్టాద్వైతము.

(౪౧) అ—కర్మ బంధహేతు వనుటచేత సందేహముగ నున్నది. ప్రవృత్తికర్మమందుమాత్ర మేమి తప్పుచున్నది?

కృ—నివృత్తికర్మయే గొప్పది. దీనియందు ఆత్మజ్ఞానము చేరియున్నది. అందుచేత అహంకార మమకారము లుండవు. ఫలమునందు కోరిక యుండదు. భగవన్ముఖోల్లాసమునకనియే చేయవలసియుండును. ఈకర్మ చేయువాడు ౫ అధ్యా॥ ౧౪, ౧౫ శ్లో॥ ఈ లోకమునకు కర్తృత్వమునుగాని, కర్మములనుగాని, కర్మఫలముల సంబంధమునుగాని, కర్మవశ్యుడుగాని ఆత్మసృజించలేదు. స్వభావము (ప్రకృతి సంబంధముచేత పుట్టినవాసన) కారణమగుచున్నది. స్వతంత్రుడయిన యాత్మ యొకనిపాపమునుగాని పుణ్యమునుగాని గ్రహింపలేదు. జ్ఞానవిరోధియైన పూర్వకర్మముచేత జ్ఞానము కప్పబడియున్నది. దానిచేత ప్రాణులు మోహమును పొందుచున్నారు, అను సంగతుల తెలిసియుండును. అందుచేత ప్రకృతివలన చెడినయాత్మను దానినుండి శుద్ధపరచుటకై ౭ అధ్యా॥ ౧౪ శ్లోకము ప్రకారము భగవంతుని ప్రపత్తిచేయ సమర్థుడుగనుండును. వీనిబుద్ధి మోక్షమందేకబుద్ధిగ నుండును. ప్రవృత్తికర్మునికి నిజాత్మస్వరూపజ్ఞానము లేక స్వర్గపుత్రపశ్వాది ఫలము లనేకముల ననుసరించుటచేత వీనికోరికలకు అంతములేదు. ప్రధానఫల మొకదాని ననుసరించి యితరఫలము లనెడి శాఖలును అనేకములు గలవు.

అంగడివానికి నొకబియ్యముమూట నెత్తిచ్చుట పరమ సులభము. చిల్లరసామానులు నిచ్చుట మిగుల కష్టము గదా. అట్లె భగవంతుడు నివృత్తికర్మలకు ఫలమగు మోక్షమును అనాయాసముగ నిచ్చును.

ద్వైతము.

ప్రవృత్తికర్ములకు ననేకకోరికలుండుటచేత వారు కోరినఫలము లిచ్చి సంతోషింపచేయుట కష్టము.

ప్రామాణికులకు నేను చెప్పునది సరిగా నుండును. అప్రామాణికులకు విరుద్ధముగ నుండును.

పైచెప్పినట్లు తెలిసినవారు భగవదాజ్ఞను మీరరాదని యెంచుదురు. విని, చూచి శోధింపనివారు కల్లించరు.

అద్వైతము.

అ—ఉం బుద్ధు లుండేన కర్మజ్ఞానము లను రెండేనా ముఖ్యము లైనవి?

కృ—కర్మజ్ఞానములు కలుగుటకును, తదితరబుద్ధులను త్రోసివేయుటకేకద గీతోపదేశము.

అ—అబుద్ధు లెవరికి?

కృ—అన్యానసాయులను=ప్రమాణాజ్ఞానరహితులకు. కర్మజ్ఞానములు రెండయిన ను ఫలమొక్కటియే.

అ—గొప్పఫలముగల కర్మజ్ఞానములు నానల్లనగునా?

కృ—కురునందనా! నీవు జన్మించిన వంశముచేత నీ కేమి తక్కువలేను.

(౩౯, ౪౦, ౪౧ శ్లోకములలో నివృత్తికర్మ స్తోత్రము చేయబడెను.)

అ—ప్రవృత్తికర్మవలని బోధకము దెలుపుము.

యా మిమాం పుష్పితాం వాచం ప్రవద న్త్యవిపశ్చితః
వేదవాదరతాః పార్థ నాన్య దస్తీతి వాదినః॥ ౪౨
కామాత్మాన స్స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్
క్రియావిశేషబహుళాం భోగైశ్వర్యగతింప్రతి॥ ౪౩
భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్
వ్యవసాయాత్మికాబుద్ధి స్సమాధౌ నవిధీయతే॥ ౪౪

(౪౨, ౪౩, ౪౪) ఈశ్లో॥లలో ప్రవృత్తికర్మము, దాని చేయువారు నిందింపబడిరి.

కృ—పార్థా! అపండితులు (అల్పజ్ఞానులు) వేదములయందుండు స్వర్గాది ఫలవాదములకాశపడి (స్వర్గాది ఫలములకంటె నధికమైన) వేరుఫలము లేదని వాదించుచు, కామ్యవిషయములందు మనస్సు నుంచి స్వర్గమే పరమమైన ఫలమనితలచి, జన్మము కర్మము ననుఫలములను (మూడింటికి) నిచ్చునట్టియు, నపరిమితములయిన క్రియలు నిండియున్నను (తత్వజ్ఞానములేని) స్వర్గాది భోగసంపదను ప్రతిపాదించుచున్నవనియు, పుష్పమే ఫలముగాగల (ఫలములేక పుష్పముతో ముగియునట్టి చెట్టువలె) శాశ్వతమయిన మోక్షఫలములేక పైపూపునకు మనోహరమయినమాటల చెప్పుచున్నారు. అమాటలచేత మనసు మోసపోయి భోగైశ్వర్యములయం దాశగలిగియుండువారికి సమాధి (మనసు) యందు నిశ్చయజ్ఞానము కలుగదు.

(ఈశ్లోకమున అవిపశ్చితః = అపండితుడు అనుటకు బదులు ఉడయవరులు అల్పజ్ఞానులని యర్థము చెప్పిరి. ఏలననగా, వీరు వేదము చదివి దానియందలి యర్థము గ్రహించి దానియం దున్న కొన్ని కామ్యకర్మల చేయుటచేత వీరిని కేవలమూఢు లనరాదనియు, వేదార్థమును వారు బాగుగ తెలియనందున నల్పజ్ఞానులనియు వీరభిప్రాయపడిరి. వి=విశేషముగ, చిత్=చిత్తమునకు, అపశ్=వేదాంతవిచారము చేయనివారు అని పదార్థము.)

ద్వైతము.

౪౨ శ్లోకమున, వేదవాదరతాః=వేదమున తెలియు పైయర్థము చూచువారు.

అద్వైతము

వాక్యములమాత్రము చూచువారు. తాత్పర్యము తెలియనివారు.

ఈశ్లోకమున పుష్పితాం=పూచినదానివలె శోభించుచున్నది యనిచెప్పిరి. పుష్పమందుమాత్రము సుఖ ముండలేదా యనగా, పుష్పమువలన స్వల్పకాలసుఖమే కాని పిమ్మట వాడిపోయిన దుర్వాసన కలుగును. అట్లె స్వర్గసుఖము స్వల్పకాలము. పుణ్యము క్షీణింపగా మనుష్యలోకమున పడవలసినదే. ఇట్టియశాశ్వతస్థానమే స్వర్గము.

అ—పుట్టుచు గిట్టుచు నుండుటచేత నేమిహాని? ఈకర్మ చేయరాదా?

కృ—అనేక కర్మల చేయవలసియుండుటచేత మిగుల శ్రమకలుగును.

అ—ఈక్రియ లేల చెప్పబడినవి?

కృ—బి. ఎ. చేయుటవలన మనుష్యునికి బుద్ధి హెచ్చునటుల, యజ్ఞమువలన ఆత్మకు శక్తిహెచ్చును. ఈ యల్పజ్ఞానులు చెప్పుమాటలను వినగూడదు. ౩౯ శ్లో॥ లో చెప్పినటుల నివృత్తికర్మ చేసిన మోక్షము కలుగును.

త్రైగుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున
నిర్ద్వన్ద్వో నిత్య సత్త్వస్థో నిర్యోగ క్షేమ ఆత్మవాన్॥ ౪౫

(౪౫) అ—ప్రవృత్తికర్మ చెడ్డదయిన వేద మేల చెప్పినది?

ద్వైతము—కృ—వేదములు త్రిగుణసంబంధమును తెలుపును.

అద్వైతము—ఈమూడు ప్రాకృతసంసారములను బాపును.

విశిష్టాద్వైతము.

వేదము వేయితల్లులకంటె నధికవాత్సల్యము గలది. సాత్త్విక, రాజస, తామసులను మూడుతరగతులవారికి తగినటుల చెప్పుచున్నది.

అ—నేను యేగుణము గ్రహించవలయును?

కృ—ఏదియును వలదు. ద్వంద్వములు వలదు.

అ—యోగక్షేమము లెట్లు జరుగును?

కృ—దానిని విడలుము.

అ—భార్యాబిడ్డలగతి యెట్లు?

కృ—౯ అధ్యా॥ ౨౨ శ్లోకమున చెప్పునటుల ఆత్మజ్ఞానికి నుండుము. ఆభార మీశ్వరునిది. గోపురమును మోయున ట్లుండుబొమ్మలు నిజముగ దానిని మోయలేవు కదా. అట్లే అవివేకి తనకుటుంబమును తానే రక్షించునటు లనుకొనుచుండును.

యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః॥ ౪౬

(౪౬) అ—వేదమున చెప్పబడినదానిని యెట్లు విడువనగును?

కృ—అమరమున దొంగ యని పేరున్నదికాన దొంగతన మొకకార్యమని చేయనగునా?

విశిష్టాద్వైతము.

ఎటుల అన్నిప్రక్కల జలము ఊరు తటాకమునందు యెంతమాత్రము కావలసినదో యంతమాత్రమే జలము గ్రహింపబడుచున్నదో యట్లె ఆత్మజ్ఞానము గల బ్రాహ్మణుని కెంతమాత్ర ముపాదేయమో అంతమాత్రము (ఫలరహితమయిన కర్మమాత్రము) వేదమునుండి గ్రహింపదగినది.

ద్వైతము.

అ—ప్రవృత్తి నివృత్తికర్మలయందొక్కొక్కగుణ మున్నది. కాన రెండును సరియని తోచుచున్నది.

కృ—అట్లు కాదు. నివృత్తికర్మయందు కర్మజ్ఞానములు రెండును చేరియున్నవి. ప్రవృత్తికర్మ బావి. నివృత్తికర్మ సముద్రముగ నున్నది. సముద్రమందు చేయుకార్యము బావియందు జరుగదు. బావియందు జరుగు కార్యము సముద్రమందు జరుగునుకదా.

ప్రవృత్తి కర్మమువ స్వర్గముమాత్ర మనుభవింపనగును. నివృత్తి కర్మము తలచిన లోకములకన్నిటికిని పోనగును. బి.ఏ., బి.యల్., చేసినవాడెక్కడయినను వాదింపవచ్చును. ప్లీడరు కట్లు సరిపడదుకదా. (ఈకారణములచేత నివృత్తికర్మయొక్క గొప్పతనము వెల్లడి యగుచున్నది.)

కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన
మాకర్మఫలహేతుర్భూర్మాతే సంగోస్త్వకర్మణి॥ ౪౭

(౪౭) కృ—నీవు కర్మమునందుమాత్ర మధికార ముండవలయును. ఫలమునం దెప్పుడు ఆశ కలుగవలదు. (అనగా ఆత్మ కర్తకాదు. ఫలములను అనుభవించునది కాదు. ఈరెండును ప్రకృతి సంబంధమైన శరీరమునకే సంబంధమని తెలియవలయును.) కర్మలను (శాస్త్రవిహితకర్మలను) వదలుటయందు నీ కాసక్తి వలదు.

ద్వైతము.

కర్మము చేయు విషయములో ఫలము కోరక, (అనగా నపేక్షించి చేయక యని భావము.)

అద్వైతము.

కర్మఫలమునకు హేతువుకాక, (అపేక్షించక యని భావము.)

ఈశ్లోకమున తే—నీకు అనుటచేత, ఆస్తికుడనగు నీకు అని యర్థము. ఇట్టినీవు కర్మ చేయుమనుచున్నారనియే చేయవలయును. ఫల మిచ్చువాడీశ్వరుడు. మనము చేయుకర్మకు ఫలము లభింపవలసియుండినను మనము కోరరాదు.

యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనఞ్జయ
సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే॥ ౪౮

(౪౮) అ—కర్మయందిన్ని నిబంధనలయిన నావల్ల కాదనియు, కర్మను వదలవలయుననియు తోచుచున్నది.

కృ—ధనంజయా! అహంకార మమకారములను వదలి యోగమునందు నిలిచి యుద్ధాదికర్మల చేయుము.

అ—ఫలము కోరకుండిన కార్యము సిద్ధించునా?

కృ—సిద్ధించినను సిద్ధింపకుండినను ఆభారమును నామీద వేయుము.

అ—యోగ మనగా నేమి?

కృ—సిద్ధి, అసిద్ధియందు సమముగనుండుటే యోగ మనబడును. కాన అహంకార మమకారములను ఫలమును వదలి కర్మ చేయుము.

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనఞ్జయ
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః॥ ౪౯

(౪౯) అ—౨ అధ్యా॥ ౪౦ శ్లో॥లో కర్మ కొంచము చేసినను చాలునని నీవు చెప్పగా సులభమని యెంచితిని. ఇపుడు కష్టమని తోచుచున్నది. కాన సులభమగు ప్రవృత్తికర్మ చేసెదను.

కృ—(అకర్మ కూడదు.) ధనంజయా! జ్ఞానయోగము (అనగా ప్రధాన ఫలమును వదలుటయు, అవాంతరఫలములు సిద్ధించినను లేకపోయినను సుఖదుఃఖములు లేకుండుటయు అను తెలివితో గూడినకర్మము) కంటెను (అట్లుకాని) కర్మమత్యంత హీనమైనది.

అ—నాబుద్ధి దేనియందు చేర్చవలయును?

కృ—జ్ఞానపూర్వకకర్మమునే శరణముగ వెదకుము.

౪ అధ్యా॥ ౨౩ శ్లో॥లో ఆత్మజ్ఞానమునందు స్థిరబుద్ధి గలిగి యితరమందాశ వదలినవారమునని, ఫలమును కోరి కర్మలజేయువారు నిత్యసంసారు లగుదురని చెప్పబడెను.

బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్॥ ౫౦

(౫౦) అ—మనసు సరిపడునా?

కృ—దాని జయించవలెను.

అ—నావల్లనగునా?

(ఈశ్లోకమున ధనంజయ యని సంబోధించినందున యుద్ధమున శత్రువులజయించును ధనము సంపాదింతును దానిమీద గూర్చుందును అంటివే. అట్టిశూరునికి మనసును జయించు శక్తిలేదా యని భావము. బ్రహ్మజ్ఞాని పుణ్యపాపములను విడలి నిరంజనుడయి పరబ్రహ్మమును చేరునని ముండకోపనిషత్తు చాటుచున్నది. ఈయర్థము చెప్పబడుచున్నది.)

కృ—జ్ఞానపూర్వకకర్మయుక్తుడు కోరికలను పుణ్యపాపములను రెంటిని విడలుచున్నాడు. కనుక అట్టి జ్ఞానయోగముకొరకు యత్నము చేయుము.

అ—కర్మల చేయనగును. ఇట్లు విభజించి చేయుట కష్టము. శరీరముతో ప్రయాసపడుట సులభము. మనసును దిద్దుట కష్టము.

కృ—కర్మలు చేయునపుడు పైచెప్పిన జ్ఞానము చేరుటె సామర్థ్య మగును. కనుక కష్టపడి బుద్ధిని వశపరచుకొనవలయును.

కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః
జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛన్త్యనామయమ్॥ ౫౧

(౫౧) అ—(కథం భీష్మ మని తోచునే యేమిచేయుదును?) కర్మను అంగీకరించినా యుద్ధము చేయవలసివచ్చును. కర్మము చేయుచుండిన నంతఃకరణశుద్ధి యుండదు. జ్ఞానముకలుగదు. కృష్ణా! పోనిమ్ము ఇట్లు కష్టపడి కర్మము చేసినచో ఫలము కలదా?

కృ—(నే చెప్పినటుల చేసిన కలదు.)

జ్ఞానయోగయుక్తులైనే బుద్ధిమంతులు కర్మముచే కలుగు ఫలమును వదలి జన్మబంధములనుండి విడువబడి దుఃఖరహితమైన పదమును (మోక్షమును) పొందుచున్నారు. ౪ అధ్యా॥ ౯ శ్లో॥లో చెప్పినటుల అప్రాకృతమైన భగవంతుని జన్మకర్మము లనెరిగినవాడు మరల జన్మమును పొందడు. నన్నే పొందును.

అ—నీ జన్మకర్మలు నాకు తెలిసియే యున్నవే. నాకేల మోక్షము కలుగలేదు?

కృ—శరీరమును విడలిన పిమ్మట కదా యాపదవి లభించును.

యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి
తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ॥ ౫౨

(౫౨) అ—కర్మమేల చేయవలె?

కృ—అంతఃకరణశుద్ధికై.

అ—ఎంతవరకు చేయాలె?

కృ—అంతఃకరణశుద్ధి కలుగువరకు.

అ—అంతఃకరణశుద్ధి యైన దెట్లు తెలియును?

కృ—అన్నివిషయములలోను వైరాగ్యము పుట్టుటే యిందు కానవాలు కదా.

విశిష్టాద్వైతము.

అ—సిద్ధి అసిద్ధియందు సమముగ నుండి కర్మ చేయవల్లకాదు.

కృ—ఆకర్మ చేయవలసినదేను. అపుడే యంతఃకరణశుద్ధి కలుగును.

అ—అంతఃకరణశుద్ధి లేనివానికీ కర్మ చేయుట దుస్తరము. నీవు చెప్పినటుల యీ కర్మము చేసినటులయితే అంతఃకరణశుద్ధ యైనదనియే యెంచవలెను. అపుడు కర్మ మనవసరమే యగును.

కృ—అట్లుకాదు. ఆరంభమున అశుద్ధమనసుతోనే కర్మలచేసి, నాకర్పణము చేయుము. నీ విట్లు చేయుచుండిన నామాటయందు నమ్మిక కలిగియున్నావని యెంచి కరుణించి నీ మనసును నేను దిద్దుదును.

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా
సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి॥ ౫౩

(౫౩) అ—వైరాగ్యము కలిగినదని యెట్లు తెలియనగును?

విశిష్టాద్వైతము.

కృ—నావలన వినుటవలన విశేషముగ తెలిసికొనినదయి యొక్క విధముగా నుండెడు నీ బుద్ధి మనస్సులో నెపుడు నిలకడ కలదగునో యపుడు.

ద్వైతము.

వేదవాక్యములనేకవిధములుగ నుండును. వానిని సందేహింపక పరబ్రహ్మలో నెపుడు మనసు నిలుచునో యపుడు కర్మయోగఫలము కలిగినటుల.

అద్వైతము.

ఐక్యమైనయోగుల కర్మజ్ఞానఫలము లభించినటుల.

అ—౫౩ శ్లోకమున చెప్పినటుల కర్మచేసిన యంతగొప్పస్థితికి వత్తునా?

కృ — నాపలన వినుటచే నీకు విశేషబుద్ధి కలిగెను.

అ — మరేల యాస్థికి రాలేము?

కృ — మననము చేయనందున బుద్ధి చలించుచున్నది. అట్లు చేసి నీబుద్ధి నిలిచిన ఆత్మజ్ఞానము కలుగును.

(౨వ అధ్యా॥ ౫౧ శ్లోకములో గొప్పఫలమును, ౫౩ శ్లోకములో మోక్షము, అద్వైతరీత్యా ఐక్యమును కృష్ణుడు తెలుపగా అర్జునునికి జ్ఞానముం దాశగలిగి జ్ఞాని లక్షణముం జెప్పుమని అడుగుచున్నాడు.)

స్థితప్రజ్ఞస్య కాభాషా సమాధిస్థస్య కేశవ
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్॥ ౫౪

(౫౪) అ — కేశవా! సమాధియందుండి చలింపని జ్ఞానము గలవానికి లక్షణ మేమి? ఆ జ్ఞాని యెట్లు మాట్లాడును? ఎట్లు కూర్చుండును? యెట్లు యితరకార్యములు జరుపును? (ద్వైతాద్వైతరీత్యా సమాధియందుండు యోగిలక్షణ మడిగెననియు, విశిష్టాద్వైతరీత్యా మనసును స్వాధీనపరచుకొనిన పండితునిలక్షణ మేమి యని యడిగెననియు, క్రిందనే సమాధ్యవస్థ తెలుపబడెననియు నర్థము.)

భగవానువాచ.

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞ స్తదోచ్యతే॥ ౫౫

(౫౫) కృ — పార్థా! ఎవడు తనయాత్మయందే మనసును తృప్తిపరచి కోరికలను నన్నిటిని విడుచునో వా డప్పుడు స్థిరజ్ఞానము గలవాడని చెప్పబడును. (రాగము (ఆశ) వదలిన ఈస్థితికి వచ్చును.)

దుఃఖేష్వనుద్విగ్నమనా స్సుఖేషు విగతస్పృహః
వీతరాగభయక్రోధః స్థితధీ ర్ముని రుచ్యతే॥ ౫౬

(౫౬) దుఃఖములు సంభవించునపుడు దుఃఖపడని మనసు గలవాడును, సుఖవిషయములం దాశలేకయు, రాగము, భయము, క్రోధములేనిముని స్థిరజ్ఞానము కలవాడని చెప్పబడును.

(అద్వైతము.— ఇది వ్యవహారదశ. ౬ అధ్యా॥ ౨౫ శ్లో॥ లో చెప్పినటుల మెల్ల మెల్లగ మనసును స్వాధీనపరచవలెను.)

య స్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ ౫౭

(౫౭) (కృ — స్నేహమువలన దుఃఖము కలుగును. దానిని వదలుము.)

(అ — అది వదలుట?)

కృ — ఎవడు దేనియం దాశ లేనివాడుగ, నాయా శుభములను అశుభములను పొందినపు డామోదింపక ద్వేషింపక యుండునో వానిజ్ఞానము స్థిరము. (కాన అధిక స్నేహము వలదు.)

యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశః
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ ౫౮

(౫౮) కృ — ఎవుడైతే పురుషుడు, తాబేలు తన యవయవములను భయము గలిగినపుడు ముడుచుకొనునటుల, విషయములయందు వ్యాపించియుండు యింద్రియములను యింద్రియ విషయములనుండి నివర్తింపజేయునో అపుడు వానిజ్ఞానము స్థిరము.

(బిడ్డ చెడిపోవుటకు పెద్దవారు నేర్ప నవసరముగనుండనట్లు, యింద్రియములు చెడుమార్గములందు పోవ సిద్ధముగనే యుండును. గుర్రములు కసవు మేయుటకయి పోవునటుల యింద్రియములు విషయముల ననుభవింప గోరుచుండును. వాని నిరోధింపవలెను.)

ద్వైతము, అద్వైతము.

అపరోక్షజ్ఞాని సంగతి చెప్పబడెను.

విశిష్టాద్వైతము.— పండితు డేమి చేయవలయు ననగా, ౫౫, ౫౬, ౫౭ శ్లోకములందు చెప్పబడినటుల చేసిన ౫౮ శ్లోకములోవలె ఆత్మజ్ఞానము తనంతటనే కలుగును.

మనస్సు ఒక కుమారుడుగ చెప్పబడుచున్నాడు. వీడు యింద్రియములను దుష్టులగు స్నేహితులతోడ చేరి చెడియున్నాడు. ప్రథమమున నాదుష్టస్నేహితు లగు ఇంద్రియములను పారదోలవలెను. పిమ్మట చెడియుండు మనసుకు నా చెడు ఇంద్రియములయందుండు ఆశను పోగొట్టవలయును. మనసును నేల దిద్దవలయు ననగా తన సహాయులగు బాలురు రానందుచేత బాలుడు బైటపోవ సామర్థ్యుడు గాకున్నను, వారు రాలేదని చింతించుచునే యుండును. అందువలన సహా, హాని కలదు. అటులే యింద్రియముల సంబంధము లేకుండచేసినను మనసుమాత్రము చింతగలిగియుండును. కాన, ఆమనసును దిద్దవలయును.

3 అధ్యా॥ ౬ శ్లో॥లో ఏమూఢాత్మ కర్మేంద్రియములను అడచి మనస్సుతో విషయములను స్మరించుచున్నాడో వాడు మిథ్యాచారుడు అనబడుచున్నాడని చెప్పబడినది గాన ముఖ్యముగా మనసును నిగ్రహించవలయును.

బహుదినములుగ చూడని తనస్నేహితుని జూచినతోడనే బాలునికి మునుపటిప్రీతి యెప్పటియట్లు కలుగును గాన, వారు మరల కనుపడనిచోట నీబాలుని నుంచవలెను.

వాని సేవయిన సద్గ్రంథములు చదివించి పూర్వవాసన పోగొట్టవలయును. ఇట్లు చేసినటు లయిన నీబాలుడు బుద్ధిశాలియై మరల నెప్పుడామష్టులతో చేరడు. సుఖపడును. ఇటులే మనసును దిద్దినపిమ్మట రాగము, భయము, క్రోధము వీనిని సవాసనగ పోగొట్టవలయు. ఇట్లు చేసిన మనసు సరిపడి, ఆత్మయందే తృప్తి కలదియగును.

ఈ మనసునే యాడుబిడ్డగ చెప్పుచున్నారు. ఆడుబిడ్డ తల్లియింట పుట్టి పెరిగి భర్తయింటికి పోవలసియున్నది. అటులే మనసు హృదయమందు బుట్టి పరమాత్మలో లయింపవలసియున్నది. ఇందుకయి తోడిబాలికలను చేరనీయకచేసి బాలిక మనసున తమ యింటియందు, బాలికలయందుఉండు యాశను త్యజింపజేసి, యత్తగారి యింటికిబంపి తండ్రియు కొన్నిదినము లచట నివసించి తమ యింటికన్న అత్తగారిల్లు సుఖతరమైనదని ఆమెకు బోధించి యిక్కడి వాసనను పోగొట్టగా పిమ్మట ఆమె యత్తగారింటనే వాడుకపడి తుదకు తన్నెపుడయిన రమ్మని పిలిచినను నాకు గృహకృత్యముల చూచుటతోడ సరిపోవుచున్నది. కాన నేనిపుడు రాను వీలుపడదని నిరాటంకముగ చెప్పును కదా. అట్లే బాలికలగు యింద్రియముల చేరనీయకచేసి యధికస్నేహము లేక మనసును దిద్ది రాగభయక్రోధములను సవాసనగ బోగొట్టిన నాత్మయందు మనసు నిలుచును.

విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః
రసవర్జం రసో౽ప్యస్య పరం దృష్ట్వా నివర్తతే॥ ౫౯

(౫౯) (అ—ఇంద్రియముల నెట్లు జయింపనగును ?)

కృ—౬ అధ్యా॥ ౧౬ శ్లో॥లో అధికముగ భుజించినవానికి, మొదలే భుజింపని వానికి యోగము సిద్ధింపదని చెప్పబడును. కనుక ఆహారమును తగ్గించవలయును.

రోగికి తినుటకు శక్తిలేకుండినను పదార్థముల ననుభవించుటకు మాత్ర మాశయుండును. అట్లే యాహారము తగ్గించినను విషయములయందలి భోగేచ్ఛ వదలదు. కాన విషయములయందలి భోగ్యబుద్ధిని వదలవలయును.

అ—ఆశ యెట్లు వదలును ?

కృ—పరమాత్మ దర్శనముచేత.

యతతో హ్యపి కౌన్తేయ పురుషస్య విపశ్చితః
ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః॥ ౬౦

(౬౦) అ—మనసునుమాత్రము జయించిన చాలదా? ఆదేకదా బంధకారణము?

కృ—కుంతీపుత్రుడా! జ్ఞానము గల పురుషుడు (ఇంద్రియములను జయించుటకు) ప్రయత్నము చేసినను బలీయములయిన యింద్రియములు మనస్సును బలాత్కారముగ హరించును. కనుక ఇంద్రియములనుసహా వశపడవలయును.

(అ—అట్లు చేయుటకు సాధన మేది ?)

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ ౬౧

(౬౧) కృ—ఇంద్రియముల నన్నిటిని (నాయందు) నిలిపి, నన్నే ప్రధానముగ నాశ్రయించి యుండవలయును. ఇంద్రియములు యెవనికి వశ్యములో వానికి వానిజ్ఞానము స్థిరము.

(ఇట్లు యింద్రియముల జయించుటకు ప్రయత్నించి, యశుద్ధమనసును భగవంతునికి సమర్పించిన, నాతడు దిద్దును.) దీపము వచ్చినతోడనే చీకటిపోవును. చీకటిని పోగొట్టించి, పిమ్మట దీపమును దెచ్చుటకు సాధ్యపడదుకదా. పరిశుద్ధమైన మనసుతో ఈశ్వరుని ధ్యానించుటకు మొట్టమొదట సరిపడదు. కొంతకాలము ఆశుద్ధమగు మనసుతోనే యీశ్వరుని ధ్యానించుచుండినచో, కాలక్రమమున ఈశ్వరునికి కరుణగలిగి యీ యశుద్ధమయిన మనసును సరిపరచి, దీని శుద్ధపరచునని భావము.)

(౨ అధ్యా॥ ౬౧ శ్లోకములో చెప్పినటుల మనసును భగవంతునియందు నిలిపి యింద్రియములను స్వాధీనములో నుంచుకొనినయెడల కలుగు అనర్థము లీక్రింద తెలుపబడుచున్నవి.)

ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గస్తేషూపజాయతే
సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధో౽భిజాయతే॥
క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి॥ ౬౩

(౬౨, ౬౩) కృ—పురుషుడు శబ్దాది విషయములను చింతింపగా వానియందు ఆశ (పట్టు) కలుగుచున్నది. ఆశవలన కామము (ఇచ్ఛ) కలుగుచున్నది. ఇచ్ఛ పూర్తి కానపుడు కోపము గలుగుచున్నది. కోపముచేత మోహము (కార్యాకార్య వివేకము లేమి); మోహముచేత శాస్త్రజ్ఞానము తప్పుచున్నది. (తాను ప్రారంభించిన యింద్రియజయము మొదలగు యత్నములను మరచిపోవుచున్నాడు.) స్మృతి తప్పుటచేత బుద్ధి (ఆత్మజ్ఞానార్థమైన ప్రయత్నము) చెడుచున్నది. బుద్ధి చెడుటవలన పురుషుడు నశించిపోవుచున్నాడు. (మరల సంసారసముద్రములో మునిగిపోవుచున్నాడు.)

(ఈపై చెప్పబడిన విషయధ్యానమే యింతకీడునకు కారణ మగుచున్నది. మన మేవస్తువునైనను జూచినపుడంతటితో దానిని మరవవలయును. అట్లుచేయక నావస్తువు యొక్క యతిశయమును చింతింప నారంభించుటే విషయధ్యానమనబడును. ఇట్లావిష

యము ను బాగుగ దలచుటచేత దానియందు ఆశ తప్పక కలుగును. ఆయాశ నట్టె మనసున నుంచితిమేని యదియే కామమగును. ఆశకు కామమునకు తారతమ్య మేమనిన, సంగము ఆశను లేతస్థితి. కామము ముదిరినస్థితి. సంగమును వివేకముచేత త్రిప్పనగును. కామము గలవానికి వివేకము బొత్తిగ లేకపోవును. అందుచేత నట్టిహాని సంభవించినను ఆవిషయము ననుభవింపవలసినదియేను అని నిశ్చయముగ నెంచియుండు ఆకామపరుని మనసు త్రిప్పుట కష్టము. ఇంత దృఢమనసుతో తాను తలచిన విషయము ననుభవింప యత్నింపగా నది లభింపకుండిన క్రోధము కలుగును. (ద్వైతాద్వైతములం దీక్రోధము కార్యము చెరచినవానియందు గలుగునని తెలుపబడెను. విశిష్టాద్వైతములో కార్యము చెరచినవానియందు కోపము కలుగుటవలన అంత తప్పుకాదు. కాని నిరపరాధులయందు సహా కోపము కలుగునని చెప్పబడెను.) ఈసంగతి లోకసాధారణమైనదే కదా. మనకు కోపము కలిగినపుడు మనతో మాటలాడవచ్చినవారిని ధిక్కరింతుము. లేక కోపము నుండువారితో పలుక వెరతుము. శ్రీరాముడు సహా సీతావియోగమున గలిగినకోపమునకయి అపరాధము చేయని త్రిలోకములను సంహరించునటుల చెప్పెను. అయితే శ్రీరాముడు భగవంతుడు గాన అతడు స్త్రీయం దధికసంగము గలవాని గతి యిట్లుండునని చూపించుటకట్లు కోపించెనని తెలియవలయును.) తన మనోరథ మీడేరని యతనికి అకార్యమును (అనగా నెట్టి చేయరాని కార్యమునయినను) చేయవలయునని తోచును. ఇట్లు తోచుట మోహ మనబడును. ఇట్లు కార్యాకార్యవివేచన లేని వీనికి స్మృతివిభ్రమము కలుగును. అనగా శాస్త్రజ్ఞానము లేకపోవును. మరపు గలుగును. జీవహింస చేయువాడు తాను మరల నధికారులచేత జంపబడునని యెరిగియే యుండును. ఆయనను అక్రోధసమయములో వాడావిషయమున మరపుగలిగియుండును. ఈవిషయము బుద్ధిమంతుడు మరచునా యనిన అపుడు బుద్ధియు చెడిపోవును. ఇట్లు బుద్ధిచెడి చెడుకార్యములు చేయుటచేత ఆత్మ నాశమగును.)

౨ అధ్యా॥ ౧౨ శ్లో॥ లో ఆత్మ నిత్యమని చెప్పియున్నదే. దీని కెట్లు నాశము గలుగుననిన కుంభీపాకాది నరకముల ననుభవించుటచేత నాశమునొందును. కాన నెల్లవారును సర్వానర్థములకు ప్రథమకారణముగ నుండు విషయధ్యానమును చేయకుండవలయును. ఇంద్రియములు బలవంతములయినందున వీనిని అణచుట కష్టమైన కార్యముగ నుండును. అందుచేత ౬౧ శ్లోకమున చెప్పినటుల మనస్సు భగవద్ధ్యానముచే సర్వదోషములు తొలగి నిర్మలమైనపుడు దానికి యింద్రియములయందలి ఆశ నివర్తించును. మనసు ఆశలను విడిచినపుడు యింద్రియములు వానికి వశములైయుండును. అట్టివానికి ఆత్మస్వరూపము సులభముగ నగును. కనుక చెడుటకు కారణము విషయధ్యానము. తరించుటకు కారణము భగవద్ధ్యానము. ఈవిషయమును ముముక్షువులు గమనింపవలయును.

ఈ ౨ అధ్యా॥ ౬౨, ౬౩ శ్లోకములను శ్రీమాన్ లక్ష్మణాచార్యులవారు కాలండరు శ్లోకములని చెప్పువాడుక గలదు. ఏలననగా, ప్రతివారును తెల్లవారగనే కాలండరులో తేదులను త్రిప్పుదురు కదా. ఈ శ్లోకములను ఒకకాగితములో పెద్దయక్షరములతో వ్రాసి కాలండరుప్రక్కనుంచి, దినదినము ఉదయము చదివి యనుసంధానము చేసి, యీ శ్లోకములలో దెలుపబడిన సంగతులను జ్ఞాపక ముంచుకొని శ్రేయముబడయుటకు యత్నించవలయును.

రాగద్వేషవియుక్తైస్తు విషయా నిన్ద్రియైశ్చరన్
ఆత్మవశ్యై ర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి॥ ౬౪

(౬౪) అ — భగవంతుడా విషయముల ననుభవించుటకే కద యింద్రియముల నొసంగినది? నీవు విషయధ్యానమే వలదనుచున్నావే.

ద్వైతాద్వైతము. కృ — రాగద్వేషములనువదలి మనసును స్వాధీనపరచుకొని తనకు వశ్యములైన యింద్రియములతో విషయములను అనుభవించిన స్వస్థతగలుగును.

విశిష్టాద్వైతము.

విషయములను తిరస్కరించవలయును. అందుచేత మనోనైర్మల్యము కలుగును.

ప్రసాదే సర్వదుఃఖానాం హాని రస్యోపజాయతే
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి॥ ౬౫

(౬౫) అ — మనసు సరిపడుటచేత నేమి లాభము?
కృ — మోక్షము కలుగును.
అ — బ్రహ్మజ్ఞానము లేకయే మోక్షము కలుగునా?
కృ — మనసు సరిపడిన జ్ఞానము కలుగును.

నాస్తి బుద్ధి రయుక్తస్య నచాయుక్తస్య భావనా
నచాభావయత శ్శాంతి రశాంతస్య కుత స్సుఖమ్॥ ౬౬

(౬౬) ద్వైతము, విశిష్టాద్వైతము.—కృ— మనసు సరిలేనివానికి శుద్ధాత్మస్వరూపజ్ఞానము, ఆత్మధ్యానము గలుగవు. ధ్యానము లేనందున విషయములయందలి యాశ నివర్తింపదు. అందుచేత మోక్షము గలుగదు.

అద్వైతము.

మనసు సరిపడనివానికి ఆత్మస్వరూపజ్ఞానము, ఆత్మజ్ఞానాభినివేశము (నిశ్చయము) కలుగదు. కనుక వీనికి విషయములందు ఆశ వదలదు. అందుచేత సుఖములేదు అని యర్థము. శరభంగమహర్షి యింద్రుడు ప్రత్యక్షమైనపుడు స్వర్గమును కోరక యతని తృణీకరించి శ్రీరామునిసన్నిధిలో ప్రాణము విడిచి మోక్షమునకు బోయెను. ఆశకు దాసు

లయినయెడల నెల్లవారికిని దాసులుగ గావలసియుండుననియు, అట్లే మనసు దాసియైన యెడల లోకులందరు మనకు దాసు లగుదురనియు శంకరభాష్యము.

ఇంద్రియాణాంహి చరతాం యన్మనో౽నువిధీయతే
తదస్య హరతి ప్రజ్ఞాం వాయు ర్నావ మివాంభసి॥ ౬౭

(౬౭) అ—ఇంద్రియములను మనసును జయించుట యసాధ్యమైనపని. వీనిలో ముఖ్యముగ దేని జయింపవలయునో దాని నొక్కటిని తెలుపుము.

కృ—రెండును ముఖ్యమయిన విషయములేను. అయినను ముఖ్యముగ మనసును జయింపవలయును.

ఏమనసు విషయములయందు ప్రవర్తింపుచున్న యింద్రియముల ప్రవృత్తిని అనుసరించి నడచుచున్నదో యామనసు ఆపురుషునియొక్క ప్రజ్ఞను (శుద్ధాత్మస్వరూపజ్ఞానమును), జలమునందు ఓడను ప్రతికూలమైన గాలివలె, హరించుచున్నది. (కనుక మనసే ముఖ్యమైనది. మనసు సరిగా నుండునపుడు యింద్రియకార్యము లేమియు హానిచేయజాలవు. హనుమంతుడు సీతాన్వేషణార్థము లంకలో రాత్రి సంచరించునపుడు రావణుని భార్యలను (వస్త్రములు తొలగియుండిన వారిని సహా) చూచి, యట్లు చేసినందుకు తన్ను నిందించుకొని మరల తనమనసు సరిగ నున్నందున బ్రహ్మచర్యమున కేభంగమును గలుగలేదని సమాధానము చేసికొనెను. మధుసూదన సరస్వతి మనసు చెడుమార్గమున బోవునట్టి యొక యింద్రియము వెంట బోయినను హాని యని యభిప్రాయపడిరి.)

తస్మా ద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః
ఇంద్రియాణీంద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ ౬౮

ద్వైతాద్వైతము.

(౬౮) కృ—అన్ని యింద్రియములను విషయములనుండి నివర్తింపచేయవలయును.

విశిష్టాద్వైతము.

ఇంద్రియాణి యనుటచేతనే అన్ని యింద్రియములని యర్థమగును కాన సర్వశః అనుటకు అన్నిప్రకారములచేతను అని యర్థమనియు, అందుచేత సర్వప్రయత్నములచేతను యింద్రియములను విషయములనుండి త్రిప్పవలయుననియు భావము. వేదాంతదేశికులు వైరాగ్యనిష్ఠులైనను స్త్రీయంగములందలి యాభాసముల వర్ణింపబూనినను మనసు చెడునని యభిప్రాయపడిరి. కనుక నన్నిప్రకారములచేతను మనసును త్రిప్పుటకు ప్రయత్నింపవలెను.

అ—ఎట్టి యసహ్యమైన మందునైనను రోగికి యిచ్చుటకు వైద్యుని కాక్షేపణ యుండదు. ఔషధము పుచ్చుకొనువానికే యందలి క్రమ తెలియును. అట్లే విషయవర్జన చేయుమని సాధారణముగ చెప్పితివి. దాని నాచరించు నాకుగదా దానిక్రమ తెలియును.

ఈ శ్లోకములో కృష్ణుడు మహాబాహో యనుటచేత నీవు సామర్థ్యము గలవాడవు కాన యీ కార్యమందు శ్రమయుండదని భావము.

యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః॥ ౬౯

(౬౯) (అ—జ్ఞానిలక్షణమును గత శ్లోకములచేత గొప్పగ తెలిపితివి. ఆలక్షణమును సంగ్రహముగ తెలుపుము.)

కృ—ఏది ప్రాణులకన్నిటికి రాత్రియో దానియందు పైజెప్పినటుల యింద్రియములను జయించిన ఋషి జాగరూకత గలవాడై యుండును. దేనియం దెల్ల ప్రాణులు జాగరూకత గలవియై యున్నవో యది యాత్మను జూచుచున్న ఋషికి రాత్రియగును. (ఇట్లనుటచేత నెల్లప్రాణులకు దెలియనియాత్మ ఋషికి తెలియుచున్నదనియు, ప్రాణులకు దెలియు శబ్దాది విషయసుఖములు ఋషికి తెలియవనియు భావము.)

అ—వీరు అందరివలెనే ఆహారనిద్రాదులను కలిగియున్నారు. వీ రెట్లు శ్రేష్ఠతము డగును.

కృ—౬౮ శ్లోకమట్లు చేసిన దోషముండదు. అదియును గాక,

ఆపూర్యమాణ మచలప్రతిష్ఠం సముద్రమాపః ప్రవిశంతి
యద్వత్। తద్వ త్కామాయం ప్రవిశంతి సర్వే సశాంతి
మాప్నోతి నకామకామీ॥ ౭౦

(౭౦) విశిష్టాద్వైతము.—తనకు తానే నిండుచు తన స్థితిని మీరని సముద్రమునందు నదులు మొదలగునవి యెట్లు ప్రవేశించుచున్నవో (అనగా నవి ప్రవేశించిన వృద్ధి లేదు. ప్రవేశింపకుండిన తక్కువలేదు.) అటులే శబ్దాది విషయములన్నియు ఆత్మానుభవముచేత తృప్తిని బొందిన యెవనియందు బ్రవేశించుచున్నవో (అనగా విషయములను చూచుటచేత సంతోషములేదు. చూడమిచేత కొరతయు లేదనుట) ఆట్టివాడు శాంతిని (ఆత్మదర్శనముచేత గలుగు తృప్తిని) పొందుచున్నాడు.

అద్వైతము—సముద్రమును చేరుటకు మునుపు నదులకు పేర్లు గలిగియుండును. దానిలో గలిసిన పిమ్మట సముద్రమనే పిలువబడును. అట్లే పరబ్రహ్మయందు చేరకమునుపు విషయములని భేదము తెలియుచుండును. బ్రహ్మలో చేరగనె యన్ని బ్రహ్మమయముగ నుండును. ఇట్లు సముద్ర దృష్టాంతముచేత తెలియుచున్నది.

శంకరానందసరస్వతి యభిప్రాయము—అచలప్రతిష్ఠ యనుటచేత సముద్రము తనయందుండు పర్వతములను రక్షించుచున్నది. అట్లే బ్రహ్మజ్ఞాని దేని ననుభవించినను బాధక ముండదని భావము.

విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్స్పృహః
నిర్మమో నిరహంకార స్స శాన్తి మధిగచ్ఛతి॥ ౭౧

(౭౧) ద్వైతము కృ—శబ్దాది విషయముల ౬౪ శ్లో॥ న ట్లనుభవించవలె.

విశిష్టాద్వైతము—వానిని తిరస్కరించవలెను.

అద్వైతము—వానిని భ్రాన్తిగ వదలవలెను అని భావము.

అ—ఇట్లు చేసిన నేమగును?

కృ—మోక్షము కలుగును.

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి
స్థిత్వాఽస్యా మన్తకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి॥ ౭౨

౭౨) కృ—౨ అధ్యా॥ ఇంద్రియ మనోనిగ్రహమును తెలుపుచున్నది. దీనిని తెలిసి ఫలత్యాగము చేసినవాడు సంసారమున బుట్టడు.

అ—నా కిన్నిదినము లీవిషయము తెలియకపోయెను.

అద్వైతము. కృ—వార్ధక్యమున సన్యసించినను మోక్షము కలుగును. (ఇక బాలుని విషయ మడుగవలయునా యని భావము.)

అ—అదెట్లు లభించును?

కృ—ఖట్వాంగమహారాజు తనకు చావు ముహూర్తములోనున్నదని తెలిసి యీ తత్త్వ మెరిగి యప్పుడే మోక్షమునకు పోయెను కదా.

ద్వైతము—జ్ఞానములేక కాకివలె నెన్నిదినములు బ్రతికినను వృథ. ఖట్వాంగుని యట్లుండవలయును. ఇట్లుండిన అప్రాకృత దివ్యవిగ్రహమును ఆనందస్వరూపము నగు పరబ్రహ్మము చేరనగును. ప్రకృతి బంధము వదలినకదా యాస్థితి లభించు ననగా పరబ్రహ్మయందు నేకీభావము కలుగును అని భావము.

విశిష్టాద్వైతము.

కర్మఫలత్యాగికి ప్రకృతిబంధరహిత శుద్ధాత్మస్వరూపము కలుగును అనియర్థము.

౨ అధ్యా॥ ౧౧ శ్లో॥ మొదలు ౩౦ వరకు జ్ఞానోపదేశము గాన యిది సాంఖ్య (జ్ఞాన) యోగమని చెప్పబడుచున్నది.

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
సాంఖ్యయోగోనామ ద్వితీయోఽధ్యాయః.

తృతీయోధ్యాయః.
కర్మయోగః.

అర్జున ఉవాచ.

జ్యాయసీచే త్కర్మణ స్తే మతా బుద్ధి ర్జనార్దన
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ॥ ౧

(౧) అర్జునుడు—కర్మజ్ఞానములను నీవలన వినుటచేత జ్ఞానమే శ్రేష్ఠతరమని నీ యభిప్రాయ మైనటుల తోచుచున్నది. నీకు బంధుడుగను, సఖుడుగను, భక్తుడుగను నుండు నాకు ఆగొప్పదిగనుండు జ్ఞానయోగమును చెప్పక కర్మయోగమును చేయుమనుచున్నా వేమి?

కృష్ణుడు—నేను చెప్పితిని. నీకు యిష్టముండినయెడల చేయుము. లేకుండిన విడిచిపెట్టుము. బ్రహ్మరుద్రాదులు సహా ఆనందమును విడిచి నాయాజ్ఞను చెల్లించుటకయి సృష్టిసంహారములను కర్మను చేయుచు నేయున్నారు.

అ—నీవు చెప్పినదే చేయవలయునని నీయభిమతమా?

కృ—భూభారనాశము కావలదా?

ఈశ్లోకములో జనార్దనా యని యర్జునుడు సంబోధించినందున, సంహారమూర్తీ! భూభారమడచుటకు నీవు నాసహాయము కావలయునా యని భావము. అనగా తన సహాయ మనవసరమని యర్థము.

వ్యామిశ్రేణైవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహ మాప్నుయామ్॥ ౨

(౨) కృ—౨ అధ్యాయమున కర్మజ్ఞానముల రెంటిని చెప్పియుండగా కర్మను మాత్రము చెప్పితి ననుచున్నా వేమి?

అ—ఒక్కదానిని చెప్పక రెంటిని కలిపి చెప్పినందున నేకదా నాకింత కలవరమునకు కారణ మగుచున్నది.

కృ—ఇప్పుడేమి చేయు మనుచున్నావు?

అ—నాకు శ్రేయస్సైనదానిని చెప్పుము.

౨ శ్లో॥ నకు యుక్తికి రెండర్థములు చెప్పబడెను. (౨ శ్లోక ఉత్తరార్థము.)

తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహ మాప్నుయామ్.

మొదటి యర్థము.

అహం=నేను, యేన=ఏమాటచేత, శ్రేయః=శ్రేయస్సును, అప్నుయామ్=పొందుదునో, తత్=ఆ, ఏకం=ఒకమాటను, నిశ్చిత్య=నిశ్చయించుకొని, వద = చెప్పుము. ఇట్లడుగగనే శాస్త్రమునందు నాకంత అపరిచయమా, నేనట్లు యోచన లేక మాట్లాడుదునా అని కృష్ణునికి కోపము వచ్చెను.

రెండవ యర్థము.

అహం=నేను, యేన=ఏమాటచేత, నిశ్చిత్య= నిశ్చయించుకొని, శ్రేయః=శ్రేయస్సును, అప్నుయామ్=పొందగలనో, తత్=ఆ, ఏకం=ఒకమాటను, వద=చెప్పుము.

రెంటిలో నేది శ్రేయమైనదని తెలిసికొనుటకు నాకు శక్తిలేనందున నీవుచెప్పిన యోచించుకొని చేసెదనని భావము.

శ్రీభగవానువాచ.

లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్॥ 3

అద్వైతము.

(3) కృ—పాఠశాలాధికారి మిత్రుడైయుండినను స్వల్పవిద్య నేర్చినవానిని క్రింది తరగతియందే కూర్చుండబెట్టును. అట్లుచేయక వీనిని పైతరగతిలో కూర్చుండబెట్టిన రెంటికిల అందుచేత వాని కావంతయైన లాభ ముండదుకదా. అట్లే నీవు సర్వవిధములచేత నాకాప్తుడవై యుండినను నీకు జ్ఞానము చాలదు. పూర్వవాసన గల ప్రహ్లాదాదులకే అజ్ఞానము. పూర్వవాసనలేనివారు కర్మముచేసి తద్వారా భగవన్ముఖోల్లాసము పొందవలయును. మొదట నీవు జ్ఞాని యని తలచి జ్ఞానోపదేశము చేసితిని. అది నీబుద్ధి కెక్కనందున కర్మమార్గమును చెప్పితిని. (ఇందు నాతప్పేమియు లేదనిభావము.)

విశిష్టాద్వైతము—జ్ఞానయోగము కర్మయోగము రెండును ఒక్కటియేను. కర్మయోగమున కర్మభాగ మధికముగను, జ్ఞానయోగమున జ్ఞానభాగ మధికముగను చేరియుండును. నీరు హెచ్చుగ చేరియుండినపాలను పాలనియే చెప్పుదురు. పాలుతాగిన పాత్రలో నీరుపోయుటచేత నానీరు పాలవలెనుండినను నీరనియే చెప్పుదురు. మొత్తమున పాలునీరు చేరియే యున్నది కదా. అట్లే కర్మయోగ జ్ఞానయోగములకు భేదము. సైన్సు బి. ఎ. అనిన ఆవిద్యమాత్రమే నేర్చినవాడని యర్థము కామకద. అట్లే కర్మమున జ్ఞానము చేరియున్నది. కాన నిది తక్కువైనది కాదని భావము.

ద్వైతము—ఒక గొప్ప యధికారియింట పని చేయుచుండిన రెండల నాయధికారి మనసు సంతోషపడుటచేత నేదయిన నొక యుద్యోగము నిచ్చుటకు కోరి యట్లే చేయును. అట్లు చేయుట కాతడు సముఖుడై యుండును. ఆప్రకారమే కర్మముచేయుచుండిన భగవన్ముఖోల్లాసము గలుగునని భావము.

నకర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే
న చ సన్న్యసనా దేవ సిద్ధిం సమధిగచ్ఛతి॥ ౪

(౪) అ—అటులయిన కర్మమేనా నాయోగ్యతకు తగినది?

కృ—అవును.

అ—కర్మము చేయుటచేత నాకు జ్ఞానము కలుగునా?

కృ—కలుగును.

అ—అటులైన జ్ఞానముద్వారా మోక్షము నేను కోరను. సన్యాసినయ్యెదను.

కృ—జ్ఞానము కలుగుటకు, రాగద్వేషములు వీడిపోవుటకేకద సన్యాసము. నీవు దీనిని తెలియక కర్మసన్యాసముమాత్రము చేసెద ననుచున్నావు. కేవలసన్యాసము మోక్ష మీయజాలదు. అట్లు చేసినవాడు ఉభయభ్రష్టు డగును. (అనగా కర్మజ్ఞానములు రెండును లేనివా డగునని యర్థము.)

ద్వైతము. కృ—కర్మము చేసిననే జ్ఞానము కలుగును.

అ—శంఖమును పూరించితివే.

కృ—భూభారనాశము కావలదా. అట్లుచేసి భగవన్ముఖోల్లాసమును పొందవలయును.

అద్వైతము. అ—సన్యాసము కూడదా?

కృ—మనసు శుద్ధియై యోగ్యతను పొంది సన్యసింపవలెను.

విశిష్టాద్వైతము.

కృ—కర్మము చేయవలసినదేను.

అ—శంఖము నూదితివే.

కృ—ఆరంభించి విడిచినను, కడవరకు చేయకున్నను, ప్రయోజనము లేదు.

అ—౨ అధ్యా॥ ౪౦ శ్లో॥ లో కొంచెము చేసినను చాలునంటివి. ఇపుడేమి యిట్లనుచున్నావు? 3 అధ్యా॥ ౨ శ్లో॥ లో కలవరపరచుచున్నావని నేననినపుడు కోపముచేసికొంటివి కదా.

కృ—చేసినవరకు ప్రయోజన ముండునని చెప్పితిని. అందుచేత వదలినను తప్పు లేదని చెప్పితిని. ఇపుడు గొప్పప్రయోజనమును కోరుటచేత కడవరకును చేయవలెనని చెప్పుచున్నాను.

(౨ అధ్యా॥ ౪౦ శ్లో॥ ను, ౬ అధ్యా॥ ౪౦,౪౧ శ్లో॥లు దృఢపరచును.)

నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠ త్యకర్మకృత్
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజై ర్గుణైః॥ ౫

అద్వైతము.

(౫) అ—యోగ్యత లేనపుడు సన్యాసము కూడదా?

కృ—కూడదు. అట్లు సన్యసించినయెడల యితర యేకార్యములనైనను జేయకుండడు. త్రిగుణములచేత నాక్రమింపబడి ప్రకృతిచేత నేకార్యములనయినను చేయింపబడును. కనుక కర్మము చేసి, యంతఃకరణశుద్ధి పొంది, పిమ్మట నాస్థితికి రావలయును. అట్లుకాక సన్యసించినను వేషమున సరిగనుండునే కాని నిజమైన సన్యాసిస్థితిరాజాలదు.

విశిష్టాద్వైతము.

అ—కడవరకు చేయవలసియుండుటచేతకర్మమువలదు. జ్ఞానముసంపాదించెదను.

కృ—ఈలోకమున నుండు యెవడును యేకాలమునందైనను క్షణమాత్రము కర్మములను చేయక ఉండలేడు. ఒక్కొకడును ప్రకృతిగుణములచేత తన స్వాధీనము లేకయే (బలాత్కారముగ) కర్మము చేయింపబడుచున్నాడు. కనుక స్వకర్మము చేసి, త్రిగుణములను విడిచి యింద్రియముల నన్నిటిని నొక్కటిగ జేసికొని, ప్రాచీనకర్మపోవుటకై నివృత్తికర్మ చేయుము. నీకు స్వకర్మ యుద్ధమగుటచేత దానిని చేయుము.

కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్
ఇన్ద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే॥ ౬

(౬) అ—మనుష్యుడేకార్యమునయినను చేయకుండడని నీయభిప్రాయమా?

కృ—ఇంద్రియకార్యముల నొకవేళ నిలిపినను మనసు కట్టుటకు వీనికి వలనుపడదు. బంధమోక్షములకు మనసే కారణముగ నున్నది. కర్మము చేయునపుడయినను మనసు కొంత నిలిచియుండును. ఏకార్యము లేక యూరకుండునపుడు విషయముల చింతించుటకు మనసుకు వ్యవధి అధికమయి ఉండును. ఇట్లు కర్మేంద్రియముల నడచి మనసుచేత విషయములను స్మరించువాడు మిథ్యాచారుడగును. వాడాచరింపగోరినది ఆత్మజ్ఞానము; ఆచరించినది విషయధ్యానము అగును.

యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున
కర్మేన్ద్రియైః కర్మయోగ మసక్త స్స విశిష్యతే॥ ౭

(౭) అ—అటులయిన నేమి చేయవలయును?

కృ—మనసును శుద్ధపరచి, అట్టి మనసుచేత జ్ఞానేంద్రియములను నియమించి అనాత్మకార్యములకు పోనీక(చేసి) ఫలాపేక్ష వదలి కర్మేంద్రియములచేత కర్మచేసిన

వాడు శ్రేష్ఠుడగును. (తాత్పర్యచంద్రికలో) ౭ వ మిద్దెయుండిన సుఖము గలుగునని ౬ మిద్దెలు కట్టకుండ ౭ వ మిద్దెను కట్టుటకు ప్రయత్నించువాడు వెర్రివాడనిపించుకొనును. అట్లే జ్ఞానము లేక సన్యాసి యగుటకు ప్రయత్నించువాడును వెర్రివాడని భావము. ఈ ౩ అధ్యా॥ ౭ శ్లో॥లు ఒక ప్రకరణముగ నున్నది.

నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః
శరీరయాత్రాఽపిచ తే న ప్రసిద్ధ్యే దకర్మణః॥ ౮

(౮) (ఇంద్రియములను, మనసును శుద్ధపరచి, ఫలాసక్తి వదలి కర్మయోగమును చేయువాడు శ్రేష్ఠుడని కృష్ణుడు చెప్పగా అర్జును డిటు లడుగుచున్నాడు.)

అ—నీవు చెప్పినది తెలిసినది. అయినను నీవితరుని సంగతి చెప్పితివి. నేనేమి చేయవలయునో దానిని చెప్పుము.

కృ—నీ కనియే యీసంగతులను తెలిపితిని.

అ—అటులయిన నన్ను సంబోధించి యేల చెప్పవైతివి?

కృ—అట్లు చెప్పిన నీ వొకవేళ నామాటలయందు విముఖత గలుగునని యెంచితిని. నీవు మంచిపదవి కలుగవలయునని యిష్టముండిన నీవును అట్లు నడచుకొనుము.

అ—కర్మము చేసెదను. యుద్ధము చేయను.

కృ—నియతం అనుటచేత నీకు విహితకర్మ చేయుమని భావము.

ద్వైతాద్వైతము.

అ.—కర్మము చేయ నాకు వలనుపడునా?

కృ—అభ్యాసముగ నుండు కర్మమునే చేయుము. ఇపుడశాస్త్రీయముగ చేయుచున్నదానిని శాస్త్రీయముగ చేయుము. నీవిపుడేయింద్రియములతో నేకర్మల చేయుచున్నావో యటులే చేయుము. భేదమేమనిన, మునుపు ఫలముకోరి చేసితివి. ఇపుడు దాని వదలి నివృత్తికర్మ చేయుము. (గుర్రములను పోవుమార్గమునుండి మరలించి యిసుకభూమిని తోలినయెడల ఆమార్గమున పోవుటకు వానికి కష్టముగ నుండును. అట్లే ప్రవృత్తికర్మను నివృత్తికర్మగ మార్చుటచేత మనసుకు కొంతకష్టము గలుగును. ఎటులయినను దానిని త్రిప్పవలయును.)

విశిష్టాద్వైతము.

జ్ఞానమునకంటెను కర్మమే శ్రేష్ఠమయినది. కర్మమునకు మనస్సు, బుద్ధిని నిలుపవలసిన ప్రమేయ ముండదు. కనుక సులభమైనది. జ్ఞానమార్గము గొప్పదయి యుండినను తప్పినయెడల అనర్థమగును. కాన కర్మమే కార్యసాధకమయినది. గొప్పపరీక్షకు చదువు చదివి తప్పిపోవుటచేత ఉద్యోగము లభింపనివానియట్లు కాక, ఒక శ్రీమంతునికి పని

చేయుచుండినవాడు స్వల్పవిద్యావంతుడయినను గొప్ప యధికారమును పొందగలడు. అ ట్లి కర్మచేత భగవంతుడు సంతుష్టుడయి సద్గతి కలిగించును.

౩ అధ్యా॥ ౩౫ శ్లో॥లో ఇట్లు చెప్పబడును.

చక్కగా నాచరింపబడిన యన్యధర్మముకంటెను (అనగా ప్రకృతి సంబంధము గలవానికి అసాధ్యము గనుక అన్యధర్మమయిన జ్ఞానయోగమునకంటెను) స్వధర్మము (కర్మయోగము) గుణములేనిదయినను శ్లాఘ్యతరము. తన ధర్మమునందుండి (ఒకే జన్మమునందు ఫలము లభింపక) చచ్చుటయైన మేలు. పరధర్మము (జ్ఞానయోగము) భయ హేతువు. (అనగా తప్పినయెడల నరక హేతువు.)

అ—కర్మయందు నాకు యిచ్ఛ కలుగలేదు.

కృ—అన్నికర్మలను వదలెదవా ?

అ—వదలెద.

కృ—ఆటులయిన నెట్లు భుజింతువు ?

అ—శరీరసంరక్షణకు కావలసిన కర్మలు చేసెదను.

కృ—అనిత్యమయిన శరీరమునుగూర్చి జాగ్రతపడువాడు శాశ్వతమయిన ఆత్మ క్షేమమును గమనింపకుండుట న్యాయమా ?

యజ్ఞార్థా త్కర్మణో౽న్యత్ర లోకో౽యం కర్మబన్ధనః
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గ స్సమాచర॥ ౯

(౯) అ—కర్మము బంధహేతువని శాస్త్రము ఘోషించుటచేత కర్మయందు నాకు యిచ్ఛ లేకున్నది.

కృ—ఈలోకమునకు యజ్ఞార్థమయిన కర్మకంటెను వేరు (స్వప్రయోజనార్థమయిన) కర్మము బంధము. (సంసార హేతువగును.) కుంతీపుత్రుడా ! యజ్ఞార్థమయిన కర్మను ఫలాసక్తిలేనివాడవై యాచరింపుము. (ఈయర్థమే ౯ అధ్యా॥ ౨౪ శ్లో॥లోను అన్నియజ్ఞములకు ఆరాధ్యుడు, ఫలదాతయు నేనే. కామ్యకర్మనిష్ఠులు నన్ను నిజముగ నెఱుగరు. కనుకనే వారికి భ్రాంశ మగును. పడిపోదురు. అనగా పునర్జన్మమునకు వత్తురనియు ౫ అధ్యా॥ ౨౯ శ్లో॥లో యజ్ఞము తపస్సు వీనిచేత నారాధింప దగినవాడనై, లోకములకన్నిటికిని మహేశ్వరుడనై, సర్వభూతములకు హితుడనైన, నన్నెరింగిన విష్ణు టకుఖము నా రొందుచున్నాడు అనియు తెలుపబడును. ఈశ్లోకములం దుదహరింప బడిన భగవంతుని ముఖోల్లాసమునకయి చేయుకర్మ బంధహేతువు కాదని భావము.)

అ—అట్లయిన నేనిపుడే మునుపు ఎటుల భోగములను కర్మ చేయవలసినట్లు యేర్పడ చున్నది.

కృ—అట్లు యూహించి చేయకుము. భగవన్ముఖోల్లాసమునకని ప్రీతితో చేయుము.

సహ యజ్ఞాః ప్రజా స్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః
అనేన ప్రసవిష్యధ్వ మేష వో౽స్త్విష్టకామధుక్॥ ౧౦

(౧౦) అ—నీ విపుడు తెలిపిన కర్మయోగమును నీవు స్వయముగ చెప్పుచున్నావా? పెద్ద లెవరయినను చెప్పియుండిరా?

ద్వైతాద్వైతము. కృ—బ్రహ్మ చెప్పెను.

విశిష్టాద్వైతములు. శ్రీమన్నారాయణుండు చెప్పెను.

(ఈశ్లో॥లో ప్రజాపతిః అను పదముచేత వేరువేరుకర్తలు నిర్ధారింపబడిరి. క్రింది శ్లోకములం దీవిషయము బాగుగ తెలుపబడుచున్నది.) సృష్టికాలమునందు సర్వేశ్వరుడగు భగవంతుడు యజ్ఞముతోడ ప్రజలను (జీవాత్మలను) సృజించి, వారి కిట్లు చెప్పెను. ఈయజ్ఞములచేతనే మీరు మిమ్మును వృద్ధిచేసికొనుడు. ఈయజ్ఞములు మీకు కోరిన (మోక్షమును) కోరికను పూర్తిచేయునవి యగుగాక.

దేవా న్భావయతా౽నేన తే దేవా భావయన్తు వః
పరస్పరం భావయన్త శ్శ్రేయః పర మవాప్స్యథ॥ ౧౧

(౧౧) ఈయజ్ఞముచేత దేవతలను పూజింపుడు. ఆరాధింపబడిన దేవతలు మిమ్మును వృద్ధిచేయుదురు గాక. పరస్పరము వృద్ధిచేసికొనుచు మీరు ఉత్కృష్టమయిన శ్రేయస్సును (మోక్షమును) పొందుదురు.

(విశిష్టాద్వైతములో ప్రజాపతి యనుటకు భగవంతుడని యేల చెప్పబడెననగా, బ్రహ్మాదిస్తంబపర్యంతము గల ప్రాణులు భగవత్సృష్టిలోనివారే యనియు, (ఇందుకు నిదర్శనము ౮ అధ్యా॥ ౧౬ శ్లో॥లో బ్రహ్మలోకము వరకు పోయినను మరల జన్మము గలదనుటయే) బ్రహ్మకును ఆయుః ప్రమాణము ఉండుటను బట్టియు, బ్రహ్మాదులను రక్ష్యప్రజలుగను, మనుష్యాదులను రక్షకప్రజలుగను, సృజించి వారికి సర్వేశ్వరుడు చెప్పెనని ౧౦, ౧౧ శ్లోకముల భావము.)

ఇష్టాన్ భోగాన్హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః
తైర్దత్తా నప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః॥ ౧౨

(౧౨) అ—ఇట్టియాజ్ఞను చెల్లించకుండిన నేమి?

కృ—యజ్ఞములచేత పూజింపబడిన దేవతలు మీకు యిష్టభోగములనుయిత్తురు. వారిచ్చిన భోగములను వారి కియ్యక (వారి నారాధించక) తానే భుజించువాడు దొంగ వాడు చోరుడేను.

యజ్ఞశిష్టాశిన స్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః
తే త్వఘం భుఞ్జతే పాపా యే పచ న్త్యాత్మకారణాత్॥ ౧౩

(౧౩) అ—అటులయిన నేమి చేయవలయును?

కృ—(భగవదారాధనరూపమయిన) యజ్ఞము చేసి మిగిలిన దానిని భుజించుచున్న సత్పురుషులు యెల్ల పాపములచేత విముక్తులగుచున్నారు. తనకనియే (భగవదారాధనకని తలపక) పాకము చేయునట్టి పాపులు అమేధ్యమునే భుజించుచున్నారు.

[౧౩ అధ్యా॥ ౨౭ శ్లో॥ అన్నిట నాత్మ యున్నదని చెప్పుచున్నది. మనము భుజించుటకు మునుపు ధాన్యములు కోయుట, దంచుట, పిండిచేయుట, మన కన్నులకు తెలియని యెన్నియో ప్రాణులతో నుండు జలమును పానముచేయుట, యెన్ని ప్రాణులకో హాని యగునట్లు ఊదుట యను నీరైదుహత్యల చేయక భుజింపలేము. ఈ పాప పరిహారార్థమయి పంచమహాయజ్ఞముల చేసి, యాయజ్ఞశేషమును భుజింపవలయు. ఇట్లు చేయకుండిన పాపభోజనమగు నరకమగును. అమేధ్య మగును. ఇది ఉపనిషదర్థము.)

అన్నా ద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసమ్భవః
యజ్ఞా ద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః॥ ౧౪
కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాఽక్షరసముద్భవమ్
తస్మా త్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్॥ ౧౫

(౧౪, ౧౫) అ—నీవు ౧౧ శ్లోకమున దెలిపినట్లు దేవతాప్రసాదము నాకు వల దు. ౧ అధ్యా॥ ౩౨ శ్లో॥ రాజ్యాది సుఖములు నాకు వలదనియు దెలిపియుంటినిగదా.

కృ—నీకిచ్ఛ లేకున్నను జగచ్చక్రప్రవృత్తికై నివృత్తికర్మ చేయుము.

విశిష్టాద్వైతము.

౧౪ శ్లో॥ అన్నమువలన ప్రాణులు పుట్టుచున్నవి. వర్షమువలన అన్నము గలుగుచున్నది. యజ్ఞమువలన వర్షము గలుగుచున్నది. కర్మచేత యజ్ఞ మగుచున్నది.

౧౫ శ్లో॥ బ్రహ్మ (ప్రకృతి పరిణామరూపమయిన శరీరము) చేత కర్మము గలిగినది. ఆశరీరము అక్షరమని చెప్పబడు జీవాత్మవలన గలిగినది. కనుక నందరియందు వ్యాపించిన ప్రకృతిరూపమయిన శరీరము ఎల్లకాలము యజ్ఞమునే ఆధారముగ నాశ్రయించి యున్నది.

ద్వైతము—యజ్ఞమువరకు పైన దెలిపినటులే. కర్మము పరబ్రహ్మమువలన, పరబ్రహ్మ అక్షరమువలన, ప్రాణులు అన్నమువలన, అంతట నిండియుండు పరబ్రహ్మము యజ్ఞ కర్మమునందు గలదని భావము. వేదమువలన భగవదారాధనము జరుగుటచేత నాతనికి ప్రజలకు కర్మవలన మేలని యర్థము.

అద్వైతము—ఇచ్చటను యజ్ఞమువరకు పైనచెప్పినటులే. కర్మము వేదమువలనను, వేదము పరబ్రహ్మవలనను అనియు పరబ్రహ్మవలన కలిగిన వేదమున సకలార్థములు గలవనియు అర్థము. ఇట్లు మూడు మతములవారిచేతను జగచ్చక్రము నిరూపింపబడెను.

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః
అఘాయు రిన్ద్రియారామో మోఘం పార్థ స జీవతి॥ ౧౬

(౧౬) అ—నాక్షేమమునే పాటించనివాడను లోకక్షేమమునకయి కర్మ చేయుదునా?

కృ—ఇట్టివాడు చచ్చినను మేలేను. వాడు పాపము చేయుటకే బ్రతుకుచున్నాడు. గోవు యెన్నిదినములుండినను సార్థకము. తేలుబ్రతుకుటచేత నేమిప్రయోజనము.

య స్త్వాత్మరతి రేవ స్యా దాత్మతృప్తశ్చ మానవః
ఆత్మన్యేవ చ సన్తుష్ట స్తస్య కార్యం న విద్యతే॥ ౧౭

(౧౭) అ—అటులయిన కర్మచేసెదను. సరిగా చేయుటకు నాకు సాధ్యపడదు.

కృ—బాగుగనే చేయవలయును.

అ—చ్యవనాదులు కాలము దప్పక సంధ్యావందనాదులు సేసినారా?

కృ—వారిపేరు చెప్పకుము. నీవును అట్టి స్థితికి వచ్చిన గదా కర్మము వదలను. కర్మ చేయని కాలములో వారు భగవద్ధ్యానము చేయుచుండిరి.

(ఒకానొక నౌకరి తాను పనిచేయుస్థలమునకు ౧౦ గంటలకు రావలయునని యుత్తరువు గలిగియుండినను, వాడు యజమానుని గృహమున కేదోపనికయి పోయియుండి, మధ్యాహ్నము ౩ గంటలకు తన యుద్యోగమునకు వచ్చిచేరినాడనుకొందము. వాడట్లు ఆలస్యముగ వచ్చినను ఆజ్ఞను ఉల్లంఘించినవాడుగ భావింపబడడు. అట్లే ఋష్యాదులు ఎవరిని తెలిసికొనుటకయి శాస్త్రమేర్పడినదో అట్టిపరమాత్మను తెలిసి ధ్యానము చేయుటచేత శాస్త్రోల్లంఘకు లనబడరు అని భావము.)

కృ—క్రింద ౧౬వ శ్లోకమున తెలుపబడినటుల కర్మ చేయనివాడు వ్యర్థజీవియు, పాపియు నగుచున్నాడు. అట్టివాడు చచ్చినను మేలేను.

అ—నీమాటలచేత భయమగుచున్నది. కర్మ చేసెదనుగాని, యుద్ధము మాత్రము చేయను.

కృ—నీకు స్వధర్మమయిన యుద్ధమును సరిగా చేయవలసినదేను.

అ—చ్యవనాదులు తప్పక నిత్యానుష్ఠానములు జరిపినారా?

కృ—నీవునూ నీయట్టివారలును వర్ణాశ్రమముల ననుసరించి, భగవన్ముఖోల్లాసమునకని యెంచి, కర్మ చేయవలసినదే.

అద్వైతము—చ్యవనాములు కర్మను వదలినపుడు పరమాత్మలోను,
ద్వైత, విశిష్టాద్వైతములు

స్వాత్మ స్వరూపములోను, యిష్టము గలిగియుండిరి. వారు అన్నిటియందు తృప్తిగలిగి సంతోషముగలవారై యుండిరి. (సాధారణముగ కొందరు యూరకేమి బాగుగ నుండలేరని చింతించుట కలదు. కొందరు తనవారు, తన గుణములు సరిగా నున్నవా యని చూచుకొనవలెనని చెప్పియున్నారు. కాన, లేనిపోని చింతలు గలిగియుండుట వ్యర్థము. ౧౬ అధ్యా॥ ౧౧ శ్లో॥లో పరిమితిలేనిదిగ ప్రళయపర్యంతము ఉండవగినచింతను ఆశ్రయించినవారలు అసురస్వభావులుగ చెప్పబడియున్నారు. చ్యవనాము లెంత మాత్రము అట్టిచింతలేక ఆత్మతో సంతుష్టులైయుండిరి. ౧౨అధ్యా॥ ౧౪ శ్లో॥లో నిత్యము తృప్తికలవాడై, ఎల్లప్పుడు ఆత్మానుసంధానము చేయువాడై, మనోవృత్తిని నిలిపి, దృఢనిశ్చయముతో, నాయందు మనస్సును బుద్ధినినిలిపి, నాయందు భక్తికలవాడెవడో, వాడే నాకు ప్రియుడు. భగవద్వాక్యము పాటించి నడచువారే చ్యవనాములు.)

(యాజ్ఞవల్క్యుడు జనకునియందు గౌరవము కలిగియుండగా అదిచూచి కొందరు అసూయగలవారై యుండిరి. దీనిని పరిహరింపనెంచి యాజ్ఞవల్క్యుడు తనశిష్యులకేదో రహస్యముచెప్పి, అట్లుచేయుడని యాజ్ఞాపించియుండెను. జనకుడును తదితరులును వేదాంతశ్రవణము చేయునపుడు ఆశిష్యులు తమ గురువాజ్ఞ ననుసరించి మిథిల కాలిపోవుచున్నదని కేకలు వేసిరి. అచట నుండినవారలందరు భయభ్రాంతులై, యుపదేశమును విననివారయి చెదరిపోయిరి. జనకుని మనసు చలింపలేదు. యాజ్ఞవల్క్యు డుపదేశము నిలుపగా, జనకుడు మిథిల కాలిపోయిన నాకేమి నష్టము. దానికిదివర కెందరో ప్రభువులయిరి. వారిలో నే నొక్కడను. నామనోబుద్ధులకు హాని కలిగినగదా నాకు చింత కలుగవలయు. నిరాటంకముగ వేదాంతమును బోధింపుమని చెప్పి వినుచుండెను.) కనుక, ఆత్మయందు వాసక్తిగలిగి, దానిచేత తృప్తిగలిగి, దానియందే సుఖించువారు కర్మ చేయ నక్కరలేదు. కాన వారికేమి చెప్పకుము.

నైవ తస్య కృతే నార్థో నాకృతే నేహ కశ్చన
నచాస్య సర్వభూతేషు కశ్చి దర్థ వ్యపాశ్రయః॥ ౧౮

(౧౮) అ—అటులయిన, వారికి చేయవలసినకార్య మేమియును లేదా?

విశిష్టాద్వైతము. కృ—ఆత్మజ్ఞానము స్వతః కలిగియుండుటచేత, వారి క్రియలచే ప్రయోజన ముండదు.

అద్వైతము—బ్రహ్మ మొదలు స్తంబపర్యంతము భూతములతో పనిలేనందున వారికి కర్మతో నావశ్యకముండదు.

ద్వైతము—పృథివ్యాది భూతములవలన వీనికి కావలసినది లేనందున కర్మముక్కరలేదు. కాలము వచ్చిన ప్రకృతి వీడిపోవునని యెంచి, భగవన్మహోల్లాసము గలుగవలయునని యెంచియుందురు.

తస్మా దసక్త స్సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః॥ ౧౯

(౧౯) అ—అటులయిన నన్నేమి చేయుమనెదవు?

కృ—స్వధర్మము చేయుము.

అ—అదిమాత్రము వలదు.

కృ—ఫలము కోరక నీజాతిధర్మము చేయవలసినదే.

అ—అయ్యో! కషపట కర్మ చేయవలసినట్లు యేర్పడెను. చేసెదను.

కృ—అట్లు విసుగుతో చేయకుము. భక్తితో చేయుము. దుర్లభమైన మనుష్యజన్మ మెత్తినందున ఫలము గోరక పైజెప్పినటుల చేసిన బ్రహ్మప్రాప్తి కలుగును.

కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః
లోకసఙ్గ్రహ మేవాపి సంపశ్యన్ కర్తు మర్హసి॥ ౨౦

(౨౦) కృ—౩ అధ్యా॥ మొదలు మనకు కలతలుగనే యున్నది. ఇష్టముండిన చేయుము. లేకున్న వదలివేయుము.

అ—మావా రెవరయినను కర్మ చేసిరా?

కృ—జనకుడు, అంబరీషుడు, భగీరథుడు, ప్రియవ్రతుడు, అశ్వపతి మొదలగు వారలు కర్మ చేసిరి.

మధుసూదన సరస్వతి యభిప్రాయము.

అర్జునుడు ౧ అధ్యా॥ ౪౩ శ్లో॥లో జాతిధర్మములు, కులధర్మములు చెడునని రెండుగ విభజించి చెప్పియున్నాడు. కాన మాజాతివారగు జనకాదులు చేసిరేకాని, మా కులమువారు చేయలేదని అభిప్రాయపడును గాన జనకాదయః యనుటకు జనక యుధిష్ఠిర ప్రభృతయః యని భావము అనిరి.

౧ అధ్యా॥ ౧౬ శ్లో॥లో మీయన్నయును అనంతవిజయమను శంఖమును పూరించి యుద్ధసన్నద్ధుడై యుండుటచేత, అంతవేదాంతి యతనికి తెలియనిదా. మీయన్న చేయుటచేత మీకులమువారు చేసినట్లు తెలియుచున్నది.

అ—కర్మము నేల చేయవలెను?

కృ—జ్ఞానమునకయి.

అ—అదినాకు కలదే.

కృ—నీవు జ్ఞానివైతివేని, లోక సంగ్రహార్థము చేయుము. (తాను సరిగ నడచి చూపి యితరులను సరియయిన త్రోవను త్రిప్పుటయే లోకసంగ్రహ మనబడును.)

యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనాః
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే॥ ౨౧

(౨౧) అ—నేను కర్మ చేసిన లోకులుకూడ నన్ననుసరింతురా?

కృ—గొప్పవాడు చేయుదాని నితరులు చేయుదురు. నీవు జ్ఞానివి కనుక యీ కార్యము చేసి లోకోపకారము చేయుము.

అ—పెద్దలు చేయు దుష్టచేష్టలను కూడ ననుసరింపవలయునా?

కృ—వారు ప్రమాణముల ననుసరించి చేయుకర్మలమాత్ర మనుసరింపవలయును.

నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవచ కర్మణి॥ ౨౨

(౨౨) అ—లోకమునకయి యెవడయినను కర్మ చేయునా?

కృ—అవాప్తసమస్తకాముడ నగు నేను చేయుచున్నాను. (నారదు డొకనాడు స్వామిదర్శనార్థము పోగా, అప్పుడు కృష్ణుడు పూజ సేయుచుండెను. పిమ్మట నారదుడు లోకములచేత పూజింపబడు నీవెవరిని పూజింపుచున్నావని యడుగగా, భాగవతపాదధూళి నని స్వామి చెప్పెను. ఇట్టి సత్కర్మను లోకసంగ్రహమునకయి స్వామి చేయుచుండెను.) నాకేమియు కొరతే లేకున్నను, నేను కర్మను చేయుచునే యున్నాను.

అ—నేనును ౧ అధ్యా॥ ౩౨ శ్లో॥లో రాజ్యాదిసుఖములు వలదని చెప్పితినికదా.

కృ—నాకు మూడులోకములందును నేమియు నక్కరలేదు. నీకు మోక్షము కావలెనా? అందుచేత నీవు నాకు సరియని యెంచకుము.

యది హ్యహం నవర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః॥ ౨౩

(౨౩) అ—నిన్నెవరు కర్మ చేయుమనిరి? నేనును చేయను. నీవును చేయకుండుము.

కృ—నేను గొప్పకార్యములు చేసినవాడ నగుటచేతను, గొప్పవారి బిడ్డ నగుటచేతను, నేను కర్మ చేయకుండిన ప్రజలు నామార్గము ననుసరింతురు.

ఉత్సీదేయు రిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్
సంకరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః॥ ౨౪

(౨౪) కృ—నేను కర్మ చేసి చూపకుండిన కర్మమార్గము తెలియక ప్రజలు చెడిపోయెదరు. సంకరముకూడ కలుగును. అందుచేత ప్రజలను చెరచినవాడ నగుదును. కనుక వర్ణాశ్రమ[illegible] కర్మల[illegible]లెను.

సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత
కుర్యా ద్విద్వాం స్తథా సక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహమ్॥ ౨౫

(౨౫) అ—నేను కర్మ చేసినయెడల అజ్ఞానికిని నాకును భేదము లేక పోవునే.

కృ—అట్లు కాదు. జ్ఞాని ఫలాపేక్ష లేక కర్మ చేయును. అజ్ఞాని ఫలమును కోరి చేయును. ఇదే భేదము.

అ—కర్మవలన కదా గౌరవము కలుగును?

కృ—బయటి గౌరవముతో నీకు పనిలేదు. ఫలదాత నేనగుటచేత లోపలి సంగతిని తెలిసికొందును. అదియు చాలును.

అ—అటు లయిన కర్మ చేయవలసిన దేనా?

కృ—చేయవలెను.

న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినామ్
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్॥ ౨౬

(౨౬) కృ—నీవు కర్మ వలదనిన వారును వదలుదురు. కావున వారికి బుద్ధిభేదము కలిగింపగూడదు. కర్మను నీవు విడిచినను వలదని వారికి బోధించినను వారు విడుతురు. కనుక మనసులో భగవంతుని దలచి బాగుగ కర్మచేసి, వారిచేత చేయింపవలయును.

మధుసూదన సరస్వతి యభిప్రాయము.

ఉపాధ్యాయుడు ఎమ్. ఏ గా నుండినను పిల్లలకు బోధించునపుడు చిన్నమాటలతో బోధింపవలయును. తన సమానుడు వచ్చినయెడల తన ప్రతాపము చూపి అద్వైత రహస్యము దెలుపవచ్చును. అట్లే జ్ఞాని కర్మయోగులకు బుద్ధిభేదము గల్పించరాదు. అజ్ఞానికి అద్వైతమర్మము దెలుపరాదు. అపు డతడు కర్మభ్రష్టుడై పోవును.

ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః
అహంకారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే॥ ౨౭

(౨౭) కృ—అజ్ఞాని అహం మమ అని చెప్పకొనుచు కార్యముల చేయును.

అ—అజ్ఞాని యట్లు తలచుటకు కారణమేమి? (ఈ శ్లోకమున పదములను మార్చుటచేత నానార్థము లేర్పడుచున్నవి.)

కృ—౨౭ శ్లో॥ పూర్వార్థము. ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః।

ప్రకృతేః గుణైః=భగవంతుని యిచ్ఛలచేతను,

ప్రకృతేః కర్మాణి=జీవునియొక్క అదృష్టముచేతను,

ప్రకృతేః గుణైః=ప్రకృతి గుణములచేతను,

కృ—నీవు జ్ఞానివైతివేని, లోక సంగ్రహార్థము చేయుము. (తాను సరిగ నడచి చూపి యితరులను సరియయిన త్రోవకు త్రిప్పుటయే లోకసంగ్రహ మనబడును.)

యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనాః
స యత్ప్రమాణం కురుతే లోక స్త దనువర్తతే॥ ౨౧

(౨౧) అ—నేను కర్మ చేసిన లోకులుకూడ నన్ననుసరింతురా?

కృ—గొప్పవాడు చేయుదాని నితరులు చేయుదురు. నీవు జ్ఞానివి కనుక యీ కార్యము చేసి లోకోపకారము చేయుము.

అ—పెద్దలు చేయు దుష్టచామకలను కూడ ననుసరింపవలయునా?

కృ—వారు ప్రమాణముల ననుసరించి చేయుకర్మమాత్ర మనుసరింపవలయును.

నమే పార్థాస్తి కర్తవ్య త్రిషు లోకేషు కించన
నా నవాప్త మవాప్తవ్యం వర్త ఏవచ కర్మణి॥ ౨౨

(౨౨) అ—లోకమునకయి యొవడయినను కర్మ చేయునా?

కృ—అవాప్తసమస్తకాముడ నగు నేను చేయుచున్నాను. (నారదు డొకనాడు స్వామికర్శనార్థము పోగా, అప్పుడు కృష్ణుడు పూజ సలుపుచుండెను. పిమ్మట నారదుడు లోకములచేత పూజింపబడు నీవెవరిని పూజించుచున్నావనిహారి నడుగగా, భాగవతపాదధూళి నని స్వామిచెప్పెను. ఇట్లె సత్కర్మము లోకసంగ్రహమునకయి స్వామిచేయుచుండెను.) నాకేమియు కొరత లేకున్నను, నేను కర్మముచేయుచునే యున్నాను.

అ—నేనును ౧ అధ్యా॥ ౩౨ శ్లో॥లో రాజ్యాదిసుఖములు వలదని చెప్పితినికదా.

కృ—నాకు మూడులోకములందును నేమియు నక్కరలేదు. నీకు మోక్షము కావలదా? అందుచేత నీవు నాకు సరియని యెంచకుము.

యది హ్యహం నవర్తేయం జాతు కర్మ ణ్యతన్ద్రితః
మమ వర్త్మాను వర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః॥ ౨౩

(౨౩) అ—నిన్నెవరు కర్మ చేయుమనిరి? నేనును చేయను. నీవును చేయకుండుము.

కృ—నేను గొప్పకార్యములు చేసినవాడ నగుటచేతను, గొప్పవారి బిడ్డనగుటచేతను, నేను కర్మ చేయకుండిన ప్రజలు నామార్గము ననుసరింతురు.

ఉత్సీదేయు రిమే లోకా న కుర్యాం కర్మచే దహమ్
సఙ్కరస్యచ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః॥ ౨౪

(౨౪) కృ—నేను కర్మచేసి చూపకుండిన, కర్మమార్గము దెలియక ప్రజలు చెడిపోదురు. సంకరముకూడ గలుగును. అందుచేత ప్రజలను చెరచినవాడ నగుదును. కనుక వర్ణాశ్రమమునకు దగినట్టుల కర్మల చేయవలెను.

సక్తాః కర్మ ణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత
కుర్యా ద్విద్వాం స్తథా సక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహమ్॥ ౨౫

(౨౫) అ—నేను కర్మచేసినయెడల అజ్ఞానికిని నాకును భేదము లేక పోవునే.

కృ—అట్లు కాదు. జ్ఞాని ఫలాపేక్ష లేక కర్మ చేయును. అజ్ఞాని ఫలమును కోరి చేయును. ఇదే భేదము.

అ—కర్మవలన కదా గౌరవము కలుగును?

కృ—బయటి గౌరవముతో నీకు పనిలేదు. ఫలదాత నేనగుటచేత లోపలి సంగతిని తెలిసికొందును. అదియ చాలును.

అ—అటు లయిన కర్మ చేయవలసిన దేనా?

కృ—చేయవలెను.

న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినామ్
జోషయే త్సర్వకర్మాణి విద్వా న్యుక్త స్సమాచరన్॥ ౨౬

(౨౬) కృ—నీవు కర్మవలదనిన వారును వదలుదురు. కానవారికి బుద్ధిభేదము కలిగింపగూడదు. కర్మము నీవు విడిచినను వలదని వారికి బోధించినను వారు విడుతురు. కనుక మనసులో భగవంతుని దలచి బాగుగ కర్మచేసి, వారిచేత చేయింపవలయును.

మధుసూదన సరస్వతి యభిప్రాయము.

ఉపాధ్యాయుడు ఎమ్. ఏ గా నుండినను పిల్లలకు బోధించునపుడు చిన్నమాటలతో బోధింపవలయును. తన సమానుడు వచ్చినయెడల తన ప్రతాపము చూపి అద్వైతరహస్యము దెలుపవచ్చును. అట్లే జ్ఞాని కర్మయోగులకు బుద్ధిభేదము గల్పించరాదు. అజ్ఞానికి అద్వైతమర్మము దెలుపరాదు. అపుడతడు కర్మభ్రష్టుడై పోవును.

ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః
అహంకారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే॥ ౨౭

(౨౭) కృ—అజ్ఞాని అహం మమ అని చెప్పకొనుచు కార్యములచేయును.

అ—అజ్ఞాని యట్లు తలచుటకు కారణమేమి? (ఈ శ్లోకమున పదములను మార్చుటచేత నానార్థము లేర్పడుచున్నవి.)

కృ—౨౭ శ్లో॥ పూర్వార్థము. ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః।

ప్రకృతేః గుణైః=భగవంతుని యిచ్ఛలచేతను,

ప్రకృతేః కర్మాణి=జీవునియొక్క అదృష్టముచేతను;

ప్రకృతేః గుణైః=ప్రకృతి గుణములచేతను,

ప్రకృతేః క్రియమాణాని=ప్రకృతి కార్యములగు యింద్రియములచేతను,
అహం, మమ అని తలచుటకు కారణ మగుచున్నది.

౧౮ అధ్యా॥ ౧౪ శ్లో॥లో అధిష్ఠానము, కర్త, వెన్వేఱుకరణములు, నానావిధ
ములయిన వెన్వేఱుచేష్టలు, అయిదవది దైవము యిన్నిచేరి యొక కార్యము జరుగుచున్న
దని చెప్పబడును. అజ్ఞాని కీవిషయము బోధపడదు. ఆ నేకులచేత నీడ్వబడిన రథమును
ఒకడు తాకినంతమాత్రమున నే నీడ్చితి ననుకొనినయెడల వాడు వెఱివాడే కద.

తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః
గుణాగుణేషు వర్తన్తే ఇతి మత్వా న సజ్జతే॥ ౨౮

(౨౮) అ—జ్ఞాని యటుల తలపడా.

విశిష్టాద్వైతము. కృ—సత్వరజస్తమోగుణములయొక్కయు, దానిదానికి తగిన
కర్మలయొక్కయు విభాగములయందలి తత్త్వమును నెరిగినవాడు, అయా సత్వాదిగుణ
ములు తమతమ కార్యములం దున్నవని తలచుటచేత, అహంకరింపడు.

అద్వైతము—ఇంద్రియములు విషయములందు ప్రవర్తింపుచున్నవని, ఆత్మ అట్లు
ప్రవర్తింపదని తలచి యహంకరింపడు.

ద్వైతము—కర్మభేద, గుణభేదముల తత్వము నెరిగినవాడు యింద్రియములు గు
ణములయం దున్నవని యెంచి అహంకరింపడు.

ప్రకృతే ర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు
తా నకృత్స్నవిదో మన్దాన్ కృత్స్నవి న్నవిచాలయేత్॥ ౨౯

(౨౯) కృ—నీవు జ్ఞానివిగ నుండినను అజ్ఞానులకు భేదబుద్ధి కలిగింపగూడదు.
ఆత్మస్వరూపము సమగ్రముగ దెలియనివారు ప్రకృతి సంబంధమువలన (ప్రకృతి
యొక్క గుణములచేత) భ్రమచెంది శుద్ధాత్మస్వరూప జ్ఞానములేనివారయి యున్నారు.
కనుక కర్మలయందే యధికారు లగుచున్నారు. (గాని ప్రకృతివదలిన ఆత్మస్వరూపజ్ఞా
నమునకు అధికారులు కాలేరు.) అట్టి దానిని పూర్ణముగ తెలియని మందబుద్ధులను పూ
ర్ణముగ దెలిసినవాడు తన జ్ఞానయోగస్థితిచేత చలింపచేయరాదు.

మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాఽధ్యాత్మచేతసా
నిరాశీ ర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః॥ ౩౦

(౩౦) అ—అటులయిన చేసెదను. ఎట్లు చేయవలయునో తెలియదే.
కృ—కర్మ చేయుము.
అ—ఏకర్మ

కృ—యుద్ధము.
అ—ఆకార్యము చేయవలయుననిన దుఃఖము కలుగుచున్నదే.
కృ—ఆత్మజ్ఞాన యుక్తమయిన మనసుతో (సర్వేశ్వరుడయిన) నాయందు కర్మ
ములనన్నిటిని అర్పణచేసి (భగవంతుడే కర్త, కారయిత యని తలచి) ఫలమును గోరక
కర్మలయందు మమతను విడిచి యుద్ధము చేయుము.
అ—భీష్ముని నెట్లు చంపుదునా యని దుఃఖ మగుచున్నది.
కృ—అట్లు దుఃఖింపకుము.

యే మే మత మిదం నిత్య మనుతిష్ఠన్తి మానవాః
శ్రద్ధావన్తోఽనసూయన్తో ముచ్యన్తే తేఽపి కర్మభిః॥ ౩౧

(౩౧) అ—నీవు చెప్పినటుల నడచిన నేమగును?
కృ—నాయొక్క ప్రీతికని యెంచి, శ్రద్ధతో అసూయలేక చేసినటులయిన క
ర్మములచేత విడువబడుదురు. విశిష్టాద్వైతము.
ఈ ౩౧ శ్లో॥లో తేఽపి యనుటచేత పైదెలిపినంత బాగుగ కర్మము చేసినవారి
విషయముకాదనియు, యిచట మూడుతరగతులవారినిగూర్చి యన్వయమగునని అర్థము.
నాయభిప్రాయమును విని యట్లె చేయువారికి, చేయకున్నను శ్రద్ధ కలిగియుం
డు వారికి, శ్రద్ధ లేకున్నను దూషింపకుండువారికిని మోక్షము కలుగునని భావము.

యే త్వేత దభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్
సర్వజ్ఞానవిమూఢాం స్తాన్ విద్ధి నష్టా నచేతసః॥ ౩౨

(౩౨) అ—నీవు చెప్పినటుల నడువకుండిన నేమగును?
కృ—శ్రద్ధ లేక, అసూయ గలిగి కర్మ నాచరించనివారు పాడగుదురు. వారికి
సకలశాస్త్రములవలనను ప్రయోజనము లేదు.
(ఆత్మకు నాశము లేనందున, కుంభీపాకాది నరకముల ననుభవించుననిభావము.)

సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతే ర్జ్ఞానవా నపి
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి॥ ౩౩
ఇన్ద్రియ స్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ
తయో ర్నవశ మాగచ్ఛే త్తౌ హ్యస్య పరిపన్థినౌ॥ ౩౪

(౩౩, ౩౪) అ—జ్ఞానియును సరియయినదారి విడిచి నడచుచు నేయున్నాడే.
కృ—జ్ఞానియయినంత మాత్రమున నేమి? వాని ప్రకృతికి తగినటులే నడచును.
శాస్త్రమువలన జ్ఞానము కలిగినను బ్రహ్మమొదలు స్తంబపర్యంతము గలవారు పూర్వ
పూర్వవాసన ననుసరించియే కార్యములు చేయుదురు. శాస్త్ర మేమిచేయును?

అ—గీత వినుట చాలు నిక.

కృ—ఎందుచేత ?

అ—గీత వినినయెడల జ్ఞానము కలుగునని యెంచితిని. వాసనాబల మంటివి. కాన దానికి తగినటులే సర్వకార్యములు నడచును. ఇక గీతాశ్రవణముచేత నేమి ప్రయోజనము?

కృ—అట్లు కాదు. శాస్త్రమును తెలుపువా డుండవలసినదేను. ప్రకృతి రాగద్వేషములను రెండుచక్రముల నుంచుకొనియున్నది. ఇవియే మనుష్యులను నడపుచున్నవి.

రాగము (చెడుకార్యములయందు ఆశ), ద్వేషము (మంచికార్యములందు కూడదనుభావము). ఇట్టి మనోభావములు రాగద్వేషాదులచేత గలుగుచున్నవి. చక్కెరపొంగలిలో విషముండినను దానిని తెలియనివాడు దాని భుజించుటకు ఆశపడును. దానిలో విషము గలుపబడినదని తెలిసినవాడు చెప్పినపుడు దానిమీది యాశ విడిచిపోవును. ఇట్టిదే శాస్త్రముయొక్క ప్రయోజనము. కనుక శాస్త్రము, దాని బోధించుటకు ఆచార్యుడు అవశ్య ముండవలయును. అందుచేత వివేకము కలుగును. ఔషధముమీద ద్వేషము కలిగియుండు రోగికి, వాని మిత్రుడు ఆమందు సంజీవియని బోధించినపుడు వానికి దానియం దుండిన ద్వేషము వీడిపోవును. దోషము తెలియనందుననే రాగము కలుగును. దీనిని ఆచార్యుడు తెలిపినయెడల దానియందలి రాగము పోవును. అపుడు ప్రకృతికి బలము తగ్గును.

౨అధ్యా॥౬౮శ్లో॥వలె మనసు శుద్ధపడవలయును. రాగద్వేషములకులోబడరాదు.

అ—ఎందుకు రాగద్వేషములకు స్వాధీనము కాగూడదు?

కృ—అవి శత్రువులు.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥ ౩౫

(౩౫) అ—నీయుపదేశమును విని యుద్ధముచేయుటకు కోరి తలయెత్తి చూడగా, తాత యగు భీష్మును కనుల బడగనే, దుఃఖము కలుగుచున్నది.

ద్వైతాద్వైతము. కృ—కార్యము సరిగా నయినను కాకున్నను స్వధర్మము మంచిది. పరధర్మము బాగుగ చేసినను చెడ్డది.

విశిష్టాద్వైతము.

మనకు స్వంతమగు కర్మము శ్రేష్ఠము. పరధర్మమగు జ్ఞానము అపాయకరము.

అ—అదియును ధర్మశాస్త్రమేకద. ఎట్లు తప్పగును.

కృ—పైయధికారి యుత్తరువులేక యొక డొకపనిని బాగుగ చేసినను అది తప్పేయగును. పైయధికారి చెప్పినపనిని కొంతలోపముగ చేసినను, చేసినంతవరకు మెచ్చ

కొనబడును. కనుక, స్వధర్మమగుకర్మ స్వల్పముగ నాచరింపబడినను శ్రేయమేను. జ్ఞానముద్వారా మోక్షమును సంపాదించుటలో అపాయము మెండుగ నుండును.

అ—స్వధర్మము చేసెదగాని, అహంకార మమకారములను, ఫలమును, వదలి చేయుట కష్టముగ నున్నది.

కృ—అదెందువలన?

అర్జున ఉవాచ.

అథ. కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః॥ ౩౬

(౩౬) అ—ఆశ యధికముగ నున్నది. ఆశలేకున్నను బలవంతు డెవడో నిర్బంధించి కార్యము చేయించున ట్లున్నది. అట్లు చేయువా డెవడు ?

శ్రీభగవానువాచ.

కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ౩౭
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్॥

(౩౭) కృ—వానిని తెలిపెదను. వానిని జంపెదవా?

అ—వా డుండుతావు తెలిసిన అట్లె చేసెదను.

కృ—వాడే కాముడు. (ఆశ)

అ—వానివలన నేమి హాని?

కృ—కార్యము ఫలింపకుండిన కామము క్రోధ మగును.

అ—వానికి కావలసినది యిచ్చి తృప్తిపరచి పంపరాదా?

కృ—వాడు అధిక ఆశ గలవాడు. అగ్నికి ఆహారము, కామమునకు విషయములు యిచ్చుట కెవరికిని సాధ్యముకాదు. ఈ కామమును వివేకముచేత జంపవలయును. ఒక పదార్థము విశేషముగ కావలయునని పాపముచేయక అదిలభించదు. అందుచేతనే యీయాశకు మహాశనుడని, మహాపాపి యని పేరు పెట్టబడినది.

ధూమేనావ్రియతే వహ్ని ర్యథాఽదర్శో మలేనచ
యథోల్బే నావృతో గర్భ స్తథా తే నేద మావృతమ్॥ ౩౮

(౩౮) అ—అది ప్రాణుల నెట్లు చెరచును?

ద్వైతము—దీనిచేత నీశ్వరుడు, మనస్సు, జీవాత్మ, కప్పివేయబడుదురు. పొగ నిప్పును, ధూళి అద్దమును, మాయ గర్భములో నుండు శిశువును ఆవరించుకొని యుండునటుల, ఆశ ఆవరించుకొనియుండును.

అద్వైతము—మూడు ఉదాహరణములచేత ఆశ జ్ఞానమును కప్పుకొనియుండు మూడు కొద్ది గొప్పయవస్థలు తెలుపబడినవి.

విశిష్టాద్వైతము—నిప్పుపొగతోడనే పుట్టునటుల ఆశ పుట్టుకతోడనే ప్రాణులకు గలుగును. అద్దమును తుడుచుచుండినను పైపైధూళి యావరించుచుండును. అట్లే ఆశను త్రోయుచుండినను మరల మరల వచ్చుచుండును. బిడ్డ తన్ను చుట్టియున్న మావును త్రోసికొనుట కెటుగనటుల ప్రాణులు ఊర్జితపడినమాయను త్రోసివేసికొనజాలరు.

ఆవృతం జ్ఞాన మేతేన జ్ఞానినో నిత్యవైరిణా
కామరూపేణ కౌన్తేయ దుష్పూరే ణానలేనచ॥ ౩౯

(౩౯) అ—అపండితులనేకదా ఆశ గొప్పగ పీడించును. నాకేమి భయము.

కృ—కామమను యీగొప్పశత్రువు పరోక్షజ్ఞానమును సంపూర్ణముగ ధ్వంసము చేయును. అగ్నివలె నాశనము చేయును.

అ—వివేకమునే తగ్గించునా?

కృ—ఈశ్లో॥లో 'కౌంతేయ' యనుటచే వివేకము కొంత తగ్గియేకద దూర్వాసుని వరమును బడసిన కుంతికి నీవు పుట్టితివి. ఆశ (కామము)యొక్క వేగము మీతల్లి నడిచిన తెలియును అని భావము.

అద్వైతభాష్యము—ఈకామము అజ్ఞానికి సకృత్తుగ శత్రువగును. జ్ఞానికి అనుభవించునపు డంతయూ, కూడని కార్యమని తెలిసియుండుటచేత, శత్రువుగ నుండును.

ఇన్ద్రియాణి మనో బుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే
ఏతై ర్విమోహయ త్యేష జ్ఞాన మావృత్య దేహినమ్॥ ౪౦

(౪౦) కృ—౩ అధ్యా॥ ౩౫ శ్లో॥లో చెప్పబడినటుల స్వధర్మము చేయుము. తప్పినను దోషము లేదు. సరిగా నాచరించినను పరధర్మము భయహేతు వగును. నీవు క్షత్రియుడ వగుటచేత నీస్వధర్మమగు యుద్ధముచేయుము.

అ—యుద్ధము చేయనగునుగాని ఫలము కోరకుండుట కష్టము. మనసును నిలుపుట శ్రమముగ నున్నది.

కృ—ఈ యధ్యాయము ౩౭ శ్లో॥లో తెలిపిన శత్రువగు కామమును నవశ్యము జయింపవలయును. అది జయింపబడెనేని నివృత్తికర్మ చేయుట సులభమగును. అది జ్ఞానవిరోధిగ నున్నది. కాన దాని జయింపుము.

అ—ఆశ యింతపని చేయునా? అది శత్రువా? చేయ ననినదానినికూడ చేయించునా? అటులయిన అది యుండుచోటు, అది వచ్చుమార్గము తెలిపితివేని దానిని జయించెదను.

కృ—ఇంద్రియములు మనసు, బుద్ధి, యివి కామము లోపలికి వచ్చు మార్గములు. ఇవియే దానికి ఉనికిపట్లు. కామము, యింద్రియములద్వారా లోపల ప్రవేశించును. ఏవస్తువునయినను కనివినకమునుపు ఆశ కలుగజాలదు కదా. ఇంద్రియమనోబుద్ధులు పనిచేసి యాత్మను మోసపుచ్చును.

అ—జ్ఞాన మున్నదికదా. అ దెట్లు హానిచేయును?

కృ—చోరుడు తలుపు తెరచియుండగా లోపల ప్రవేశించి దీప మార్పి చీకటి కల్పించి యింటియజమానుని బంధించునటుల, కామ మింద్రియముల ద్వారా లోపల ప్రవేశించి, జ్ఞానదీప మార్పి, అజ్ఞానమను చీకటిని గల్పించి, అందులో నున్న యాత్మను బాధించును.

తస్మా త్త్వ మిన్ద్రియా ణ్యాదౌ నియమ్య భరతర్షభ
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్॥ ౪౧

(౪౧) కనుక ఇంద్రియ మనోబుద్ధులను స్వాధీనములో నుంచుకొనుము. దొంగ ప్రవేశించి సొత్తును అపహరింపకమునుపే జాగ్రతపడవలయును. అటులే కామము ప్రవేశించి బాధింపకమునుపే యత్నింపుము. అట్లు చేయవేని యిది జ్ఞానమును విశేషజ్ఞానమును నాశముచేయును. మానవజన్మము దుర్లభ మయినది. అశాశ్వత మయినది. సర్వమునకు భగవంతు డొకడున్నాడు. అని యిట్లు కొంత తెలియుట సామాన్యజ్ఞానము. భగవంతు డెక్కడ నున్నాడు. అతడు చేయు కార్యము లెట్టివి. మరణమన నేమి యను నిట్టి విషయములను తెలియుట విశేషజ్ఞానము. కామ మీరెండుజ్ఞానములను పోగొట్టును. ఇది పాపి. అనగా యిది దీని సహవాసము చేసినవారినిగూడ పాపులనుగ జేయును. కాన దీనిని నశింపజేయుము. ఈ శ్లో॥లో ప్రజహి-హి యన విడువుమని, ప్రజహిహి చంపుము. జయింపుము. ఇటుల చేయనలయుననుట ప్రసిద్ధమయిన సంగతి యని యర్థము.

ఇన్ద్రియాణి పరా ణ్యాహు రిన్ద్రియేభ్యః పరం మనః
మనసస్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరతస్తు సః॥ ౪౨
ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మాన మాత్మనా
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్॥ ౪౩

(౪౨, ౪౩) కృ—కామము గలిగియుండిన నివృత్తికర్మ చేయుట కష్టమగును గాన దానిని జయింపుము.

అ—దానిని జయింపనగునా.

కృ—దేహమున కన్నను ఇంద్రియములు ముఖ్యము. ఇంద్రియముల కన్నను మనసు ముఖ్యము. ఏలన మనసుచేరనపుడు యింద్రియములకు అంతశక్తియుండదు. మనసు చేరిననే విషయగ్రాహ్యములగును. మనసు కన్నను బుద్ధి ముఖ్యము. బుద్ధికిని గోచరించనివాడు భగవంతుడు. (ఈ ౪౨ శ్లో॥లో, సః అనగా వాడు. వాడు అనగా భగవంతుడు

అని యర్థము. బుద్ధికి గోచరించనివాడు వాడు అనినందున వానిగూర్చి ముందెప్పుడైనను ప్రస్తాపింపబడి యుండవలయును గదా. ౨ అధ్యా॥ ౫౯ శ్లో॥లో పరం దృష్ట్వా=పరమాత్మని చూచిన పిమ్మట కామము వీడిపోవునని చెప్పబడియున్నది. కాన సః యనగా అపరుడు అని యర్థము.) పెద్దలవలన విని పరమాత్మని దెలిసికొని, శ్రమపడినను సాధ్యముగాని కామమును నాశము చేయుము.

విశిష్టాద్వైతము. కామముయొక్క సంగతిచెప్ప ప్రకరణమగుటచేత కామము చెరచుటకు ముఖ్యమైనదని చెప్పబడుచున్నది. కండ్లతో చూచి చెవులతో వినినపిమ్మటనే ఆశకలుగుచున్నది కాన శరీరమునకన్నను ఇంద్రియములు ముఖ్యము. ఇంద్రియములు పని చేయుచుండినమాత్రమున ప్రయోజనముండదు. మనసు చేరిననే విషయముల ననుభవించుటయందు పూనిక గలుగునుగాన, వీటికన్నను మనసు ముఖ్యము. మనసుదగిలినను సాధకబాధకములను దెలుపు బుద్ధి చేరిననే మనసుకుబలము. కాన మనసుకన్నను బుద్ధిముఖ్యము. బుద్ధి సరిగానుండినను కామముచేరి దానిని చెరచునుగాన సః-అని చెప్పబడినది కామమునకే అన్వయించవలయును. బుద్ధిమంతునిగూడ చెరచునట్టిది యీకామము. కామమును శాస్త్రసంస్కృత మనసుచేత వశ్యపరచి కర్మయోగమునందు ప్రవర్తింపచేయవలయును.

అ—కామ ముండరాదా? కృ—కూడదు. దానిని జంపుము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
కర్మయోగోనామ తృతీయోఽధ్యాయః

చతుర్థోఽధ్యాయః జ్ఞానయోగః.

శ్రీభగవానువాచ.

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్॥ ౧
ఏవం పరంపరా ప్రాప్త మిమం రాజర్షయో విదుః
సకాలే నేహ మహతా యోగో నష్టః పరంతప॥ ౨
స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేత దుత్తమమ్॥ ౩

కృ—కూడదు. దానిని జంపుము.

(౧,౨,౩)అ—ఈకర్మమును నాకొరకే చెప్పుచున్నావా? పెద్దలెవరైన చెప్పిరా?

కృ—౩ అధ్యా॥ ౧౦ శ్లో॥లో భగవదాజ్ఞ యని తెలిపియుంటినే.

అ—ఆసంగతి తెలియును. ఉపదేశము క్రొత్తగ చేసితివా. మును పెవరికయిన చెప్పియుంటివా?

కృ—అనేకులకు ఉపదేశమయినది. అ—ఎవరికి.

కృ—సూర్యునికి చెప్పితిని. ఈ యర్థము నాశరహితమయిన వేదమునుండి వచ్చినది. అట్టి యర్థమును రాజులు, ఋషులు, లేక ఋషులవలెనుండు రాజులు, తెలిసికొనిరి. కాన సందేహించకుము.

అ—వారికి యుపదేశమయిన యర్థము నేల మరల నా కుపదేశించుచున్నావు.

కృ—జీర్ణోద్ధారణకుగాను.

అ—సూర్యునికి చెప్పినదియేనా నాకిప్పుడు తెలిపితివి.

కృ—బాగుగ అతనికి తెలిపినదేను. అ—అదేనా.

కృ—అదేను. అ—జీర్ణోద్ధారణము నీవేల చేయవలయును.

కృ—ముందు నే నుపదేశించినందున నాకే యక్కరయుండును.

అ—నన్నేందుకు శ్రమపరచెదవు.

కృ—శిష్యుడవని చెప్పితివికదా. అందుచేత. అ—ఇది రహస్యమా.

కృ—అవును. అ—ఇట్టిరహస్యములు నాకేల చెప్పితివి.

కృ—భక్తుడవని సఖుడవని చెప్పితిని. (భక్తుడగుటచేత పరిహాసముచేయక భక్తితో విందువనియు, సఖుడ వగుటచేత నిర్భయముగ దెలియదగు నర్థముల బాగుగ నడిగి తెలిసికొందువనియు నీ కుపదేశించితినని భావము.)

అ—ఈరహస్యమును వినుటకు యిన్నియోగ్యతలు నాకు గలవా?

కృ—(ఈ ౨ శ్లోకమందు పరంతప యని సంబోధించినందున అంతశ్శత్రువుల జయించితివి కదా యని భావము.)

అ—నాలోపలి సంగతి నీ కెట్లు తెలియును?

కృ—ఊర్వశి విషయములో తెలిసికొంటిని. (తపసును భంగపరచుటకయి వచ్చిన అప్సరలను దిరస్కరించునటుల నారాయణఋషి తొడలో బుట్టి, యందుచేత ఊర్వశి యని పేరువడసి యింద్రుని సేవాపరురాలయి యుండు ఊర్వశి మోహించి నిన్ను గోరినను, తండ్రికి ప్రియురాలని నీవు దానిని నిగ్రహించితివి. కాన నీయింద్రియ నిగ్రహము తెలిసికొంటినని పరంతప యనుటకు భావము.)

అర్జున ఉవాచ.

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః
కథ మేత ద్విజానీయాం త్వ మాదౌ ప్రోక్తవా నితి॥ ౪

భగవానువాచ.

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున
తా న్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతప॥ ౫

అజోఽపి స న్నవ్యయాత్మా భూతానా మీశ్వరోఽపి సన్
ప్రకృతిం స్వా మధిష్ఠాయ సమ్భవా మ్యాత్మమాయయా॥ ౬

యదా యదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజా మ్యహమ్॥ ౭

పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సమ్భవామి యుగే యుగే॥ ౮

(౫ మొదలు ౮ వరకు) అ—ఈసంగతి పరిహాసాస్పదముగ నున్నది. కొడుకు తండ్రియొక్క పెండ్లి దిలకించినటుల చెప్పినటు లున్నది. నిన్న మొన్న పుట్టిన నీవు సూర్యునికి నెట్లు ఉపదేశము సేసితివి?

కృ—జన్మాంతరములో సూర్యుని కీసంగతిని ఉపదేశించితిని.

అ—అటులయిన నీకును జన్మము కలదా? కృ—కలదు.

అ—నీవును చచ్చిపుట్టవలసిన వాడవేనా? కృ—అవును.

అ—జననమరణము లుండుటచేత నీవును నావంటివాడవే యైతివి.

కృ—అనేకజన్మము లెత్తినను నాజన్మములసంగతి నేనెఱుంగుదును. నీవెఱుగవు.

అ—అంత గొప్పవాడవే. నీ వేల జన్మ మెత్తవలయును?

కృ—అది నాయిచ్ఛ. ఈశ్వరుడనుగాన నాకు పుట్టుచావులు లేవు.

అ—ఉండునట్లు తోచుచున్నదే?

కృ—వాని నాస్వాధీనమం దుంచుకొని పుట్టుచున్నాను.

అ—మరి తోచుచున్నదే. కృ—మాయచేత.

విశిష్టాద్వైతము.

వేడుకకయి, లోకోద్ధారణార్థమై. వచ్చుచుపోవుచు ఉందును.

అ—లోకోద్ధారణార్థమై శ్రమపడుచున్నావా?

కృ—ముక్తులచేత పూజింపబడు స్వభావమును విడువకయే పుట్టుచున్నాను.

అ—పుట్టునటుల చచ్చునటుల తోచుచున్నదే.

కృ—అది లీల. (మనుష్యాదులకు పుట్టుచావులని, యీశ్వరునికి అవతార, అంతర్థానములనియు చెప్పబడును.)

అ—నీజన్మ మెప్పుడు కలుగును?

కృ—ఎప్పుడు ధర్మమునకు లోపము, అధర్మమునకు వృద్ధి కలుగునో అప్పుడు.

అ—అట్లవతరించి యేమి చేయుదువు?

కృ—సాధులను రక్షించి, పాపులను శిక్షించి, ధర్మమును సంస్థాపించెదను. ఇందుకయి యవసరము కలిగినప్పుడంతయు అవతరించుచున్నాను.

జన్మకర్మచ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున॥ ౯

(౯) అ—తెలిసినది. ఈవిషయ మిక నిలిపి, కర్మజ్ఞాన ధ్యానయోగముల తెలుపుము. నాయధికప్రసంగముచేత ఈఅనవసరమయిన విషయము దెలుపబడినది.

కృ—ఈ యెనిమిది శ్లోకములే ముఖ్యము లయినవి. ఇదియ గీతయొక్క సారము.

అ—అదేల?

కృ—కర్మజ్ఞానాదులు నన్ను పొందుట కుపాయములు. ఇది నా స్వవిషయము. ఈ నాసంగతిని నెరుగువాడు మోక్షమును పొందును.

అ—నేను వినినను నాకు మోక్షము లభింపలేదే?

కృ—శరీరము పోయిన పిమ్మట గదా మోక్షము లభించును.

వీత రాగ భయ క్రోధా మన్మయా మా ముపాశ్రితాః
బహవో జ్ఞానతపసా పూతా మద్భావ మాగతాః॥ ౧౦

(౧౦) అ—దీనిని విని యెవరయినను మోక్షమునకు పోయినారా? నాకొరకే చెప్పితివా?

కృ—ఈశ్వరస్వరూపజ్ఞాన మనెడి తపసుచేత పరిశుద్ధులైన అనేకులు రాగము, భయము, క్రోధము లేనివారయి నాస్వరూపులయి నన్నాశ్రయించి,

ద్వైతము—నాసమీపమును,

అద్వైతము—నా భావమును,

విశిష్టాద్వైతము—నా స్వభావమును పొందియున్నారు.

యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజా మ్యహమ్
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః॥ ౧౧

(౧౧) ద్వైతాద్వైతము. అ—ఇక కర్మసంగతి చెప్పుము.

కృ—ప్రవృత్తి, నివృత్తి కర్మల చెప్పితిని. నివృత్తికర్మ చేసిన మోక్షమిచ్చెదను.

అ—మోక్షప్రదాత నీవై యుండుటం జేసి యందరికిని మోక్ష మీయగ రాదా?

కృ—వారివారికి కావలసినదే యీయవలయును.

అ—స్వల్పఫలముల నేల యిచ్చెదవు ?

కృ—అందరు నామార్గమునుండియే పోదురు. నేనే యన్నియు నిచ్చెదను. (కల్పవృక్షము తన్ను కోరినవారికోర్కెల దీర్చునటుల భగవంతుడు తన్ను ప్రార్థించువారి కోర్కెల దీర్చునని భాగవతమున చెప్పబడెను.)

విశిష్టాద్వైతము—ఎవరెవ రెట్లెట్లు తలంచెదరో వారివారిని దేశ, కాల, నామ, రూప,కులములకు దగినట్లు కాపాడుదును. ఇట్లుచేయుటచేత అందరు నన్నే యనుసరింతురు. (౯ అధ్యా॥ ౩౧ శ్లో॥లో చెప్పినటుల నాభక్తులు చెడరు. ఏవిధమున భజించువారికి తగినటుల స్వామిప్రసన్నుడుగానుండిన ప్రజలు విముఖు లగుదురు. కాన భగవంతుడు ఆశ్రయించినవారి మనోభావమునకు తగినటుల ఫల మిచ్చుచున్నాడు అని భావము.)

కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధి ర్భవతి కర్మజా॥ ౧౨

(౧౨) అ—కామ్యకర్మకు ఫలము స్వల్పమేల ?

కృ—వారు త్వరగ మనోరథసిద్ధిని బడయగోరుటచేత యింద్రాదుల నారాధింతురు. కర్మఫలము మనుష్యలోకమున శీఘ్రముగ లభించును. ౭ అధ్యా॥ ౧౯ శ్లో॥లో జ్ఞానము అనేకజన్మములకని చెప్పితిని. ప్రవృత్తికర్మఫలము చేతికిచేయిగ లభించును.

అ—ఏల జ్ఞానమునకు ప్రయత్నింపరు ?

కృ—నివృత్తికర్మ చేసి జ్ఞానముద్వారా మోక్షమునకు పోవు భాగ్యము వారికి లేదు. వారిపాపము యిందుకు అడ్డపడును.

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః
తస్య కర్తార మపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్॥ ౧౩

(౧౩) అ—ఈకర్మ నేజాతివారు చేయవలయును ?

కృ—నాల్గుజాతులవారిని నేనే సృష్టించినందున, నాబిడ్డలగు అందరు దీని నాచరింపవలసినదేను.

అ—అందరిని బ్రాహ్మణులనుగ నేల సృష్టింపవైతివి ?

కృ—ప్రకృతిగుణములచేత అట్లు తటస్థించును.

అ—ఇందరిని గాపాడుట కష్టముగదా ?

కృ—నేను అకర్తను. అనాయాసముగ నీకార్యమును చేయగలను.

నమాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్నస బధ్యతే॥ ౧౪

(౧౪) అ—సృష్టి స్థితి లయములు నీవుకదా చేయుచున్నావు.

కృ—అవును.

అ—ఇన్ని భేదములుగ సృష్టించుటచేత నీకు పాపము రాదా !

కృ—నే నెట్లు చేసినను కర్మ నన్ను బంధింపదు.

అ—అదేల ?

కృ—కర్మఫలములలో నా కిచ్ఛలేదు. చట్ట మేర్పరచి దానిప్రకారము చేయుదును. (జడ్జి దండించినను తప్పుగ భావింపబడదు కదా. లంచము తీసికొనిననే తప్పగును. అట్లే భగవంతునికి ఫలేచ్ఛ లేదుగాన కర్మ అతనిని బంధింపదు.) ఇట్లు నన్ను తెలిసినవారు సహా కర్మవిముక్తు లగుచుండగ నాకేల కర్మబాధ గలదు.

ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్॥ ౧౫

(౧౫) ఇట్లు నన్నెరిగి పెద్దకాలమునుండి ముముక్షువులును కర్మ చేసిరి. కాన సూర్యుడు మనువు మొదలగువారుకూడ చేసిన పురాతనమైన యీనివృత్తికర్మ నీవును చేయుము.

(ఈ శ్లో॥లో పూర్వైరపి, పూర్వైః, పూర్వతరం, అని మూడు పర్యాయములు తెలుపబడుటచేత నీధర్మ మనాదిగ వచ్చినది అని భావము.)

కిం కర్మ కి మకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః
తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్॥ ౧౬

(౧౬) కృ—ఈ యధ్యా॥ ౧౫ శ్లో॥లో పూర్వీకులందరును కర్మ చేసిరని తెలిపియుంటినిగాన నీవును కర్మను చేయుము.

అ—కర్మ చేయుటకు కర్మభేదములు నాకు తెలియవే.

కృ—చెప్పెదను వినుము.

అ—నేను మూఢుడనని తలంచెదను. నాకావిషయము బోధపడునా?

కృ—నీవే కాదు. ఈవిషయమున పండితులుకూడ భ్రమించుచున్నారు. అట్టి కర్మల భేదములను నీకు దెలిపెదను.

అ—ఈ సంగతులను దెలిసికొనవలసినదేనా ?

కృ—అది తెలిసిన మోక్షవిరోధులగు పుణ్యపాపములు వీడిపోవును. (పాపమువలెనే పుణ్యముసహా మోక్షవిరోధి కదా.)

అ—పండితులకు సందేహమయినసంగతి నాకు బోధపడునా ?

కృ—నీ కట్టి సందేహము వలదు. నేను బాగుగ చెప్పెదను.

కర్మణో హ్యాపి బోద్ధవ్యం బోద్ధవ్యంచ వికర్మణః
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః॥ ౧౭

(౧౭) అ—ఈ గొప్ప సంగతి నాకు తెలియవలసినదేనా?

కృ—కర్మ-చేయదగినది. వికర్మ-చెరచునది. అకర్మ-చేయగూడనిది. ఈమూటను తెలియదగినవేను.

అ—ఇది గొప్ప విషయమున నున్నదే?

కృ—కర్మ గొప్పదేను.

అ—కర్మ సులభమని చెప్పితివే?

కృ—ఈమూటిని తెలియుట కష్టము.

కర్మ ణ్యకర్మ యః పశ్యే దకర్మణిచ కర్మ యః
స బుద్ధిమా న్మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్॥ ౧౮

(౧౮) కృ—కర్మ చేయునపుడు చేయనటులను, చేయనపుడు చేసినటులను యెరుగువాడు బుద్ధిశాలి. వాడే మనుష్యులలో మోక్షార్హుడు, అన్నిశాస్త్రోక్త కర్మలను చేసిన వాడగును.

ద్వైతము—కర్మలను జేయునపుడు, కర్మలచేయువాడు యీశ్వరుడేకాని తాను చేయలేదని యెంచవలయు. తాను పనిచేయక యుండునట్టి నిద్రాది సమయములందును యీశ్వరుడు పనిచేయుచున్నాడనియు నెరుగవలయు. ఇట్లెరుగువాడు బుద్ధియుక్తుడు.

అద్వైతము—కర్మ కనబడుచుండినను ఆత్మకు అది సంబంధింపనందున కర్మయందు అకర్మయున్నది. నేను పరబ్రహ్మ గనుక నాకు కర్మ అవశ్యకములేదు అనియెంచి సన్యసించుటచేత నే కర్మయేర్పడుచున్నది. అట్టిసన్యాసిని నమ్మరాదు. ౩ అధ్యా॥ ౪ శ్లో॥వలె, సన్యసించినమాత్రమున జ్ఞాని కాజాలడు. ౩ అధ్యా॥ ౬ శ్లో॥వలె, కర్మేంద్రియముల నడచి విషయధ్యానము చేసినయెడల నది సన్యాసముకాదు. ఇట్లెరుగువాడె జ్ఞాని.

విశిష్టాద్వైతము—నివృత్తి కర్మములో జ్ఞానము చేరియున్నది. ౨ అధ్యా॥ ౪౧ శ్లో॥వలె జ్ఞానికి మోక్షము తప్ప వేరుకోరికయుండదు. భగవంతుని దెలిసినవాడు గదా కర్మము చేయుడు. కాని కర్మయందు జ్ఞానమున్నది. జ్ఞానము కలవాడు కర్మ చేయును. కాని జ్ఞానమున కర్మయున్నది. ఇట్లెరుగువాడు బుద్ధిమంతుడు.

యస్య సర్వే సమారమ్భాః కామసఙ్కల్పవర్జితాః
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం త మాహుః పండితం బుధాః॥ ౧౯

(౧౯) కామము, సంకల్పము లేక కర్మచేసినవాడు జ్ఞానాగ్నిచేత కర్మములను దహించినవాడగును. కామమనిన ఆశ. సంకల్పమనిన మీద కలుగవలసినదానిని యోచించుట. ఈ అధ్యా॥ ౩౭ శ్లో॥లోను, జ్ఞానము కర్మములను భస్మముచేయునని తెలుపబడును. (కావున ౧౮, ౧౯ శ్లోకముల గమనింపవలయును.)

త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః
కర్మ ణ్యభిప్రవృత్తోఽపి నైవ కిఞ్చి త్కరోతి సః॥ ౨౦

(౨౦) ఫలమును కోరక, అహంకార మమకారములను విడచి పరబ్రహ్మయందు తృప్తుడు కావలయును.

విశిష్టాద్వైతము—ఆత్మను తప్ప వేరాశ్రయము లేదని తోచవలయును.

అ—ఇట్లు చేసిన నిది యేకర్మ మగును?

కృ—ఫలము కోరనందున జ్ఞానయోగమగును. ఏలనిన జ్ఞానసాధనముగనే యితడు కర్మ నాచరించుచున్నాడు. కనుక దోషముండదు.

నిరాశీ ర్యత చిత్తాత్మా త్యక్త సర్వపరిగ్రహః
శారీరం కేవలమ్ కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్॥ ౨౧

(౨౧) అ—నీవు చెప్పినటుల అహంకారామలను వదలి కర్మ చేసినను శరీరము నిమిత్తమగుటచేత నిది ప్రకృతికర్మముగ పరిణమించదా?

కృ—శరీరము సరిగానుండనటులైన సత్కార్యములెట్లు చేయనగును. ౩ అధ్యా॥ ౮ శ్లో॥ చెప్పినటుల శరీరమునకు గావలసిన కర్మ చేయవచ్చును.

అ—౨ అధ్యా॥ ౪౨, ౪౩, ౪౪, ౪౫ శ్లోకములలో ఆ కర్మను దూషించితి గదా. అందుచేత ప్రకృతి కర్మ యగునేయని భయపడుచున్నాను.

కృ—పాప ముండదని నేను చెప్పుచున్నాను.

అ—అటులయిన నీవనినమాట జ్ఞాపకముంచుకొనెదను.

కృ—కర్మను చేయునపుడు ఆశ యుండరాదు. మనసు శరీరము స్వాధీనమున నుండవలయు. భార్యాపుత్రాదులమీద అభిమాన ముండరాదు. ఇట్లు చేసిన యెట్టిదోషము ఉండదని గమనింపుము.

యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః
సమ స్సిద్ధా వసిద్ధౌచ కృత్వాపి ననిబధ్యతే॥ ౨౨

(౨౨) అ—అటులయిన శరీరమున కుపయోగమైన కర్మల చేయవచ్చునుగదా?

కృ—శరీరమును కాపాడుటకని అధికాశకూడదు. లభించినదానితో తృప్తిపడవలయును. శీతోష్ణాది ద్వంద్వముల వదలవలెను.

అ—అధికులగు యితరుల జూచిన దుఃఖము కలుగునే?

కృ — మత్సరము కూడదు. సిద్ధి అసిద్ధియందు సమభావము గలిగియుండవలయును. ఇట్లుండి కర్మ చేసిన బాధకము కాదు.

గత సఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే॥ ౨౩

(౨౩) కృ — ఫలము కోరక భార్యాపుత్రాదులందు అభిమానము వదలి, జ్ఞానమందు నిలిచి భగవంతునికయి కర్మ చేయవలయును. ౧౯ శ్లో॥ మొదలు ౨౩ శ్లో॥ వరకు చెప్పినటుల నివృత్తికర్మ చేసినటులయితే ప్రాచీనకర్మము వదలును.

బ్రహ్మార్పణం బ్రహ్మహవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతమ్।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా॥ ౨౪

(౨౪) అ — కర్మము చేయునపుడు మంత్రతంత్రలోపము సంభవించిన నేమిగతి?

కృ — బ్రహ్మము సాధనముచేత, బ్రహ్మమను హవిస్సును, బ్రహ్మమను అగ్నియందు బ్రహ్మ (రూపుడయినకర్త) చేత హోమము చేయబడుచున్నది. బ్రహ్మరూపమయిన కర్మమును ధ్యానము చేయుటవలన అట్టి ధ్యానము చేయువానికి బ్రహ్మమే ప్రాప్యమగును. (అన్ని బ్రహ్మమేయని కర్మ చేసిన యెడల తప్పినను దోషములేదని భావము.) ఇట్లు అన్ని బ్రహ్మమనుటచేత అద్వైతదోషము రాదా యనిన.

ద్వైతము — బ్రహ్మార్పణం=బ్రహ్మయధీనమని యెంచవలెను.

విశిష్టాద్వైతము. — బ్రహ్మ కార్యమని యెంచవలెను.

దైవమే వాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే
బ్రహ్మాగ్నా వపరే యజ్ఞం యజ్ఞేనై వోపజుహ్వతి॥ ౨౫

(౨౫) అ — కర్మము ఒక్కవిధముగనే చేయవలయునా. దేశకాల వర్ణాశ్రమములకు దగినటుల చేయవలయునా?

కృ — నివృత్తి కర్మగ నుండవలయుననే గాని భేద ముండవచ్చును. ౧౨ భేదములున్నవి. దానిని వినుము.

ద్వైతము — జ్ఞానులు నారాయణుని ధ్యానము చేయుదురు. పరబ్రహ్మాధీనమయి యజ్ఞములు చేయుదురు.

అద్వైతము — కర్మ నిష్ఠులు దేవతలగూర్చి యజ్ఞముల జేయుదురు. జ్ఞాననిష్ఠులు బ్రహ్మైవాహమని పరమాత్మలో ఐక్యానుసంధానము చేయుదురు.

విశిష్టాద్వైతము — (ఇది కర్మయోగ ప్రకరణమగుటచేత కర్మమునే తెలుపవలయును.) కొందరు దేవతార్చనము, సౌకర్యముండిన 24 శ్లోకమట్లు, యజ్ఞము చేయుదురు.

శ్రోత్రాదీ నీన్ద్రియా ణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి
శబ్దాదీ న్విషయా నన్యఽపీన్ద్రియాగ్నిషు జుహ్వతి॥ ౨౬

(౨౬) కొందరు శ్రోత్రము మొదలగు యింద్రియములను నిగ్రహమను అగ్నియందు హోమము చేయుచున్నారు. మరి కొందరు శబ్దాది విషయములను ఇంద్రియములనే అగ్నులందు హోమము చేయుచున్నారు. (అనగా ఇంద్రియములను విషయముల నుండి నివారించుచున్నారు. ఈ శ్లోకమున మొదట దెలిపినది బ్రహ్మచారుల సంగతి. పిమ్మట దెలిపినది గృహస్థుల సంగతి.)

సర్వా ణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే॥ ౨౭

(౨౭) కొందరు ఇంద్రియవ్యాపారము లన్నిటిని జ్ఞానముచే జ్వలించుచున్న మనోనిగ్రహాభ్యాసమనెడి అగ్నియందు అహుతి చేయుచున్నారు. ఇది సన్యాసుల విషయము. ఇది ౨ అధ్యా॥ ౫౪ శ్లోకమున దెలిపిన స్థితప్రజ్ఞుని స్థితి.

ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాపరే
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చ యతయ స్సంశితవ్రతాః॥ ౨౮

(౨౮) కొందరు ద్రవ్యయజ్ఞము చేసెదరు. (మధుసూదన సరస్వతి యభిప్రాయము) అగ్నిలో నెయ్యి మొదలగు ద్రవ్యముల వేసి చేయునది ద్రవ్యయజ్ఞము.

అద్వైతము, విశిష్టాద్వైతము — యజ్ఞ విషయము క్రింద దెలుపబడెను. కాన దేశకాల పాత్రములు లభించునపుడు ద్రవ్యమిచ్చుట ద్రవ్యయజ్ఞము.

కొందరు తపోయజ్ఞము=కృఛ్ర చాంద్రాయణాది వ్రతములు, కొందరు యోగ యజ్ఞము,

ద్వైతము — యోగ మన ధ్యానము.

విశిష్టాద్వైతము — యోగమనగా చేరుట. ఎక్కడెక్కడ చేరవలయునో అక్కడ చేరుట. అనగా దివ్యదేశయాత్రలు చేయుట యోగయజ్ఞము.

కొందరు స్వాధ్యాయము అనగా వేదాధ్యయనము. అర్థము తెలిసికొనక అధ్యయనముచేసిన ప్రయోజనములేదని కొందరు, జ్ఞానయజ్ఞము అనగా వేదార్థవిచారము చేయుదురు. ఇదంతయు యత్నములచేత కలుగును.

అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపాన స్తథాపరే
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః॥ ౨౯

అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి॥ ౨౯

సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః॥ ౩౦

యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మసనాతనమ్

నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ॥ ౩౧

(౨౯ మొ. ౩౧ వరకు) (విశేషబుద్ధి లేనందునను, శీఘ్రఫలప్రద మగుటచేతను కొందరు) ప్రాణాయామమే ముఖ్యముగా గల కొందరు ఆహార నియమముతో అపాన మునందు ప్రాణమును హోమమును చేయుచున్నారు. మరికొందరు ప్రాణమునం దపానమును హోమము చేయుచున్నారు. మరి కొందరు ప్రాణాపానములను రెండుమార్గములను బంధించి ప్రాణమునందు హోమము చేయుచున్నారు.

అ---అన్నిటికి ఫలమొక్కటియేనా?

కృ---వీరందరును యజ్ఞము నెరిగినవారై, యజ్ఞముచేత పాపమునశించినవారై, యజ్ఞశేషమైన అమృతమును భుజించి, శాశ్వతమైన బ్రహ్మమును పొందుచున్నారు.

అ---ఈకర్మలో నేదియును చేయనిపక్షమున నేమిగతి?

కృ---ఇహపరములను దూరుడయి నశించిపోవును.

విశిష్టాద్వైతము.

ఇట్టి యజ్ఞములు చేయనివానికి ధర్మార్థకామములే లేవు. ఇక మోక్షమెక్కడిది. (ఈ శ్లోకములో కురుసత్తమ యని కృష్ణుడు సంబోధించినందున, గొప్ప కురుమహారాజు వంశములో జన్మించిన నీవిట్లు చెడిపోకుము. అని భావము.)

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే

కర్మజాన్విద్ధి తాన్ సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే॥ ౩౨

(౩౨) ద్వైతము. అ---ఈచిల్లర కార్యములకును సంతోషమా?

కృ---ఇవి పరబ్రహ్మలో చేరును.

అద్వైతము. అ---సౌకర్యమునకయి చెప్పితివా?

కృ---కాదు వేదమున నున్నది.

విశిష్టాద్వైతము. అ---శుద్ధాత్మకదా కావలయును?

కృ---బ్రహ్మను ముఖద్వారమగును.

ద్వైతము, అద్వైతము.

అ---ఈ పండ్రెండింటిలో నేకర్మమయిన చేసెదను. యుద్ధముచేయను.

కృ---కర్మము చేసినగదా యిది యగును.

విశిష్టాద్వైతము.

కృ---నివృత్తి కర్మమార్గమును నెరింగితివి కదా. ఇక కర్మచేయుము.

అ---నీవుచెప్పిన పండ్రెండులో చేరనందున సంధ్యావందనాదులను వదిలెదను.

కృ---క్రిందికార్యములజేసియే, పైకార్యములకు రావలయును. సంధ్యావందనాది నిత్యకృత్యములు జేయనివాడు యిట్టి యజ్ఞముల కనధికారి యయి భ్రష్టుడగును.

శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప

సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే॥ 33

(33) అ---౨,౩,౪, అధ్యాయములందు దెలిపిన కర్మ శ్రేష్ఠమయినదిగ నున్నదే.

కృ---అట్లు తలంపకుము. జ్ఞానము కలుగుటకనియే కద కర్మచేయుట. కర్మ సాధనము. జ్ఞానము ఫలము. జ్ఞానమున కనధికారులు కర్మచేయవలసియుండును. కర్మయే గొప్పది యని భావింపకుము.

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా

ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః॥ ౩౪

(౩౪) కృ---అర్జునా, నీవు భ్రమించినటుల కర్మయోగము జ్ఞానయోగమునకన్నను శ్రేష్ఠతరమయినదికాదు. జ్ఞానము గలుగవలయుననియె కద కర్మమును చేయవలసియుండును. కాన జ్ఞానము ముఖ్యమని తెలిసికొనుము.

అ---జ్ఞానము నెవరి నడిగిన తెలియును?

కృ---ఆత్మస్వరూప మెరిగిన జ్ఞానుల నడిగినచో చెప్పుదురు.

అద్వైతము---జ్ఞానవంతులయిన కొందరు తత్వమును నెరుగరు గాన తాము దర్శించి దర్శింపజేయువారి నడిగిన తెలియును.

అట్టివారికి నమస్కరించి ప్రశ్నచేసి, శుశ్రూషచేసి తెలిసికొనుము.

యద్జ్ఞాత్వా నపునర్మోహ మేవం యాస్యసి పాణ్డవ

యేన భూతా న్యశేషేణ ద్రక్ష్య స్యాత్మ న్యథో మయి॥ ౩౫

(౩౫) అ---జ్ఞానయోగము నింతశ్రమపడి తెలిసికొనవలసినదేనా?

కృ---ఆసంగతి తెలిసినపిమ్మట అది ముఖ్యమయినదని నీకే తోచును.

ద్వైతము---మోహనివృత్తి యయినపిమ్మట అజ్ఞానముచేత అన్నిటికిని నేనే యాధారమని యెరుగుదువు.

అద్వైతము---చరాచర భూతములన్నియు మిథ్యాభూతములనియు, బ్రహ్మయొక్కటియే సత్యమనియు దెలిసికొందువు. జ్ఞానము ముదిరిన పిదప నాయందు చేరుటను చూచెదవు. పరబ్రహ్మలో యని భావము.

విశిష్టాద్వైతము.

ప్రకృతి సంబంధము లేనియాత్మలన్నియు అన్యోన్యము తుల్యమనియు, సర్వేశ్వరుని సమానమనియు తెలియుదువు. జ్ఞానము ముదిరిన పిదప యిట్లు తోచును.

అపి చేదసి పాపేభ్యస్సర్వేభ్యః పాపకృత్తమః
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సన్తరిష్యసి॥ ౩౬

(౩౬) అ — ఈ పైజెప్పబడిన విషయము లెవరికి అర్హమయినవి. నేను మిగుల పాపినిగాన నాకర్హముకాదని యెంచెదను.

కృ — నీ వట్టిపాపివి కావు. అట్టిపాపివయిన భయపడ నవసరములేదు. నీవుపాపులకంటెను పాపిగనుండినను భయపడకుము. పాపమను సముద్రమును జ్ఞానమనెడు యోడచేత దాటగలవు. మోక్షమును పొందుదువు.

యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా॥ ౩౭

(౩౭) అ — సముద్రముయొక్క యీగట్టునుదాటి ఆగట్టుచేరినను సముద్రమేమో యుండునటులే యుండునుగదా. అట్లే జ్ఞానమను యోడచేత పాపసముద్రము దాటినను మోక్షముచేరినను పాపమటులే నిలిచియుండునా ?

కృ — బాగుగ మండుచున్న నిప్పు కట్టెలను భస్మముచేయునటుల జ్ఞానాగ్ని సకల పాపములను భస్మముచేయును. అగ్ని కొంచముగనుండిన నారిపోవును. అధికముగనుండిన మండును. కాన పాపములను భస్మముచేయుటకై జ్ఞానాగ్ని నిబాగుగమండ చేయవలయును.

నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విన్దతి॥ ౩౮

(౩౮) అ — గంగాది పుణ్యనదీస్నానములచేత పాపము శమింపదా ?

కృ — గంగాది నదులందు స్నానమాచరించుటచేత పాపము శమించినను పుణ్యమధికమగును. (పాపమువలెనే పుణ్యమునహా మోక్షవిరోధియగును. ధ్రువునికి పుణ్యమే కద మోక్షమున కడ్డపడెను.) ౨ అధ్యా॥ ౫౦ శ్లో॥ బుద్ధియుక్తుడు సుకృత దుష్కృతముల విడుచునని చెప్పబడియున్నది. కాన గంగాది నదీస్నానములచేత పుణ్యమధికమగును. కనుక, మోక్షము కలుగదు.

అ — జ్ఞానము కావలెనే ?

కృ — ఇంత శీఘ్రమున ప్రాప్తించదు. నేను జ్ఞానమును సంపాదింపుమని చెప్పినను గాని అది పూర్వకృతముద్వారా కలుగవలయును.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పర స్సంయతేన్ద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాంశాన్తి మచిరేణాధిగచ్ఛతి॥ ౩౯

(౩౯) జ్ఞానమునే ముఖ్యముగ నాశ్రయించి శ్రద్ధాంతుడయి యింద్రియ నిగ్రహముచేయువాడు జ్ఞానమును పొందును. జ్ఞానమును పొందినపిమ్మట ఉత్కృష్టమయిన శాంతిని (మోక్షమును) శీఘ్రముగ పొందుచున్నాడు.

అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి
నాఽయం లోకోఽస్తి నపరో న సుఖం సంశయాత్మనః॥ ౪౦

(౪౦) ఆత్మజ్ఞానము లేనివాడు శ్రద్ధలేనివాడు సంశయము గలవాడును నశించును. అట్టి సంశయాత్మను ఈలోకము, పరలోకము లేదు. సుఖము లేదు.

విశిష్టాద్వైతము.

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసఞ్ఛిన్నసంశయమ్
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనంజయ॥ ౪౧

(౪౧) (౯ అధ్యా॥ ౨౭ శ్లో॥ వలె సర్వకర్మలను భగవదర్పణము చేయుము, ౯ అధ్యా॥ ౨౨ శ్లో॥ వలె వేరుచింతలేక భగవంతుని ధ్యానింపుచు, ఉపవాసము చేయుచునుండవలయునని చెప్పబడునటుల) ధనంజయా ! యోగముచేత జ్ఞానరూపమయిన కర్మయోగముగలిగి ఆత్మజ్ఞానముచేత ఆత్మవిషయమయిన సంశయము తొలగిన దృఢమనసు గలవానిని కర్మములు బంధింపవు.

అద్వైతము — పరమార్థ జ్ఞానముచేత ధర్మాధర్మరూపములగు కర్మములను విడిచినవాడును, ఆత్మయును యీశ్వరుడును ఒక్కడను జ్ఞానముచేత సంశయము వీడినవాడును, ఆత్మవంతుడును అనగా పొరబాటు లేనివాడు నగువానిని సత్వరజస్తమోగుణ వ్యాపారరూపములయిన కర్మములు బంధింపవు.

తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాఽత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత॥

(౪౨) కృ — కనుక అజ్ఞానముచేత గలిగి హృదయమందు నిలుచుచున్న ఈయాత్మవిషయమయిన సందేహమును ఛేదింపుము.

అ — దేనిచేత ఛేదింపవలయును ?

కృ — ఆత్మజ్ఞానమనెడి కత్తిచేత ఛేదింపుము. కర్మయోగము చేయుము

అ — నాశేమియు తోచకున్నది.

విశిష్టాద్వైతము.

ప్రకృతి సంబంధము లేనియాత్మలన్నియు అన్యోన్యము తుల్యమనియు, సర్వేశ్వరుని సమానమనియు తెలియుదువు. జ్ఞానము ముదిరిన పిదప యిట్లు తోచును.

అపి చేదసి పాపేభ్య స్సర్వేభ్యః పాపకృత్తమః
సర్వం జ్ఞానప్లవే నైవ వృజినం సన్తరిష్యసి॥ ౩౬

(౩౬) అ—ఈ పైజెప్పబడిన విషయము లెవరికి అర్హమయినవి. నేను మిగుల పాపినిగాన నాకర్హముకాదని దొంచెదను.

కృ—నీ వట్టిపాపివి కావు. అట్టిపాపివహో భయపడ నవసరములేదు. నీవుపాపులకంటెను పాపిగనుండినను భయపడకుము. పాపమను సముద్రమును జ్ఞానమనెడు యోడచేత దాటగలవు. మోక్షమును బొందుదువు.

యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసా త్కురుతేఽర్జున
జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసా త్కురుతే తథా॥ ౩౭

(౩౭) అ—సముద్రమునొక్క యొడ్డునుదాటి అవొడ్డుచేరినను సముద్రమేమో యుండునటులే యుండునుగదా. అట్లే జ్ఞానమను యోడచేత పాపసముద్రము దాటినను మోక్షముచేరినను పాపమటులే నిలిచియుండునా?

కృ—బాగుగ మండుచున్ననిప్పు కట్టెలను భస్మముచేయునటుల జ్ఞానాగ్ని సకల పాపములను భస్మము చేయును. అగ్ని కొంచముగనుండిన నారిపోవును. అధికముగనుండిన మండును. కానపాపములను భస్మముచేయుటకై జ్ఞానాగ్నిని బాగుగమండచేయవలయును.

నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే
తత్స్వయం యోగసంసిద్ధః కాలే నాత్మని విన్దతి॥ ౩౮

(౩౮) అ—గంగాది పుణ్యనదీస్నానములచేత పాపము శమింపదా?

కృ—గంగాది నదులందు స్నానమాచరించుటచేత పాపము శమించినను పుణ్యమధికమగును. (పాపమువలెనే పుణ్యముసహా మోక్షవిరోధియగును. ధ్రువునికి పుణ్యమే కదా మోక్షమున కడ్డపడెను.) ౨ అధ్యా॥ ౫౦ శ్లో॥ బుద్ధియుక్తుడు సుకృత దుష్కృతముల విడుచునని చెప్పబడియున్నది. కాన గంగాది నదీస్నానములచేత పుణ్యమధికమగును. కనుక, మోక్షము కలుగదు.

అ—జ్ఞానము కావలెనే?

కృ—ఇంత శీఘ్రమున ప్రాప్తించదు. నేను జ్ఞానమును సంపాదింపుమని చెప్పెదనుగాని అది పూర్వకృతముద్వారా కలిగినలయును.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పర స్సంయతేన్ద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తి మచిరేణాధిగచ్ఛతి॥ ౩౯

(౩౯) జ్ఞానమునే ముఖ్యముగ నాశ్రయించి శ్రద్ధాళువయి యింద్రియనిగ్రహముచేయువాడు జ్ఞానమును పొందును. జ్ఞానమును పొందినపిమ్మట ఉత్కృష్టమయిన శాంతిని (మోక్షమును) శీఘ్రముగ పొందుచున్నాడు.

అజ్ఞ శ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి
నాఽయం లోకోఽస్తి నపరో న సుఖం సంశయాత్మనః॥ ౪౦

(౪౦) ఆత్మజ్ఞానము లేనివాడు శ్రద్ధలేనివాడు సంశయము గలవాడును నశించును. అట్టి సంశయాత్మకు ఈలోకము, పరలోకము లేదు. సుఖము లేదు.

విశిష్టాద్వైతము.

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసఞ్ఛిన్నసంశయమ్
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనంజయ॥ ౪౧

(౪౧) (౯ అధ్యా॥ ౨౭ శ్లో॥ వలె సర్వకర్మలను భగవదర్పణము చేయుము, ౯ అధ్యా॥ ౨౨ శ్లో॥ వలె వేరుచింతలేక భగవంతుని ధ్యానింపుచు, ఉపవాసము చేయుమనుండవలయునని చెప్పబడునటుల) ధనంజయా! యోగముచేత జ్ఞానరూపమయిన కర్మయోగముగలిగి ఆత్మజ్ఞానముచేత ఆత్మవిషయమయిన సంశయము తొలగిన దృఢమనసు గలవానిని కర్మములు బంధింపవు.

అద్వైతము—పరమార్థ జ్ఞానముచేత ధర్మాధర్మరూపములగు కర్మములను విడిచినవాడును, ఆత్మయును యీశ్వరుడును ఒక్కడను జ్ఞానముచేత సంశయము వీడినవాడును, ఆత్మవంతుడును అనగా పొరబాటు లేనివాడు నగువానిని సత్వరజస్తమోగుణ వ్యాపారరూపములయిన కర్మములు బంధింపవు.

తస్మా దజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాఽత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత॥

(౪౨) కృ—కనుక అజ్ఞానముచేత గలిగి హృదయమందు నిలుచుచున్న ఆత్మవిషయమయిన సందేహమును ఛేదింపుము.

అ—దేనిచేత ఛేదింపవలయును?

కృ—ఆత్మజ్ఞానమనెడి కత్తిచేత ఛేదింపుము. కర్మయోగము చేయుము.

అ—నాకేమియు దోచకున్నది.

కృ—భారతా! అను ఈశ్లోకమున భారతా యని సంబోధించుటచేత భరతవంశమునఁబుట్టితివిగాన యుద్ధము చేయవలసినవాఁడవుగనున్నావు. యోచింపకుము అనిభావము.

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
జ్ఞానయోగోనామ చతుర్థోఽధ్యాయః.

పంచమోఽధ్యాయః.

అర్జున ఉవాచ.

సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్॥ ౧

శ్రీభగవానువాచ.

సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ
తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే॥ ౨
జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి
నిర్ద్వన్ద్వో హి మహాబాహో సుఖం బన్ధాత్ప్రముచ్యతే॥ ౩

ద్వైతము.

(౧, ౨, ౩) అ—కర్మము సన్న్యాసము వీనిలో శ్రేష్ఠమేది?
(కొన్ని విడువుమనియు కొన్ని చేయుమనియు చెప్పిన రెంటిలో ముఖ్యమయినదెద్ది.)

కృ—౪ అధ్యా॥ ౨౨ శ్లో॥ వలె కామక్రోధాది ద్వంద్వముల విడువవలయు, వేరు చెప్పిన రెండు కార్యములను చేయవలసినదే.

అ—కర్మము చేయుమంటివి. కామక్రోధములను విడువుమంటివి. కర్మము చేయునపుడు కామక్రోధాదులు చేయుచుండును కదా. ఏల దానిని వదలమంటివి?

కృ—మోక్షమును పొందుటకు కర్మము చేసి రాగద్వేషాదుల విడువవలెను. (ఔషధసేవ పథ్యము రెండును ముఖ్యములేను. పథ్యముండిన మందుమత్వరగ రోగమును ఖండించును. లేనిచో మందు ఆలస్యముగ పనిచేయును. అటులనే, కామక్రోధములను విడిచినచో కర్మత్వరగ ఫలించును. లేనిచో ఆలస్యముగ ఫలించు ననుట.)

అద్వైతము. అ—కర్మసన్న్యాసమును, యోగమును చెప్పుచున్నావే. రెండును ఎట్లు చేయుదును. రెంటిలో నొక్కదాని చెప్పుము.

కృ—కర్మము చేయుము.
అ—అది శ్రేష్ఠమయినది కదా?

కృ—రాగద్వేషముల విడిచి కర్మ చేయువాఁడు నిత్యసన్న్యాసి. వాఁడే మోక్షార్హుఁడు.

విశిష్టాద్వైతము.

అ—జ్ఞానయోగమును కర్మయోగమును చేయుమనుచున్నావు ఈ రెంటిలో నిశ్చయముగ ఆత్మప్రాప్తికి సాధనమయిన ఒక్కదానిని నిశ్చయించి నాకు చెప్పుము.

కృ—౩ అధ్యా॥ ౧ శ్లోకములోను సందేహపడితివి. మరలమరల సందేహపడుచున్నావు. జ్ఞాన, కర్మయోగములు రెండును మోక్షహేతువులు. ఆ రెంటిలో కర్మమే మేలయినది. ఈ విషయము ౬ అధ్యా॥ ౧ శ్లో॥లో చెప్పబడును.

ఓ మహాబాహో, ఎవఁడు ద్వేషము, ఆకాంక్ష ద్వంద్వములు లేనివాఁడయి యున్నాఁడో వాఁడే నిత్యసన్న్యాసి అని తెలిసికొనవలయును. వాఁడు సులభముగ సంసారము నుండి విడువబడుచున్నాఁడు.

సాఙ్ఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః
ఏకమప్యాస్థితస్సమ్యగుభయోర్విన్దతే ఫలమ్॥ ౪

(౪) కృ—జ్ఞానయోగము కర్మయోగము వేరయినవని బాలురు (సంపూర్ణజ్ఞానము లేనివారు) చెప్పుదురుగాని పండితులు చెప్పరు. ఈ రెంటిలో నొక్కటినయినను చక్కఁగ నాచరించినవాఁడు ఒకే ఫలమును పొందును.

యత్సాఙ్ఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే
ఏకం సాఙ్ఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి॥ ౫

(౫) అ—వేరని చెప్పుదురే?
కృ—రెంటికిని యొకేఫలము.

అద్వైతము.

కర్మము జ్ఞానము కలుగఁజేసి తద్ద్వారా మోక్షము కలిగించును.
ద్వైతము—కర్మమునుండి సాక్షాత్తుగ మోక్షమునకు పోవగును.
విశిష్టాద్వైతము—రెంటికిని ఒకేఫలము కలుగును.
ఒకేఫలము గలవగుటచేత కర్మజ్ఞానములు ఒక్కటే. ఇట్లెఱుఁగువాఁడే తెలిసినవాఁడు.

సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః
యోగయుక్తో మునిర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి॥ ౬

(౬) అ—ఒకే ఫలముగల వీనిలో నేదేనయినను చేయరాదా?

విశిష్టాద్వైతము.

కృ—కర్మయోగము లేక జ్ఞానమును పొందుట అసాధ్యము. కర్మయోగ సంపన్నుడయిన ముని మాత్రము శీఘ్రముగ బ్రహ్మను పొందును.

అద్వైతము—కర్మయోగి బ్రహ్మజ్ఞానమును అనగా సన్యాసమును పొందును.

ద్వైతము.

యోగములేక మోక్షము కలుగదు. సన్యాసికి కామాదులజయించుట దుఃఖమే కాని వేరులేదు. యోగముతో గూడినేని సన్యాసము గొప్పఫలము కలుగజేయును.

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి నలిప్యతే॥ ౭

(౭) (భగవదారాధన రూపమయిన) కర్మయోగమునందు నిష్ఠగలిగి పరిశుద్ధమయిన మనసుకలవాడయి, మనసును యింద్రియములను జయించి తనయాత్మను సర్వప్రాణుల యాత్మలను ఏకరూపకముగ దలంచువాడు కర్మములు చేసినను అహంకారాదులు వాని నంటవు.

విశిష్టాద్వైతము—తన యాత్మను, సర్వప్రాణులయాత్మలను ఏకరూపముగ దలచువాడహంకారాదులచే నంటబడడు.

అద్వైతము—తన శరీరమందుండు ఆత్మయు అన్ని శరీరములయందుండు ఆత్మయు ఒక్కటియేయని తెలియువారికి కర్మబంధము లేదు.

ద్వైతము—సర్వభూతములకు స్వామియయినవాడు నాకును స్వామియని తెలియువాడు బంధమును పొందడు.

నైవ కిఞ్చిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్గచ్ఛన్ స్వపన్ శ్వసన్॥ ౮
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి
ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్॥ ౯

(౮, ౯) అ—నేచేయు కార్యములను నేను కాదని యెట్లెంచవలెను?

కృ—నీవు నిద్రలేచినది మొదలు చూచుట, వినుట, తాకుట, వాసనచూచుట, భుజించుట, శ్వాసమువిడుచుట, మాటలాడుట, విడుచుట, గ్రహించుట, కనుతెరచుట,

కనుమూయుట, ఇవి నీవలన జరుగు కార్యములుగాక నీవలనజరుగ లేదని యెంచవలయును. ౧౮ అధ్యా॥ ౧౪ శ్లో॥మట్లు అన్నిటికి భగవంతుడు కర్తయని యెంచవలయు. ఇంద్రియములు విషయములందు ప్రవేశించును. ఇంద్రియములను నియామకుడు భగవంతుడనియు తెలియవలయును. ఇట్లెంచుటచేత నివృత్తిమార్గ మనుసరించినను, కర్మచేసి అహంకారమును విడవలెను.

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా॥ ౧౦

(౧౦) అ—ఈకర్మ లెవరివలన జరుగునని యెంచవలెను?

ద్వైతము, అద్వైతము.

బ్రహ్మమువలన నని యెంచునది.

విశిష్టాద్వైతము.

ప్రకృతిలోగల మూడుగుణములచేత నేర్పడి చేయబడుచున్నవని తలపవలయు.

౩ అధ్యా॥ ౨౭ శ్లో॥లో ప్రకృతికే కర్తృత్వమని చెప్పబడలేదా.

పై యట్లెంచి ఫలాసక్తి లేక కర్మ చేయువానిని తామరాకునందలి నీటివలె పాపము లంటవు.

కాయేన మనసా బుద్ధ్యా కేవలైరిన్ద్రియైరపి
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽత్మశుద్ధయే॥ ౧౧

(౧౧) అ—ప్రజలందరు యిట్లు చేయుదురా?

కృ—శరీరము మనోబుద్ధులు పట్టియింద్రియములచేత ఫలాసక్తివదలి ఆత్మశుద్ధికయి యోగులు యోగము చేయుచున్నారు. (౩ అధ్యా॥ ౨౦ శ్లోకములో జనకాదులు అనగా క్షత్రియులుచేసిరని భూతకాలము సంగతి చెప్పబడెను. ఇపుడు యోగులును వర్తమానకాలమందు చేయుచున్నారని చెప్పబడెను.)

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తిమాప్నోతి నైష్ఠికీమ్
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే॥ ౧౨

(౧౨) అ—కర్మము చెడ్డదిగ నున్నదే?

కృ—కర్మకు రాగద్వేషములు లేవు.

అ—ఒకరికి మంచిఫలము, మరియొకరికి చెడుఫలము నిచ్చుచున్నదే?

కృ—ఫలముల గోరక జ్ఞాననిష్ఠచేత నివృత్తికర్మ చేసినచో స్థిరబుద్ధి కలుగును. కామనిర్బంధముచేత అశించి పాడుగజేసిన చెడును. ౪ అధ్యా॥ ౧౧ శ్లో॥వలె ఏదియడిగిన నది యిచ్చుటకు దైవముసిద్ధముగనున్నాడు. అభిసంధిభేదమేగాని కర్మను నిందింపకుము.

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాఽఽస్తే సుఖం వశీ
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న కారయన్॥ ౧౩

ద్వైతము.

(౧౩) సర్వకర్మల నీశ్వరునిమీదవేసి, మనసును యింద్రియములను సమర్పణచేసిన నవద్వార పురమున నుండవచ్చును. అధిక ద్వారములుగల పట్టణములో సౌఖ్యమధికముగ నుండును.

అద్వైతము.

విద్వాంసుడం-కర్మముచేసినవాడు అన్నియు వదలవచ్చును. కర్తృత్వ, కారయితృత్వము లేక యుండవచ్చును. జ్ఞానయోగనిష్ఠుడును కర్మము చేయవలయు.

విశిష్టాద్వైతము.

కర్మలను ఈప్రకృతి వికారమగు శరీరము చేయునని యెంచవలయు. ప్రకృతి శరీరమునందు నవద్వారము లేర్పరచి కార్యములు చేయుచున్నదని, ప్రకృతి శరీరముచేతనే సుఖదుఃఖములు అనుభవించుచున్నానని యెంచుటచేత ఆత్మకు సుఖము గలుగును.

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే॥ ౧౪

(౧౪) అ—కర్మఫలము సంపాదింప శక్తిలేదా. ఆత్మకు కర్తృత్వము, కర్మల చేయుట అన్నియు నున్నవే.

కృ—వీడు కాదు. స్వభావము.

ద్వైతము—ఈశ్వరుడు, స్వభవతి=తానేపుట్టును. స్వంభావతి=జీవాత్మను సృష్టించును, గాన నన్నియు నీశ్వరాధీనము.

అద్వైతము, విశిష్టాద్వైతము.

ప్రకృతి చేయుచున్నది.

నాదత్తే కస్యచి త్పాపం న చైవ సుకృతం విభుః
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః॥ ౧౫

(౧౫) అ—అటులయిన శరీరముతో సంబంధించిన ౧౩ కార్యములలోనహా జీవాత్మకు అధికారము లేదా?

కృ—జీవుడు తన భార్యాపుత్రాదులకు గలిగిన యనిష్టములను, తన శత్రువులుగ నుండువారి సుకృతఫలమును పోగొట్టజాలునా.

అ—చాలడు?

కృ—అందువలనే స్వతంత్రుడు కాడని యెంచుము. ఆత్మకు సుఖదుఃఖములచేతనే దుఃఖము గలుగును.

అ—వాడేల అట్లు చేయును?

కృ—వాని కర్మము.

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనామ్
తేషా మాదిత్యవద్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్॥ ౧౬

(౧౬) అ—నీవు చెప్పిన విన్నాటనే నాకీసంగతులు బోధపడును. ముందుగనే తెలియ దేల?

కృ—నాకును నీకును జ్ఞానమున్నది. నీజ్ఞానము మాయబడియున్నది. (గూటిలో దీపముంచి చేటమూసిన నెట్లు చీకటి కలుగునో యట్లు మరగియున్నది. నాకు మాయా సంబంధము లేనందున నన్నియు నాకు దెలియును.

అ—ఆదీపము తెలియుట కేమిచేయవలయు?

కృ—జ్ఞానము అజ్ఞానమును పోగొట్టి పరబ్రహ్మమును జూపును. ఆదిత్యవత్ = మేఘములచే గప్పబడియుండి వానిచే విడువబడిన సూర్యుడు తానాకాలమున నెక్కడ నుండవలయునో అక్కడనే కనబడును. మేఘములు వీడగనే మరల క్రొత్తగ ఉదయించడు కదా.- అట్లే జ్ఞానము సదాయున్నది. మాయ పోయిననో ప్రకాశించును.

ద్వైతాద్వైతము—ఈజ్ఞానము పరబ్రహ్మను చూపును.

విశిష్టాద్వైతము—మూతవీడిన దీపము ప్రసరించునటుల, ప్రకృతిబంధము పోగా జ్ఞానము ప్రసరించును.

తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః
గచ్ఛ న్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూత కల్మషాః॥ ౧౭

(౧౭) అ—ఇపుడేమి చేయవలయును?

కృ—జ్ఞానమును సంపాదింపుము. అక్కడనే బుద్ధియుంచుము. మనస్సు నచ్చటనే యుంచుము. ఎటులయినను సంపాదింపవలెనని కోరియుండుము. అదియే ఆశ్రయమని యెంచుము. ఇట్లు చేసిన జ్ఞానము కలుగును. పాపము పోవును. మోక్షము కలుగును.

విశిష్టాద్వైతము—పునరావృత్తి రహితమయిన ప్రకృతి బంధరహిత శుద్ధాత్మస్వరూపము లభించును.

కృ—ఫలముల గోరక జ్ఞాననిష్ఠచేత నిష్కామకర్మ చేసినచో స్థిరబుద్ధి కలుగును. కామనిర్బంధముచేత ఆశించి పాడుగ జేసిన చెడును. ౪ అధ్యా॥ ౧౧ శ్లో॥నకె ఏదియడిగిన నది యిచ్చుటకు దైవము సిద్ధముగనున్నాడు. అభిసంధిభేదమేగాని కర్మను నిందింపకుము.

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాఽఽస్తే సుఖం వశీ
నవద్వారే పురే దేహీ నైవ కుర్వ న్నకారయన్॥ ౧౩

ద్వైతము.

(౧౩) సర్వకర్మల నీశ్వరునిమీద వేసి, మనసును యింద్రియములను సమర్పణచేసిన నవద్వార పురమున నుండ వచ్చును. ఆధిక ద్వారములుగల పట్టణములో సౌఖ్యమధికముగ నుండును.

అద్వైతము.

విశ్వాసరం—కర్మను చేసినవాడు అన్నియు వదలవచ్చును. కర్తృత్వ, కారయితృత్వము లేక యుండవచ్చును. జ్ఞానయోగనిష్ఠుడును కర్మము చేయవలయును.

విశిష్టాద్వైతము.

కర్మలను ఈప్రకృతి వికారమగు శరీరము చేయునని యోచింపవలయు. ప్రకృతి శరీరమునందు నవద్వారము లేర్పరచి కార్యములు చేయుచున్నదని, ప్రకృతి శరీరముచే తనే సుఖదుఃఖములు అనుభవించుచున్నానని యోచుటచేత ఆత్మకు సుఖము గలుగును.

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే॥ ౧౪

(౧౪) అ—కర్మఫలము సంపాదింప శక్తిలేదా. ఆత్మకు కర్తృత్వము, కర్మల చేయుట అన్నియు నున్నవే.

కృ—నీవు కావు. స్వభావము.

ద్వైతము—ఈశ్వరుడు, స్వభవతి=తానేపుట్టును. స్వంభావతి=జీవాత్మను సృష్టించును, గాన నన్ని యీశ్వరాధీనము.

అద్వైతము, విశిష్టాద్వైతము.

ప్రకృతి చేయుచున్నది.

నాదత్తే కస్యచి త్పాపం న చైవ సుకృతం విభుః
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః॥ ౧౫

(౧౫) అ—అటులయిన శరీరముతో సంబంధించిన ౧౩ కార్యములలోనను జీవాత్మకు అధికారము లేదా?

కృ—జీవుడు తన భార్యాపుత్రాదులకు నిచ్చిన యనిష్టములను, తన శత్రువులుగ నుండువారి సుకృతఫలమును పోగొట్టజాలునా.

అ—చాలడు?

కృ—అందువలననే స్వామి తుల్యుడు కాడని యోచనము. ఆత్మకు సుఖదుఃఖములచేతనే సుఃఖము గలుగును.

అ—వాడేల అట్లు చేయును?

కృ—వాని కర్మము.

జ్ఞానేన తు త దజ్ఞానం యేషాం నాశిత మాత్మనామ్
తేషా మాదిత్యవద్ జ్ఞానం ప్రకాశయతి త త్పరమ్॥ ౧౬

(౧౬) అ—నీవు చెప్పిన పిమ్మటనే నాకీసంగతులు బోధపడును. ముందుగనే తెలియ దేల?

కృ—నాకును నీకును జ్ఞానమున్నది. నీజ్ఞానము మాయచే మూడియున్నది. గూటిలో దీపముంచి చేటమూసిన నెట్లు చీకటి కలుగునో యట్లు మూసి యున్నది. నాకు మాయా సంబంధము లేనందున నన్నియు నాకు దెలియును.

అ—ఆదీపము తెలియుట కేమి చేయవలయు?

కృ—జ్ఞానము అజ్ఞానమును పోగొట్టి పరబ్రహ్మమును జూపును. ఆదిత్యవత్ = మేఘములచే గప్పబడియుండి వానిచే విడువబడిన సూర్యుడు తానాకాలమున నెక్కడ నుండవలయునో అక్కడనే కనబడును. మేఘములు వీడగనే మరల క్రొత్తగ ఉదయించడు కదా. అట్లే జ్ఞానము సదా యున్నది. మాయ పోయినంతనే ప్రకాశించును.

ద్వైతాద్వైతము—ఈజ్ఞానము పరబ్రహ్మను చూపును.

విశిష్టాద్వైతము—మూతవీడిన దీపము ప్రసరించునటుల, ప్రకృతిబంధము పోగా జ్ఞానము ప్రసరించును.

తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః
గచ్ఛ న్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూత కల్మషాః॥ ౧౭

(౧౭) అ—ఇపుడేమి చేయవలయును?

కృ—జ్ఞానమును సంపాదింపుము. అక్కడనే బుద్ధియుంచుము. మనస్సు నచ్చటనే యుంచుము. ఎటులయినను సంపాదింపవలెనని కోరియుండుము. అదియే ఆశ్రయమని యోచుము. ఇట్లు చేసిన జ్ఞానము కలుగును. పాపము పోవును. మోక్షము కలుగును.

విశిష్టాద్వైతము—పునరావృత్తి రహితమయిన ప్రకృతి బంధరహిత శుద్ధాత్మస్వరూపము లభించును.

ద్వైతాద్వైతము — మోక్షము కలుగును.

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
శునిచైవ శ్వపాకేచ పణ్డితా స్సమదర్శినః॥ ౧౮

(౧౮) కృ — ఆత్మజ్ఞానులు విద్యలయందు నేర్పుగలవానియందును, చదువులేని బ్రాహ్మణునియందును, ఆవు ఏనుగు కుక్కలయందును, కుక్కను తిను చండాలుని యందు నయితము సమత్వమున చూతురు.

ద్వైతము — భగవంతు డన్నిటనుండుటచేత సమముగ భావింపవలెను.

అద్వైతము.

అన్ని బ్రహ్మముగ భావింపవలె. ఉత్తమ మధ్యమ, అధమములగు, గోవు, ఏనుగు, కుక్కలయందు సమదర్శనము కలిగి యుండవలెను.

విశిష్టాద్వైతము.

కర్మముచేత నిన్ని జన్మములుగ నుండినను యన్నిటనుండునాత్మ జ్ఞానస్వరూపుడని, ప్రకృతికే భేదమని యోచనవలయును.

అ — గీత మోసమయినది యేను. గౌతమ స్మృతిలో వారివారియోగ్యతకు దగినటుల పూజింపవలయుననియు, మీరినచో చిన పాపమనియు చెప్పబడియున్నది. గీత యిందుకు విరుద్ధముగ చెప్పుచున్న దే?

కృ — ఇట్లు తలచుటచేత నీజన్మమందే మోక్షము కలుగును. సూర్యుడు గంగలోను, బావిలోను, మూత్రజలములోను కనబడుచున్నను, అతనికి దోషములేదు. అట్లే అన్ని శరీరములలోనుండు ఆత్మకు భేదములేదు. సూర్యుడు ప్రతిఫలించు తావులని మూత్రములందు అచమనము చేయకూడనటుల, ఆయాజన్మములకు దగినటుల పూజింపవలయును. కర్మమును శాస్త్రప్రకారము చేయవలయును. జ్ఞానముచేత సమముని తలచవలయును. గౌతమస్మృతి చెప్పినది పూజ అనగా కర్మవిషయము. గీతలో చెప్పబడిన సమత్వము జ్ఞానము విషయము.

ఇహైవ తై ర్జితస్సర్గో యేషాం సామ్యే స్థితం మనః
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మా ద్బ్రహ్మణి తే స్థితాః॥ ౧౯

విశిష్టాద్వైతము.

(౧౯) కృ — ఎవరికి (ఆత్మలన్నియు) సమమను భావమున మనసు నిలిచినదో వారిచేత కర్మానుష్ఠానకాలమునందే సంసారము జయింపబడినది. ప్రకృతిసంబంధ దోషములేని సమమయిన ఆత్మస్వరూపమే గద బ్రహ్మము. సమమనసు గలవారు బ్రహ్మయం దుండువారు.

ద్వైతము.

వెనుకటి శ్లోకమును నిది స్తోత్రము చేయుచున్నది.

అద్వైతము.

నిర్గుణమగుటచేత గుణభేదములచేత నగిగాడు భేదములులేనిది కాన ఒక్కటి కాబట్టి సమబుద్ధికలవారు బ్రహ్మమునందే యున్నవారు. వారికి దేహాది సంఘాతములయందు ఆత్మయను బుద్ధిలేదు. దోషసంబంధమయినను వారిని అంటదు.

నప్రహృష్యే త్ప్రియం ప్రాప్య నోద్విజే త్ప్రాప్య చాప్రియమ్
స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవి ద్బ్రహ్మణి స్థితః॥ ౨౦

(౨౦) కృ — ప్రియాప్రియములను సమముగ జేసికొనవలయును. పెద్దలయొద్ద దెలిసికొనవలయు.

ద్వైతాద్వైతము — స్థిరబుద్ధి గలిగియుండవలయును.

విశిష్టాద్వైతము.

ఆత్మ స్థిరము, శరీరము అస్థిరము, స్థిరమయిన ఆత్మయందు బుద్ధినిచేర్చవలయు.

బాహ్యస్పర్శే ష్వసక్తాత్మా విన్ద త్యాత్మని య స్సుఖమ్
స బ్రహ్మయోగ యుక్తాత్మా సుఖ మక్షయ మశ్నుతే॥ ౨౧

(౨౧) అ — ఇట్లుచేయుట సులభమయినపనిగ నున్నదే. బ్రహ్మవిచార మేల.

కృ — సుఖమున్నది. అయినను అది శాశ్వతసుఖము కాదు. గుణదోషములు తెలియనందునను, జ్ఞాని కానందునను, ౨ అధ్యా॥ ౬౦ శ్లో॥వలె ప్రమాదములయిన యింద్రియములు యితనిమనసును హరించును. పరబ్రహ్మలోకూడిన మనసుకలవానికే సుఖమున్నది. తక్కువ యుండదు. అందువలననే బ్రహ్మయోగము చేయుమనుచున్నాను.

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః॥ ౨౨

(౨౨) అ — ౨౦ శ్లో॥లో ప్రియాప్రియముల సమముగ నెంచుమని చెప్పితివే. అది సాధ్యమగునా.

కృ — విషయేంద్రియ సంబంధముచే గలుగు సుఖములెవ్వియో అవి దుఃఖహేతువులు. ౨ అధ్యా॥ ౧౪ శ్లో॥ చెప్పినట్లు ఆద్యంతములు కలవిగాన దుఃఖహేతువులగును. ఈసంగతి తెలిసిన వివేకి వానియందు రమింపడు.

శక్నోతీహైవ య స్సోఢుం ప్రాక్ఛరీర విమోక్షణాత్
కామక్రోధోద్భవం వేగం సయుక్త స్స సుఖీ నరః॥ ౨౩

(౨౩) కామక్రోధముల విడువవలయును. లేకుండిన వాసనచేత కష్టముసంభవించును. రోగి తానుండు స్థలమువదలి యితరస్థలమునకు బోయినను వానిరోగము వానినంటి వచ్చునట్లు పూర్వవాసనచేత కర్మములు జీవుని నంటియే వచ్చును. కాన ఈజన్మమందే కామక్రోధముల జయింపవలె.

అ — చెప్పువారి కేమి. చేయువారికి కదా కష్టము తెలియును.

కృ — బొత్తిగ వదలుమని చెప్పలేదు. మొదట దానివేగము తగ్గింపవలెను. (వేగముగ ప్రవహించు నదిలోపడి తప్పించుకొనుట కష్టముగాని సాధారణముగ పారు నది యట్టిబాధ కలుగజేయదుకదా.) ఇట్లు చేయువాడే యోగి, సుఖి, నరుడు. (ప్రయత్నించువాడే మనుష్యుడు, లేకుండిన పశువని భావము.)

యోఽన్తస్సుఖోఽన్తరారామ స్తథాన్తర్జ్యోతిరేవయః
సయోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి॥ ౨౪

(౨౪) కృ — ఎవడు అంతరాత్మయందే సుఖముగలవాడయి, అంతరాత్మయందే రమించువాడయి ఆత్మజ్ఞానము కలవాడయి యున్నాడో ఆయోగి బ్రహ్మస్వరూపుడై ఆత్మసుఖమును పొందుచున్నాడు.

విశిష్టాద్వైతము.

ఆరామం = ఆత్మానుభవమునం దుండువాడు, తోటలో నుండువాడు సంతోషము కలిగియుండునట్లుండును. దీపమునకు మారుగ ఆత్మయొక్క జ్యోతియే కలిగియుండును. ఇట్లుండు యోగి ౨ అధ్యా॥ ౭౨ శ్లో॥ చెప్పినట్లు ప్రాకృత రహితుడయి పరబ్రహ్మము పొందును.

ద్వైతము. — పరబ్రహ్మమం దుండును.

అద్వైతము — ఐక్యము కలుగును.

విశిష్టాద్వైతము.

ప్రకృతి బంధరహిత శుద్ధాత్మ స్వరూపము లభించును.

లభన్తే బ్రహ్మనిర్వాణ మృషయః క్షీణకల్మషాః
ఛిన్న ద్వైధా యతాత్మాన స్సర్వభూతహితే రతాః॥ ౨౫

(౨౫) కృ — విషయాసక్తుడు గాకుండవలయు. ఇట్లుండిన మోక్షమునకు పోవును. జ్ఞానులు మోక్షమును పొందుదురు.

అ — మోక్షము కలుగునా.

ద్వైతము. కృ — విపరీతజ్ఞానము పోవలయును.

అద్వైతము — ఇదియో, అదియో యని సందేహముపోవును.

విశిష్టాద్వైతము — ద్వంద్వములు పోవలయును.

ఇవి పోయిన బ్రహ్మమగును.

కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్॥ ౨౬

(౨౬) అ — సులభముగ నున్నదే.

కృ — కామక్రోధముల వదలవలయును. మనసు సరిచేసికొనవలయు. మనసును జయింపవలయు.

విశిష్టాద్వైతము — ప్రయత్నించవలయును.

ద్వైతము — ప్రయత్నము కూడను.

ఇట్లు చేసినటులయిన,

ద్వైతము — ప్రాకృతపరబ్రహ్మ సర్వత్ర నున్నది. ప్రకృతిలో నున్నాడు.

అద్వైతము — జీవన్ముక్తిలోను మోక్షసుఖమున్నది.

విశిష్టాద్వైతము — బ్రహ్మానుభవము అంతట నున్నది. కరస్థముగ నున్నది.

స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాం శ్చక్షుశ్చైవాన్తరేభ్రువోః
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ॥ ౨౭

యతేన్ద్రియమనోబుద్ధి ర్మునిర్మోక్షపరాయణః
విగతేచ్ఛాభయక్రోధో యస్సదా ముక్త ఏవ సః॥ ౨౮

(౨౭, ౨౮) అ — ౨ అధ్యా॥ మొ॥ ౫ అధ్యా॥ వరకు కర్మ చెప్పితివి. మనసు శుద్ధియయిన పిమ్మట నేమి చేయవలయును.

కృ — బాహ్య విషయములను బాహ్యముగనే విడిచిపెట్టి నేత్రములను భ్రూమధ్యమున నుంచి, దేహములో సంచరించెడు ప్రాణాపానములను ఉచ్ఛ్వాస నిశ్వాసములను సమానముగ గలవానిగ జేసి, ఇంద్రియములు, మనసు, బుద్ధి, వీనిని నిలిపి, మోక్షమే ప్రయోజనమని తలచి, ఇచ్ఛాభయక్రోధములను విడిచి, ఆత్మజ్ఞానాభ్యాసము చేయువాడెవడో వాడెల్లకాలము ముక్తుడేను.

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి॥ ౨౯

విశిష్టాద్వైతము.

(౨౯) కృ — చెప్పినదంతయు మనసున వచ్చెనా. చేసితివా.

అ—చేయవలసినట్టి యేర్పడుచున్నదే?

కృ—విసుకు జెందక చేయవలయును.

అ—అట్లు చేయనగునా?

కృ—స్నేహితుడ నని యెంచి చేయుము.

అ—స్నేహితుడయిన మాత్రమేమి హెచ్చు?

కృ—గొప్ప స్నేహితుడనని యెంచి చేయుము.

అ—గొప్పస్నేహితుని నయినను వేరు ఆశ్రయము లేనపుడు అంత గొప్పగ భావింపదగునా?

కృ—నీవుచేయుచుండిన దేవాదులు పూజింపసిద్ధులైయున్నారని యెంచిచేయుము. యజ్ఞము తపస్సు వీనిచేత నారాధింప తగినవాడనయి లోకముల కన్నిటికిని మహేశ్వరుడనయి సర్వభూతములకు హితుడనయిన నన్నెరిగిన పిమ్మట సుఖమును పొందుచున్నాడు.

ద్వైతాద్వైతము.

కర్మచేసి, ధ్యానముచేసి, అంతఃకరణశుద్ధిపొంది ౧౪ లోకములకు మహేశ్వరుడనని యెంచుము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
కర్మసన్న్యాస యోగోనామ పఞ్చమోఽధ్యాయః.

షష్ఠోఽధ్యాయః.

శ్రీభగవానువాచ.

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః
స సన్న్యాసీచ యోగీచ ననిరగ్ని ర్నచాక్రియః॥ ౧

(౧) కృ—౨ అధ్యా॥ మొ॥ ౫ అధ్యా॥ వరకు కర్మవిషయ ముపదేశించిన దానిని తెలియునా. స్వకర్మముచేసి అంతఃకరణశుద్ధి పొంది అట్టిశుద్ధమైన మనసులో భగవంతుని ధ్యానముచేయుట కేకద. అట్లగుటచేత, కర్మముచేసి ఫలముకోరరాదు. వర్ణాశ్రమములకు దగు కర్మచేయువాని నిత్యసన్న్యాసియు, యోగియు యని చెప్పనగును. అగ్నిని విడిచినవాడు సన్న్యాసికానేరడు. (అగ్నియనగా భార్య. భార్యను వదలినంత

మ్రమున సన్న్యాసికానేరడని భావము.) నిత్యనైమిత్తిక కర్మలను విడిచినంతమాత్రమున నే యోగికానేరడు. కామక్రోధాదులను గెలిచి, జ్ఞానముపొందగుటే సన్న్యాసి లక్షణము.

యం సన్న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ
న హ్యసన్న్యస్త సఙ్కల్పో యోగీ భవతి కశ్చన॥

(౨) అ—కర్మముల చేయుచుండినవానిని సన్న్యాసియని చెప్పనగునా?

కృ—సంసారమందు కష్టము సంభవించుటచేత సహింపలేక సన్న్యాసము చేసికొనినంత మాత్రమున నే వానిని సన్న్యాసియని భావింపరాదు. ఈవిషయము ౩ అధ్యా॥ ౪ శ్లో॥లో జెప్పబడెను. కర్మయోగిని జ్ఞానియని యెంచవచ్చును. ఏలయనిన వాడు అన్ని కామములను సంకల్పములను వదలియుండును. లోకహితుడయి యుండును.

విశిష్టాద్వైతము.

ఈశ్వరుడు అన్నిటికి అధికారి. మనలను గాపాడువాడు వాడేను అని తెలిసి కర్మము చేయుటచేత దీనియందు జ్ఞానము చేరియున్నది. జ్ఞానములేనివాడు అహంకార మమకారములను వదలడు కదా.

ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మకారణ ముచ్యతే
యోగా రూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే॥ 3

(3) అ—కర్మ మెంతకాలమువరకు చేయవలసియుండును?

కృ—అంతఃకరణశుద్ధియయి ధ్యానము కలుగువరకు. (మిద్దెమీదనుండి సుఖము నుభవింప దలచినవాడు ఒక్కొక మెట్టుగ నెక్కిపోవలసినదే కదా. అట్లు పైకిపోయిన వాడు తాను మిద్దెచేరుటకు కారణము మెట్లగుటచేత మెట్లయందు కృతజ్ఞత జూపవలచి, మెట్లయందే వసింప పనిలేదుకదా. అటులే, కర్మమువలన ధ్యానము కలుగగనే కర్మచేయ నవసరముండదు)

యదా హి చేన్ద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే
సర్వసఙ్కల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే॥ ౪

(౪) అ—ధ్యానము సిద్ధించిన దెట్లు తెలియును?

కృ—ఎపుడయితే మనసు ఇంద్రియ విషయములయందును కర్మములయందును సంబంధపడదో, అపుడే అన్ని సంకల్పములను (కోరికలను) విడిచిపెట్టిన యతడు యోగారూఢుడని తెలియవచ్చును.

ఉద్ధరే దాత్మ నాత్మానం నాత్మాన మవసాదయేత్
ఆత్మైవ హ్యాత్మనో బన్ధు రాత్మైవ రిపు రాత్మనః॥ ౫

బన్ధు రాత్మాత్మన స్తస్య యేనాత్మై వాత్మనాజితః
అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్॥ ౬

(౫, ౬) అ — ఈస్థితికి వచ్చినపిమ్మట జ్ఞానమున ప్రవేశింప గూడునా ?

కృ — జ్ఞానము కష్టమయినది. మనసుకు సరిపడవలసినపని శరీరకార్యముగాన కర్మము సుఖమయినది.

అ — మనుష్యుడు చెడుటకు మనసేనా కారణము ?

కృ — స్వప్రయత్నముచేత మనసును స్వాధీనమున నుంచుకొనినవానికి ఆమనసు బంధువగును. మనసును జయింపక దాని యిచ్ఛానుసారముగ విడిచిపెట్టినయెడల నది శత్రువగును.

విశిష్టాద్వైతము.

అ — ఒక్కమనసే శత్రుమిత్ర పక్షము లవలంబించునా. బంధమోక్షములకు కారణమగునా ?

కృ — ఒకానొక పదార్థము సత్పాత్రమున కొసగబడెనేని యది మోక్ష హేతువగును. అపాత్రమునకయిన నదియే నరకహేతువగును. అట్లే మనసుయొక్క వ్యాపారముగూడ నని యర్థము.

జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః॥ ౭

(౭) అ — ఇట్లు మనసును జయించినవానికేమి ఫలము కలుగును ?

కృ — రాగద్వేషములు వీడిపోవును. పరబ్రహ్మ మనసున సుఖముగ గూర్చుండి యుండును. (పరబ్రహ్మ మనగా,)

ద్వైతము — ఈశ్వరుడు,

అద్వైతము — ఆత్మ,

విశిష్టాద్వైతము.

జీవాత్మ. (ఆత్మయని చెప్పబడు మనోబుద్ధులకంటె హెచ్చయినది గాన జీవాత్మ పరమాత్మయని చెప్పబడెను. లేక కర్మచేసి మనసు శుద్ధియయినది గాన పరమాత్మ యని చెప్పబడెను.)

అ — మనసును నిగ్రహించి జ్ఞానము సంపాదింపవలసినదేనా.

కృ — అంతమాత్రమే కాదు. శీతోష్ణములు సుఖదుఃఖములు అను ద్వంద్వములను సమముగ భావింపవలయును.

జ్ఞానవిజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాఞ్చనః॥ ౮

(౮) జ్ఞానముండవలయును. విజ్ఞానముండవలయును. మనసు సంతోషముగ నుండవలయు. కూటస్థుడుగ నుండవలయు. కూటస్థుడుగ నుండు టెట్లన,

విశిష్టాద్వైతము — కంసలవాని పట్రు తాను మారకయుండి, దానిపైనుంచి కొట్టబడిన లోహమును అనేకవిధములగు నగలనుగ మార్చునట్లు, తన్ను సంబంధించియుండు ప్రకృతికే మార్పులుగాని తనకుగావని తెలిసి కర్మచేయుచుండవలయు.

జితేంద్రియుడయి యుండవలయును. మట్టిగడ్డ, రాయి, బంగారము వీనియందు సమభావము గలిగియుండవలయును.

పైజెప్పినటుల నడచువాడే ధ్యానయోగమునకు దగినవాడు.

సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు
సాధుష్వపిచ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే॥ ౯

(౯) ఇంకను హెచ్చైన సంగతి యున్నది. సుహృదులయందు అనగా ప్రత్యుపకారమును కోరక హితము కోరువారు, మిత్రుల, శత్రుల, ఉదాసీనుల (అనగా శత్రుత్వమిత్రత్వములు లేనివారు), ద్వేషుల (స్వభావ విరోధులు), బంధువుల (జన్మహితులు), సాధువుల, పాపిష్ఠులయందును (భగవంతు డున్నాడు గాన) సమబుద్ధికలిగి యుండవలయు, ఇట్లు వర్తించువాడు గొప్పయధికారి.

యోగీ యుఞ్జీత సతత మాత్మానం రహసి స్థితః
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః॥ ౧౦

(౧౦) అ — ఇక ధ్యానవిషయ ముపదేశింపుము.

కృ — కర్మచేసి మనసు సరిపడినవాడు భగవంతునిలో మనసు చేర్చవలయును.

అ — ఎక్కడ కూర్చుండి ?

కృ — ఏకాంతమున గూర్చుండవలయు. మనసు, దేహము స్వాధీనపడవలయు. ఆశ కూడదు. (అనగా యిన్ని విధముల మనసును దిద్ది ధ్యానమునకు కూర్చుండి భగవంతుని నేదయిన తనకిమ్మని యడుగరాదు.) అభిమాన ముండరాదు. ఎల్లకాలము మనసు ఆత్మయందు చేర్పవలయును.

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్॥ ౧౧

(౧౧) సుఖముగ ధ్యానముచేయుటకయి యనేక సౌకర్యముల చెప్పెదను. సుఖమయిన పీఠము వేసికొనవలయు. అది క్రిమికీటాదులు లేనిచోటుగనుండవలయు. దుర్గంధరహితమయిన ప్రదేశముగ నుండవలయు. మిగుల హెచ్చు, మిగుల తగ్గులేని యాసనముగ నుండవలయు. అది కదలకుండ స్థిరాసనముగ నుండవలయు. మనసు శుద్ధికయి, దర్భలు, దానిపయి కృష్ణాజినము, దానికిపయిన వస్త్రము వేసికొనవలయును.

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః
ఉపవిశ్యాసనే యుంజ్యా ద్యోగ మాత్మ విశుద్ధయే॥ ౧౨

(౧౨) ఇట్టి సుఖమయిన ఆసనముమీద కూర్చుండి, మనసును ఏకాగ్రముగజేసికొనవలయు. (అగ్రము, అనగా విషయము. ఒక్కవిషయమునందే మనసును నిలుపవలయునని యర్థము.)

అ—అట్లు చేయుట సాధ్యమగునా?

కృ—ఇంద్రియ వ్యాపార మనోవ్యాపారములను తగ్గించవలయును. ఇట్లు చేసి ఆత్మమోక్షమునకు ధ్యానము చేయవలయు.

సమం కాయ శిరో గ్రీవం ధారయ న్నచలం స్థిరః
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశ శ్చానవలోకయన్॥ ౧౩

(౧౩) కృ—శరీరము, శిరము, మెడను సమముగను స్థిరముగను చేసికొని కదల్పకను, కన్నుమూసిన నిద్రవచ్చును కాన కన్నుమూసికొనకను,

అ—కన్ను తెరచిన ధ్యానము కష్టముకదా. అయాపదార్థము లగుపడి మనసు చెదునే?

కృ—కన్ను అంతయు తెరవపనిలేదు. సగము తెరచి ముక్కుకొనను చూచుచు, దిక్కులు చూడకూడదు.

విశిష్టాద్వైతము—(ముక్కును చూడవలెనని విధికాదు. దిక్కుల చూడకుండుట కిది యొక వివరణముగ నున్నది.)

ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః
మన స్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః॥ ౧౪

(౧౪) ఏమిసంభవించినను సహింపవలయును, భయముకూడదు. బ్రహ్మచారివలెనుండవలయు. (గృహస్థులకు బ్రహ్మచర్యము నిషిద్ధదేశకాలమందు స్త్రీసంగము లేకుండుట. బ్రహ్మచారికి సర్వథా స్త్రీసంగమము లేకుండుట.) మనసును విషయములనుండి యీవ్వవలయు.

అ—ఈప్పి యేమి చేయవలయును?

కృ—నాలో చేర్చవలయు. పరత్వబుద్ధితో నూహ్యింపవలయు. నన్నే యాశ్రయించి యుండవలయును.

యుంజ న్నేవం సదాత్మానం యోగీ నియతమానసః
శాన్తిం నిర్వాణ పరమాం మత్సంస్థా మధిగచ్ఛతి॥ ౧౫

(౧౫) అ—మనసు, దేహము కదలకూడదను సంగతి కష్టముగ నున్నదే!

కృ—ఫలమునకు తగునటుల కష్టపడవలయు. ఇట్లు చేసినవాడు

ద్వైతము—నాసమీపములో కూర్చుండి మోక్షసుఖ మనుభవించును.

అద్వైతము—వైరాగ్యము కలుగును. నావలన మోక్ష మనుగొప్పఫలము గలదు. కనుక, నీవు ధ్యానము చేయవలయు.

విశిష్టాద్వైతము—సుఖము కలుగును. సుఖములలో గొప్పదానిని పొందనగును.

అ—ఎక్కడనుండి పొందవలెను?

కృ—అది నావద్ద నున్నది.

నా త్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాన్త మనశ్నతః
నచాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున॥ ౧౬

(౧౬) అ—ధ్యానయోగము కష్టమయినపనిగ నున్నది. బాగుగ భుజించి యోగము చేయనగునా?

కృ—కూడదు.

అ—అటులయిన నిరాహారముగ నుండవచ్చునా?

కృ—అదియును కూడదు. మిక్కిలి నిద్రపోరాదు. బొత్తిగ మేలుకొనరాదు. (నిద్రయనినబాహ్యేంద్రియముల యుపరతి. శరీరమును కొంతతడవుపనిలేక విశ్రాంతిగ విడిచి పెట్టినటులయింద్రియములకు కొంతవిశ్రాంతికలుగుటకయి కొంతనిద్రపోవలయును.)

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా॥ ౧౭

(౧౭) అ—అటులయిన నేమిచేయవలయునో బాగుగ దెలుపుము.

కృ—ఉచితాహారము, ఉచితమయిన విహారము, కర్మలం దుచితపరిశ్రమము, ఉచితమయిననిద్ర, ఉచితమయిన మెలకువ కలిగియుండవలయును. ఇట్లునడచినయెడల దుఃఖమును బోగొట్టు ధ్యానయోగము లభించును. కర్మచేసి జ్ఞానాధికారి యగును.

యదా వినియతం చిత్త మాత్మన్యే వావతిష్ఠతే
నిస్స్పృహ స్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా॥ ౧౮

(౧౮) అ—ధ్యానము కలిగినదని యెపుడు తెలియును.

కృ—మనసు నిలిపిన చోట నిలిచినపుడు.

అ—మనసెపుడు నిలచును.

కృ—ఆశ నిలిచినపుడు. అపుడు యోగముగలవాడని చెప్పనగును.

(ఒక మహానుభావుడిట్లు మనసును తూలనాడిరి. ఓమనసా ఏలనన్నిట్లు సంకట పరచెదవు. పోరాని తావులకుబోయి, సంచరించరాని స్థలముల సంచరించి, అనుభవింపరాని దాని ననుభవింపవలదని నిన్నీడ్చి పరమాత్మలో నిలుపగా, మరలనేల పారిపోయెదవు. అట్లుపోయి మరియేదయిన నొకమంచిస్థలమున జేరితివా! లేదుకదా. పరదార, పరగృహ, పరధనముల గోరితివే. నీవిట్లుకోరినంతమాత్రమున నీకవి లభించెనా యని యిట్లు దుఃఖించెను.)

యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా
యోగినో యత చిత్తస్య యుంజతో యోగ మాత్మనః॥ ౧౯

(౧౯) అ—యోగము ముదిరినవా డెట్లుండును.

కృ—మనసునిలిపి ఆత్మయందు యోగముచేయువానికి గాలిలేనిచోట నుంచబడినదీపము ఎట్లు కదలక ప్రకాశించునో అట్లు ఆత్మస్వరూపము అపుడు చక్కగ ప్రకాశించును. (౧౮ శ్లో॥ స్వల్పజ్ఞానిస్థితి. ౧౯ శ్లో॥ సంపూర్ణజ్ఞానిస్థితి.)

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగ సేవయా
యత్రచైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి॥ ౨౦
సుఖ మాత్యన్తికం యత్త ద్బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్
వేత్తి యత్ర నచైవాయం స్థిత శ్చలతి తత్త్వతః॥ ౨౧
యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
యస్మిన్ స్థితో నదుఃఖేన గురుణాపి విచాల్యతే॥ ౨౨
తం విద్యా ద్దుఃఖసంయోగ వియోగం యోగసంజ్ఞితమ్
స నిశ్చయేన యోక్తవ్యో యోగో నిర్విణ్ణచేతసా॥ ౨౩

(౨౦ మొ॥ ౨౩ వరకు) అ—ధ్యానము నాకు సిద్ధించునా.

కృ—దానియందె తొలుత సుఖమున్నది.

అ—అదెట్లు తెలియును.

కృ—నాకు నాకుల నడిగిన చెప్పగలను. నీ విపుడు నామాటలను నమ్మవలసినదేను.

అ—ఆవిషయమును వేరుగా తెలిసికొనవలయును.

కృ—ఇంద్రియములకు గోచరముకాదు. బుద్ధిగ్రాహ్యమయిన సంగతి.

అ—అన్ని సుఖములవలె నేకద.

కృ—కాదు. నాశములేని సుఖమిది. దీనిలో దిగుము.

అ—నాకిది సిద్ధించునా.

కృ—దానియందు ప్రవేశించినయెడల మరల దానినుండి తిరుగవేయని యోచించుచున్నాను.

అ—అంత లాభ మయినదా.

కృ—ఈలాభముకలిగిన వేరులాభమున్నదని తోచదు.

అ—అంత గొప్పలాభమా, సుఖమా.

కృ—దుఃఖము కలిగినను మనసు చలింపదు. అట్టియోగము తెలియవలయును. ఇది దుఃఖమును పోగొట్టును. అట్టిదానిని చేయుటకయి తెలియవలయు. అట్టియోగము సంప్రీతిగల మనసుతోను, నిశ్చయబుద్ధితోను ఆచరింపవలయును.

అ—ఈయోగమునకు ప్రయత్నించెదను.

కృ—ఆసంగతి తెలిసికొనవలయును.

సఙ్కల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః
మనసైవేన్ద్రియగ్రామం వినియమ్య సమన్తతః॥ ౨౪
శనై శ్శనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా
ఆత్మసంస్థం మనః కృత్వా నకిఞ్చిదపి చిన్తయేత్॥ ౨౫
యతో యతో నిస్సరతి మన శ్చఞ్చల మస్థిరమ్
తత స్తతో నియ మ్యైత దాత్మన్యేవ వశం నయేత్॥ ౨౬
ప్రశాన్త మనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూత మకల్మషమ్॥ ౨౭
యుంజ న్నేవం సదాత్మానం యోగీ విగతకల్మషః
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యన్తం సుఖ మశ్నుతే॥ ౨౮

(౨౪ మొ॥ ౨౮ వరకు) కృ—సంకల్పముచేత గలుగు ఆశను తోసివేయవలయును. మనసుచేత నింద్రియములను యీడ్వవలయును. మెల్ల మెల్లగ బుద్ధిని సంపాదింపవలయును.

ధైర్యముగ నుండవలయును. మనసును ఆత్మయందు నిలువబెట్టవలయును. త్వరపడరాదు.

అ—మనసు నేల నిల్పవలయును. అది కనబడునా?

కృ—ప్రథమమున చేతనయినదానిని వదలవలయును. పిమ్మట నిశ్చియుండునది తానే వదలిపోవును. (కొన్ని వస్తువులు మనకు మిగుల ప్రియమనియెంచి వదలక అనుభవించుటచేత, నిత్యము అనుభవించుచున్నందున విసుగుపుట్టి ఎంతప్రియమయిన వస్తువయినను కొన్నిదినములకు వలదని తోచకమానదు.) పైచెప్పినటుల చేసి మనసును

ద్వైతము—పరమాత్మలో నిలుపవలయును.

అద్వైతము, విశిష్టాద్వైతము.

ఆత్మయందు వశపరచవలయును. ఇట్లుచేసినయెడల సుఖమే వెతకికొనివచ్చును. (భగవద్గుణములను మాటలపరాకున చెప్పినను సద్గుణములు వచ్చును. తేజస్సు, రూపము, బలములు యోచించుకొని తమ సౌఖ్యమునకు స్థానమనియెంచి వచ్చిచేయును.)

సదాధ్యానము చేయువాడు

ద్వైతము—అపరోక్షజ్ఞానమును పొందును.

అద్వైతము—ఐక్యమును బడయును.

విశిష్టాద్వైతము—భగవత్సామ్యము పొందును కనుక ధ్యానముచేయవలయును.

సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥ ౨౯

యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయి పశ్యతి
తస్యాహం నప్రణశ్యామి సచ మే నప్రణశ్యతి॥ ౩౦

సర్వభూతస్థితం యో మాం భజ త్యేకత్వ మాస్థితః
సర్వథా వర్తమానోఽపి సయోగీ మయి వర్తతే॥ ౩౧

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున
సుఖంవా యదివా దుఃఖం సయోగీ పరమో మతః॥ ౩౨

(౨౯ మొ॥ ౩౨ వరకు) అ—ధ్యానయోగము సిద్ధించినది తెలియవలయునే.

ద్వైతాద్వైతము.

కృ—ఆత్మ అంతట నుండునట్లును, ఆత్మయందు అన్ని యుండునటులను,

విశిష్టాద్వైతము.

అన్ని తనయాత్మవలెను, తనది అన్నియాత్మలవలెను జ్ఞానముకలిగియున్నదనియు, భేదము ప్రకృతికేయనియు దెలియుట యోగమునకు నాల్గవపాలు లభించినదని గురుతు.

ద్వైతము, అద్వైతము.

పరమాత్మ జ్ఞానము, నన్ను అన్నిటను, నాయందన్నిటిని,

విశిష్టాద్వైతము.

ఆత్మ యీశ్వరుని సామ్యము అని తెలియుట. ఇట్టివానికి సర్వదా దర్శన మిచ్చెదను. వాడును ప్రత్యక్షాదులట్లు నన్ను చూచుచుండును. ఇది అర్ధయోగము.

అన్నిట అంతర్యామియయి నన్ను భేదములేదని తెలిసినవాడు, అన్నిపనులందును నన్ను తలంచుచుండును. ఇది ముక్కాలు యోగము.

తన, పరుల, సుఖదుఃఖములను సమముగ దలచుట నిండుయోగి దశ.

అర్జున ఉవాచ.

యోఽయం యోగ స్త్వయాప్రోక్త స్సామ్యేన మధుసూదన
ఏత స్యాహం నపశ్యామి చఞ్చలత్వాత్ స్థితిం స్థిరామ్॥ ౩౩

(౩౩) అ—ధ్యానవిషయము ముగిసెనా.

కృ—ఏలట్లడిగెదవు.

అ—ఇది ఫలింపదు. ౬ అధ్యా॥ ౯ శ్లో॥ ౩౨ శ్లో॥ చెప్పినటుల సర్వభూత సమదర్శనము కష్టమే. ఇది మనసుచేత సరికావలసిన పనికదా.

చఞ్చలంహి మనః కృష్ణ ప్రమాథి బలవ ద్దృఢమ్
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్॥ ౩౪

(౩౪) కృ—మనసు ఆట్టిదియా.

అ—చంచలమయినది కదా.

కృ—చంచలమయినదియా.

అ—(అర్జునుడీ శ్లో॥లో "హి" యనుటచేత కష్టము నీకే తెలుసునుకదా యని యర్థము.) ఇాకను బలమయినది.

కృ—దీని నిలుపుటకు బాగుగ యత్నించవలయును.

అ—శ్రమపడినను వల్లకానిపని. గాలిని నిలుపుటయెట్లో యట్లే మనసును నిలుపుట యని తోచుచున్నది.

శ్రీభగవానువాచ.

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్
అభ్యాసేనతు కౌన్తేయ వైరాగ్యేణచ గృహ్యతే॥ ౩౫

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తు ముపాయతః॥ ౩౬

(౩౫,౩౬) కృ—అందుకు సందేహములేదు. (ఈశ్లోకములో కృష్ణుడు మహాబాహో యని సంబోధించినందున నీకే కష్టమని తోచినందున అందరికిని కష్టమే యని యర్థము.)

అ—కష్టమయినదియే యని చెప్పి యూరకుండిన నెట్లగును. దానికేదియయిన యుక్తి చెప్పవలెగా.

కృ—ప్రయత్నించినయెడల సులభము. (మనోదుర్నిగ్రహామ్ అనుదానిని మనో అదుర్నిగ్రహం అని చెప్పినయెడల సులభమని భావమేర్పడుచున్నది.)

అ—ప్రథమమున నిది కష్టమని యేల యొప్పితివి.

కృ—ముందుగనే సులభమని చెప్పినచో నీకు అశ్రద్ధ కలుగునని యట్లంటిని.

అ—శ్రమపడిన సాధ్యమగునా.

కృ—అభ్యాసముచేతను, వైరాగ్యముచేతను సరిపడును.

అ—ప్రయత్నముచేత మనసు సరిపడునా.

కృ—సరిపడును. నేను చెప్పినటుల చేయుము.

అ—ఇటుల చేయుటలో శ్రమమెండుగ నుండదా.

కృ—నేను చెప్పినటులచేసిన సులభమే యగును.

అర్జున ఉవాచ.

అయతిః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ! గచ్ఛతి॥ ౩౭
కచ్చిన్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్రమివ నశ్యతి
అప్రతిష్ఠో మహాబాహో! విమూఢో బ్రహ్మణః పథి॥ ౩౮
ఏతం మే సంశయం కృష్ణ చ్ఛేత్తు మర్హ స్యశేషతః
త్వదన్య స్సంశయ స్యాస్య చ్ఛేత్తా నహ్యుపపద్యతే॥ ౩౯

(౩౭ మొ॥ ౩౯ వరకు) అ—ఇది యొకజన్మమున కాని పనిగనున్నదే. యోగము ముగియకమునుపు మృతినొందిన నేమిగతి. ఖండమేఘము చెడునటుల, కర్మ, జ్ఞానములు రెండును లేక ఉభయభ్రష్టుడగునా. దీనిని గురించిన సందేహమును దీర్పుము.

కృ—ఎవరినయిన నడిగి తెలిసికొనుము.

అ—ఈయంశమును దీర్చుటకు నీవుతప్ప వేరెవ రుండరు.

పార్థ! నైవేహ నాఽముత్ర వినాశ స్తస్య విద్యతే
నహి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి॥ ౪౦

(౪౦) కృ—ధ్యానయోగమును ప్రయత్నించి, పూర్తి కానివానికి యిహపరములందు చెరుపు కలుగునా. మంచి చేసినవాడు చెడడు.

ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీ స్సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే॥ ౪౧

(౪౧) అ—చేసినవరకు ఫలము లభించునా.

కృ—పుణ్యలోకమునకు పోయి మరల ధనవంతుల యిండ్లలో బుట్టును.

అ—వీరియిండ్లలో బుట్టుటచేత జ్ఞాని చెడిపోడా.

కృ—యోగ్యులగు ధనికులయిండ్లలో బుట్టును.

అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్॥ ౪౨

(౪౨) లేక యోగ్యులయి జ్ఞానవంతు లయినవారియిండ్లలో బుట్టును.

అ—ఎచ్చట బుట్టిన శ్రేష్ఠము.

కృ—శ్రీమంతులయిండ్ల బుట్టుట సులభము. జ్ఞానవంతుల యిండ్లలో బుట్టుట దుర్లభతరము. (మొదట దెలిపినవారికి ఉపదేశకర్త లుండవలయు. పిమ్మట దెలిపినవారి పెద్దలు స్వతఃజ్ఞానులుగ నుండుటచేత తమబిడ్డలకు అనాయాసముగ జ్ఞానమును బోధింతురు అని యర్థము.)

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్
యతతే చ తతో భూయ స్సంసిద్ధౌ కురునందన॥ ౪౩

(౪౩) పూర్వజన్మ పుణ్యవిశేషముచేత ఈజన్మమునందును మరల యోగమునకు యత్నించెదరు.

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతి వర్తతే॥ ౪౪

(౪౪) అ—ఇంకొక జన్మములో అది యెటుల లభించును.

కృ—పూర్వాభ్యాసముచేత. (చిన్నపరీక్షలలో తప్పక అన్నిపాఠములలోను తేరవలసియుండినను, బి. ఎ. మొదలగు గొప్పపరీక్షలు ఒక్కొక సంవత్సర మొక్కొక భాగము పాస్‌చేయునట్లు, యీయోగము గొప్పది గనుక ఆయాజన్మమున కొంచము కొంచముచేసినను సిద్ధికలుగును.) ఈయోగమును దెలియగోరినను మోక్షము కలుగును.

అ—చాలకృప చూపబడినదే.

అద్వైతము. కృ—వేదమున చెప్పబడిన ఫలమునకు మించిపోవును.

ద్వైతము—వేదములో విధినిషేధముల దెలిసి మోక్షము పొందును.

విశిష్టాద్వైతము—ప్రకృతిని అతిక్రమించును. (ఈయోగము తెలియ గోరినంతమాత్రమున నిట్టిఫలము గలుగును.)

ప్రయత్నా ద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః

అనేకజన్మ సంసిద్ధ స్తతో యాతి పరాంగతిమ్॥ ౪౫

(౪౫) అ—నాకిక ధ్యానము వలదు.

కృ—ఎందుచేత.

అ—ధ్యానమం దిచ్ఛయుండిననే గొప్పఫలము లభించుచున్నదే.

కృ—అట్లు కాదు. కష్టపడిననే ఆఫలము లభించును.

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః

కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మా ద్యోగీ భవాఽర్జున॥ ౪౬

(౪౬) అ—ధ్యానము చేయవలయునా.

కృ—అవును. అది గొప్పకార్యము.

అ—దేనికన్న గొప్పది.

కృ—తపస్సు చేయుటకంటెను, జ్ఞానమునకంటెను, కర్మయోగమునకంటెను.

యోగినామపి సర్వేషాం మద్గ తే నాన్తరాత్మనా

శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః॥౪౭

(౪౭) అ—ధ్యానముచేసెదను. దేని ధ్యానించవలయును.

అద్వైతము. కృ—నన్నే ధ్యానింపవలయును. అట్లుచేయువాడు యోగులలో శ్రేష్ఠుడు. అది నేను సమ్మతించు యోగము.

ద్వైతము, విశిష్టాద్వైతము.

యోగులందరిలోను నాయందు మనసు నిలిపి యెవడు శ్రద్ధతో నన్ను భజించుచున్నాడో వాడే మిగుల యోగ్యుడని నాయభిప్రాయము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం

యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే ఆత్మసంయమ యోగోనామ

షష్ఠోఽధ్యాయః.

సప్తమోఽధ్యాయః.

విజ్ఞానయోగః.

శ్రీభగవానువాచ.

మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జ న్మదాశ్రయః

అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు॥ ౧

(౧) కృ—౩ అధ్యాయమున కర్మము, ౬ అధ్యాయమున ధ్యానము చెప్పితిని కదా. కర్మధ్యానములను జేయుము.

అ—చేసెదను. కాని మనసు చలించునే?

కృ—ప్రీతియుండిన చలింపదు. విశేషప్రీతియే భక్తి. అది నిర్బంధమువలన కలుగదు. కర్మమును నిర్బంధించి చేయింపవచ్చును. జ్ఞానమును బోధించి తెల్పనగును. భక్తి యట్లు లభించునది కాదు.

అ—దేనిచేత భక్తి కుదురును. దానికేదియయిన యుపాయము చెప్పుము.

కృ—దేనిమీద ప్రీతికలుగవలయునో దానిని వర్ణించినయెడల ప్రీతి కలుగును. అట్లగుటచేత నాయొక్క గుణములను వర్ణించెదను. నాయందుమనసుంచి, భక్తికలిగి నన్నాశ్రయించుటకయి వినుము. నిస్సంశయజ్ఞానము కలుగవలయును. ఎట్లు వినిన సమగ్రముగ నెఱుంగుదువో అట్లు తెలిపెదను. వేదమునకు, బ్రహ్మకు అందరానివాడ నగుటచేత పరమాత్మ తత్వము సమగ్రముగ దెలియుట దుస్తరము. కాన, సమగ్రం=అనుటకు షడ్గుణములతో సంపూర్ణముగ నిండియుండు అని యర్థము. ఇట్టినామహిమలను దెలిపెదనని భావము.)

జ్ఞానం తేఽహం స విజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః

యద్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే॥ ౨

(౨) అ—నీవు చెప్పినకదా నేను వినవలయును. చెప్పుటకు ముందే యెట్లు విననగును.

కృ—జ్ఞానమును, విజ్ఞానమును సంపూర్ణముగ చెప్పెదను. (లేక) పరోక్షజ్ఞానము, అపరోక్ష జ్ఞానమును చెప్పెదను.

అ—నీవు చెప్పునంతవరకు చెప్పుము. ఇంకను విశేషముగ నితరులయొద్ద తేలిసికొనియెదను.

కృ—అన్ని విషయములు నేను చెప్పుదానియందే యిమిడియుండును. పిమ్మట నితరుల నడుగవలసిన ప్రమేయమే యుండదు.

మనుష్యాణాం సహస్రేషు కశ్చి ద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం కశ్చి న్మాం వేత్తి తత్త్వతః॥ ౩

(౩) అ—నీగుణములను వినినంతమాత్రమున భక్తి కలుగునటులుండిన నీమార్గము సులభమయినదిగ నున్నదే. ఇక కర్మజ్ఞానాదులేల. ప్రతివాడును నీగుణములను విని మోక్షమునకు పోగూడదా?

కృ—వారి కావిషయమునం దభిరుచి కలుగదు. అనేకవేల మనుష్యులలో నొక్కడు నన్ను దెలిసికొనుటకు యత్నించుచున్నాడు. (అట్లు యత్నించినను ప్రకృతియందు మూడు గుణములుండుటచేత సత్వకార్యము జరుగదు.) యత్నించిన అనేకవేల మనుష్యులలో నొక్కడు నన్ను తెలిసికొనుచున్నాడు. అట్లు తెలిసికొనినవారి వేలసంఖ్యలో నొక్కడు నిజముగ తెలిసికొనుచున్నాడు. కనుక నాసంగతి యింత గొప్పదియని భావింపుము.

అ—నిన్ను దెలిసికొనినవారు కొలది సంఖ్యగలవారగుటచేత నీవు విశేషగౌరవార్హుడవు కావని యెంచెదను. (బి.ఎ. తరగతిలో కొందరు చదువువారుండినను ఆతరగతికి గౌరవము తగ్గదు. అపూర్వమయిన నగలుగల అర్ షాపులో కొనువారు అనేకులు లేనంతమాత్రమున ఆషాపునకు అగౌరవమేమి కలుగును. ఇది లోకదృష్టాంతము. అట్లే భగవంతుని కొలది మనుష్యులు తలచినను అయన కిసుమంతయయినను గౌరవము తగ్గదు. ఈ మూడు శ్లోకములు పీఠిక.)

భూమి రాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధి రేవచ
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా॥ ౪

(౪) కృ—అర్జునా! సముద్రమును చూచితివా. బ్రహ్మ మొదలు స్తంబపర్యంతముగల వస్తువులకు ప్రభువెవడయిన నుండిన వాని నెట్టివాడని చెప్పనగును.

అ—ఏలోకమందయినను వానితో సమానమయిన వా డింకొక డుండడని చెప్పవచ్చును.

కృ—అట్టివాడు నేనేయని తెలిసికొనుము.

అ—ఏసాధన ముంచుకొని యిన్నిటిని సృజించుచున్నావు?

కృ—జడప్రకృతి నుంచుకొని యున్నాను. అది నాకధీనమయి యున్నది.

అపరేయమిత స్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్
జీవభూతాం మహాబాహో య యేదం ధార్యతే జగత్॥ ౫

(౫) అ—అది గొప్పదిగ నున్నదే! కృ—అది తక్కువయినది.

అ—అటువంటియయిన వేరే యేదియయిన నున్నదా?

కృ—జీవప్రకృతి యున్నది. దానిచేతనే జగము ధరింపబడును.

అద్వైతము, విశిష్టాద్వైతము.

చేతన అచేతన ప్రకృతులను చేర్చి సృష్టిచేయుదును.

ద్వైతము—తమ్ముడవానికి వానిభార్య నన్ను కలిపియిచ్చునట్లు, నాకు సహకారిగ నుండుటకయి అచేతన ప్రకృతిని చేతనప్రకృతియగు లక్ష్మి మాచ్చియిచ్చును.

ఏత ద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయ స్తథా॥ ౬

(౬) అ—అటులయిన నీకీసృష్టితో సంబంధము లేనటు లున్నదే.

కృ—సకలచరాచర ప్రపంచమునకంతయు సృష్టిలయములు నేనే చేయుదును.

మత్తః పరతరం నాన్య త్కించి దస్తి ధనఞ్జయ
మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణాఇవ॥ ౭

(౭) అ—సృష్టిసంహారములకు నీవు కర్తయైతివేని స్థితి యెవరివలన గలుగును. ఇతరుల నెవరినయిన ఆశ్రయింపవలసి యుండునా!

కృ—స్థితికిని నేనే కారణము.

అ—నీవేనా అన్నిటిని ధరించెదవు? కృ—అవును.

అ—ధరించువస్తువు కనబడవలయును. ధరింపబడువస్తువు కనబడగూడదు. పెట్టెలో ధనము కనబడదు కదా. నీవిషయమింతకు విరుద్ధముగ నున్నది. ధరింపబడు ప్రపంచము కనబడుచున్నది. ధరించుచుండు నీవు కనబడలేదు. ఇది యెట్లు సంభవము.

కృ—వేరొక దృష్టాంతమును దెల్పెదను. ఇవంతయు దారమునందు ముత్యములట్లు నాయందు గ్రుచ్చబడియున్నది. (దారము, ముత్యములను ధరించుచున్నను, కనబడక యున్నది కదా. అట్లె భగవంతుడు అన్నిటియందున్నను కనబడకయున్నాడు.)

అ—సృష్టి స్థితిలయములకు నీవేనా కారణము?

కృ—నన్నువినా వేరు యేవస్తువును లేదు.

రసోఽహ మప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః
ప్రణవ స్సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు॥ ౮

(౮) అ—నీవు సృష్టించినది సరియేను. ఒక్కొక వస్తువులోను గుణమున్నదే. అది యెవరివలన కలిగినది.

కృ—ఏవస్తువునకు దేనిచేత గౌరవముకలదో అందుకును నేనే కారణము.

జలమునకు రసము నేను, సూర్యచంద్రులకు ప్రకాశము నేను, వేదములో ప్రణవము నేను. (అధ్యయనము చేయుటలో ఓంకారము అద్యంతములం దుచ్చరింపవలయు.

ఓంకారరూపమున నుండి భగవంతుడు రక్షించును.) ఆకాశమునకు శబ్దము, పురుషులకు పౌరుషము,

పుణ్యో గన్ధః పృథివ్యాంచ తేజ శ్చాస్మి విభావసౌ
జీవనం సర్వభూతేషు తప శ్చాస్మి తపస్విషు॥ ౯

(౯) భూమికి సుగంధము నేను. అ—దుర్వాసన యెవరు?

కృ—అదియును నేనేను. నీవు ఉపాసించునపుడు నేను పుణ్యాగంధమని ధ్యానింపుము. (ఎవరినయినను పొగడునపుడు వారి మంచిగుణములతోడ చెడ్డగుణములను యెత్తిచూపుట మంచిపనియగునా) అగ్నికి తేజస్సు, జీవనమునకు సాధనమయిన అన్నరసాదులు, తాపసులకు నిగ్రహానుగ్రహముల నిచ్చు శక్తి నేను.

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్
బుద్ధి ర్బుద్ధిమతా మస్మి తేజ స్తేజస్వినా మహమ్॥ ౧౦

(౧౦) అ—అన్నివస్తువులకు విత్తు మూలముగ నున్నదే?

కృ—ఆవిత్తు నేను. అ—నీకెవరు విత్తు?

కృ—నేను శాశ్వతమయిన బీజమని తెలియుము. నా కెవరును కారణములేరు. (విద్ధి—అనగా తెలిసికొనుము. నీకిపుడు నేను చెప్పువిషయమున నమ్మకము పుట్టదు. చెప్పుదానిని మాత్రము తెలిసికొనుచుండుము. పిమ్మట నమ్ముదువని భావము.)

బుద్ధిమంతులకు బుద్ధి, తేజస్వులకు తేజస్సు (రాజులకు అనియర్థము.)

బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్
ధర్మాఽవిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ॥ ౧౧

(౧౧) బలవంతులకు బలము నేను.

అ—బలాధిక్యతచేత క్రొవ్వి దుష్కార్యములను చేయువారికి బలము నీవేనా?

కృ—కామరాగములులేని బలము నేను.

అ—అన్నికార్యములకు యిచ్ఛయేకద కారణము. నీవు కామమును తగ్గించి చెప్పుచున్నావే?

కృ—అదియును నేనేను.

అ—౩అధ్యా॥ ౩౭ శ్లో॥ మొదలు కామమును విశేషముగ దూషించితివే. ధర్మార్థకామమోక్షములలో నొక్కటిగద కామము. కామములేకుండిన పైమూడు లభించునా?

కృ—ధర్మవిరుద్ధము కాని కామము నేను.

యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చ యే
మత్త ఏ వేతి తా న్విద్ధి నత్వహం తేషు తే మయి॥ ౧౨

(౧౨) సాత్త్విక, రాజస, తామసగుణములచేత గౌరవింపబడు వస్తువులన్నియు నేనే. (ఒకానొకడు సత్త్వగుణములచేత మంచికార్యముల జేయును. మరియొకడు రజో గుణములచేత సంసారమునకై కష్టపడును. ఇంకొకడు తామసగుణములచేత చెడుకార్యములు చేయును. ఈకార్యములచేత వీరికి కలుగు గౌరవము, అందుకు కారణము నేను.) అన్నివస్తువులు న న్నాశ్రయించియున్నవి. నేను వస్తువుల నాశ్రయించ లేను.

త్రిభి ర్గుణమయై ర్భావై రేభి స్సర్వ మిదం జగత్
మోహితం నాభిజానాతి మా మేభ్యః పర మవ్యయమ్॥ ౧౩

(౧౩) అ—ఇతరులు ని న్నిట్లేల తెలియకున్నారు.

కృ—త్రిగుణములచేత మోహింపబడువారు నన్ను దెలియకున్నారు. నేను యీ మూడు గుణములనుండి తొలగియున్నాను.

దైవీ హ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా
మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తి తే॥ ౧౪

(౧౪) ప్రకృతి, దానిగుణములు ఒక్కప్రక్కనున్నవి. నేను మరియొకప్రక్కనున్నాను. మధ్య తెరయున్నది.

అ—వారికెట్లు నిన్ను దెలియును.

కృ—తెర తీసినయెడల.

అ—పరదాను తీసిచూడరాదా. ఇందేమి కష్టమున్నది.

కృ—నామాయను (నేనువేసినతెరను) తొలగించుటకు బ్రహ్మకుకూడవల్లపడదు.

అ—ఇక ఉపదేశముచాలు. నీమాయ నతిక్రమించుటకింత శ్రమమైనయెడల, ఈ ఉపదేశముచేత ప్రయోజనమేమి.

కృ—(మమమాయాదురత్యయా అనుదానిని అదురత్యయాయని గ్రహింపవలయు) నామాయను తొలగించుటకు మీకు దుర్లభము. నాకు సులభము.

అ—నీవెట్లు ఆ తెరను తీయుదువు.

కృ—నన్ను ప్రపత్తి చేసినయెడల తీసివేయుదును.

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః
మాయ యాపహృతజ్ఞానా ఆసురం భావ మాశ్రితాః॥ ౧౫

(౧౫) అ—ప్రపత్తిచేసినంతమాత్రమున ప్రీతిజెంది మాయాబంధమును విడదీసెదనని చెప్పితివి. ఇట్లుప్రపత్తిచేసి నీదయసంపాదించుట అతిసులభమైనకార్యముగ నున్నదే.

కృ—ప్రపత్తి సులభమైన కార్యమైనను జనులకు దీనియందు అభిరుచికలుగదు. వీరిపాపమే యిందుకుకారణము. ఇట్టి పాపులెవరనగా మూఢులు (వేదాంతమనుమాటే

తెలియనివారు), నరాధములు (వినియు తెలియనివారు, అట్టివారు మనుష్యులే కారు.) మాయాపహృతజ్ఞానులు (భగవద్విషయమును తెలిసికొనియు శాస్త్రమును నమ్మకుండు వారు), అసురాభిప్రాయులు (వీరు విని తెలిసి తాము నమ్మక అంతటితో నూరకుండక ఆస్తికులను సహా నమ్మకలదని బోధించి చెరచువారు.)

ద్వైతాద్వైతము.

ఈరీతిగ వర్తించువారు నరకమునకు బోవువారని తెలియనలయును.

విశిష్టాద్వైతము.

వీరిలో నొకరికంటె నొకరు మిగుల పాపులు. ఈనలుగురు పాపులు నన్ను చేరలేరు.

చతుర్విధా భజన్తే మాం జనా స్సుకృతినోఽర్జున
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ॥ ౧౬

(౧౬) అ—అనేకులు నిన్ను భజింపుచున్నారే.

కృ—అట్లు భజింపువారు పుణ్యాత్ములు. వారును నాల్గువిధములగువారు. ఆర్తుడు (కష్టములోనుండి నన్ను దలచువాడు), జిజ్ఞాసు (జ్ఞానమును బడయగోరి నన్నుదలచు వాడు), అర్థార్థి (ప్రయోజనమునుకోరి భజించువాడు), జ్ఞాని (ఏప్రయోజనమును లేక భజించువాడు). ఈనలుగురు పుణ్యాత్ములు నన్ను ఆశ్రయించుచున్నారు.

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే
ప్రియోహి జ్ఞానినోఽత్యర్థ మహం సచ మమ ప్రియః॥ ౧౭

(౧౭) అ—పైన జెప్పబడినవా రందరును సమానులేనా.

కృ—అట్లుకానేకాదు. జ్ఞాని వారిలో శ్రేష్ఠుడు. ఇతరులకు రెండు ప్రయోజనము లుండును. జ్ఞానికి భగవంతుడొక్కడే ప్రయోజనముగ నుండును. జ్ఞానికి నేను ప్రియుడు. నాకు జ్ఞాని ప్రియుడు.

ద్వైతాద్వైతము—జ్ఞాని మిగుల ప్రియుడు.

విశిష్టాద్వైతము. అ—మీరు పరస్పరము యెట్లు ప్రీతికలిగియుందురు.

కృ—ఆప్రీతిని ప్రశంసింపను వలనుపడదు.

ఉదారా స్సర్వఏవైతే జ్ఞాని త్వాత్మైవ మే మతమ్
ఆస్థితస్సహి యుక్తాత్మా మామేవా నుత్తమాం గతిమ్॥ ౧౮

(౧౮) అ—ఇతరుల సంగతి యేమి.

కృ—అందరును పుణ్యాత్ములేను. జ్ఞానిమాత్రము వారినిమించినవాడని నాభావము.

అ—జ్ఞాని యంతటి గొప్పవాడగునా.

కృ—మరల మరల నడుగకుము.

(ద్వైతము.) జ్ఞాని, ఆత్మవలె, నాకు అతి ప్రియమయిన వస్తువుగ నున్నాడు.

(అద్వైతము.) జ్ఞాని నాకంటె వేరుకాడు.

(విశిష్టాద్వైతము.) ఆత్మలేకుండిన శరీరము నిలువనట్టుల జ్ఞాని లేకుండిన నేను నుండజాలను. వారు వేరువస్తువును కోరనందున వా రుత్తములు.

బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే
వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః॥ ౧౯

ద్వైతము.

(౧౯) అనేకజన్మములకు పిమ్మట వాసుదేవాధీనము సర్వమను జ్ఞానము కలుగును.

(అద్వైతము.) అనేకజన్మములకు పిమ్మట సర్వము నాస్వరూపమని తెలియును.

విశిష్టాద్వైతము—అనేకజన్మములకు పిమ్మట నేను శేషియని తాను శేషభూతుడని, నేను శరీరియనియు, తాను శరీరమనియు భావము కలుగును. ఇట్లు తెలిసి నన్నాశ్రయించుచున్నాడు. అట్టి పుణ్యాత్ము డగుట అరుదు.

కామై స్తై స్తై ర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్య దేవతాః
తం తం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతా స్స్వయా॥ ౨౦

(౨౦) అ—సర్వము నీవేయని చెప్పుచున్నావే. ఇతరదేవతల నారాధింపరాదా.

కృ—ఇతర దేవతలనుగూడ నారాధింపనగును. అట్లారాధించువారు ఫలమును కోరి క్రియల జేయుదురు. ఆశచేత వారట్లు ఫలముకోరుదురు. ఫలము కలుగుటకయి భజించువారు నియమముతో చేయవలసియుండును. వారు ప్రకృతిచేత చెడి అట్లు దేవతల నారాధింతురు.

యో యో యాం యాం తనుం భక్త శ్శ్రద్ధ యార్చితు మిచ్ఛతి
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధా మ్యహమ్॥ ౨౧

(౨౧) అ—నీమాటవలన నితరదేవతల నారాధింపరాదని తోచుచున్నదే.

కృ - దేవతలయందు నాకు ద్వేషములేదు. వారట్లు బొత్తిగ చెడిపోరాదనియే నాయభిప్రాయము. నాశరీరభూతులయిన దేవతల నారాధింప దలచినయెడల నేను సంతోషించి వారికి శ్రద్ధను యిత్తును.

అద్వైతము—దేవతాగణము నాశరీర భూతమయినదేను.

స తయా శ్రద్ధయా యుక్త స్తస్యారాధన మీహతే
లభతేచ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్॥ ౨౨

(౨౨) అ—అటులయిన వారి నారాధింపనగునా.

కృ—ఆరాధింపనగును.

అ—నీకు సంతోషమేనా.

కృ—శరీరమునకు చేసిన ఉపచారముద్వారా ఆత్మకు సంతోషము కలుగదా.

అ—అట్లు సంతోషించి ఫలము నిచ్చెదవా.

కృ—ఇచ్చెదను.

అ—ఫలమిచ్చువారు ఇంద్రాదులు కారా.

కృ—ఫలమిచ్చుటకు వారికేమి శక్తిగలదు. దేవతల నాశ్రయించినవారు తమకు కావలసిన ఫలమును నావలననే పొందుచున్నారు.

(మధుసూదన సరస్వతి యభిప్రాయము) అవివేకులచేత హీతవనియెంచబడి అడుగబడిన దానిని సహా యిచ్చెదను.

అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్
దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి॥ ౨౩

(౨౩) అ—నీవేనా ఫలమిచ్చువాడవు.

కృ—అవును. ఇంద్రాదులు నాకు శిఫారసు చేయుదురు.

అ—ఇంద్రాదుల నారాధించినవారికి ఫలము నీ విచ్చుపక్షమున మోక్షము నే యీయరాదా.

కృ—వారికి బుద్ధికౌశలము లేదు. నన్నారాధించి మోక్షము బడయరాదా. ఆరాధించిన దేవతలకు తగినటుల ఫలమిచ్చెదను. నన్నారాధించినయెడల నన్ను చేరుదురు. (ఈ ౨౩ శ్లో॥లో మామపి అనుటచేత నాసమీపమునకు వచ్చినవారు ఇష్టముండినయెడల యితరలోకములకు పోయి చూచుటకు సమర్థులగుదురని భావము.)

అవ్యక్తం వ్యక్తి మాపన్నం మన్యన్తే మా మబుద్ధయః
పరంభావ మజానన్తో మమావ్యయ మనుత్తమమ్॥ ౨౪

(౨౪) ప్రాకృతశరీరులు అప్రాకృత దివ్యమంగళ విగ్రహుడ నగు నన్ను తెలియజాలరు. వసుదేవుని గర్భమున బుట్టుటకు మునుపు నన్ను లేనివాడని యెంచెదరు. ఇప్పుడే పుట్టినవానిగ భావింతురు.

నాఽహం ప్రకాశ స్సర్వస్య యోగమాయాసమావృతః
మూఢోఽయం నాభిజానాతి లోకో మా మజ మవ్యయమ్॥ ౨౫

(౨౫) అ—నీవు అన్నిటిలోను నున్నావే. వారేల నిన్ను తెలిసికొనరు.

కృ—ఉన్నానుగాని యోగమాయచేత కప్పబడిన నే నందరకును అగుపడువాడను కాను.

దైవతము—అధికసామర్థ్యమయిన మాయచేత.

అదైవతము—నాతత్త్వము తెలియక పోవుటచే నన్ను భజింపరు.

విశిష్టాద్వైతము—అనియమములతో గూడిన మాయను చూచి, నన్ను మూఢులు జననమరణము లుండువానిగ భావింతురు.

వేదాఽహం సమతీతాని వర్తమానాని చార్జున
భవిష్యాణిచ భూతాని మాం తు వేద నకశ్చన॥ ౨౬

(౨౬) అ—ఏల అట్లు యెంచుదురు. కృ—తెర మరుగుగ నుండుటచేత.

అ—తెర మరుగయినయెడల నీకుమాత్రము మేమెట్లు అగుపడుదుము. మీసంగతి మాకు దెలియదు. మాసంగతి మీకు దెలియదుకదా.

కృ—నేను త్రికాలముల సంగతుల నెరుగుదును. మీకుమాత్రమే తెలియదు. ఆ తెర అట్టి ప్రభావము గలది.

ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప॥ ౨౭

(౨౭) అ—నీయందు కొందరు భక్తికలిగియుందురు. మరికొందరు కలిగియుండరు. అదేల.

కృ—ద్వంద్వములచేతను, పూర్వవాసనచేతను పుట్టుకతోనే వారికాగుణములు కలుగును.

యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః॥ ౨౮

(౨౮) అ—అందరు పాపులయిన యెడల నిన్ను భజింపువా రెవరు.

కృ—జన్మాంతరపుణ్య విశేషముచేత నెవరికి పాపము నశించియుండునో వారు దృఢభక్తిగలవారయి యీద్వంద్వభ్రమను వదలి నన్ను భజించెదరు.

జరామరణమోక్షాయ మా మాశ్రిత్య యతన్తి యే
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్॥ ౨౯

సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞంచ యే విదుః
ప్రయాణకాలేఽపిచ మాం తే విదుర్యుక్తచేతసః॥ ౩౦

(౨౯, ౩౦) అ—ఇట్లు నిన్ను భజింపువారికి నీవేమియుపకారము చేయుదువు.

కృ—ఎవరు జరామరణములను విడుచుటకు ప్రయత్నపడుచున్నారో వారు ఆ బ్రహ్మము నెరుగుదురు. అధ్యాత్మము నెరుగుదురు. సమస్తకర్మము నెరుగుదురు.

ఎవరు అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము, ఇవి యన్నిటికి ఆధారముగ నన్ను ఎరుగుదురో ఆట్టియోగులు మరణకాలమునందుకూడ నన్ను మరువరు. ఈ ౨౯,౩౦ శ్లో॥లలో ఫలము చెప్పబడెను.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే జ్ఞానయోగోనామ సప్తమోఽధ్యాయః.

అష్టమోఽధ్యాయః.

అక్షరపరబ్రహ్మయోగః.

అర్జున ఉవాచ.

కిం తద్బ్రహ్మ కి మధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ
అధిభూతంచ కిం ప్రోక్త మధిదైవం కి ముచ్యతే॥ ౧
అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మి న్మధుసూదన
ప్రయాణకాలేచ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః॥ ౨

(౧,౨) అ—పురుషోత్తమా! బ్రహ్మమనగ నేమి? అధ్యాత్మమనగ నేమి? కర్మమనగ నేమి? అధిభూతమనగ నేమి? అధిదైవమనగ నేమి? మధుసూదనా! అధియజ్ఞమనునది ఎట్లు? అది యీదేహములో నేది? ప్రాణప్రయాణ కాలమునందు నియమయుక్తమయిన మనసుగలవారిచే నెట్లెరుగ దగియున్నావు.

శ్రీభగవానువాచ.

అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మ ముచ్యతే
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః॥ 3
అధిభూతం క్షరో భావః పురుష శ్చాధిదైవతమ్
అధియజ్ఞోఽహ మేవాత్ర దేహే దేహభృతాంవర॥ ౪

ద్వైతము.

(౩,౪) కృ—విష్ణువే బ్రహ్మము. ౨అధ్యా॥ ౧౨ శ్లో॥ చెప్పబడిన ఆత్మ స్వభావము. శరీరముతో నుండుచేత అధ్యాత్మమనబడును. చేతనములు, జడపదార్థములు, వీని

ఈశ్వరు డుత్పత్తిచేయుటయే కర్మము. నశించెడు పదార్థము అధిభూతము. బ్రహ్మదేవుడు అధిదైవము. అన్నిటిని గ్రహించువాడు అధియజ్ఞుడు.

అద్వైతము—నిర్గుణ పరబ్రహ్మమే బ్రహ్మము. నిర్గుణ పరబ్రహ్మమునకు శరీర సంబంధముచేత అధ్యాత్మము. ప్రాణులకు సుఖము నిచ్చునది కర్మము. పుట్టుట మృతినొందెడు వస్తువులెల్లను అధిభూతము. సూర్యునిలోను అందరిలో నుండువాడు అధిదైవము. యజ్ఞములకన్నిటికిని అభిమానియయిన దేవతయే అధియజ్ఞము.

విశిష్టాద్వైతము—నాశరహితమయిన శుద్ధాత్మయే బ్రహ్మము. స్వభావము సంబంధించినది. ప్రకృతియే అధ్యాత్మము. (ఇది) జీవాత్మను నానావిధములుగ మార్చును.

అ—శుద్ధాత్మను శరీరమెట్లు కలుగును.

కృ—మనుష్యాది మార్పులు కలుగును.

సమస్త ప్రాణులకును ఉత్పత్తి కారణమైన విసర్గము కర్మమనబడును. అధిభూతమనునది పరిణమించిన వస్తువులు. శబ్దాదివిషయముల ననుభవించు పురుషుడు అధిదైవతము. ఈదేహములయందు నేనే అధియజ్ఞుడు. (సర్వయజ్ఞములచేత నారాధ్యుడు.)

(ఈ ౪ వ శ్లోకములో దేహభృతాంవరయని కృష్ణుడు సంబోధించినందున, బ్రహ్మసృష్టిలో నీవు హెచ్చైనవాడవు. ఏలననగా నీవడిగిన ప్రశ్నలకంతయు నేను స్వయముగ బదులుచెప్పుచున్నాను. ఇందుచేత నీభాగ్యమే భాగ్యమని భావము.)

అన్తకాలేచ మామేవ స్మర న్ముక్త్వా కళేబరమ్
యః ప్రయాతి స మద్భావం యాతి నా స్త్యత్ర సంశయః॥ ౫

(౫) అ—అంత్యకాలమున నీస్మరణ మేల కలుగవలయును.

కృ—మాయూరికి వచ్చుటకు.

ద్వైతము—నాసమీపమున నుండుటకు.

అద్వైతము—నేనే యగుటకు.

విశిష్టాద్వైతము—నాస్వభావమును పొందుటకు.

ఇందుకు సందేహములేదు. నన్నే తలపవలయును.

(కూరత్తాళ్వారులు వరదరాజస్తవమున నిట్లుచెప్పిరి)—నేను పోయిన భార్యాపుత్రాదులగతి యేమగునోయని తోచును. అట్టియోచనచేత నేమి లాభము కలుగును. నేనిపుడు శరీరమును విడిచిన నాగతి యేమగునోయని తోచదు కదా.)

(ఇదిగాక యెంతో శ్రమపడి సంపాదించిన ధనమయిన కూడవచ్చునా, రాదు. ఆశ్లేషకులు, సతియు, జన్మహేతులు యెల్లవారిసంగతి. కలకాలము తనకయి నానాపాట్లు పడినాడనియెంచి శరీరమయినను కూడబోవునా. అదియు నాత్మను నీయచ్చ

వచ్చినటుల బ్రహ్మనిచెప్పి స్వస్థముగ పరుండును. కడపట, ఆత్మయొక్కడే పుణ్యపాపములతోడ పోవలసియుండును. అప్పుడు సర్వేశ్వరుడు తప్ప యితరులెవ్వరు గతికాలేరు. ఇందుచేతనే, స్వామి అంత్యకాలమున నన్నుదలచిన తాను అట్టి కష్టకాలమున కాపాడుదునని చెప్పెను.)

యం యం వాపి స్మరన్ భావం త్యజ త్యన్తే కళేబరమ్
తం త మేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః॥ ౬

(౬) అ—నీస్మరణమునకు మోక్షమునకు సంబంధమేమి.

కృ—అంత్యకాలమున నేవస్తువును తలచి ప్రాణమువిడిచిన ఆస్వరూపమేగలుగును. (జడభరతుడను రాజర్షి అడవిలో తల్లిని గోల్పోయిన జింకపిల్లనొకదాని గాంచి, పరితప్తుడై దానిని తనవెంటగొనిపోయి కాపాడుచుండెను. తన నిర్యాణకాలమున దీనిగతి యెట్లౌనోయని చింతించుచు ప్రాణము విడిచి, అట్టి జింక జన్మమునెత్తి ఆజన్మమున పూర్వజన్మపుణ్యవిశేషముచేత హరిని దలచి, శ్రేష్ఠమయిన మానవజన్మమెత్తి సద్గతినొందెను) గనుక నన్నుదలంచిన నాయొద్దకు రావచ్చును.

అ—దేనిచేత నీజ్ఞాపకముగలుగును. మరణకాలము బహు నాజూకయిన కాలము కదా. నిన్ను తలచుట కవకాశముండునా. (ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః కంఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే.) అని కులశేఖరాళ్వారు లానతిచ్చినటుల, మరణకాలమందు కఫవాతపిత్తములు చుట్టుకొనియుండగా, నీస్మరణ మెట్లు కలుగును.

కృ—సర్వకాలము తలంపబడిన వస్తువే మనస్సునందు అంటుకొని యుండును. కనుక, ఎవడు దేనిని దలచి శరీరము విడుచునో వాడాస్వరూపమును పొందును.

తస్మా త్సర్వేషు కాలేషు మా మనుస్మర యుధ్యచ
మ య్యర్పిత మనో బుద్ధి ర్మామేవై ష్య స్యసంశయః॥ ౭

(౭) అ—అటులయిన నేమిచేయవలయును.

కృ—మరణము యెప్పుడు సంభవించునో తెలియదు. అందుచేత సదా నన్ను స్మరింపుచుండుము. ఇట్టి యభ్యాసముద్వారా అంత్యకాలములోను నాస్మరణకలుగును.

అ—సరి. ఇక జ్ఞానమార్గమున పడితిని. యుద్ధముతో నాకు పనిలేదు. అది స్వల్పధర్మము.

కృ—నీవు యుద్ధమాత్రము చేయవలసినదేను.

అ—ఇంకేమి, అబాధ నన్నువదలదా.

కృ—భయపడవలదు. మనోబుద్ధులను నాయందుంచిన నన్నే పొందుదువు. ౨ అధ్యా॥ ౩౮ శ్లో॥వలె, సుఖదుఃఖములను సమానముగ చేసికొనుము. (లేక) భగవదర్పణము

చేయుము. నీధర్మమును వదలకుము. నీధర్మము యుద్ధముగాన దాని నవశ్యము చేయుము. నన్ను దలచి చేయుము.

అ—ఏది యెట్లుండినను యిపుడు తాత గురువులగు భీష్మద్రోణాదులను జంపవలసినటు లేర్పడుచున్నదే.

కృ—౪ అధ్యా॥ ౪౦ శ్లో॥వలె సంశయపడకుము. అసంశయుడవై నన్నుపొంద నగును. అందుచేత సంశయములను బాగుగ విడిచి యుద్ధము చేయుము.

అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచిన్తయన్॥ ౮

విశిష్టాద్వైతము.

(౮) పార్థా అభ్యాసముతోను, యోగముతోను కూడి, యితరవిషయముల నాశ్రయింపని మనస్సుచే, అప్రాకృతుడైన పరమపురుషుని చింతించువాడు నన్నే పొందును.

ద్వైతము, అద్వైతము—విశిష్టాద్వైతమట్లు అభ్యాసము, యోగము అని రెండు కాక అభ్యాసయోగముచేతనని చెప్పబడెను.

కవిం పురాణ మనుశాసితార మణో రణీయాం స మనుస్మరేద్యః
సర్వస్య ధాతార మచిన్త్యరూప మాదిత్యవర్ణం తమసః పరస్తాత్॥

(౯) అ—నిన్నెట్లు చింతింపవలయును. మేము నిన్ను ధ్యానించిన నీకెట్లు తెలియును.

కృ—మీరు నన్నుతలచుట నే నెరుంగగలను. నేను కవిని. (అనగా సర్వజ్ఞుడని తెలిసికొనుము.)

అ—నీవు వైకుంఠమున నున్నవాడవే. నీకెట్లు తెలియును.

కృ—నన్ను పురాణుడని యెరుగుము. (అనగా సకల శరీరములలో నుండువాడని యర్థము.)

అ—నిన్నందరు తలచుటయును నీకు తెలియవలయునే.

కృ—అన్నిట నున్నాను. అ—చండాలునిలోగూడ నున్నావా.

కృ—ఉన్నాను. అ—అయ్యో నీయవస్థ యేమనవచ్చును.

కృ—నన్ను అనుశాసితుడని తెలియుము. (అనగా శరీరమునందుండు జీవాత్మ కర్మఫలము ననుభవించువాడు, నేను వారియట్లు గాక అనుభవింపచేయువాడనుగ నున్నాను.) (జయిలులోనుండుట దొంగకు సంకటము, అచటనుండు యధికారి కేమి సంకటము! అతనిగౌరవమున కేమికొరత) (ఆత్మతోడ నరకమున యముడుండినను అతని కేమిబాధ కలదు.)

అ—ఏనుగులో నుండునంత పెద్దవాడవు చీమలో నెట్లుండగలవు.

కృ—అణువునకును అణువై యున్నాను. వారివారికితగు ఫలమునునిచ్చుచున్నాను.

అ.—నీవన్నిట నిండియుండుటచేత నిన్ను అనాయాసముగ ధ్యానింపవచ్చునే.

కృ—అది నల్లకాని పనియని తెలియుము. ఏలననగ అత్యంత ప్రకాశము గలవాడను. తమస్సునకు పైననున్నాను. ప్రకృతి, మృత్యువు, అజ్ఞానము లేక పైన ఉన్నాను. తమస్సనగా,

ద్వైతము—అవ్యక్తమునకన్నను పైననున్నాను.

అద్వైతము—అజ్ఞానమనెడు చీకటికి పైన ఉన్నాను.

విశిష్టాద్వైతము—ప్రకృతికి దూరుడయియున్నాను. పైన చెప్పినట్టి మహిమగల నన్ను యెవడు విడువక స్మరించునో

ప్రయాణకాలే మనసాఽచలేన భక్త్యా యుక్తో యోగబలేనచైవ। భ్రువోర్మధ్యే ప్రాణ మావేశ్య సమ్యక్ సతంపరం పురుష ముపైతి దివ్యమ్॥ ౧౦

(౧౦) అతడు ప్రాణప్రయాణకాలమందు దృఢమనస్సుతోను, భక్తితోను, యోగబలముతోను, కూడినవాడయి కనుబొమలనడుమ ప్రాణమును చక్కగనిలిపి ఆదివ్యరూపుడయిన పరమపురుషుని యాశ్రయించును. (విషయమును విని, తెలిసికొని, మననముచేసి, ధ్యానముచేయుట రాజయోగము. అట్లుగాక, శ్వాసబంధముచేసి, యోగముచేయుట హఠయోగము అనబడును ఇట్లుచేయుటచే పొగతో నిండిన పొగగూడు యెట్లు పైకెగిరిపోవునో, అట్లే యీరీతి యోగముచేయువాని తలపగిలి అచ్చటినుండి ఆత్మపోవును. మోక్షమునకు ఇదియు ఒకమార్గముగ నున్నది. రాజయోగమువలన సిద్ధి ఆలస్యముగ గలిగినను అది శ్రేష్ఠతరమయినదిగ నున్నది. ఎందుకనగా, ౭ అధ్యా॥ ౧౮ శ్లో॥ లో చెప్పబడినటుల జ్ఞాని మనస్సును భగవంతునియందు నిలిపి అతనినే సర్వోత్తమప్రాప్యముగ నిశ్చయించి భగవంతునికి ఆత్మ యనదగియున్నాడు.

యదక్షరం వేదవిదో వదన్తి విశన్తి యద్యతయో వీతరాగాః

యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తేపదం సఙ్గ్రహేణప్రవక్ష్యే॥

(౧౧) అ—రాజయోగమని, హఠయోగమనియు, నిత్యము తలచుచుండవలయుననియు, చెప్పుచున్నావు. ఇంత ముఖ్యముగనుండు వస్తుతత్వము బాగుగ తెలికొనవలయునని కోరిక కలుగుచున్నది.

కృ—ఆవస్తుతత్వము అందరికిని తెలియుము. వేదాంతవిచారము చేయవలయును. (౧౫ అధ్యా॥ ౧౫ శ్లో॥ వలె) ఆవస్తువును వేదమువలన తెలియవలయును. ౩ అధ్యాయములో చెప్పియుంటినికదా. ఆకామాదులను త్రోసివేయవలయును. ఇట్లు ఆశనువదలిన

వారు బ్రహ్మనుతలచినవారు బ్రహ్మచర్యమును చేయుదురు. లోకములవిషయములందు సుఖముండునటుల తలచెదరు. భగవంతుని నెరిగినవారు ఈసుఖమందు తృప్తిపడరు. ఆసుఖము అన్నిటికన్న యెక్కువైనదిగ నున్నది. అది తెలియదగినది పొందదగినదిగ నున్నది. ఇట్టి వస్తుతత్వము బాగుగ విచారించుటకు ఆయుస్సు చాలునా, బుద్ధిచాలునా. అందుచేత యీతత్వమును సంగ్రహముగ తెలిపెదను.

అ—ఇట్టి గొప్పవిషయము సులభముగ బోధపడదని యెంచెద.

కృ—ప్రవక్ష్యే=నీకు బోధపడునటుల బాగుగ చెప్పెదను.

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్యచ

మూర్ధ్న్యాధాయాత్మనఃప్రాణ మాస్థితో యోగధారణామ్॥ ౧౨

ఓ మి త్యేకాక్షరం బ్రహ్మ వ్యాహర న్మా మనుస్మరన్

యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాంగతిమ్॥ ౧౩

(౧౨,౧౩) కృ—మనుష్యులకు వెలుపలబోవుటకు ద్వారములుండునటుల, ఇంద్రియములు మనసుకు ద్వారములుగ నున్నవి. ఈద్వారములను మూసి (అనగా) ఇంద్రియములను వానికార్యములనుండి నిలిపి, హృదయమందు మనసును నిలిపి, దానిని శిరస్సునకుచేర్చి యోగమును దృఢముగనుంచుకొని, ఓం అనెడు బ్రహ్మమును స్మరించుచు నన్ను దలచుచు, ప్రాణము విడిచినటులయిన పరమప్రాప్యవస్తువును పొందనగును.

ద్వైతము, అద్వైతము—పరబ్రహ్మను పొందనగును.

విశిష్టాద్వైతము—ప్రకృతి బంధరహిత శుద్ధాత్మస్వరూపమును పొందనగును.

అనన్య చేతా స్సతతం యో మాం స్మరతి నిత్యశః

తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః॥ ౧౪

(౧౪) అ—ఇది బహుకష్టమయిన కార్యముగ నున్నదే. నిత్యమును యెటుల ధ్యానింపనగునో.

కృ—పార్థా ఎవడు నిత్యముగ, వేరు మనస్సులేక, అవిచ్ఛిన్నముగ నన్ను స్మరింపుచున్నాడో, నిత్యము ఉపాసింపుచున్న ఆయోగికే నేను సులభుడను.

అ—అంతిమ స్మరణకదా కావలయును. ప్రతిదినమేల ధ్యానింపవలయు.

కృ—నిత్యమును తలచుచుండినకదా అపుడు జ్ఞాపకమునకు వచ్చును. (ప్రతిదినమును చదువుచుండు బాలుడుమాత్రమే పరీక్షలయందు విషయమును జ్ఞాపకముంచుకొని వ్రాయగలిగియుండును. సంవత్సరముండగ నిపుడేల చదువవలయునని యెంచువానిగతి పరీక్షయందు యేమికాగలదు.)

మా ముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్

నాప్నువన్తి మహాత్మాన స్సంసిద్ధిం పరమాం గతాః॥ ౧౫

(౧౫) అ—ఇంత కష్టపడి మోక్షమును పొందినయెడల అచ్చట నెన్నిదినము లుండవలెను.

కృ—ఇంతశ్రమపడి వచ్చినవారిని మరల పొమ్మందునా. పునర్జన్మ మెత్తవలసిన ప్రమేయమే లేదు. దుఃఖమునకు కారణమయి అనిత్యమయిన జన్మము మరల రానేరాదు. అయితే శ్రమపడి ఆపదవిని సాధింపవలయును.

ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున
మా ముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే॥ ౧౬

(౧౬) అ—బ్రహ్మాదులు సామాన్యులుకారు గాన వారియొద్దకు పోయినను పునర్జన్మము లేదుకదా. ఇట్లు పునర్జన్మరాహిత్య మయినవియును, శాశ్వతమయినట్టివియు నగు స్థలము లెన్నిగలవో తెలుపుము.

కృ—బ్రహ్మలోకమువరకు గల యేలోకమునకు పోయినను పునర్జన్మ మెత్తవలసియుండును. నన్ను పొందిన పిమ్మటమాత్రము పునః జన్మము కలుగదు.

అ—సాపులకు అట్టిపదవికి పోవుటకు శక్తికలదా.

కృ—(ఈ ౧౬ శ్లో॥ న మాముపేత్యతు అనగా నన్ను పొందినటులయిన అని యొకయర్థము. లేక, మామ్=లక్ష్మిని, ఉపేత్యతు=ఆశ్రయించినటులయిన,అనగా తల్లియయిన లక్ష్మిని పురుషకారభూతురాలినిగ జేసికొనినయెడల భగవంతుడు ఆమెయొక్క పురుషకారము చేత మన తప్పులనుమన్నించి, తనస్థానమున నుంచుకొనునని యర్థము.)

సహస్రయుగపర్యన్త మహర్యద్బ్రహ్మణో విదుః
రాత్రిం యుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాః॥ ౧౭

(౧౭) అ—బ్రహ్మ సాధారణుడయినవాడనియు, నీవు హెచ్చైనవాడవనియు చెప్పుచున్నావే.

కృ—అవును. వారికి ఆయుఃప్రమాణమున్నది. నా కట్లులేదు. అహోరాత్రవిభాగములు తెలిసిన జనులు మన చతుర్యుగముల సహస్రము బ్రహ్మకు ఒక పగలనియు, అంతమాత్రకాలము అతని కొకరాత్రియనియు జెప్పెదరు.

అవ్యక్తా ద్వ్యక్తయ స్సర్వాః ప్రభవ న్త్యహరాగమే
రాత్ర్యాగమే ప్రలీయ న్తే తత్రై వావ్యక్తసంజ్ఞకే॥ ౧౮

(౧౮) అ—బ్రహ్మ తనదినమునందేమి చేయును.

కృ—పగలు ప్రారంభమున ప్రకృతిస్వరూపుడయిన బ్రహ్మనుండి లోకరూపములన్నియు నుత్పత్తియగుచున్నవి. బ్రహ్మకు రాత్రిప్రారంభమున ప్రకృతిరూపుడయిన యతని (బ్రహ్మ) యందే అన్నియు లయమును పొందుచున్నవి.

భూతగ్రామ స్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవ త్యహరాగమే॥ ౧౯

(౧౯) అ—బ్రహ్మకు రాత్రియయినపుడుకదా అన్నిటికిని అంతము కలుగుచున్నది. కనుక వేదాంతమును దెలిసికొనుటకేమి యవసరమును లేదని యెంచెదను. గీత నుపదేశించుటను నిలుపుము.

కృ—అవసరపడకుము. బాగుగ వినుము. పార్థా! అదే ప్రాణిసర్గము కర్మపరవశమయి పుట్టిపుట్టి నశించుచున్నది. రాత్రిప్రారంభమునందు నశించుటయు, దివసప్రారంభమున బుట్టుకయు గలుగుచున్నది. (అంగడివాడు పగలు అంగడిపెట్టి రాత్రి మూయుననినయెడల అచట పెట్టబడియుండు పదార్థములన్నియు రాత్రియగువరకు కప్పుకాక అచ్చటనే యుంచబడియుండునని యర్థముకాదుకద. అమ్మకపుపోవు సామానులు పోవుచుండగ, వేరు వస్తువులు వుంచబడునుకదా. అట్లే ప్రళయమువరకు ప్రాణులు అట్లెయుండక మరలమరల జన్మపరంపరల ననుభవించుచుందురు.)

అ—నేను జన్మముల నెత్తననినయెడల బ్రహ్మయేమి చేయగలడు.

కృ—అవశః=ఈసంగతిలో వానికేమియు స్వతంత్రములేదు.

పర స్తస్మాత్తు భావోఽన్యో వ్యక్తోఽవ్యక్తా త్సనాతనః
య స్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి॥ ౨౦
అవ్యక్తోఽక్షర ఇత్యుక్త స్త మాహుః పరమాం గతిమ్
యం ప్రాప్య ననివర్తన్తే తద్ధామ పరమం మమ॥ ౨౧

(౨౦, ౨౧) అ—సరి. ఇక నీసంగతి దెలుపుము.

ద్వైతాద్వైతము.

కృ—బ్రహ్మాదులకన్నను విలక్షణమయినవాడు, గొప్పవాడు, అనాదిపురుషుడు, పైవారికి యితరుడు, శరీరముపోయినను అతనికి నాశములేదు.

అ—కనబడడేల. కృ—గౌరవశాలియగుటచేత కనబడడు.

ఈ యధ్యా॥ ౧౩ శ్లో॥న దెల్పినవాడే యితడు. ఇతనియందు చేరినయెడల మరల రానక్కరయుండదు.

అ—వాడెవడు. కృ—నేనే అట్టివాడు.

విశిష్టాద్వైతము.

౨ అధ్యా॥ ౨౦ శ్లో॥వలె ఆత్మ నాశముకానివస్తువుగ నున్నది. ౨ అధ్యా॥ ౧౨ శ్లో॥ వలె పుట్టుచావులన్నియు ప్రకృతికేను. వాడు అవ్యక్తుడు, అక్షరుడు అని చెప్పబడుచున్నాడు. ఈ యధ్యాయము ౧౩ శ్లో॥న దెలిపియుంటినే వానిని (ప్రకృతి బంధరహిత శుద్ధాత్మను) పొందినను మరల రానక్కరలేదు.

అ — ఆత్మ అంతశ్రేష్ఠమయినదిగ నుండుటచేత నీవేమి యధికుడవు.

కృ — తద్ధామపరమంమమ = అదినాయ ఉత్కృష్టమయిన స్థానముగ నున్నది. (భగవంతునియొక్క అధికారములో నుండునది. ప్రకృతి, ప్రకృతిబద్ధాత్మ, తద్విముక్తాత్మ, ఈమూడు భగవంతుని నియమనస్థానములుగ నున్నవి. వీనిలో మిగుల అధికారము చెల్లించుస్థలము ప్రకృతి బంధరహిత శుద్ధాత్మ. ఇట్టి శుద్ధాత్మయయినను, భగవంతునికి అణగినదే యని యర్థము.)

పురుష స్స పరః పార్థ భక్త్యా లభ్య స్త్వనన్యయా
యస్యాన్తః స్థాని భూతాని యేన సర్వ మిదం తతమ్॥ ౨౨

(౨౨) అ — ౭, ౮ అధ్యా॥లను వినుటచేత భయమగుచున్నది. ఎట్టి గొప్పపదార్థములు సమర్పించి నిన్ను అర్చించవలసియుండునో కదా.

కృ — అవాప్త సమస్తకాముడనయియుండు నాకు మీవలన కావలసినదేమున్నది. నా సాధములబడిన నాకు కరుణగలుగును. మనఃపూర్వకమయిన భక్తియుండిన చాలును.

అ — ఇది సులభమయిన కార్యముగ నున్నదే.

కృ — వేరుప్రయోజనమును గోరరాదు సుమా.

అ — అట్లు చేయవలయును.

కృ — అన్నిటికి అధారమయి అంతర్యామియయి యుండువానిని పొందవలయు.

యత్ర కాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః
ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ॥ ౨౩

(౨౩) అ — ఇంద్రాదుల నారాధించి పునర్జన్మమెత్తువారు, నిన్నుపొంది మరల రానక్కరయుండనివారు, యీ యిరుతెగలవారు పోవలసినమార్గము ఒక్కటియేనా. భేదము కలదా.

కృ — ఆమార్గముల భేదమును చెప్పెదను.

అగ్ని ర్జ్యోతి రహ శ్శుక్ల ష్షణ్మాసా ఉత్తరాయణమ్
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః॥ ౨౪

(౨౪) అగ్ని, తేజస్సు, అహస్సు, శుక్లపక్షము, ఉత్తరాయణము, యీమార్గముగబోయిన బ్రహ్మవిదులైన జనులు బ్రహ్మమునే చేరుదురు. అది అర్చిరాదిమార్గము.

ధూమో రాత్రి స్తథా కృష్ణ ష్షణ్మాసా దక్షిణాయనమ్
తత్ర చాన్ద్రమసం జ్యోతి ర్యోగీ ప్రాప్య నివర్తతే॥ ౨౫

(౨౫) ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము, ఈమార్గముగ చంద్రతేజస్సును ఆశ్రయించు యోగి పునర్జన్మమును బొందుచున్నాడు. ఇది ధూమాదిమార్గమనబడును. కనుక మార్గమందును భేదముకలదు.

శుక్ల కృష్ణే గతీ హ్యేతే జగత శ్శాశ్వతే మతే
ఏకయా యా త్యనావృత్తి మన్యయా వర్తతే పునః॥ ౨౬

(౨౬) అ — ఏమి ఆర్భాటముగ చెప్పుచున్నావు.

కృ — ఈమార్గములు శాశ్వతములుగ నుండినవి. దీనిలో ఒకమార్గమున పోయినవాడు మరలపుట్టడు. మరియొకమార్గములో బోయినవాడు మరల పుట్టును. ఇట్లు అనేకదినములుగ జరుగుచున్నది.

నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన
తస్మా త్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున॥ ౨౭

(౨౭) అ — ఇదియు నొకయుపదేశమా.

కృ — ఈ రెండుమార్గములసంగతి తెలియవలసినదేను. ఇంద్రాదుల నారాధించుటచేత మరల జన్మముకలుగుననియు, ఆమార్గము పొగతోను, రాత్రి, చీకటితోను నిండియుండుటచేత కష్టమయిన మార్గముగాను నుండునదనియు తెలియవలయు. మరియొక మార్గము మంచిమార్గముగ నుండుటచేత నివృత్తికర్మచేసి మంచిమార్గమునబడి, సద్గతికి బోవలయునని తోచును. కాన మార్గములసంగతి జ్ఞాపకమం దుంచవలయును.

అ — నాకేమార్గము గతియగునో.

కృ — (ఈ ౨౭ శ్లో॥లో అర్జునాయని సంబోధించినందున నీవు పరమశుద్ధుడవు. అందుచేత నీవు మరల రానక్కరలేదని భావము.)

వేదేషు యజ్ఞేషు తపస్సుచైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా యోగీపరంస్థానముపైతిచాద్యమ్॥

(౨౮) అ — ఉపదేశము ముగిసినదా.

(అర్జునుడు గీతవినినది చాలునని యెంచి ముగిసినదియా యని యడుగగా, యింకను పదియధ్యాయములు నుపదేశింపవలసి యుండుటచేత, కృష్ణుడు అప్రశ్నమునకు బదులు చెప్పక, వేరువిధమున బల్కుచున్నాడు.)

కృ — ఈ గీతయందొక్కశ్లోకమును వినినయెడల నాల్గువేదములు అధ్యయనము చేసి అర్థవిచారము చేసిన నెంతఫలము కలుగునో (అత్యేతి) అంతకన్న నెక్కుడగు ఫలము కలుగును. యజ్ఞములు చేసినవారికంటెను, తపస్సులు దానములు చేయువారికంటెను నెక్కుడగు ఫలముగలదు. (తత్సర్వం) పైజెప్పబడిన పుణ్యకార్యములనన్నిటిని ఒక్కడే చేసిన నెంతపుణ్యమో అంతకన్న నెక్కువపుణ్యము గీతవలన కలుగును. ఐతే కేవలము

విన్నంతమాత్రమున కాదు. (విదిత్వా) దానిని తెలిసికొను నెడల అట్టి పుణ్యము కలుగును. కర్మ, జ్ఞాన, భక్తి, ధ్యానయోగియగును. మోక్షము కలుగును.

ద్వైతము, విశిష్టాద్వైతము — వైకుంఠము లభించును.

అద్వైతము — పరబ్రహ్మను పొందును. (పరబ్రహ్మములో లేనిది తోచుటచేత, మిథ్యాభూతమయిన సకల చరాచరములకు స్థానమయిన బ్రహ్మమును పొందును.)

ఈ యధ్యా॥ ౨౧ శ్లో॥ ననుసరించి, ద్వైతాద్వైతములం దీయధ్యాయము పరబ్రహ్మపరము.

విశిష్టాద్వైతమున ఆత్మపరము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే అక్షరపరబ్రహ్మయోగోనామ
అష్టమోఽధ్యాయః.

నవమోఽధ్యాయః.

రాజవిద్యారాజగుహ్యయోగః.

శ్రీభగవానువాచ.

ఇదంతు తే గుహ్యతమం ప్రవక్ష్యా మ్యనసూయవే
జ్ఞానవిజ్ఞానసహితం యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్॥ ౧

(౧) అ — ఈ అధ్యాయము కడపట నీవుచెప్పిన ఫలమును విని గీతమహిమ తెలిసికొంటిని. యథావకాశముగ గీతోపదేశము సేయుము.

కృ — నీకు పరమరహస్యమయిన జ్ఞానమును విజ్ఞానముతోడ చెప్పెదను.

ద్వైతము — పరోక్షజ్ఞానమును అపరోక్షజ్ఞానమును చెప్పెదను.

అద్వైతము — సర్వం వాసుదేవుడనెడి జ్ఞానమును అనుభవమును చెప్పెదను.

విశిష్టాద్వైతము — భక్తి, ఉపాసనా భేదములు చెప్పెదను.

అ — ఇంత గొప్పవిషయములను తెలిసికొనుటకు నే నర్హుడనా.

కృ — గుణము లన్నిటికంటెను అసూయ మిగుల చెడ్డది. నీకు ఆదుర్గుణము లేదు. అందుచేత నీవీసంగతి తెలియ నర్హుడవేను.

(ఈ శ్లో॥న (తు) ప్రయోగముచేత నీవిదివరలో వినినట్టి రహస్యము కాదు. ౨ అధ్యా॥ ౫౦ శ్లో॥వలె శుభాశుభ రూపములైన సంసారసంబంధమునుండి విడుదలబడుదువని

భావము.)(పుణ్యపాపములనదలిననే మోక్షమునకుపోవనగుననిముండకోపనిషద్వాక్యము.)

రాజవిద్యా రాజగుహ్యం పవిత్ర మిద ముత్తమమ్
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తు మ వ్యయమ్॥ ౨

(౨) కృ — ఇది విద్యలకు రాజు, లేక, రాజార్హమైన విద్య. రహస్యములకు రాజు. లేక, రాజార్హమైన రహస్యము.

విశిష్టాద్వైతము — (ఈ విద్య రాజులకే యర్హమయినదా యనిన అట్లు కాదు. అనేక కార్యములు చేయవలసినవారై యుండుట రాజుల మనసు విశాలముగ నుండును. వారియట్లు విశాలమనసు గలవారికి యీవిద్య యర్హము. జ్ఞాపకశక్తి గ్రహణశక్తి లేనివారికిది ప్రయోజనపడదు.) దీని వినిన, పఠించిన తెలిసిన శ్రేష్ఠము. ౪ అధ్యా॥ ౩౦ శ్లో॥వలె, అసమానమయిన జ్ఞానమిది. ఉత్తమ పవిత్రము=గంగాదులు పాపమునుమాత్రము పోగొట్టజాలియుండును. ఇది మోక్ష ప్రతిబంధకములయిన పుణ్యపాపములను రెంటిని పోగొడును. గీతాశ్రవణము ప్రత్యక్షావగమమైనది.

ద్వైతము — ఒక్కొక్క యింద్రియమునకును నియామకుడు, ప్రవర్తకుడుగ నుండు భగవంతుని తెలిసికొనవచ్చును. బ్రహ్మజ్ఞాన సాధనము.

అద్వైతము. అ — జ్ఞానమెట్లుండును. కన్నుల కగపడునా.

కృ — ప్రత్యక్షావగమం=నలుపు, తెలుపు తెలియునటుల సుఖదుఃఖములు తెలియునా.

అ — సుఖదుఃఖములు తెలియుచునే యుండును.

కృ — అట్లే నేను కొంతజ్ఞానినని తెలియుచుండును.

విశిష్టాద్వైతము — గీతచేత తెలియదగిన భగవంతుడు ప్రత్యక్షమగును.

అ — ఇంత గొప్పవిషయము తెలిసికొనుటకు నేను అధికారినేనా.

కృ — దానియందు ప్రవర్తించినయెడల సులభము. శాశ్వతసుఖ మిచ్చును.

అశ్రద్ధధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని॥ ౩

(౩) అ — ఈవిషయమును వినియును శ్రద్ధకలుగకుండిన నేమిగతి.

కృ — వాడు నాశమైపోవును. ధర్మరూపమైన దీనిలో శ్రద్ధలేనివారునన్ను చేరరు.

అ — ఏ మగుదురు.

కృ — మృత్యురూపమయిన సంసారమున సదా పరిభ్రమింతురు. మోక్షమునకుబోవ అసమర్థు లగుదురు. గీతను నమ్మనియట్టివారు పైకెక్కినను క్రిందపడిపోదురు.

మయా తత మిదం సర్వం జగదవ్యక్తమూర్తినా
మత్స్థాని సర్వభూతాని నచాహం తే ష్వవస్థితః॥ ౪

(౪) అ—శ్రద్ధతో నాలకించెదను ఉపదేశింపుము.

కృ—౭ అధ్యా॥ ౪ శ్లో॥ లో గొప్పదియగు ప్రకృతి నాయధీనమని చెప్పియుంటినిగదా. ఆప్రకృతిచేత శరీరములను సృజించుటయే కాదు. అన్నిటియందును ప్రవేశించి యున్నాను.

అ—అన్నిటిలోనున్నయెడల నీవు కానబడవే.

కృ—అవ్యక్తమూర్తినయి యున్నాను. (మనము సాధారణముగ కనబడకున్నను కొన్నిచోటులందు పిశాచములున్నవని తలంతుము. సర్వశక్తుడగు భగవంతుని కట్టిశక్తిలేదని మనము యెంచరాదు.)

అ—నీవన్నిట నట్లేల కూర్చుండియున్నావు.

కృ—వాని క్షేమార్థ మున్నాను. వానికి నేనాధారముగ నున్నాను. నాకవి యాధారముగ నుండవు.

నచ మత్‌స్థాని భూతాని పశ్య మే యోగ మైశ్వరమ్
భూతభృన్నచ భూతస్థో మమాత్మా భూతభావనః॥ ౫

(౫) అ—నీవన్నిటిని భరించుచుండు పక్షమున అశుద్ధవస్తువులస్పర్శ నీకుగలుగునే.

కృ—అవి నామీద నుండవు.

అ—పూర్వశ్లోకమున నాయందున్నవని చెప్పి యిపుడు లేదనుచున్నావే. దృఢమయిన యొకమాట చెప్పుము.

కృ—నేను వాని స్పర్శలేక అంతరాత్మనై యున్నాను.

అ—యుక్తిగ జెప్పితివి. అది సులభమయిన పనియా.

కృ—నేను ఈశ్వరుడ నగుటచేత నా కదిసాధ్యము.

ద్వైతము—నాశరీరము అన్నిటిని సృజించును.

అద్వైతము—నాస్వరూపము అన్నిటిని సృజించును.

విశిష్టాద్వైతము—నాసంకల్పము అన్నిటిని సృజించుచున్నది

యథాఽఽకాశస్థితో నిత్యం వాయు స్సర్వత్రగో మహాన్
తథా సర్వాణి భూతాని మత్‌స్థానీ త్యుపధారయ॥ ౬

(౬) అ—నీమాటచేత నాకేమియును సమాధానము కలుగలేదు.

ద్వైతాద్వైతము: కృ—ఆకాశము అంతటనుండినను వాయువును అంటనట్లు నేను సర్వత్ర యుండినను భూతములస్పర్శ లేకయున్నాను.

విశిష్టాద్వైతము—ఆకాశమందున్న సర్వవ్యాప్తమయిన మహావాయువువలె అన్నియు నాయందున్నవని నిశ్చయింపుము.

(కృష్ణుడు ౭ అధ్యా॥లో సృష్టిస్థితిలయములు చెప్పెను. ఇపుడు అంతఃప్రవేశము చెప్పెను. ౭ అధ్యా॥ ౭ శ్లో॥లో అన్నిట నున్నానని చెప్పి మరల నీయధ్యాయమున నా సంగతి నేల చెప్పెననిన ఆయర్థమును బలపరచుటకేను.)

సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్
కల్పక్షయే పున స్తాని కల్పాదౌ విసృజా మ్యహమ్॥ ౭

(౭) అ—అంతఃప్రవేశము నీపనిగ నున్నది. సృష్టించుటకు యితరు లెవరయిన నున్నారా.

కృ—ప్రకృతికి నేను లయకర్తను. అ—లయము పొందించిన నెట్లు?

కృ—మరల సృజించెదను.

ప్రకృతిం స్వా మవష్టభ్య విసృజామి పునఃపునః
భూతగ్రామ మిమం కృత్స్న మవశం ప్రకృతేర్వశాత్॥ ౮

(౮) అ—సృష్టిస్థితిలయములను నీవు ఆధారమయినయెడల దేని యాధారమున సృజించెదవు.

కృ—౭ అధ్యా॥ ౭ శ్లో॥లో అన్నిటి కాధారము నే నంటిని గదా.

అ—పైసంగతి దృఢపరచుటకు మరలచెప్పినట్లే సృష్టిసంగతియు మరల చెప్పలేదుకదా యని యడిగితిని.

ద్వైతము. కృ—ప్రకృతిని కారణముగ చేసికొని సృజింతును.

అద్వైతము—ప్రకృతిని ఆశ్రయించి సృజింతును.

విశిష్టాద్వైతము—ప్రకృతిని మార్చి అనేకవిధములుగ బుట్టింతును.

అ—ఎన్నిమారులు. కృ—అనేకపర్యాయములు.

అ—అన్నిప్రాణులనా. కృ—అవును, సమస్తప్రాణులను.

అ—ఆప్రాణులు చెప్పినట్లు నడువకుండిన నేమిచేయుదువు.

కృ—వానికేమి స్వాతంత్ర్యము గలదు.

అ—ఏమి యన్యాయము. వానికి అంత అస్వాతంత్ర్యమని నీ యిష్టప్రకారము దయలేక ప్రవర్తించెదవా.

కృ—జన్మము వారివారి ప్రకృతివశమయి యున్నది. నే నేమి సేయగలను.

అ—ప్రకృతి యెవరిది. కృ—నాయది.

నచ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు॥ ౯

(౯) అ—దానిని సరిగా వర్తింప నాజ్ఞాపింపరాదా. విషమసృష్టి నీకు దోషము కల్గింపదా.

కృ—నేను ఉదాసీనుడను. విషమసృష్టి నన్నేమియు బాధింపజాలదు.

అ—నీవు ఉదాసీనుడవయితివేని కార్యము లెట్లు జరుగును.

కృ—ఉదాసీనునివలె నున్నాను. అందుచేత కర్మఫలములందు నాకిచ్ఛయుండదు. వారివారి పాపపుణ్యముల కనుగుణ్యముగ సృష్టినడచునని యూరకుందును. ఈ సంగతి ౪ అధ్యా॥ ౧౪ శ్లో॥న చెప్పితిని. దాని వివరణముగ మరల చెప్పితిని. (జడ్జి నేరస్థుని దండించినను అందుచేత నతనికేమియు పాపముండనటుల, కర్మానుగుణ్యముగ దండించునట్టి భగవంతునికి కర్మలవలని బాధయుండదు.)

మయాధ్యక్షేణ ప్రకృతి స్సూయతే సచరాచరమ్
హేతునాఽనేన కౌన్తేయ జగద్విపరివర్తతే॥ ౧౦

(౧౦) అ—అటులయిన జగత్కార్యము లెట్లు జరుగగలవు.

కృ—శాస్త్రము ననుసరించి. అ—నీవు చెప్పినటుల నడచునా.

ద్వైతము. కృ—భగవంతుడు అధ్యక్షుడయి యుండుటచేత నడుచును.

అద్వైతము—స్కాంతము తన సన్నిధానమున నుండుదాని నీడ్చునటుల నాసన్నిధానమాత్రమున నడుచును.

విశిష్టాద్వైతము—అయాపూర్వకర్మలు నాకు సాక్షాత్తుగ దెలిసియుండునుగాన ప్రకృతిని అనుసరించుదును. పైచెప్పినటుల నడచుచుండును. (అహోరాత్రములట్లు, కృష్ణపక్ష, శుక్లపక్షము లట్లు జగత్తు సృష్టిసంహారములు జరుగుచుండును.)

అవజానన్తి మాం మూఢా మానుషీం తను మాశ్రితమ్
పరం భావ మజానన్తో మమ భూతమహేశ్వరమ్॥ ౧౧

(౧౧) అ—నీమహిమలను వినుటచేత నీవు మిగుల గొనియాడదగినవాడవని తోచుచున్నది. ఇంతగొప్పవాడవయి యుండియు నిన్నులోకులు దూషించుచున్నారేల.

ద్వైతాద్వైతము. కృ—నీవు వారిలో చేరవలదు. నాగొప్పతనము వారెరుగరు. నేను గరుడవాహనారూఢుడనయి వచ్చియుండినయెడల భయభక్తులు చూపుదురు. నేను మనుష్యశరీరముతో నుండుటచేత వారు నన్నెరుగజాలరు. నాపరంభావ మెరిగిన నారదాదులు నన్ను దూషింపలేరు కద.

విశిష్టాద్వైతము.

నేను ఉపనిషత్తులలో జెప్పబడినట్లుండలేను. నేను భూతమహేశ్వరుడను. సౌలభ్యము చూపుటకై యీలోకమున అవతరించితిని. లోకోద్ధారణార్థము నేనుచేయు లీలలను దెలియక తిట్టువారు మూఢులేను. (గొప్పవారు కొలదివారితో కలసిమెలసి యుండుటచేత వారికి గౌరవము హెచ్చునుగాని తగ్గదుకదా. గవర్నరు 3వ క్లాస్ బండిలో పోయినను వారికి గౌరవము హెచ్చునే కాని తగ్గదని శ్రీమాన్ లక్ష్మణాచార్యులవారు చెప్పువారుకదా. ఆపని గవర్నరుగారగు శ్రీకార్మైకెల్ ప్రభువుగారు చేసిచూపిరి. వారిసౌలభ్యమునకు అందరు మెచ్చుకొనుచున్నారు కద. ఇట్లే శ్రీహరి మానుషదేహమునను ఉండినను, వారితత్వము తెలిసినవారు వారినారాధింతురు. మహిమ తెలియనిమూఢులు దూషింతురు.)

మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః
రాక్షసీ మాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః॥ ౧౨

(౧౨) అట్లు తూలనాడువారి మనోరథము తీరదు. వారు చేయు కర్మమునకు ఫలముండదు. వారికి జ్ఞానము కలుగదు. అచేతనములను వారికిని భేదమే లేదు. జన్మచే మనుష్యులయియుండియు వారు రాక్షసస్వభావము గలవారు.

మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతి మాశ్రితాః
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్॥ ౧౩

(౧౩) అ—నిన్నుదూషించువారు మూఢులని యెట్లు చెప్పవచ్చును. నీయందును తప్పులుండునేమో.

కృ—నావిషయమున తప్పులను పాటించి తిట్టువారు మూఢులేను. ఏలయనిన మరికొందరు సనకాదులు నారదాదులు నన్ను స్తోత్రములు చేయుచున్నారు కదా.

అ—అట్లున్నారా.

కృ—ఉన్నారు. వేరు మనసులేక నేనే యన్నిటికిని కర్తయని తెలిసి భజింతురు. వారు మహాత్ములు.

సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే॥ ౧౪

(౧౪) అ—భజించు టెట్లు.

కృ—దృఢవ్రతులగువారు సర్వకాలము నన్నే కీర్తనముచేయుచు, (నన్ను ఉపాసించుటకు) ప్రయత్నపడుచు, భక్తితో నన్ను నమస్కరించుచు, నాతో నిత్యసంబంధమును కోరినవారయి ఉపాసనచేయుదురు. (వీణాదివాద్యములతో నన్ను భజింతురు. వారు నారదాదులు మొదలగువారు.)

జ్ఞానయజ్ఞేనచాప్యన్యే యజన్తో మాముపాసతే
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్॥ ౧౫

(౧౫) అ—అటులయిన ఆడి, పాడి భజించువారేనా భజనపరులు. కొందరు ఏమియు కదలకయుండి భజింపరుకే. వారి సంగతి యేమి.

కృ—అది అంతకు పైస్థితి.

విశిష్టాద్వైతము—నేను విశ్వతోముఖుడను, వేరువేరు పదార్థములలో నున్నా ను. భేదములుండినను నేనొక్కడనే అని యెరిగిన మరికొందరు మహాత్ములు జ్ఞానమను యజ్ఞము చేయుచు నన్ను ఉపాసనచేయుదురు.

అద్వైతము—ఉత్తములు పరబ్రహ్మ మొక్కటియనియు, మధ్యములు తానొక డు స్వామియొకడు అని రెండుగను, అధములు సూర్యుడు చంద్రుడు మొదలగు బహు రూపములుగ నున్నాడని ఉపాసింతురు.

ద్వైతము—అంతట నొక్కడే నారాయణుడున్నాడని, అతడు అన్నిటికం టెను విలక్షణుడు అనియు, వ్యూహావతారములుగను ఉపాసింతురు.

అహం క్రతు రహం యజ్ఞః స్వధాహ మహ మౌషధమ్
మంత్రోఽహ మహమే వాజ్య మహ మగ్ని రహం హుతమ్॥
పితాఽహ మస్య జగతో మాతా ధాతా పితామహః
వేద్యం పవిత్ర మోఙ్కార ఋక్సామయజు రేవచ॥ ౧౭
గతి ర్భర్తా ప్రభు స్సాక్షీ నివాస శ్శరణం సుహృత్॥
ప్రభవః ప్రళయః స్థానం నిధానం బీజ మవ్యయమ్॥ ౧౮

(౧౬ మొ ౧౮ వరకు) అ—అన్నిటిలో నున్నావా.

కృ—పలుమారడుగకుము. నేనే యజ్ఞము, నేనే మహాయజ్ఞము, నేనే స్వధ (పితరుల కియ్యదగిన ద్రవ్యము), నేనే ఔషధము (అనగా దేవతల కియ్యదగిన హవి స్సు), నేనే మంత్రము, నేనే ఆజ్యము, నేనే అగ్ని, నేనే హోమము.

క్రతువుకు యజ్ఞమునకు భేదమేమనిన,

ద్వైతము—భార్యతోడ సంకల్పముచేసి చేయునది యజ్ఞము. మంత్రముచెప్పి హవిస్సుయిచ్చుట క్రతువు.

అద్వైతము—శ్రుతి, స్మృతులలో దెలుపబడినవి.

విశిష్టాద్వైతము—క్రతువు పెద్దది. యజ్ఞము చిన్నది. (యిండ్లలో జేయునది.)

ఈ లోకమునకు తండ్రి నేను, తల్లి నేను, పితామహుడను నేను, సృష్టికర్తను నేను, వేదవేద్యమయిన పరమపావనము నేను, ఓంకారము నేను, ఋక్సామయజుర్వేదములు నేను, (తల్లిదండ్రి మొదలగువారు నేనని భగవంతుడు చెప్పుటచేత సర్వవిధబంధువుల కార్యమును భగవంతుడు చేయుచున్నాడని భావము.)

ఆశ్రయింపవలసిన స్థానము నేను, ధరించువాడను నేను, పరిపాలించువాడను నేను, చూచువాడను నేను, వాసస్థానము నేను, శరణము నేను, మిత్రుడు నేను, ఉత్పత్తిలయస్థా

నము నేను, నిధానము నేను, నాశములేని విత్తనము నేను. (ఒకడు భరించువాడయినను అధికారము లేకుండినయెడల ఆశ్రయించువారి కోర్కెల దీర్పజాలకుండును. స్వామి (భరించు) భర్తయేకాక సకలాధికారముగల ప్రభువుగను నున్నాడు. ఒకడు అధికార ముగల ప్రభువయి యుండినను ఆశ్రితులకు సంభవింపనున్న ఆపద తెలిసిననే కాపాడగ లిగియుండును. లేకున్న గాపాడజాలడు. స్వామి యధికారముగల ప్రభువే కాదు. సా క్షిగను=సకలసంగతులను చూచువాడుగను నున్నాడు. నివాసం=లెనయొద్దనుంచుకొని రక్షించువాడుగను నున్నాడు. శరణం=ఆపదవచ్చినపుడు రక్షించును.సుహృత్=ప్రత్యు పకారము కోరక ఉపకారముచేయువాడు, సృష్టి, లయము, కాపాడువాడు.)

విశిష్టాద్వైతము—ప్రభవః ప్రళయః స్థానం=పుట్టుగిట్టుస్థలము భగవంతుడే. స్థా నం=లెత్కాలములోను, నిధానం=వెనుకటికి. కడుపులో నుంచుకొని పుట్టించువాడు.

అ—అన్ని లయమయిన పిదప మరలసృష్టి యెట్లుజరుగును.

కృ—అన్నిటికి బీజము నేను, అన్నిట నున్నాను.

అ—నీకేమయినను ఆపదసంభవించిన నెట్లు.

కృ—అవ్యయం=నేను నాశములేనివాడను, నాకు ఆపద సంభవించదు.

తపా మ్యహ మహం వర్షం నిగృహ్ణా మ్యుత్సృజామిచ
అమృతంచైవ మృత్యుశ్చ సదస చ్చాహ మర్జున॥ ౧౯

(౧౯) అ—నేను నేనని చెప్పుచున్నావే, సూర్యుడేమి చేయుచున్నాడా!

కృ—ఆసూర్యుడు నేను. అ—తపింపజేయుదువే.

కృ—వర్షమును కురిపించుచున్నాను. అ—ఊరుమునిగిన నెట్లు.

కృ—సమయమునకు దగినటుల వర్షమును గురిపింతును. నేను అమృతము=మో క్షసాధనము, జీవసాధనము, మృత్యువు, యముడు, వీనికి నేను కర్త. (సదసత్ అనగా)

ద్వైతము—కార్యకారణముగ నున్నాను.

అద్వైతము—ఎవరికేదియున్నదో యదిపరమాత్మ. ఎదిలేదో అదియు పరమాత్మ.

విశిష్టాద్వైతము—ఉండునది లేనిది రాబోవునది పరమాత్మయే.

త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం
ప్రార్థయన్తే। తే పుణ్య మాసాద్య సురేన్ద్రలోక మశ్నన్తి ది
వ్యాన్ దివి దేవభోగాన్॥ ౨౦

(౨౦) అ—అన్ని నీవయినయెడల దేవతల నారాధించరాదా.

కృ—౪ అధ్యా॥ ౨౦ శ్లో॥ మొ॥ ౮ శ్లో॥లచేత శరీరమునకు చేసిన యుపచారము ద్వారా శరీరికి సంతోషము కలుగునని, దేవతల నారాధించిన నాకు చేరునంటినే,

అయితే ఫలము కోరరాదు. అట్లు దేవతల నారాధించిన స్వర్గమునుపొంది విలక్షణ సుఖమును అనుభవింపనగును.

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం
విశన్తి । ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకా
మా లభన్తే॥ ౨౧

(౨౧) అ—ఆ యనుభవములతో చిరకాలమట్లే యుందురా.

కృ—ఆసుఖము శాశ్వతమైనది కాదు. మూడు వేదముల ననుసరించి కర్మఫలము కోరినవారికి యీగతికలుగును. నన్నారాధించినను ప్రవృత్తికర్మ చేయువారికి జన్మముకలదు.

అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥ ౨౨

(౨౨) అ—౭ అధ్యా॥ ౨౩ శ్లో॥లో చెప్పినటుల నిన్నారాధించిన నేమికల్గును.

కృ—ప్రయోజనాంతరములను కోరక, నన్నే ధ్యానింపుచు, ఉపాసనము చేయువారలో, నాయందు నిత్యసంబంధమును కోరిన యట్టివారికి నాప్రాప్తి యనెడి యోగమును, పునర్జన్మనివృత్తి యనెడి క్షేమమును, నేనే యిచ్చుచున్నాను.

ద్వైతము—ఇతరులను భగవంతునికి సమమని భావింపరాదు.

అద్వైతము—నేనే వాసుదేవుడనని యుండవలెను.

విశిష్టాద్వైతము—వేరొక ప్రయోజనముండరాదు. నిత్యము ప్రత్యుత్పింపుచుండవలయు. ఇట్లు భజించిననే మోక్షమిత్తును (యోగము = లేనిదిచ్చుట, క్షేమము = కలదానిని రక్షించుట) నాభక్తుల కిపనులు చేయుటకు నేను శిరసావహింతును. (తన్నునమ్మిన కుచేలునికి ఐశ్వర్యమును అతనియొద్ద నిచ్చిపంపక, తనప్రతిజ్ఞ చెల్లించుటకై ఆభారమును తానే వహించెనో యనునటుల హరియతనియింట సకలసంపదలను నింపించెను.)

యేఽప్యన్యదేవతా భక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్॥ ౨౩

(౨౩) అ—ఇంద్రాదుల నారాధించువారు పునర్జన్మమెత్తుదురని నీవు చెప్పిన మాట అంత సరియయినదిగ నుండలేదు. వారిని నారాధించువారికి మాత్ర మేల మోక్షము కలుగదు.

కృ—అది నాయారాధన కాదు.

అ—ఈయధ్యా॥లో "అహంక్రతు రహంయజ్ఞః" అని సర్వము నీవేయని చెప్పితివే. ఇంద్రాదుల నారాధించిన నీకు చేరుచుండలేదా.

కృ—ఇంద్రాదుల నారాధించినను ఆపూజ నాకే ముట్టుచున్నవి. అయినను అది విధిపూర్వకమైన పూజకాదు. (అనగా వారికి జ్ఞానములేదని భావము.)

అహంహి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే॥ ౨౪

(౨౪) అ—అదెట్లు విధిపూర్వకము కాకపోవును.

కృ—అన్ని యజ్ఞములకు భోక్తనేను, ఫలదాతయు నేనే. ఈ సంగతి వారికి తెలియదు. ఇట్లు తెలిసి పూజించువారికె మోక్షము నిత్తును.

యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్॥

(౨౫) అ—దేవతల నారాధించువారేమగుదురు.

కృ—౭ అధ్యా॥ ౨౩ శ్లో॥ వలె, ఎవరిని నారాధించినవారు వారిని చేరుదురు. నన్నారాధించిన నన్ను పొందుదురు. (మామపి=అనుటచేత నాయొద్దవచ్చినవారు మోక్షసుఖమును అనుభవించుటయేకాక, వారుకోరినచో స్వర్గాది లోకములకుబోయి యచటి సుఖములనుసహా అనుభవింప గలుగుదురు.)

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః॥ ౨౬

(౨౬) అ—నీ విలక్షణుడవగుటచే నిన్నే విధముగ నారాధింపవలయునో, నీకేమి మహాగొప్పగ సమర్పింపవలసియుండునో యని భయమగుచున్నది.

కృ—భయపడకుము. నేను పరమసులభుడను. మీశక్తికి దగినదేమి యిచ్చినను తృప్తితో గైకొందును.

ఒక పత్రమునుగాని, ఒక పుష్పమునుగాని, ఒకఫలమును గాని, ఉద్ధరిణెడు జలమునుగాని, యిచ్చినను చాలును.

అ—ఎంత స్వల్పవస్తువుతో నయినను తృప్తిపడుదువా. కృ—అవును.

అ—అది నీకెట్లు చాలియుండును.

కృ—అవాప్తసమస్త కాముడను. శుద్ధమైనమనసుతో మాత్రము సమర్పించవలయును. (౧) ద్రౌపదియొద్ద ఆమె భుజించుటకుమున్ను యెందరికయినను భోజనముతయారుచేయగలిగిన పాత్రమొకటియుండెను. దుర్యోధనుని ప్రేరణచేత దూర్వాసుడు పాండవులను శపించుటకయి ద్రౌపది భుజించినపిమ్మట అనేకఋషులతోడ వచ్చెను. ఆకలితో నున్న వీరి నెట్లు ఆరాధింతునని ద్రౌపది దుఃఖించగా, శ్రీకృష్ణుడీసంగతి తెలిసి

ఆచటికివచ్చి ఆకలిగనున్నదనియు ఏమయిన నిమ్మనియు నడిగెను. ఆమె యేమియులే దనిచెప్ప కృష్ణుడు వంటపాత్రమున చూడుమని చెప్పెను. ఆమె [illegible]ను తోమినపాత్ర లో అంటుండదనియెంచి అయినను యట్లేచూచిన నందొక అవిసియాకుముక్క దొర కెను. అదియు కృష్ణునిమాయ యని తెలిసి, ఆయాకు నామె కృష్ణునకుయిచ్చెను. కృష్ణుడు దానిని నోటవేసికొనగనే దూర్వాసాదుల పొట్టలు పగులునటు లాయాసముపుట్టి వీరిని భంగపరచుటకయివచ్చి తామే భంగపడి పోయిరి. ఈకథయే కృష్ణుడొక పత్రముచేత తృప్తుడగుటకు ఉదాహరణము. (౨) గజేంద్రుడు కొలనునందు తామరపుష్పము గని పూర్వజ్ఞానముచేత నాపుష్పమును హరికి సమర్పింపగోరి మకరముచేత పీడింపబడుచుండి నను ఆపుష్పమును మాత్రము విడువక దానిని గైకొని పొమ్మని హరి ననేక విధముల బ్రార్థింప నాతడేతెంచి, మకరమునుజంపి, గజేంద్రుని రక్షించెను. (౩) శబరి శ్రీరాముని యందు గల భక్తిచేత పండ్లనుకొరికి రుచిచూచి మంచిపండ్లను జేర్పరచియుంచగా నతిప్రీతితో రాముడాఫలముల భుజించెను. (౪) రంతిదేవుడు తాను కలిగియుండిన సమస్త ఐశ్వర్యమును దానముచేసి పోగొట్టుకొని ౪౮ దినములు నిరాహారుడయియుండి, జలమును పానముచేయ సిద్ధుడయియుండగ, హరి మాదురూపమున వచ్చి ఆకలి యని మొరబెట్టగ, నతిథి ప్రాణమును గాపాడుట శ్రేష్ఠతరమనియెంచి, ఆజలమును ఆరాజు హరికి సమర్పించెను. అందున హరి ప్రీతుడాయెను. ఈ యుదాహరణములచేత నేవస్తు వైనను భక్తితో సమర్పించిన హరికెంతో ప్రీతికలుగునని తెలియుచున్నది.

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్॥ ౨౭

(౨౭) అ — ఇంతమాత్రము సహా సమర్పించుటకు శక్తిలేకున్న నెట్లు.

కృ — అపుడు నీవేమి చేయుదువు.

అ — నేనెవ్వరినయినను యాచించియయినను పొట్టబోసికొని బ్రదుకుదును.

కృ — అద్దానినే నాకర్పణము చేయుము. నీవు చేయునదేదో, భుజించునదేదో, హోమము చేయునదేదో, దానముచేయునదేదో, తపము గావించుటయేదో వాని నన్నిటిని నాకర్పణము చేయుము.

శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబన్ధనైః
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి॥ ౨౮

(౨౮) అ — అన్నికార్యములుచేసి కృష్ణార్పణమనిన నదియు నీముఖోల్లాసహేతువగునా.

కృ — అట్లు అర్పణముచేసి కర్మముచేసి, భగవదారాధనముచేసి శుభాశుభరూపములగు కర్మములనుండి విడిపోవుదురు.

అ — ఎప్పటికి పోవుదురు. కృ — మాయూరికి వత్తురు.

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి నప్రియః
యే భజన్తితు మాం భక్త్యా మయి తే తేషుచాప్యహమ్॥ ౨౯

(౨౯) అ—నీ విధము తెలిపినవంతయు బ్రాహ్మణులనుగూర్చియా, లేక యి ది క్షత్రియులకుగూడ అన్వయించునా.

కృ—నాకాభేదము లేవియును లేవు. నాకు భక్తియే ప్రధానము. నాకు యొవని యందును ద్వేషముగాని లేక ప్రీతిగాని లేదు.

అ—అందరును సములేనా. కృ—అవును.

అ—అటులయిన అందరికి మోక్ష మీయనందుకు కారణమేమి.

కృ—ఆశ్రయించినవారియందు భేదము చూడను. నన్ను భజించువారు నాయం దున్నారు. నేను వారియం దున్నాను.

అ—అపుడు ఆశ్రయింపనివారియందు నీకు దయ లేకపోవుటచేత నీవు సర్వస ము డెట్లగుదువు.

కృ—(కల్పవృక్షము తన్నాశ్రయించువారికోర్కెలనిచ్చును. కోరనివానిదేగద తప్పు. అగ్ని తన్నుసమీపించినవారి చలిపోగొట్టును. అట్లు అగ్నిని సమీపించియుండనివా నిదే తప్పుగాని యగ్నిదేవుని దేమున్నది.) శరణుచొచ్చినవాని కులదోషములపాటించను.

అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్
సాధురేవ స మన్తవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః॥ ౩౦

(౩౦) అ—శరణుచొచ్చినపిమ్మట యెల్లవారును నీకు భేదములేనివారుగనుండు నటులైతే, భక్తికి అంతశక్తియున్నదా. భక్తిసేయువాడు దురాచారుడుగ నుండిన నెట్లు?

కృ—ఇతరప్రయోజనమును కోరక నన్ను భజించువాడు ఆచారహీనుడయినను వాని సాధువనియే తలంపవలయు.

అ—వానికి నమస్కరించి సత్కరింపనగునా.

కృ—వాని మనోనిశ్చయము బాగుగ నున్నది. జ్ఞానమే ముఖ్యము.

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి
కౌన్తేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి॥ ౩౧

(౩౧) అ—ఇక నీగీత వ్యర్థమేను. నీవు ౨, ౩, ౪, ౫ అధ్యాయములలో చెప్పిన కర్మయోగమంతయు నిక పాడగును.

కృ—నాకాయోచన లేకయుండునా. కర్మము చెడిపోవుటవలన నాకు కద దుఃఖముకలుగును. మొదట వారట్లు అనాచారముతో చేయుటకే వారికి అనుమతి నీయ వలయును. అట్లు కర్మ నారంభముచేయగా నతి శీఘ్రకాలమున సదాచారమునకు వచ్చె దరు. శాశ్వతసుఖము కలుగును.

అ—వాని కట్టి బుద్ధికలుగునా. కృ—నన్ను తలచువాడు చెడునా.

అ—ఈసంగతి నెవరికయినను చెప్పవచ్చునా.

కృ — నాభక్తులుచెడరని నీవుప్రతిజ్ఞచేయవచ్చును. అ — నీవేప్రతిజ్ఞ చేయరాదా.

కృ — నాప్రతిజ్ఞకన్నను నీప్రతిజ్ఞ శ్రేష్ఠతరము. ఏలననిన భక్తులకయి నేను చేసి యుండుప్రతిజ్ఞ సహిత మొకప్పుడు తప్పును. నీప్రతిజ్ఞకు గౌరవము అధికము.

మాంహి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః

స్త్రియో వైశ్యా స్తథాశూద్రా స్తేఽపి యాన్తి పరాంగతిమ్॥ ౩౨

(౩౨) స్త్రీలు, వైశ్యులు, శూద్రులు, చండాలురయినను నన్ను నమ్మియుండు వారు పరమపదము చేరుదురు. (పురుషులకేకాక స్త్రీలకును గీతోపదేశము చేయబడినదని తెలుపుటకయి స్వామి ఈ శ్లో॥లో స్త్రీప్రశంసచేసిరి.)

కిం పున ర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్ష యస్తథా

అనిత్య మసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మామ్॥ ౩౩

(౩౩) ఇట్లు వీరికే సద్గతి కలుగుచుండగ, నిక పుణ్యజన్మముగల బ్రాహ్మణులు రాజులు భక్తికలిగి నన్నాశ్రయించుటకు చెప్పవలయునా.

అ — అటులయిన నేమిచేయ నాజ్ఞాపించెదవు.

కృ — సకలవిధ శ్రేయోమూలమయిన శరీరమును పొందినందున,నన్ను భజింపుము.

అ — అంమన కిపుడేమి యవసరము. కృ — శరీర మనిత్యము.

అ — సుఖము ననుభవించుటకుగద పుట్టినది.

కృ — సుఖమెక్కడిది. దుఃఖమునుజూచి సుఖమని భ్రమించియున్నారు. లవ లేశ సుఖమయినను లేదు. ఈసౌఖ్యములన్నియు మెరుపువలె స్వల్పకాలములయినవి.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు

మామే వైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥ ౩౪

(౩౪) అ — ఎట్లు భజింపవలయు. కృ — మనసును నాయందుంచుము.

అ — మనస్సును నీయందునిలిపిన చాలునా.

కృ — అంతమాత్రము చాలదు. నాయందు భక్తియుంచుము.

అ — అది చాలునా. కృ — నా కర్మముల జేయుము.

అ — కర్మమును తప్పక చేయవలనుపడునా.

కృ — నేను నీతప్పులను మన్నించుటకయి, నాకు నమస్కరింపుము.

అ — ఇట్లు చేయువానికి నీవేమి కటాక్షింతువు.

కృ — మాయూరికి (మోక్షమునకు) పిలచుకొని పోదును.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే రాజవిద్యారాజగుహ్యయోగోనామ

నవమోఽధ్యాయః

దశమోఽధ్యాయః.

విభూతియోగః,

శ్రీభగవానువాచ.

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః

యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా॥ ౧

(౧) (౯ అధ్యా॥ లో అర్జునుడు గీతముగిసినదాయని ప్రశ్నచేయుగా, కృష్ణుడు గీతయొక్క ఫలము చెప్పెను. అపుడర్జునునికి గీతయందు శ్రద్ధకలిగి మరియొక యధ్యా॥ వినెను. అర్జునుడు మరల గీత చాలింపుమని చెప్పనో యను శంకచేత కృష్ణుడు తానే ౧౦ వ యధ్యా॥ చెప్ప నారంభించెను.

కృ — ఓమహాబాహో, నేను మరల చెప్పుట వినుము.

అ — నే నడుగకపోయినను చెప్ప నారంభించితివేల.

కృ — నీముఖలక్షణములనుజూడగా నీకీ విషయము వినుటకు ప్రీతికలదని తెలియుచున్నది. నేనిపుడు చెప్పబోవు సంగతి సామాన్యమయినది కాదు. దీనిని వినినటులయిన సంపదకలుగును.

కృ — ఇట్లు నిర్బంధించి చెప్పనేల.

కృ — నాకొరకు గాదు. నీహితము కొరకేను.

నమే విదు స్సురగణాః ప్రభవం నమహర్షయః

అహ మాదిర్హి దేవానాం మహర్షీణాంచ సర్వశః॥ ౨

(౨) అ — ఇదివరకనేక సంగతులజెప్పి యలసియున్నావు. అందుచేత నీవూరకుండుము. నేనితరపెద్దల నెవరినయిన నడిగి యీసంగతులను దెలిసికొనియెదను.

కృ — నాసంగతి నేను చెప్పవలయునేగాని దేవతలు, ఋషులు మొదలగువారు యెరుగరు. వారికందరికిని నేను పెద్దవాడను. (వారు పుట్టకముందు నేజేసినసంగతులను వారినడిగిన వారు నీకేమి యుత్తరము చెప్పగలరు.)

యో మా మజ మనాదించ వేత్తి లోకమహేశ్వరమ్

అసమ్మూఢ స్సమర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే॥ ౩

(౩) అ — నీవే స్వయముగ చెప్పవలయునా. కృ — అవును.

అ — దీనిని వినిన నేమిఫలము.

కృ — ౩ అధ్యా॥ లో తెలిపినటుల కర్మబంధము వీడిపోవును. అనాదికాలము

నుండి జననములేక సర్వలోకములకును పరమేశ్వరుడనయిన నన్ను మనుష్యులలో నెవడు భ్రమలేక యెరుగుచున్నాడో వాడు అన్ని పాపములచే విడువబడుచున్నాడు.

బుద్ధిర్ జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమ శ్శమః
సుఖం దుఃఖం భవో భావో భయం చాభయ మేవచ॥ ౪
అహింసా సమతా తుష్టి స్తపో దానం యశోఽయశః
భవన్తి భావా భూతానాం మత్తఏవ పృథగ్విధాః॥ ౫

(౪, ౫) అ—అటులయిన నిన్ను భజించిన మోక్షము కలుగునా.

కృ—అంతమాత్రమే కాదు. వారివారికి కావలసిన మోక్షోపాయమునకుదగిన సద్గుణముల నిచ్చెదను. నన్ను తలచువారికిమంచి, తలపనివారికి చెడ్డ, కలుగును. బుద్ధికలుగును.

అ—అదంరికిని బుద్ధియున్నదే.

కృ—అట్టి బుద్ధికాదు. ప్రశస్తమయినబుద్ధి. జ్ఞానము కలుగును.

అ—అందరికిని ఆహారనిద్రాదుల ననుభవించు జ్ఞానముండనే యున్నదే.

కృ—అట్టి జ్ఞానమునుకాదు. సరియయిన బ్రహ్మజ్ఞానము. ఇట్టి సమ్మోహములేకుండుట, శాంతి, సత్యము, దమము (బాహ్యేంద్రియములను విషయములనుండి నివారించుట), శమము (అంతరింద్రియ నిగ్రహము), సుఖము, దుఃఖము, భవోభావః=మంచిచెడ్డలు.

ద్వైతము—జన్మము కలుగుట, పిమ్మట సౌఖ్యముగ నుండుట,

అద్వైతము—పుట్టుట చచ్చుట.

విశిష్టాద్వైతము—అనుకూలానుభవముచేత మనసు నిలుచుట, ప్రతికూలానుభవముచేత మనసు చెడుట.

భయము, అభయము, అహింస, సమత్వము, తుష్టి (చాలుననితోచుట), తపసు, దానము (అన్నికార్యములు చేయవచ్చును. దానమిచ్చుట కష్టము, అగుణము సహా నావల్లనే కలుగును.) యశస్సు, అయశస్సు, ఇట్టి వేరువేరువిధములయిన మనోభావములు నావల్లనే కలుగుచున్నవి.

మహర్షయ స్సప్తపూర్వే చత్వారో మనవ స్తథా
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః॥ ౬

(౬) అ—౭, ౯ అధ్యా॥లో నీవుచెప్పిన సంగతివిని సంశయము కలుగుచున్నది. భాగవతములో, ఋషులు, మనువులు లోకులను సృజించినటుల చెప్పబడియున్నది. నీవు యిది నీకార్యమని చెప్పుచున్నావు. ఇందేది నిజము, నమ్మదగినది. ౭ అధ్యా॥ ౬ శ్లో॥ సృష్టి, లయములు నేనంటివికదా.

కృ—రెండును నమ్మదగినవే. అ—విరుద్ధములుగ నున్నవే.

ద్వైతము. కృ—ఈలోకమునందీప్రజలను సృజించిన, బ్రహ్మమానసపుత్రులగు యేడ్గురు ఋషులు నలుగురు మనువులు నావలన బుట్టినవారేకద.

అద్వైతము—నన్ను ధ్యానించి నాముఖోల్లాసమునడసియేకదా వారుసృష్టిచేసిరి.

విశిష్టాద్వైతము—నాయభిప్రాయము ననుసరించియేకదా సృష్టిచేసిరి. (ఈమూడు కారణములచేత వారు సృజించియున్నను భగవంతుడే సృష్టికర్తయని భావము)

ద్వైతము, విశిష్టాద్వైతము—బహుకాలము నేనేకాంతముగ నుండుటనేల అనేకపదార్థముల సృజింపవలెనని నాకు తోచగా,

అద్వైతము—నేనే అనేకము కావలెనని తోచగా వారిట్లు సృష్టించిరి.

ఏతాం విభూతిం యోగంచ మమ యో వేత్తి తత్త్వతః
సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః॥ ౭

(౭) అ—ఇదివరకు నీయొక్క విలక్షణమయిన సంగతిని చెప్పి యింకను చెప్పెదననుచున్నావు. ఈసంగతి నేల తెలియవలయు.

కృ—నాయొక్క విభూతిని తెలిసినటులయిన చలింపని యోగము కలుగును. ఎవరయినను చెరచుటకు ప్రయత్నించినను వల్లకాదు. అట్టియోగము ప్రాప్తించును.

అ—ఏయోగము.

విశిష్టాద్వైతము- కృ—భక్తియోగము. అద్వైతము—విశేషజ్ఞానము.

ద్వైతము—ధ్యానము కల్గును. ఇందుకు సంశయములేదు.

అహం సర్వస్య ప్రభవో మత్త స్సర్వం ప్రవర్తతే
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః॥ ౮

(౮) అ—భక్తి జ్ఞాన ధ్యానము లేల.

కృ—౭, ౮, ౯ అధ్యా॥లో చెప్పినటుల నన్ను భజింపవలయు. నావిషయమును తెలియనివారు నన్ను ఆరాధించినను తమకు పరంపరగ వచ్చుచున్నవాడుకయని యారాధింతురు. వారికి జ్ఞానముండదు. ప్రతిదినమును యేకార్యములుండినను యీకార్యము చేసి యేద్వవలయును అని వారు చేయుదురు. ఉత్పత్తి నేనే, అన్నిటికి నేనే కారణము. నావలననే సర్వము జరుగుననియెరిగిన జ్ఞాని యన్నో సంసారమున చిక్కియుండుటచేత సదా కార్యముల చేయుచుండుటచేత నొక్కదినమయినను హరిని యథావకాశముగ పూజించుటకు లేదుకదా యని చింతించుచు చేయును. వీరిరువురును ఆరాధించువారయినను వీరి మనోభావములిట్లు భేదపడియుండును.

మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తిచ రమన్తిచ॥ ౯

(౯) అ—ఇట్లారాధించువారికి కేమిప్రయోజనముకలుగును.

కృ—అంతకన్న నదియే సుఖమయినకార్యము.

అ—అదియే సుఖమయినకార్యమా.

కృ—నీకావిషయము తెలియదు. నాయందు మనస్సుంచి, ప్రాణముంచి (మద్గతచేష్టాః = నావిషయమయి కార్యములుచేయుచు అని కొన్ని వ్యాఖ్యానములు) వారు నాకొరకే బ్రతుకుదురు. అట్టివారిద్దరొకచోట చేరిరేని వేరు ప్రసంగముండునా. తెలియనివానిని బోధించుకొందురు. అహారనిద్రాదుల గోరరు. అంత సుఖమున్నది. ఆసంగతి వారికిని నాకును తెలియును.

విశిష్టాద్వైతము—తుష్యంతిచ రమంతిచ = వినువారు మిగుల ఆదరముతో విందురు, చెప్పువారు ముందు రాబోవు సంగతుల దెలిసియుండుటగాన చెప్పుటచేతనే తృప్తులగుచున్నారు.

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్
దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాన్తి తే॥ ౧౦

(౧౦) అ—ఇట్టివారికి నీవేమి ప్రత్యుపకృతి గావింతువు.

కృ—ఇట్లుప్రీతితోభజించువారికిజ్ఞానయోగము(అపరోక్షజ్ఞానమును)నిచ్చెదను.

అ—అదితెలియుటవలన నేమిలాభము. కృ—నావద్ద వచ్చిచేరుదురు.

ఈశ్లోకమందలి ప్రీతిపూర్వకమ్ అనుదాని భజతాంతోడచేర్చిన నీక్రిందియర్థమగును.

అ—ప్రీతితో దలచువారికి యని వారిని గొప్పగ చెప్పితివి. భజించుటలో రెండువిధము లున్నవా. ప్రీతిలేకుండినవారికిని ఫలమిచ్చెదవా.

కృ—భజించువారు ప్రీతిలేక భజింతురా.

ప్రీతిపూర్వకమ్ అనుదానిని దదామితోడ చేర్చిన నీక్రిందియర్థమగును.

అ—ఇట్లు భజించువారికి విధిలేక ఫలమిచ్చెదవా.

కృ—ప్రీతిపూర్వకముగ నిచ్చెదను. నాసొమ్ముగాన నావద్దకువచ్చిన నాకు సంతోషము కలుగును.

తేషా మేవానుకమ్పార్థ మహ మజ్ఞానజం తమః
నాశయా మ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥ ౧౧

(౧౧) అ—హృదయములో చీకటిగనున్నదే. అపరోక్షజ్ఞాన మెట్లుకలుగును.

కృ—చీకటిని పోగొట్టుదును.

అ—అందునకు మిగుల శ్రమము కలుగునేమో.

కృ—జ్ఞానదీపముచేత చీకటిని నాశముగావింతును.

అ—జ్ఞానదీపము లోపలి చీకటిని పోనడచునా.

కృ—సూర్యచంద్రులు, దీపముచేత కానట్టిపని జ్ఞానదీపముచేత నగును. అప్రకాశమే వేరు.

అ—నీవు వైకుంఠమున నున్నావు. చీకటి హృదయమునందున్నది. ఈచీకటెట్లు పోవును.

కృ—చీకటియుండు తావునకు వచ్చి పోగొట్టుదును. ప్రాణుల ఆత్మలోపల చూపుదును.

(౭ అధ్యా॥ ౭ శ్లో॥లో తనకంటెను వేరియొక మిక్కిలి యుత్కృష్టమయిన వస్తువులేదని కృష్ణుడు చెప్పినందున అర్జునునికిట్లు సంశయము గలిగెను. 'దేవతలలోను, యాదవులలోను నేనధికుడనని చెప్పినను చెల్లును. అట్లుగాక నేనన్నిటికంటెను శ్రేష్ఠుడననుటచేత వృక్షమునకన్నను, సముద్రము మొదలగువానికన్నను నీతడు శ్రేష్ఠతరుడని యెట్లన్నగును. తారతమ్యము సజాతీయములందేకద చూడవలెను. ఈసంశయమునడిగిన నీతనికి గోపము కలుగునేమో. అనుగనున్న ౪ అధ్యా॥ ౪౦ శ్లో॥ సంశయాత్మ నశించునని ప్రత్యక్షముగ చెప్పియున్నాడు' అని యోచించి స్వామికి కటాక్షముకలుగుటకై యిట్లు స్తోత్రము చేయుచున్నాడు.)

అర్జున ఉవాచ.

పరం బ్రహ్మ పరంధామ పవిత్రం పరమం భవాన్
పురుషం శాశ్వతం దివ్య మాదిదేవ మజం విభుమ్॥ ౧౨
ఆహు స్త్వా మృషయ స్సర్వే దేవర్షి ర్నారద స్తథా
అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే॥ ౧౩

(౧౨,౧౩) అ—నీవు పరబ్రహ్మము, ఆశ్రయము లేక గొప్పతేజస్సు, సర్వోత్కృష్టమయిన పవిత్రము, మంగళములలో మంగళము.

కృ—మిగుల స్తోత్రము చేయుచున్నావేల. నేనిట్టివాడనని నీకెట్లు తెలిసెను.

అ—ఇదివరకే వినియుంటిని. కృ—ఎవరివలన.

అ—ఋషులు చెప్పగ వింటిని. కృ—ఏమని వింటివి.

అ—నిత్యుడు, అప్రాకృతుడు, ఆదిదేవుడు, జన్మములేనివాడు, అణువులలో అణువయి, మహత్తులకు మహత్తయి యుండువాడు నగు పురుషుడని నిన్నుగూర్చి మహాత్ములు చెప్పిరి.

కృ—వారిమాటల నమ్మదగునా. వారొకవేళ ధర్మరాజాదులకు నేను ఆప్తుడనుగాన నన్ను స్తోత్రముచేసి వారిని సంతోషపరచవలయునని యోచించి అట్లు నన్ను పొగడియుందురు.

అ—వారుగాకున్న దేవర్షియైన నారదుడే నిన్ను పొగడియున్నాడు.

కృ—నారదుడు నాకు స్నేహితుడుగాన ఇట్లు స్తోత్రముచేసియుండును.

అ—మహానుభావులగు అసితుడు, దేవలుడు, స్తోత్రముచేసిరి. (అసితుడు దేవలునితండ్రి) వీరికేమియు పక్షపాతబుద్ధి లేదని నమ్మెదను.

కృ—వేయిమాటలనయినను చెప్పుదురు. సమయము తటస్థించిన మేము చెప్పలేదందుము. గాన వ్రాతమూలముగ నుండినచే నమ్మదగును.

అ—వ్యాసుడు వ్రాసియున్నాడు. కృ—నేను సరియంటినా.

అ—౭, ౮, ౯ అధ్యా॥లందు నీవు స్వయముగ నే చెప్పియున్నావు.

సర్వమేత దృతం మన్యే యన్మాం వదసి కేశవ
నహి తే భగవన్ వ్యక్తిం విదు ర్దేవా నదానవాః॥ ౧౪

(౧౪) కృ—నేను చెప్పిననేమి. నీవు నిజమని నమ్మెదవా.

అ—నీవు నాకు చెప్పినవన్నియు నిజమని నేను నమ్మితిని.

కృ—ఇంతశ్రమపడి తెలియతగ్గదియా నా మహిమము.

అ—నీమహిమ దేవాసురులకు దెలియదు. (హరిభక్తులుగాన దేవతలు హరిమహిమలను దెలిసియుందురు. ఇట్లెరుగువారయినను నీమహిమను సమగ్రముగ వారెరుగరని చెప్పుట సమంజసమగును. హరిని సదా ద్వేషించుచు, హరిమహిమముతే తెలియని అసురులను నిచట యుదహరించుట తగునాయనిన, శత్రువులు దోషములను గనిపెట్టుటకయి సదా జాగరూకులయి యుందురు. హరికి ద్వేషులగు అసురులు భగవన్మహిమములు తెలియుటకయి సదా ప్రయత్నించుచుండినను వారును యెరుగరని భావము.)

స్వయమే వాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే॥ ౧౫

(౧౫) కృ—అటులయిన నెవ రెరుగుదురు.

అ—పురుషశ్రేష్ఠా! సర్వభూతములు సృష్టించినవాడా! రక్షించుప్రభూ! ఆరాధ్యుడుగ నున్నావు. నీయందు ప్రీతిలేకున్నను, రక్షించువాడా! అట్టి నీమహిమ నీకే తెలియవలయు.

వక్తు మర్హ స్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః
యాభి ర్విభూతిభి ర్లోకా నిమాం స్త్వం వ్యాప్య తిష్ఠసి॥ ౧౬

(౧౬) కృ—నీవింత శ్లాఘించుటకు ప్రయోజనమేమియో యుండవలయు. నీ మనసులో గలదానిని చెప్పుము.

అ—నీవుయిదివరకు చెప్పినమాటల నన్నిటిని నమ్మితిని. అనేకగొప్పపదార్థములు కనబడుచున్నవి. అవి యన్నిటికిని నీవే కారణుడవుగనున్నావని తెలియుచున్నది. నీవొకథ

వు అక్కడక్కడ ప్రవేశించి కార్యములు చేయుచున్నావు. ఆసంగతిని జెప్పుము. నీ విభూతిని సమగ్రముగ దెల్పుము.

కథం విద్యామహం యోగిం స్త్వాం సదా పరిచింతయన్
కేషు కేషుచ భావేషు చింత్యోఽసి భగవన్మయా॥ ౧౭

(౧౭) కృ— ౭ అధ్యా॥ ౧ శ్లో॥లో జెప్పియుంటినే.

అ— చెప్పితివి. అది నాబుద్ధికి చాలియుండలేదు. నేను నిన్ను ధ్యానముచేయుదును. కాని, నీలోనుండు అన్నిసంగతులను నెట్లు తెలిసికొందును. నీసంగతి నీవే చెప్పవలయును.

(ఈ ౧౭ శ్లోకమున ద్వైతాద్వైతము ప్రకారము యోగిన్ అని స్వామిని సంబోధించి చెప్పినట్లును,

విశిష్టాద్వైతములో యోగీ=భక్తియోగనిష్ఠుడనయి, నిన్నెట్లు తెలియుదగును అనియు, అర్థము.)

విస్తరేణాత్మనో యోగం విభూతించ జనార్దన
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్॥ ౧౮

(౧౮) కృ— అంతనకే చెప్పియుంటినిగదా.

అ— మరియును విస్తరముగ జెప్పుము. నీవు గొప్ప యర్థమును దెలుపు కొద్ది పదములను జెప్పియుంటివి. అందువలన నాకేమియు ప్రయోజనములేదు. అనేకోద్దేశము లుండునటుల జెప్పుము.)

కృ— ఇక చాలునని తోచలేదా.

అ— ఇది పిచ్చిప్రసంగమని యెంచిన గదా నాకు శ్రమయని తోచును. ఇది నీ ముఖమునుండి వచ్చు అమృతముగద. అందుచేత నాకెట్లు తృప్తికలుగును.

శ్రీభగవానువాచ.

హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యంతో విస్తరస్య మే॥ ౧౯

(౧౯) ద్వైతాద్వైతము. కృ— నీవట్లడిగినందున నాకు పరమసంతోషము. చెప్పెదను వినుము.

విశిష్టాద్వైతము— కొంచెము చెప్పెదను. అ— అంతయు జెప్పరాదా.

కృ— వల్లకాదు. ముగింపులేదు.

అహమాత్మా గుడాకేశ! సర్వభూతాశయస్థితః
అహమాదిశ్చ మధ్యంచ భూతానామంత ఏవచ॥ ౨౦

(౨౦) (ఇది సాధారణధర్మము దెలుపుశ్లోకము) గుడాకేశా, నేను సర్వప్రాణులకు హృదయమునందుండు ఆత్మను. నేనన్నిటికిని ఆది అంతము మధ్యముగ నున్నాను.

ద్వైతము — ఇంద్రుని ఉచ్చైశ్శ్రవములోనున్నానని చెప్పబోవుటచేత నక్కడ మాత్రమున్నానని భావింపకుము. ఆది అంతము మధ్యమునను నున్నాను. ఇక్కడ విశేషముగ నుందును.

అద్వైతము — సూర్యుడు మొదలగువారిలో నున్నాననుటచేత వారిని యుపాసింపుమనుచున్నాననుకొనవలదు. అది మందబుద్ధులకు. మహాత్ములకు సర్వములోను నుండునట్లు ఉపాసనీయము.

విశిష్టాద్వైతము — నేనే యన్నియనుటచేత అద్వైతముకాదు. నేను అంతర్యామినై అన్నిటనున్నాను. ఆచెప్పబడువస్తువే నేనుకాను. అస్థలముల విశేషించియున్నాను.

ఆదిత్యానా మహం విష్ణు ర్జ్యోతిషాం రవి రంశుమాన్
మరీచి ర్మరుతా మస్మి నక్షత్రాణా మహం శశీ॥ ౨౧

(౨౧) అ — ఏయే చోటులలో నీవు ఉన్నావు.

కృ — ద్వాదశాదిత్యులలో విష్ణువు నేను, గ్రహనక్షత్రాది ప్రకాశవస్తువులలో మిక్కిలి ప్రకాశముగల సూర్యుడు నేను, సప్తవాయువులలో మరీచి నేను, నక్షత్రములకు చంద్రుడు నేను,

వేదానాం సామవేదోఽస్మి దేవానా మస్మి వాసవః
ఇంద్రియాణాం మన శ్చాస్మి భూతానా మస్మి చేతనా॥ ౨౨

(౨౨) వేదములలో సామవేదము నేను (గానరూపముగ నుండుటచేత యీవేదము తదితర వేదములకంటె అహ్లాదజనకము), దేవతలలో ఇంద్రుడు నేను, ఇంద్రియములలో మనసు నేను, ప్రాణులకు బుద్ధి నేను,

రుద్రాణాం శంకర శ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్॥
వసూనాం పావక శ్చాస్మి మేరు శ్శిఖరిణా మహమ్॥ ౨౩

(౨౩) ఏకాదశ రుద్రులలో శంకరుడు నేను, యక్షరాక్షసులలో కుబేరుడు నేను, అష్టవసువులలో పావకుడు నేను, పర్వతములలో మేరుపర్వతము నేను,

పురోధసాంచ ముఖ్యం మాం విద్ధి పార్థ! బృహస్పతిమ్
సేనానీనా మహం స్కంద స్సరసా మస్మి సాగరః॥ ౨౪

(౨౪) పురోహితులలో ముఖ్యుడయిన బృహస్పతి నేను, సేనాపతులలో సుబ్రహ్మణ్యుడు నేను, జలాశయములలో సముద్రము నేను, (జలము నిలచియుండినది.)

మహర్షీణాం భృగు రహం గిరా మస్మ్యేక మక్షరమ్
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః॥ ౨౫

(౨౫) మహర్షులలో భృగువు నేను, పదములలో ప్రణవము నేను, యజ్ఞములలో జపయజ్ఞము నేను (ఇతరయజ్ఞములకంటె నిది శ్రమలేని యజ్ఞము. ౬ అధ్యా॥ ౪౭ శ్లో॥ జ్ఞానయోగి శ్రేష్ఠుడనియు చెప్పబడెను), స్థావరములలో హిమాలయము (శిఖరములు లేనిది) నేను,

అశ్వత్థ స్సర్వవృక్షాణాం దేవర్షీణాంచ నారదః
గంధర్వాణాం చిత్రరథ స్సిద్ధానాం కపిలో మునిః॥ ౨౬

(౨౬) సర్వవృక్షములలో అశ్వత్థము నేను, దేవర్షులలో నారదుడు నేను, గంధర్వులలో చిత్రరథుడు నేను, సిద్ధులలో కపిలమున్ని నేను,

ఉచ్చైశ్శ్రవస మశ్వానాం విద్ధి మా మమృతోద్భవమ్
ఐరావతం గజేంద్రాణాం నరాణాంచ నరాధిపమ్॥ ౨౭

(౨౭) అశ్వములలో నమృతమునుండి (జలమునుండి లేక క్షీరమునుండి) పుట్టిన ఉచ్చైశ్శ్రవము నేను, దిగ్గజములలో ఐరావతము నేను, మనుజులలో రాజును నేనని తెలిసికొనుము.

ఆయుధానా మహం వజ్రం ధేనూనా మస్మి కామధుక్
ప్రజన శ్చాస్మి కందర్ప స్సర్పాణా మస్మి వాసుకిః॥ ౨౮

(౨౮) ఆయుధములలో వజ్రాయుధము నేను, ఆవులలో కామధేనువు నేను, ప్రాణికోటి ఉత్పత్తికి హేతువయిన మన్మథుడు నేను, సర్పములలో (ఒక తలగలవానిలో) వాసుకి నేను,

అనంత శ్చాస్మి నాగానాం వరుణో యాదసా మహమ్
పితౄణా మర్యమా చాస్మి యమ స్సంయమతామహమ్॥ ౨౯

(౨౯) నాగములలో (అనేకతలలు గలవానిలో) ఆదిశేషుడు నేను, జలచరప్రాణులలో వరుణుడు నేను, పితలలో నర్యముడు నేను, దండించువారిలో యముడు నేను,

ప్రహ్లాద శ్చాస్మి దైత్యానాం కాలః కలయతా మహమ్
మృగాణాంచ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్॥

(౩౦) అసురులలో ప్రహ్లాదుడు నేను, ఆక్రమించువారిలో మృత్యువు నేను, మృగములలో సింహము నేను, పక్షులలో గరుడుడు నేను,

పవనః పవతామస్మి రామశ్శస్త్రభృతామహమ్
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ॥ 31

(31) సంచరించువారిలో వాయువు నేను, శస్త్రధారులలో రాముడు నేను (కొందరు పరశురాముడు నేను. పరశురాముని జయించిన నేను అని కొన్ని వ్యాఖ్యానములు), మత్స్యములలో మకరము నేను, ప్రవాహములలో (ప్రవహించువానిలో) గంగ నేను.

సర్గాణామాదిరంతశ్చ మధ్యంచైవాహమర్జున
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్॥ 32

(32) అ—అన్నిటిలో నున్నావా.

కృ—సృష్టిలోనుండు వస్తువులకు ఆదిమధ్యాంతములు నేను. విద్యలలో బ్రహ్మవిద్య (వేదాంతవిద్య) నేను. వాదముచేయువారికి వాదము నేను. (వాదములలో మూడు విధములయిన వాదములుగలవు. వృథామాటలు, జగడపుమాటలు, తత్వనిర్ణయము చేయు మాటలు. ఈకడపటిది నేను.)

అక్షరాణామకారోఽస్మి ద్వంద్వస్సామాసికస్యచ
అహమేవాక్షయఃకాలో ధాతాఽహం విశ్వతోముఖః॥ 33

(33) అక్షరములలో అకారము (అ, ఇతి బ్రహ్మమని ముండకోపనిషద్వాక్యము), సమాసములలో ద్వంద్వసమాసము నేను, (తక్కిన సమాసములో నొకపదముయొక్క యర్థము మాత్రము ప్రధానము. దీనియందు మాత్రము అన్నిపదముల అర్థములు ప్రధానములు. రాజపురుషుడు వచ్చెను. అనుచోట పురుషుడు అనుమాట ముఖ్యము. పీతాంబరధరుని ఆశ్రయించుము. ఇచట విష్ణువు ముఖ్యము. పితాపుత్రులు, లేక, గురుశిష్యులు వచ్చిరి. అనుచోట రెండుపదములు ముఖ్యము. ఇట్టి సమాసము స్వామి) నాశరహితమయిన కాలము నేను, చతుర్ముఖుడయిన బ్రహ్మ నేను,

మృత్యుస్సర్వహరశ్చాహ ముద్భవశ్చ భవిష్యతామ్
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా॥ 34

(34) అన్నిటిని హరించు మృత్యువు నేను. (ఇచట యమునికిని మృత్యువుకు నేను కారణమని భావము.)

(అద్వైతము — మృత్యువు రెండువిధములు. ప్రాణముపోవుట, ద్రవ్యముపోవుట. ఈ రెండును నేనని భావము.)

కలుగబోవుటకు నుత్పత్తి, స్త్రీలలో సిరియును, కీర్తియును, వాక్కును, స్మృతియును, మేధయు, ధృతియు, క్షమయును నేను,

బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్
మాసానాం మార్గశీర్షోఽహ మృతూనాం కుసుమాకరః॥ 35

(35) సామములలో బృహత్ అనుసామము నేను, ఛందస్సులలో గాయత్రి ఛందస్సు నేను, మాసములలో మార్గశీర్షము నేను, మార్గశీర్షము విశేషమేమనగా, (1) ఉత్తరాయణము దేవతలకు పగలు. దక్షిణాయనము వారికి రాత్రి. ఈమాసము దక్షిణాయనమునకు గడపటమవ్వుటచేత దేవతల యుషఃకాలమగుచున్నది. ఉషఃకాలము సుఖమయిన కాలము. అపుడు యెల్లవారును నిదురించుచుంటచేత సంసార, ఈతి బాధలేమియు, మనసును బాధించవు. (2) ఒక్కొక నెలకు కేశవాదులు క్రమక్రమముగ నధిపతులుగ నుందురు. ఈ నెలకు మొదటివాడయిన కేశవుడు అధిపతియగుచున్నాడు. (3) తపించుకాలముకాదు, వర్షించుకాలముకాదు, వర్షమును నిచ్చుటకై సూర్యుడు నీటిని గర్భాధానము చేయుకాలము. ఈకారణములచేత మార్గశీర్షము విశేషమయినది. అది భగవంతుడు.) ఋతువులలో వసంతఋతువు నేను. (ఇది మనోహరమైన కాలము. ఇదియును భగవంతుడేను.)

ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్॥

(36) కృ—ఎట్టి సామర్థ్యులనయినను మోసముచేయు శక్తి యొకటియున్నది. అది బహుచమత్కారమయినపని.

అ—సామర్థ్యులను సహా మోసముచేయునంతటి శక్తియు నొకటి గలదా.

కృ—మీరాట్లస్థితికి వచ్చితిరి. అ—జూదమువలనగదా.

కృ—ఆజూదమున నే నున్నాను. నాసన్నిధానబలము.

అ—జూదమయి మమ్ముల గష్టములపాల దోసితివా.

కృ—వారివారి కర్మానుసారముగ కార్యముల జేయుదును.

అ—మేమున్నత స్థితియందుండలేదా. కృ—అ తేజస్సును నేనే.

అ—నాబుద్ధిచేత జయించితిని. కృ—అబుద్ధియు నేనే.

అ—సత్యమువలన జయమునొందితిమి. కృ—అదియును నేనే.

వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనాకవిః॥ 37

(37) అ—నాబంధువుల సహాయముచేత జయించితిని.

కృ—ఆబంధువును (వృష్ణివంశజులకు వాసుదేవుడు) నేనే.

అ—అన్ని కార్యములను నావలననే జరిగినవి.

కృ—నీవును నేనే. అ—నేను నీవు ఎట్లగుదును.

కృ—మిాతేంద్రియగు నింద్రుడు నేనని చెప్పినప్పు డూరకుంటి వేల.

అ—అతనికి నీవలన గొప్పతనము గలిగినదని యెంచితిని.

కృ—నీకును నావలననే గౌరవమని తెలియుము. ఇంకను మననముచేయుచు తపస్సుచేయువారిలో వేదములను శాఖలుగ జేసి వేదార్థములను దెలియుటకు బ్రహ్మసూత్రములను జేసిన వ్యాసుడను నేను. సూక్ష్మదర్శనము చేయువారిలో శుక్రుడు నేను.

దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్

మౌనంచైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్॥ ౩౮

(౩౮) దండించువారికి దండము నేను.

అ—కొందరు నీతిచేతనే జయము వహించుచున్నారే.

కృ—ఆనీతియు నేను, రహస్యములకు మౌనము నేను. (ముగ్గురు గంధర్వులు ఆకాశమార్గమున బోవుచుండి కప్పను నోట గరచుకొనియుండిన పామును నొకదానిని జూచిరి. వారిలో నొకడు పామునుజూచి మహాసర్పమా దానిని విడువుమని పలికెను. తోడనే వాడు క్రిందపడెను. దీని జూచి మరియొకడు భుజగాధిపా విడువకుమని పలికెను. వాడును క్రిందపడెను. మూడవవాడు యీసంగతిజూచి నోరు మూసికొనియుండి తాను పోవలసినతావు పోయిచేరెను. కాన మౌనము సర్వార్థసాధనముగ నున్నది. అట్టి మౌనము భగవంతుడు.) జ్ఞానవంతులకు జ్ఞానము నేను.

యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున

న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్॥ ౩౯

(౩౯) అ—సర్వమునకును ప్రకృతి కారణముగ నున్నదే.

కృ—అదియును నేనే. ప్రకృతికి శక్తినిత్తును. అంతమాత్రమే కాదు. నాసంబంధములేని పదార్థమే లేదు.

నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప

ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా॥ ౪౦

(౪౦) అ—౪౧ శ్లో॥న కొన్ని చెప్పితివి. నేనడిగినందున మరికొన్ని చెప్పితివి. ఇంతేయేనా యింకను నీమహిమము లుండునా.

కృ—నామహిమము లనేకములయినను చెప్పుట కసాధ్యమయినవి.

అ—ఇప్పుడు కొన్నింటిని జెప్పితివికదా.

కృ—ఇది ౭ అధ్యా॥నకంటెను విస్తారమైనది. అయినను స్వల్పముగే చెప్పబడినవి. అన్నియుచెప్పి ముగియవు.

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా

తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంఽశసమ్భవమ్॥ ౪౧

(౪౧) అ—నీవిపుడు చెప్పినవంతయు జ్ఞాపకమున నుంచుకొనగలను. నీవు చెప్పనివానియందు నీవుండుట తెలిసి యెట్లు గ్రహింపగలను.

కృ—వేనొకగుర్తు దెలిపెదను. అనేకులకు అధిపతియైయుండుట నావలన. సర్వము ఐశ్వర్యము లేక రూపము బలము మొదలగువానితో చేరినవన్నియు నేనే. నాయొక్క తేజస్సుచేతనే అన్నియు జరుగునని తలపుము. నాయంశయేను.

అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున

విష్టభ్యాఽహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్॥ ౪౨

(౪౨) అ—నీవు చెప్పిన గుర్తులన్నియు పూజనీయములే కద.

కృ—ఇది క్రింది తరగతి యుపాసకులకుగాని నీవంటివారికి గాదు. చరాచరములనేకరూపియైన నన్ను ఉపాసించవలయు. నీవంటి మహాత్ములకు విశ్వమూర్తియొక్క ఆరాధనమే ముఖ్యము.

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం

యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే విభూతియోగోనామ

దశమోఽధ్యాయః.

ఏకాదశోఽధ్యాయః.

విశ్వరూపసన్దర్శనయోగః.

అర్జున ఉవాచ.

మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్

యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ॥ ౧

(౧) అ—జీవాత్మ పరమాత్మలనుగూర్చి ౯ అధ్యా॥ మొ॥ అనేక యధ్యాయములజెప్పితివి. నావలన నీకిసుమంతయైనను ప్రయోజనములేదు. అయినను నన్ను అనుగ్రహించుటకయి యుపదేశించితివి.

కృ—నాయుపదేశమువలన నీకేమయిన లాభము కలిగెనా.

అ—మోహము వదలినది.

(గీతోపదేశము మోహము వదలుటకేకద. ఇంకను ౭ అధ్యా॥లు ఉపదేశింపవలసియున్నది. అర్జును డింకను అనేకప్రశ్నలు అడుగబోవుచున్నాడు గాన ఈశ్లోకమందలి అయంమోహః=యీమోహము అనుటకు «కథం భీష్మమహంసంఖ్యే» యని భీష్మాదులనెట్లు చంపుదునని దుఃఖింపుచుంటినే అదుఃఖము వదలెను. ఇంతను అన్నివిన్నయు

ములందు మోహము వదలలేను. తాతను నాను సంబంధమున్నదని తలచితిని. నేను కర్తనని తలచితిని ఆభావను వదలినదిగాని, ౪ అధ్యా॥ ౩౩శ్లో॥ పెద్దల నడిగి తెలిసికొనుమని చెప్పితివే అజ్ఞానము తెలిసినచో వేదాంతసంశయము తొలగిపోవునని చెప్పితివి. ఆ మోహము యింకను పోలేదు.'' అని భావము.)

(ఈ ౧ వ॥ శ్లో॥న ప్రథమపాదమున ౯ అక్షరములుండుట శ్లో॥ యొక్క తప్పిదముకాదు. స్వామి చూపబోవురూపము గొప్పదిగాన నీయధ్యా॥ విశేషమని తెలుపుటకయి యీశ్లో॥ యిట్లు యేర్పడెను.

భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్య మపి చావ్యయమ్॥ ౨

(౨) కృ—౧౦ అధ్యా॥న నొకవిధమున స్తోత్రముచేసితివి. ఇపుడు విషయములను తెలిపితినని సంతోషించుచున్నావు. విషయములు తెలిసికొని స్తోత్రము చేయుచున్నావా. ముఖప్రీతికయి చేయుచున్నావా.

అ—తెలిసియే చేయుచున్నాను. కృ—ఏమని తెలిసికొంటివి.

అ—చెప్ప నంకొలయున్నదా. కృ—కొంచెము చెప్పుము.

అ—ఈ సమస్తమునకు ప్రభు వొక్కడుండవలయునని తోచుచున్నది. వీనిన న్నిటిని సృష్టించినవాడా, వాడు నీవే యని తెలిసెను. ఏలననిన ౭ అధ్యా॥ లో నేను సమస్త చరాచరములను సృష్టించితినని చెప్పితివి గాన నీవు సృష్టికర్తయని యెరిగితిని. సృష్టిలయములు నీవేయని తెలిపితివి. అదియు తెలిసినది.

కృ—అన్ని విషయములను సాంగోపాంగముగ గ్రహించితివా.

అ—నీవు అటులచెప్పితివా ? వేదములలో జెప్పబడిన సకలచరాచర ప్రపంచ సృష్టిని నీవలన నని, లయము నీవలన నని తెలిసెను.

ఏవ మేత ద్యథాత్థ త్వ మాత్మానం పరమేశ్వర
ద్రష్టు మిచ్ఛామి తే రూప మైశ్వరం పురుషోత్తమ॥ 3

(3) అ—నే జెప్పిన మాటలచేత ౧౦ అధ్యాయముల సారము నాకు జ్ఞాపకమున్నదని విశదమాయెనుగదా.

కృ—వినిజ్ఞాపకముంచుకొంటివి. అవిషయమునుగూర్చి నమ్మితివా, సందేహించితివా

అ—బాగుగ నమ్మితిని. కృ—అటులయిన నిపు డేమనెదవు:

అ—వింటిని. చూచిన బాగు అని తోచుచున్నది. కృ—దేనిని.

అ—నీ రూపమును. కృ—చూడుము.

అ—ఈరూపముకాదు. దీనిని చూచియే యిన్నిదినములు మోసపోతిని. నీయీశ్వరరూపమును జూపుము. ౧౦ అధ్యా॥ కడపట చెప్పిన పరబ్రహ్మను జూపగోరెదను. నిజేకద. పరబ్రహ్మము.

మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టు మితి ప్రభో
యోగేశ్వర తతో మే త్వం దర్శ యాత్మాన మవ్యయమ్॥ ౪

(౪) (అర్జును డిట్లడుగగా బ్రహ్మాదులకు సహా చూడ వలనుపడని యీరూపము ను వీడెట్లు చూడగల్గునని కృష్ణుడు యోచించుచుండెను.)

అ—నీయట్టి గొప్పరూపమును జూచుటకు నేనర్హుడనగుదునాయని యోచించెదవు. ప్రభో! అటులనయ నన్ను సమర్థునిగ జేయుభారము నీది. యోచించుము. ఉపాయములకు నీశ్వరుడవు. ఇంచుక నే కార్యము చేయవలయునో దానిని యోచించిచూడుము.

శ్రీభగవానువాచ.

పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచ॥ ౫

(౫) (నీ యీశ్వరరూపమును జూచుటకు నన్ను అర్హునిచేసి చూపుమని అర్జునుడు ప్రార్థింపగా, లోకోద్ధారణార్థ మవతరించి, వేదాంతోపదేశము సేయుచున్న కృష్ణుడు తానారూపము జూపకుండిన అర్జునునికిని, యికముందు గీతానుసంధానము చేయబోవువారికిని, యీశాస్త్రమున నమ్మికయుండ నేరదని తలచి, కృష్ణ డేమనునోయని యత్యాతురతతో జూచుచున్న అర్జునునియందుగల కరుణను తెలియజేయునటుల బదులుచెప్పుట కారంభమునందే చూడుము, అని యారంభించెను. సీతావియోగదుఃఖమును అనుభవింపుచుండిన శ్రీరాముని మనసు చెదరకుండుటకయి హనుమంతుడు సీతను జూచితిని అనుటకు బదులు 'చూచితి సీత' నని పలికెను. ఇది యుత్తమమాత లక్షణము.)

కృ—చూడుము. అ—దేనిని?

కృ—నాఈశ్వరరూపమును. అది యనేకములుగ నుండును. పెద్దదిగనుండును. అనేకవిధముల వర్ణములు, ఆకృతులుగ నుండును.

పశ్యాదిత్యా న్వసూ న్రుద్రా నశ్వినౌ మరుత స్తథా
బహూ న్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత॥ ౬

ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్
మమ దేహే గుడాకేశ యచ్చాన్య ద్ద్రష్టు మిచ్ఛసి॥ ౭

(౬,౭) అ—నీయిట్టిరూపమును జూచుటకు పరమానందభరితుడ నగుచున్నాను.

కృ—పిమ్మట అచ్చటగల విశేషములను చూడలేదందువు. రాబోవు విశేషము అను ముందుగనే తెల్పెదను. గమనింపుము. ఓభారతా! నాయొక్క స్వరూపమునందు

నూరునూరుగను వేనవేలుగను ఇంతకుమునుపు చూడబడని అనేకాశ్చర్యమయిన వస్తువులను, ద్వాదశాదిత్యులను, అష్టవసువులను, ఏకాదశ రుద్రులను, అశ్వనీదేవతలను, మరుత్తులను జూడుము. ఇంతమాత్రమేకాక సత్యలోకము మొదలు పాతాళలోకము వరకుగల సర్వలోకముల జూడనగును.

అ—ఇన్నిస్థలములకు నేనెట్లు పోగలను.

కృ—ఇక్కడనే చూడనగును. (మనముండుచోటనే యుండి కాశీరామేశ్వరము మొదలగు దేశములను అనేకరూపములను మొదలగువానిని ఒకవిధమయిన పెట్టెలో జూచునట్లు తనయందే సర్వమును జూడనగునని కృష్ణుడు అర్జునునికి దెలిపెను.)

అ—ఎపుడు చూడనచ్చును.

కృ—ఇపుడే, నా పెద్దదేహములో జూతువు.

అ—౨ అధ్యా॥ ౬ శ్లో॥న జయము కలుగునాయని యడిగితినే. అదియు నిచట జూడనగునా.

కృ—జయమును జూడుము.

నతు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వ చక్షుసా
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగ మైశ్వరమ్॥ ౮

(౮) నీకీ ప్రాకృత నేత్రములచేత నన్ను జూచుటకు శక్యముకాదు.

అ—అటులయిన నా నేత్రములకు చికిత్స చేసెదవా.

కృ—నీకు అప్రాకృతదృష్టి నిచ్చుచున్నాను. ఇపుడు చూడుము.

అ—అహా, నీమాట ప్రభావముద్వారా, నాకు క్రొత్తదృష్టి కలిగినది.

కృ—నా యీశ్వరమహిమ చూడుము.

ఏవ ముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః
దర్శయామాస పార్థాయ పరమం రూప మైశ్వరమ్॥ ౯

(౯) (ధృతరాష్ట్రుడు యీసంగతిని విని యిట్లనుచున్నాడు.)

ధృ—కృష్ణుడు చూడుమనిచెప్పి, దివ్యదృష్టినిచ్చి, ఆరూపమును జూపెనా.

సంజయుడు—చూపెను.

(ఈ ౯ శ్లోకమున హరిః = అనుటకు యోగములకు, ఉపాయములకు ప్రభువు, నమ్మినవారి పాపముల బోగొట్టువాడు, అభక్తులను హరించువాడు అని యర్థము.)

అనేకవక్త్రనయన మనేకాద్భుత దర్శనమ్
అనేక దివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్॥ ౧౦

దివ్య మాల్యాంబరధరం దివ్య గంధానులేపనమ్
సర్వాశ్చర్యమయం దేవ మనంతం విశ్వతోముఖమ్॥ ౧౧

(౧౦, ౧౧) ధృ—ఎట్లు చూపెను.

సం—(ప్రథమమున ఒకేరూపముగ) పిమ్మట అనేక ముఖములు, అనేక నేత్రములు అనేక విలక్షణము లయినపుష్పములును, అనేక దివ్యాభరణములు, దివ్యాయుధములు దివ్యమాల్యములు దివ్యగంధము అనేక ఆశ్చర్యస్థానములు, అంతములేని తేజస్సు, అనేక ముఖములు కలిగిన దివ్యరూపమును జూపెను.

దివి సూర్యసహస్రస్య భవే ద్యుగప దుత్థితా
యదిభా స్సదృశీ సా స్యా ద్భాస స్తస్య మహాత్మనః॥ ౧౨

(౧౨) ఆకాశమున సహస్రసూర్యులు యేకకాలమున ప్రకాశించినయెడల గలుగు ప్రకాశము ఆమహాత్ముని తేజస్సునకు సమమగును. (శంకరభాష్యమున, ఈశ్లోకమున స్యాత్ = అగును. అనుటకు బదులు స్యాత్=అగునా యని చెప్పబడెను. ఏలనన అట్టి కాంతికి సహస్రసూర్యుల కాంతి యీడుకానేరదని భావము.)

త త్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్త మనేకధా
అపశ్య ద్దేవదేవస్య శరీరే పాండవ స్తదా॥ ౧౩

(౧౩) అప్పుడర్జునుడు దేవదేవుడైన భగవంతునియొక్క ఆశరీరమునందు అనేక విధ విభాగములతో గూడిన యఖండప్రపంచము ఒకభాగమునందుండుటను జూచెను.

తత స్స విస్మయాఽవిష్టో హృష్టరోమా ధనంజయః
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలి రభాషత॥ ౧౪

(౧౪) పిమ్మట ధనంజయుడు ఆశ్చర్యముచేత నావేశింపబడినవాడయి, పులకరించి, ఆభగవంతునికి శిరసా వందనముచేసి చేమోడ్పుతో నిటుల పలికెను.

అర్జున ఉవాచ.

పశ్యామి దేవాం స్తవదేవ దేహే సర్వాం స్తథా భూతవిశేషసం
ఘాన్ । బ్రహ్మాణ మీశం కమలాసనస్థం ఋషీంశ్చ సర్వా నుర
గాంశ్చ దివ్యాన్॥ ౧౫

(౧౫)—ఆ దేవా! నీదేహమునందు సర్వదేవతలను అటులనె, సర్వప్రాణులభేదమును, బ్రహ్మను, బ్రహ్మను ఆశ్రయించియున్న శివుని, దేవర్షులు మొదలగు ఋషులనందరిని వాసుకి తక్షకుడు మొదలగు అనేక దివ్యమయిన సర్పములను చూచుచున్నాను.

(బ్రహ్మాణమీశం కమలాసనస్థం.)

ద్వైతము—బ్రహ్మను, అతనితోడమీద శివుని చూచుచున్నాను.

విశిష్టాద్వైతము—బ్రహ్మను, బ్రహ్మప్రక్కలో నతనియాజ్ఞను చెల్లించుచుండు శివుని చూచుచున్నాను.

అద్వైతము—ఈశ్వరుడగు బ్రహ్మను కమలాసనములో నుండువానిగను, లేక సృష్టిస్థితిలయములకు కారకులగు బ్రహ్మను, ఈశ్వరుని, లక్ష్మితోగూడి గరుడరూప ఆసనములోనుండు విష్ణువును, చూచుచున్నాను.

అనేక బాహూదర వక్త్రనేత్రం పశ్యామి త్వాం సర్వతోఽన
న్తరూపమ్ । నాన్తం నమధ్యం నపునస్తవాదిం పశ్యామి విశ్వే
శ్వర విశ్వరూప॥ ౧౬

(౧౬) అనేక హస్తములు, అనేక ఉదరములు, అనేక నేత్రములుకలిగి అంతములేని రూపముతోకూడిన నిన్ను అంతటను చూచుచున్నాను.

కృ—అంతమును జూడుము. అ—ఆదిమధ్యములే తెలియలేదు.

కృ—నన్నేమని తలచెదవు. అ—విశ్వేశ్వరుడని, విశ్వరూపుడని తలచెద.

కిరీటినం గదినం చక్రిణంచ తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తాద్దీప్తానలార్కద్యుతి మప్ర
మేయమ్॥ ౧౭

(౧౭) తేజోరాశివై అన్నిదిక్కులయందు ప్రకాశించుచు చూచుటకు అశక్యుడవయి నాల్గుప్రక్కల జ్వలింపుచున్న, అగ్నిసూర్యులవంటి తేజస్సుగల అప్రమేయుడవైన నిన్ను కిరీటము, గద, చక్రము, ధరించువానిగ జూచుచున్నాను.

త్వ మక్షరం పరమం వేదితవ్యం త్వమస్యవిశ్వస్యపరంనిధానమ్
త్వ మవ్యయశ్శాశ్వతధర్మగోప్తాసనాతనస్త్వం పురుషోమతో మే॥

(౧౮) కృ—చూచితివా. అ—చూచితిని.

కృ—ఏమని తోచుచున్నది.

అ—౮ అధ్యా॥ ౨౧ శ్లో॥ ౮ అధ్యా॥ ౩, ౧౧ శ్లోకములలో అక్షరమని చెప్పితివి. అంతమాత్రము చెప్పుట చాలదు. నీవు పరమఅక్షరము. నీవిట్టివాడవైయుండియు, ఆత్మప్రశంసయగునని అక్షరమని మాత్రము చెప్పికొంటివి. తెలియవలసిన దానిలో ముఖ్యము నీవు. ౯ అధ్యా॥ ౧౮ శ్లో॥ చెప్పినటుల నీవు నిధానముకాదు. పరంనిధానము, నాశరహితము, అనాదిధర్మమును రక్షించువాడు(లేక) శాశ్వతా! ధర్మగోప్తా! ౨ అధ్యా॥ ౨౦ శ్లో॥ చెప్పిన నాశరహితుడవు. అనాది పురుషుడవు.

కృ—ముఖప్రీతికయి యిట్లు చెప్పుచున్నావా. అ—నాకే తెలిసినది.

అనాదిమధ్యాన్త మనన్తవీర్య మనంతబాహుం శశిసూర్యనేత్ర
మ్। పశ్యామి త్వాం దీప్త హుతాశవక్త్రం స్వతేజసా విశ్వ మి
దం తపన్తమ్॥ ౧౯

(౧౯) కృ—అంతము చూడుము.

అ—ఆది తెలియలేదు. ఆదియుండలేదు. వీర్యయుక్తుడయి అనేక బాహువులు కల్గి సూర్యచంద్రులు కండ్లుగ గలిగి,

ద్వైతము—సూర్యచంద్రులు కండ్లలోనున్నారు.

అద్వైతము—సూర్యచంద్రులు కండ్లుగనున్నారు.

విశిష్టాద్వైతము—ఇచట అనేక కండ్లున్నవని తెలియబడుటచేత స్వామికి సూర్యచంద్రులు కన్నులనుట సరికాదు. భక్తులకు చంద్రునివలె చల్లగనుండు చూపులోను, శత్రులకు సూర్యునివలె తపింపజేయునట్లుండు కన్నులుగలిగిఅనిభావము. అగ్నినోటిలోను,

అద్వైతము—అగ్నికి అదిచోటు, ద్వైతము—అగ్నిముఖముగ నున్నది

విశిష్టాద్వైతము—అగ్నివంటి ముఖము. ఇట్లుకల్గిన తేజస్సుచేత లోకమును కాల్చుచున్నావు.

ద్యావాపృథివ్యో రిద మంతరంహి వ్యాప్తం త్వయైకేన దిశశ్చ
సర్వాః। దృష్ట్వాఽద్భుతం రూప ముగ్రం తవేదం లోకత్రయం
ప్రవ్యథితం మహాత్మన్॥ ౨౦

(౨౦) నీవొకనిచేత దశదిక్కులును వ్యాపించినది. మహాత్మా! త్రైలోక్యములు ఆశ్చర్యమును భయమును జెందుచున్నవి. గొప్పరూపముగలవాడా, ఇందుచేత నీరూపమును ఉపసంహారముచేయుము. (అర్జునుని కొకనికి దర్శనమిచ్చు సందర్భమున త్రైలోక్యము లెట్లు చూడగలిగెననుటకు సమాధానము.)

ద్వైతము—అర్జునునియంతటి అధికారులకు భక్తులకు ఆదర్శన మాయెను.

అద్వైతము—అర్జునునికి భయముకలిగియుండినందున త్రైలోక్యములు భయపడునని తలచి అట్లు చెప్పెను.

విశిష్టాద్వైతము—త్రైలోక్యులు చూచియే యుండవలెను. ఏలన బ్రహ్మాదులు సహా తనరూపుచూచి భయపడినటులయిన, తన ప్రభావము అర్జునునికి బాగుగ తెలియునని యెంచి స్వామి త్రైలోక్యములకును దివ్యదృష్టి నిచ్చిరి.

అమీ హి త్వాం సురసంఘా విశంతి కేచి ద్భీతాః ప్రాంజల
యో గృణంతి । స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః స్తువంతి
త్వాంస్తుతిభిః పుష్కలాభిః॥ ౨౧

(౨౧) కృ—ఎల్లవారును భయపడుచున్నారా.

అ—విమానములోనుండువారు నీలో బోవుచున్నారు. కొందరు మరపుడని అంజలిచేయుచున్నారు. మహర్షులును సిద్ధులును స్వస్తియని పూర్ణస్తోత్రములు చేయుచున్నారు.

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ । గంధర్వయక్షాసురసిద్ధసంఘా వీక్షంతే త్వాం విస్మితాశ్చైవ సర్వే॥ ౨౨

(౨౨) కృ—వారెవరో చెప్పుము.

అ—రుద్రులు, ఆదిత్యులు, వసువులు, సాధ్యులు, విశ్వేదేవతలు, అశ్వినీదేవతలు, మరుత్తులు, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధులుచేరి అందరు ఆశ్చర్యపడ నిన్ను చూచుచున్నారు.

రూపం మహత్తే బహువక్త్రనేత్రం మహాబాహో బహుబాహూరుపాదమ్ । బహూదరం బహుదంష్ట్రాకరాళం దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాఽహమ్॥ ౨౩

(౨౩) కృ—వారు భయపడుటకేమి. నీకయికద యీరూపము చూపబడెను.

అ—ఓమహాబాహో! అనేకముఖములు, అనేకనేత్రములు, అనేకహస్తములు, పెక్కుతొడలు, అనేక ఉదరములు గలిగి అనేక కోరపండ్లచేత భయంకరమగు నీమహారూపము జూచి, నాకును భయముగ నున్నది.

నభస్స్పృశం దీప్తమనేకవర్ణం వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్। దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా ధృతిం న విందామి శమం చ విష్ణో॥ ౨౪

(౨౪) కృ—భయమేల, ఇట్టి రూపమును ఎపుడును చూడలేదు కద.

అ—భయముగనే యున్నది. కృ—ధైర్యముచేసికొనుము.

అ—విష్ణూ! ఆకాశమును చేరి జ్వలింపుచును, అనేకవర్ణములతోను, నోరుతెరచుకొని, జ్వలింపుచున్న విశాలమయిన నేత్రములు కలిగిన నిన్ను జూచి మనస్సు సమాధానముగ నుండలేదు.

కృ—ముఖము చూడుము. అ—ధైర్యము ఊరట కలుగలేదు.

దంష్ట్రాకరాళాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసన్నిభాని। దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ జగన్నివాస॥ ౨౫

(౨౫) కృ—అటులయిన ప్రక్కతిరుగుము. అ—దిక్కు తెలియలేదు.

కృ—సూర్యునిచూచి గుర్తించరాదా.

అ—(సూర్యునిమూడు చంద్రునికాంతి తెలియనటుల) కోరపండ్లచే భయంకరమయిన ప్రళయకాలాగ్నితో సమానమగు నీముఖములు జూచినమాత్రమున (సూర్యుడుండు స్థలమే తెలియలేదు. అందువలన) దిక్కు తెలియలేదు.

కృ—నీవు చూపుమనిన చూపుటయేమి, నీవు రావించుమనిన ఆపుటయా.

అ—దేవేశ జగన్నివాస! నే వేడెదను.

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః సర్వే సహైవావనిపాలసంఘైః । భీష్మో ద్రోణః సూతపుత్రస్తథాఽసౌ సహాస్మదీయైరపి యోధముఖ్యైః॥ ౨౬

వక్త్రాణి తే త్వరమాణా విశంతి దంష్ట్రాకరాళాని భయానకాని। కేచిద్విలగ్నా దశనాంతరేషు సందృశ్యంతే చూర్ణితైరుత్తమాంగైః॥

(౨౬, ౨౭) కృ—నీవు కోరినజయమును చూడుము.

అ—అనేకులయిన రాజులతోగూడి ఈధృతరాష్ట్ర పుత్రులందరును, భీష్ముడును, ద్రోణుడును, కర్ణుడును, మన ప్రధానవీరులతో చేరి, కోరపండ్లచే వికృతములయి భయంకరములగు నీముఖములందు కొందరు, శీఘ్రముగ ప్రవేశించుచున్నారు. కొందరు నలిగిన తలలతో పండ్లసందులలో అంటుకొనినవారుగా అగుపడుచున్నారు.

యథా నదీనాం బహవోఽంబువేగాః సముద్రమేవాభిముఖా ద్రవంతి । తథా తవామీ నరలోకవీరా విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి॥

(౨౮) కృ—ఎట్లుపడుచున్నారు.

అ—నదులు వేరువేరుగ నున్నపుడు నామరూపములు గలిగియుండును. సముద్రమున గలిసినపుడు నామరూపములు తెలియకపోవును. అట్లే ఈరాజులందరు నీనోటిలో బడుచున్నారు.

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా విశంతి నాశాయ సమృద్ధవేగాః తథైవ నాశాయ విశంతి లోకాస్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః॥

(౨౯) కృ—సముద్రమునబడి నామరూపముల వదలినను నీటికి నాశములేదు కదా. అట్లే వీరికిని నాశములేదు.

అ—ఎట్లయితే జ్వలింపుచున్న అగ్నియందు, శలభములు తాము నశించుటకై మిక్కిలి వేగముగ యెటుల పడుచున్నవో ఆప్రకారమే ఈరాజసమూహములును సంపూర్ణవేగముతో తాము నశించుటకు నీముఖమున ప్రవేశింపుచున్నవి.

లేలిహ్యసే గ్రసమానస్సమంతాల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః । తేజోభిరాపూర్య జగత్సమగ్రం భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో॥ ౩౦

ఆఖ్యాహి మే కో భవా నుగ్రరూపో నమోఽస్తు తే దేవ వరప్రసీ
ద। విజ్ఞాతుమిచ్ఛామి భవంతమాద్యం నహి ప్రజానామి తవ ప్ర
వృత్తిమ్॥ ౩౧

(౩౦, ౩౧) కృ—బయట వచ్చుచున్నారా.

అ—లోపల త్రోయుచున్నావు. కృ—ఇంకయు నేమున్నది.

అ—నీకిరణముల చేత సమస్తలోకములు తపించుచున్నవి. ఇట్టి యుగ్రరూపుడవగు నీవెవ్వడవు, నాకు దెలుపుము, నీకు మ్రొక్కెద, దేవేశ్వరా! అనుగ్రహింపుము. ఆది పురుషుడవయిన నిన్ను దెలియగోరెదను. నీవు చేయబోవు కార్యమేమి.

శ్రీభగవానువాచ.

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్ సమాహర్తుమి
హ ప్రవృత్తః। ఋతేఽపి త్వా నభవిష్యంతి సర్వే యేఽవస్థి
తాః ప్రత్యనీకేషు యోధాః॥ ౩౨

(౩౨) (అర్జునుడు నీవెవరని విశ్వరూపుడగు కృష్ణుని నడుగగా)

కృ—నేను కాలము, సర్వసంహారశక్తిగలవాడను, లోకములను నాశముచేయుటకు అవతరించియున్నాను.

అ—అటులయిన యిచటికేల వచ్చితివి.

కృ—ఇచ్చటకూడ సంహారమునకనియే వచ్చితిని.

అ—మమ్ములనుగూడ సంహరించెదవా.

కృ—మీయైదుగురిని మాత్రము విడిచి యిరుప్రక్కలలో నుండువారి నందరిని జంపెదను. నేను సర్వసంహారమూర్తిని కదా.

అ—ఇక నన్ను యుద్ధము సేయుమని చెప్పవు కద. కృ—ఎందుచేత.

అ—నీవు సంహారము సేయువాడవు కావున నీవే ఆపని ముగింపుము.

కృ—నేను తలచిన నింతకాలమా. ఆకార్యమొక క్షణముననే జరుగగలదు. నీవు లేకున్నను వీరందరును చత్తురు. నిన్ను కార్యముచేయుమనుటచేత నాకుశక్తిలేదనితలపకుము.

తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుంక్ష్వ
రాజ్యం సమృద్ధమ్। మయైవైతే నిహతాః పూర్వమేవ నిమి
తమాత్రం భవ సవ్యసాచిన్॥ ౩౩

(౩౩) అ—కోపపడకుము. తగువారు లేనపుడు కదా నేను యుద్ధము చేయవలయునని విన్నవించితిని. నాకు మోహము కలిగియే యున్నది. నీవే యీకార్యము గింపరాదా.

కృ—నేనే యీకార్యము చేయగలిగినను, నీవు నామాట వినుము, లెమ్ము

అ—ఎందున కయి.

కృ—కీర్తిపొందుటకు. ౨ అధ్యా॥ ౩౫ శ్లో॥ నిన్ను యుదారుడని గౌరవించినవారు,యిప్పుడు నిన్ను భయపడినవానిగ భావింపుదురని యింతకుముందే చెప్పియుంటినిగదా. అట్టి యపకీర్తి లేక కీర్తిని పొందుటకు.

అ—నీకు కీర్తిలేదా.

కృ—౧౦ అధ్యా॥ ౧౩ శ్లో॥ చెప్పినట్లు మహాత్ములకు నాగొప్పతనము తెలిసియేయున్నది. ౯ అధ్యా॥ ౧౧ శ్లో॥వలె మూఢులకు తెలియదు. నేను అనంతకీర్తిని. నేను యశస్వినియే పేరుకలిగియున్నాను. అందువలన నాకు కీర్తివలన ప్రయోజనము లేదు. పార్థసారథియను కీర్తియే నాకు చాలును.

అ—ఇందరిని నే నెట్లు చంపగలను.

కృ—వీరినందరిని నేనే చంపియున్నాను. (వీరికి శక్తి తగ్గిపోయి యున్నదని భావము.) నీవు నిమిత్తమాత్రముగ నుండుము.

అ—ఒక్కొక్క బాణమును వేసియేకదా వీరినందరిని జంపవలయును.

(ఈ శ్లోకమున కృష్ణుడు సవ్యసాచి యనుటచేత, ఎడమచేతితోగూడ బాణములను వేయుటకు శక్తిగలవాడవు. కావున నీవు సులభముగ యుద్ధముచేయ సమర్థుడవని భావము.)

అ—నిమిత్తమాత్రుడనయియుండి, వీరిని జంపినటులయిన నేను వీరినందరిని జంపితిని గాన నాకే రాజ్యము ముట్టవలయునని నీవందువా.

కృ—నాకు వలదు. నీవు అఖండసామ్రాజ్యము ననుభవింపుము.

ద్రోణంచ భీష్మంచ జయద్రథంచ కర్ణం తథాఽన్యానపి యోధ
వీరాన్ । మయా హతాం స్త్వం జహి మావ్యథిష్ఠా యుధ్యస్వ
జేతాసి రణే సపత్నాన్॥ ౩౪

(౩౪) అ—ఇతరులను నీవు చంపినను భీష్మద్రోణులను నేనే శ్రమపడి జయింపవలసియుండునని తలచెదను.

కృ—ద్రోణుని, భీష్ముని, జయద్రథుని, కర్ణుని, ఇకను ఇతరులయిన యోధులను నేనే చంపితిని. నాచేత జంపబడినట్టి వీరిని చంపుము.

అ—నీవు చెప్పువిషయము నిజమా కాదాయని సందేహము కలుగుచున్నది.

కృ—(అర్జునా!) రమ్ము. నీవు యుద్ధముచేసిచూడుము. శత్రువులను యుద్ధమున జయింతువు. (జయింతువనిసంగతిచెప్పినటులనే కృష్ణుడాశీర్వచనము చేయుచున్నాడు.)

సంజయ ఉవాచ.

ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలి ర్వేపమానః కిరీటీ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణంసగద్గదంభీతభీతః ప్రణమ్య॥

(౩౫) ధృతరాష్ట్రుడు—కృష్ణుడు సారథ్యముచేసి, ఉపదేశముచేసి, తన స్వరూపముచూపి అందరిని సుఖముగ జంపుట కుపాయముచెప్పి, నీవు నిమిత్తమాత్రముగ నుండుమని చెప్పి ప్రోత్సాహపరచి, వారి కనేకవిధముల సహాయము చేయుచున్నాడు. వారి కయి నేనేమియు సహాయము చేయనని ప్రథమమున బల్కియుండెను. కృష్ణుడిటుల చెప్పగా అర్జును డేమనెను.

సంజయుడు— ఈసంగతి విని అంజలిచేసి,వణకి, యిట్టి గొప్పవానిని దెలిసికొనజాలక అనేక యపరాధముల జేసియుంటినని తలచి, భయపడి, నమస్కరించెను. విశేషముగ నమస్కరించెను. (౧ అధ్యా॥ ౨౧ శ్లో॥ ఉభయసేనల నడుమ రథమును నిలుపుమని యధికారముతో బల్కియుండెను. ఇపుడట్లుగాక) గద్గదస్వరముతో నిట్లనెను.

అర్జునఉవాచ.

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్య త్యనురజ్యతేచ।
రక్షాంసి భీతాని దిశో ద్రవంతి సర్వే నమస్యంతిచ సిద్ధసంఘాః॥

(౩౬) అనేకొందరు నమస్కారమును, నీనామస్మరణమును చేయుచురు. అందుచేత భూతములు పరుగెత్తిపోవుచుండును. ఇది యేమియన్యాయము.కృష్ణునికేల యింతగౌరవమని యెంచితిని. అది యుక్తమేను. నీపేరు చెప్పినంతమాత్రమున జగత్తుకు ఆనందముకలుగును. అది యుక్తమనితోచినది ఈశ్లోకమును మంత్రశాస్త్రమున రక్షోఘ్నమంత్రమనిరి. అదియు సరియేను. పెద్దలెల్ల నీకు నమస్కరింపవచ్చునా యని తలచితిని.అట్లు నమస్కరింపకుండుటే తప్పని యిపుడు తోచుచున్నది. వారేల నమస్కరింపకుందురు.

కస్మాచ్చతేననమేరన్ మహాత్మన్ గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే।
అనంత దేవేశ జగన్నివాస త్వమక్షరం సదస త్తత్పరం యత్॥

(౩౭) నీవు మిగుల గొప్పవాడవు, బ్రహ్మకును పెద్దవాడవు, అతనిని పుట్టించువాడవు. ఇట్టివాడవగు నీకు వారేల నమస్కరింపరు. ఓయనంతా, ఓదేవేశ్వరా, ఓజగన్నివాసా. అక్షరమని చెప్పబడు జీవాత్మతత్వము నీవుగ నున్నావు.

ద్వైతాద్వైతము—కార్యకారణాత్మకమయిన, ప్రకాశించు ప్రపంచము యేదియున్నదో దానికంటెను నాశరహితమయిన పరబ్రహ్మము నీవు.

విశిష్టాద్వైతము—నాశరహితమయిన ఆత్మయు, కార్యకారణమగు ప్రకృతియు నీవు, ఇన్నిటికిని పైయధికారి నీవేను. (అన్నిటికన్న నెక్కువయినవాడవని చెప్పుట సరిగాని, ప్రకృతియు, జీవుడును నీవని చెప్పనగునాయనిన, ఆరెండును నీశేషభూతము, నీకార్యము అనియర్థము. ౧౩ అధ్యా॥న క్షేత్రక్షేత్రజ్ఞులు నాయధీనములని, నాశేషభూతములని చెప్పబోవుచున్నాడు గాన, ప్రకృత్యాత్మలు నీవనుటచేత ఐక్యమని తలపరాదు. ౪అధ్యా॥ ౨౪ శ్లో॥ బ్రహ్మార్పణమని చెప్పబడినందునను ఇట్లనుట అనుచితముకాదు.)

త్వమాదిదేవః పురుషః పురాణ స్త్వమస్య విశ్వస్యపరంనిధానమ్
వేత్తాసి వేద్యంచ పరంచధామ త్వయాతతం విశ్వమనంతరూప॥

(౩౮) నీవు ఆదిశేషుడవు, ప్రపంచమునకును ఆదిదేవుడవు, ఎన్నియో కల్పములకు ప్రపంచమునకు నీవాశ్రయము, తెలిసికొనువాడవు, తెలియబడువాడవు, గొప్పతేజస్సను అనుచున్నావు. అపరిమితరూప ! ఈలోకమంతయు నీచేత వ్యాపింపబడినది.

వాయు ర్యమోఽగ్ని ర్వరుణశ్శశాంకః ప్రజాపతి స్త్వం ప్రపితామహశ్చ । నమో నమ స్తేఽస్తు సహస్రకృత్వః పునశ్చ భూయో ఽపి నమో నమ స్తే॥ ౩౯

(౩౯) నీవు వాయువును, యముడును, అగ్నియును, వరుణుడును, చంద్రుడును, ప్రజాపతియును, పితామహుని తండ్రియును. (అన్ని బ్రహ్మ మననగునా యనిన వీరందరును నీశేషభూతులని భావము.) నీకు నమస్కారము, వేయిమారులు నమస్కారము. మరలమరల నమస్కారము.

నమః పురస్తా దథపృష్ఠత స్తే నమోఽస్తుతే సర్వత ఏవ సర్వ
అనంతవీర్యామితవిక్రమ స్త్వంసర్వంసమాప్నోషితతోఽసిసర్వః॥

(౪౦) నీకెదుట నమస్కారము, వెనుక నమస్కారము. ఓపూర్ణుడా! సర్వదిక్కులయందును నమస్కారము. అనంతవీర్యుడా అనంతపరాక్రముడా, (వీర్యమునకు పరాక్రమమునకు భేదమేమనిన మొదటిది శరీరబలము,రెండవది శస్త్రబలము. ఈరెంటిని గలవాడా యని యర్థము. లేక,ఒకేసంబోధన. అనంతవీర్యులకంటెను పరాక్రమముగలవాడా) సర్వరూపి. (సర్వరూపి యనుటచేత నద్వైతమని భావింపరాదు. ఏలననిన అన్నిటిలోను వ్యాపించియున్నావు. అన్నిటికి నీసంబంధమున్నదని అభేదముకాదని చెప్పినట్లు గ్రహింపవలయు.) ఇది విశిష్టాద్వైతము, ద్వైతము అభిప్రాయము.

అద్వైతము—ఇవన్నవలె అనుదానిలో ఆదేయని చెప్పవచ్చును. ప్రపంచమంతు ఏకీభావము. వేరుపడలేదు. ఐక్యముగా నున్నందున సర్వము నీవని భావము.

సఖేతిమత్వా ప్రసభంయదుక్తం హేకృష్ణ హేయాదవ హేసఖేతి।
అజానతామహిమానంతవేదంమయాప్రమాదాత్ప్రణయేనవాపి॥
యచ్చావహాసార్థ మసత్కృతోఽసి విహారశయ్యాసన భోజనేషు। ఏకోఽథ వా ప్యచ్యుత తత్సమక్షం తత్ క్షామయేత్వా
మహ మప్రమేయమ్॥ ౪౧

(౪౧, ౪౨) అ—ఇక నీరూపమును ఉపసంహారము చేయుము.

కృ—నన్నిట్టిఘనుడని తెలియక కదా యింతకాలము వ్యర్థముగ గడిపితివి.

అ—నీవింత పెద్దవాడవని, నీశక్తిని నీలోపలనే యుంచుకొనియున్నావని, యెఱుగనయితిని. ఓరిసఖా! యాదవా! ఓకృష్ణ యని పిలిచితిని. (పూతనాది రాక్షసులను జంపినవాడవని నీగొప్పతనము దలపనయితి.)

కృ—నీవట్లేల పిలచితివి.

అ—నీ మాహాత్మ్యమును దలపనయితిని. తప్పిగాని, స్నేహమువలనగాని, పరిహాసము చేసితిని. విహారములలోను, శయ్యాసన భోజనములలోను, ఒక్కడవుగ నుండునపుడును, నలుగురిలో నుండునపుడును పరిహాసము చేసితిని. లెక్కకు మీరినన్ని తప్పులు చేసితిని. మన్నింపవేడెద.

పితాసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో లోకత్రయేఽప్య
ప్రతిమప్రభావ॥ ౪౩

(౪౩) అసదృశ ప్రభావముగలవాడా నీవు ఈప్రపంచమునకు తండ్రివి, పూజ్యుడవు, గురువు, అందరికంటె పెద్దవాడవు, మూడులోకములలోను నీసమానుడు లేడు, నీకంటె అధికుడు త్రిలోకములలోను లేనేలేడు.

తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయే త్వామహ
మీశ మీడ్యమ్। పితేవపుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియా
యార్హసి దేవ సోఢుమ్॥ ౪౪

(౪౪) (ద్వైతము, విశిష్టాద్వైతము)—కనుక నమస్కరించి శరీరమును నేలమీదనుంచి ఈశ్వరుడవై, స్తోత్రార్హుడవైన నిన్నుప్రార్థించెదను. దేవా, పుత్రుని తండ్రి, సఖుని సఖుడు, క్షమించునటుల ప్రియుడనయిన నన్ను ప్రియుడవైన నీవు క్షమింపుము.

అద్వైతము—తండ్రి కొడుకుతప్పు లెరిగి దుఃఖముతో దూషించుకొనుచు మన్నించునుగాన అరీతి నీవు రక్షింపబోకుమా. సఖుడు సఖునితప్పులు తెలిసియుండి, పోనిమ్మని మన్నించితినని మన్నించునుగాన అరీతినిన్ని నీవనుసరింపకుము. ప్రియురాలి తప్పులనుసహా ఒప్పులనుగ భావించునట్టిప్రియునివలె నేజేసినతప్పులను ఒప్పులుగభావించి మన్నింపుము.

అదృష్టపూర్వం హృషితోఽస్మిదృష్ట్వా భయేనచ ప్రవ్యథితంమ
నోమే।తదేవమే దర్శయ దేవరూపం ప్రసీద దేవేశ జగన్నివాస॥

(౪౫) (అర్జునుడు పూర్వము తానుచేసియుండిన తప్పులను మన్నింపుమని విశ్వరూపుని వేడుకొని ఇట్లు చెప్పెను.)

అ—ఇక నీరూపమును చాలింపుము (ఉపసంహారము చేయుము.)

కృ—ఎందుచేత ఇట్టిరూపమును జూపుమని ప్రార్థించితివి.

అ—ఈరూపమును వర్ణించుటచేత నాకు సంతోషము గలుగలేదు.

కృ—అటు లనకుము, ఇంకను చూడుము.

అ—ఈరూపము చూచుటచేత భయ మగుచున్నది. నీముందటి సౌమ్యరూపమునే చూపుము.

కృ—నీ వాడినట్లు చేయుటకు నేనంతసామాన్యుడనా.

అ—దేవేశ! జగన్నివాస! నాయం దనుగ్రహ ముంచుము.

కృ—ఏరూపము చూప మనెదవు.

కిరీటినం గదినం చక్రహస్త మిచ్ఛామిత్వాం ద్రష్టుమహంతథైవ
తేనైవరూపేణ చతుర్భుజేన సహస్రబాహో భవవిశ్వమూర్తే॥

(౪౬) అ—సహస్రబాహూ! విశ్వరూపా! కిరీటము, గద, చక్రమును కలిగియుండిన నీరూపమును జూడగోరెదను. నాల్గుభుజములతోడనే యుండుము. (కృష్ణుడు నాల్గుభుజముల గల్గియుండెనా, రెండు భుజములే కల్గియుండెనా యను విషయమును వ్యాఖ్యాతలిట్లు తెలిపిరి.)

ద్వైతము—కొన్నిసమయములలో నాల్గుభుజములతో నుండెను. భక్తులకు నాల్గుభుజములతో గనబడుచుండెను. అట్లగుటచేత అర్జునునికి అట్లె నాల్గు భుజములతో దర్శనమిచ్చుచుండెను.

అద్వైతము—కృష్ణావతారకాలమున నాల్గు భుజముల గల్గియుండెను.

విశిష్టాద్వైతము—కృష్ణునికి మూడవస్థలు గలవు. జన్మకాలమున ౪ భుజములు కలిగియుండి దేవకీదేవి, వసుదేవుడు ప్రార్థించగా ౨ భుజములతోనుండెను. కంసుని జంపునపుడు ౪ భుజములు, తదితరకాలములందు రెండుభుజములేను.

మరికొందరు వ్యాఖ్యాత లిట్లభిప్రాయపడిరి. మనుష్యావతారమును జూచి మూఢులు పరిహాసము సేయుదురని ౯ అధ్యా॥ ౧౧ శ్లో॥ చెప్పబడుటచేత రెండుభుజములె యుండియుండవలయు. ఈశ్లోకమున కర్థమువేరుగనున్నది. చతుర్భుజః=చతుర్విధపురుషార్థముల ననుభవింపజేయుటకు శక్తిగలవాడా! ఇన=ప్రభూ! సహస్రబాహూ=వేయిబాహువులు గలవాడా, విశ్వరూపా అని సంబోధన. ఈరూపమున సహస్రబాహుల గలిగియున్నాడనియు పరమపదమున నుండునపుడు నాల్గుభుజములనియు స్థిరపరచిరి.

శ్రీభగవానువాచ.

మయా ప్రసన్నేన తవార్జునేదం రూపంపరం దర్శిత మాత్మ
యోగాత్। తేజోమయం విశ్వ మనంత మాద్యం యన్మే త్వ
దన్యేన నదృష్టపూర్వమ్॥ ౪౭

(౪౭) కృ—మరల లభించునట్టి రూపము కాదు. బాగుగ జూడుము. బ్రహ్మా
దులకు సహా లభించునట్టి యసాధారణరూప మిది. ఇట్టి గొప్పరూపము నీవు దయచేత
చూపితిని. నీకుమాత్రమని (మఱియొకయర్థము) (అద్వైతము.) నాతేజస్సు నాసామ
ర్థ్యముచేత చూపితిని. (విశిష్టాద్వైతము) నాసంకల్పముచేత అనంతమయినది, ఆది
మూలము, నీవు తప్ప నితరు లింతకు పూర్వము చూడని రూపమును జూపితిని.

నవేదయజ్ఞాధ్యయనైర్నదానైర్నచక్రియాభిర్నతపోభిరుగ్రైః
ఏవంరూపశ్శక్య అహం నృలోకే ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర॥ ౪౮

(౪౮) కురుశ్రేష్ఠా వేదములచేతగాని, యజ్ఞములచేతగాని, అధ్యయనములచేత
గాని, దానములచేతగాని, యాగక్రియలచేతగాని, ఉగ్రతపస్సులచేతగాని నీవుతప్ప మరెవ
నికిని, మనుష్యశరీరమునుండి, ఈరూపముతో నన్ను జూచుటకు శక్యముకాను.

మా తే వ్యథా మా చ విమూఢభావో దృష్ట్వా రూపం ఘోర
మీదృఙ్మమేదమ్ । వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం తదేవ
మేరూపమిదం ప్రపశ్య॥ ౪౯

(౪౯) అ—నాయందు పరమానుగ్రహము చూపబడెను.

కృ—బాగుగ చూడుము, భయము మోహము వలదు. ఈఘోరరూపమునుజూచి
భయమువిడిచి సంతోషముతో నుండుము. (తదేవమేరూపమిదం ప్రపశ్య, అనుటకు
కొందరు సారథివేషముతోడనే చూడుమని చెప్పినట్లభిప్రాయపడిరి. ఇదం = ఈయని
యు, ప్రపశ్య = బాగుగ జూడుమనియు చెప్పుటచేత నీచేత ప్రార్థింపబడిన, నాచేత
జూపబడినరూపమును బాగుగ జూడుమని యర్థము. వ్యపేతభీః = భయముపోయినవాడ
వగుచు అనుటచేత పెద్దరూపమును చూచికదా భయముకలిగియుండవలెను. కాన విశ్వ
రూపమేయని మఱియొక భావము.)

సంజయ ఉవాచ.

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా స్వకం రూపం దర్శయామాస
భూయః । ఆశ్వాసయామాస చ భీతమేనం భూత్వా పునస్సౌ
మ్యవపుర్మహాత్మా॥ ౫౦

(౫౦) సంజయుడు—ఆరూపముమీద భక్తికల్గుటకయి పైయట్లుచెప్పి వాసు
దేవుడు స్వస్వరూపము చూపెను.

(స్వంతరూపమును జూపెననుటకు వ్యాఖ్యాత లిట్లభిప్రాయపడిరి.) విశ్వరూప
ము మాత్రము హరికి స్వంతము కాదా యనిన, విశ్వరూపము భగవంతునికి స్వంతమయి
యుండినను, వసుదేవునికి యీదేహము స్వంతముగ నుండుటచేత యీపద మతనియవతా
రమును దెలియపరచెను.

అనంతాకారమయినందుచేత భయంకరమయిన తేజోమయ దేహము కలిగినవాఁడునైనాను. తన
చిన్నరూపమును జూపెను. లేక తిన్న చేరినవారు సుఖపడునట్లుగ, గోపికలు సంతోష
పడునట్టుల సుందరరూపము చూపుమనెను.

(ప్రపంచలోనుండి అధికప్రకాశమును చూచి యిల్లుచేరి యిరుగుపొరుగులమఁజూచి
కనుపడక అల్లాడునట్టుల, అర్జున తల్లడిల్లుచుండెను. మరల అట్టి రూపమును చూపునే
మోయని భయపడుచుండెను. నీకన్నులను నీకిచ్చితిని. ఇక యీరూపమును చూపను
అని హరి సౌమ్యరూపముతో సమాధానపరచెను.

అర్జున ఉవాచ.

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః॥ ౫౧

(౫౧) అ—ఈరూపము చూచుటకు సుఖముగనున్నది. నామనసు ఎచ్చటికో
పోయియుండెను. నీ మనుష్యరూపమును జూచి అది స్థిమితపడినది. నా స్వభావమును
పొందితిని.

సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః॥ ౫౨

(౫౨) కృ—అర్జునా, నీమాటవలన నేనిప్పుడు చూపినట్టిరూపము తక్కువదైన
దని భావమగుచున్నది. అట్లు పలుకకుము, అది గొప్పది, నీవు దానిని జూచుటకు యోగ్యు
డవుకావు, సాధారణమయినది కాదు, మిక్కిలి దుర్లభమయినది, సుదుర్దర్శం=భక్తులకు
దర్శించుటకు సులభమయినది, అభక్తులకు దుర్దర్శమయినది, బ్రహ్మాదులు సహా ఇట్టిరూప
మును జూడగోరుచుందురు, వారికిన్ని యీరూపము చూపను, అట్టిరూపమును నీకు జూ
పితిని, దీని జూచుటకు నీకు యోగ్యతలేదు.

నాహం వేదైర్నతపసా న దానేన న చేజ్యయా
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా॥ ౫౩

(౫౩) అ—మహా గొప్పవారికిని దీని జూపవా.

కృ—వేదములు జదివిగాని, తపస్సుచేసిగాని, యాగములసలిపిగాని, నాయథార్థ
స్వరూపమును, నీవిపుడు చూచినటుల, చూచుటకు సాధ్యముకాదు.

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున
జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుంచ పరంతప॥ ౫౪

(౫౪) అ—ఇంత గొప్పస్థితిలోనుండు నిన్నెల్లవారును పొందుటెట్లు. నీమాట
వలన భయమగుచున్నదే.

కృ— ఒకయుపాయము సెప్పెదను. అనన్యభక్తి చేయుము, నాయిట్టిరూపమును దెలియనగును, దర్శింపనగును, పొందనగును.

అ— నే నేతెరగలివాడనో, (కృష్ణుడు ౫౪ శ్లో॥ న పరంతప యని సంబోధించినందున, అంతశ్శత్రులను జయించినవాడవు, నీకు మోక్షమే లభించునని భావము.)

మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః
నిర్వైర స్సర్వభూతేషు యస్స మామేతి పాండవ॥ ౫౫

(౫౫) అ— ౭, ౮, ౯, ౧౦ అధ్యా॥లు విని, ౧౧ అధ్యా॥లో విశ్వరూపమును దర్శించి, భక్తికలిగి నీమాటలను నమ్మియున్నాను. నే నిపుడు చేయవలసినపని యేమి.

కృ— నాకయి కర్మమును చేయుము, ఫలముకోరకుము, అట్టుల చేసెదవా.

అ— నిన్నేమని తలపవలెను. కృ— నన్ను పరదైవమని భావింపుము.

అ— ఈశ్వరుడని తలచి కర్మ చేయవలయునా.

కృ— ఈశ్వరుడని తలచినమాత్రము చాలదు. విసుగులేక, ప్రీతితో నాకైంకర్యము చేయవలయును. నాభక్తుడవుగ నుండుము. ఆభక్తి అవిచ్ఛిన్న స్నేహధారా ప్రవాహమువలె నుండవలయును. భార్యాపుత్రధనారామములమీదికంటెను నాయందు వేయిరెట్లు యెక్కువప్రీతి యుంచవలయు. (సర్వత్ర నేనే యుండుటచేత) ఎవ్వరియందును ద్వేషముంచకుము. ఇట్టి భక్తిగలవాడవైనచో మోక్షసుఖము కలుగును.

అ— ఈసంగతి నాకొరకు మాత్రము చెప్పబడెనా.

కృ— బ్రహ్మసృష్టియందు యెవ్వరు యీప్రకారము నడతురో వారందరు మోక్షమును పొందుదురు.

అ— నాకు మోక్షము కలుగవలయునే.

కృ— నీవును యిట్లు నడచుకొనుము. నీకు మోక్షమనుమహాఫలము లభించును.

ఇతిశ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే విశ్వరూప సందర్శనయోగోనామ
ఏకాదశోఽధ్యాయః.

ద్వాదశోఽధ్యాయః.

భక్తియోగః.

అర్జున ఉవాచ.

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే
యేచాప్యక్షర మవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః॥ ౧

శ్రీభగవానువాచ.

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాః॥ ౨
యే త్వక్షర మనిర్దేశ్య మవ్యక్తం పర్యుపాసతే
సర్వత్రగ మచింత్యంచ కూటస్థ మచలం ధ్రువమ్॥ ౩
సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః॥ ౪
క్లేశోఽధికతర స్తేషా మవ్యక్తాసక్త చేతసామ్
అవ్యక్తాహి గతి ర్దుఃఖం దేహవద్భి రవాప్యతే॥ ౫

(౧ మొ॥ ౫ వరకు) ౧౧ అధ్యా॥ ౫౫ శ్లో॥ సర్వావస్థలను తనపనిముగనే యుపాసింపవలయునని శ్రీకృష్ణుడు చెప్పగా అర్జును డిట్లు అడుగుచున్నాడు.

ద్వైతము — ౭ అధ్యా॥ మొ॥ అనేక యధ్యా॥లు వింటిని. నీరూపమును సాక్షాత్ దర్శించితిని. ౯ అధ్యా॥ ౨౦ శ్లో॥ నిన్నారాధించి ఫలము కోరువారు కలరంటివి. ౨౧ శ్లో॥ అట్లు కోరినట్టులయిన పునర్జన్మ మెత్తుదురంటివి. ౨౨ శ్లో॥ నిన్ను నమ్మినవారి యోగక్షేమములను నీవుచూతునని పలికితివి. ౭ అధ్యా॥ ౨౩ శ్లో॥ ఎవరినారాధించినవారు వారిని చేరుదురంటివి. ౮ అధ్యా॥ ౧౬ శ్లో॥ బ్రహ్మలోకముదనుక పోయినను పునర్జన్మము కలదంటివి. ఇన్ని కారణములచేత నిన్నే యారాధింపవలయునని యు, బ్రహ్మాది దేవతలను నారాధింపకూడదనియు తెలిసినది. అయితే అవ్యక్తము అక్షరము అని చెప్పబడు నీభార్యయగు లక్ష్మీదేవిని నారాధింపవచ్చునా, కూడదా. ఆమెకు మోక్షమిచ్చు అధికారము లేదా. ఇట్లు మీయిరువురిని యుపాసించువారలలో నెవ్వరు శ్రేష్ఠులు. (ఇట్లర్జునుడడుగగా స్వామికి తనపత్నిగ నుండు లక్ష్మిని ఆరాధింపవలసినది యుచితము కాదనియు, ఆరాధింపుమనిన నామెనే యారాధింతురనియు యోచనసగల్గి యిట్లు బదులుచెప్పెను.)

కృ— ఎవరు నాయందు మనసుంచి నానిత్యసంబంధము గోరి మిక్కిలి శ్రద్ధతో నన్నారాధించుచున్నారో వారే శ్రేష్ఠులు.

అ— ౭, ౮ అధ్యా॥లలో నీవుచెప్పిన సంగతి విని నీ వారాధ్యుడవని యెరిగియే యున్నాను, నీభార్యయగు లక్ష్మీదేవి సంగతి చెప్పుము.

కృ— అనిర్దేశ్యమయి, అవ్యక్తమయియుండునట్టి, సర్వత్రనిండియుండు, (స్వామికి దేశ, కాల, గుణ, వ్యాప్తులుకలవు. లక్ష్మికి గుణవ్యాప్తితప్ప తదితర రెండువ్యాప్తులుగలవు.) చింతింపనసాధ్యమయినట్టియు, నిర్వికారియయి, చలింపని, శాశ్వత

మయిన (బ్రహ్మములవలె నొకకాలమునబట్టి యొకకాలమున గిట్టకయుండు) అక్షరమను లక్ష్మీదేవిని నారాధించుటకు యింద్రియనిగ్రహ ముండవలయు, తల్లియగు ఆమెకు అందరు సములుగాన సర్వత్ర హితవుకోరుచు సమబుద్ధితో నుండవలయు, ఈరీతిగ లక్ష్మిని నుపాసించువారును నన్ను చేరుదురు. నిశ్చయముగ నాయొద్ద రానగును.

అ — ఇపుడు యిరువురు ఆరాధ్యులేర్పడిరి కదా, (తండ్రియయి పురుషుడయి యుండుటచేత స్వామికి ఒకానొక సమయమున జీవునిమీద నాగ్రహముకలుగును. ఇతనికి నిగ్రహానుగ్రహశక్తులు కలవు. తల్లియైయుండు లక్ష్మికి యీశ్వరుని కుండునిగ్రహము లేదు. ఈమెకు సకలమును తెలియును. అయితే భక్తులను నిగ్రహించుటమాత్ర మామెకు దెలియదు. ఇట్టి) దయాసముద్రయయిన లక్ష్మినే యారాధించెదను.

కృ — ఇంద్రియనిగ్రహ ముండవలసియుండుటచేత నీమెనునారాధించుట కష్టతరము, తప్పినడచిన అనర్థము సంభవించును. అవ్యక్తమను లక్ష్మిని నారాధించునెడలనవ్యక్తమను ద్వారము ప్రాణులకు దుఃఖమువలన లభించును. ఆరాధించువారి నాపాదమస్తకముధ్యానింపవలసియుండును. ఇట్లుధ్యానించునపుడు ఆమెస్త్రీయయినందునవా మెయంగ సౌందర్యమునకు నోడి మనసుచలించిన పక్షమున నదియే యనర్థమునకు గారణమగును.

అ — అటులయిన లక్ష్మిని నారాధింప గూడదు.

కృ — ఆమెను నారాధింపకుండిన నేను ఫలమిత్తునా, కాంతపర కామెనుసహా గౌరవింపవలసినదేను. నన్ను పూజింపవలయును, లక్ష్మితోగూడియుండు పరబ్రహ్మమును దలపవలయును.

అద్వైతము. అ — ౧౧ అధ్యా॥ ౫౫ శ్లో॥లో నిన్ను భక్తిచేయుమంటివి, నీవు సగుణముకదా, నిన్నెట్లు తలపవచ్చును. సగుణము మిథ్యాభూతముకద, ఇది మోక్షసాధనోపాయమగునా. నిర్గుణముకదా పొందవలయు.

కృ — అది నారదామలసు. రెండుసమానములే. సగుణోపాసనమే చేయుము.

అ — నిర్గుణము సంగతిని జెప్పుము. సగుణము సంగతి వినుచునే యున్నాను.

కృ — నాశరహితమయి, ఇట్టిరూపమని చెప్పుట కలవికానిదయి, లేకులేదనే పరబ్రహ్మముగనుండి, సర్వతో పాణిపాదములుగలిగి, మనసుచే చింతింప నసాధ్యమైన మాయకాధారమయి, చలింపని, నిత్యముగనుండు నిర్గుణపరబ్రహ్మవిషయమును అడుగవలయునా. ఇదివరకే ౭ అధ్యా॥ ౧౮ శ్లో॥ అట్టివాడు నేనేయని చెప్పియుంటినే, అందుచేత యోచన యేమున్నది.

అ — అటులయిన నింత గొప్పదగు నిర్గుణమునె యుపాసించరాదా.

కృ — ఉపాసింపవచ్చును. అవ్యక్తమును తలచుట క్లేశాధికతరము. దేహాభిమానము గలవారికి ఆయారాధనము సరిపడదు. అందుచేతనే ౧౧ అధ్యా॥ ౫౫ శ్లో॥లో సగుణోపాసన చేయుమంటిని.

విశిష్టాద్వైతము. అ — ౧౧ అధ్యా॥ ౫౫ శ్లో॥ నిన్ను ఆరాధింపుమని చెప్పితివి. అక్షరమయిన, అవ్యక్తమయిన ఆత్మోపాసన చేయరాదా. ఈరెంటిలో నేదిశ్రేష్ఠతరము. ౫ అధ్యా॥ ౨౧ శ్లో॥ చెప్పిన ఆత్మస్వరూపమును నుపాసింపరాదా.

(౯ అధ్యా॥౧౩, ౧౪శ్లో॥ ఉపాసనమనగా, భజించుట, కీర్తనముచేయుట, నమస్కరించుట మొదలగు కార్యములని చెప్పబడియున్నది. ఆత్మోపాసన అనగా ఆత్మను భజించుట, ధ్యానించుట, ఆత్మను శ్లాఘించుకొనుట మొదలగు కార్యముల జేయవలయునని అర్థమగును. అది యొంటిమాత్రమును ఆత్మోపాసనమని భావింపరాదు. ఆత్మోపాసనమనిన ౧౦ అధ్యా॥ ౧౧ శ్లో॥లో అజ్ఞానావృతమయిన జ్ఞానమును ప్రసాదింపుమని భగవంతుని ప్రార్థించుటే. భగవదుపాసనమన భగవంతుని జేయుటకయి భగవదుపాసన చేయుట. ఈరెండును భగవదుపాసనము లేదు.)

కృ — నన్ను నుపాసించుటే శ్రేష్ఠము.

అ — ఆత్మను స్వంతస్వరూపము లభించుటకన్న నెక్కుడు లాభమేమున్నది. అది యెచ్చట లభించినను సరేకదా. వైకుంఠమునందే అనుభవింపవలయునని విధియేమి. దీని నుపాసించెదను.

కృ — శబ్దములచేత బ్రతిపాదింపగూడని, ఇంద్రియగోచరముకాని సర్వదేహములయందుండియు చింతింపగూడని, సాధారణమయిన (శరీరము లనేకములయందు ఏకరూపమయి) పరిణామములేక నిత్యమయిన అక్షరమును (జీవాత్మను) ఇంద్రియ సమూహములను వానివృత్తులనుండి నివర్తింపజేసి సర్వభూతములయందు సమబుద్ధితో నుపాసించువారును సర్వభూతములకు హితముకోరువారయి నన్నే పొందుచున్నారు.

అ — అటులయిన ఆత్మోపాసనమే చేసెదను.

కృ — అవ్యక్తమను ఆత్మను అనుసరించుట దేహాభిమానులకు కష్టము. భగవద్గుణముల వర్ణించుచుండిన శీఘ్రమున భక్తికలుగును. శరీరమే ఆత్మయని తలచుచుండు వానికీకార్యము అసాధ్యము.

యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే॥ ౬
తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్
భవామి నచిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్॥ ౭

(౬, ౭) అ — స్వంతసుఖము లభింపవలయునే.

కృ — నన్ను తలచినటులయిన ప్రకృతిబంధము వీడిపోవును. ప్రకృతిని విడిపించుపని నాది. నన్నారాధించుటచేత నిత్యసూరులతోడ నాసౌఖ్యమును అనుభవింపవచ్చును. (పరమాత్మోపాసనకు, భగవల్లాభము, ఆత్మలాభము, రెండులాభములు కలుగును.

౨ అధ్యా॥లో చెప్పినట్లు కర్మముచేసి ౯ అధ్యా॥ ౨౭ శ్లో॥వలె అర్పణముచేసి, ౨౬ శ్లో॥వలె నన్నారాధించుట అతిసులభము. అట్లారాధించుటకులేకున్నను ౯ అధ్యా॥ ౨౭ శ్లో॥వలె అర్పణమునయినను చేయవచ్చును. నేను పెద్దవాడనని తెలిసికొనుము. నన్నాశ్రయించి మరియొకరి నాశ్రయింపరాదు. ఇట్టియోగము చేయవలయును.

ద్వైతము.—భక్తియోగమును. అద్వైతము—ధ్యానయోగమును.

విశిష్టాద్వైతము — కర్మయోగమును.

అ— ఇట్లుచేసిన నీవేమి దయచేయుదువు.

కృ—మృత్యుసంసారమునుండి లేవనెత్తుదును. అ—బహుదినములకా.

కృ—అతిత్వరలోనే. ౫ అధ్యా॥ ౧౯ శ్లో॥వలె ఈజన్మమందే కలుగును.

అ—ఇట్టి యుపకారము చేయుటకయి నీకేమయినను యీయవలయునా.

కృ—నేను శ్రియఃపతిని, నాకేమికావలయును, మీవలన కావలసినది మనస్సు ఒక్కటియే, ప్రీతియుండిన చాలును, దానివలన సంప్రీతుడనయి రక్షించెదను. (భగవంతుడు నమ్మినవారిని కాపాడునాయనిన, భాగవతమున త్వయ్యావేశితచేతసా అని బ్రహ్మయు, భగవద్గీతలో మయ్యావేశితచేతసా అని స్వామియుచెప్పుటచేత, భగవంతునియందు మనసుంచినవారు సంసారసాగరమును గోవత్స పాదతుల్యముగ దాటుదురను విషయమును తండ్రివ్రాసిన పత్రములో కొడుకు చేవ్రాలుచేసినట్లున్నది. కాన భగవంతునియందు మనసుంచిన అతడు సంసారసాగరమును దాటించును.)

అద్వైతము—అసగుణబ్రహ్మమునకు నిర్గుణబ్రహ్మముతో చేర్పు శక్తికలదా.

కృ—మధుసూదన సరస్వతి యభిప్రాయము, సముద్ధర్తా=గొప్పదియగు సగుణమును నాశ్రయించిన శ్రమములేకుండ నిర్గుణమునకు పోవచ్చును.

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం నసంశయః॥ ౮

(౮) అ—నన్నిపుడేమి చేయమనియెదవు.

కృ—మనసును నాయందుంచుము. (కేవల యుపచారముచేత ప్రయోజనము లేదు. తెల్లవారకమునుపే లేచి సహస్ర తామరపుష్పములకయి నానాప్రదేశములుతిరిగి తుదకు మధ్యాహ్నకాలమునకు సంపాదించి తీసికొనివచ్చి పూజించునపుడు ప్రొద్దుపోయెననియు, ఆకలియనియు యోచించుచు భక్తిలేక ఆపుష్పములను దేవునిమీద వేసినంతనే ప్రయోజన మేమియుండును. సుమనస్సును = రాగద్వేషములులేని మనస్సును, సుమనస్సుగ జేసికొని=పుష్పముగ జేసికొని, యిట్టి వాడిపోని పుష్పమును భగవంతునికి నమర్పింపరాదా. ఇట్లని యొకభక్తుడు దెలిపెను.)

ద్వైతము. అ—చందన పుష్పములతో పూజించెదనుగాని ౬ అధ్యా॥ ౩౪ శ్లో॥లో దెలిపినటుల మనస్సును నిల్పుట కష్టము.

కృ— మంచిచెడ్డలను విని తెలిసికొనవలయును. ౫ అధ్యా॥ ౧౦ శ్లో॥వలె [illegible] చేతఁ దెలిసికొనవలయును, నమ్మికతో నుండవలయును.

అ— ఇట్లుండిన నేమగును. కృ— నాలో చేరగలవు.

అ— ఎన్నాళ్లుండవలెను.

కృ— నన్ను జేరినపిమ్మట విడువనే విడువను. ౮ అధ్యా॥ ౧౬ శ్లో॥లో నీసంగతి చెప్పితిని.

అ— ఈమాట నమ్మఁదగినదియేనా.

కృ— ౩అధ్యా॥ ౪౦శ్లో॥వలె సంశయింపవలదు. నాసంగతి వినియున్న, నావిశ్వరూపమును దర్శించియున్నావుగదా.

అథ చిత్తం సమాధాతుం నశక్నోషి మయి స్థిరమ్
అభ్యాసయోగేన తతో మా మిచ్ఛాప్తుం ధనంజయ॥ ౯

(౯) అ— మనోబుద్ధుల నిల్పుటకు వల్లకాదని తలచెదను.

కృ—నాయందు స్థిరముగ మనసుంచుటకు వల్లకాకుండినయెడల, అభ్యాసమును యుపాసనచేయుము. (అభ్యాసమనగా ౬ అధ్యా॥ ౨౬శ్లో॥ ౨ అధ్యా॥ ౫౦ శ్లో॥వలె మనసును విషయములనుండి తిన్నగ త్రిప్పుట.)

అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మ పరమో భవ
మదర్థ మపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి॥ ౧౦

(౧౦) అ— అదియును కానిపనియే.

కృ—౨, ౩, ౪, ౫, అధ్యా॥లలో తెలిపినట్లు నివృత్తికర్మ చేయుము. నాముఖోల్లాసకర్మ చేయుము. ౩అధ్యా॥ ౯శ్లో॥ చెప్పిన యజ్ఞార్థమైన కార్యమును చేయుము.

అ—ఈకర్మము చేసినటులైన చాలునా.

కృ—నాకై కర్మములనుచేసినను అదియే చాలును. ౨ అధ్యా॥ ౫౨ శ్లో॥న యిట్లు చెప్పితిని.

అథై తదప్యశక్తోఽసి కర్తుం మద్యోగ మాశ్రితః
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ౧౧

(౧౧) అ— ఫలముకోరక కర్మముచేయడమే జ్ఞానము కలిగినందుకు గురుతుగ నున్నది. అంతఃకరణ శుద్ధికేగద కర్మము చేయవలయును. కర్మఫలము కోరనపుడు జ్ఞానము కలిగియుండును. కాన నట్లు జ్ఞానపూర్వకముగ నివృత్తికర్మముచేయుటకును వీలుపడలేదు. అపుడేమి గతి.

(ద్వైతము.) కృ—ప్రవృత్తికర్మమునే చేయుము.

అ—నీ వాకర్మమును అంగీకరించెదవా.

కృ — ఫలముకోరుచున్నైనను కర్మము చేసినయెడల, శాస్త్రమునందు నమ్మకము గలిగియున్నాడని భావించి, కరుణించి, హృషీకేశుడనుగాన ౨ అధ్యా॥ ౬౧శ్లో॥నలె అమనసును దిద్దుదును. (నాస్తికునిదిద్దుట కష్టము. ప్రవృత్తికర్మనైనను చేసి, భగవదర్పణము చేసినట్లైన నాను కృపకలిగి నివృత్తికర్మ చేయునట్లు అనుగ్రహించెదను. పిమ్మట అభ్యాసముచేసి మనసును నిలిపి భగవదాజ్ఞప్రకారము నడువవచ్చును.

అద్వైతము — ౨ అధ్యా॥ ౪౯, ౪౩, ౪౪ శ్లో॥లలో ప్రకారము ప్రవృత్తికర్మము నిందితమైనదిగాన దీనికిత్రోనయీయరాదు. నివృత్తికర్మ చేయుటను సాధ్యపడనప్పుడు పెద్దలయొద్దపోయి నివృత్తికర్మను తెలిసికొనవలయును. నాయందుభక్తిగల, సంబంధముగల, తెలిసినయాచార్యుని ఆశ్రయించి విషయమును తెలిసి మనసును దిద్దుకొని శ్రమపడి స్థితికి రావలసినదేను. ౧౩ అధ్యా॥ ౨౬ శ్లో॥నలె వినికిని ఆశ్రయించినవారు సహామోక్షమును పొందుదురు. (ధ్యానముచేత, కల్లకానియెడ పరోక్షజ్ఞానముచేత, అది యు కానిపక్షమున నివృత్తికర్మముచేత,నదియుకానిచో పెద్దలయొద్ద తెలిసికొని ఆప్రకారము ప్రవర్తింపవలయును.

విశిష్టాద్వైతము — నివృత్తికర్మ చేయుటకు శక్తిలేకుండినను, నన్నుపొందవలెనని తోచకుండినను, స్వస్వరూపమునైనను దెలిసికొనుము. అయోగమునైనను, చేయుము.

ద్వైతాద్వైత విశిష్టాద్వైతములందు నివృత్తికర్మము వరకు మూడుకరగతుల యభిప్రాయమొక్కటేను. కడపటితరగతియందు ౧౧ శ్లోకార్థము మాత్రము భేదము.

శ్రేయో హి జ్ఞాన మభ్యాసాత్ జ్ఞానా ద్ధ్యానం విశిష్యతే
ధ్యానా త్కర్మఫలత్యాగ స్త్యాగా చ్ఛాంతి రనంతరమ్॥ ౧౨

(౧౨) ద్వైతము — అజ్ఞానపూర్వకమగు అభ్యాసముకంటెనుజ్ఞానము శ్రేష్ఠము. పట్టిజ్ఞానముకంటెను జ్ఞానముతోజేరిన ధ్యానము శ్రేష్ఠము. పట్టిధ్యానమునకంటెను కర్మఫలత్యాగముతోగూడిన ధ్యానము శ్రేష్ఠము.

అ — ఇట్లు చేసినపిమ్మట నేమగును.

కృ — అపరోక్ష జ్ఞానమువలన మోక్షము కలుగును.

అ — ఫలము విడిచినంతనే మోక్షము కలుగునా.

కృ — ఇది కర్మయోగముయొక్క స్తోత్రము.

అ — స్తోత్రము చేయుటకైనను యోగ్యతయుండవలదా

కృ — కొంచము యోగ్యతకలదు. ధ్యానాదులను పరంపరగ పొందించునదిగా నత్యాగమును స్తోత్రముచేయుటచేత దోషములేదు.

అద్వైతము — బ్రాహ్మణుడగు అగస్త్యుడు సముద్రమును త్రాగుటనుబట్టి బ్రాహ్మణులందరును స్తోత్రముచేయబడునట్లు, ధ్యానముతో చేరినదికాన యీకర్మత్యాగమునకు గౌరవము కలిగినది.

విశిష్టాద్వైతము. అ — నిష్కర్షగదా ముఖ్యముగ తెలుపవలయును. ఆత్మను ధ్యానింపవచ్చునా.

కృ — ఆత్మను పొందవలెననుటకంటెను ఆత్మస్వరూపవిచారము శ్రేష్ఠము, ఆ రూపవిచారముకంటెనుధ్యానము శ్రేష్ఠము,దానికంటెను ఫలాపేక్షలేకుండుట శ్రేష్ఠము.

అ — దానికు ప్రయోజనమేమి ?

కృ — త్యాగముచేసి ఆత్మశుద్ధి చేసినట్లయిన మనసు ఉపశాంతి పొందును. పిమ్మట నివృత్తికర్మము ఎక్కుచిత్తశుద్ధి, అభ్యాసమునుపొంది, ధ్యానము నిలుచును.

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ
నిర్మమో నిరహంకార స్సమదుఃఖసుఖః క్షమీ॥ ౧౩

(౧౩) అ — ఈసిద్ధి లభించుటకేయి యేమిచేయవలయును.

కృ — చెప్పెదు దానిని గ్రహింపుము. సర్వభూతములందును ద్వేషము తగదు. సర్వప్రాణులందును దయయుండవలయు, స్నేహమును గలిగియుండవలయు, పెద్దవారియందుభక్తి, సములందు స్నేహము, తగ్గువారియందు దయయుండవలయు, నాది నేను అను భావములను విడవవలయు. సుఖదుఃఖములను సమముగ భావింపవలయు, క్షమకలిగియుండవలయు,

సంతుష్ట స్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః
మయ్యర్పిత మనో బుద్ధి ర్యో మద్భక్త స్సమే ప్రియః॥ ౧౪

(౧౪) నిత్యసంతోషుడయి యుండవలయు, తృప్తికలిగియుండవలయు. కర్మ, జ్ఞాన, భక్తియోగములు చేయువాడుగ నుండవలయు. మనసును దేహమును స్వాధీనములో నుంచుకొనవలయును. సంశయము కూడదు. మనోబుద్ధులను నాయందుంచవలయు, అట్టివాడు నాకు ప్రియుడు.

యస్మా న్నోద్విజతే లోకో లోకా న్నోద్విజతేచ యః
హర్షామర్షభయోద్వేగై ర్ముక్తో య స్సచ మే ప్రియః॥ ౧౫

(౧౫) వీని జూచి ఊరివారు భయపడు నట్లుండరాదు. (అనగా సాధువుగనుండవలయు) ఇతరులవలన నితడు భయపడు నట్లుండరాదు, (అనగా అయోగ్యుడుగ నుండరాదు) మిగుల సంతోషము, కోపము, భయము, వణకకూడదు, సమముగనుండవలయును. అట్టివాడు నాకు ప్రియుడు,

అనపేక్ష శ్శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః
సర్వారంభ పరిత్యాగీ యో మద్భక్త స్స మే ప్రియః॥ ౧౬

(౧౬) అపేక్షలేక(ద్వైతము)శుచియై, (అద్వైతము) బాహ్యశుచి, జలమృత్తికలచేత శరీరశుచిని బడయువలయును (విశిష్టాద్వైతము) శాస్త్రసమ్మతమగు పదార్థముల

చేతనే శరీరమును స్పృద్ధి చేయుట యనుశుచికలిగి, సమర్థుడై యుండవలయు, ఉదాసీనుడై యుండవలయు. శరీరాయాసమును చూడకూడదు. సంశయాత్ముగ నుండరాదు. చలింపరాదు

ద్వైతము—ఆవైష్టున కర్మములను, నిషిద్ధకర్మములను, అన్నికర్మములలో విడువవలసిన ఫలమును, విడువవలెను.

అద్వైతము, విశిష్టాద్వైతము—కామ్యకర్మపరిత్యాగిగ నుండవలయును. అట్టి వాడు నాకు ప్రియుడు.

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాఙ్క్షతి
శుభా శుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః॥ ౧౭

(౧౭) అధిక హర్షము, ద్వేషము, శోకము, ఆశ కూడదు, మంచిచెడ్డలను పాటింపరాదు. అట్టి భక్తిగలవాడు నాకు ప్రియుడు.

సమశ్శత్రౌచ మిత్రేచ తథా మానావ మానయోః
శీతోష్ణసుఖ దుఃఖేషు సమ స్సంగవివర్జితః॥ ౧౮

(౧౮) శత్రుమిత్రులందు సమభావము కలిగియుండవలయు, (అన్ని భగవదధిష్ఠానములని యెంచవలయు.) మానావ మానములలోను శీతోష్ణముల, సుఖదుఃఖములయందు సమభావము కలిగియుండవలయు, ఏవస్తువునందును సంగము కూడదు.

తుల్యనిందా స్తుతి ర్మౌనీ సంతుష్టో యేన కేన చిత్
అనికేతః స్థిరమతి ర్భక్తిమాన్ మే ప్రియో నరః॥ ౧౯

(౧౯) ౧౨ అధ్యా॥ ౨౨ శ్లో॥వలె నిందాస్తుతులు సమముగ చూడవలయు, మౌనముగనుండవలయు. లేక, మౌనముగ నుండినంతనే చాలదు. ౮ అధ్యా॥ ౧౨ శ్లో॥వలె, భగవంతుని మననము చేయువాడుగనుండవలయు.

అ—ఊరకుండిన యోగక్షేమములెట్లు జరుగును.

కృ—లభించిన దానితో సంతోషించియుండవలయు. ఇల్లులేనివాడుగ నుండవలయు. స్థిరబుద్ధితో నుండవలయు.

విశిష్టాద్వైతము—శరీరాత్మలలో, రెండవది స్థిరము. స్థిరమయిన ఆత్మయందు బుద్ధియుంచవలయును.

భక్తియుండవలయు, ఇట్టి మనుష్యుడు నాకు ప్రియుడు. (ఇట్టిమనుష్యుడు అనుట చేత నాకు ప్రియుడుగ నుండువాడే మనుష్యుడు. లేకుండిన పశువేయని భావము.)

యేతు ధర్మ్యామృత మిదం యథోక్తం పర్యుపాసతే
శ్రద్దధానా మత్పరమా భక్తా స్తేఽతీవ మే ప్రియాః॥ ౨౦

(౨౦) (విశి) ఈయధ్యా॥ ధర్మమును విడువనిది. దీని నుపాసింపవలయు.

అ—ఎట్లు.

కృ—శ్రద్ధతో (అనగా నిజమని నమ్మి) చేయవలెను. నాయందె పరిశ్రమబుద్ధితో చేయవలయును. ఇట్లు చేయువాడు నాకు మిగుల ప్రియుడు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే భక్తియోగోనామ
ద్వాదశోఽధ్యాయః.

త్రయోదశోఽధ్యాయః.

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగః.

అర్జున ఉవాచ.

ప్రకృతిం పురుషంచైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవచ
ఏత ద్వేదితు మిచ్ఛామి జ్ఞానం జ్ఞేయంచ కేశవ॥ ౧

(౧) అ—ఇదివరలో నీవు చెప్పిన కర్మ, జ్ఞాన, భక్తి, ధ్యాన, యోగములను వింటిని. వీని తత్వములను విశేషముగ దెలిసికొనవలయునను ఆశ పొడముచున్నది. ౭ అధ్యా॥ ౪, ౫ శ్లో॥లలో, చేతన, అచేతన ప్రకృతులసంగతిని దెలిపితివి. పురాణములందు క్షేత్రక్షేత్రజ్ఞులని తెలియబడుచున్నవి. ప్రకృతి పురుషులు, క్షేత్రక్షేత్రజ్ఞులనుట యొకేసంగతియా, లేక, వేరువేరుసంగతులా. ౪ అధ్యా॥ ౩౧ శ్లో॥ ౫ అధ్యా॥ ౨౯ శ్లో॥ జ్ఞానమువలన మోక్షమంటివి. దేనిని తెలియుట జ్ఞానమనబడును. జ్ఞానముచేత నెరుగదగిన పదార్థమెద్ది (జ్ఞేయమెద్ది), జ్ఞానముచేత నెరుగదగినపదార్థము గొప్పదిగ నుండవలయునని యెంచెదను. దాని ప్రభావ మెట్టిది. (అర్జునుడు ప్రకృతి, పురుషుడు, క్షేత్రము, క్షేత్రజ్ఞుడు, జ్ఞానము, జ్ఞేయమును చెప్పుమని యడిగెను. జ్ఞానసాధనముతోడ ౭ తత్వము లడిగినటుల మనము భావింపవలయును.)

కృ—నీ వడిగిన విషయములను దెలుపుటకు నేను సమర్థుడనా. (అర్జును డీశ్లోకములో కేశవా యని సంబోధించుటచేత నీవు సముద్రమున శయనించువాడవు. అనగా ప్రళయమును సహా చూచినవాడవు. కావున నీ విషయమును దెలుపుటకు సమర్థుడవని భావము.)

(ఈయధ్యాయమున ద్వైతమతరీత్యా ౧ శ్లో॥ ప్రశ్నయు, రెండవ శ్లో॥ మొదలు ఉత్తరముగనున్నది. అద్వైతము, విశిష్టాద్వైతములందు యిదివరకచ్చటచ్చట అర్జునుని ప్రశ్నవాక్యములు లేకున్నను, ప్రశ్న చేసినట్లభిప్రాయ పడినటులే యీయధ్యాయమం దర్జునుడు ప్రశ్న చేసినట్లు అభిప్రాయము. కృష్ణుడు ప్రథమశ్లోకముననే సంగతి చెప్ప నారంభించుచున్నాడు.)

శ్రీభగవానువాచ.

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః॥ ౨

(౨) కృ—క్షేత్రమనునది యీశరీరము. దానినెరుగువాడు క్షేత్రజ్ఞుడు. తెలిసినవారిటుల చెప్పుదురు.

ద్వైతము—ప్రకృతివలన నేర్పడిన యీ ప్రపంచము క్షేత్రము. ఈప్రకృతి సంగతిని నెరుగువాడు ఈశ్వరుడు. (ఈ యధ్యాయము ౭ శ్లోకమున శరీరమును వివరించునపుడు "క్షేత్రముయొక్క కార్యములలో, అనగా ప్రకృతియొక్క కార్యములలో, నొకటియగు శరీరతత్వము దానియొక్క వివరణముతోడ జెప్పబడెను" అని చెప్పబడుటచేత నిచట శరీరమును దేహమనిన నసంభవమగును. కాన నిచటి శరీరమునకు ప్రపంచమని భావము.) శరీరమనగా, కాలక్రమమున క్షీణించిపోవునదియు, (ప్రకృతి పదార్థములు జడములగుటచేత) నీశ్వరునిచేతనే చేయబడినదియు, ననియర్థము.

అద్వైతము—ద్వైతమట్లె ప్రకృతి పదార్థములగు జడపదార్థములే క్షేత్రము. జీవాత్మ క్షేత్రజ్ఞుడు. (ఈమతమున జీవాత్మ పరమాత్మలొక్కటేయగుటచేత జీవాత్మ క్షేత్రజ్ఞుడని చెప్పబడెను.) (ఈశ్లోకమున 'ఈశరీరము క్షేత్రమనబడును' అనిచెప్పి శరీరమనగా ప్రపంచమని అర్థము చెప్పుటకంటెను ఈప్రపంచము అని పదప్రయోగము చేయరాదాయనిన నిదియే సరియైనపదముగ నున్నది. ఎటులన జీవాత్మ ప్రకృతిపదార్థములలో నొకటియగు శరీరమున గూర్చుండి నేననుచుండుటచేత నీపదప్రయోగము అనుభవమునకనుకూలముగనున్నది.) (శరీరమును క్షేత్రమని ఏలచెప్పవలయుననగా క్షేత్రము స్వల్పబీజములనుండి హెచ్చుగ పైరులనుపుట్టించునట్లు యీశరీరముపుణ్యపాపఫలమునుపుట్టించు.)

విశిష్టాద్వైతము—ఈశరీరము క్షేత్రము, దీని నెరుగువాడు క్షేత్రజ్ఞుడు, (౭ వ శ్లో॥లో క్షేత్రకార్యముగ శరీరము అనబడుటచేత నిచట శరీరము క్షేత్రమనవచ్చునాయనిన అచటి యర్థమట్లుకాదు.)

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తద్జ్ఞానం మతం మమ॥ 3

(3) ద్వైతము. అ—జగత్తు క్షేత్రము, పరమాత్మ క్షేత్రజ్ఞుడని చెప్పితివి. ఉపనిషత్తులందు క్షేత్రక్షేత్రజ్ఞులకు ఈశ్వరుడు పతియనియున్నది. ఇచట జీవాత్మసంగతియే ప్రశంసింపబడలేదేమి.

కృ—మాంచాపిక్షేత్రజ్ఞం = జీవాత్మ క్షేత్రజ్ఞుడని తెలిసియున్నదికదా. నేనుకూడ క్షేత్రజ్ఞుడనని తెలిసికొనుము. నా యాధిక్యమును దెలిసికొనుము.

అ—అటులయిన ఆత్మతోడ నీవును కష్టములననుభవించుచున్నావా.

కృ—జీవాత్మ తానుండు తావుమాత్రము తెలిసికొనగలిగియున్నాడు. నాకు అన్నిస్థలముల సంగతియు తెలియును.

అ—ఒక్కచోట ఇష్టపడిన వారిష్టమును ఆచటి కష్టములను సరిసమానముగ అనుభవింతువుకదా.

కృ—జీవాత్మ అముఖ్యక్షేత్రజ్ఞుడు, నేను ముఖ్యక్షేత్రజ్ఞుడను. అందుచేత నాయిష్టానుసారమే జరుగగలదు.

అ—ఇల్లుకొలువపుడు ఆయింటనున్న యొకనిమాత్రము కాక, మరియొకడు కొలడనుట సరియైన మాటయేనా.

కృ—ఇరువురి యోగ్యతయు సమానమై యుండినగాని కష్టము. ఒకనికి అగ్నిస్తంభనము తెలిసియుండిన వాడు నిప్పునుంచుకొనునుకదా. ఇట్లు క్షేత్రక్షేత్రజ్ఞులకు నన్ను కర్తగ నెరుగుటె జ్ఞానము.

(అద్వైతము) అ—ప్రకృతివలన కలిగిన పదార్థములను యీశ్వరుడవగు నీవు పుట్టించితివా, లేక శరీరమున నుండువాడు పుట్టించెనా.

కృ—నేనుకాను. అ—అటులయిన సిద్ధాంతకారులయి యద్వైతముపోవునే.

కృ—నేనే. అ—నీవు ప్రకృతికి లోబడి అజ్ఞానుడవున్నావా.

కృ—క్షేత్రజ్ఞంచాపి మామేః = వాడు నేనే

అ—సుఖదుఃఖము లున్నవా.

కృ—అవియన్నియు ప్రకృతికే. జీవాత్మకు సంబంధములేదు. నేనెచ్చటనుండినను దోషములేదు.

అ—బ్రహ్మలోకమునందుండువాడు నేననినటులయిన గౌరవముగనుండును. అన్నిటయనుటచేత శునకములో నుండువాడవును నీవేనా.

కృ—అవును. అన్ని క్షేత్రములలోను నేనేను. (ఈశ్లో॥లో 'విద్ధి' యనుటచేత యీసంగతి తెలిసికొనుము. ఇట్టి భావముతో శునకమును పూజమాత్రము చేయకుము అని భావము) ఇట్లెరుగుటె జ్ఞానము.

(విశిష్టాద్వైతము) అ—క్షేత్రము, దానిననుభవించుటకు క్షేత్రజ్ఞులున్నారు. ఇకనీవేల.

కృ—ఆట్లొంచకుము. క్షేత్రజ్ఞంచాపి మాం విద్ధి=క్షేత్రక్షేత్రజ్ఞులు నాశేషము లనుకొనుము. అవి నాయధీనములలో నుండునవి.

అ—అన్ని నీస్వాధీనములుగ నుండుటుగాక. బ్రహ్మాదులు సహా నీకంటెను తక్కువయినవారేనా.

కృ—సర్వక్షేత్రక్షేత్రజ్ఞులు నాయధీనమేను.

(శ్రీయాళ్వందారు స్తోత్రమున నిట్లున్నది.)

శ్లో॥ స్వాభావికానవధికాతిశయేశితృత్వం నారాయణ త్వయి నమృష్యతి వైదికః కః । బ్రహ్మా శివశ్శతమఖః పరమస్వరాడిత్యేతేఽపి యస్య మహిమార్ణవ విప్రుషస్తే॥

(హిరణ్యగర్భ శివ శంభ్వాది శబ్దములు సామాన్యాకారముగా ప్రతిపాదింపబడిన జగత్కారణత్వరూప పరతత్వవస్తువును విశేషవాచక నారాయణశబ్దములతో నుచ్చరించి విశేషముచేసి చెప్పుచున్న నారాయణానువాక తాత్పర్యభూతమయి యీశ్వరత్వముచే ప్రసిద్ధులయిన బ్రహ్మాదులయొక్క ప్రవృత్తి నివృత్తులను స్వాధీనముగాగల నీయందు సకల వేదాంత తాత్పర్యార్థమయిన సమానాధిక రహితమయిన నయిదికోత్తమ సమ్మతంబయిన సర్వేశ్వరత్వమును సమ్మతింపనివాడు వైదికోత్తముడని నిశ్చయింపబడును) ఉత్తమ మన్యము. అనగ క్షేత్రములును నాయధీనములేను.

అ—అన్నియు నీయధీనములేనా.

కృ—ఇది తెలియుటె వేదాంతజ్ఞానము.

తత్ క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
సచ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు॥ ౪

(౪) అ—ఇంతకొప్పయిందుకొరకు రెండు శ్లో॥లలో సంగ్రహముగ జెప్పితివే.

(విశిష్టాద్వైతము) ఆ క్షేత్రము ఏదో, ఎట్టిదో, ఏపరిణామముగలదో, ఎందుకు పుట్టినదో, ఏరూపమయి యున్నదో, ఆ క్షేత్రజ్ఞుడు ఎవడో, ఎట్టి శక్తిగలవాడో, వినుమన్నట్లని,

(అద్వైతము) ఆ క్షేత్రమేదో, ఎట్టిధర్మములుగలదో, ఏపరిణామముగలదో, దేనివలన నేకార్యము పుట్టుచున్నదో, ఆ క్షేత్రజ్ఞుడెవడో, ఎట్టి యుపాధులవలన వచ్చిన శక్తులుగలవాడో,

(ద్వైతము) ఆ క్షేత్రమేదో, ఎట్టిదో, ఏవికారముతో గూడినదో, ఎవ్వనివలన బ్రవృత్తిరూపమున్నదో అవ్విప్రవృత్తింపజేయువాడు ఎట్టిస్వరూపము కలవాడో, ఎట్టిప్రభావము కలవాడో చెప్పుము.

కృ—వీనినన్ని టిని సమగ్రముగ చెప్పుట వలనుపడదు. వీనినంతయు సంగ్రహముగ జెప్పెదను వినుము.

ఋషిభి ర్బహుధా గీతం ఛందోభి ర్వివిధైః పృథక్
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః॥ ౫

(౫) అ—ఈకొప్పసంగతిని నీకు నోచినట్లుల చెప్పుచున్నావా. పెద్దలెవరయిన చెప్పిరా.

కృ—ఋషులు చెప్పియున్నారు. అ—ఋషులకెట్లు తెలిసెను.

కృ—వేదములచేత దెలిసికొనిరి. అ—వారికి వేదార్థమెట్లు తెలిసెను.

కృ—బ్రహ్మసూత్రవాక్యములచేత దెలిసికొనిరి.

అ—సూత్రములు చిన్నవాక్యములు, సకలార్థములను గర్భములో గలిగియుండును. వారు దీని నిజమయిన భావమెట్లు కనుగొనగలిగిరి.

కృ—న్యాయయుక్తములయి, సిద్ధాంతనిశ్చయ పర్యవసానములయిన శాస్త్రముల చేత సూత్రార్థములను వారు బాగుగ నెరింగిరి.

మహాభూతా న్యహంకారో బుద్ధి రవ్యక్త మేవచ
ఇంద్రియాణి దశైకంచ పంచ చేంద్రియగోచరాః॥ ౬

(౬) పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము అనెడి పంచభూతములు, అహంకారము, బుద్ధి, అవ్యక్తము, కర్మేంద్రియములయిదు, జ్ఞానేంద్రియములయిదు, మనసు, ఇంద్రియార్థములయిదు (శబ్దస్పర్శరూపరసగంధములు.),

ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖం సంఘాత శ్చేతనా ధృతిః
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్॥ ౭

(౭) ఇచ్ఛ, ద్వేషము, సుఖము, దుఃఖము.

ద్వైతాద్వైతము—మహాభూతముల, ఇంద్రియముల చేరిక, యీవికారములు చేరి క్షేత్రమని చెప్పబడెను.

విశిష్టాద్వైతము—జీవాత్మకు నాధారమయిన సంఘాతము. (అనగా, మహాభూతములు మొదలగువానిచేరిక.) ఇది దానిపరిణామములతో గూడ క్షేత్రమని చెప్పబడెను.

అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాంతి రార్జవమ్
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః॥ ౮

(౮) అ—ఈసంగతులన్నియు నాకిట్లుల బాగుగ బోధపడును. అట్టి జ్ఞానసాధనములను ముందుగ జెప్పుము.

కృ—అమానిత్వము నేను అనునది వదలవలయును. (వేదాంతవిషయము నాకు తెలియునని అహంకరించిన దానిని దెలియుటకు సరిపడదుగాన దీని వదలవలయును నాకు తెలియుటకు దెలియునని యాచార్యునియొద్ద వినవలయును.)

అదంభిత్వము=అహంకారి నిజముగ దనకు శక్తియున్నదని తలచును. దంభి తన నీచస్థితి దెలిసియును, పైకి గొప్పగ గాన్పించుటకు బ్రయత్నించును. ఇట్లు తనలోపమును దాచుటచేత దేశికుల సమీపమున విషయములు బాగుగ బోధపడవు. ఇది కూడదు.

అహింసా=ఇతరులకు త్రికరణములచేతను హింసింపరాదు.

క్షాంతి=ఓర్పు (ఉపదేశము పొందునప్పుడు తనకు బోధపడలేదనియు, ఇతరులు పరిహాసము చేయుచున్నారనియు, ఆచార్యునికి తనమూఢత్వమునకయి కోపము గలిగినదనియు చింతింపక విషయములను ఓర్పుగలిగి గ్రహింపవలయును.)

ఆర్జవం=త్రికరణము లేకమయి యుండవలయును.

ఆచార్యోపాసనము = ౪ అధ్యా॥ ౩౪ శ్లో॥ వలె, గురుశుశ్రూషచేసి విషయము గ్రహింపవలయును. ౨ అధ్యా॥ ౭ శ్లో॥ నా, నిజమయిన శిష్యుడుగ నుండవలయును. ఆచార్యుని మనసు కరుగునట్లు నడువవలయును.

శౌచము = జలమల విసర్జనకాలములందు మృత్తిక, జలములచేత శాస్త్రసమ్మతమయినట్టుల దేహశుద్ధి చేసికొనవలయు, మనశ్శుద్ధి కలిగియుండవలయు.

స్థయిర్యము=విషయమును గ్రహించునపుడు స్థిరచిత్తముతో నుండవలయు, కష్టమగుచున్నదని వదలివేసినటులయిన జ్ఞానమెన్ని జన్మములకును లభించదు.

ఆత్మవినిగ్రహము = ఆత్మను విశేషముగ నిగ్రహింపవలయును. (లేక) స్వాధీనమయిన మనసును వి అనిచెప్పబడు పరమాత్మలో చేర్పవలయును.

ఇంద్రియార్థేషు వైరాగ్య మనహంకార ఏవచ
జన్మమృత్యు జరా వ్యాధి దుఃఖ దోషానుదర్శనమ్॥ ౯

(౯) ఇంద్రియార్థేషు వైరాగ్యం = ఇంద్రియవిషయములందు వైరాగ్యముండవలయు. భగవంతునియందు గ్రంథమునందు మనసు లయింపవలయును. అట్లుగాకుండిన ౨ అధ్యా॥ ౬౦ శ్లో॥ చెప్పినటుల యింద్రియములు మనసును విషయములోకీడ్చును.

అనహంకారము= నేను అనునది వదలవలయును. (మానిత్వమనగను అహంకారమనగను భేదమేమనగా, నేను సర్వజ్ఞుడనని తలచి పైకి గనబరచుట మానిత్వము. అనగా ఆత్మశ్లాఘ్యము చేసికొనుట. అహంకారము పైకి జూపక మనసునందే గర్వపడుట. ఇదిరెండును కూడదు.)

అ.—ఇంద్రియార్థములందు వైరాగ్యముండవలయునంటివే అది సులభముగ లభించునా

కృ.—జన్మమృత్యు జరా వ్యాధి దుఃఖ దోషానుదర్శనమ్ = శరీరముయొక్క జన్మము, మృత్యువు, ముసలితనము, వ్యాధి, దుఃఖము, దోషము ఈమొదలింటిని చింతించుటచేత వైరాగ్యము కలుగునని యొకపక్షము. జన్మము, మృత్యువు, జర, వ్యాధి, దుఃఖము,

వీనిదోషమును యోచించుటచేతనని యొకపక్షము. జన్మ, మృత్యు, జరా, వ్యాధి, వీనిలోగల దుఃఖమును దోషమును యోచించుటచేత వైరాగ్యము కలుగుననియొకపక్షము.

అసక్తి రనభిష్వంగః పుత్రదారగృహాదిషు
నిత్యంచ సమచిత్తత్వ మిష్టా నిష్టోపపత్తిషు॥ ౧౦

(౧౦) కృ—దారాపుత్రాదులమీద అధిక ఆశ కూడదు.

అ—అటులయిన ఇపుడే దారాపుత్రాదుల త్యజించెదను.

కృ—వారిని విడువవలయునని యోచకుము. వానియందత్యాసక్తికూడదు. (భగవదాజ్ఞచేత నొకడు పదుగురిని కాపాడవలసినదేను. అయితే, వారు భగవత్కైంకర్యమునకు సహాయభూతులుగ నుండుటకయి తాని వారియందు ప్రీతి చేయవలయును.)

అద్వైతము—దారాపుత్రాదుల కష్టము తనకు ప్రాప్తించినదనుకొనునంతటి యాశకూడదు.

విశిష్టాద్వైతము—అధికాశకూడదు (స్వత్రముల ఒంటవాడు జ్వరపీడితుడయిన యెడల యజమానుడు ఔషధములనిప్పించి వానివ్యాధిని సత్వరములో మాన్పింప బ్రయత్నించును. వానివలన పనిజరుగుటకేకద యజమానుని కంతయాతురత. అట్లే అతిథి అభ్యాగతులను, భగవంతుని యారాధించుటకును, ఔపాసనాదికార్యములు జరుగుటకును సహకారులగుటకై దారాపుత్రాదుల క్షేమముకోరవలయు. ఇంతకుమించి ప్రీతికూడదు.)

ఇష్టానిష్టప్రాప్తులందు సమానచిత్తము గలిగియుండవలయు.

మయి చానన్యయోగేన భక్తి రవ్యభిచారిణీ
వివిక్తదేశసేవిత్వ మరతి ర్జనసంసది॥ ౧౧

(౧౧) అ—బహుకట్టుదిట్టములు చేసితివి. ఇట్లువచ్చినయెడల శ్రేయముగలుగునా.

కృ—ముఖ్యమయినది మరియొకటి యున్నది. దానిని చేసితివేని నేను నీపక్షమున బాగుగ చరించెదను.

అ—అదేది. కృ—ప్రీతియయిన మనసుతో నన్నారాధింపుము.

అ—అట్లు చేయుట సులభమేకదా.

కృ—ఎట్టిప్రీతి యనుకొంటివి. వ్యభిచరింపని భక్తిగనుండవలయును. (వ్యభిచారమనగా ఒకచోట నుండునటులై మరియొకచోట ప్రీతినుంచుట. నాయందు తప్ప మరియొకవస్తువునందు ప్రీతియుంచరాదని కృష్ణుడు చెప్పెను.)

వివిక్తదేశసేవిత్వము=క్రిమికీటాదులులేక, దుర్గంధరహితమయిన స్థలములోను, జనులులేని స్థలమునందును నివసింపవలయును. మనుష్యులుండుచోట ప్రీతికూడదు.

(మనుష్యులనగా అసత్ పరిహాపము తగను. ౧౦ అధ్యా॥ ౯ శ్లో॥ వలె, నలుగురు కూడినపుడు పరస్పరము భగవత్కథలు చెప్పుచు పొద్దుపుచ్చుచుండవలయును. ఇట్లు శ్రవణము చేసి మోక్షమార్గమందు శ్రద్ధకలిగి, వైరాగ్యము కలిగి పునః జన్మములేక మోక్షము కలుగును.)

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్
ఏతద్ జ్ఞాన మితి ప్రోక్త మజ్ఞానం యదతో౽న్యథా॥ ౧౨

(౧౨) అధ్యాత్మ జ్ఞాననిత్యత్వము=జీవాత్మ, పరమాత్మలస్వరూపము దెలుపు వేదాంతజ్ఞానమును నిత్యముగా నుండవలెను. (లేక) ఆత్మపరమాత్మలో కలుగుజ్ఞానము. ఈకార్యమును నిత్యమును చేయుచుండవలయు. తత్త్వజ్ఞానార్థదర్శనమ్ (ద్వైతము) తత్త్వజ్ఞానమునకయి శ్రవణము చేయవలయు. (లేక) యోచించవలయు.

అద్వైతము—వేదాంతజ్ఞానమును దలపవలయు, మోక్షమును దలపవలయు. (మోక్షసుఖ మిట్టిదికి దాయని తెలియుటచేత దానియందు ఆశకలుగునని వీరియభిప్రాయము)

విశిష్టాద్వైతము—తత్త్వజ్ఞానార్థచింతనమ్ = వేదాంతజ్ఞానమునకు ప్రయోజనమగునట్లు విషయములను గ్రహించి చింతింపవలయు.

విషయమును తెలిసికొని అర్థమును తెలియవలయును. ఈయిరువది సాధనములు సంపాదించినటులైన జ్ఞానము కలుగును. దీనికి విరుద్ధమయినది అజ్ఞానము, జ్ఞానవిరోధము.

అ—ఇరువది జ్ఞానసాధనములను సంపాదించవలయునని చెప్పితివి. ఇవియొక్కొకటియును సాధారణమయినది కాదు. ఇంతకష్టపడి తెలియవలసియుండుటచేత అట్టిజ్ఞేయవస్తువు మిగుల గొప్పదిగ నుండవలయునని తలంచెదను.

జ్ఞేయం యత్త త్ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వా౽మృత మశ్నుతే
అనాది మత్పరం బ్రహ్మ న స త్తన్నాస దుచ్యతే॥ ౧౩

(౧౩) ద్వైతము. కృ—జ్ఞేయమును చెప్పెదను.

అ—ఇట్టి గొప్పవస్తువు నీవెట్లు బోధపరచుకొందునోయని సందేహముగుచున్నది.

కృ—బోధయగునటుల బాగుగ చెప్పెదను.

అ—ఇట్టి గొప్పవస్తువును దెలియుటవలన గలుగు లాభమును ముందుగ జెప్పుము.

కృ—దానిని దెలిసినయెడల మోక్షము కలుగును.

అ—అటులయిన చెప్పుము.

కృ—అది జ్ఞేయము తెలియదగినది. ఆ తెలియదగినవాడు పరమాత్మయనునుండు నారాయణుడు.

అ—అతడెట్లున్నాడు?

కృ—జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు, మనోబుద్ధులతో చేరిన దేహము, ఉత్పత్తినాశములు గలది. ఇట్టి ప్రాకృతదేహము నారాయణునకు లేదు. అతడు అప్రాకృత దివ్యమంగళ విగ్రహము. (లేక) ప్రకృతిదేహములవలె యుత్పత్తినాశములు నారాయణుని శరీరమునకు లేవు. ఇట్టి పరబ్రహ్మమే జ్ఞేయము. ఇది కార్యకారణాత్మకమయిన ప్రపంచములో చేరలేదు. సంకల్పముచేత సృష్టిజరుగును.

(అద్వైతము)

అ—జ్ఞేయమెద్ది. కృ—చెప్పెదను.

అ—దానిని దెలియుటవలన నేమిలాభము.

కృ—పరబ్రహ్మము కావచ్చును. అ—అదియేది.

కృ—ఉత్పత్తియగు జగత్తుకంటెను విలక్షణమైనది లేక ఆదిలేనిది, సగుణమగునాకంటె యెక్కుడైనది, నిర్గుణబ్రహ్మము. ఘటపటాదులకు భిన్నము, కార్యకారణము కాదు.

అ—రెండును కాకుండిన నెట్లు.

కృ—శబ్దములచేత చెప్పబడునది, చెప్పబడనిది. ఉన్నదను లేదను వస్తువులట్లు బుద్ధికి అందనిది. (అనగా తెలియుటకష్టము. ఒకమనుష్యుని తెలుపునపుడు, బ్రాహ్మణుడనిజాతిని, వంటవాడని కార్యమును, వయ్యాకరణియని గుణమును, రామస్వామియని సంజ్ఞను దెలుపునటుల పరబ్రహ్మకు యివియేవియు లేనందున చెప్పుటకు వలనుపడదు. అందుచేత సత్తు అసత్తు కాదు.)

అ—ఉపదేశము మిగుల బాగుగనున్నది. ప్రవక్ష్యామి యని చెప్పి, ఆరంభింపగనే చెప్ప వల్లకాదనుచున్నావు.

కృ—నిర్గుణ పరబ్రహ్మమును చెప్పునపుడు లేను లేదనియే చెప్పవలయును. వేదమునకు యటులే చెప్పుచున్నది. నీబుద్ధికి గోచరింపలేదని యెంచుము. నేను చెప్పుటలో లోపమని యెంచకుము.

అ—ఉన్నదను పదార్థమును చెప్పుటకు వలనుపడదని చెప్పుట యుచితమా. పదార్థమే లేదని తోచుచున్నది.

కృ—ఉన్నదని నిరూపించి చూపెదను. శరీరము లన్నిటికిని యింద్రియములు, గ్రహణశక్తియున్నవి. శవమునకు యింద్రియములున్నను గ్రహణశక్తి లేదుకదా. కాన సకల వ్యాపారములకును కారణమయిన తేజస్సు ఒకటియున్నదని తెలిసికొనుము.

అ—అవును. ఉన్నది. కృ—అదియే ఆత్మ.

విశిష్టాద్వైతము.

అ—ఇరువది సాధనములను సంపాదించి దేనిని తెలిసికొనవలయును.

కృ—ఆత్మస్వరూపమును. అజ్ఞేయమును చెప్పెదను. దానిని తెలిసినటులయిన [illegible] శుద్ధాత్మస్వరూపము లభించును. అది పరమాత్మవలె శుద్ధస్వరూప

మయి యుండును. ౨ అధ్యా॥ ౧౨ శ్లో॥ వలె దానికి ఆదిలేదు. నన్ను శేషిగాగలది. (అనగా ఆత్మశేషభూతమయినది) (ఆత్మను స్తోత్రముచేయునపుడు స్వామికి శేషభూతముయినదనుటచేత దానికి గౌరవముతగ్గదా. శేషత్వము దుఃఖరూపము కాదాయనిన, ముముక్షుప్పడిలో నిట్లు చెప్పబడియున్నది. ''లోకమునకు శేషత్వము దుఃఖరూపముగ కనబడుచున్నది.'' అని లోకముననుసరించి చెప్పబడినది. మణవాళమహామునులు శేషత్వము రెండువిధములనిరి. శేషియొక్క క్రౌర్యమునకు భయపడిచేయునది యొక శేషత్వము. అది దుఃఖరూపమయినది. శేషి కల్యాణగుణముల ననుసరించి శేషత్వము సంప్రీతితో వచ్చును. అది సుఖమయినది. భాష్యమున నా శేషభూతమే గౌరవముగ గలవాడుఅనిరి. ముముక్షుప్పడిలో శేషత్వమే ఆత్మను స్వరూపమనిరి. అదిలేనపుడు స్వరూపములేదని చెప్పబడియున్నది. కావాడవలసియుండుటచేత శేషికె శ్రమము. అందుచేత భగవంతుని కంటెను శేషత్వమే శ్రేష్ఠమయినది.) అది కార్యమును కారణమునుకాదు.

అ—ఆత్మ కార్యకారణములు కాదా? తండ్రి కారణము, పుత్రుడు కార్యము కాదా.

కృ—ఆభేదము శరీరమునకేను, ఆత్మకుకాదు. ౨ అధ్యా॥ ౧౨ శ్లో॥ వలె ఆత్మ నిత్యుడు. తండ్రిశరీరము కారణము. పుత్రునిశరీరము కార్యము.

సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖమ్
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి॥ ౧౪
సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృచ॥ ౧౫
బహిరంతశ్చ భూతానామచరం చరమేవచ
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాంతికేచ తత్॥ ౧౬
అవిభక్తంచ భూతేషు విభక్తమివచ స్థితమ్
భూతభర్తృచ తత్ జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణుచ॥ ౧౭
జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్॥ ౧౮

(౧౪ మొదలు ౧౮ వరకు) క్షేత్రము—ఆతనికి అంతట పాణిపాదములుగలవు. నేత్ర శిరోముఖములును, అంతట శ్రోత్రమును గలిగియున్నాడు. (ఇంద్రియములు అవయవములు అంతట నుండునట్లు వర్ణింపబడుటచేత అతని యొక్క యింద్రియావయవములకు, తదితర యింద్రియములు, అవయవములశక్తి యున్నదని భావము. కన్నులు వినుటకు శక్తికలిగియుండును. చెవులుచూచుటకు శక్తికలిగియుండును.) అన్నిటిశక్తికలిగి లోకములో నన్నిటిలోను వ్యాపించియున్నాడు.

సర్వయింద్రియములకు ఆయాగుణములు చూపించును. తెలిసికొనుటకు శక్తి నిచ్చును. అతడు ఇంద్రియములు గుణములు అను రెంటినేర్పరచి చూపువాడు, (లేక) సర్వేంద్రియములను దానిగుణములను తెలియువాడు, తాను తెలిసియుండి తెలుపువాడు, తాను కూర్చుండి యిన్ని కార్యముల చేయును, అతనికి ప్రాకృతయింద్రియములు లేవు, అన్నిటిలోనుండినను దేనితోను సంబంధపడడు. (ఈసంగతి ౯ అధ్యా॥ ౪, ౫ శ్లో॥ లలో జెప్పబడెను.)

అ—అతడాసక్తిలేనివాడయి యుండునెడల వస్తువులెట్లు నిలిచియుండును. నాశముకాదా.

కృ—సర్వమును భరించును లేక మ్రింగును. అతనికి సత్వ, రజ, స్తమోగుణములు లేవు. జ్ఞానానందాదిగుణముల ననుభవించువాడు. భూతములకు వెలుపల,లోపలనున్నాడు. అన్నిటిలో వ్యాపించియుండుటచేత చరము, సూక్ష్మముగ నుండుటచేత అచరము, అనగా ఆకాశమువలె నొకేతావున నుండి అచరము,రామకృష్ణులట్లు చరము.

అ—ఈసంగతి తెలియుట కష్టముగనున్నదే.

కృ—సూక్ష్మముగ నుండుటచేత తెలియదు. కష్టపడి తెలిసికొనవలసినదేను. అతడు యింద్రియబుద్ధులకు గోచరింపనివాడు, బాగుగ దెలియుటకు అసాధ్యము.

అ—ఆతనికి మనకు నెంతదూరమున్నది. ఈదూరము దెలిసిన కదా అతనికయి ప్రయత్నింపనగును.

కృ—పైనచెప్పిన యిరువది సాధనములను సంపాదించినవారికి అతడు సమీపములోనే యుండును, లేనివారికి అతడు కడుదూరము, ఎన్నిజన్మములెత్తినను పొందుట దుర్లభము, ప్రహ్లాదునివంటివారికి సమీపములోను, హిరణ్యకశిపు వంటివారికి దూరముగను నుండును.

పరస్పరము వేరుపడియుండు భూతములలో భేదములేక యున్నాడు. (౫ అధ్యా॥ ౧౮ శ్లో॥ తావులవ భేదముగాని భగవంతునికిలేదని చెప్పబడెను.) అతడు సృష్టికాలమున పుట్టించి, లయకాలమున సంహరించి, మధ్యకాలమున భరించువాడు అని తెలియవలయును.

సూర్యచంద్రనక్షత్రములకంటెను నధికమయిన ప్రకాశముగలవాడు. (౧౫ అధ్యా॥ ౧౨ శ్లో॥ సూర్యచంద్రులు భగవదంశలో కోట్యంశమనియు, లోకోద్ధారణార్థము కొంతప్రకాశమును సూర్యచంద్రాదులద్వారా చూపుచున్నాడని చెప్పబడెను.) ప్రకృతికి, లేక, అజ్ఞానమునకు, లేక మృత్యువునకు పైనున్నాడు అని చెప్పబడెను. జ్ఞానస్వరూపము, జ్ఞేయము జ్ఞానమువలన పొందనగును.

అ—ఎచ్చోట నున్నాడు.

కృ—హృదయమున నున్నాడు, విశేషేణ యున్నాడు, అధిష్ఠించియున్నాడు.

అద్వైతము.

అంతట పాణిపాదములు, అంతట నేత్రశిరోముఖములు, అంతట శ్రోత్రములు కలిగి యీలోకమునందు సర్వమును వ్యాపించియున్నది.

అ—ఆత్మ అన్నిట నొక్కడుగనున్నాడని తెలిసికొనవలయునా.

కృ—అన్నిటికిని ఆత్మ యొకడుగనే యున్నాడు.

అ—నీవు సగుణమునా, లేక నిర్గుణమునా చెప్ప నారంభించితివి.

కృ—నిర్గుణమును.

అ—ఇచట పాణిపాదము లున్నవని చెప్పితివే. అది సగుణముసంగతియా, లేక నిర్గుణము సంగతియా. నిర్గుణమును ఉపదేశించునపుడు సగుణముసంగతి చెప్పవచ్చునా.

కృ—నిర్గుణమును ఉపాసింపవలయును, సగుణమును తెలిసికొనవలయును, బుద్ధి లయించుటకు సగుణమునే బోధింపవలయును. సర్వము మిథ్యయని యుపదేశింప నారంభించిన జ్ఞానమెట్లు కలుగును. అందుచేత సగుణమును ఉపదేశించి తీరవలయును.

సకలేంద్రియముల గుణములచేత తెలిసికొనునటుల తోచును. నిజముగ యింద్రియములు లేవు, సంబంధము లేదు, భరించుచున్నాడు. (లేనిది తోచుచుండు పదార్థములకు ఆధారమయినందున పరబ్రహ్మ భరించువాడని 'చెప్పబడుచున్నాడని మిగుల నద్వైతము ముదిరినవారి యభిప్రాయము.) సాత్త్విక, రాజస, తామసగుణములు లేనివాడు. సుఖదుఃఖమోహములకు సాక్షిభూతుడయినందున తెలియువాడు.

పంచభూతములకు, ప్రాణులకు లోపల, వెలుపల నున్నాడు. సప్తధాతువులకు లోపల అంతర్యామియయి యున్నాడు. వెలుపల పరబ్రహ్మ అన్నిటనున్నాడు, శరీర సంబంధముచేత చరము, అన్నిట నిండియున్నపుడు అచరము. సూక్ష్మమగుటచేత తెలియదు. అజ్ఞానులకు దూరస్థము, జ్ఞానులకు సమీపస్థము.

సర్వశరీరములలోను భేద ముండునట్లుండినను ఒకే ఆత్మగ నున్నాడు.

అ—ఒకే కాలమున నొకడు సుఖించును. మరియొకడు దుఃఖించును. ఆత్మ యొకటేయైన నిట్లు సంభవము.

కృ—ఈ కార్యములు ఆత్మతో సంబంధించినవి కావు, ప్రకృతితో సంబంధించినవి. సృష్టికాల పుట్టించి, మధ్యరక్షించి, లయమున సంహరించును. (అజ్ఞానమున లేనిది చూపించుట సృష్టియు, మంచిజ్ఞానము కలుగువరకు అట్లె చూపించుట స్థితియు, జ్ఞానము కలుగగా అన్నిటిని పోగొట్టుట లయమును యున్నిటికి కారణము పరబ్రహ్మము కనుక పరబ్రహ్మ యీకార్యములు చేయునని చెప్పబడెను. ఇది ముదిరిన అద్వైతము.)

జ్యోతులలోపల జ్యోతియయినది, ప్రకృతికి దూరమయినది, జ్ఞానస్వరూపము, జ్ఞేయము, పొందదగినది, అన్నిటనున్నది, హృదయమునయున్నది. అద్వైత భాష్యమునందొక యభిప్రాయము కలదు. ఏమన ౧౭ శ్లో॥ యొక్క అర్థశ్లో॥ తో భావము ముగిసెననియును, (అనగా ప్రకృతికి దూరమయినదనుటలో పరిపూర్ణమయెననియు) మరియొక అర్థ శ్లో॥ ప్రశ్నకు ఉత్తరమనియు అట్లు ౧౭ శ్లో॥ ఉత్తరార్థమునకు వేరుగ నర్థము చెప్పనెనిట్లర్థమగును.

అ—క్షేత్రక్షేత్రజ్ఞ జ్ఞాన, జ్ఞానసాధన, జ్ఞేయములను చెప్పితివి. వీనిని తెలిసి నడచిన పరబ్రహ్మము కావచ్చునంటివి. ఇవంతయు సాధ్యమయినపనియా, నాకేమో నిరుత్సాహ మగుచున్నది.

కృ—జ్ఞానము, జ్ఞేయము, జ్ఞానముచేత తెలియదగిన పరబ్రహ్మ స్వరూపము హృదయమున నున్నది. హృదయమును సరిపరచినటులయిన కార్యసాధనమగును, భయపడకుము. (అని అభయమిచ్చిరని అర్థము.)

విశిష్టాద్వైతము. కృ—అంతట పాణిపాదములు, నేత్రశిరోముఖములు, శ్రోత్రములు కలిగియున్నది. ఎక్కడను నిండియున్నది.

అ—ఆత్మ కిట్టి శక్తియుండునా.

కృ—ప్రకృతి బంధరహిత శుద్ధాత్మకే యిట్టిస్థితి.

అ—ఆత్మ అణువుగనున్నది. అంతట నిండియున్నదని చెప్పనగునా.

కృ—రెండువిధముల సంబంధములున్నవి. స్వరూపములోనే నిండియుండుట, లేక తేజస్సుచేత నిండియుండుట. సూర్యచంద్రులు తమ తేజస్సుచేత సర్వదిక్కులను ప్రకాశింపజేయునటుల, ఆత్మ తన తేజస్సుచేత నిండియున్నాడు.

ఇంద్రియగుణముల వ్యాపారములచేత విషయముల తెలియు శక్తియున్నది. ఇంద్రియముల వృత్తుల యపేక్ష లేకయే అన్నిటిని తెలిసికొనుటకును శక్తియున్నది. ఆత్మకు యింద్రియములు లేవు, సర్వశరీరములందుండినను సంగము లేదు, దేహిగనుండునపుడు శరీరమును భరించును, ప్రకృతిగుణములు లేనిది. మూడుగుణముల కార్యములను అనుభవించునది

ప్రకృతిబంధవిముక్తాత్మభూతములకు వెలుపలను బయటను నుండును. (ముక్తుడై వైకుంఠములో నుండునపుడు దేవలోకసుఖముల ననుభవింపవలయునని తోచినపక్షమున తత్‌క్షణమె శరీరమును ధరించిపోవచ్చును. అపుడు శరీరములోపల నుండును. సదా బయటనుండును.) స్వభావముచేత అచరము, దేహసంబంధముచేత చరము, సూక్ష్మమయినదిగాన తెలియుటకు కష్టమయినది. ఈ ౨౦ గుణములను సంపాదించినవారికి సమీపము. లేనివారికి దూరము.

అన్నిటనుండినను భేదములేకున్నది, భేదముండునటుల తోచును. (ఒక్కయాత్మ దేయి. అనగా, అద్వైతమట్లు సర్వమునకును ఒకే ఆత్మ కాదు. ఒక ఆత్మకే అనేక జన్మములు వచ్చినను ఆభేదములు శరీరమునకే గాని ఆయన్ని శరీరములను పొందుచు వచ్చుచుండు ఆత్మ నుగాను.)

అ—శరీరమే ఆత్మకాదా.

కృ—భూతరూపముగ చేరియుండు పృథివి మొదలగు భూతములను పోషించునది. కావున పోషింపబడెడు భూతములకంటెను వేరని తెలియవలయును. తెలియ శక్యమయినవి. భూతముల వికారములగు అన్నము మొదలగువానిని మ్రింగునది. కావున మ్రింగబడువానికంటెను వేరని తెలియవలెను. మ్రింగబడి మరియొక యాకారముగ పరిణమించిన యన్నాదులకు పరిణామము పుట్టుటకు కారణమయినది. కావున వానికంటెను వేరయినదని తెలియదగ్గది.

సూర్యుడు చంద్రుడు నక్షత్రములు అగ్ని వీనికంటెను ఆత్మ ప్రకాశమయినది.

అ—జీవాత్మ కట్టిశక్తిగలదా.

కృ—తేజస్సు=అనగా చూపునది. ఆత్మ లేకుండినటులైన సూర్యుడుండియేమి. చంద్రుడు ఉండి యేమి. శవమునకు ఎన్ని దీపము లుంచినను తెలియునా.

అ—సూర్యాదుల నేల తేజ స్సననగును.

కృ—కన్నులకు శక్తియుండినను, ఆత్మకు జ్యోతియుండినను, ఇంద్రియములకు విషయసంబంధ ముండవలయును. ఇందుకు ప్రతిబంధము కలిగించు చీకటిని పోగొట్టుటకు మాత్రమే సూర్యాదిజ్యోతులవలనలాభము. వస్తుతః తెలియజేయునది ఆత్మస్వరూపమేను. జ్ఞానములేనివానికి పెట్టెనిండుగ పుస్తకములుండిన మాత్రమున లాభమేమి. కన్నులేనివానికి సులోచన ముండి యేమి ప్రయోజనము. అట్లే ఆత్మ లేకుండినపుడు, సూర్యాదుల ప్రకాశమువలన ప్రయోజనముండదు. అజ్ఞానమునకంటెను దూరము. జ్ఞానము, జ్ఞానస్వరూపము, ౨౦ సాధనములచేత పొందదగినది.

అ—ఆయాత్మ ఎచ్చోట నున్నాడు.

కృ—సర్వప్రాణుల హృదయమున నున్నాడు.

అ—హృదయమునందుండిన పక్షమున తదితర స్థలములలో బాధకలిగిన తెలియుచున్న దేల.

కృ—తేజస్సుద్వారా దేహమంతట నున్నాడు. ఇంటిలో నొకచోట దీపముంచినటులయిన స్వరూపముతో అచ్చోట ప్రకాశము గలిగియుండును. తేజస్సుద్వారా యిల్లు అంతయు ప్రకాశము గలిగియుండును. అట్లె ఆత్మ స్వరూపముతో హృదయములో నుండినను, తేజోరూపమున శరీరమంతటను నున్నది.

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావా యోపపద్యతే॥ ౧౯

(౧౯) ఇట్లు క్షేత్రము, జ్ఞానసాధనము, జ్ఞేయము చెప్పబడెను. నన్ను భక్తిచేసి, నాయనుగ్రహము పొందినయెడల నన్ను పొంద నర్హుడగును.

ద్వైతము—నాసమీపమును, అద్వైతము—నాస్వరూపమును,
విశిష్టాద్వైతము—నాస్వభావమును, పొందనగును.

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్॥ ౨౦

(౨౦) కృ—ప్రకృతియు, పురుషుడును అనాదులు. ౨ అధ్యా॥ ౨౦ శ్లో॥ (మన్నుచేత ఘటమేర్పడునటుల ప్రకృతిచేత శరీర మేర్పడుచున్నది. ౨ అధ్యా॥ ౨౮ శ్లో॥ వలె, ప్రకృతియొక్క ఆద్యంతములు తెలియవు, మధ్యము మాత్రము తెలియును. సుఖదుఃఖములను అనుభవించువాడు పురుషుడు. పురుషుడు నిత్యుడు ౨ అధ్యా॥ ౧౨ శ్లో॥ వలె, ఘటము నశించునుగాని మన్ను నశించనటుల, ప్రకృతి కార్యమయిన శరీరము (స్థూలరూపము) నశించునుగాని దానిసూక్ష్మరూపము నశించదు. అందుచేత, ప్రకృతి యనాది. వీని చేరికయును అనాది. (ప్రకృతి యనట్టిదనగా, ఇంటికప్పులోనుండు అద్దమునుండి గొట్టమువలెకనబడు ఎండలో నతిసూక్ష్మముగ కనబడు రేణువులలో నారవభాగము) అంతసూక్ష్మముగ నున్నది. ఆత్మయు సూక్ష్మముగ నుండుటచేత దీనితో సంబంధించును. అయినను పురుషునికి ప్రకృతివలన మిగుల శ్రమ కలుగనేరదు. సర్వత్ర గాలియందు సంచరించెడు రేణువులు మననేత్రమున బడుచుండినను మనకది విశదపడదుకదా. దానివలన కష్టముతోచదు. అట్లే పురుషునికి యీప్రకృతివలన శ్రమము అంతగనుండదు.

అ—ప్రకృతి పురుషులకు, క్షేత్రక్షేత్రజ్ఞులకు భేదము దెల్పుము.

కృ—సూక్ష్మరూపమై సర్వత్ర నిండియుండునపుడు ప్రకృతియనబడును. ఒక యాకారముగ నేర్పడినపుడు క్షేత్రమనబడును. (విశాలమైనబయలును భూమియందుము. కొలత నేర్పరచి అచ్చటచ్చటికి అడ్డుపెట్టినపుడు క్షేత్రమందుము. అట్లె ప్రకృతి క్షేత్రముల సంగతి.) ప్రకృతితో నధిక సంబంధము లేనపుడు పురుషుడనియు, దానితో సంబంధపడి శరీరములో నుండునపుడు క్షేత్రజ్ఞుడనియు పేరు. ప్రథమమున ప్రకృతియైయుండి పిమ్మట క్షేత్రమగుచున్నది. ప్రథమమున పురుషుడైయుండి పిమ్మట క్షేత్రజ్ఞుడగుచున్నాడు.

అ—ఈప్రకృతి సంబంధమున నేమి కలుగును.

ద్వైతాద్వైతము—దేహము, ఇంద్రియములు, మనసు, బుద్ధియు కలుగును. సత్వరజస్తమోగుణ కార్యములయిన సుఖదుఃఖమోహములు గలుగును.

విశిష్టాద్వైతము—ఇచ్ఛాద్వేషములు, ఇరువదిగుణములును గలుగును. శరీరముండినచో కదా అమానిత్వాది సుగుణముల సంపాదింపనగును. వీనివలన మంచియు, చెడుగును కలుగును.

కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతి రుచ్యతే
పురుష స్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతు రుచ్యతే॥ ౨౧

(౨౧) అ—ప్రకృతి చేయు నుపకారమెట్టిది.

కృ—ప్రకృతి పురుషుడు వసించుటకు శరీరమును, కార్యములను చేయుటకు ఇంద్రియములను, విషయముల దెలిసికొనుటకు జ్ఞానేంద్రియములను చేసియిచ్చును. పురుషుడు దీనినుంచుకొని అనుభవించుచుండును. వీరి చేరికయే సంసారమనంబడును.

అ—ప్రకృతివలననే కదా పాపమార్గమున బడవలసివచ్చును. దీనినివదలరాదా.

కృ—పురుషుడు దీనిని సంబంధించిననే కదా దానిగుణముల ననుభవించనగును. దానిని వదలినటులయిన దానివలన గలుగు దుర్గుణములు పోవునేకాని, గుణములు కలుగనేరవు. భగవద్భాగవతుల నారాధించుటకు శరీరమువలదా. నేత్రము కర్ణము మొదలగు ఇంద్రియములు విషయములందు ప్రవేశింపుచున్నవని వీని తెగకొట్టినటులయిన, సద్గ్రంథములను నెట్లుచూడనగును. సత్కథల నెటుల విననగును. అందుచేత ప్రకృతియుండవలసినదేను. అయితే, శరీరమును యింద్రియములను జాగ్రత్తగ నుంచుకొనవలయును. (దుర్లభోమానుషోదేహః అనియు, శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్మనియు నుండలేదా) ప్రకృతి పురుషులసంబంధము భార్యాభర్తల సంబంధమును బోలియున్నది. భార్యయున్నదని విధినిషేధముల పాటింపక నామెతోడ భోగించుచు, సత్క్రియలను చేయనివాడు ఆభార్యవలన చెడుఫలము ననుభవించును. ఆభార్యనుంచుకొనియె ఔపాసనాది సత్క్రియలు, అతిథి అభ్యాగతులకు ఆతిథ్యంబులు, భగవదారాధనము చేయుచుండిన నామెవలననే సౌఖ్యము పొందును. ప్రకృతివలన చెడుగున్నదని వదలిన దానివలన కలుగవలసిన లాభము కలుగక పోవునుకదా.

పురుషః ప్రకృతిస్థోహి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్
కారణం గుణసంగోఽస్య సదసద్యోనిజన్మసు॥ ౨౨

(౨౨) అ—అందరకును ప్రకృతికలదు. ప్రకృతియేచూ ఒకే పదార్థము. ఒక శరీరము బ్రహ్మాదిగాను, మఱియొకశరీరము చీమదిగను నుండుటకు కారణమేమి.

కృ—ఎల్లవారికిని భార్యలుండినను ఒకడు తనభార్యవలన సంతోషించును. మఱియొకడు దుఃఖించును. వారట్లు సుఖదుఃఖము ననుభవించుటకు వారిభార్యల గుణమూతే ప్రధానము. అట్లె ప్రకృతియందు తెలుపు, ఎరుపు, నలుపు మూడురంగులు గలవు. వీటిలో నేభాగముసంబంధించిన నాశరీరములభించును. అనగా సత్వమువలన సత్ = దేవజన్మము, తమోగుణమువలన అసత్ = తిర్యగ్జన్మము, రజోగుణమువలన సదసత్ = మనుష్యజన్మమును కలుగును.

ఉపద్రష్టానుమంతాచ భర్తా భోక్తా మహేశ్వరః
పరమాత్మేతిచాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః॥ ౨౩

(౨౩) అ—ఎట్లు జాగ్రతగ నుండవలయును.

కృ—ద్వైతము. ప్రకృతి, పురుషుడు, ఈశ్వరుడు అని ముగ్గురు కలరు. ప్రకృతి సత్వగుణముచూపి పురుషుని సుఖమున బంధించి తనస్వాధీనము చేసికొనును. పిమ్మట దానియందే మనసు చేరిపోవును. ఇట్లు ప్రకృతికివశుడయి యీశ్వరుని మరచినటులైన స్వామికి కోపముకలుగును. (భార్యమాటవలన తండ్రిని నిర్లక్ష్యము చేయువాడేమి బాగుపడగలడు. అందుచేత తండ్రియాగ్రహమునకు పాత్రుడయి తనకు తండ్రిచేత లభింపగల సామ్రాజ్యమును బోగొట్టుకొనును. భార్యను ప్రేమించుచు, తండ్రిని గౌరవించుచు నుండువాడు సుఖపడును.) అట్లె ప్రకృతివలన నెంతలాభము గలుగవలయునో అంతమాత్రముచేసికొని, భగవంతుని విడువకుండవలయు. ప్రకృతి క్రిందికి, ఈశ్వరుడు పైకి పిలుచుచుందురు. ఈశ్వరు డెట్టివాడనిన మీదినుండి చూచుచుండువాడు. ఇదిచేయుము, ఇదిచేయకుము అని ప్రేరేపించువాడు. భర్త (పోషకుడు), భోక్త (అనగా మనము భుజించుసారతరము భగవంతునికి, సారము పురుషునికి, చెత్తబయటికిపోవును. ఇట్లుసారతరమును భగవంతుడు తీసికొనుటచేత నతడు భోక్త యనబడుచున్నాడు.) ౫ అధ్యా॥ ౨౯ శ్లో॥ ౯ అధ్యా॥ ౨౪ శ్లో॥ తాను పరమసారమును గ్రహించువాడని చెప్పబడెను. ఈయన మహేశ్వరుడు. బ్రహ్మాదులు యీశ్వరులు. ఆతడు పరమాత్మ. బ్రహ్మమొదలు స్తంబపర్యంతము గల ప్రాణములు ఆత్మలు. శరీరమందుండుటచేత పురుషుడు.

అ—జీవాత్మతోడ శరీరమునందుండుటచేత ఈశ్వరునికి గౌరవము తగ్గిపోదా.

కృ—అతడు వేరుగ నున్నాడు. (జయిలులో నుండు దొంగకే కష్టముగాని దాని యధికారికేమి గౌరవము తగ్గదు.) భగవంతు డిట్టివాడగుటచేత ప్రకృతితో జేరియుండియుతనికి కైంకర్యము చేయుచుండిన నతడు కాపాడును.

అద్వైతము—ప్రకృతితో సంబంధించియుండు జీవాత్మవిషయమున జాగ్రత్తగ నుండవలయును. ప్రకృతిని, పురుషుని యోచించినటులయిన జాగ్రత్తగనుండుటకు వీలగును. (పురుషుడు తనకేమి లేకున్నను, స్త్రీకి సంపాదించి నగలు నాణ్యముల బెట్టుటకు అభిలాషకలిగి, దినమంతయు తనకు నీషత్తయినను కష్టమనియెంచక పాటుపడునటుల) పురుషుడు ప్రకృతియొక్క క్షేమమును గోరుచుండును. (అనగా పుష్పచందనాది ద్రవ్యములు మొదలగు సుఖముల ననుభవించును. తాను జన్మమును విడిచినపిదప యెచ్చటికేగునో, ఎట్టిపాట్లకు పాలగునో యోచింపడు. అందుచేత పురుషుడెట్టివాడో తెలిసికొనినపక్షమున వానిక్షేమము వెతుకనగును.

అ—అతడెట్టివాడు.

కృ — సమీపమునుండి చూచువాడు. యజ్ఞము జరుగునపుడు సదస్యుడు తానేమియు జేయక కూర్చుండియుండును. అందేదయిన తప్పిపోవునపుడు నిప్పుడని యాజ్ఞాపించి, యిట్టి లోపముగలిగినదని చెప్పును. అట్లే ఆత్మ సంబంధము లేకయుండి అన్నియును తేయించును.) శరీరమనోబుద్ధులేమిచేసినను సరి, అనకయుండువాడు. భరించువాడు. సుఖదుఃఖములున్నవని సంబంధపడువాడు. సన్తుతమహేశ్వరుడు పరమాత్మ.

అ — ఆత్మయు పరమాత్మ యననగునా.

కృ — ఉపనిషత్తు చెప్పుచున్నది. దేహమునందున్నాడు. శరీర సంబంధముచేత పురుషుడు. అయితే నిజముగ తత్పరుడు. ఇట్టియాత్మను గమనింపవలయును. శరీరముయొక్క ఆయోగ్యతను, ఆత్మయోగ్యతను చూడవలయు.

విశిష్టాద్వైతము — శ్రోత్రవానికి తెలియనిది సమీపమునందుండి చూపునట్లు శరీరమునకు లోపలనుండి చూపువాడు, ప్రేరేపకుడు, భరించువాడు, సుఖదుఃఖముల ననుభవించువాడు, ఆయాదేహమున కీశ్వరుడు, పరమాత్మ (దేహమనోబుద్ధ్యాదులకు ఆత్మయనిపేరు వీటికన్నను గొప్పవాడగుటచేత ఆత్మ పరమాత్మయగుచున్నాడు. దేహమునను న్నాడు, దేహసంబంధముచేత పురుషుడు, శరీరమునకు పరుడు. కాన, నిట్టిపరమాత్మలో మనసుంచినవాడు బుద్ధిశాలియగును.

య ఏవం వేత్తి పురుషం ప్రకృతించ గుణైస్సహ
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే॥ ౨౪

(౨౪) ఇట్లు ప్రకృతికార్యములను, గుణముల కార్యములను, జీవాత్మను దెలిసినటులయిన మరల పుట్టడు.

అ — ముక్తుడగునా.

కృ — ఎట్లు వర్తించువాడయినను మరేమితేదు. (ఎంతటి అజ్ఞానియయినను యీసంగతి వినుటచేత సర్వము నశ్వరమని గ్రహించును.)

ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మాన మాత్మనా
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే॥ ౨౫
అన్యే త్వేవ మజానంతః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే
తేఽపి చాతితరం త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః॥ ౨౬

(౨౫, ౨౬) ద్వైతాద్వైతము. అ — ప్రకృతి కలిసియుండునపుడు పరమాత్మ నెట్లు పొందవగును.

కృ — అది యోగ్యతను దగినట్లుండును. కొందరు శరీరమందున్న ఆత్మను మనసుచేత ధ్యానముచేసి చూచుచున్నారు. ఇతరులు జ్ఞానముచేత దెలియుదురు. (ధ్యానము నందుండు సుఖము తెలియనందున మనసు చలించును. విషయమును దెలిసికొనినటులైన మనసు తానే నిలుచును.)

అ — ఇది నల్లకాకుండిన నెట్లు.

కృ — వర్ణాశ్రమమునకు దగినటుల కర్మయోగము చేయవలయును.

అ — తమకు చదివి తెలిసికొనుటకు జ్ఞానము లేకుండిన నెట్లు.

కృ — పెద్దల నాశ్రయించి వారివలన విని తెలిసికొని కర్మ చేయవలయును.

అ — ఆట్లు వినికిని ఆశ్రయించి చేసినటులైన ఫలముగలదా.

కృ — శ్రవణమే గొప్పసాధనమని తలచినను, సంసారసాగరమును దాటనగును. పైవారెట్లు నాలుతెరగతులే యనిరి.

విశిష్టాద్వైతము- అ — విని చేయవలయునని చెప్పితిరి. వినినవానికి విషయము బోధపడలేదు. అపుడు వాని గతియేమి.

కృ — ఈవిషయము బోధపడకుండినను శ్రద్ధతో వినుటచేత వినువారికిని మోక్షముగలదు. అయితే ఎప్పుడో ఒకదినము వినినటులైన కాదు. నిత్యముగ నుండవలయును. తేఽపి యనుటచేత విని తెలిసిచేయువారిని అంతహీనముగ జూచుట తగదు. కానవినియును తెలియనివారినిగూర్చియే తేఽపి ప్రయోగింపబడినది అని వీరు అయినవ తరగతివారిని సహా తెల్పిరి.

యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజంగమమ్
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ॥ ౨౭

(౨౭) అ — ప్రకృతిపురుషుల సంబంధము భార్యాభర్తల సంబంధమువలె నంటివి. భార్య మధ్యకాలమున వీడిపోవును. ఆమెవలన గలిగిన సంసారముమాత్రము నిలిచియుండును. అట్లే పురుషుడు సంసారమునుండి ప్రకృతిని విడిచి యుండగలడా.

కృ — ఆవిషయము మాత్ర మిచట భేదముగానున్నది. వీడు మోక్షమును పొందువరకును ప్రకృతి వదలదు. పురుషుడు ప్రకృతిని నాశ్రయించియే యుండును.

అ — ప్రకృతివలన శరీరము లేల కలుగును.

కృ — క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగముచేత గలుగును. పుణ్యాపాప ఫలముయొక్క అనుభవమునకై ఈశ్వరుడు ప్రాణికోటిని పుట్టించును. ప్రకృతికి దగినటుల జన్మము కలుగును.

సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్
వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి॥ ౨౮

(౨౮) ద్వైతము- అ — ప్రకృతినిదోసి ఈశ్వరుని గమనింపుమంటివి. ఈశ్వరుని నెట్లెరుగనగును.

కృ — బ్రహ్మ మొదలు స్తంబపర్యంతము గల ప్రాణులలో నీశ్వరుడు సమునుగ నున్నాడు.

అ — హీనశరీరములందు తనశక్తి చూపనేల.

కృ—జాగ్రిరాజుక్రిందియధికారు లనేకు లుండినను ఒకనికి ఉరితీయు అధికారముగలదు. మరియొకనికి లేదు. అందరు ఉద్యోగస్థులేకద యనిన అయాతావుకు దగినటుల అనగా పనికిదగినటుల యధికారమును బ్రయోగింతురు. అట్లే చీమదేహముసైనందున స్వామి అచట గొప్పపనిచేయడు. చీకటిలో చుపుటకు వల్లకాలేదనిన కన్నుయొక్క తప్పేమున్నది. అతడుండు తావులకు నాశముగలదు, ఆతనికిలేదు. ఇట్లెరుంగువాడే జ్ఞాని యగును.

అద్వైతము, విశిష్టాద్వైతము. అ—శరీరమును గమనింపరాదంటివి. ఆత్మయెట్టిదో చెప్పుము.

అద్వైతము. కృ—అన్ని శరీరములలోను సమముగ నున్నాడు. ఒక్కయాత్మయే అన్నిట సమమైయున్నాడు.

విశిష్టాద్వైతము. బ్రహ్మాది స్తంబపర్యంతములగల శరీరములను పొందినను, ఆత్మ అన్ని శరీరములందును సమానముగ నున్నాడు.

విశిష్టాద్వైతము, అద్వైతము. ఈశ్వరుడు=అనగా దేహమున కీశ్వరుడు. ౨ అధ్యా॥ ౧౨ శ్లో॥వలె నిత్యుడు, ఇట్లు తెలియవలయును, లేకుండిన అజ్ఞానము.

సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్
నహినస్త్యాత్మ నాత్మానం తతో యాతి పరాంగతిమ్॥ ౨౯

(౨౯)అ—ఇట్లు సమముగనున్నాడని తెలిసిన నేమి ఫలము.

కృ—ఎరుగవలసిన తెలిసినయెడల మోక్షము కలుగును, తనవలన తాను చెడడు, తన్ను హింసింపడు. శంకరభాష్యము. తన్నుదా నెట్లుహింసించుకొనుట యనిన తెలియనివాడు ఆత్మయోగ్యతను తెలియక పుట్టువాడు, గిట్టువాడు, బాల్యవృద్ధాప్యముల ననుభవించువాడు, సుఖదుఃఖముల ననుభవించువాడు అని తలచుటె ఆత్మకు హింసయగును. జ్ఞానమయము,ఆనందమయము. ఈశ్వరునివలెనే యున్నది, దివ్యవస్తువు అని యాత్మను నెంచవలయు.

ప్రకృత్యైవచ కర్మాణి క్రియమాణాని సర్వశః
యః పశ్యతి తదాత్మాన మకర్తారం స పశ్యతి॥ ౩౦

(౩౦) ద్వైతము. అ—సమము అంటివి. అట్లు తోచలేదే.

కృ—కార్యములు పరమాత్మ చేయడు. అ—మరెవరు చేయుదురు.

కృ—తానుస్వయముగ జేయడు. ప్రకృతి ననుసరించి చేయును.

అద్వైతము, విశిష్టాద్వైతము—ఆత్మకు కర్తృత్వములేదు- ప్రకృతివలన కర్మలు జరుగును—

యదా భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి
తతఏవచ విస్తారం బ్రహ్మసమ్పద్యతే తదా॥ ౩౧

(౩౧) ద్వైతము. అ—సమముగ నున్నాడని తెలిసినటులయిన చాలునా.

కృ—అంతమాత్రము తెలిసిన చాలదు. సృష్టించువాడు రక్షించువాడు అతడును నెరుంగవలయును. వేరువేరుగనుండు చరాచరములన్నియు నొక్కటిగ చేయునని తెలిసికొనవలయును. సృష్టిలో నన్నియు మరలబుట్టునని తెలిసికొనవలయును. ఇట్లు తెలిసిన మోక్షమును జేరనగును.

అద్వైతము—వస్తుసముదాయమంతయును వేరుగనున్నది కదా. ఇవియన్నియు నొకేవస్తువులో అనగా బ్రహ్మమున ఉన్నవని తెలియవలయును. (అంతయు పరబ్రహ్మము అని తెలిసిన పిమ్మట అవియన్నియు పోవును) అజ్ఞానమందు అన్నియుంగ అన్నియు దోచును. జ్ఞానము కలిగినప్పుడు దానియందే అన్నియు లయమగును. ఇట్లెరిగినటులయిన పరబ్రహ్మమగును.

విశిష్టాద్వైతము—ప్రాణులభేదము ప్రకృతిలోనేయును. ౭ అధ్యా॥ ౪ శ్లో॥లో నీసంగతి చెప్పబడెను. అన్నియు మరలవచ్చును. అన్నిటికి కారణము ప్రకృతి. ఇట్లు తెలిసినటులయిన పరమాత్మతో సమానముగనుండు ఆత్మను పొందనగును.

అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమాత్మాఽయ మవ్యయః
శరీరస్థోఽపి కౌన్తేయ నకరోతి నలిప్యతే॥ ౩౨

(౩౨) ద్వైతము. అ—పరమాత్మ శరీరమున నున్నాడా.

కృ—ఉన్నాడు. అ—శరీరముచేత కష్టపడుచున్నాడో.

కృ—పరమాత్మ శరీరముననుండినను కార్యములను జేయడు. [illegible] పడడు. అతడనాది యయినవాడు. (ఆత్మ శరీరసంబంధము [illegible]) [illegible] త్రిగుణములు లేనివాడు. అతడు పరమాత్మ (బ్రహ్మస్వరూపి) [illegible] లేనివాడు. (శరీరసంబంధముచేత నాత్మకు నాశము కలుగదు.)

అద్వైతము. అ—ఆత్మ శరీరమున నున్నాడు. అట్లుండుటచేత శరీరముయొక్క బాధ లేదా.

కృ—ఉండినను సంబంధపడడు. అనాది, నిర్గుణుడు. పరమాత్మ, వికారములు లేనివాడు. అట్లగుటచేత శరీరమందుండినను బాధలేదు.

విశిష్టాద్వైతము—ఈముఖ్యమయిన ఆత్మ ఆది లేకుండుటవలన నాశము లేనిది. సత్వరజస్తమోగుణములులేనందున శరీరముననుండినను తాను దేనిని చేయలేదు. శరీరస్వభావములచేత పూయబడదు.

యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే॥ ౩౩

(౩౩) ద్వైతము. అ—ఒక్క పరమాత్మ అన్నిట నెట్లుండును.

కృ—ఆకాశముండునట్లుండి, అంటుపడదు. ఉత్తమ, మధ్యమ, అధమ, స్థానములలో నుండినను సంబంధములేదు.

అద్వైతము. అ—ఒక్క ఆత్మ అన్నిటనుండిన కార్యము జరుగునా.

కృ—ఆకాశము అంతటనుండి, గుణదోషముల నంటనటుల ఆక్రమింపబడును.

విశిష్టాద్వైతము. అ—ఆత్మ అణువు, అపాదమస్తకమువరకు నెట్లు తెలిసికొనును.

కృ—ఆకాశము నిండియుండునట్లు ఆత్మ తేజఃప్రకాశముచేత పాదాది కేశపర్యంతము తెలివి కలిగియుండును.

యథా ప్రకాశయ త్యేకః కృత్స్నం లోక మిమం రవిః
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత॥ ౩౪

(౩౪) అ—నాకు యీవిషయమున దృష్టికలుగలేదు. ఒక్కడు అన్నిటనుండి ఆజ్ఞాపించుట సాధ్యమేనా.

ద్వైతము. కృ—సూర్యుడు లోకమునంతయు ప్రకాశింపజేయునటుల ఆత్మ అన్ని క్షేత్రములను ప్రకాశింపజేయును.

అద్వైతము—సూర్యునివలె నున్నది.

విశిష్టాద్వైతము—ఒకసూర్యునివలెనే దేహమంతయు ప్రకాశించును.

ఈశ్లోకమున కృష్ణుడు భారతయని సంబోధించినందున నీవొక్క స్థలమునందున్నను నీకీర్తి సర్వత్ర వ్యాపింపలేదా. అట్లు అని భావము.

క్షేత్రక్షేత్రజ్ఞయో రేవ మన్తరం జ్ఞానచక్షుషా
భూతప్రకృతిమోక్షంచ యే విదు ర్యాన్తి తే పరమ్॥ ౩౫

(౩౫) అ—ఈవిషయమును నేనేల గ్రహింపవలయును.

కృ—క్షేత్ర, క్షేత్రజ్ఞ, ప్రకృతి, పురుష, జ్ఞాన, జ్ఞేయ, జ్ఞానసాధనములను దెలిసినటులయిన జ్ఞానదృష్టిచేత జూచినటులయిన ప్రాణులు ప్రకృతిచేత విడువబడుదురు. అమానిత్వాది ౨౦ సాధనములు సంపాదింపవలయును. ఈపదమూడవయధ్యాయము వినినందుకదియె ఫలము. ఎవరు తెలిసి ప్రయత్నించెదరో వారు పరమపదమును పొందుదురు. ఈవిషయమును బోధపరచుకొనని వారు సంసారచక్రమున బడి పరిభ్రమించుచుందురు

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగోనామ
త్రయోదశోఽధ్యాయః.

చతుర్దశోఽధ్యాయః.

గుణత్రయవిభాగయోగః.

శ్రీభగవానువాచ.

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్
యద్జ్ఞాత్వా మునయ స్సర్వే పరాం సిద్ధి మితో గతాః॥ ౧

(౧) అ—౧౩ అధ్యా॥ ౨౨ శ్లో॥ లో ప్రకృతి యొక్క చేయుటచేత జన్మభేదములేల కలుగుచున్నవని యడిగితిని. గుణభేదములచేత యోనిభేదములు కలుగునని చెప్పియుంటివి. ఆగుణభేదములెవ్వి, వానిపేరేమి. వానికార్యమెట్టిది. వానికావేశ తెలకలిగెను. మంచిచెడుజన్మము కలుగుటకు కారణమేమి ఇదియునుంగాక ౨౭ శ్లో॥లో చరాచర ప్రపంచమునయందు పదార్థములన్నియు, క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగమువలన గలుగునంటివి. క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగమన నేమి, వానిచేరిక స్వంతముగనే కలుగునా, భగవంతుడు వాని నేర్పరచునా, ఈరెండు సందేహములను దీర్పుము.

కృ—నేనిపుడు చెప్పబోవుసంగతి ౧౩ అధ్యా॥కంటెను వేరయినది, తెలియవలసిన వానిలో గొప్పయయినది, దానిని మరల జెప్పెదను, చెప్పబోవుసంగతి సాధారణమయినది కాదు. ఋష్యాదుల నేకులు దానినిదెలిసి జ్ఞానులయి సంసారమును వదలి మోక్షమును పొందియున్నారు. చెప్పబోవు విషయము మోక్షానుకూలమయినది.

ఇదం జ్ఞాన ముపాశ్రిత్య మమ సాధర్మ్య మాగతాః
సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ॥ ౨

(౨) అ—మోక్షమునుదెలిసి దానిని పొందిన నేమి లాభము.

కృ—దీనినిదెలిసి నన్ను పొందుదురు.

ద్వైతము—సాయుజ్యము, సారూప్యము, సాలోక్యము సామీప్యములను భేదములను పొందుదురు.

అద్వైతము—పరబ్రహ్మతో ఐక్యము కల్గును.

విశిష్టాద్వైతము—జ్ఞానానందములలో నాసమానధర్మమును పొందుదురు.

అ—అందువలన నేమిప్రయోజనము.

కృ—మరలపుట్టనక్కరలేదు, ప్రళయమందును నాశములేదు. ౮ అధ్యా॥౧౫, ౧౬ శ్లో॥వలె జన్మనాశములులేవు ఇట్లు జననమరణములు లేకపోవుటయే సుఖమని యెంచుము. (రెండు శ్లో॥లచే పొగడబడుటచేత నీయధ్యాయము ముఖ్యమయినదిగ నున్నది.)

మమ యోని ర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధా మ్యహమ్
సమ్భవ స్సర్వభూతానాం తతో భవతి భారత॥ ౩

సర్వయోనిషు కౌన్తేయ మూర్తయ స్సమ్భవన్తి యాః
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా॥ ౪

(౩, ౪) అ— అటులయిన చెప్పుము. (ఇది సూచీ ఘటాహన్యాయము)

(రెండవదియగు చిన్నప్రశ్నకు ప్రథమమున సమాధానముచెప్పి మొదటిదగు పెద్ద ప్రశ్నకు పిమ్మట సమాధానము చెప్పబడుచున్నది.)

ద్వైతము— చిన్నదానిని పెద్దదిగ జేయునది, వృద్ధికి హేతువు. ఆప్రకృతి నా భార్య. ఆభార్యయందు గర్భాధానము చేయుచున్నాను. అందుచేత (లక్ష్మీనారాయణుల పరస్పర సంయోగముచేత) బ్రహ్మ మొదలుగాగల ప్రాణులు పుట్టుచున్నారు. అన్నిశరీరములకును నాభార్యయయిన లక్ష్మి కారణము. నేను బీజప్రదుడను, తండ్రిని.

అద్వైతము, విశిష్టాద్వైతము— జగత్కారణమయిన ప్రకృతినాది, జడప్రకృతిలో జీవప్రకృతిని చేర్చుచున్నాను, అది నాయిచ్ఛచేత జరుగును, జడాజడములను జేర్చుటచేత నాల్గువిధయోనులును కలుగును. ఈసృష్టిలో నొక్కొకదానిలోను భేదములను (అనగా నొక్కొక శరీరమునకును) ఉత్పత్తి నాసంకల్పమువలన గలుగును.

అ— ఇది మనుష్యుల సంగతియా దేవతల సంగతియా.

కృ— అందరికిని ఆప్రకృతియే కారణము, గర్భాధానము చేయుపితను నేను. (చేతనుల పుణ్యపాపములకు దగినటుల వారిని నానాయోనులలో చేర్చువాడను.)

సత్త్వం రజ స్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః
నిబధ్నన్తి మహాబాహో దేహే దేహిన మవ్యయమ్॥ ౫

(౫) కృ— సత్త్వరజస్తమోగుణములని ప్రకృతియందు మూడుగుణములు పుట్టును పూర్వకర్మానుసారముగ జీవుడు శరీరమున సంబంధపడును. శరీరము వచ్చుటకు పూర్వము నిర్వికారుడుగ నుండును. ఇట్టివానితోడ ప్రకృతి చేరగనే కట్టి బంధించును.

అ— అట్లు సంకటపరచుట కది యంతశక్తిగలదియా.

కృ— మహాబాహో! నాతాత, ఆచార్యులని, నీవు సహా ఆప్రకృతిచేత గట్టబడి యల్లాడుచున్నావు కదా.

అ— అవును. కృ— గుణములను దారములచేత ప్రకృతి కట్టివేయును.

తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశక మనామయమ్
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ॥ ౬

(౬) అ— గుణముల కార్యములెవ్వి.

కృ— సత్త్వము నిర్మలము, అందుచేత జ్ఞానప్రదము, తెలియనిదానిని తెలియజేయును, దుఃఖమును పరిహరించును, ఆరోగ్యము నిచ్చును, సుఖము నిచ్చును. ఇట్లు చేసి

బంధించును. (జ్ఞానము సుఖము కల్గుటచేత పురుషునికి ప్రకృతిసంబంధము కావలెనని తోచును.)

అ— భయమగుచున్నది.

కృ— అనఘ!= నిర్దోషుడా, నీకేమియు భయములేదు.

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్
త న్నిబధ్నాతి కౌన్తేయ కర్మసంగేన దేహినమ్॥ ౭

(౭) రజోగుణము తృష్ణాసంగములను గలుగజేయును. తృష్ణ యనగా లేనిదికావలెననెడుఆశ, సంగమనగా ఉండునది భద్రముగనుండవలెననెడు ఆశ. రజోగుణము యీరెండిటిని ఒసగును. రజోగుణస్వరూపమే రాగాత్మకము. రంగువేయుటకు దగినదియని శంకరభాష్యము. (రంగు తెల్లగుడ్డను ఎర్రగమార్చునటుల రజోగుణము సత్త్వగుణమును త్రిప్పివేయును.) ఇట్లు తృష్ణాసంగములు, అనగా నుండుదానిని కాపాడుట, లేనిదానిని సంపాదించుట యనెడి యాశకలుగగనే పురుషుడు అందుకు దగిన కార్యములను సదా చేయుచుండును. ఈగుణమిట్లు బంధింపుచున్నది.

తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్
ప్రమాదాలస్యనిద్రాభి స్త న్నిబధ్నాతి భారత॥ ౮

(౮) (సదా పనులుచేయుచుండుటవలన శ్రమముకలుగును. అందుచేత విశ్రాంతి కావలయునని తోచును. ఇట్టిగుణములు తమోగుణమును గలుగజేయును.) తమోగుణము సకల ప్రాణులకును మోహమును గలిగించును, విపరీతజ్ఞానమును గలిగించును. (అనగా లేనిది యుండునట్లు=సంసారములో సుఖముండునట్లు, ఉండునది లేనట్లు=కర్మము మొదలగు సత్క్రియలయందు సుఖములేనట్లు తోపించును.)

అద్వైతము— తమోగుణము అజ్ఞానమువలన పుట్టును.

ద్వైతము— తమోగుణము అజ్ఞానమును బుట్టించును.

విశిష్టాద్వైతము— తమోగుణము విపరీతజ్ఞానమును బుట్టించును, వృద్ధిచేయును. అజ్ఞానమును విపరీతజ్ఞానమును వృద్ధిచేయును. దీనికి కారణము మోహము.

అద్వైతభాష్యము— అజ్ఞానమనిన అవిద్య, మాయ. తమోగుణము అజ్ఞానమున బుట్టినదని చెప్పబడినది. (సత్త్వరజోగుణములు మాత్రము మాయయందేకద పుట్టును. తమోగుణమునుమాత్రమేల ఎత్తిచెప్పవలయును అని ప్రశ్న. ఒకానొక తండ్రికి ముగ్గురుపుత్రులుండినను తండ్రిగుణమే కల్గియుండు పుత్రుని యితడతనిపుత్రుడే యందురు. అట్లే తమోగుణము అవిద్య ననుసరించి యుండుటచేత అజ్ఞానమున బుట్టెనని చెప్పబడెనని సమాధానము). ఈగుణమువలన ప్రమాదమును (చేయవలసిన కార్యములను విడిచి వేరేకర్మములను జేయుటకు హేతువగు అజాగ్రతను), ఆలస్యమును (ఉత్సాహహీనము

ను) నిద్రను కల్గించి బంధించును. (ప్రకృతిపురుషులు భార్యాభర్తలని పైన వర్ణింపబడిరి కదా. భార్యయైన ప్రకృతి సత్వగుణముచేత సుఖముచూపి, రజోగుణముచేత ఆశగల్పించి అందువలన కార్యములందు ప్రవేశింపజేయును. అధిక శ్రమపడుటచేత నిద్రాలస్య ప్రమాదములను తమోగుణముచేత గలిగించును.)

సత్త్వం సుఖే సఞ్జయతి రజః కర్మణి భారత
జ్ఞాన మావృత్యతు తమః ప్రమాదే సఞ్జయ త్యుత॥ ౯

(౯) సత్వము సుఖమున ప్రవర్తింపజేయును. రజోగుణము కర్మమున ప్రవర్తింపజేయును. తమోగుణము వివేకమును బోగొట్టి ప్రమాదము నిద్రయందు ప్రవర్తింపజేయును.

రజ స్తమ శ్చాభిభూయ సత్త్వం భవతి భారత
రజ స్సత్త్వం తమశ్చైవ తమ స్సత్వం రజ స్తథా॥ ౧౦

(౧౦) అ—(జడవేయునపుడు పెండ్రికల మూడు కాళ్ళును చేరి పనిచేయుచుండును. అప్రకారమే ప్రకృతియందు మూడుగుణము లుండుటచేత మూడుగుణములు నేకకాలమున పనిచేయుచుండును. ఒక్కొక గుణమును ప్రతివిరుద్ధముగ నుండుటచేత నేకకాలమున వీనికార్యములెట్లు జరుగగలవు.) అనగా తమోగుణమువలన నిద్రపోవువాడు అపుడే రజోగుణమువలన కార్యములెట్లు చేయును అని భావము.)

కృ— ఒక్కొకగుణము హెచ్చి మరి రెండుగుణములను అణచును.

అ— అందునకు కారణమేమి.

కృ—పూర్వవాసన, పెద్దలకృప, సత్వము రజోతమోగుణములను, రజోగుణము సత్వతమోగుణములను, తమోగుణము సత్వరజోగుణములను అణచుచుండును.

సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమి త్యుత॥ ౧౧

(౧౧) అ—ఒక్కొకటి పనిచేయుచుండునెడల సత్వమువలన కలుగు కార్యమెద్ది దీనినెట్లు తెలిసికొనవలయు.

(ద్వైతాద్వైతము: కృ— దేహేంద్రియములలో ప్రకాశమయిన జ్ఞానమెపుడు పుట్టునో, మనోబుద్ధులు వికాసముకలిగి యెపుడు పనిచేయునో, అపుడు సత్వవృద్ధియని తెలియుము.

విశిష్టాద్వైతము— ప్రకాశమునకై జ్ఞానమెపుడు కలుగునో అపుడు సత్వవృద్ధియని జ్ఞానము దాని ప్రయోజనము చెప్పబడెను.

లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణా మశమః స్పృహా
రజ స్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ॥ ౧౨

(౧౨) అ—రజోగుణవృద్ధి కేది గురుతు.

కృ—లోభము=అత్యాశ. అత్యాశ (కార్పణ్యమని మరియొక వ్యాఖ్యానము.)

అద్వైతము— లోభమనగా ఈయకుండుట అనియర్థముకాదు. అగుణమయినను అంత హానికరము కాదు కాన లోభమనగా పరులసొమ్ము నాశింపకుండుట అని యింకరభాష్యము. ప్రయోజనము నుద్దేశింపకయే ప్రవర్తించుట, అధికాశచేత అన్నికార్యములను అరంభించి తుదను యేకార్యమును చేయకపోవుట, ఇంద్రియములకు విరామము లేకుండుట. ఏదిచూచినను ఆశపడుట, ఇట్లుండునపుడు రజోగుణము వృద్ధియయినది అని తెలియుము.

అప్రకాశో ప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవచ
తమ స్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన॥ ౧౩

(౧౩) అ—తమోగుణము యెట్టిది.

కృ—అప్రకాశము (అనగా జ్ఞానము ఉదయింపకుండుట,) ఆలస్యము (అనగా క్రియల నారంభింపకుండుట,) ప్రమాదము (అజాగ్రత్త,) మోహము (విపరీతజ్ఞానము) ఇవి తమోగుణము వృద్ధియయినపుడు కలుగును.

యదా సత్త్వే ప్రవృద్ధేతు ప్రళయం యాతి దేహభృత్
తదోత్తమవిదాం లోకా నమలాన్ ప్రతిపద్యతే॥ ౧౪

(౧౪) అ—ఈగుణములయొక్క గురుతునేల యెరుగవలయును.

కృ—ఈగుణములసంగతి తెలిసినగదా విడిచి పెట్టవలసినవాటిని త్రోసిపుచ్చి, సత్వమును వృద్ధిపొందింపవచ్చును. (రోగము తెలిసినకదా ఔషధముమీద ప్రీతికల్గును.)

అ—సత్వమునేల వృద్ధిచేసికొనవలయును.

కృ—సత్వగుణాభివృద్ధి స్థితిలో ప్రాణము పోవలయును. (మరణమెపుడు కలుగునో తెలియదుగాన, సదా సత్వాభివృద్ధినే పొందింపవలయును.)

అ—సత్వవృద్ధిలో ప్రాణము విడచిన నేమి ప్రయోజనము.

ద్వైతము. కృ—అపుడు మరణము తటస్థించిన ఆత్మ బ్రహ్మజ్ఞానుల శరీరమున ప్రవేశించును. (అనగా నిట్టివారిశరీరమున బ్రవేశించి మూడుమాసములుండి పిమ్మట మాతృగర్భమున బ్రవేశించును. బ్రహ్మజ్ఞానులయింట బుట్టునని భావము.)

అద్వైతము— బ్రహ్మముల లోకములకు పోవగును.

విశిష్టాద్వైతము—ఆత్మజ్ఞానుల గోష్ఠిలో జేరును.

రజసి ప్రళయం గత్వా కర్మసంగిషు జాయతే
తథా ప్రలీన స్తమసి మూఢయోనిషు జాయతే॥ ౧౫

(౧౫) రజోగుణము వృద్ధిగనుండినపుడు మరణించిన, ప్రవృత్తికర్మల జేయువారి కులమున బుట్టును. తమోగుణము వృద్ధియయినపుడుమరణించిన తిర్యగ్యోనలలో బుట్టును.

అ—సత్త్వవృద్ధి కలిగి మరణించిన మోక్ష మెట్లు కల్గును.

కర్మణస్సుకృతస్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్॥ ౧౬

(౧౬) కృ—రజోతమోగుణములు లేక చేయబడిన కర్మకు ఫలము మోక్షము. రాజసఫలము దుఃఖము. (ప్రవృత్తి కర్మలయిండ్ల బుట్టుటచేత స్వర్గము కల్గును. ఆస్వర్గము స్వల్పకాలమగుటచేత, దుఃఖమిశ్రమము. అసహ్యముపోవుటకు ఆముదమున కలకండ వేసినట్లయిన నది యెంతసుఖముగనుండును. అట్లే స్వర్గమున స్వల్పసుఖమున్నది. పుణ్యముక్షీణింపగనే మనుష్యలోకమునకు రావలసియుండుటచేత దుఃఖ మధికము.) తామసఫలము అజ్ఞానము. (అందువలన పశుపక్ష్యాది జన్మములభించును.)

సత్త్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవచ
ప్రమాదమోహౌ తమసో భవతో జ్ఞానమేవచ॥ ౧౭

(౧౭) సత్త్వమువలన మోక్షసాధనజ్ఞానము కలుగును. రజోగుణమువలన లోభము కల్గును. ఆలోభమువలన ఆశకల్గి, కర్మలచేసి, స్వర్గమును పొందుదురు. తమోగుణమువలన ప్రమాదము, విపరీతజ్ఞానము, అజ్ఞానము, కలుగును.

ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః॥ ౧౮

(౧౮) అ—ఈఫలము లేతావులందు అనుభవింపనగును.

కృ—సత్త్వమందుండువారు దేవలోకమున, రాజసులు మనుష్యలోకమున, తామసులు నరకాదులలోను, పశ్వాదిజన్మములుగను నుండియు, ఫలముల ననుభవింతురు. (సత్త్వమును విడువక దానియందే యుండువారు దేవలోకమునకు బోవుదురనియు, రజోగుణసంబంధముండువారు యీలోకమందే యుందురనియు, సదా తమోగుణమునందే యుండువారే నరకమునకు బోవుదురుగాని యెపుడైనను తమోగుణము కలిగినవారు పోరనియు ఈగుణశ్లోకమున కర్థము. మిగుల యోగ్యుడైన యుద్యోగస్థుని గొప్పయుద్యోగమునకు మార్చుదురు. దుర్మార్గమున నడచిన యుద్యోగస్థుని క్రిందిపనికి నెట్టుదురు. మిగుల చమత్కారముగ పనిచేయకను, తప్పుచేయకను పనిచేయుచుండువానిని సదా ఆయుద్యోగమునందే యుంచుదురు. వీనియట్లే రాజసుడు పైకిక్రిందికిపోక యీజన్మమందే యుండును. తామసులతో సహవాసము చేయువారికిని వీరికి కల్గుగతి కల్గును. స్వర్ణస్తేయము, సురాపానము, గురుపత్నీగమనము, బ్రహ్మహత్యలు జేసిన మహాపాతకులతో దత్సహవాసియు నొకపాతకునుగ చెప్పబడియున్నాడు.)

నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి॥ ౧౯

(౧౯) అ—జీవుడు కడతేఱుటెట్లు.

కృ—గుణములకంటె నితర మొకటి యున్నదని జ్ఞాని తలపరాదు. జీవాత్మ గుణములకంటెను వేరైనవాడని యెపుడు తెలియునో అజ్ఞానమువల్ల మోక్షము కల్గును.

ద్వైతము—నాయొద్దరానగు. అద్వైతము. నేనేకానగును.

విశిష్టాద్వైతము. నావలెకావచ్చును. (ద్వైతమున మరియొకరీతి.) జీవాత్మ గుణములకంటె విలక్షణుడు, కర్తయని తెలియునో వాడు అర్హుడు.

గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే॥ ౨౦

(౨౦) అ—మోక్షమునకు బోవునపుడు ప్రకృతిని వదలిపోవలయునా. లేక ప్రకృతితోడనే పోవలయునా.

కృ—ఈదేహియైన ఆత్మ దేహమునందు కలిగిన యీమూడుగుణములను అతిక్రమించి, జననము, మరణము, ముసలితనము, దుఃఖము వీనిచే విడువబడినవాడై ఆత్మానుభవమును పొందుచున్నాడు.

అర్జున ఉవాచ.

కైర్లింగైస్త్రీన్ గుణానేతా నతీతో భవతి ప్రభో
కిమాచారః కథం చైతాంస్త్రీన్ గుణానతివర్తతే॥ ౨౧

(౨౧) అ—ఆగుణముల నెట్లు విడువవలయును. ప్రభో. మూడుగుణములను విడిచినవాడు యెట్టిగుర్తు గలిగియుండును. వాని యాచారమెట్టిది. ఏయుపాయముచేత దెలియనగును.

శ్రీభగవానువాచ.

ప్రకాశంచ ప్రవృత్తించ మోహమేవచ పాణ్డవ
న ద్వేష్టి సంప్రవృత్తాని ననివృత్తాని కాంక్షతి॥ ౨౨

(౨౨) కృ—సత్త్వముయొక్క ప్రకాశమును, రజోగుణముయొక్క ప్రవృత్తిని, తమోగుణముయొక్క మోహమును ద్వేషింపడు. కావలెనని కోరడు (ప్రకృతియు భగవంతుడును ఉన్నారు. ఆగునది కానిమ్మని యుండవలయు. అపుడే గుణాతీతుడగును.)

ఉదాసీనవదాసీనో గుణైర్యో నవిచాల్యతే
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే॥ ౨౩

(౨౩) అ—ఇంకను నిట్లుండును-

కృ—మూడుగుణములను వదలినవాడు ఉదాసీనుడుగ నుండును. మూడుగుణములుండినను వికారమును పొందడు. మూడుగుణముల కార్యములు నడచుచుండినను తాను స్వస్థముగ నుండును. చలింపడు. ఈ అర్ధశ్లోకమునకు మరియొక అర్థము.

అ—గుణము వదలుట కేమి చేయవలయును.

కృ—జ్ఞానమును సంపాదింపవలయును. వివేకము కలుగవలయును అందునకు పెద్దల నడుగవలయు. సదా వారిసన్నిధానముననే యుండవలయు. (అన్నిటికన్నను గొప్పదిబ్రహ్మము. దానిని చెప్పునట్టివారి సమీపమున నుండవలయును.) గురుని దుర్గుణములను విచారింపరాదు. (గురువనిన అజ్ఞానమును పరిహరించువాడనియర్థము.) గురునివలన నెంతకార్యము కావలయునో దానిని మాత్రము గమనింపవలయును. (ఛాత్రుడనగా ఛత్రముగలవాడనియు, అనగా గురునిదోషములను మరుగుపరచువాడనియు నర్థము. శిష్యుండు తననామము సార్థకమగునట్లు నడువవలయును.) గురునియొద్ద గుణములున్నవని తలపవలయును, చలింపరాదు ఇట్లుండువారికి ప్రకృతిబంధము వదలును.

సమదుఃఖసుఖస్స్వస్థ స్సమ లోష్టాశ్మ కాఞ్చనః
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః॥ ౨౪

(౨౪) సుఖదుఃఖములు సమానముగ నుండవలయు, పరమాత్మలో నుండవలయు (లేక) ఆత్మస్వరూప విచారమున నుండవలయు. బంగారము మట్టిగడ్డ, రాయి వీని సమముగ నెంచవలయును. ప్రియాప్రియముల సమముగ భావింపవలయును. ధైర్యము, బుద్ధిశాలిత్వము యుండవలెను, నిందాస్తుతులను సమముగ నెంచవలయును. (పుణ్యపాపములను స్తుతినిందలుచేయువారు పంచుకొందురు. నాకేమి కొరతకల్గునని యెంచియుండవలయు.)

మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః
సర్వారమ్భపరిత్యాగీ గుణాతీత స్స ఉచ్యతే॥ ౨౫

(౨౫) మానావమానములందు సమచిత్తముగలిగియుండవలయును, శత్రుమిత్రులందు సమముగ నుండవలయును, భేదమెంచరాదు. కామ్యకర్మములను విడువవలయును. ఇట్టివాడే గుణాతీతుడు.

మాంచ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే
స గుణాన్సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే॥ ౨౬

(౨౬) అ—గుణాతీతుని లక్షణ మిట్లున్నది. గుణములను విడుచుటకు నావలనకాదు. ఇక నాకు మోక్ష మెక్కడిది యాశ.

కృ—అది కష్టమయిన కార్యమేను. నేను చెప్పినట్లు చేసిన మోక్ష మిచ్చెదను.

అ—అందునకయి నీకేమి యీయవలయును.

కృ—నాపాదము నాశ్రయింపుము. అయితే భక్తికి వ్యభిచారదోషము ఉండరాదు. ఇట్లుండువాడు యీ మూడుగుణములు వదలి,

ద్వైతము. మహాలక్ష్మికటాక్ష పాత్రుడగును. ఆమె స్వామికి పురుషకారము చేయును.

అద్వైతము. బ్రహ్మైవాహమ్మని యనుసంధానము చేయును.

విశిష్టాద్వైతము. ప్రకృతిబంధరహిత శుద్ధాత్మను పొందును.

బ్రహ్మణోహి ప్రతిష్ఠాఽహ మమృతస్యావ్యయస్యచ
శాశ్వతస్యచ ధర్మస్య సుఖ స్యైకాన్తికస్యచ॥ ౨౭

(౨౭) అ—పైస్థితి కల్గుటకు నిన్నేల ఆశ్రయింపవలయును. ఈమాట పరిహాసకరముగ నున్నదే.

ద్వైతము. కృ—నన్నెవరని యెంచితివి. నేను మహాలక్ష్మికి ఆశ్రయము.

అ—సరి. నిన్నారాధించి లక్ష్మిని చేరినపిమ్మట నీసంబంధముతో పనియుండదే.

కృ—నాశములేని, వికారములేని ముక్తకోటికిని నే నాశ్రయము.

అ—నిన్నాశ్రయించుటకు ఉపాయమెద్ది.

కృ—నివృత్తికర్మ, దానికిని నేనాశ్రయము. (అనగా నేనే చేయించువాడు అని భావము.)

అ—మోక్షమున స్వేచ్ఛకల్గునా. కృ—కడపటి సుఖమునకును నేనేను.

అద్వైతము. అ—నీవు సగుణముకద. నిన్నుదలచిన పరబ్రహ్మ మెట్లగుదును.

కృ—నిర్గుణమునకు నేను ప్రతిష్ఠ. (అనగా నాశిరస్సులోనున్నది.)

అ—అదెట్లున్నది.

కృ—నాశము, వికారములేక నొకేరూపముగ, జ్ఞాన, ధర్మ వాచా తెలియదగినదిగను, సుఖ ఏకాంతమునకు (నిర్గుణ బ్రహ్మమునకు) సగుణబ్రహ్మమయిన నేను ఆశ్రయము (నాటకమున వేషములు వేయువారివలె భక్తికల్గుటకై నేను రూపములను పొందుదును.)

విశిష్టాద్వైతము. అ—ప్రకృతిబంధరహిత శుద్ధాత్మను పొందుటకు నీవేమి.

కృ—నిర్వికారమయిన నాశరహితమయి (పరబ్రహ్మ సదృశమయిన) ఆత్మకు నేనాశ్రయము. గొప్పసుఖమునకును కైవల్యమునకును, దానికి పైదియయిన మోక్షమునకు భగవల్లాభమునకును నేనాశ్రయము. (అందుననే మాంచ యో. అంటిని.)

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే గుణత్రయవిభాగయోగోనామ
చతుర్దశోఽధ్యాయః.

పఞ్చదశోఽధ్యాయః పురుషోత్తమప్రాప్తియోగః.

శ్రీభగవానువాచ.

ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్
ఛన్దాంసి యస్య పర్ణాని య స్తం వేద స వేదవిత్॥ ౧
అధ శ్చోర్ధ్వంచ ప్రసృతా స్తస్యశాఖా గుణప్రవృద్ధా విషయ
ప్రవాళాః। అధశ్చ మూలా న్యనుస న్తతాని కర్మానుబన్ధీని
మనుష్యలోకే॥ ౨
నరూప మస్యేహతథోపలభ్యతే నాన్తో నచాదిర్నచసంప్రతిష్ఠా॥

(౧ మొ॥ ౨౪ వరకు) అ—౧౩ అధ్యాయమున ప్రకృతిని, దానితో సంబంధపడిన జీవాత్మసంగతిని, ప్రకృతివలన జీవాత్మకు శరీరము యింద్రియములు కలుగుసంగతిని, ప్రకృతిపురుషుల చేరికయే సంసారమనియు, దానియందుండు సుఖదుఃఖములే సంసారబంధమనియు చెప్పియుంటివి. ప్రకృతి యట్లు చేయగలుగునా. పురుషుడేల ప్రకృతియందు సంబంధ పడవలయును.

కృ—ప్రకృతి సంబంధముచేత మూడుగుణములను దారములచేత జీవాత్మ కట్టబడును.

అ—ఎటుల జీవాత్మ కట్టబడును.

కృ—ప్రకృతి జీవునికి సుఖముచూపి, కార్యముల జేయించి, నిద్రాలస్యముల గల్పించి అతని బంధించును. ప్రకృతి గుణములే కారణమని చెప్పియుంటిని కదా.

అ—వీనిని తప్పించుకొనిపోవుటకు మార్గమెద్ది?

కృ—ఈయధ్యాయమున జెప్పినటుల నడిచిన మోక్షమునకు పోవనగును.

అ—౧౩, ౧౪ అధ్యాయములేల చెప్పితివి.

కృ—ప్రకృతిబంధమును దొలగించుటకు.

అ—ఆసంగతి తెలియవలసినదేనా.

కృ—సంసారము దారికడ్డముగ పడియుండు చెట్టువలె నున్నది. దీనిని ఛేదించి పోవలయును. (అది యిట్టిదని తెలిసినగదా దానిని ఛేదింపనగును.)

అ—అదెట్లు వృక్షమురీతిగ నున్నది.

కృ—సంసారవృక్షము, లేక జగద్వృక్షము ఒక అశ్వత్థవృక్షముగ నున్నది.

ద్వైతము. ఈవృక్షమునకు పైనవేరు (అనగా పురుషులలో శ్రేష్ఠుడగు నారాయణుడును, చేతనములలో శ్రేష్ఠమయిన లక్ష్మియు, జడములలో శ్రేష్ఠమయిన ప్రకృతియు నీవృక్షమునకు మూలము.) క్రిందశాఖలు (లక్ష్మినారాయణులకు క్రిందివారయిన

బ్రహ్మాదులు శాఖలు.) ఇది సాధారణముగ దెలియునది. ప్రవాహమువలె నిత్యమయినది. (నది నిలిచినట్లుండినను ప్రాతనీరుపోయి క్రొత్తనీరువచ్చుచుండును. అట్లె సృష్టిమారుచుండినను సదా జగత్తు అట్లే నిలిచియుండును.) దీనికి ఆకులు వేదములు. (ఆకులు ఫలమునకు పుష్పమునకును సూచకముగ నున్నది. అట్లె వేదములు పుష్పసదృశమయిన స్వర్గమును, ఫలసదృశమయిన మోక్షమును జెప్పును. స్వర్గము పుష్పసదృశమెట్లగుననిన, పుష్పము స్వల్పకాలసుఖముగలది. స్వర్గమును అట్లె స్వల్పకాలసుఖముగలది. పుణ్యము క్షీణించినతోడనే ఆసుఖముపోవును. శ్రమసాధ్యమైనను మోక్షము శాశ్వతముగాన ఫలము వంటిది.) ఈసంగతి తెలిసినవాడేజ్ఞాని. (సంసారవృక్షమును అశ్వత్థవృక్షమనియేలచెప్పవలయుననగా నేడుండునట్లు రేపుఉండనిది అను అర్థమును దెల్పుటకై దీనికీపేరే చెప్పబడెను.) ఆవృక్షశాఖలు క్రిందపైన పోయియున్నవి (పైన జెలుపబడిన శాఖారూపులైన బ్రహ్మాదులు పైన లక్ష్మినారాయణులతోను క్రింద ప్రజలతోను సంబంధముకలిగియున్నారు.) త్రిగుణములు కళలు, విషయములు చిగురులు, అన్నిటిలోను లక్ష్మినారాయణ జడప్రకృతులు చేరియున్నారు. వారివారి కర్మానుసారముగ అమువ్వురును సంబంధపడుదురు.

అ—ఈసంగతి బాగుగ విశదపడలేదు.

కృ—సంగతి యెట్లుండునో అట్లు తెలియదు. దీని స్వరూపము (మూలము, శాఖలు, కళలు మొదలగునవి ఛేదింపవలెనని) తెలియదు. అది అంతము మధ్యము తెలియదు. దానియందు అణువయియుండు పరమాత్మయు తెలియబడదు.

అద్వైతము—పరబ్రహ్మము మూలము. శాఖలు బ్రహ్మాదులు. రేపుండదు. అనాది. దీనికి కర్మకాండములయిన వేదములు ఆకులు. (ఆకులు చెట్లలోగల తొర్రలు మొదలగు లోపములను దాచిపెట్టునట్లు వేదములు యీకర్మచేసిన నిట్టిఫలము, ఆకర్మచేసిన నట్టిఫలమని చెప్పి యాశ కల్పించి దోషముల మరపును.) దీని నెరుగువాడుజ్ఞాని. పూర్వాపూర్వకర్మము ననుసరించి వచ్చు దేహములు శాఖలు. అందుకు (శరీరమునకు) కారణము త్రిగుణములు.

అ—గుణములలో నేల యాశ కలుగును.

కృ—చిగురులయి యుండువిషయములే దీనికి కారణము. పూర్వవాసన అనగా జ్ఞాపకము సంస్కారము దీనికి కారణము. మనుష్యలోకములో అనుసరించి కలుగజేయును. కర్మములచేత వాసనపుట్టును. వృక్షస్వరూపము తెలియదు. అది అంతము మధ్యము తెలియదు.

విశిష్టాద్వైతము—(వృక్షము వేరుతోడ ఛేదింపబడవలసియుండుట చేతను, ప్రకృతి బద్ధులలో గొప్పవాడయియుండుట చేతను, బ్రహ్మ వృక్షమూలముగనున్నాడు. అతనికి క్రిందివారగు ఇంద్రాదులు మొదలగు జన్మములు శాఖలు. ఈవృక్షము నిత్యమైనది.

పఞ్చదశోధ్యాయః పురుషోత్తమప్రాప్తియోగః.

శ్రీభగవానువాచ.

ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్
ఛన్దాంసి యస్య పర్ణాని య_స్తం వేద న వేదవిత్॥ ౧
అధ శ్చోర్ధ్వంచ ప్రసృతా _స్తస్యశాఖా గుణప్రవృద్ధా విషయ
ప్రవాళాః । అధశ్చ మూలా న్యనుస_న్తతాని కర్మానుబన్ధీని
మనుష్యలోకే॥ ౨
నరూప మస్యేహతథోపలభ్యతే నాన్తో నచాదిర్న చసంప్రతిష్ఠా॥

(౧ మొ॥ ౨౪ వరకు) అ—౧౩ అధ్యాయమున ప్రకృతిని, దానితో సంబంధపడిన జీవాత్మసంగతిని, ప్రకృతివలన జీవాత్మకు శరీరము యింద్రియములు కలుగుసంగతిని, ప్రకృతిపురుషుల చేరికయే సంసారమనియు, దానియందుండు సుఖదుఃఖములే సంసారబంధమనియు చెప్పియుంటివి. ప్రకృతి యట్లు చేయగలుగునా. పురుషుడేల ప్రకృతియందు సంబంధ పడవలయును.

కృ—ప్రకృతి సంబంధముచేత మూడుగుణములను దారములచేత జీవాత్మ కట్టబడును.

అ—ఎటుల జీవాత్మ కట్టబడును.

కృ—ప్రకృతి జీవునికి సుఖముచూపి, కార్యముల జేయించి, నిద్రాలస్యములు గల్పించి అతని బంధించును. ప్రకృతి గుణములే కారణమని చెప్పియుంటిని కదా.

అ—వీనిని తప్పించుకొనిపోవుటకు మార్గమెద్ది?

కృ—ఈయధ్యాయమున జెప్పినటుల నడిచిన మోక్షమునకు పోవనగును.

అ—౧౩, ౧౪ అధ్యాయములేల చెప్పితివి.

కృ—ప్రకృతిబంధమును దొలగించుటకు.

అ—ఆసంగతి తెలియవలసినదేనా.

కృ—సంసారము దారికడ్డముగ పడియుండు చెట్టువలె నున్నది. దీనిని ఛేదించి పోవలయును. (అది యిట్టిదని తెలిసినగదా దాని ఛేదింపనగును.)

అ—అదెట్లు వృక్షమురీతిగ నున్నది.

కృ—సంసారవృక్షము, లేక జగద్వృక్షము ఒక అశ్వత్థవృక్షముగ నున్నది.

ద్వైతము. ఈవృక్షమునకు పైనవేరు (అనగా పురుషులలో శ్రేష్ఠుడగు నారాయణుడును, చేతనములలో శ్రేష్ఠమయిన లక్ష్మియు, జడములలో శ్రేష్ఠమయిన ప్రకృతియు నీవృక్షమునకు మూలము.) క్రిందశాఖలు (లక్ష్మీనారాయణులకు క్రిందివారయిన

బ్రహ్మాదులు శాఖలు.) ఇది సాధారణముగ దెలియనిది. ప్రవాహమువలె నిత్యమయినది. (నది నిలిచినట్లుండినను ప్రాతనీరుపోయి క్రొత్తనీరువచ్చుచుండును. అట్లే సృష్టిమారుచుండినను సదా జగత్తు అట్లే నిలిచియుండును.) దీనికి ఆకులు వేదములు. (ఆకులు ఫలమునకు పుష్పమునకును సూచకముగ నున్నది. అట్లే వేదములు పుష్పసదృశమయిన స్వర్గమును, ఫలసదృశమయిన మోక్షమును జెప్పును. స్వర్గము పుష్పసదృశ మెట్లగుననిన, పుష్పము స్వల్పకాలసుఖముగలది. స్వర్గమును అట్లే స్వల్పకాలసుఖముగలది. పుణ్యము క్షీణించినతోడనే ఆసుఖముపోవును. శ్రమసాధ్యమైనను మోక్షము శాశ్వతముగాన ఫలమువంటిది.) ఈసంగతి తెలిసినవాడేజ్ఞాని. (సంసారవృక్షమును అశ్వత్థవృక్షమనియేల చెప్పవలయుననగా నేడుండునట్లు రేపుఉండనిది అను అర్థమును దెల్పుటకై దీనికీపేరే చెప్పబడెను.) అవృక్షశాఖలు క్రిందపైన పోయియున్నవి (పైన దెలుపబడిన శాఖారూపులైన బ్రహ్మాదులపైన లక్ష్మీనారాయణులతోను క్రింద ప్రజలతోను సంబంధముకలిగియున్నారు.) త్రిగుణములు కళలు, విషయములు చిగురులు, అన్నిటిలోను లక్ష్మీనారాయణ జడప్రకృతులు చేరియున్నారు. వారివారి కర్మానుసారముగ అమువ్వురును సంబంధపడుదురు.

అ—ఈసంగతి బాగుగ విశదపడలేదు.

కృ—సంగతి యెట్లుండునో అట్లు తెలియదు. దీని స్వరూపము (మూలము, శాఖలు, కళలు మొదలగునవి ఛేదింపవలెనని) తెలియదు. అది అంతము మధ్యము తెలియదు. దానియందు అణువయియుండు పరమాత్మయు తెలియబడదు.

అద్వైతము—పరబ్రహ్మము మూలము. శాఖలు బ్రహ్మాదులు. రేపుండదు. అనాది. దీనికి కర్మకాండములయిన వేదములు ఆకులు. (ఆకులు చెట్లలోగల తొర్రలు మొదలగు లోపములను దాచిపెట్టునట్లు వేదములు యీకర్మ చేసిన నిట్టిఫలము, ఆకర్మ చేసిన నట్టిఫలమని చెప్పి యాశ కల్పించి దోషముల మరపును.) దీని నెరుగువాడు జ్ఞాని. పూర్వపూర్వకర్మము ననుసరించి వచ్చు దేహములు శాఖలు. అందుకు (శరీరమునకు) కారణము త్రిగుణములు.

అ—గుణములలో నేల యాశ కలుగును.

కృ—చిగురులయి యుండువిషయములే దీనికి కారణము. పూర్వవాసన అనగా జ్ఞాపకము, సంస్కారము దీనికి కారణము. మనుష్యలోకములో అనుసరించి కలుగజేయును. కర్మములచేత వాసనపుట్టును. వృక్షస్వరూపము తెలియదు. అది అంతము మధ్యము తెలియదు.

విశిష్టాద్వైతము—(వృక్షము వేరుతోడ ఛేదింపబడవలసియుండుట చేతను, ప్రకృతి బద్ధులలో గొప్పవాడయి యుండుట చేతను, బ్రహ్మ వృక్షమూలముగనున్నాడు. అతనికి క్రిందివారగు ఇంద్రాదులు మొదలగు జన్మములు శాఖలు. ఈవృక్షము నిత్యమైనది.

దీనియాకులు వేదములు. (వృక్షమువృద్ధికి కారణము ఆకులేను. అట్లే వేదములు కర్మకాండముల జెప్పి యీవృక్షమును వృద్ధిపరచుటచేత ఆకులనిచెప్పబడెను) ఈసంగతిని తెలిసినవాడే తెలిసినవాడు. పైన దేవాది, క్రిందమనుష్యాది రూపముననుండువారు దీనికి శాఖలు. వృద్ధికికారణము గుణములు. విషయములు చిగురులు. కారణములయిన కర్మములు మూలము. ఈజన్మములను మనుష్యలోకమున చేయుకర్మము కారణము, కష్టమైనది. అది అంతములు తెలియవు. ఇట్టితావుననున్నదని(అది అజ్ఞానమును తావుననున్నదని) తెలియదు.

అశ్వత్థ మేనం సువిరూఢమూల మసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా॥

(౩) అ—దీనిని ఛేదింపవలయునా. కృ—అవును.

అ—పిమ్మట నేమి చేయవలయును.

కృ—ఈవృక్షము నూతనముగ బుట్టినదికాదు. బాగుగ క్రిందికిపోయిన వేరులు గలది. అట్లగుటచేత తగుశస్త్రముచేత ఛేదింపవలయును.

అ—అదెట్టిశస్త్రము.

కృ—అది అసంగశస్త్రము. వైరాగ్యముచేత, లేక అ అను పరమాత్మయందు సంగము=భక్తికల్గియుండుట అనుశస్త్రముచేత, ఛేదింపవలయును. వైరాగ్యము పురాణ, శ్మశాన, ప్రసూతి, వైరాగ్యముల ట్లుండరాదు. దృఢముగ నుండవలయును. శ్రవణ మననములచేత దృఢమయి యుండవలయును.

తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతానివర్తన్తిభూయః
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా
పురాణీ॥ ౪

(౪) ద్వైతము. కృ—పిమ్మట దానిని వెతుకవలయును.

అ—దేనిని వెతుకవలయును. కృ—తిరిగిరాని స్థలమును. (వైకుంఠమును.)

అద్వైతము, విశిష్టాద్వైతము. కృ—అస్థానమును వెతుకవలయును.

అ—ఏస్థానము వెతుకవలయును. అద్వైతము. పరబ్రహ్మ స్వరూపమును,

విశిష్టాద్వైతము. ప్రకృతి బంధరహిత శుద్ధాత్మస్వరూపమును వెతుకవలయును.

ద్వైతము. చరాచర ప్రపంచమునకు నేభగవంతునివలన సృష్టిస్థితులు ఆయినదో ఆ యాదిపురుషుని శరణము పొందవలయును.

అద్వైతము. ఎవనివలన పురాతనమైన (సంసారమనెడి యీవృక్షముయొక్క) ప్రవృత్తి ప్రసరించినదో ఆయాదిపురుషునే శరణముపొందెదను అని ఇతి చేర్చి చెప్పవలయు.

విశిష్టాద్వైతము. ఎవ్వనివలన పురాతనమయిన యీగుణమయభోగసంగ ప్రవృత్తి ప్రసరించినదో ఆయాదిపురుషుని ప్రపత్తిచేయవలెను. లేక విచారించి చేరవలె శుద్ధాత్మలో శరణముపొంది ప్రయోజనమును పొందియున్నారు.

నిర్మానమోహా జితసంగదోషా అధ్యాత్మనిత్యా వినివృత్త
కామాః। ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైర్గచ్ఛన్త్య
మూఢాః పద మవ్యయం తత్॥ ౫

(౫) అ—జగద్వృక్షము ఛేదించి నిన్ను చేరవచ్చునంటివి. ఎట్లుండిన చేరనగును.

కృ—మానము, మోహము (విపరీతజ్ఞానము) కూడదు. సంగదోషములు=సత్వరజస్తమోగుణములయందు ఆసక్తిని వదలవలయు. (లేక) చేరికవలన సహవాసదోషములు కూడదు. వేదాంతవిచారములో నిత్యముగ నుండవలయు. దురాశకూడదు. 3 అధ్యా॥ 39 శ్లో॥ కామము చెడ్డదని చెప్పబడినది.

అ—అదెట్లు పోవును.

కృ—ద్వంద్వములు త్రోసిన పోవును. ఆత్మానాత్మవివేకముకల్గియుండిన పోవును. ఇట్లుండిన

ద్వైతము—మోక్షమును అద్వైతము—ఐక్యమును

విశిష్టాద్వైతము—ప్రకృతిబంధరహిత శుద్ధాత్మ స్వరూపమును పొందనగును.

నత ద్భాసయతే సూర్యో నశశాంకో నపావకః
యద్గత్వా ననివర్తన్తే తద్ధామ పరమం మమ॥ ౬

(౬) అ—ఆ పదమందేమి విశేషమున్నది.

కృ—(ద్వై) సూర్యచంద్ర అగ్నుల అపేక్ష అక్కరలేదు. అట్టిది వైకుంఠము.

అ—అదెవరియూరు. కృ—నాయూరు.

అద్వైతము—ఇట్టి ప్రకాశమయినది పరబ్రహ్మము. అది నాస్వరూపము.

విశిష్టాద్వైతము. ఇట్టి ప్రకాశమయినది ప్రకృతిబంధరహిత శుద్ధాత్మ. ఆయాత్మ నాశేషభూతుడు.

మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః
మన షష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి॥ ౭
శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్॥ ౮

(౭,౮) అ—ఇన్ని సమాధానముల జెప్పుచున్నావు. నీకింత యక్కరయేల.

ద్వైతము. కృ—బ్రహ్మాదుల శరీరములలో నాప్రతిబింబమున్నది. నాయధీనమున నున్నది. ప్రతిదానిలో జ్ఞానేంద్రియములు, మనస్సుయున్నవి. దానిని ప్రకృతిలో కీడ్చుచున్నను వచ్చునపుడు శరీరముతోడ తీసికొనివచ్చి మరణమయిన పిమ్మట వేరు శరీరమునకు దీనికొనిపోయి, సాధారణముగ జీవించునపుడు విషయములలో నీడ్చుచును.

ద్వైతము — సంసారమండలములో వేరువేరుగ తోచునది నాయంశము. (అంశ అయినటులయిన కొంతభాగమగుటచేత అచిన్నభాగము శక్తి తక్కువయినదని యర్థమగును. అంశవలె నున్నది యని గ్రహించవలెను.)

విశిష్టాద్వైతము. నావిశేషణమయిన (నాకు శేషభూతమయిన) శరీరమునకంటెను సామర్థ్యమయిన ఆత్మ, ఈలోకమునందుండి ప్రకృతిరూపములయిన శరీరములందున్న మనస్సుతోచేరిన ఇంద్రియముల నీడ్చుచున్నది. శరీరము నెప్పుడు పొందునో, ఎప్పుడు విడుచునో అపుడంతయు, గాలి పువ్వులోని వాసనను తీసికొని పోవునటుల, యింద్రియములను యీడ్చుకొనిపోవును.

శ్రోత్రం చక్షుః స్పర్శనంచ రసనం ఘ్రాణమేవచ
అధిష్ఠాయ మన శ్చాయం విషయా నుపసేవతే॥ ౯

(౯) అ — ఆయింద్రియము లెవ్వి.

కృ — చెవి, కన్ను, తోలు, నాలుక, ముక్కు, మనసు, వీని నాశ్రయించి జీవుడు విషయముల ననుభవించును.

ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానంవా గుణాన్వితమ్
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః॥ ౧౦

(౧౦) అ — ఆత్మయొక్క నిజస్థితి తెలియదేల.

కృ — ప్రకృతిసంబంధమయిన గుణములతో చేరిన ఆత్మను తత్వజ్ఞానములేనివారు లేచునపుడుగాని, నిలుచునపుడుగాని విషయముల ననుభవించునపుడుగాని చూడలేరు.

అ — ఆత్మ లేదేమో.

కృ — జ్ఞానదృష్టిగలవారు చూచుచున్నారు. జ్ఞానములేనివారు యెరుగరు.

యతన్తో యోగిన శ్చైనం పశ్య న్త్యాత్మ న్యవస్థితమ్
యతన్తో ప్యకృతాత్మానో నైనం పశ్య న్త్యచేతసః॥ ౧౧

(౧౧) అ — అటులయిన నేను మానుషనా, నా కెట్లు తెలియును.

కృ — కర్మజ్ఞాన భక్తి ధ్యానముల నాచరింపవలయును. ఆత్మ హృదయముననే యున్నాడు.

అ — అటులనే చేసెదను.

కృ — ఏమిచేసెదవు. మనోనిశ్చయ ముండవలయును. తగు ప్రయత్నముచేయక, ఆత్మను తెలియక, శరీరమును గమనించువారు అచేతనులు.

యదాదిత్యగతం తేజో జగ ద్భాసయతేఽఖిలమ్
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్॥ ౧౨

(౧౨) నన్ను మీకు పనులజేయువానను అనియయినను దలపవలయును.

అ — నీవెట్టిపని చేసెదవు.

కృ — సూర్యచంద్రాగ్నులు చూపలేని ప్రకాశమును నేను చూపుచున్నాను.

అ — ప్రకాశమును చూపువారు సూర్యాదులా, నీవా.

కృ — వారుకలిగియుండు తేజస్సు నాదియని తెలిసికొనుము.

గామావిశ్య చ భూతాని ధారయా మ్యహ మోజసా
పుష్ణామి చౌషధీ స్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః॥ ౧౩

(౧౩) అ — మిగుల నమ్మదగిన సంగతిగనే యున్నది.

కృ — ఈసంగతి నీకు నిజమనితోచకుండిన భరించువాడని యెంచుము.

అ — నీవేమి భరించుచున్నావు. కృ — భూమిని భరించుచున్నాను.

అ — ఇదియింకను నమ్మదగినదిగ నున్నది.

కృ — చంద్రరూపమున నుండి అమృతకిరణముచేత ఓషధులను వృద్ధిచేయుచున్నాను.

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః
ప్రాణాపానసమాయుక్తః పచా మ్యన్నం చతుర్విధమ్॥ ౧౪

(౧౪) అ — నీమాట కాశ్చర్యమగుచున్నది.

కృ — అటులయిన పోనిమ్ము. నీవు భుజించు ఆహారమేమగును.

అ — లోపల పచనమయి రసము దేహమునకుపోగా, పిప్పిబయటపోవును.

కృ — లోపల పచనము చేయువారెవరని యెంచితివి. ఆకార్యము నేను చేయుచున్నాను.

అ — దేనితో చేసెదవు.

కృ — ప్రాణాపానములనుగాలిని నుంచుకొని దాని లోపలతీసికొనుచు బయటద్రోయుచు పనిచేయుచున్నాను. ఖాద్యము (కొరికితినదగినది.) చోష్యము (పీల్చదగినది.) లేహ్యము (నాకదగినది.) పేయము (త్రాగదగినది.) అను చతుర్విధ అన్నములను పచనముచేయుచున్నాను.

సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తస్స్మృతి ర్జ్ఞాన మపోహనంచ। వేదైశ్చ సర్వై రహమేవ వేద్యో వేదాన్తకృ ద్వేదవి
దేవ చాహమ్॥ ౧౫

(౧౫) అ — నీవు పచనము చేయునెడల అనేక శరీరములలో నీకార్యము చేయుట కష్టమయిన కార్యము కద.

కృ — నేనొండు స్థలమువిడిచి కదలను. సర్వప్రాణుల హృదయమున నున్నాను.

అ—ఎందుకయి యున్నావు.

(ద్వైతి) కృ—జ్ఞాపకము, జ్ఞానము, ఊహయు నేనుండుటచేతనేకద కలుగును.

అద్వైతము. అ—అన్నిప్రాణులలో నున్నానంటివి. అది అసంగతముగ నున్నది. సూర్యచంద్రులలో నున్నానంటివి. నేను పరబ్రహ్మమంటివి. నీ వేదియో చెప్పుము.

కృ—అన్ని శరీరములలో జీవాత్మగ నుండువాడను. పరమాత్మగ నున్నాను.

అ—ఎందుకయి ఉన్నావు.

కృ—నేనుండిననే జ్ఞాపకము జ్ఞానము ఊహలు ఉండును.

విశిష్టాద్వైతము. అ—నేనే అగ్ని, సూర్యుడు, చంద్రుడనంటివి. భగవంతుడను వాడితడుండ లేదా.

కృ—బ్రహ్మాది పిపీలికాది పర్యంతముగల ప్రాణులందు నిలిచియున్నాను. వారు నాశరీరభూతులు. వారిలోనుండి కార్యములు చేయుదును. స్మరణ, జ్ఞాపకము, ఊహ నావలననే కలుగుచున్నవి.

అ—నిన్నెట్లు తెలిసికొనవలయును.

కృ—వేదములచేత. (వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్॥ ఇది ౧౫ శ్లో॥యొక్క ఉత్తరార్థము. ఇందలి 'ఏవ' పదమును మార్చుటచేత కలుగు అర్థభేదము లేవన, వేదైరేవ = వేదములచేతనే, వేదైశ్చ సర్వైరేవ=అన్ని వేదములచేతను; అహమేవ=నేనే అనగా నన్నే తెలియవలయును.)

అ—నిన్ను దలంపను. కృ—వేద్యఏవ=నన్ను తెలిసిరయే తీరవలయును.

అ—వేదమునకు అర్థము తెలియదు.

కృ—బ్రహ్మసూత్రములున్నవి. వాని వేదవ్యాసరూపమున చెప్పినాను.

అ—నీకు వేదమెట్లు తెలియును.

కృ—నేనే వేదస్వరూపము. నాకు స్వయముగనే తెలియును.

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే॥ ౧౬
ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః॥ ౧౭
యస్మాత్క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః॥ ౧౮
యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత॥ ౧౯

(౧౬ మొ॥ ౧౯ వరకు) అ—వేదాంతములు చదివి, దానియర్థము దెలిసి, ధరించి, శాస్త్రము సంపాదించవలసియున్నది. ఈపని నావలనకాదని యెంచెదను.

కృ—అటులయిన నేమనెదవు

అ—వేదము చెప్పినప్రకారము నడచుటకు సాధ్యపడదు. మోక్షమేమో కావలసినదే. అందునకేదయిన నొకయుపాయము చెప్పుము.

కృ—నే జెప్పువిషయమును గమనింపుము.

ద్వైతము. ఇద్దరు పురుషులు గలరు. ఒకడు క్షరము=(అనగా బ్రహ్మాది పిపీలికాంతమువరకుండు ఆత్మ ఇంకొకడు అక్షరము=ఆకాశమువలె అంతటనుండు లక్ష్మి. ఈయిరువురకిని పరమయినవాడు పరమాత్ముడు. మూడులోకములందుండి భరించుచున్నాడు. బ్రహ్మ లక్ష్మి మొదలగువారలకు మీదివాడు గాన, పురాణములందు పురుషోత్తముడని చెప్పబడును. నన్నట్లెరుగువాడుత్తముడు. సర్వవేదములందు చెప్పబడిన విధులప్రకారము నన్ను పూజించిన వాడగును.

అద్వైతము. శాశ్వతునికి ఉపాధిభేదములు రెండు. (౧) నాశముగల, నాశము లేని ఘటపటాదులు. (౨) వీటికి మూలప్రకృతి. లేనిది చూపునది మాయ. కూటస్థం. ప్రకృతికి వికారమునకు వేరయినవాడు గొప్పవాడు. ఒక్కడే త్రైలోక్యములందుండును. వాడు నేను ఇట్లు తెలియువాడు జ్ఞాని.

విశిష్టాద్వైతము. బ్రహ్మ మొదలు చీమవరకు గల ప్రాణములు క్షరుడనబడును. ప్రకృతి బంధరహిత శుద్ధాత్మ అక్షరుడనబడును. వీరికి వేరయినవాడు పురుషోత్తముడు. ప్రమాణములలో తెలియబడు వస్తువులలో, చిత్తు అచిత్తు, ప్రకృతి వియుక్తుడు. వీరిలో ధరించుటకయి యున్నాడు. ఇట్లుండు నన్ను పురుషోత్తముడని యెరుగువాడు. సకల విధములచేతను నన్నారాధించినవాడగును. శ్రేష్ఠుడగును.

ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయాఽనఘ
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత॥ ౨౦

(౨౦) అ—ఇట్లెరుగుట సులభమయిన కార్యముగ నున్నది. ఉపదేశమైనదా.

కృ—అయినది. ఇది యొక శాస్త్రము. పరమరహస్యము. నేను నీకు చెప్పితిని.

అ—పరమసంతోషము.

కృ—నీకు వూరక యుపదేశింపలేదు. నిన్ను పరీక్షించి నీవు అనఘుడవు=పాపరహితుడవు అని తలచి చెప్పితిని.

అ—అయినదా. కృ—ఈపదునయిదవ యధ్యాయమందే సకలమున్నది.

అ—దీనిని తెలిసిన చాలునా.

కృ—దీనిని జ్ఞాపకముంచుకొనిన అపరోక్ష జ్ఞానము కలుగును.

అ—ఇంకను యితరకర్మము లేమియునను చేయవలసియుండునా.

కృ—వాడన్ని కార్యములును చేసినవాడే యగును. ఇట్లు నేనే స్వయముగ జెప్పుదును.

అ—నేను గొప్పవాడనని చెప్పితివా.

కృ---నిన్నుగూర్చి కాదు. నీవంశమునకయి చెప్పుదును. (భారతయను సంబోధనమునకయి పైసంభాషణము తెలుపబడెను.)

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే పురుషోత్తమప్రాప్తి యోగోనామ
పంచదశోఽధ్యాయః.

షోడశోఽధ్యాయః.

దైవాసుర సమ్పద్విభాగయోగః.

శ్రీభగవానువాచ.

అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగ వ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్॥ ౧
అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాన్తి రపైశునమ్
దయా భూతే ష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్॥ ౨
తేజః క్షమా ధృతిశ్శౌచ మద్రోహో నాతిమానితా
భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత॥ ౩

(౧,౨,౩) అ—గీత వినునట్టివారి కందరికిని నీవు చెప్పినఫలము కలుగునా. ఎట్టివారికి కలుగును.

కృ—మనుష్యుడయి పుట్టినను గుణములచేత దేవతయనియు, అసురుడనియు నన్నబడును. ఈగీత దేవస్వభావులకు ఫలించును. అసురస్వభావులకు ఫలింపదు.

అ—ఈభేద మెట్లు తెలియును.

కృ—నేను చెప్పబోవు యిరువదియారు గుణములు కలవానిని దేవస్వభావుడని తెలిసికొనుము. భయము లేకుండుట, సత్త్వశుద్ధియు (అంతఃకరణమునకు రాజస తామస గుణస్పర్శ లేకుండుట), శుద్ధాత్మస్వరూపమును వివేచింపదగిన జ్ఞానయోగమునందు స్థితియు, దానము, దమము (మనోనిగ్రహము), (ఫలాభిసంధి లేక భగవదారాధన రూపమగు) యజ్ఞము, వేదాభ్యాసమును, తపస్సు (ఉపవాసాది వ్రతములు), ఆర్జవము (మనోవాక్కాయములు తేకమైయుండుట), పరపీడ లేకుండుట, సత్యము, కోపము లేకుండుట, ఆత్మకు అనుకూలముకాని వస్తువులను త్యజించుటయు, శాంతియు, కొండెములు చెప్పకుండుటయు, ప్రాణులయందు దయ, విషయములందు స్పృహ లేకుండుట, మృదుత్వము (సాధుజనులతో కలిసియుండుటకు అర్హత), దుష్కార్యములు చేయుటయందు లజ్జ, విషయములున్నను బుద్ధిచలింపకుండుట, తేజస్సు, క్షమ (పరులచే బాధసంభవించినను వానిచేత చిత్తమునందు వికారము చెందకుండుట), ధైర్యము (మహాపదయందును కర్తవ్యము కర్తవ్యమనియుండుట), శుచిత్వము, ద్రోహము లేమి, అతిగర్వము లేమి, ఇవి దేవతలసంపదను ఆశ్రయించి మంచి జన్మమెత్తినవానికి కలుగుచున్నవి.

అ—ఒక్కనికి యిన్నిగుణము లుండవలయునా.

కృ—ఉండ పనిలేదు. ఈ ౨౬ గుణములు నాల్గు జాతుల, నాల్గు ఆశ్రమములవారికై విభజింపబడియున్నవి.

అ—అదెట్లు.

కృ—మొదటిశ్లోక పూర్వార్థమున గల మూడుగుణములు సన్యాసికి, పిమ్మట ౨ గుణములు గృహస్థునకు, ౧ బ్రహ్మచారికి, ౨ వానప్రస్థునికి, ఆర్జవం మొదలు చాపలంవరకు ౧౨ గుణములు బ్రాహ్మణునికి, (ఆర్జవము బ్రాహ్మణునికి ముఖ్యమయినది. ఉపదేశమపుడు తనకు తెలిసిన కొలదిని దాపక నుపదేశము సేయవలయును), ౩ క్షత్రియునికి, శూద్రునికి ౨ గుణములు. (శూద్రుడు అతిశ్రేష్ఠుడయి యుండినను, నాతిమానితా అని చెప్పబడినందున గర్వమునుచూపకయుండి తదితరుల నేదియో యొకవిధమున సత్కరింపవలయును.) ఇట్టిగుణములు గలవాడే గీత కధికారి యగును. వానికే గీత ఫలించును.

కృ—దేవస్వభావులు భక్తకోటిలో చేరుదురు. అసురస్వభావులు ఏదిచేసినను నిష్ఫలమే యగును. కర్మజ్ఞానములు చేసినను ప్రయోజనములేదని ౯ అధ్యా॥ ౧౨ శ్లో॥ లో చెప్పబడెను. ౯ అధ్యా॥ ౧౩ శ్లో॥ దేవస్వభావము చెప్పబడెను. ఈరెంటిని తెలిసి ఆసుర స్వభావమును త్యజించి దేవస్వభావమును అనుష్ఠింపవలయును.

దమ్భో దర్పోఽతిమానశ్చ క్రోధః పారుష్యమేవచ
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పద మాసురీమ్॥ ౪

(౪) అ—అసురస్వభావము లెవ్వి.

కృ—దంభము (తన యల్పత్వమును దెలిసియుండియు మహత్వమును గనబరచుట), దర్పము (పొగరు), మానము (తనకు సమానము లేదనుకొనుట, బొత్తిగ నీభావమును వదలుట కష్టము అందుచేత అతిమానము కూడదు), క్రోధము, పారుష్యము, అజ్ఞానము, ఇవి యసురసంపద యగును.

దైవీ సమ్ప ద్విమోక్షాయ నిబన్ధా యాసురీ మతా
మాశుచ స్సమ్పదం దైవీ మభిజాతోఽసి పాణ్డవ॥ ౫

ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవచ
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు॥ ౬

(౧, ౬) అ — దేవాసురస్వభావము లిట్టివి యొకదానివదలి మరియొకదాని గ్రహింపవలయు నంటివి. ఇందుచేత ప్రయోజనమేమి.

కృ — దేవస్వభావము మోక్షమును నిచ్చును. అసురస్వభావమును నాశ్రయించి నటులయిన జన్మమరణాత్మకమయిన సంసారమున బడవలసియుండును.

అ — ఇది సిద్ధాంతీకరించిన సంగతియేనా.

కృ — అవును. ఇది నాయభిప్రాయమేను.

అ — నేను సహా గీతను వినుచున్నాను. ఈగీత నాకు ఫలించునా. నే నేతెంగతిలో జేరినవాడను.

కృ — నీవు దుఃఖిప బనిలేదు.

అ — అటులయిన దేవస్వభావులలో జేరినవాడనేనా.

కృ — నీయోగ్యతకయి నిన్నట్లు భావింపలేను. మీతండ్రిని గౌరవించి నీవు పాండవుడవని నిన్నాతరగతిలో జేర్చినాడను.

అ — ఆసురస్వభావమును ద్రోసిపుచ్చి దేవస్వభావము సంపాదించవలసిన దేర్పడుచున్నది. సంపాదింపవలసిన గుణములను సంపాదింపకున్నను అంతదోషముండదు. విడువవలసినవానిలో నొక్కటిని విడువకున్నను ప్రమాదముగాావించును. (పథ్యమునకై చెప్పిన కొన్నిపదార్థములలో నొకటి రెంటిని విడిచినను దోషములేదు. కూడదని చెప్పినవానిలో నొక్కటిని వదలకున్నను ప్రమాదము చేయకమానునా.) అందుచేత వర్జింపవలసినయసుర స్వభావమును విస్తరముగ జెప్పుము.

కృ — దేవ అసుర స్వభావము అనురెంటిలో దేవస్వభావము విస్తారముగ జెప్పబడెను. ఆసురస్వభావ మిట్టిదని సూచించుటకు కొంతచెప్పితిని. ఇకను ఆసురస్వభావమును వినుము.

ప్రవృత్తించ నివృత్తించ జనా నవిదు రాసురాః
నశౌచం నాపి చాచారో నసత్యం తేషు విద్యతే॥ ౭

(౭) కృ — ఆసురస్వభావులు యీకార్యమున ప్రవర్తింపగూడును, కూడదు అని యెఱుగరు. వేదముయొక్క విధినిషేధములు నెఱుగరు. ప్రవృత్తి నివృత్తి కర్మల్లు తెలియరు. (శౌచము-మలమూత్ర విసర్జనకాలములందు జలమృత్తికలతో శుద్ధి) వారికి లేదు. ఆత్మశుద్ధియును లేదు. పెద్దల ఆచారము లేదు. సత్యములేదు.

అసత్యమప్రతిష్ఠం తే జగదాహు రనీశ్వరమ్
అపరస్పరసమ్భూతం కిమన్యత్కామహైతుకమ్॥ ౮

(౮) ద్వైతము. ప్రపంచము మిథ్యయందురు. ఇట్లనుట అసత్యము. ఏలన శక్తి లేకుండినగదా భగవంతుడు యింద్రజాలమువలె లేనిది తోపించి భ్రమింపజేయును. అతడు సర్వశక్తుడగుటచేత ప్రపంచము నిజము) ఇంకను ప్రతిష్ఠ-స్థితిలేదు అందురు. ఈ సంగతి 3 అధ్యా॥ ౧౪ శ్లో॥ వలె, పరస్పర సంయోగమువలన ప్రపంచము నడచుచున్నదని వేరొక్కటిలేదనియు జెప్పుదురు. కామమే హేతువు అందురు. మాయ, అవిద్య హేతు వందురు. ఇదియే ఆసురము.

అద్వైతము. వేదవర్ణన విని యేమరుదురు. నిజమయిన వేదమును ప్రమాణము కాదందురు. పుణ్యపాపములను నమ్మరు. అన్నియు స్వభావ మందురు. ఈశ్వరుడు లేడందురు. స్త్రీపురుషసంయోగమే జగత్కారణ మందురు. ఇందునకు కామము హేతువందురు. ఇటుల వాదించువాడే అసురుడు.

విశిష్టాద్వైతము. పరబ్రహ్మ కార్యమును అతనికార్యమయిన ప్రపంచమును కాదందురు. అయన కారణభూతుడు, ఈశ్వరుడు ఆశ్రయభూతుడు అని నమ్మరు. సర్వశేషియనరు పరస్పర సంయోగమువల్లనే కార్యములు నడచునందురు. దీనికి హేతువు కామ మందురు. ఇది అసురస్వభావము. (పూర్వశ్లోకమున అసురులయొక్క [illegible])

ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః
ప్రభవ న్త్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః।

(౯) వారు మనోబుద్ధుల స్వభావమును బోగొట్టుకొని ఆత్మను నిక్కట్టులబెట్టుదురు. వారు అల్పబుద్ధులు. వారికి అల్పమగుబుద్ధి, వీరు తమనాశమునకు గారకులగుటయే కాక నితరులను సహా చెరుపుదురు. జగత్తునకు కీడు చేయుదురు. తమయొక్కయితరులయొక్క క్షేమము పాటింపరు. వీరు జగత్తుయొక్క క్షయమునకు క్రూరమృగములుగ బుట్టుదురు.

కామ మాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః
మోహాద్గృహీత్వాఽసద్గ్రాహాన్ ప్రవర్తన్తేఽశుచివ్రతాః॥ ౧౦

(౧౦) వారికి ఆశ యధికముగ నుండును.

అ — వారు కోరినది యీయరాదా.

కృ — వారుకోరిన దిచ్చుటకు వల్లపడదని 3 అధ్యా॥ ౩౯ శ్లో॥ మొ॥ అధ్యా॥ కడవరకు చెప్పబడెను. వారు దంభము, క్రొవ్వు కల్గియుందురు. మాన ముండదు. విపరీత నిశ్చయముగ లిగియుందురు.

దైవత్వమును శాస్త్రవిరుద్ధమయిన ఆచారమును కలిగియుందురు.

అదైవత్వము లేనిది తెలిసికొని రాజవశీకరణమునకు శ్మశానమునకు బోయి అర్ధరాత్రమున జపమాచరింతురు. ఉచ్ఛిష్టాన్నమును భుజించి యీవ్రత మాచరింతురు.

విశిష్టాద్వైతము. కీర్తిప్రతిష్ఠకై అన్యాయముగ సంపాదించుటకు యత్నింతురు. వీరి మనస్సంకల్పము చెడ్డదగుటచేత గౌరవమునకు, కార్యమునకు యిట్లు చేయుదురు. ఇట్టి వాడు అసురుడు.

చిన్తా మపరిమేయాంచ ప్రళయాన్తా ముపాశ్రితాః
కామోపభోగపరమా ఏతావ దితి నిశ్చితాః॥ ౧౧

(౧౧) నిమరతేచినతోడనే యూరుచెడినదని చింతించుచుందురు. ఈచింత మరణపర్యంత ముండును. సూర్యోదయ మయినది మొదలు సూర్యాస్తమయ పర్యంతము విషయములందే ప్రీతి. వీ రనుభవించునదే యనుభవము వేరేదియు లేదని యెన్నుదురు.

ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః
ఈహన్తే కామభోగార్థ మన్యాయే నార్థసంచయాన్॥ ౧౨

(౧౨) ఆశలనెడి వల లనేకములచేత కామక్రోధములందు చిక్కుకొని కామసుఖానుభవముకొరకు అన్యాయముగ ద్రవ్యసమూహములను కోరుచున్నారు. (ఆశాపాశశతబద్ధుడు గాన చూచినదానినంతయు ఆశించును. (అర్ధము భార్యలను పెండ్లియాడి ఆభార్యలచేత నీడ్వబడు భర్తయెంతసుఖించునో అంతసుఖమును నీచే సృజింపబడిన యింద్రియములను గలవాడు పొందుచున్నాడని ప్రహ్లాదుడు హరితో విన్నవించెను.) ఇట్లధిక కామమువలన కోరిన కోర్కెలు లభింపకుండినయెడల ౨ అధ్యా॥ ౬౨ శ్లో॥ క్రోధ మారంభమయి క్రమముగ ఆత్మనాశమునకు హేతు వగును.

ఇద మద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథమ్
ఇద మస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్॥ ౧౩

(౧౩) ఇంకను వారిమాట లెట్లుండుననిన, ఇది యిపుడు నాశక్తిచే లభించినది. ఈకోరికను నేను పొందబోవుచున్నాను. ఈధనము నాకున్నది. మరల యీధనము నాకు రాబోవుచున్నది.

అసౌ మయా హత శ్శత్రు ర్హనిష్యే చాపరానపి
ఈశ్వరోఽహ మహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ॥ ౧౪

(౧౪) ఈశత్రువు నాచే జంపబడెను. ఇతరశత్రువుల వధింప బోవుచున్నాను. నేను స్వతంత్రుడను. నేను భోగిని. నేను సిద్ధుడను. నేను బలవంతుడను. నేను సుఖిని.

ఆఢ్యోఽభిజనవా నస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః॥ ౧౫

అనేకచిత్తవిభ్రాన్తా మోహజాలసమావృతాః
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకేఽశుచౌ॥ ౧౬

(౧౫, ౧౬) నేను ధనికుడను. నేను కులీనుడను నాకు సమాను డెవడున్నాడు. నేను యాగము చేయబోవుచున్నాను. నే నియ్యబోవుచున్నాను. నేనానందింపబోవుచున్నాను. అని అజ్ఞానముచే మోహింపబడినవారయి, ఒక ఈశ్వరనిశ్చయములేక అనేక మనసులుకలిగి నానావిధభ్రమలతో మోహమనెడి వలలచేత గట్టబడి కామభోగములందు చిక్కుకొనియుందురు.

అ—అట్లుండువారి గతి యేమి కాగలదు.

కృ—వారశుద్ధమయిన నరకమునందు పడుచున్నారు. (అశుద్ధనరకమనగా మలమూత్ర రక్తమాంసములతో నిండిన వైతరణియను నదినిదాటుట. ౨౮ ముఖ్యమైననరకములను భగవన్నామోచ్చారణ తరింపగలదని శుకుని వాక్యము.)

ఆత్మసమ్భావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః
యజన్తే నామయజ్ఞైస్తే దమ్భేనాఽవిధిపూర్వకమ్॥ ౧౭

(౧౭) ఇట్టివారు తమ్ము దాము పొగడుకొందురు. వంగరు. (రావణుడు సీతాదేవినిజూచి సీతా! నేను నరికిహోమముచేసిన తొమ్మిదితలలు పరమశివునికి వంగినవి. శేషించిన ౧౦-వ తలమాత్రము యెవరికిని వంగలేదు. అట్టనాతలను నీకై వంచి నిన్ను ప్రార్థించుచున్నానని చెప్పెను.) అసురస్వభావు లిట్టిభావమును కలిగియుందురు. ధనము, విద్య, కులము, మొదలగు అభిమానములచేత మదముచెంది నమ్రకు అన్ని కార్యములను చేయుదురు.

ద్వైతము. యజ్ఞమును చేయుదురు విధియుండదు.

అద్వైతము. పేరుకు యజ్ఞమని చేయుదురు.

విశిష్టాద్వైతము. పేరునకయి చేయుదురు. పరమునకు గాదు.

అహంకారం బలం దర్పం కామం క్రోధంచ సంశ్రితాః
మా మాత్మపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః॥ ౧౮

(౧౮) వారు అహంకారమును, తనశక్తిని, గర్వమును, కామమును, కోపమును, ఆశ్రయింతురు. వారికి భయములేదు. నేను తమదేహములలో గూర్చుండియుండినను, నన్ను ద్వేషింపుచుందురు.

తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్
క్షిపా మ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు॥ ౧౯

(౧౯) వీరు పాపులు, వీరియందు నాకాగ్రహముగలుగును. ఇట్టివారిని జననమరణ సంసారమున బడవేయుదును. వీరు మనుష్యాధములు. వీరికి జన్మసాఫల్యము లేదు.

ఆసురీం యోని మాపన్నా మూఢా జన్మని జన్మని
మా మప్రాప్యైవ కౌన్తేయ తతో యా న్త్యధమాం గతిమ్॥ ౨౦

(౨౦) వీరిని మంచిజన్మమున సహా చేయను. తిర్యగ్యోని, రాక్షసయోనులందే చేయుదును. వివేకముండునపుడే వీరిస్థితి యిట్లుండి, నావలన నియ్యబడిన హీనజన్మములందు వివేకమే లేకపోయి నన్నుపొందరు. అధోగతికి పోదురు.

త్రివిధం నరకస్యైత ద్ద్వారం నాశన మాత్మనః
కామః క్రోధ స్తథా లోభ స్తస్మా దేత త్త్రయం త్యజ॥ ౨౧

(౨౧) కృ — విషయము బోధపడెనా.

అ — విస్తారముగ జెప్పితివి. ఈసంగతిని సంగ్రహముగ జెప్పుము. ఇన్నిగుణములను వదలుట కష్టము కదా.

కృ — ఆత్మను నాశముచేసి, నరకమునకు ద్వారముగనుండు కామ, క్రోధ, లోభములు, అనుమూటిని విడిచిపెట్టుము.

ద్వైతాద్వైతము. త్యజేత్ — విడువవలయును.

విశిష్టాద్వైతము. త్యజ — విడువుము.

ఏతై ర్విముక్తః కౌన్తేయ తమోద్వారై స్త్రిభి ర్నరః
ఆచర త్యాత్మన శ్శ్రేయ స్తతో యాతి పరాంగతిమ్॥ ౨౨

(౨౨) అ — ఈమూటిని విడిచిపెట్టిన చాలునా.

కృ — చాలును. నరకద్వారములను విడిచినటులయితే తన ఆత్మకు శ్రేయస్సైన కార్యమును చేయువాడగును, పరమగతిని పొందును.

అ — ఈసంగతులు బోధపడవలయునే.

యః శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః
న స సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాంగతిమ్॥ ౨౩

(౨౩) కృ — శాస్త్రమును జూచి తెలిసికొనవలయును.

అ — వారివారికి తోచినట్లేకద చేయుచుందురు.

కృ — శాస్త్రమును విడిచి యిచ్ఛానుసారముగ ప్రవర్తించినయెడల కార్యము కాదు. వాని కిహపరలోకములు లేవు.

తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తు మిహార్హసి॥ ౨౪

(౨౪) అ — శాస్త్రప్రకారము నడువవలయునా. అట్లైనను నడుతును.

కృ — నడువనివానిసద్గతి పోనిమ్ము. నీవంటివాడు చేయకుండరాదు. శాస్త్రమును జూచి నీవు కర్మ చేయుము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే దైవాసుర సమ్పద్విభాగ యోగోనామ
షోడశోఽధ్యాయః.

సప్తదశోఽధ్యాయః.

శ్రద్ధాత్రయ విభాగయోగః.

అర్జున ఉవాచ.

యే శాస్త్రవిధి ముత్సృజ్య యజన్తే శ్రద్ధ యాన్వితాః
తేషాం నిష్ఠాతు కాకృష్ణ సత్త్వ మాహో రజ స్తమః॥ ౧

(౧) అ — కర్మము చేయుమనిన నెట్లో చేయవచ్చును. 'జ్ఞాత్వా'=శాస్త్రమును దెలిసిచేయుట కష్టమయినపని. కర్మము చేయుటే కష్టముగ నుండునపుడు శాస్త్రమును దెలిసి చేయవలయునని విధించుటచేత కర్మమునే వదలుదురు. శాస్త్రము తెలియకుండినను శ్రద్ధకలిగి కర్మము చేయునెడల ఫలముకలదా లేదా. అట్లు చేయువాడు, సాత్త్వికుడా, రాజసుడా, తామసుడా.

శ్రీ భగవానువాచ.

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా
సాత్త్వికీ రాజసీచైవ తామసీచేతి తాం శృణు॥ ౨

(౨) కృ — నేను చెప్పినదానిని తప్పుగ గ్రహించితివి. తెలిసి చేసినటులయిన విశేషము. తెలియకున్నను శ్రద్ధమాత్రము కలిగియున్నయెడల ఫలము కలదు.

అ — నీమాటయందు శ్రద్ధగలవానికే ఫలమిచ్చెదవా.

కృ — శ్రద్ధకుతగిన ఫలము నిచ్చెదను. అ — శ్రద్ధలోను భేదముకలదా.

కృ — కలదు. సాత్త్వక, రాజస, తామస శ్రద్ధలని మూడువిధ శ్రద్ధలున్నవి.

అ — మూడు శ్రద్ధలు కలుగుటకు కారణమేమి.

కృ — ద్వైతము. స్వరూపమునకు దగినట్టు కలుగును.

అద్వైతము. పూర్వసంస్కారము ననుసరించి కలుగును.

విశిష్టాద్వైతము. పూర్వకర్మము ననుసరించి కలుగును.

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః॥ ౩

(౩) అ—వాడు సాత్వికియా, రాజసియా, తామసియా.
కృ—ద్వైతము. చిత్తమునకు దగినట్లు శ్రద్ధయుండును.
అద్వైతము. పూర్వసంస్కారమనసు ననుసరించి శ్రద్ధయుండును.
విశిష్టాద్వైతము. మనసుకు తగినట్లు శ్రద్ధ కలుగును.
అ—అందరికి శ్రద్ధయున్నదే. వీడిట్టివాడని యెట్లెరుగ నగును.
కృ—ఎవరికి యెట్టిశ్రద్ధ కలదో వాని నాలెక్కలో చేర్చవలయును.

యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః
ప్రేతాన్ భూతగణాం శ్చాన్యే యజన్తే తామసా జనాః॥ ౪

(౪) అ—శ్రద్ధ మనోభావము కద. దాని నట్లెరుగ నగును.
కృ—సాత్వికశ్రద్ధ కలవాడు దేవతల నారాధించును. రాజసశ్రద్ధ కలవాడు యక్షరాక్షసుల నారాధించును. తామసశ్రద్ధ కలవాడు ప్రేతములను ప్రమథగణమును పిశాచములను బ్రహ్మరాక్షసులను ఆరాధించును. దీనినిజూచి వారిశ్రద్ధను యెరుగవలయు.

అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపోజనాః
దమ్భాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః॥ ౫
కర్శయన్త శ్శరీరస్థం భూతగ్రామ మచేతసః
మాంచైవాన్తశ్శరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్॥ ౬

(౫, ౬) అవివేకులు దంభాహంకారములుకలిగి శాస్త్రవిరుద్ధముగ, ఆశలుగల కలిగి, వృథా యుపవాసములుచేసి శరీరబలముతగ్గించి, శరీరమునకు లోపలనుండు నన్ను హింసించి తపస్సు చేయుదురు.
అద్వైతము. అభేదమయినందున నాకు శ్రమకలుగును.
విశిష్టాద్వైతము. జీవాత్మ నాసదృశమయినందునను, నాశరీర మయినందునను, నాకు హింసకలుగును. ఇట్లుచేయువారు అసురజ్ఞానము కలవారు.

ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః
యజ్ఞస్తప స్తథా దానం తేషాం భేద మిమం శృణు॥ ౭

(౭) అ—ఇంకను వివరించి చెప్పుము.
కృ—ఆహారము, యజ్ఞము, తపస్సు, దానము వీనియందును మూడు భేదములు కలవు. ఆభేదములను వినుము.

ఆయుస్సత్త్వ బలారోగ్య సుఖ ప్రీతివివర్ధనాః
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారా స్సాత్త్వికప్రియాః॥ ౮

(౮) ఆయువు, జ్ఞానము, బలము, ఆరోగ్యము, సుఖము, సంతోషము, ప్రీతులను వృద్ధిపొందించునవియు, రసము, చముర్గలవియు, శరీరమునకు సత్తువ నిచ్చునవియు, మనోహరమయినవియు, సాత్వికుని యాహారములు.

కట్వమ్లలవణాత్యుష్ణ తీక్ష్ణరూక్షవిదాహినః
ఆహారా రాజస స్యేష్టా దుఃఖశోకామయప్రదాః॥ ౯

(౯) కారము, పులుసు, ఉప్పు అధికముగను, అత్యుష్ణము, అతితీక్ష్ణము, శరీరమును యెండించునవియు, తాపకరములుగ నుండునవి, దుఃఖమును, శోకమును, రోగమును కలుగజేయునవియు రాజసుని యాహారములు.

యాతయామం గతరసం పూతి పర్యుషితంచ యత్
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్॥ ౧౦

(౧౦) చల్లారినదియు, రసముతేనిది, దుర్గంధమయినది, చద్దియు, ఉచ్ఛిష్టమును, యజ్ఞార్హముకానిదియు, తామసులకు ప్రియమయిన ఆహారమగును. (ఉచ్ఛిష్టమనగా స్త్రీ, రజస్వల, శూద్ర ఇత్యాదులశేషమును భుజించరాదని యర్థము.) అమేధ్యమనగా అశుద్ధమయినదియనియు, యజ్ఞమున కుపయోగింపనిదనియు నర్థము. ఇట్టిది భుజింపకూడనిది. ౩ అధ్యా॥ ౧౩ శ్లో॥ పంచయజ్ఞములు చేయకుండిన పాపమని తెలుపబడెను. ఇటువంటి యాహారములు తామసునికి ప్రియములు.

అఫలాకాంక్షిభి ర్యజ్ఞో విధిదృష్టోయ ఇజ్యతే
యష్టవ్య మే వేతి మన స్సమాధాయ స సాత్త్వికః॥ ౧౧

(౧౧) యజ్ఞభేదము తెలిసిన ఫలముకోరక శాస్త్రోక్తప్రకారముగ భగవదారాధన రూపముగ చేయవలయునను దృఢమనసులో చేయబడు యజ్ఞము సాత్వికము.

అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపిచైవ యత్
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్॥ ౧౨

(౧౨) ఫలమును కోరియు, యశస్సును కోరియు, చేయబడుచున్న యజ్ఞము రాజసయజ్ఞము.

విధిహీన మసృష్టాన్నం మన్త్రహీన మదక్షిణమ్
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే॥ ౧౩

(౧౩) విధిలేక, శాస్త్రోక్తద్రవ్యము లేక, మంత్రహీనమయి, దక్షిణలులేక, శ్రద్ధలేక, చేయబడుయజ్ఞము తామసయజ్ఞము.
(స్వగృహమున నుండియే చేయదగిన తపస్సులు మూడుగలవు.)

దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచ మార్జవమ్
బ్రహ్మచర్య మహింసాచ శారీరం తప ఉచ్యతే॥ ౧౪

(౧౪) దేవతలను, బ్రాహ్మణులను, ఆచార్యులను జ్ఞానవంతులను పూజించుటయు, పుణ్యతీర్థస్నానము మొదలగు శౌచమును, త్రికరణశుద్ధియు, బ్రహ్మచర్యమును, అహింసయు, శరీరసంబంధమయిన తప స్సనబడును.

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితంచ యత్
స్వాధ్యాయాభ్యసనంచైవ వాఙ్మయం తప ఉచ్యతే॥ ౧౫

(౧౫) ఇతరులకు సంకటమును గలుగజేయని యదార్థము చెప్పవలయు. అది ప్రియముగ నుండవలయు. ప్రియమేకాక హితముగను నుండవలయు. వేదాభ్యాసము చేయవలయు. ఇవి వాగ్రూపమయిన తపస్సనబడును.

మనఃప్రసాద స్సౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః
భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే॥ ౧౬

(౧౬) మనసుకు నిర్మలత్వము (అనగా కామక్రోధాది రహితత్వము), సౌమ్యత్వము, మౌనము, మనోవృత్తిని ధ్యానింపవలసిన విషయమునందు నిలుపుటయు, భావశుద్ధియు, మానసతపస్సనబడును. (శంకరభాష్యము మౌనము మానసతప స్సెట్లగును. అది వాక్తపస్సుకదా యనిన, మనసు సరిపడిననేకద నోరుమూతపడును. అందుచేత మౌనము మనసుయొక్క పరిపాకమును దెలుపునదికాన మానసతపస్సులలో జేరినది.) మౌనము=మననశీలత్వము.

శ్రద్ధయా పరయా తప్తం తప స్తత్త్రివిధం నరైః
అఫలాకాంక్షిభి ర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే॥ ౧౭

(౧౭) (ఈమూడువిధ తపస్సులును సాత్త్వికములని, రాజసికములని, తామసికములని మూడు భేదములు గలవు.)

ఫలముకోరక భగవదారాధన రూపమని చింతాయుక్తులగు నరులచేత మిగుల శ్రద్ధతో జేయబడినయెడల నీమూడు తపస్సులు సాత్త్వికములు.

సత్కారమానపూజార్థం తపో దమ్భేనచైవ యత్
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చల మధ్రువమ్॥ ౧౮

(౧౮) ఇతరులు గౌరవించుటకును, పొగడుటకును, దంభముతో స్వర్గాది ఫలములను గోరి చేయు తపస్సు రాజసము. అది అస్థిరము, (అనగా పునర్జన్మ కారణము) గనుక శాశ్వతముకాదు.

మూఢగ్రాహే ణాత్మనో య త్పీడయా క్రియతే తపః
పర స్యోత్సాదనార్థంవా త త్తామస ముదాహృతమ్॥ ౧౯

(౧౯) అవివేకమయిన పూనికచేత తన్ను పీడించికొని, ఇతరులను పీడించుటకు గాని చేయబడిన తపస్సు తామసము.

దాతవ్య మితి యద్దానం దీయతేఽనుపకారిణే
దేశే కాలేచ పాత్రేచ తద్దానం సాత్త్వికం స్మృతమ్॥ ౨౦

(౨౦) దానమిచ్చుట నాకర్తవ్యము అనియెంచి, యుపకారమును గోరక, ప్రశస్తమయినదేశము, కాలము, పాత్రము తటస్థించినపుడు యిచ్చినదానము సాత్త్వికదానమగును. (దానము పరిగ్రహించువాడు తన్ను, యెదిరిని రక్షించునట్టివాడుగ నుండవలయు. అట్టి పాత్రుడు ఎక్కడకోరునో అక్కడ దానము యీయవలయును.)

యత్తు ప్రత్యుపకారార్థం ఫల ముద్దిశ్యవా పునః
దీయతేచ పరిక్లిష్టం తద్రాజస ముదాహృతమ్॥ ౨౧

(౨౧) ప్రత్యుపకారము గోరి, ఫలము గోరి, ధనలోపముగ చేయబడినది రాజసదానము.

అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే
అసత్కృత మవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్॥ ౨౨

(౨౨) అప్రశస్త దేశకాలములందు అపాత్రులకు పాదప్రక్షాళనము మొదలగు గౌరవములులేక, ఉపచార రహితముగ నిచ్చినదానము తామసదానము. ఇట్లు చూచి తగినఫలము నిత్తును.

ఓంతత్స దితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధః స్మృతః
బ్రాహ్మణా స్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా॥ ౨౩

(౨౩) అ—భయ మగుచున్నది. కృ—ఎందులకు.

అ—ఆహారాదులయందు సహా భేదములను చెప్పితివి. ఉప్పు, పులుసు, కారములను సహా గమనింపుచుండవలయుననిన కష్టముగ నుండును. దాన మీయవలయునని తోచును. పాదప్రక్షాళనాది మర్యాదలతో నిచ్చుట కష్టమని తోచును. ఎంతజాగ్రతతో నడచినను శుద్ధసాత్త్వికము కుదురదు. రాజస తామసములు చేరుచునే యుండును.

కృ—సాధ్యమైనంతవరకు ప్రయత్నము చేయవలయును. అప్పటికిని వల్లకాని యెడల, నేనొక యౌషధ మిచ్చెదను. దానినుపయోగించినటులైన అదోషములు పోవును.

అ—అది యేది.

కృ—(ద్వైతాద్వైతము.) ఓం. తత్. సత్. అని చెప్పబడు నా పేరు చెప్పుము. ఓం అని చెప్పబడు పరమాత్మ చేత బ్రాహ్మణులు, యజ్ఞములు, వేదములు సృజింపబడెను.

అ—కర్మమాచరించునపుడు భగవంతుని నామము మేల నుచ్చరింపవలయును.

కృ—కర్మ మేల చేయుదువు. అ—కర్మము వదలుటకు.

కృ—కర్మ మెవరు చెప్పిరి. అ—బ్రాహ్మణులు.

కృ—వారి కెట్లు తెలిసెను. అ—వేదముల చేత.

కృ—వేదము నేర్పరచిన వాడెవడు. అ—పరమాత్ముడు.

కృ—అట్టి కృపాళు డగుటచేతనే అతని యుపకారమును స్మరించి అతని నామోచ్చారణ చేయవలయును.

విశిష్టాద్వైతము. వైదికకర్మలకు ఓం తత్ సత్ అని పేరు.

అ—ఆకర్మకు అంత గౌరవమున్నదా.

కృ—వేదమున జెప్పబడని కర్మ చేయకుము.

అ—ఆకర్మ కింతటి పేరిచ్చిరా.

కృ—భగవంతుని చేత నీమూడు పేర్లతోడ బ్రాహ్మణులు, వేదములు, యజ్ఞములు సృజింపబడెను. వైదిక, శాస్త్రీయకర్మ చేయవలయును.

తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః
ప్రవర్తన్తే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్॥ ౨౪

(౨౪) అ—ఓం అనుదాని కంతమాహాత్మ్యమా.

కృ—అవును. ప్రమాణముండుటనుబట్టి యజ్ఞవిదులు దాని నుచ్చరించియే యజ్ఞముల నాచరింతురు.

తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపఃక్రియాః
దానక్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః॥ ౨౫

(౨౫) తత్ అని చెప్పి ఫలమపేక్షించక యజ్ఞ, తపో, దానములను మోక్షేచ్ఛగలవారు చేయుదురు. తత్ అనగా వాఙ్మనసులకు అందనిది.

సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే॥ ౨౬

(౨౬) సత్ ఉన్నదనుటయందును, ప్రశస్తమనుటయందును ప్రయోగింపబడును.

యజ్ఞే తపసి దానే చ స్థితిః సదితి చోచ్యతే
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే॥ ౨౭

(౨౭) తత్ అనగా భగవంతుడు. యజ్ఞతపోదానములను యెన్నికర్మలు చేయుదుమో అవి సత్. ఏ ప్రయోజనమునకయి పైమూడు చెప్పితిమో అపరమాత్మ తత్. దానికయి చేయవలసినదియు (అనగా క్రియయు) సత్ అగును. అనగా సత్ భగవంతుడు. ఎప్పుడునుండువాడు. ప్రశస్తార్థాశ్రమ కర్మలను నుద్దేశ్యభూతుడుగాన సత్ అనుచున్నాడు. అందుచేత నతని దలచిన దోషములు వీడిపోవును.

అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతంచ యత్
అసదిత్యుచ్యతే పార్థ నచ తత్ప్రేత్యనో ఇహ॥ ౨౮

(౨౮) అ—శ్రద్ధయుండిన ఫలమున్నదంటివి. జ్ఞానముండి శ్రద్ధలేకుండిన నేమి గతి.

కృ—అధోగతి. జ్ఞానముండి శ్రద్ధలేకుండిన ప్రయోజనము లేదు. వాడేమిచేసియు వ్యర్థము. వానికి ఇహపరములు లేవు. సత్ కర్మలను శ్రద్ధతో చేయవలయును. సౌకర్యముండినచో జ్ఞానముతోడ నాచరింపవలయును. అది మోక్షసాధనమగును.

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే శ్రద్ధాత్రయవిభాగయోగో నామ
సప్తదశోఽధ్యాయః.

అష్టాదశోఽధ్యాయః.

మోక్షసన్న్యాసయోగః.

అర్జున ఉవాచ

సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్
త్యాగస్యచ హృషీకేశ పృథక్కేశినిషూదన॥ ౧

(౧) (౧౭ అధ్యాయముతోడనే గీత ముగిసెను. గీతకధికారులను దెల్పుటకయి ౧౬ అధ్యా॥ చెప్పబడెను. శ్రద్ధముఖ్యమని తెల్పుటకు ౧౭ అధ్యాయ ముపదేశింపబడెను. ౧౩ అధ్యాయములను జ్ఞాపకార్థమయి సంగ్రహముగ మరల జెప్పవలయునని కృష్ణునికి తోచెను. మరల తానే చెప్పనారంభించిన చర్వితచర్వణమని అర్జునుడను నేమో యని యోచించెను. ఇట్లు యోచించి హృషీకేశుడుగాన అర్జునుని మనసును త్రిప్పెను. భగవత్ప్రేరణచేత అర్జునునకొక యోచన కల్గెను. అందుచేత కృష్ణుని నిట్లడుగుచున్నాడు.)

అ—కొన్నిస్థలములందు సన్న్యాసమనియు, మరికొన్నిస్థలములందు త్యాగమనియు చెప్పితివి. ఈ రెంటియర్థ మొక్కటియేనా. వేరువేరుగనున్నదా. ఈ రెంటి స్వరూపమును వేరువేరుగ జెప్పుము.

కృ — బహువిపులముగ నుపదేశించియు మరల నడుగుచున్నావేల.

అ — ఓహృషీకేశా, నీప్రేరణచేత నేనట్లడుగుచున్నాను.

కృ — మరల జెప్పుటకు నాకు శ్రమకలుగదా.

అ — ఓకేశినిషూదనా, నీవు భక్తులకయి శ్రమపడువాడవు. కేశియను రాక్షసుని జంపితివి. నా కుపదేశించుట అంతకంటెను కష్టమయిన కార్యము కాదు కద.

కృ — నే నట్టికార్యము చేసితినా.

అ — ఓమహాబాహో! నీవు చేసియుండలేదా.

కృ — నేను జెప్పసంగతులు నీకు బోధపడునా.

అ — హృషీకేశుడవుకాన చెప్పుచు, నామనోబుద్ధులను దిద్దుచుండుము.

(ఈప్రథమశ్లోకమున అర్జునుడు మూడు సంబోధనములు చేసినందున పైసంభాషణ మేర్పడెను.)

శ్రీభగవానువాచ.

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః
సర్వకర్మఫలత్యాగం ప్రాహు స్త్యాగం విచక్షణాః॥ ౨

(౨) కృ — కొందరు కామ్యకర్మలనువదలుట సన్న్యాసమందురు. మరికొందరు కామ్యకర్మములనుసహా ఆచరించి ఫలమును విడచుట త్యాగమందురు. ఎందుచేతననగా ఆకర్మలు సహా వేదమున జెప్పబడినవగుటచేత.

త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహు ర్మనీషిణః
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే॥ ౩

(౩) ఇంకకొందరు కర్మలన్నియు స్వర్గాదిఫలములకయి చెప్పబడుటచేత దోషయుక్తములుగాన వానిని (దోషమువలె) వదలవలయు నందురు.

స్వామి యిన్ని యధ్యాయములలో కర్మను బ్రశంసించి కడపట విడిచిపెట్టవలయునని చెప్పునా. అందుచేత యజ్ఞ దాన తపస్సుల విడువరాదని కొందరి భావము.

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధ స్సంప్రకీర్తితః॥ ౪

(౪) కర్మము సన్న్యాసము అని చెప్పబడుటనుగురించి నానిశ్చయాభిప్రాయమును వినుము. త్యాగము మూడువిధములు. (ఈశ్లో॥న కృష్ణుడు పురుషవ్యాఘ్ర అని సంబోధించుటవలన నీవు పావలన స్వల్పముగా వినుటవలన పురుషశ్రేష్ఠుడవని అర్జునుని నుత్సాహపరచెను. భావము ౩-అధ్యా॥ ౪ శ్లో॥న నిట్లె సంబోధించెను.)

యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్
యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్॥ ౫

(౫) అ — త్యాగము మూడువిధములా. కృ — అవును.

అ — కర్మమును మూడువిధములుగ విడువవలయునా.

కృ — యజ్ఞదానతపములను, యితరసత్కర్మములను విడువరాదు. చేయవలయును. జ్ఞానమును గోరువారు కర్మను చేయవలయును. కర్మచేయకుండిన జ్ఞానముకలుగదని ౩ అధ్యా॥ ౪ శ్లో॥లో చెప్పితిని. అంతఃకరణముయొక్క అశుద్ధిపోయి శుద్ధికావలెను. అందుకయి విహితకర్మల జేయవలయు.

ఏతాన్యపితు కర్మాణి సంగం త్యక్త్వా ఫలానిచ
కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మత ముత్తమమ్॥ ౬

(౬) యజ్ఞదాన తపస్సులు కామ్యకర్మలని వేదము చెప్పుచుండినను వానిచేయవలయును. అహంకార మమకారములను, ఫలమును వదలి ఆకర్మలమాత్రము చేయవలయు. ఇదియే నాయభిప్రాయము నిజము. ఉత్తమము.

అ — కర్మములన్నియు వేదమున జెప్పియుండగా గొన్నింటిని వదలునెడ వేదవాక్యమున విశ్వాసములేదని యేర్పడుచున్నది. అట్లు విశ్వసింపనివాడు కర్మలన్నియు బొత్తిగ వదలిననేమి.

కృ — వేదమట్లుచెప్పినను అభిప్రాయము వేరు. ఆయభిప్రాయమునే పాటింపవలయును. వేదము తల్లిదండ్రివంటిది గాన అల్పఫలము గోరుమని చెప్పను. నాస్తికుడు బొత్తిగ కర్మను వదలునని, తలచి వానికి రుచిచూపించుటకును అట్టికర్మల సహా చెప్పియున్నది. వేదమున స్వర్గము చెప్పబడియున్నను ఫలమును అహంకార మమకారములను వదలి కర్మలుచేయుట శ్రేష్ఠము.

నియతస్యతు సన్న్యాసః కర్మణో నోపపద్యతే
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః॥ ౭

(౭) చేయవలసినకర్మలను వదలినటులయిన నది తామసత్యాగ మగును.

అ — వేదము విడువుమని చెప్పుచుండగ కర్మమును వదలిన నది తామసత్యాగమగునా.

కృ — కర్మ చేయుమని యనేకస్థలములందు చెప్పబడినది. ఒకానొకచోట విడువుమని చెప్పబడినది. అట్లు వదలిన నది తమోగుణమగును. అర్థము సరిగా కానందున మోహము కలిగినదని భావింపవలయును.

దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయా త్త్యజేత్
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్॥ ౮

(౮) కాయక్లేశ దుఃఖమునకయి వల్లకాదని యెంచి కర్మనువదలిన నది రాజసత్యాగమగును. ఆత్యాగము ప్రయోజనము లేదు.

కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున
సంగం త్యక్త్వా ఫలంచైవ స త్యాగః సాత్త్వికో మతః॥ ౯

(౯) వర్ణాశ్రమోచిత కర్మను వెలిసి, విహితమును చేయవలెనని యెంచి, అహంకార మమకారములను, ఫలమును, వదలి కేవలభగవన్ముఖోల్లాసమునకని యెంచి కర్మ చేయుట సాత్త్వికత్యాగ మగును.

న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః॥ ౧౦

(౧౦) అ — ఈమూటిలో నేత్యాగము శ్రేష్ఠము.

కృ — చెప్పితినే. త్యాగము చేసినవాడు, మేధగలవాడు, సత్త్వముతోగూడినవాడు సంశయపరిహారుడౌను.

ద్వైతము. శ్రమ పుట్టించుకర్మను అనగా ప్రవృత్తికర్మను ద్వేషించకూడదు. శ్రమకు తగినఫలము కల్గగలదనని కోరరాదు. ఇది సాత్త్వికము.

అద్వైతము. శ్రమమునుకలిగించు కర్మలోను, సౌఖ్యమును కలిగించు కర్మలోను ద్వేషము యిష్టము కూడదు. దోషగుణములలో ద్వేషము కూడదు. చేయవలయునని యే చేయవలయును.

విశిష్టాద్వైతము. నరకాద్యనర్థముల నిచ్చు పాపకర్మయందు ద్వేషము కూడదు. స్వర్గమున ఆశకూడదు. (పాపమున ఆశ యుండవచ్చునాయనిన పాపఫలము కలిగినను ద్వేషింపరాదని భావము) ప్రామాదికముగ వచ్చినను ద్వేషము కూడదు.

నహి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే॥ ౧౧

(౧౧) అ — త్యాగమనుటకు సరియయిన యర్థము చెప్పరాదా. నీవిట్లు కల్పన చేసెదవు.

కృ — అటులయిన నొక్క కార్యమునుగూడ చేయకుండుము. చూతము.

అ — అన్నికర్మములను వదలిన శరీరపోషణ మెట్లు జరుగును.

కృ — త్యాగమనుటకు సమస్తకర్మలను వదలవలయునని అర్థము చెప్పువాడగుట చేత సర్వకర్మలను వదలియే తీరవలయును. దేహధారణకు గావలసిన కర్మలమాత్రము చేయుమని శాస్త్రము చెప్పలేదుకద. అట్లుండినను మనమా కార్యములు జేయుచుండలేదా. ఇట్లు శరీరమునే పాటించువారు ఆత్మక్షేమమును పాటించవలదా.

అ — అవును.

కృ — కర్మచేసి ఫలమువిడుచువాడు త్యాగియనబడును.

అనిష్టమిష్టం మిశ్రంచ త్రివిధం కర్మణః ఫలమ్
భవత్యత్యాగినాం ప్రేత్య నతు సన్న్యాసినాం క్వచిత్॥ ౧౨

(౧౨) కర్మఫలము కోరువారికి నరకము, స్వర్గము, మిశ్రఫలము కలుగును. నివృత్తికర్మలకు నీమూడును గలవు. (౧౨ శ్లోకములవరకు ౨, ౩, ౪, ౫ అధ్యాయములందు జెప్పిన కర్మము చెప్పబడెను.)

పంచైతాని మహాబాహో కారణాని నిబోధ మే
సాంఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్॥ ౧౩

(౧౩) కృ — తెలిసినా. చేసెదవా. అ — చేసెదను.

కృ — అహంకార మమకారముల వదలవలయునని నీకెంతో బోధించితినే. తుదకు నేను చేసెద ననుచున్నావే.

అ — నేను చేయుకార్యమును నేనని చెప్పరాదా. (భుజింపవలయునని యితరుల సహాయ మేల.)

కృ — ప్రతికార్యమును ఐదుమందిచేరి చేయుదురు. (అనేకులిచ్చిన సొమ్మును నేనొక్కడనే యిచ్చితినని చెప్పుట సరియేనా.)

అ — ఆ యయిదుగు రెవరు. కృ — అన్నిటికి ఐదుకారణము.

ద్వైతము. ఇట్లని జ్ఞానసిద్ధాంతమున చెప్పబడుచున్నది.

అద్వైతము. జ్ఞాననిమిత్తమయి కర్మనాశము చెప్పుదానిలో అయిదనియున్నది.

విశిష్టాద్వైతము. వేదమున జెప్పబడుచున్నది.

అ — వేదము చెప్పుచున్నదని యొప్పనగునా. కార్యము చేయువాడను నేనుకద.

కృ — నీబుద్ధిచేతనే తెలిసికొనుము.

అధిష్ఠానం తథా కర్తా కరణంచ పృథగ్విధమ్
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్॥ ౧౪

(౧౪) ఒకకార్యము పూర్తియగుటకు అధిష్ఠానము, కర్త, కరణములు, చేష్టలు, దైవము యిన్ని కావలయును.

శరీరవాఙ్మనోభిర్యత్కర్మ ప్రారభతే నరః
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః॥ ౧౫

(౧౫) అ — ఇవంతయు మంచికార్యమునకా. చెడుకార్యమునకా.

కృ — రెంటికిని అయిదు కావలయును.

తత్రైవం సతి కర్తారమాత్మానం కేవలం తు యః
పశ్యత్యకృతబుద్ధిత్వాన్న స పశ్యతి దుర్మతిః॥ ౧౬

(౧౬) ఇట్లుండ నేను కర్తనని తలచువాడు బుద్ధిలేనివాడు. తెలియనివాడు. దుష్టుడగును.

యస్య నాహఙ్కృతో భావో బుద్ధి ర్యస్య నలిప్యతే
హత్వాపి స ఇమాఀ లోకాఀ నహన్తి ననిబధ్యతే॥ ౧౭

(౧౭) అ—కర్మచేసి ఫలముకోరక చేసినక నీవు చెప్పినట్లుచేసిన నేమగును.

కృ—ఎవరిమనసు అహంకారము విడిచినదో, ఫలముగోరదో, వాడేమిచేసినను గ్రాహ్యమేయగును. ప్రపంచమును జంపినను దోషములేదు.

అ—ఇట్లని అందరు చంపవచ్చునా.

కృ—ద్వైతము. అందరికి కాదు. దృష్టాంతమునకయి చెప్పితిని. అధికారికి దోషముకాదు. యముడు శివుడు హత్యచేసినను వారికి దోషమున్నదా. వారు భగవదాజ్ఞయని చేయుదురు.

అద్వైతము. అహంకార మమకారములను విడిచి చేసినను దోషములేదు. అను చుండగ మంచికార్యము సంగతి అడుగవలయునా. ౯ అధ్యా॥ ౩౦ శ్లో॥ మట్లు భక్తి హెచ్చునిన సంధ్య విడవవచ్చునా. భక్తిప్రసక్తి కట్లు చెప్పబడెను.

విశిష్టాద్వైతము. వేదాంతమునకని కాదు. క్షత్రియజాతిలో బుట్టినందున నీవు చంపవచ్చును.

అ—చంపవచ్చునా.

కృ—వీరిని మాత్రముకాదు. త్రైలోక్యమునయినను చంపవచ్చును. బాధలేదు, తెలిసినదా, చేసెదవా.

జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః॥ ౧౮

(౧౮) అ—కర్మమునకు ప్రమాణ మున్నదా.

కృ—జ్ఞానము, జ్ఞేయము, జ్ఞాత, యీమూడే ప్రమాణము.

అ—అయినంటివే, మూడే చెప్పితివి.

కృ—ఇవి సంగ్రహము; కర్తఅనుటచేత స్వామిని; కర్తనుతీసికొనవలయు. కరణము అనుటలో అధిష్ఠానము చేష్టలు కరణము మూటి నెత్తికొనవలెను. (త్రైలోక్య మనగా ౧౪ లోకములని అర్థమగుచుండ లేదా.)

జ్ఞానం కర్మచ కర్తాచ త్రిధైవ గుణభేదతః
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి॥ ౧౯

(౧౯) అ—వేదముకూడా ప్రమాణము. ఒకడు ప్రవృత్తికర్మ, మరియొకడు నివృత్తికర్మ నేల చేయవలయు.

కృ—జ్ఞానము, కర్మము, కర్తయు సత్వరజస్తమోగుణములచేత మూడువిధము లగు. ఆ భేదములను పరామర్శించినప్పుడు చెప్పబడుచున్నవి. దానిని వినుము.

సర్వభూతేషు యే నైకం భావ మవ్యయ మీక్షతే
అవిభక్తం విభక్తేషు తద్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్॥ ౨౦

(౨౦) ద్వైతము. జడాజడములలో సర్వవ్యాపకుడయి ఏకరూపుడయి యున్నాడు. వేరుగ నుండువానిలో నొకరూపుడుగ నున్నాడు.

అద్వైతము. అన్నిశరీరములలో వికారములేక నొకవస్తువుగ నున్నాడు. శరీరములు వేరు. ఆత్మ వేరుపడదు.

విశిష్టాద్వైతము. ఒకజీవాత్మను పుణ్యాపాపకర్మములచేత అనేకశరీరములు వచ్చును. ఏజన్మమెత్తినను ఆత్మనుఒకేస్వరూపముని యెరుగవలయు. ఇట్లెంచుట సాత్వికజ్ఞానము.

పృథక్త్వేనతు యద్జ్ఞానం నానాభావాఀ పృథగ్విధాఀ
వేత్తి సర్వేషు భూతేషు తద్జ్ఞానం విద్ధి రాజసమ్॥ ౨౧

(౨౧) ద్వైతము. జడాజడములలో భేదజ్ఞానము. బ్రహ్మమొదలు స్తంబపర్యంతము వేరని భూతములందు భావము. ఈశ్వరవిషయమున తప్పుజ్ఞానము.

అద్వైతము. అన్నిశరీరములలో వేరు ఆత్మయని భావము.

విశిష్టాద్వైతము. అన్నిశరీరములలోను వేరు, మానవరి వేరు. అనితలచుట రాజసజ్ఞానము.

యత్తు కృత్స్నవ దేకస్మి న్కార్యే సక్త మహేతుకమ్
అతత్త్వార్థవ దల్పంచ తత్తామస ముదాహృతమ్॥ ౨౨

(౨౨) ద్వైతము. జీవాత్మను పరమాత్మయనునది సరికాదు. చెడ్డఫల మిచ్చును.

అద్వైతము. ఒకశరీరమే ఆత్మయని పరబ్రహ్మయని తోచును. పరబ్రహ్మను రాయిమాత్రము అందురు. అనగా నొకతావున నుండునని తలంచుట.

విశిష్టాద్వైతము. అనేకకోరికల నిచ్చు భగవదారాధనవలె నితరదేవతల నారాధించుట. తామస జ్ఞానము.

నియతం సంగరహిత మరాగద్వేషతః కృతమ్
అఫలప్రేప్సునా కర్మ యత్త త్సాత్త్విక ముచ్యతే॥ ౨౩

(౨౩) వర్ణాశ్రమోచిత కర్మమును కర్తృత్వము వదలి, రాగద్వేషములవిడిచి, ఫలముకోరక చేయునెడ అది సాత్వికకర్మ మనబడును.

యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణవా పునః
క్రియతే బహులాయాసం తద్రాజస ముదాహృతమ్॥ ౨౪

(౨౪) ఫలమునుకోరి తాను కర్తయని తలచి అధికప్రయాసతో ఆచరింపబడు కర్మము రాజసకర్మ మనబడును.

అనుబంధం క్షయం హింసా మనవేక్ష్యచ పౌరుషమ్
మోహా దారభ్యతే కర్మ యత్తత్తామస ముచ్యతే॥ ౨౫

(౨౫) కర్మయొక్క పర్యవసానమును, దానిచేత కలుగు ప్రయోజన నాశమును, పశులహింసను, తనశక్తిని ఆలోచింపక అజ్ఞానముచేత నారంభింపబడు కర్మము తామస మనబడును.

ముక్తసంగోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః
సిద్ధ్యసిద్ధ్యో ర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే॥ ౨౬

(౨౬) ఫలముకోరక అహంకారము వదలి, ధైర్యము, ఉత్సాహము కలిగి సిద్ధి అసిద్ధియందు మనసు చెడనివాడు సాత్వికకర్త.

రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః
హర్షశోకాన్వితః కర్తా రాజసం పరికీర్తితః॥ ౨౭

(౨౭) యశస్సుకోరి, కర్మఫలమును నాశించి, ద్రవ్యము కర్చుచేయనిచ్ఛలేనివాడయి, పరులను పీడించి, శుద్ధిలేనివాడయి కార్యసిద్ధియందు సంతోషము, లేమియందు శోకమును బొందువాడు రాజసకర్త

అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైష్కృతికోఽలసః
విషాదీ దీర్ఘసూత్రీచ కర్తా తామస ఉచ్యతే॥ ౨౮

(౨౮) కర్మలను తగనివాడును, విద్యాభ్యాసము లేనివాడును, సోమరియు, వంచకుడును, పరులకు దుఃఖముకలుగజేయు కర్మలయందాసక్తి గలవాడును, జుబ్బుగ పని చేయువాడును, దుఃఖపడు స్వభావుడును, ఇతరులయెడ తగని కీడును యోచించువాడును తామస కర్త.

బుద్ధే ర్భేదం ధృతే శ్చైవ గుణత స్త్రివిధం శృణు
ప్రోచ్యమాన మశేషేణ పృథక్త్వేన ధనంజయ॥ ౨౯

(౨౯) పైచెప్పిన విషయములకు నుపయుక్తముగ జ్ఞాన ధైర్యము లుండవలయు. వానిభేదమును చెప్పెద వినుము.

ప్రవృత్తించ నివృత్తించ కార్యాకార్యే భయాభయే
బంధం మోక్షంచ యా వేత్తి బుద్ధి స్సా పార్థ సాత్త్వికీ॥ ౩౦

(౩౦) ప్రవృత్తిని, నివృత్తిని, కార్యమును, అకార్యమును, భయమును, అభయమును, సంసారమును, మోక్షమును యెఱుగుబుద్ధి సాత్వికబుద్ధి.

యయా ధర్మ మధర్మంచ కార్యంచాకార్యమేవచ
అయథావ త్ప్రజానాతి బుద్ధి స్సా పార్థ రాజసీ॥ ౩౧

(౩౧) ధర్మాధర్మములను, కార్యాకార్యములను తత్త్వముగ నెఱుగ వీలుపడనిబుద్ధి రాజస బుద్ధి యనంబడును.

అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా
సర్వార్థా న్విపరీతాంశ్చ బుద్ధి స్సా పార్థ తామసీ॥ ౩౨

(౩౨) ఏబుద్ధి ధర్మమును నధర్మమునుగను, విషయములన్నిటిని విపరీతములుగను, అజ్ఞానముచే గప్పబడి, గ్రహించుచున్నదో అది తామసబుద్ధి.

ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేంద్రియక్రియాః
యోగే నావ్యభిచారిణ్యా ధృతి స్సా పార్థ సాత్త్వికీ॥ ౩౩

(౩౩) ఏధైర్యముచేత మనోవ్యాపారములను, ప్రాణవ్యాపారములను చక్షురాది జ్ఞానేంద్రియ వ్యాపారములను మనుష్యుడు నిలుపుచున్నాడో అది సాత్త్వికధైర్యము.

యయాతు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతేఽర్జున
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతి స్సా పార్థ రాజసీ॥ ౩౪

(౩౪) ఏధయిర్యముచేత ఫలమునుగోరి మిక్కిలి ఆశతో ధర్మము కామము అర్థము వీనిని మనుష్యుడు ఆశ్రయించుచున్నాడో అది రాజస ధయిర్యము.

యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవచ
నవిముంచతి దుర్మేధా ధృతిః సా పార్థ తామసీ॥ ౩౫

(౩౫) ఏ ధయిర్యముచేత నిద్ర, భయము, శోకము, విషాదము, మదము గలిగి, బుద్ధిచెప్పబడునో అది తామస ధయిర్యము.

సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ
అభ్యాసా ద్రమతే యత్ర దుఃఖాంతంచ నిగచ్ఛతి॥ ౩౬

(౩౬) పైకార్యములను సుఖమనుభవించుటకేకద చేయవలయుననుట. ఆసుఖమునందును మూడు భేదములుకలవు. ఆసుఖభేదముల దెలిసి మంచిసుఖమును ననుభవించనగును. దానిని వినుము.

యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్॥ ౩౭

(౩౭) ఏసుఖము మొదట విషమువలెను, పరిపాక కాలమందు అమృతమువలెను నుండునో అట్టి ఆత్మజ్ఞానము నిర్మలమగుటచే కలుగు సుఖము సాత్వికసుఖము.

విషయేంద్రియసంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్॥
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్॥ ౩౮

(౩౮) ఏసుఖము మొదట విషయములతో నింద్రియములు సంబంధపడుటవలన అమృతమువలెను, పరిపాకకాలమునందు విషమువలెనుండునో అసుఖము రాజససుఖము.

యదగ్రే చానుబన్ధేచ సుఖం మోహన మాత్మనః
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామస ముదాహృతమ్॥ ౩౯

(౩౯) ఏసుఖము మొదటను, పరిపాకకాలమునందును, తనకు అజ్ఞానమును కలుగజేయునదియయి నిద్రచేతను ఆలస్యముచేతను అజాగ్రత్తచేతను సంబంధపడియుండునో అది తామస సుఖము.

న తదస్తి పృథివ్యాంవా దివి దేవేషువా పునః
సత్త్వం ప్రకృతిజై ర్ముక్తం య దేభి స్స్యా త్త్రిభి ర్గుణైః॥ ౪౦

(౪౦) అ—నీవిపుడు చెప్పినవానికేనా యీభేదము.

కృ—భూమియందును, దేవలోకమందును ప్రకృతి సంబంధమయిన సత్త్వరజస్తమస్సులనెడి యీమూడు గుణములచేత విడువబడిన ప్రాణి యేదియు లేదు.

బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణాంచ పరంతప
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవై ర్గుణైః॥ ౪౧

(౪౧) అ—ఇపుడు నేనేమి చేయవలయును.

కృ—నీ వెందుల కిటు వచ్చితివి.

అ—యుద్ధమునకయి వచ్చితిని. బంధువులను జూచి మోహముచెందగా నీవు గీతోపదేశము చేయ నారంభించితివి.

కృ—అటులయిన యుద్ధము చేయుము.

అ—ఇంతవేదాంతము వినియు మరల యుద్ధమా.

కృ—నీవు క్షత్రియుడవగుటచేత నీజాతి ధర్మమును చేయవలదా.

అ—ఇతరధర్మము చేయరాదా.

కృ—కూడదు. స్వధర్మమే చేయవలయు. అ—అట్లని యెవరు చెప్పిరి.

కృ—పెద్దలు చెప్పిరి. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులకు సందేహము లేకుండ భేదించి చెప్పబడెను. వినుము.

అ—అట్లు భేదము లేలచేసిరి.

కృ—ద్వైతము. ప్రకృతిని కారణముగ గల మూడుగుణములచేత నట్లేర్పడెను.

అద్వైతము. ప్రకృతియను నొకటి పూర్వపూర్వజన్మ సంస్కారమును అనుసరించి యేర్పడెను. దీనికి స్వప్నదృష్టాంతము.

విశిష్టాద్వైతము. తమపూర్వపూర్వ కర్మానుసారముగ కర్మ మేర్పడును. కాన నీవు దీనిని గమనించి చేయుము.

అ—భేదములను చెప్పి, పెద్దలవాక్యమని చెప్పి, నన్ను మెప్పించి, యుద్ధము చేయింపవలయునని నీకేల యింతియుక్తి. నా కాత్మజ్ఞానప్రాప్తులు కలవాడనయితిని. ఇక యుద్ధముతో నేమిపని. (ఈ ౪౧ శ్లోకమున కృష్ణుడు పరంతపయని సంబోధించినందున ఓ శత్రుసంహారకుడా! నీవు యుద్ధము చేయనిచో శత్రునాశ మెట్లు కలుగును. నిన్నుతప్ప యేకడ యుద్ధమారంభమాయెను. భూభారనాశము కావలదా. దుష్టనిగ్రహము కావలదా అని కృష్ణుని భావము తెలియబడుచున్నది.)

అ—బ్రాహ్మణుల ధర్మమేది

శమో దమ స్తప శ్శౌచం క్షాన్తి రార్జవమేవచ
జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రాహ్మం కర్మస్వభావజమ్॥ ౪౨

(౪౨) కృ—శమము=అంతరింద్రియ నిగ్రహము. దమము = బాహ్యేంద్రియ నిగ్రహము. తపస్సు = వ్రతములచేత శరీరమును శుద్ధపరచుట. శౌచము = మలమూత్ర విసర్జనకాలములందు మృత్తిక జలాదులలో శుద్ధి. శాంతి=ఓర్పు. ఆర్జవము=త్రికరణము లేకమయి యుండుట. జ్ఞానము, విజ్ఞానము, ఆస్తికత్వము=కలదను నమ్మిక.

అ—తదితరుల ధర్మములేవి.

శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధేచా ప్యపలాయనమ్
దాన మీశ్వరభావశ్చ క్షాత్రంకర్మస్వభావజమ్॥ ౪౩

(౪౩) కృ—శూరత్వము, తేజము=యెట్టిశత్రునయినను నిగ్రహించు సామర్థ్యము. ధైర్యము=ఆరంభించిన కార్యమును విఘ్నము వచ్చినను కొనసాగించుశక్తి, దక్షత= అన్నికార్యములను నిగ్రహించుశక్తి, యుద్ధము.

అ—యుద్ధము తటస్థింపకుండిన నట్టివానిగతి యేమి. అతడు స్వధర్మము చేయని పాపియగునా.

కృ—ప్రాప్తించకుండిన దోషములేదు. యుద్ధమందు వెనుకతీయరాదు.

అ—యుద్ధమువలన ప్రయోజనమేమి.

కృ—ధనము సంపాదించి దానము మొదలగు సత్కార్యములు చేయనగును. ఇదివరలో నీ వేదానము చేసినవాడవు కావుకదా. ఈశ్వరత్వము=పదిమందిని కాపాడుట. ఇది క్షత్రియ ధర్మము.

కృషి గోరక్ష వాణిజ్యం వైశ్యంకర్మస్వభావజమ్
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్॥ ౪౪

(౪౪) పైరుపెట్టుట, పశువులను కాపాడుట, వర్తకము ఇవి వైశ్యునికి స్వభావసిద్ధములయిన కర్మలు. శూద్రునికి ఈమూడువర్ణములవారికి శుశ్రూష చేయుచుండుట కర్తవ్యము. (బ్రాహ్మణులు లోకానుగ్రహము చేయుచుందురు. రాజులు యెల్లవారిని కాపాడుచుందురు. వైశ్యులు పైవారలకు కావలసిన ద్రవ్యములను తాము సేకరించి

యించుకొని విక్రయించుచుందురు. శూద్రులు యిట్టివారికి శుశ్రూషచేయుచుందురు. (నారదు డొకజన్మమున శూద్రుడయియుండి బ్రాహ్మణసేవ, వారి యుచ్ఛిష్టసేవచేత కడతేరెను.) ఈసంగతియు బోధపడినదా.

స్వే స్వే కర్మ ణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః
స్వకర్మనిరత స్సిద్ధిం యథా విన్దతి త చ్ఛృణు॥ ౪౫

(౪౫) అ — తెలిసెను. స్వధర్మముచేసిన ఫలమేమి.

కృ — తమతమ క్రియల నాసక్తితోజేసిన మోక్షము లభించును.

అద్వైతము. జ్ఞానయోగమున కధికారు లగుదురు.

అ — యుద్ధముచేసి జ్ఞానమున కధికారులయిన మోక్షము కలుగునా. కర్మము తక్కువయినదికదా. ఇది జడము. దీనికి మోక్షమిప్పించుశక్తి యెక్కడిది.

కృ — అటు లడుగుము.

యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్
స్వకర్మణా త మభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః॥ ౪౬

(౪౬) (బి.ఎ. ప్యాసు చేసినటులయిన ఆ బి.ఎ. యుద్యోగమిచ్చునా. లేక వాసుధరించు చతుర్భుజములచొక్కా పనినిచ్చునా. వాడు బి.ఎ. అనుకర్మను చేసినతోడనే పైయధికారియైన దొరసంతోషించి పనినిచ్చును.) అట్లె స్వధర్మమును చేసినటులైన భగవంతుడు సంతోషించి ఫలమిచ్చును. బ్రహ్మాదుల ప్రవృత్తికి కారణుడు. చరాచరమంతయు వ్యాపించువాడు. అట్టివానిని స్వకర్మచేత నారాధించినతనివలనఫలముకల్గును.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వభావనియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్॥ ౪౭

(౪౭) అ — ఏదైనను కర్మమేకద. వేరేదైన కర్మమునాచరించెదను. యుద్ధమేల.

కృ — ౩ అధ్యా॥ ౩౫ శ్లో॥న యీప్రశ్న నడిగితివి. నేను ఉత్తరమిచ్చితిని. స్వధర్మము నెంతచేసినను చాలునంటినికదా.

సహజం కర్మ కౌన్తేయ సదోషమపి నత్యజేత్
సర్వారమ్భాహి దోషేణ ధూమే నాగ్ని రి వావృతాః॥ ౪౮

(౪౮) అ — సేనకర్మ చెడుదయిన నేమిచేయనగును.

కృ — వేదములందు చెప్పబడినదానిని చేసిన దోషముండదు. చేయకుండిన నేతప్పగును.

అ — స్వధర్మము చేయుమంటివి. దోషము లేదంటివి. చేయకుండిన బాధలేదు కద. అందుచేత చేయకుండెదను.

కృ — సహజసిద్ధమయిన కర్మమును చేయవలయును. విడువరాదు.

అ — దోషములేని నాస్వధర్మమును జెప్పరాదా.

కృ — దోషములేని కర్మమేది. అ — ఏదోషమున్నది.

కృ — నీవే కర్మచేసెదవు. అ — ఔపాసనము మొదలగువాని.

కృ — హోమముచేసినను, ధాన్యములలో ఆత్మయుండలేదా. వేదాంతవిచారమునను పరహింసయుండలేదా. మనోబుద్ధులకు సంకటము కలుగదా.

అ — పూజించెద.

కృ — పువ్వునుగిల్లిన పాపముకద. వండిన పాపముకద. నీరునం దెన్నో ప్రాణులుండలేదా. అన్నిట దోషములుండుటచేత స్వధర్మమునే చేయుము.

అ — అన్నిటిలో దోషములుండుటచేత కర్మమే వలదు.

కృ — పొగగలదని అగ్నిని వలదనిన పెండ్లికార్య మెట్లగును.

అసక్తబుద్ధి స్సర్వత్ర జితాత్మా విగతస్పృహః
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసే నాధిగచ్ఛతి॥ ౪౯

(౪౯) అ — కర్మము నెట్లు చేయవలయును.

కృ — ఫలాపేక్షలేక మనస్సును జయించి, ౯ అధ్యా॥ ౨౭ శ్లో॥వలె, నాకు అర్పణము చేయవలయును.

ద్వైతము. ఈసన్యాసమువలన మోక్షోపాయమయిన జ్ఞానము కలుగును.

అద్వైతము. జ్ఞానమునకయి చేయు సన్యాసము చిన్నసన్యాసము. జ్ఞానముకల్గిన పిమ్మట చేసిన సన్యాసము పెద్దసన్యాసము. ఈసన్యాసమువలన మోక్షము కలుగును. పైయట్లు నడచిన ఈరెండు సన్యాసములు కల్గును.

విశిష్టాద్వైతము. విహితకర్మచేసి యీశ్వరార్పణము చేసిన ధ్యానయోగసిద్ధి లభించును.

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే
సమాసేనైవ కౌన్తేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా॥ ౫౦

(౫౦). అ — ఎట్లు లభించును.

కృ — అట్టి స్థితిని పొందినవాడు మోక్షము నెట్లుపొందునో సంగ్రహముగచెప్పెదను. వినుము.

ద్వైతము. జ్ఞానయోగసిద్ధిని బొందినవాడు దీని పొందువిధమును వినుము.

అద్వైతము. జ్ఞానయోగ ఫలమగు బ్రహ్మప్రాప్తిని వినుము.

విశిష్టాద్వైతము. జ్ఞానముచేత దెలియదగిన పరబ్రహ్మమును చెప్పెదను వినుము.

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్య చ
శబ్దాదీన్ విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ॥ ౫౧

(౫౧) బుద్ధిశుద్ధి కలిగి, ధైర్యము దానివలన మనోనిగ్రహము, అందువలన శబ్దాది విషయములందు ఆశను, రాగద్వేషములను విడిచి,

వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః॥ ౫౨

(౫౨) ఇతరుల సహవాసము కోరక ౧౩ అధ్యా॥ ౧౧ శ్లో॥ వలె, ఏకాంతుడయి లఘ్వాహారియై, మితభాషముగలవాడయి శరీరశుద్ధుడయి, మనసును సరిచేసి, ధ్యానయోగము చేసి, తోడనే వైరాగ్యమును పొంది,

అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్
విముచ్య నిర్మమ శ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే॥ ౫౩

(౫౩) అహంకారమును వదలి, బలముడిగి, క్రొవ్వు, ఆశ, కోపము, భార్యాపుత్రులందు అభిమానము వదలి, మమతను విడిచి, శాంతుడయి,

ద్వైతము. మహాలక్ష్మి అనుగ్రహమునకు పాత్రుడయి పురుషకారమునకు పాత్రుడగును.

అద్వైతము. శరీరముతో నుండునపుడే బ్రహ్మైవాహమనునట్టివాడగును.

విశిష్టాద్వైతము. ప్రకృతిబంధరహిత శుద్ధాత్మ యగును. కైవల్యానుభవము ననుభవించును.

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి
సమ స్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్॥ ౫౪

(౫౪) ఇట్టివాడు బుద్ధియందు తెలివికలిగి శోకింపక, కోరక, సముడయి, నాయందు పరమభక్తి కలవాడగును.

భక్త్యా మా మభిజానాతి యావాన్ యశ్చాస్మి తత్త్వతః
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్॥ ౫౫

(౫౫) అ—ఇంతకుముందు మాత్రము భక్తియుండలేదా.

కృ—అది సాధనభక్తి. ఇపుడు సాధ్యభక్తి. జ్ఞానముచేత నారదాదులకుండునట్టి భక్తి కలుగును. అట్టిభక్తి కలుగుటచేత, నేనట్టివాడనో ఎట్టి వ్యాప్తికలవాడనో అని నన్ను తత్త్వముగ తెలిసికొని పిమ్మట నన్ను పొందును.

సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః
మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పద మవ్యయమ్॥ ౫౬

(౫౬) కృ—కర్మము చేసెదవా. (అర్జునుడు పలుకలేదు.)

కృ—సకలవిధములుగ చెప్పితిని. మరియును చెప్పిచూచెదను. కర్మముచేయవలయును. నన్నుతప్ప నితరమును దలపరాదు. ఇట్టివాడు నాయనుగ్రహమువలన నన్ను పొందును.

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః
బుద్ధియోగ ముపాశ్రిత్య మచ్చిత్త స్సతతం భవ॥ ౫౭

(౫౭) కృ—మనస్సుంచి, కర్మచేసి నాకు అర్పించి, నేను ఈశ్వరుడని తలపవలయును.

అ—ఇట్లుచేయుట కష్టమే.

కృ—బుద్ధిచేత తెలియవలయును.

మచ్చిత్త స్సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి
అథచే త్త్వ మహఙ్కారా న్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి॥ ౫౮

(౫౮) సర్వదా నన్ను మనసున నుంచవలయు. ఇట్లుచేసిన నాప్రసాదము కలుగును. ప్రకృతియొక్క సకలానర్థముల దాటనగును. కర్మచేసెదవా.

అ—చేయను.

కృ—ఏల చేయవు.

అ—ఈవిషయము నీకు దోచి నీవు చెప్పితివి. నాకు ఇష్టముండి వింటిని గాని చేయవలయునని నాకు దోచలేదు.

కృ—అటులయిన నాశనమయిపొమ్ము. అహంకారముచేత నిట్లనుచున్నావు.

యదహఙ్కార మాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే
మిథ్యైష వ్యవసాయ స్తే ప్రకృతి స్త్వాం నియోక్ష్యతి॥ ౫౯

(౫౯) అ—నీకు దూషింపను బాగుగ దెలియును. అంతకంటె నీవలన కాగల కార్యమిద్దియును లేదుకదా.

కృ—నేను కార్యమును జేయించుదును. నీవు ౨ అధ్యా॥ ౯ శ్లో॥ యుద్ధము చేయనని మాటయిచ్చిన యుద్ధమగును.

అ—నేను చేయనే చేయను.

కృ—నిన్నుపుట్టిన (దయ్యము) ప్రకృతి నీచేత చేయించును.

స్వభావజేన కౌన్తేయ నిబద్ధ స్స్వేనకర్మణా
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్య స్యవశోఽపి తత్॥ ౬౦

(౬౦) అ—ప్రకృతి జడమయినది. దానికట్టిశక్తి యెక్కడిది.

కృ—ప్రకృతి తనగుణములచేత నిన్ను క్షత్రియుని చేయలేదా. అందుచేతనిన్ను బంధించును.

అ—నాకు యిష్టములేదే.

కృ—అట్లనుట మోహము. అకార్యమే చేయుదువు.

అ—నేను చేయుదునా. కృ—నీవశ మేమున్నది.

ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి
భ్రామయ న్సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా॥ ౬౧

(౬౧) అ—అయిన నెవరుచేయమందురు. కృ—నేను చేయింతును.

అ—నేను చేయననెదను. కృ—నీలోపల ఒకడు ఉండి చేయించును.

అ—అందరిచేతను, యిటుల చేయించునా. నాచేత మాత్రమేనా.

కృ—సర్వప్రాణులను.

అ—అత డెచ్చట నున్నాడు.

కృ—హృదయమం దున్నాడు. అ—అత డెవడు.

కృ—ఈశ్వరుడు. అతడు కర్మచేయుమని, చేయించి, పుణ్యపాపముల నిచ్చును. సర్వప్రాణులను యంత్రారూఢులయిన మనుష్యులనువలె త్రిప్పుచున్నాడు.

తమేవ శరణంగచ్ఛ సర్వభావేన భారత
తత్ప్రసాదా త్పరాం శాంతిం స్థానంప్రాప్స్యసి శాశ్వతమ్॥ ౬౨

(౬౨) అ—అతడు సరిగా త్రిప్పవలయునే.

కృ—అతని పాదములమీదపడిన గొప్పసుఖము కలుగును. ఇకమీద నేనని యహంకరింపకుము.

ఇతి తే జ్ఞాన మాఖ్యాతం గుహ్యా ద్గుహ్యతరం మయా
విమృశ్యైత దశేషేణ యథేచ్ఛసి తథా కురు॥ ౬౩

(౬౩) కృ—కర్మచేసెదవా. అ—చేసెద. నీవుబలాత్కరించుచున్నావుకద.

కృ—బహుబాగు. నీవు వీరిని చంపుటకు వెనుకదీయుట, నేను నిన్నునిర్బంధించుట, నీకు రాజ్యము లభించునపుడు యీకృష్ణునిబలాత్కారముచేత సంపాదించితినని నన్ను మెచ్చుకొందువు.

అ—మరి నీవేల యుద్ధముచేయుమని బోధించుచున్నావు.

కృ—నీహితవుకయి చెప్పితిని. నామీద నిందవేయకుము. నీయిష్టముండిన యుద్ధముచేయుము. లేకున్న విడిచిపెట్టుము.

అ—ఇంతయుపదేశముచేసి కడపట ఉదాసీనముగ మాటలాడుచున్నావు కద.

కృ—ఉదాసీనభావము కాదు. యుక్తాయుక్తములను యోచించుకొమ్మంటిని.

సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమంవచః
ఇష్టోఽసి మే దృఢ మితి తతో వక్ష్యామి తే హితమ్॥ ౬౪

(౬౪) కృ—నీవు నాకు పరమయిష్టుడవు. అందుచేత నీకు పరమరహస్యమును చెప్పెదను. వినుము.

అ—ఇంకను హెచ్చైన రహస్యమును దాచి యున్నావా.

కృ—ఇదివరకే ౯ అధ్యా॥ ౩౪ శ్లోకములోనే చెప్పితిని. మరల దానినే చెప్ప బోవుచున్నాను.

అ—అటులయిన చెప్పుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే॥ ౬౫

(౬౫) కృ—నాయందే మనసు కలిగి భక్తికలిగియుండుము. నన్నారాధింపుము. నాకు నమస్కరింపుము. నన్నే చేరుదువు. ఇది సత్యమని నీకు ప్రతిజ్ఞ చేయుచున్నాను. నాకు నీవు ప్రియుడవు.

సర్వధర్మా న్పరిత్యజ్య మామేకం శరణంవ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥ ౬౬

(౬౬) అ—కర్మజ్ఞానభక్తులు తక్కువయినవికదా. అవి కాపాడగలవా.

కృ—అవి కాపాడునను ఆశవదలుము. నన్నొక్కని శరణుపొందుము. ఈశ్వరుడు కాపాడునని యెంచుము.

అ—కాపాడుదువా.

కృ—ఇతరధర్మములు ఒక్కొక పాపమును బోగొట్టజాలును. నేను సకలపాపములను బోగొట్టుదును. (ధర్మముచేయుమని చెప్పుచువచ్చి కడపట ధర్మమును పరిత్యజింపమని కృష్ణుడేమాత్రము బోధింపడు. సర్వధర్మములను వదలుమనుట కర్థమేమనగా.)

ద్వైతము. కర్మఫలములు వదలుము అనుట.

అద్వైతము. పూర్వశ్లోకమున కర్మము చెప్పబడెనుగాన నీశ్లోకమున జ్ఞానమును [illegible] గమనింపవలదని భావము.

విశిష్టాద్వైతము. కర్మఫలమును, సాత్త్వికత్వాదిక్రియలను వదలుమని భావము. అనుపాయములం దుపాయబుద్ధికూడదని భావము. (ఇదియే చరమశ్లోకము. చరమశ్లోక మనగా కడపటిశ్లోకమని యర్థముకాదు. ఈశ్లోకమున కుత్తరభాగమున నింకను శ్లోకములున్నవి. దీని భావమేమనగా, కడపటి యుపాయమనియు, నుపదేశ మీశ్లోకములో ముగిసినందున నుపదేశమునకు గడపటి శ్లోకమనియు భావము.)

ఇదం తే నాఽతపస్కాయ నాఽభక్తాయ కదాచన
నచాఽశుశ్రూషవే వాచ్యం నచ మాం యోఽభ్యసూయతి॥ ౬౭

(౬౭) అ—ఈవిషయ మెవరికయినను చెప్పగూడునా.

కృ—తపస్సులేనివానికి, విననిష్టములేనివానికి, భక్తిలేనివానికి, నన్నుదూషించువానికి చెప్పవలదు.

య ఇదం పరమంగుహ్యం మద్భక్తే ష్వభిధాస్యతి
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్య త్యసంశయః॥ ౬౮

(౬౮) అ—భక్తిగలవారికి చెప్పవచ్చునా.

కృ—అట్టివారికి చెప్పుటచేత నాకటాక్షమును పొందుదువు.

నచ తస్మా న్మనుష్యేషు కశ్చి న్మే ప్రియకృత్తమః
భవితానచ మే తస్మా దన్యః ప్రియతరో భువి॥ ౬౯

(౬౯) అ—వానికిని స్వల్పఫలమేనా.

కృ—వాడు నాకు మిగులప్రియుడని తలతును. నాకథను ఇతరులకు దెలుపువాడు లక్ష్మి, వైకుంఠమునకన్నను నాకు ప్రియుడు.

అ—అట్టివాడికమీద నింకొక డేర్పడునా.

కృ—ఇకమీదను వానికి సమానుడుండడు.

అధ్యేష్యతేచ య ఇమం ధర్మ్యం సంవాద మావయోః
జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్ట స్స్యా మితి మే మతిః॥ ౭౦

(౭౦) అ—దీని పారాయణముచేయువారి కేమి ఫలము.

కృ—అట్టివాడు జ్ఞాని యగును.

శ్రద్ధావా ననసూయశ్చ శృణుయాదపి యో నరః
సోఽపి ముక్త శ్శుభా ల్లోకాన్ప్రాప్నుయా త్పుణ్యకర్మణామ్॥ ౭౧

(౭౧) అ—వినినవాని కెట్టి ఫలము.

కృ—సర్వపాపములచేత విముక్తుడయి యుత్తమగతి బొందును.

కచ్చి దేత చ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా
కచ్చి దజ్ఞానసమ్మోహః ప్రణష్ట స్తే ధనంజయ॥ ౭౨

(౭౨) అ—గీత ముగిసెనా.

కృ—ఏకాగ్రమనసుతో వింటివా, అజ్ఞానము వీడెనా.

అర్జున ఉవాచ.

నష్టో మోహః స్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదా న్మయాఽచ్యుత
స్థితోఽస్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ॥ ౭౩

(౭౩) అ—అచ్యుతా, నీ యనుగ్రహమువలన నాకు విపరీతజ్ఞానము నశించినది. యథార్థవస్తు తత్త్వజ్ఞానము కలిగెను.

కృ—ఇంకను తెలియవలసిన విషయముండిన నడుగుము.

అ—సందేహములొలగి స్థిరచిత్తుడనయి యున్నాను. నీమాట వినియెదను.

సంజయ ఉవాచ.

ఇ త్యహం వాసుదేవస్య పార్థస్యచ మహాత్మనః
సంవాద మిమ మశ్రౌష మద్భుతం రోమహర్షణమ్॥ ౭౪

(౭౪) ధృతరాష్ట్రుడు—ఈవిషయము నీకెట్లు తెలిసెను.

సంజయుడు—ఇట్లద్భుతమయి, రోమహర్షణమగు కృష్ణునికి, మహాబుద్ధిమంతుడగు అర్జునునికి జరిగిన ఈసంవాదమును నేనువింటిని.

వ్యాసప్రసాదా చ్ఛ్రుతవా నేత ద్గుహ్యతమం పరమ్
యోగం యోగేశ్వరా త్కృష్ణా త్సాక్షాత్కథయ స్స్వయమ్

(౭౫) ధృ—ఎట్లు వినగలిగితివి.

సం—పరమరహస్యమగు నీయోగశాస్త్రమును యోగీశ్వరులయిన కృష్ణుడు ప్రత్యక్షముగ తానే చెప్పుచున్నపుడు వ్యాసానుగ్రహమువలన నేను వింటిని.

రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాద మిమ మద్భుతమ్
కేశవార్జునయోః పుణ్యం హృష్యామిచ ముహుర్ముహుః॥ ౭౬

(౭౬) ధృ—యుద్ధము విషయము చెప్పుము.

సం—కొంత తాళుము. కేశవార్జునుల పావనమయిన యీయద్భుత సంవాదమును మరిమరితలచి యానందింప నిమ్ము.

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూప మత్యద్భుతం హరేః
విస్మయో మే మహాన్ రాజన్ హృష్యామిచ పునఃపునః॥ ౭౭

(౭౭) ధృ—ఇకనయినను చెప్పెదవా.
సం—అద్భుతమయిన, విశ్వరూపమును దలచితలచి యానందింప నిమ్ము.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ॥ ౭౮

(౭౮) ధృ—ఎవరికి జయమగును. సం—నీకేమి తోచుచున్నది.
ధృ—నాపుత్రుల కని.
సం—ఎచట అన్నివస్తువుల స్వభావమునకు నీశ్వరుడయిన కృష్ణపరమాత్మ యున్నాడో, ఎచ్చట ధనుర్ధరుడయి యర్జునుడున్నాడో, అచ్చట లక్ష్మియు, విజయము, ఐశ్వర్యము, నీతియు స్థిరముగ నుండునని నాయభిప్రాయము.

ఇతి శ్రీమహాభారతే శతసహస్రికాయాం సంహితాయాం వైయాసిక్యాం
శ్రీభీష్మపర్వణి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే మోక్షసన్న్యాస
యోగోనామ అష్టాదశోఽధ్యాయః.

శ్రీకృష్ణపరమాత్మనేనమః.

శ్లో॥ యదక్షరపదభ్రష్టం మాత్రాహీనంతు యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోస్తు తే॥

శ్రీ

భగవద్గీతా సంగ్రహోపన్యాసము.

శ్రీభగవద్గీతయొక్క 18వ అధ్యా॥ 69 శ్లోకమునందు తన మాహాత్మ్యమును తన భక్తులకు చెప్పువానికంటెను మేలుచేసినవా డితరుడు తనకుండలేడనియు, ఇకమీదను వానికంటె ప్రియమయినవా డుండడనియు శ్రీకృష్ణభగవానుడు చెప్పియున్నాడు. శ్రీకృష్ణునియాజ్ఞ ననుసరించి శ్రీలక్ష్మణాచార్యులవారు చెన్నపురియందు, 15 సం॥లుగ మతత్రయమునందు శ్రీభగవద్గీతను కాలక్షేపము చెప్పుచు శ్రీకృష్ణుని పరమకటాక్షమునకు పాత్రులగుచున్నారు. శ్రీభగవద్వాక్యప్రకారము వీరు భగవంతునికి ప్రియతములని మనము దృఢముగ నమ్మవచ్చును. రెండున్నర సం॥లు ఉపన్యసించి శ్రీభగవద్గీతను సమాప్తిచేసిరి. అపుడు 18 అధ్యా॥లు సంగ్రహముగ నుపన్యసించిరి. ఆయుపన్యాసమునందలి విషయము నాబుద్ధికి గోచరించినమట్టుకు వ్రాయుచున్నాను.

శ్రీభగవద్గీత 2 అధ్యా॥ 11 శ్లో॥ మొ॥ 18 అధ్యా॥ 66 శ్లో॥ వరకే తత్త్వార్థయుపదేశము చేయబడెను. అయినను భగవంతుని సేవించునపుడు వాహనమునుగూడ సేవించునట్లే [illegible] శ్లోకములకు పూర్వ ఉత్తరభాగములందుండు శ్లో॥లు సహా అధ్యయనీయములేను. 4 అధ్యా॥ 8 శ్లో॥ చెప్పినట్లు దుష్టశిక్షణము శిష్టరక్షణము గావింప ప్రతియుగమందు స్వామి అవతరించుచుండినను, కలియుగజనులకు నాయువు, బుద్ధి, గ్రాహ్యశక్తి, శ్రద్ధ మొదలగునవి స్వల్పముగాన భగవంతుడు యీయుగమునందు అవతరించుటకు కోరలేదు. కనుకనే ఆయనకు త్రియుగుడు అనగా మూడుయుగములం దవతరించువాడు అని ప్రహ్లాదుడు శ్రీభాగవతమందు చెప్పినాడు. త్రియుగుడనుటకు ఆరుగుణములు గలవాడని మరియొకయర్థము. కలియుగమందు తనయవతారము లేనందున తనప్రతినిధిగ భగవద్గీతను లోకోద్ధారణార్థము శ్రీకృష్ణు డుపదేశింప నుద్దేశించెను. భారతయుద్ధమునకు ముందొకనాడు దుర్యోధనుడు అర్జునుడు యేకకాలమందు తమకు సహాయము కోరుటకయి శ్రీకృష్ణునిగృహమునకు బోయిరి. శ్రీకృష్ణు డపుడు నిదురించుటంజూచి దుర్యోధనుడు తనగౌరవమును చాటించి తలప్రక్క గూర్చుండెను. అర్జునుడు శ్రీకృష్ణునిపాదములు సేవించుభాగ్యము తనకు లభించినందులకయి పరమానందభరితుడయి పాదముల ప్రక్క గూర్చుండియుండెను. పిమ్మట శ్రీకృష్ణుడు కన్నులు దెరువగా దుర్యోధనుడు స్వామి[illegible] సమస్తబలములు నిమ్మనివేడెను. అర్జునుడు నిరాయుధుడగు శ్రీకృష్ణుడొ[illegible]డుండుటయే తమకు శుభప్రదమని యెంచి ఆతనిగోరెను. శ్రీకృష్ణుడు దుర్యోధనుని [illegible] సంతోషింపి ఆతనిపంపివేసి, వృథాకాలయాపనము చేయుటకు మారుగ నర్జునుని [illegible] సేయునట్లు సుసిద్ధత్త్రము చేసెను. ఈయుద్ధవిషయమును రాజగు ధృతరా[illegible] మంత్రియగు సంజయుడు చెప్పుచున్నాడు.

1-వ అధ్యాయము.

(1) ధృ-సంజయా కురుక్షేత్రము పుణ్యభూమి యగుటవలన నా పుత్రులును పాండుపుత్రులును యుద్ధమున విముఖులయిరా. (2) సం-నీపుత్రుని స్పర్శమువలన భూమాహాత్మ్యము సహా తగ్గిపోవును. నీపుత్రుడు పాండుసైన్యమునుచూచి ద్రోణుని సమీపించెను. (3) భయముతో శత్రుసైన్య మాతనికి జూపెను. (4, 5, 6) శూరులగు ప్రతిపక్షుల నామములను దెలిపెను. మనప్రక్క లేరాయని ద్రోణుడడుగగా, (8) యింతువారిని దెల్పెను. (9) వారలు నిష్ప్రయోజకులని తెల్పెను. (10) మనకు జయములేదని చెప్పెను. ఇపుడేమి చేయుమనెదవని యాచార్యుడడుగగా, (11) వృద్ధుడుగాన భీష్ముని రక్షింపవలెననెను. (12) ఈవిషయమెరిగి భీష్ముడు శంఖము పూరించెను. (14) కృష్ణార్జునులు తమశంఖములు పూరించిరి. (18) ఇతరరథికులు వేరువేరుగ పూరించిరి. (19) దుర్యోధనునిగుండె లదరెను. (21) హృషీకేశుని సంకల్పమాత్రమున, అర్జునుడు యుద్ధసన్నద్ధుల జూడగోరెను. (24) శ్రీకృష్ణుడు రథముతోలెను. (26) కృ-వారలనుజూడుము. (28) అ-బంధువులజూచి సర్వయింద్రియములు తపించుచున్నవి. కృ-ఈదుఃఖమేలనీకు. (31) అ-అపశకునము లగుచున్నవి. కృ-ప్రతిపక్షులకు.(33) అ-అట్లైనను సహించలేను. కృ-రాజ్యము లభించును. (35) అ-త్రైలోక్యములయినను వలదు. (36) (అర్జునుడు వారుబంధువులని పశ్చాత్తప్తుడాయెను.) కృ-వారికి నీపై పశ్చాత్తాపము కలుగలేదే. (38) అ-వారు ఆశాపీడితులు. కృ-నీకుమాత్రము ఆశలేదా. (39) అ-నేనాశను వదలితిని. (40 మొ॥ 44 వరకు) అర్జునుడు యుద్ధమువలన గలుగు అనర్థముల దెల్పెను. (45) అర్జునుడు తాను చేయబోయినపాపమునకై యాశ్చర్యపడెను. కృ-యుద్ధమందు వారు నిన్నుచంపుదురు. (46) అ-అదియును నాకు మేలేను. (47) అర్జునుడు ధనుస్సు ధరించుపర్యంతము తన్ను కృష్ణుడు తొందరపరచునని యెంచి దానిని క్రిందపడవైచి తానుండుతావు విడిచి పెండ్లికొడుకు కూర్చుండునటుల రథముమధ్యమునకు బోయెను.

2-వ అధ్యాయము.

(1) ధృ-శ్రీకృష్ణు డర్జునుని యుద్ధమునకు ప్రేరేపింపక విడిచెనాయని యడుగగా సంజయుడు సంగతిని దెలిపెను. (2) కృ-దుఃఖమేల కల్గెనని మరల యారంభించెను. (3) పరంతపా, యుద్ధమునకు లెమ్ము. (పరంతప యనగా శత్రువుల తపింపజేయువాడా యనియును, లేక, నీవు కర్మము చేయునపుడు పరమాత్మని దలపుమనియు నర్థము.) (4) అ-భీష్మద్రోణులు పూజనీయులుకాన జంప శంకించెద. కృ-వారల నవశ్యము చంపవలయును. రాజ్యము లభించును. (5) అ-అట్లు సంపాదించుటకన్న బిచ్చమెత్తుట మేలు. కృ-నీజన్మము అట్టికర్మము చేయవలసినదిగ నుండలేదు. (7) అ-నాకు

కార్పణ్యదోషముచే యుక్తాయుక్తపరిజ్ఞానము లేకున్నదిగాన నీవు సరియైనది తెల్పి నాకు శ్రేయస్సుకలిగింపుము. నేను నీకు శిష్యుడను. (కార్పణ్యమునకు మరియొక అర్థము వేదాంత విచారములేమి) నాకు వేదాంతము బోధింపుము. కృ-శిష్యుడనంటివే. కపట శిష్యుడవా. అ-ప్రపన్నుడను. కృ-వేదాంతమేల. రాజ్యము సంపాదింపుము. (8) అ-వలదు. (9) అ-ఇట్లుత్తరమును నిలిపివేసెను. ఈయతిశయమునకై సంజయుడు హా, అనగా ఆశ్చర్యమనెను. (11) కృ-వచనములు పండితునివలెను, అనుష్ఠానము మూఢునివలె నున్నదని పరిహాసము చేసెను. అ-భీష్మద్రోణులకై దుఃఖింపవలదా. (12) కృ-ఆత్మనిత్యమే. అ-ఆత్మ యట్లైనను శరీరమునకు వలదా. (13) కృ-వేరుశరీరము వచ్చును. అ-వారలకు గాకున్నను నాకై దుఃఖమగునే. (14) కృ-మమతను విడలుము. అ-ఏల ఆశవిదలుట, (15) కృ-అట్లు వదలినవారు మోక్షార్హులు. అ-నీయభిప్రాయమును సంగ్రహముగ దెల్పుము. (16) కృ-శరీరమునకై ఆత్మకై దుఃఖింపకుము, మమతను వదలుము. (17,18) (కృష్ణుడీవిషయము వివరించి యుద్ధముచేయు మనెను.) అ-నేను యుద్ధముచేయవలయునని నీకేల యింతయక్కర. కృ-భారతా ! నీవట్టివంశమున జనించితివిగాన. అ-ఆత్మకు నాశములేకుండిన యేల యెల్లవారుండునట్లు తలచెదరు. (19) కృ-అట్లెంచువారు మూఢులు. అ-శరీరమునకు జననమరణాదులు మొదలగు దోషములున్నవే. (20) కృ-ఉండినను ఆత్మకు సంబంధములేదు. (21) కృ-విననిదోష మట్లుతోపించును. అ-భీష్మద్రోణులు పోవుదురే. (22) కృ-క్రొత్తశరీరములు వచ్చును. అ-వారలకు శ్రమగల్గునే. (23) కృ-ఆత్మకు దేనిచేతను శ్రమలేదు. (25) కృ-ఇట్టియాత్మకయి దుఃఖింపవలదు. (26) కృ-నీపక్షమే మంచిది. చంపినవారికి పుణ్యపాపము లున్నవనిన యోచింపవచ్చును. ఆత్మ శరీరముతోడనే పోవునను వెడల శరీరమిచ్చటనే పోవునుగాన యుభయమక్కరలేదు. (27) కృ-పుట్టుచావులు దప్పనివగుటచే దుఃఖమువలదు. ఆత్మనిత్యము. శరీరము తానేపోవును. అ-అదియకదా దుఃఖకారణము. (28) కృ-ప్రకృతియొక్క చేరికయేకదా. ఏలదుఃఖము. అ-శరీరాత్మలకై యెల్లవారలు దుఃఖించుచుండగ నన్నేల దూషించెదవు. కృ-అట్టివారు మూఢులేను. అ-నామూఢత్వమునకు నీవుకారణము. ఏలయన, గురువు బాగుగ బోధించినగదా శిష్యునికి బుద్ధికలుగును. కృ-గొప్పవానియొద్ద విద్యనేర్చినవాడు మూఢుడైతే అతనితప్పు కాదు. అర్జునుడు తనమూఢ్యమునకయి దుఃఖించెను. (29) కృ-నీమూఢత్వముగాదు. విషయము కఠినము. (30) కాన నిట్టివిషయమునకు దుఃఖింపకు. (31) కృ-అంతఃకరణశుద్ధికయి స్వధర్మము చేయుము. అ-యుద్ధము [illegible]ండినట్లు స్వధర్మము చేయనగును. (32) కృ-సంభవించినదాని వదలకుము. [illegible] పాపము అపకీర్తియు కల్గును. అ-నావంటి శూరునికేల యపకీర్తి. (35)

కృ-ఇప్పటి నీకొలను వేరుగాన (36) దుర్యోధనాదులే నిన్ను జూయడని చెప్పరు. అ-జయముగలుగునా. (37) కృ-ఏదియైనను మేలని యోచుము. (38) కృష్ణుడు యుద్ధము చేయునపుడు మనసుంచుకొను క్రమముజెప్పెను. అ-వేదాంతము వినకయేపోవుటకు చింతగనున్నది. (39) కృ-వినుము. (40) నివృత్తికర్మ ఫలముగలది. (47) అధికఫలదాయకమగుటచే అట్టికర్మజేయుము. (51) అట్లు చేసిన మోక్షముగల్గును. (54) అ-నివృత్తికర్మ వల్ల జ్ఞానముకలిగినవారెట్లుందురు. (55) కృ-అజ్ఞానిలక్షణముచెప్పెను. (69) కృ-ప్రాణులరాత్రి జ్ఞానికిపగలు. ఎల్లప్రాణులపగలు జ్ఞానికిరాత్రి. అనగా అజ్ఞానులు శబ్దాది విషయములందు మెలకువ కలిగియున్నారు, జ్ఞాని అట్లులేదు, ఆత్మధ్యానము వీరికిలేనందున అవిషయము వీరికిరాత్రి, తదేకధ్యానమువల్ల జ్ఞానికిపగలు. (70) సముద్రము యితరనదుల నీళ్లనుకోరనటుల జ్ఞాని దేనినికోరడు. వాడేమోక్షార్హుడు. అ-కొంతకాలమునను ముందుగనే యీవిషయము బోధింపరాదా. (72) కృ-ఇట్టిస్థితి కడపట లభించినను మోక్షమొసగువేను.

3-వ అధ్యాయము.

(1) అ-జనార్దనా! కర్మకన్నను జ్ఞానము శ్రేష్ఠమైతే కర్మమేల జేయుమనుచున్నావు. (3) కృ-ఆరెండు యోగ్యతకు తగినట్లున్నవి. (7) కర్మ చేయవలసిన విధిచెప్పి, (8) అవశ్యము కర్మము జేయుమనిరి. అ-కర్మము చెడ్డదనియంటివే. (9) కృ-స్వప్రయోజనకర్మ చెడ్డది. యజ్ఞార్థమయినకర్మ నివృత్తికర్మ నేయుము. అ-ఈవిషయము నీవే చెప్పుచున్నావా, శాస్త్రమున్నదా. (10 మొ॥ 13 వరకు) కృ-సర్వేశ్వరునియాజ్ఞ. దేవతలు సంతృప్తులగుదురు. అ- దేవతాప్రసాదము నాకువలదు. (41) కృ-లోకక్షేమార్థము చేయుము. అ-చేయను. (16) కృ-అట్లు చేయనివాడు పాపి. అ-ఋష్యాదులు కర్మము వదలలేదా. (17) కృ-వారట్టి సమయములందు ధ్యానము చేయుచుండిరి. (19) నీకీ యోగ్యతలేనందున కర్మము నేయుము. అ-మావారలు కర్మ చేసిరా. (20) కృ-జనకాదులు చేసియున్నారు. అ- వారికి జ్ఞానము లేకపోయెను, నేను జ్ఞానిని. (29) కృ-నీవు జ్ఞానివైతే లోకమునకయి చేయుము. (30) కర్మ చేయువిధము చెప్పిరి. అ-నీవు చెప్పుకర్మ నేసెదను. యుద్ధముచేయను. (35) కృ-పరధర్మము భయావహము గాన స్వధర్మము చేయుము. (36) అ-నివృత్తికర్మ చేసినను మనసున ఆశయుండును నే. (37) కృ-అదే శత్రువని తెలియుము. (43) అశత్రువునే నశింపజేయుము.

4-వ అధ్యాయము.

అ-ఈవిషయము నీవు నాకిపుడే చెప్పుచున్నావా. (1) కృ- ఇదివరకే సూర్యాదులకు పరంపరగ నుపదేశముయినది. అ-అట్లయిన నాకేల మరల యీయుపదేశము. (2) కృ-[illegible] (4) అ-పురాతనుడయిన సూర్యునికి యుపదేశ[illegible] నీవె[illegible] (5) కృ-[illegible] జన్మములజెప్పితి. అ-నీకునూ[illegible] జన్మ[illegible]

నా. కృ-నాకు మీకు భేదమున్నది. నాపుట్టుక యవతారము. చావు అంతర్ధానము. (6) నాయిష్టముయినపు డవతరింతును. (7) ధర్మహాని సంభవించినపుడంతయు నవతరింతును. (9) నావృత్తాంతము తెలియుటయే ముక్తిహేతువు. (12) నావిషయము తెలియనివారు ఫలాపేక్షకులయి దేవతల నారాధించెదరు. అ-నేనుగూడ కర్మ చేయవలయునా, (13) కృ-నాల్గువర్ణములవారును జేయవలసినదే కాన నీవును జేయుము. (16) అ-కర్మము చేయుటకు కర్మభేదము తెలియదే. (18) కృ-భేదముచెప్పెను. (19 మొ॥ 23 వరకు) కృ-కర్మయందు జ్ఞానముచేరియున్నదని తెలిసి కోరికలేక కర్మచేయువాడు శ్రేష్ఠుడు (24) సర్వము బ్రహ్మార్పణముచేసినట్లయిన తప్పినను దోషములేదు. (ద్వై) బ్రహ్మాధీనమనియెంచి, [అద్వై] బ్రహ్మమే యనియెంచి, [విశి] బ్రహ్మమే జగత్కార్యమునకు కారణమనితలచి. అ-ఎల్లవానికి కర్మభేదమున్నదా. (25 మొ॥ 32 వరకు) కృ-భేదముచెప్పి ఫలాపేక్షలేక కర్మముచేయుమనెను. అ-అటులైతే కర్మమేచాలునా. (33) కృ-జ్ఞానము చేరవలెను. (ఈవిషయము 10శ్లోకములచే చెప్పిరి.) భారతా, జ్ఞానముగల్గి కర్మను చేయుము. లెమ్ము.

5-వ అధ్యాయము.

(1) అ-కర్మజ్ఞానములలో శ్రేష్ఠమయినదెద్ది. (2) కృ-రెండును శ్రేష్ఠములే. జ్ఞానము కష్టమయినది. కరము చొచ్చినట్లయిన సుఖము. అహంకారము విడవవలయును. అ-తాను జేయుకార్యమును కాదని యెవరయినను దలతురా. (8,9) కృ-నీవుకర్తకావుగాన నట్లు తలపకుము. అ-జీవాత్మ యంత లెక్కలేయినదియా. (15) కృ-జీవాత్మ అస్వతంత్రుడు. అట్లనుటయే జ్ఞానము. (18) సర్వప్రాణులను సమముగ భావించవలయును, (20) కృష్ణుడు కర్మ చేయువిధముచెప్పెను. (29) నానిర్బంధమువలన కర్మ చేయునట్లు తలపవలదు. మహదైశ్వర్యవంతుడగు స్నేహితునివలె నన్నెంచి కర్మచేయుము.

6-వ అధ్యాయము.

(1) కృ-నివృత్తికర్మవలన అంతఃకరణశుద్ధి యగును. (10) ఇట్టి శుద్ధమనస్కుడు ఆత్మదర్శనమునకు ప్రయత్నింపవలయు. (11) ధ్యానముచేయుటకు ఆసనవిధానము చెప్పెను. అ-ఇట్లు చేయుటకు ప్రయోజనమేమి. (15) కృ-మోక్షము. అ-భుజింపవచ్చునా. (16) కృ-అన్నియు మితముగ నుండవలయు. అ-అట్లయిన నిపుడే జ్ఞానికానగునా. (26) కృ-మెల్లమెల్లగ కావలయును. అ-ధ్యానమువలన లాభమేమి. (28) కృ-(ద్వై) సామీప్యం. (అద్వై) బ్రహ్మం. (విశి) సామ్యము కావచ్చును. పిమ్మట [illegible] శ్లోకములచే యోగపరిపాకముచెప్పెను. (32) కృ-ఈశ్లోకములోని కడపటిస్థితి కష్టము. (33) అ-మనసుచలించునదే. (34) దానిని గెల్చుటకష్టమే. (35) కృ-దానినిపో[illegible]న విడువరాదు. (36) కృ-మనసు నిల్పుట కుపాయముచెప్పిరి. (37 మొ॥ 39 [illegible]డు యోగభ్రష్టునిగతి యేమగుననియడిగెను. (40) కృ-వానికెపుడు చెడు

గు లేదు. (41) వానికిఫలమున్నది. (44) బి.ఎ, పాస్‌కు నాలుగేండ్లు చదివినను ఆంతయు చేరి ఫలముండును. ప్రాగ్వపుణ్యము చేర్చుకొనబడును. (46) కాన ధ్యానివి కమ్ము.

7-వ అధ్యాయము.

(నిర్బంధించి కర్మముచేయింపవచ్చును. బోధించి జ్ఞానముకల్గింపవచ్చును. భక్తిపుట్టించుట కష్టముగాన నీషట్కమందు కృష్ణుడు తనయందు భక్తికలుగుటకయి తెనగుణముల జెప్పెను.) (1) కృ=నాయందు మిగుల భక్తికల్గుమార్గము వినుము. (4) పంచభూతములు మనోబుద్ధ్యహంకారములు నావల్లనని యెరుగుము. అ=ఇన్నియా. (5) కృ=చేతన అచేతన ప్రకృతులు రెండు. వాటికి నేనే ఆధారము. (7) దారమందలి ముత్యములట్లు సర్వము నాయందున్నది. అ=నిన్నెవరును తలపరే. (13) కృ=మాయచేత. అ=దానిని ద్రోసినట్లయితే. (14) కృ=దానిని ద్రోయుటకు మీవలనగాదు. నన్నాశ్రయించవలెను. అ=ఆశ్రయించరే. (15) కృ=వారిపాపము. (16) కృష్ణుడు నాలుగు విధముల భక్తులను దెలిపెను. (18) కడపటజెప్పబడిన జ్ఞాని నాప్రాణమని నాయభిమతము. అ=అట్టిజ్ఞాని నేనెపుడగుదును. (19) కృ=అనేకజన్మములకు పిమ్మట. అ=ఇతరదేవతలను దలపరాదా. (20 మొ॥ 23 వరకు) కృ=ద్వేషమువల్లకాదు. వారిదుష్ఫలము స్వల్పము. కాన నన్నారాధించుము. అ=నిన్నారాధించిన ఫలమేమి. (29, 30) కృ=పరబ్రహ్మము నెరుగుదురు. మరణకాలమందు నాస్మృతికల్గును.

8-వ అధ్యాయము.

(1) అ=బ్రహ్మము మొదలగువాని దెల్పుము. (3, 4) కృష్ణుడు ఆవిషయము చెప్పెను. (5) అంత్యకాలమందు నన్నుదలంచువాడు నన్ను చేరును. అ=కడపట నీస్మరణ కలుగవలెనే. (7) కృ=అందుకయి సదా నన్ను ధ్యానింపుము. అ=ఏప్రకారముగ (9) కృష్ణుడు ధ్యానించు విధము చెప్పెను. అ=ఇట్లుచేయుట శ్రమగనున్నదే. నీవద్దచేరిన పిమ్మట యెన్నాళ్ళుండవచ్చును. (15) కృ=ఎల్లకాలముండవచ్చును. అ=[illegible]శాశ్వతమయిన స్థలము వేరేదియైన నున్నదా. (16) కృ=బ్రహ్మలోకముకూడ అశాశ్వతమేను. అ=బ్రహ్మకును నాశముగలదా. (17) కృ=కలదు. అ=నీకు. (20) కృ=నాకు లేదు. (అర్జునుడు ఇట్టిమహాత్ముని నెట్లులారాధించుట యని చింతించెను.) (22) కృ=నేనుభక్తి దప్ప సులభమిగోరను. అ=నీసమీపమునకు వచ్చుటకును ఇతరలోకములకు బోవుటకును మార్గభేదమున్నదా. (24, 25) కృ=భేదము జెప్పెను. అ=ఇక ముగిసినదా యీవిషయము. (28) కృష్ణుడు అర్జునునికి అశ్రద్ధకలిగినదని తెలిసి గీతాఫలము సెప్పెను.

9-వ అధ్యాయము.

(4) కృ=సర్వవస్తువులలో నున్నాను. అ=ప్రాణులలో నిన్ను [illegible] (11) కృ=నాయ మూఢులు అ=నిన్ను భజించువార లెట్టివారు. (13) కృ=[illegible] [illegible]

త్ములు. అ=ఇతరదేవతల పూజించరాదా. (16) కృ=నేనే సమస్తమును అగుచున్నాను. (21) ఇతరుల పూజించితే పునర్జన్మము కల్గును. అ=నిన్నాశ్రయించితే. (22) కృ=నేను కాపాడుదును. అ=ఈపరమాత్మునెట్లారాధించుటయని యోచించెను. (26) కృ=ఒకపత్రము పుష్పము ఫలము జలముభక్తితో సమర్పించిన చాలును. అ=ఈవిధి బ్రాహ్మణులకా, యెల్లవారలకా. (29) కృ-నేను సర్వసముడను. నాకు భేదములేదు. అ=స్త్రీలకు కూడనా. (32) కృ=అవును. (34) ఇట్లగుటచే నాయందు మనసుగల్గి, భక్తిగల్గి యుండుము. నన్నుపూజింపుము. నమస్కరింపుము. నేను రక్షించెదను.

10-వ అధ్యాయము.

(1) కృ=నీహితార్థమయి మరియొకమాట చెప్పెదను. (4,5) సమస్తగుణములు నావల్లనే కల్గుచున్నవి. (10) నన్ను భజించువారలకు నన్నుచేరుటకయి జ్ఞానమిచ్చెదను. అ=7 అధ్యా॥ 7 శ్లో॥న చెప్పినట్లు సమస్తము నీయందున్నదాయనిన స్వానికినోపముగల్గు ననియెంచి, (12) స్తోత్రముజేసి. (17) నీయంశగల వస్తువులపేర్లు జెప్పుమనెను. (19) కృ=వినుము. (21 మొ॥ 39 వరకు) చెప్పెను. అ=ఇవియేనా యని యడిగెను. [40] కృ=నాయంశముల కంతములేదు. స్వల్పముగ జెప్పితి. అ=వేరుపదార్థముల నెట్లు నీయంశయని యెరుగగలను. [41] కృ=విశేషము గలవన్నియు నాయంశమేను. అ=విశేషముగల్గియుండు గుఱ్ఱము మొదలగువాటిని నీవని పూజింపవలెనా. [42] కృ=అది మందబుద్ధులకు నీకుగాదు.

11-వ అధ్యాయము.

[1] అ=నాయజ్ఞానమువీడెను. [3] నీవుచెప్పినమాటనమ్మితి. అరూపమునుజూడగోరెద. కృ=ఈరూపమునుజూడు. అ=దీనినిజూచియే మోసపోతిని నీయీశ్వరరూపమును జూడగోరెద. [4] నీవు తలచినట్లయిన అయోగ్యునకయిన జూపగల్గుదువు. [5,6] కృ=చూడుమనెను. అ=జయము జూడగోరెద. [7] కృ=దానిగూడ జూడుము. [8] దివ్యదృష్టి నిచ్చుచున్నాను. [10 మొ॥ 13 వరకు] అర్జునుడుచూచి, [14] సేవించి, [15] చూచినవాటిని జెప్పెను. అ=బ్రహ్మనున్న బ్రహ్మయందుండెడి రుద్రునిన్ని [అద్వైతము] ప్రజల కధిపతియును భూమియనెడు పద్మమునకు మధ్యమయిన మేరుపర్వతమనెడి యాసనమున నున్నవాడునునగు బ్రహ్మను జూచుచున్నాను. [20] లోకములు బెదరుచున్నవి. కృ=ముఖమున జూడుము. [25] అ=వల్లకాదు. కాపాడుము. కృ=నీవుకోరినది చూడుము. [26] అ=ఎల్లరు నాశమగుచున్నారు. [31] ఉగ్రరూపుడవగు నీవెవడవు. [32] కృ=సర్వసంహారమూర్తిని. అ=భీతిజెందెను. కృ=పాండవులను మాత్రము చంపను. [33] వీరిని జయింప నాకు శక్తియున్నను నీయశస్సుకయి చెప్పుచున్నాను. నీవు నిమిత్తముగనుండుము. [36] అ=స్తోత్రముజేసెను. స్తోత్రముచాలదనెను. కృ=ఈరూప

ము మరవుదునా. [40] అ=నీకు అన్నిదిక్కులలోను నమస్కారము [41]నేవిట్టివాఁడవని తెలియక చేసిన తప్పులను మన్నింపవే దేవ. [45] నీనిజరూపమును జూచి సంతోషించితి, [47] కృ=పరమానుగ్రహముచేతనే యీరూపమును జూపితిని. [35] సంజయుఁడు=శ్రీకృష్ణుఁ డర్జునుని యూరడించెను. [50] అ=నీసౌమ్యమయిన మానవరూపమును జూచి స్థిమితపడితిని. [55] కృ=పరమాత్మను దెలిసికొనుటకు భక్తికారణము. దానికి కర్మము కారణము గావున నాయొక్క కర్మము చేయుము.

12-వ అధ్యాయము.

[మొ॥ 5 వరకు] అ=[ద్వైత] మోక్షమునకు నీయుపాసన శ్రేష్ఠమా, అక్షరయుపాసన శ్రేష్ఠమా. కృ=అక్షరము శ్రీఘ్రయుపటచేత మనసు చలించును గాన నాయుపాసనయే శ్రేష్ఠము. [అద్వైత] అ=సగుణోపాసన శ్రేష్ఠమా, నిర్గుణోపాసన శ్రేష్ఠమా. కృ=నిర్గుణోపాసన కష్టముగాన, సగుణోపాసనయే శ్రేష్ఠము. [విశి] అ=నీయుపాసన శ్రేష్ఠమా, ఆత్మోపాసన శ్రేష్ఠమా. కృ=ఆత్మోపాసన కష్టతరము గాన నాయుపాసనయే శ్రేష్ఠము. [6,7] ఇట్లుపాసించితే సంసారవిముక్తి గావింతును. [8 మొ॥ 20 వరకు] కృ=భక్తిమంతు లుండవలసిన విధము దెల్పి యిట్లు చేయువారు నాకు మిగుల ప్రియులనిరి.

13-వ అధ్యాయము.

[1] అ=6 విషయముల జెప్పుము. [2,3] కృ=[ద్వైత] ప్రపంచము క్షేత్రము, విష్ణు ముఖ్యక్షేత్రజ్ఞుఁడు, ఒక్కొక శరీరములోను ముఖ్య అముఖ్య క్షేత్రజ్ఞు లున్నారు. [అద్వైత] శరీరము క్షేత్రము, ఆత్మ క్షేత్రజ్ఞుఁడు, అయాత్మయే పరమాత్మ. [విశి] శరీరము క్షేత్రము, ఆత్మ క్షేత్రజ్ఞుఁడు, క్షేత్రక్షేత్రజ్ఞులు భగవదధీనము, ఇట్లెఱుఁగుటె జ్ఞానము. [8 మొ॥ 12 వరకు] జ్ఞానసాధనము జెప్పెను. [13 మొ॥ 18 వరకు] [ద్వైత,అద్వైత] పరమాత్మస్వరూపము. [విశి] ఆత్మస్వరూపము. [19]ఈసంగతుల నెఱుంగువారు మోక్షార్హులు. [30]పైనజెప్పిన 20 జ్ఞానసాధనములను శరీరాత్మలభేదము దెలియువారే మోక్షార్హులు.

14-వ అధ్యాయము.

అ=సమస్తము జరుగుట భగవంతునివల్లనా, ప్రకృతివల్లనా. [1 మొ॥ 8 వరకు] కృ=నావలననే. [5] గుణములే యిందునకు గారణము. [6 మొ॥ 17 వరకు] గుణముల తత్త్వము దెల్పెను. [18] అయాగుణములు గలవారి పోవుస్థలములు దెల్పెను. [19] గుణములే కారణమని తెలిసిన మోక్షము. అ=ప్రకృతితోడనే మోక్షమునకు బోవలయునా. [20] కృ=తోడనె పోవలయు. [21] అ=దాని నెట్లు త్రోయవలయు. [26] కృ=శరణాగతిచేసి, అట్లు చేసిన [ద్వైత]లక్ష్మీసమీప్యము లభించును. [అద్వైత]నిర్గుణపరబ్రహ్మను పొందవచ్చును. [విశి] ప్రకృతిబంధరహిత శుద్ధాత్మస్వరూపము లభించును. [27] వీరికి నే నాధారము.

15-వ అధ్యాయము.

అ-14వ అధ్యా॥ ఏలనుపదేశించితివి. కృ-ఇది వృక్షరూపమయి వారికి బద్ధపడియున్నదిగాన దీని నెఱుఁగవలయును. (3) దీనిని అసంగశస్త్రముతో ఛేదించి, (4) (ద్వైత, అద్వైత) పరమాత్మను, (విశి) ప్రకృతిబంధరహిత శుద్ధాత్మస్వరూపమును వెదకవలెను. అ-ఈవిషయము బోధించుటకు నీకేల యింతయక్కర. (7 మొ॥ 11 వరకు) కృ-నావస్తువుగాన, (12) కృ-మీకుగల్గు సకలసౌకర్యములు నావల్లనే జరుగుచున్నవి. (14)కృ-మీరుభుజించినది నేను జీర్ణముచేయించుచున్నాను. (15) నేను సమస్తము నెఱిగినవాఁడను ఫలదాతయును. (16,17) ప్రకృతితోచేరిన ఆత్మ క్షరుఁడు. చేరని ఆత్మ అక్షరుఁడు. నేను వీరి కధికుఁడను. (19) నన్ను పురుషోత్తముఁడని యెఱింగినవాఁడే తెలిసినవాఁడు. (20) ఈవిషయ మెఱిగిన మోక్షము గలుగును.

16-వ అధ్యాయము.

అ-ఈగీత యెవనికి ఫలించును. (3) కృ-దేవస్వభావులకు. (4 మొ॥ 20 వరకు కృష్ణుఁడు అసురస్వభావమును చెప్పెను.) అ-దీని సంగ్రహముగ దెల్పుము. (21)కృ-నరకద్వారములు కామ, క్రోధ, లోభములని తెలియుము. అ-ఈశాస్త్రమును దెలిసి నమ్మవలెనే (23) కృ-నమ్మనివారు పాడగుదురు. (24) ఇది నీవంటి ఆస్తికునికే కాన, దీనిని దెలిసి నడచుకొనుము.

17-వ అధ్యాయము.

(1) అ-జ్ఞానము లేకపోయినను శ్రద్ధయుండిన చాలునా. కృ-శ్రద్ధకుదగిన ఫలము. అ-శ్రద్ధలో భేదమున్నదా. (కృష్ణుఁడు 22 శ్లోకమువరకు ఆహారము, యజ్ఞము, తపస్సు, దానము వీనిభేదముచెప్పి, దీనిని దెలిసి రాజతామసములను ద్రోసి, సాత్త్వికప్రకారము నడచుకొనుమనెను.) అ-అట్లునడచునపుడు యీరెండుగుణములు కలియునే, (23) కృ-ఓం, తత్, సత్ అను నానామమును దలచిన ఆపాపము లంటవు. అ-జ్ఞానము మాత్ర ముండిన చాలునా. (28) కృ-శ్రద్ధలేకుండిన ప్రయోజనము లేదు. నిశ్చయము.

18-వ అధ్యాయము.

(1) అ-సన్న్యాసమునకు త్యాగమునకు భేదమున్నదా. (2, 3) కృ-అర్థభేదము లేదు. అభిప్రాయభేదము లున్నవి. (4) నేనుజెప్పు నిశ్చయమును వినుము. (6) కృ-అహంకార మమకారములను ఫలేచ్ఛను విడవవలయును. (7) కర్మమును విడిచితే తామసత్యాగ మగును. కష్టమని విడచిన రాజసత్యాగము. ఫలేచ్ఛవదలి చేయవలసిన దానిని జేయుట సాత్త్విక త్యాగము. (12 శ్లో॥ వరకీ విషయము జెల్పి) కృ-దీనిని జేయుదువా. అ-అట్లే చేసెదను. కృ-నీవు చేయుచుంటి నని యహంకరింపకు. అ-నేజేయుకార్యమును

హంకారమేల వదలవలెను. (14) కృ-5 కారణములు ప్రతికార్యమునకు. (17 వరకే విషయము చెప్పెను) అ-ఇందునకు ప్రమాణమున్నదా. (18) కృ-ప్రమాణము దెల్పిరి. అ-వేదప్రమాణ మొక్కటిగనుండగ భేదమేల కల్గుచున్నది. ప్రమాణ మొక్కటియైనను నానాగుణమునకు దగినట్లు వారికి యర్థమగుచున్నది. కాన జ్ఞానము, కర్మ, కర్తల మూడుభేదములను, దీనికి కారణమగు బుద్ధి, ధైర్యము, సుఖము వీనిభేదములను వినుమని చెప్పి, (40) సర్వప్రాణులు మూడుగుణములకు లోబడినవారని ముగించెను. అ-ఇపుడేమి కర్తవ్యము. కృ-ఇచటికేలవచ్చితివి. అ-మరల యుద్ధముసేయ ప్రేరేపించెదవా. కృ-పెద్దలమాట నమ్మవలెను. అ-పెద్దలేమి చెప్పిరి. (41) కృ-నాలుగువర్ణముల వారల ధర్మములను చెప్పెను. అ-క్షత్రియకర్మయగు యుద్ధమందు దోషమున్నదే. (48) స్వకర్మ దోషయుక్తమయిన ధయినను బాధకముగాదు. (51 మొ॥ 55 వరకు) ఈలోకమున కర్మ మునేసిన మోక్షముగల్గును. (56) కర్మసేయువిధము చెప్పిరి. (57) కృ-నన్నుతలచి కర్మ చేయుము. అ-నాకు యిష్టములేదు. (58) కృ-అహంకారముచే జేయకుండిన పాడౌదువు. అ-చేయను. (60) కృ-ప్రకృతియే నిన్నుజేయించును. అ-అచేతన ప్రకృతికంత శక్తియా. (61) కృ-సర్వప్రాణుల శరీరములను యంత్రములందుండి యీశ్వరుడుత్రిప్పుచున్నాడు. అ-సరిగా త్రిప్పవలయునే. (62) కృ-శరణుబొందుము. (63) కృ-నీమనసునకు దోచినట్లుచేయుము. (అర్జునుడు కృష్ణుడు దానీనభావము జూపెనని దుఃఖించెను.) కృ-ఉదాసీనభావము గాదు. యుక్తాయుక్తము యోచించుకొమ్మంటిని. (64) కృ-నీవునాకు పరమయిష్టుడవుగాన పరమరహస్యమును జెప్పెదను వినుము. అ-ఇంకను హెచ్చైన రహస్యమున్నదా. కృ-9 అధ్యా॥ 34 శ్లోకమందు ఇదివరకే చెప్పితిని మరల దాని జెప్పుచున్నాను వినుము. (65) కృ-నాయందే మనసుకలిగి, భక్తికలిగియుండుము. నన్నారాధింపుము. నాకు నమస్కరింపుము. నన్నే చేరుదువు. ఇది సత్యమని నీకుప్రతిజ్ఞ చేయుచున్నాను. నాకు ప్రియుడవు. (అర్జునుడు కృష్ణుడు తానుస్వయముగ గాపాడునని చెప్పలేదని వ్యసనపడెను. అపుడు భగవంతుడు చరమశ్లోక ముపదేశించెను. చరమశ్లోకమనగా కడపటి శ్లోకమని యర్థముకాదు. ఈశ్లోకమున కుత్తరభాగమున నింకను శ్లోకములున్నవి. దీనిభావమేమనగా కడపటి యుపాయమనియు, ఉపదేశ మీశ్లోకముతో ముగిసినందున ఉపదేశమున కడపటిదనియు.) (66) కృ-ధర్మములన్నిటిని పరిత్యాగముచేసి నన్నొక్కనినే శరణముగ నాశ్రయింపుము. నేనునిన్ను పాపములన్నిటినుండియు విడిపింతును. చింతపడకుము. (ధర్మముసేయుమని చెప్పుచువచ్చిన శ్రీకృష్ణుడు ధర్మమును వదలుమనడు. ఆపదమున కర్థమేమనగా (ద్వై) కర్మఫలమును వదలుమనుట. (అద్వై) పూర్వశ్లోకమందు శర్మము ముగింపు చెప్పబడినదిగాన, ఈశ్లోకమందు ధర్మ

మనగా జ్ఞానమని యర్థము. దీనినిగూడ వదలుమని భావము. (విశి) కర్మఫలమును ప్రాయశ్చిత్తాది క్రియలను వదలుమని భావము. అనుపాయములందుపాయబుద్ధి కూడదు.) అ-ఈవిషయ మెవ్వరికయిన జెప్పవచ్చునా. (67) తపస్సులేనివానికి, భక్తిలేనివానికి, వినననిష్టములేనివానికి, నన్నుదూషించువానికి జెప్పవలదు. అ-భక్తిమంతులకు చెప్పవచ్చునా. (68) కృ-అట్లుచేయుటవల్ల నాకటాక్షమును బొందును. అ-అట్టివానికింత ఫలమేనా. (69) కృ-వానినాకు మిక్కిలప్రియుడని తలతును. అ-దీనిని పారాయణము సేయువారికేమిఫలము. (70) కృ-జ్ఞానియగును. అ-వినినవానికి. (71) సర్వపాపవిముక్తుడయి యుత్తమగతిబొందును. అ-గీత ముగిసెనా. (72) కృ-వింటివా. అజ్ఞానము పోయినదా. (73) అ-అచ్యుతా! నీయనుగ్రహమువలన నాకు విపరీతజ్ఞానము నశించినది. యథార్థవస్తు తత్వజ్ఞానము లభించినది. సందేహముతొలగి స్థిరచిత్తుడనయి యున్నాను. నీమాట వినెదను. ధృతరాష్ట్రుడు-ఈవిషయము నీకెట్లు తెలిసెను. (74) సంజయుడు-నేనువింటిని. ధృతరాష్ట్రుడు-ఎట్లు వినగలిగితివి. (75) సంజయుడు-వ్యాసానుగ్రహమువలన. ధృతరాష్ట్రుడు-యుద్ధవిషయము చెప్పుము. (76) సంజయుడు-కేశవార్జునుల సంవాదముతలచి ఆనందింప నిమ్ము. ధృ-ఇక చెప్పెదవా. (77) సం-విశ్వరూపముతలచి ఆనందింపనిమ్ము కొంతసేపుండుము. ధృ-ఎవ్వరికి జయముగాను. (78) సం-ఎచట అన్నివస్తువుల స్వభావమునకును ఈశ్వరుడగు కృష్ణభగవంతుడున్నాడో, ఎచ్చట అర్జునుడు ధనుర్ధరుడై యున్నాడో అచ్చట లక్ష్మియు విజయమును ఐశ్వర్యమును నీతియు స్థిరముగనుండునని నా యభిప్రాయము. గీతాసంగ్రహము సమాప్తము.

శ్రీకృష్ణపరమాత్మనే నమః.

19 శ్లోకములలో భగవద్గీతా సంగ్రహము.

1 అధ్యా॥ 33 శ్లో॥

యేషా మర్థే కాంక్షితం నో రాజ్యం భోగా స్సుఖానిచ
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ॥

అ—కృష్ణా! ఏనో యుద్ధము చేయవలచి వచ్చితిని. ఇప్పుడు చూడ అనేకయిష్ట జన, మిత్ర, బంధువర్గమును జంపవలసినట్లున్నది. ఎవరికిగాను రాజ్యము సంపాదింపవలయునో, సుఖపడవలయునో, అట్టివారిని పోగొట్టుకొని యేమిలాభము. (ఈయభిప్రాయమే గీతకు పీఠిక యగుచున్నది.)

కృ—అహంకార మమకారములవదలి యుద్ధము చేసినటులయిన నీకు పాపముండదు. మోక్షహేతువగు కర్మయోగమును జేయుము.

అ—కర్మయోగమువలన లాభమేమి. కృ—జ్ఞానియగును.

అ—జ్ఞానిలక్షణ మేమి.

2 అధ్యా॥ 69 శ్లో॥

యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః॥

కృ—ఏది ప్రాణులకన్నిటికి రాత్రియో దానియందు పైజెప్పినట్లు యింద్రియములను జయించినఋషి జాకరూకతకలవాడై యున్నాడు. దేనియందు ఎల్లప్రాణులు జాగరూకతకలవై యున్నవో అది ఆత్మను చూచుచున్న ఋషికి రాత్రి. (అనగా ప్రాణులకు విషయాసక్తి కలదు. ఋషికి లేదనియర్థము.)

అ—అట్టి జ్ఞానియగుటకు యుద్ధముతప్ప మరియేదేని యొక కర్మము చెప్పుము. చేసెదను.

3 అధ్యా॥ 35 శ్లో॥

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥

కృ—చక్కగా నాచరింపబడిన అన్యధర్మముకంటెను స్వధర్మము గుణములేనిదయినను ప్రశస్తమైనది. తనధర్మమున నుండి చచ్చుటయు మేలేను. శ్లాఘ్యమయినను పరధర్మము భయావహము.

అ—నీవనునట్లు స్వధర్మమైన యుద్ధము చేసినను నిష్కామ్యముగా చేయవలనుపడదు.

కృ—నీవు కర్మమార్గమున ప్రవేశించి తప్పిపోయినను అందుచేత బాధ యేమియు లేదు. కర్మారంభమున నీక్రిందిశ్లోకము చెప్పినయెడల సకలదోషములు తొలగిపోవును. అదేదియనిన,

4 అధ్యా॥ 24 శ్లో॥

బ్రహ్మార్పణం బ్రహ్మహవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతమ్
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా॥

కృ—కర్మ చేయునపుడు సర్వము బ్రహ్మమను నీశ్లోకమును తలచుటచేత దివ్యాత్ముడయి కాపాడును.

అ—అటులయిన కర్మయోగమును చేయవలసినట్లే యున్నది. చేసెదను.

కృ—నీవు విసుకుతో చేయకుము.

5 అధ్యా॥ 29 శ్లో॥

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తి మృచ్ఛతి॥

కృ—ఈశ్లోకమట్లు నన్నే యజ్ఞములను, తపస్సులను అనుభవించువానిగను, సమస్త లోకములకు ప్రభువుగను, భూతములకన్నిటికి ఆధారుడుగను నెరిగి, ధనికుడగు స్నేహితునికి ప్రీతితోచేయునట్లు ప్రియముతో చేయుము. (ఇంతటితో కర్మయోగము ముగిసెను)

అ—ఇట్లు కర్మయోగముచే శుద్ధపరచిన మనసును దేనియందు చేర్పవలయును.

కృ—అట్టిమనసుతో నీక్రిందిశ్లోకమున చెప్పినట్లు ధ్యానము సలుపవలయు.

6 అధ్యా॥ 10 శ్లో॥

యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః॥

కృ—యోగి నిర్జనప్రదేశమందుండి ఒంటరిగాడయి మనస్సునునిలిపి ఆత్మకంటె ఇతర వస్తువులయందు ఆశలేనివాడయి దేనియందు మమతలేనివాడయి ఎల్లకాలము మనస్సును ఆత్మయందు చేర్పవలయును.

అ—నీకింత గౌరవముండు నెడల అందరేల నిన్ను గౌరవించరు.

7 అధ్యా॥ 14 శ్లో॥

దైవీ హ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా
మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరంతి తే॥

కృ—అతిదుస్తరమయిన నామాయవలన న న్నెరుగజాలకున్నారు. నన్నే అనన్యముగా నాశ్రయించువారిని మాయనుండి దాటింతును.

అ— ఇట్లు మిగుల శ్రమపడి శక్తినకొలది నీయూరికివచ్చిన నేమిప్రయోజనము.

8 అధ్యా॥ 16 శ్లో॥

ఆబ్రహ్మభువనా ల్లోకాః పునరావర్తినోఽర్జున
మా ముపేత్యతు కౌంతేయ పునర్జన్మ నవిద్యతే॥

కృ— నాయూరికి వచ్చినవారలయిన పునర్జన్మరహితులని తెలియుము. (జనన మరణములులేని నిత్యముక్తులలో చేర్చుకొందు ననుట యర్థము)

అ— నీయందే భక్తియుంచిన నితరకార్యము లెట్లుజరుగును

9 అధ్యా॥ 22 శ్లో॥

అనన్యా శ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహా మ్యహమ్॥

కృ— నన్నే ప్రపత్తిచేయువారి యోగక్షేమములను నేనే వహించుచున్నాను.

కృ— నీవు మిగుల గొప్పవాడవై యుండినను ఒక్కొకజాతిలో నొక్కొకపదార్థము గొప్పదిగా కనబడుచున్నది. అన్నిటికంటె నీవే గొప్పవాడవని యెట్లు తలపనగును.

10 అధ్యా॥ 41 శ్లో॥

యద్య ద్విభూతి మత్సత్వం శ్రీమదూర్జిత మేవవా
త త్త దే వావగచ్ఛత్వం మమ తేజోఽంశసంభవమ్॥

కృ— ఎక్కడెక్కడ నేయేవస్తువునకు గౌరవము కలిగియున్నదో అదియంతయు నాయంశమువలన బుట్టిన తేజస్సనియే తెలిసికొనుము.

అ— ఇట్టి అద్భుతశక్తిగల నీస్వరూపమును కన్నులార చూడకకాని నమ్మిక కలుగజాలదు.

కృ— అటులయిన చూడుము.

అ— చూచితిని. భయమగుచున్నది. ఈయద్భుతాకారుడవగు నీ వెవడవు.

11 అధ్యా॥ 32 శ్లో॥

కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో లోకాన్ సమాహ
ర్తుమిహ ప్రవృత్తః। ఋతేఽపి త్వాం నభవిష్యంతి సర్వే యేఽవస్థి
తాః ప్రత్యనీకేషు యోధాః॥

కృ— [illegible] యుద్ధమునందు [illegible] యున్న సకల [illegible] వచ్చియున్న కాలస్వరూపుడను.

[illegible] సంహారము [illegible] నే నేల చేయవలయును.

కృ— నీకు కీర్తికలుగుటకయి నిన్ను నిమిత్తమాత్రుడవయి యుండుమంటిని.

అ— నీమాటవినిన స్వధర్మముచేసిన నీ వేమిచేయుదువు.

12 అధ్యా॥ 7 శ్లో॥

తేషా మహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్
భవామి నచిరా త్పార్థ మ య్యావేశితచేతసామ్॥

కృ— మృత్యురూపమయిన సంసార సముద్రమునుండి దాటింపగలను.

అ— ఇంత గొప్పప్రయోజనము నిచ్చువాడగు నిన్ను ముఖ్యముగ నెరుగవలసిన యీనను నాకు క్షేత్రము, క్షేత్రజ్ఞుడు అనిన నేమో తెలియలేదు. ఆసంగతి ధీర చెప్పుము.

13 అధ్యా॥ 1, 2 శ్లో॥

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమి త్యభిధీయతే
ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి త ద్విదః॥
క్షేత్రజ్ఞంచాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత
క్షేత్రక్షేత్రజ్ఞయో ర్జ్ఞానం య త్తత్ జ్ఞానం మతం మమ॥

కృ— ఈశరీరము క్షేత్రము. దీని నెరుగువాడు క్షేత్రజ్ఞుడు. ఇట్లు ఆత్మస్వరూప మెరిగినవారు చెప్పుదురు. అన్ని క్షేత్రములందుండు క్షేత్రజ్ఞుడు నేనేయని తెలిసికొను. ఇట్లు శరీరాత్మలను తెలిసికొనుటే జ్ఞానమని నాయభిప్రాయము.

అ— కృష్ణా ఈప్రకృతిబంధము మోక్షమునకు బోవువరకు వదలకయుండునా. ప్రకృతిని వదలియు నుండనగునా.

14 అధ్యా॥ 5 శ్లో॥

సత్త్వం రజ స్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః
నిబధ్నంతి మహాబాహో దేహే దేహిన మవ్యయమ్॥

కృ— త్రిగుణములు ప్రకృతివలన బుట్టినవగుచు దేహమునందు ఆత్మను బంధిం[illegible]వి.

అ— వీని నన్నిటిని బాగుగ తెలిసికొంటిని. నిన్నెట్లు భజింపవలయునో అదియు చెప్పుము.

15 అధ్యా॥ 19 శ్లో॥

యో మా మేవ మసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్
స [illegible] సర్వభావేన భారత॥

కృ—నన్ను వేదమునచెప్పినట్లు భజింపవలయు. లేక వేదమునకుమారుగ నేర్పడిన గీతాశాస్త్రమునందలి పైశ్లోకమట్లు పురుషోత్తమునిగ నెఱిగి భజించిన చాలును.

అ—వేదమునచెప్పినట్లు పురుషోత్తమునిగ నెఱిగి భజించుటకు నాకు వలనుపడదు. ఇది కానిపని వేరేదయిన చిన్నయుపాయము చెప్పుము. అట్లు చేసెదను.

16 అధ్యా॥ 21 శ్లో॥

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్మనః
కామః క్రోధ స్తథా లోభ స్తస్మా దేతత్త్రయం త్యజేత్॥

కృ—అది నీకు సాధ్యపడకుండినయెడల నరకద్వారములయిన కామక్రోధ లోభములను మూటినిమాత్రము త్యజించిన చాలును.

అ—ఈకార్యము చేయుటకు నాకు జ్ఞానములేదు. నేనేమిచేయగలను.

17 అధ్యా॥ 28 శ్లో॥

అశ్రద్ధయా హుతం దత్తం తప స్తప్తం కృతంచ యత్
అసదిత్యుచ్యతే పార్థ నచత త్ప్రేత్యనో ఇహ॥

కృ—జ్ఞానము లేకపోయినను బాధకములేదు. శ్రద్ధయుండిన చాలును.

అ—అట్లు శ్రద్ధాపురస్సరముగ కార్యము చేయవలనుపడదు.

18 అధ్యా॥ 66 శ్లో॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥

కృ—నీప్రయత్నమువలన నీకు సాధ్యముకానిది నిజము. సకలోపాయములు వదలి నన్నే శరణుపొందుము. పైజెప్పినవన్నియు సాధ్యమగునట్లుచేసి నిన్ను పాపము నుండి విడిపింతును. (ఇదియే చరమశ్లోకము.)

అ—కృష్ణా! నీయనుగ్రహమువలన మోహమంతయు బోయి స్మృతి కలిగినది. నీవేమిచేయమన్నను చేయ సిద్ధుడనై యున్నాను. (అనగా యుద్ధము చేసెదనని 18 అధ్యా॥ 78 శ్లోక భావము.) (ఈ 19 శ్లోకములను అంపశయ్యమీద అంత్యదశలో నుండిన భీష్మాచార్యులకు శ్రీకృష్ణభగవానులు ఉపదేశముచేసిరి. ఈయుపదేశము ద్వార భీష్ములకు మోక్షముకలిగినది)

శ్రీకృష్ణార్పణమస్తు.

(ఈ గ్రంథము ముద్రణ 1915 సం॥ వసంతములో ప్రారంభమై 19[illegible] సం॥ మే నెలలో పూర్తియైనది.)

END OF
TITLE